జంగమాహితకరుం డై చేసినం దాశివ(?), శృంగా
రం బగు వానిభక్తి మదిః జర్చింపంగ సర్వే
శ్వరా. 64

మ. ధరణిం గర్మవిధానభక్తి విధ వర్ధ్యానోత్తమజ్ఞాన
ముల్, వరుసం జేర్కొన నాల్గుయోగములు త
త్త్వం బెందు నీభక్తి వి, స్తరబాహ్యక్రియ లెల్లఁ
బోల్గు లగుటం దద్భక్తియోగంబు లాఁ,బరగం
దక్కనమూఁడు యోగములకుం బ్రాణంబు సర్వే
శ్వరా. 65

మ. అమరంగా ధన మిచ్చి కాతురు మహీయఃప్రీతిఁ
బ్రాణంబుఁ బ్రాణము సర్వంబును నిచ్చి కాతు
రభిమానంబు నిర్వేశించి మానము. బ్రాణం
బును సర్వము నొసంగి సన్మానంబుగా నుత్తమో,
త్తముచారిత్రులు భక్తిఁ గాతురు ప్రమోదం
బంది సర్వేశ్వరా. 66

మ. అనుబద్ధేంద్రియభూతవర్గము యమాద్యష్టాంగ
మంత్రోరుసాధన నుచ్చాటన సేసి పాపి గురు
సద్వాక్యప్రకాశోత్తమాం, జనదృష్టిం బరికించి
యేర్పఱచి వాంఛం గోరి సాధించి చే,కొను
చిన్మూర్తిఁ గాని భక్తనిధి గిల్కొ దెందు స...

మ. కనకం బందు ఘనీభవించిన కళంకం బెల్ల నువ్వ
క్కిగా, ననలాస్యంబునఁ గ్రాఁగిపోవుగతి జీవాత్మం
బ్రవేశించి చేకొని వర్తించిన దుర్మలత్రయపరి
క్షోభంబు నీభక్తిచే, తను బాపంబడుఁ గాని వే
ఱొకటిచేతం బోదు సర్వేశ్వరా. 68

మ. అమరంగా గురుమంత్రదర్శకమునం దాత్మాస్త్ర
మష్టాంగయో, గమహాముక్తివివేకిసేయుటయుఁ
దత్త్వాండం బజ్ఞాదాదిత, త్త్వము లెల్ల న్వడి
గ్రుచ్చి పాఱి భవదుష్కృతాన్వేష్టకవల్లుల, ఖ్య
మునం దద్భుతశక్తిఁ బెంపుగ మియుంగా నాటు
సర్వేశ్వరా. 69

మ. తనగం గాయనహిత్రమందు హృద్యయుస్తంభాభి
సంస్థానస్థైర్య, చను నీధ్యానపటంబు నూల్ప్ర కలిపి
భాస్వద్భక్తివాగాహాతి, నీవనుశాస్త్రసశతంబు చే
కొని సముద్వేగంబునఁ జిన్నఁ డీ, ఘనసంసార
మహార్ణవంబుఁ గడువంగాఁ జాలు సర్వేశ్వరా.

మ. అకలంకస్థిరభక్తి మునుంగయ సిస్మక్రాంతముం
జూచి పా, యకపూజించు మహామహుండు భవద
భ్యర్చ్యుఁ డగుంగాక దా, సకలేచ్ఛావిషయంబు
లం బొరయుచుం జాపల్యతం జేయుసా, ఖకపే
షార్చన లేల నిన్ను సొగయింపం జాలు స...

మ. సమదోర్(రో)త్సాహసుఖాభిలాషలును నీసంసా
రమహామాయినో, దములు న్స్వర్గఫలాపవర్గఫలచి
త్తభ్రాంతులుం బ్రాజ్యరా, జ్యమహాకాంక్షలు
నెన్ని చూడ నివి నీసద్భక్తి కత్యంతగా, యము
లై మాటికి మాటి కడ్డుపడుఁ గామ్యశ్రేణి సర్వే
శ్వరా. 72

శా. మోహాధ్వాంతములో మునింగినమహామూ
ఢుం డతిభ్రష్టుడై, సోహం బంచుఁ దొలంగి నీకుఁ
గడు దూరస్థుం డగుంగాని దుస్సోహంకార
గుణంబు మాని మది సోంపానంగ సద్భక్తి దా,
సోహం బన్న భవత్పదార్చకుఁడు నీవై యుండు
సర్వేశ్వరా. 73

శా. చావంబుట్టుచుఁ బుట్టఁ జచ్చుచు మహాచండాల
సంసారపా, రావారంబునఁ గూలి తాఁ బొరలుట
కుం బ్రత్యక్తిగా నాత్మలో, నేనం బొందక
యేను నీ నసుట తా వైజ్ఞానమోక్షిమహా, దేవా
యిట్టికుతర్కముం గలదె చింతింపంగ సర్వే
శ్వరా. 74

మ. రసికుండై భవనం బ్రపద్మయుగ మారాధించువా
దుర్మద, వ్యసనాటోపము విక్కులంబడానుము
న్వర్తించుచున్నట్టిపా, లసుపూజావిభవం బదా

ష్ఫునె మహిం బెంపం దారంభిముం, గనుప్రం
బెంచినచేనియట్లఁ దలఁపంగా మీఁద సర్వే...

మ. అమితోత్సాహము నంది నీకుఁ దనపర్వాగ్రంబు
లుం గూర్చి నే, మమతో నిచ్చుటకుం దొర్య
గుణసామర్థ్యంబునం జేసి ప్రాణము నీ కిచ్చుట
కంటె దుస్తరభవార్ణ్యానంబు వర్ధించి ప్రశ్నము
నీ కిచ్చుట పెక్కుభంగుల మహౌదార్యంబు
సర్వేశ్వరా. 76

మ. ఘనవైరిప్రకరంబుఁ దాఁకి యనిలో ఖండించు
కంటెన్ దప్రాగ్గెం, ద్రుని జేపట్టుటకం దిగ్గజ
ముతో ద్రోణీదనుకం బెన్ నను, నని దా
త్రేయుటకంటె ఘోరభవదుశ్చారిత్ర్యహనించి రం,
బనతోఁ జిత్తము కేల సేయుట మహాశౌర్యంబు
సర్వేశ్వరా. 77

మ. అమితామూనననప్రసూనముల నిన్నర్పించుచో
గద్యపద్యము లూహించి నుతించుచో వివిధగీత
వ్రాతము లాడుచో,నమ్రతాహారము లిచ్చుచో
నిపుణుండై యాటాడుచో నందు. జిత్తము సద్భ
క్తియె నీవు చేకొనుపదార్థం బెల్ల సర్వేశ్వరా. 78

మ. కడుఁ జిత్రంబుగఁ జేయఁగా నొకటి సురంగం
బయ్యోనే ఖడ్గము,దిడకున్నం జెదురా వచేను

కోల దానిం జెక్కుపాటింపఁగా,నోడ లెబ్బంగు
లనోపునే నియతితో నూహించి ని న్నాత్మలో,
నిడుకున్నం జనురూపు లేనికోల కా నీఁతింప
సర్వేశ్వరా. 79

మ. జ్వరసంతాపవిశోషితాంగుఁడు సుధాసంకాశది
వ్యాన్నపా,నరసశ్రేణి భుజింప రోయుగతి నున్మా
దేంద్రియధ్వాంతదు, ర్తరసంసారమదప్రమత్తుఁ
డు మహాసౌఖ్యోత్సవం బైనమీ,చరణారాధన
యందు బుద్ధిఁ జొనుపం జాలండు సర్వేశ్వరా.

మ. కలయం గాష్ఠయుగంబుఁ గూర్చి తరువంగాఁ
బుట్టి తత్సాధనం,బుల గంటించి వహించువ
హ్నిగతిఁ దాఁ బొల్పొందఁ గాయంబు సం,ధిల
సత్కర్మముతో మథింపఁగ భవచ్ఛిద్భక్తిసద్వహ్ని
యు,జ్జ్వలమై కాయముఁ గర్మముం జెఱుచుఁ ద
త్త్వం బెన్న సర్వేశ్వరా. 81

మ. స్థిరబుద్ధిం దనసొమ్ము భక్తవరసుక్షేత్రంబున౯
బీజమ్మై, పరగంగా వెదపెట్టి మీఁద నతిసంప
న్నుం డగుంగాక దా, నరిషడ్వర్గముపాలుసేసి
భవమాయాగ్రస్తుఁ డై యిచ్చునె,వ్వరి వేఁడం
జనువాఁడో కో విషయదుర్వ్యాపారిసర్వేశ్వరా.

శా. కాయం బన్నది వారిబుద్బుదసదృశం బందు

రూపింప లేఁ, బ్రాయం బన్నది శారదాంబుదతటి
త్ప్రాయంబు సంపత్సుఖ, శ్రేయం బన్నది మాయ
యిట్లెఱిఁగియుం శీఘ్రించె నీధ్యానసం, స్థాయి
భావనఁ బొందఁ డేమిటికయో సంసారి సర్వే...

మ. భవదీయస్థిరభక్తి లబ్ధియు భవద్భక్తైకగోష్ఠీసము
హో, త్సవలీలావిభవంబు నీయచలితధ్యానాను
మోదంబులౌ, నివి నిత్యస్థితు లారయంగ విధి దే
వేంద్రాదిభూతాఖిలో, త్సవభోగస్థితులెల్ల మిథ్య
లవి తత్త్వం బెన్న సర్వేశ్వరా. 84

మ. తనుయుక్తి న్భవదంఘ్రిపంకరుహాసద్భక్తుండు పా
పంబు చే, సినఁ బుణ్యం బగు భక్తిహీనుఁడు శ్రుతు
ల్చెప్పట్టి పుణ్యంబు చే, సినఁ బాపం బగు దీని కింత
యును జర్చింపంగఁ జండీశ్వరుం, డును దక్షుండు
ను సాక్షు లెన్న సగరాటోప్కదండ సర్వేశ్వరా.

శా. ప్రారంభించి చకోరపోతము మహీయజ్జ్యోత్స్న
యం దుత్సవ, శ్రీరంజిల్లుచు సోలుచుండుగతి నా
చిత్తంబు నీదివ్యశ్రీం, గారధ్యానమునం దహర్ని
శముఁ జొక్కంజేయవే దేవ శ్రీ, గౌరీలోచనన ర్త
కీనటనరంగస్థాన సర్వేశ్వరా. 86

మ. తరులం బుష్పలు పిందెలై యొదవి తత్త్వజ్ఞా
వితోఁ బం డ్లగుఁ, హార మీపాదపయోజపూ

జితములై యత్యద్భుతం బన్విరుల్, కనకా నశ్వ
ములా సనర్ఘమణులాఁ గర్పూరమా పాకవహాఁ,
దరుణీరత్నములాఁ బటీరతగులాఁ నెత్వంబు సర్వే
శ్వరా. 87

మ. ఒకపుష్పంబు భవత్పదద్వయముపై నొప్పంగ
సద్భక్తిగం,జకుండై పెట్టిన పుణ్యమూర్తికి బునర్జ
న్మంబు లే దన్నఁ బ్రాయః కాలత్రితయోపచా
రములని న్నర్చించుచుండ బెద్ధన్న,స్థిరుండై
యుండెడువాఁడు నీ వగుట దాఁ జిత్రంబె సర్వే
శ్వరా. 88

శా. ఆనందంబును బొందినప్పుడును స (న్న్యాచారచ
ర్యాది) తాత్పర్యకాం క్షార్థ భావనాకంబులు
దోఁచునప్పుడును రోగాపాయ దుఃఖాతుర,
గ్లానింబొంది చరించునప్పుడును సత్కార్యంబున
న్నీవు నా,ధ్యానంబం దనయుంబ్రమయ్యె దివిజేం
ద్రస్తుత్య సర్వేశ్వరా. 89

శా. నానాశాస్త్రసముచ్చయాగమపురాణప్రౌఢులై
తత్త్వవి, జ్ఞానధ్యానసమాధివిద్యలవిస్పష్టంబు
గా నేర్చిరే, దా నీనేర్పుల నెల్లనొప్పదు భవత్స
ద్భక్తివిద్యాసమా,ధానప్రస్ఫుటశక్తి నీకరుణచే
తంగాని సర్వేశ్వరా. 90

మ. ప్రకటింపంగ మదీయచిత్తమది దాఁ బంచేంద్రి
యోపావృత్తమై, ప్రకటప్రాప్తిని సోలుఁగాని
మఱి నీపాదాబ్జసంసేవనం, బొకవేళన్ భజియింప
నొల్లదు నిజం బూహింప నెట్లన్న నీఁగకు దుర్గంధ
ముగాక సహ్యంబగునే కస్తూరి సర్వేశ్వరా. 91

మ. నలినాంగుం డగు టెంతకష్టము మనోమార్గంబు
నీభక్తి ని,ర్మలసౌభాగ్యవిధానదీపశిఖయై రంజిల్ల
దే భూషణో,జ్జ్వలదేహుం డగు టెని తేజను మ
నోవాంఛాప్రాప్తిమర్త్యోహాచం,చల దుష్కర్మతమంబు
నీడఁబడుం జీ చర్చింప సర్వేశ్వరా. 92

మ. ఇల నా చిత్తము యోగసాధనలయం దీఁదాడఁ
గాఁ గొంతని,శ్చలతం జేయఁగవచ్చు లేక తన
వాంఛాప్రాప్తిఁ బొనిచ్చినం, బలువునై నీవెసఁ జేర
దట్టి దనటా భావించినం గాక కే,వలసంబోధన
నేల నిల్చు బుజ్జావై నర్తిల్లి సర్వేశ్వరా. 93

మ. ఉపగం బింకిన లావు దూలివడిఁ దా నుష్ణింపఁగా
రాంపిలోఁ,గదళంజాలని మీఁను వానగురియం
గ్రమ్మెక్కి పెన్నిటిలోఁ, బొదలం గన్నవిధంబు
నన్ భవముతోఁ బొగ్గాడుమర్త్యుండు దా,హృద
యాబ్జంబున నిన్ను నిల్పఁ గనునే యింపొంద
సర్వేశ్వరా. 94

మ. భవదీయార్చన సేయుచోఁ బ్రథమపుష్పం బెన్న
సత్యంబు రెం, డవపుష్పంబు దయాగుణం బతి
విశిష్టం బైకనిష్ఠాసమా, ధ్యానసంగతి తృతీయపు
ష్పం బటి భాస్వద్భక్తి సంయుక్తియో, గవిధానం
బది లేనిపూజలు మహిం గైకొందు సర్వేశ్వరా.

మ. అనురాగేంద్రాత్రిశరాసనంబు వాఁగి దివ్యాస్త్రంబు
భుజామండలిం, బనుసంగా సభ సద్యచంద్రులు
తదీయాంగంబు లై యొప్పఁజి, త్రమె నీగుం
బుకలత్వమ్మే మునుపడ సుభద్రాఖ్యాతి నత్యల్పకా,
ర్యములం దైనను దా మహోత్సవము నీయత్నంబు
సర్వేశ్వరా. 96

మ. దివిజేంద్రత్వముఁ బద్మజత్వము జగత్స్రష్టృత్వ
సర్గలో, త్సవరూపం బగు కేశవత్వమును నీసద్భ
క్తి సంవృద్ధిలో, లవమాత్రస్థితు లన్న భక్తజని
తోల్లాసావనోద్యత్సుఖో, ద్భవసౌభాగ్యపుమా
న మెవ్వరికిఁ జెప్ప న్వచ్చు సర్వేశ్వరా. 97

మ. పరమార్థంబుగ నామనంబున భవద్భక్తిప్రభావం
బు వి, స్తరమై పుట్టదు పుట్టినం బ్రబల దంతం
గొంతవర్ధిల్లెనే, విరసంబై యటమీఁదఁ జిక్కువ
డుఁ దా వేవేగ నెట్లన్న న, స్థిరుఁడంగాన జడుం
డఁగాన బళవేషింగాన సర్వేశ్వరా. 98

శా. శ్రీకంఠాయ నమోనమో సతసురజ్యేష్ఠాయ రుద్రాయ లిం, గాకారాయ నమోనమో విగత సంసారాయ తా౦౦గ్కచం, ద్రాకల్పాయ నమో నమో దురితసంహారాయ తే యంచు ని, న్నాకాంక్షం బఠియించుమానవుఁడు నీవై యుండు సర్వేశ్వరా. 99

మ. భువనోత్పత్తి విధించుచో భవుఁడవై పాల్పొం దఁగాఁ దాని ను, త్సవలీలం బ్రభవించుచో మృడుఁడవై సర్వంబుఁ గల్పాంతభై, రవసంక్షోభ నటించుచో హరుఁడవై త్రైగుణ్యశక్తిం దుదిన్, శివనామాంకముఁ దాల్చు నీమహిమ దాఁ జిత్రంబు సర్వేశ్వరా. 100

మ. కులశైలంబులు పాదుపెల్లగిలి దిక్కూలంబునం గూలినం, జలధుల్మేరల నాక్రమించి సముదం చద్భంగి నుప్పొంగినన్, జలజాతప్రియశీతభాను లుల యథాసంచారముల్దప్పినం, బలుకం దుబ్బుఁడు చొప్పుఁ దప్పఁడు భవద్భక్తుండు సర్వేశ్వరా. 101

శా. శూలస్థాపితుఁ డైనమానవునకున్ శూలంబు దుర్వారవా,త్యాలిం గంపము నొందకుండుట సుఖంబై తోఁచు మాడ్కిన్ భవా, శీలజ్ఞ

లలఁ గ్రాఁగుమానవునకుఁ బి... బాధనల్ పఁగస్య
స్త్రాలం... ము లించుకించుక సుఖంబ తోఁచు
సర్వేశ్వరా. 102

శా. ఆ... చంద్రసూర్యపవమానా... బులభ్యం
భ..., స్త్రా... మూర్తిని ... సిబ్ర
హ్మేం... టా, సీ... స్వయ
... , స్త్రీ... మూర్తి ... గడు
సిస్థూలంబు సర్వేశ్వరా. 103

మ. అతి... యజ్ఞ... 
... , ... 
(... ) ... ,
యుతమై కోటిరవిప్రకాశ... 
మంత్రాదిసం, స్తుతమై ... 
వెలుఁగు నీసూక్ష్మంబు సర్వేశ్వరా. 104

మ. అజుఁడై సృష్టి యొనర్చు ... గాఁ బా నధో, ... జుఁడై ... జేయు ... 
కము సంప్రవ్యక్తిగా గోపతి, ధ్వజుఁడై సంహా
తి సేయుఁ దామసమునం దత్సత్వముం గూడఁగా,
నిజవిస్ఫూర్తి వెలుంగుఁ దురత్య మగుచుఁ
నీయాజ్ఞ సర్వేశ్వరా. 105

మ. సకలాధీశ్వరపట్టభద్రుఁడవు ... గామి నత్యంత

శాం, తకళాత్మండవు రౌద్రమూర్తి వతిసౌంద
ర్యాంబికాసంగమా, ధికలోలుండవు దివ్యయోగివి
మదిం జెల్లంబుగా నెట్టివా, రికిం దా శక్యమె నీవి
జం బరసి చర్చింపంగ సర్వేశ్వరా. 106

మ. భవదుఃఖార్ణవయానపాత్రము పరబ్రహ్మాంబు రౌ
గీంద్రహృ, ద్భవనప్రస్ఫురితప్రదీపము లయ
ధ్వాంతార్కబింబం బతి, శ్రవణానందకరంబు
సన్మునిగణస్వాధ్యాయసారంబు మీ, శివనామాం
కము భక్తప్రింగవసదా సేవ్యంబు సర్వేశ్వరా.

మ. అణిమాద్యష్టగుణప్రసిద్ధులు త్రిలోకారాధ్యు లు
ద్యద్ద్యచో, మణికోటిప్రతిమ ప్రభాపటలులున్ మాదేం
ద్రియధ్వాంతాళి, ప్రణాద్దైత్యేంద్రవినాశకారణమ
హాశౌర్యోన్నతు లోకరక్షణసమేతుల్ వినుతింప
నీప్రమథసంఘంబుప్రాను సర్వేశ్వరా. 108

మ. సకలాధీశ్వరులై గణాధిపతులై సర్వజ్ఞులై నిత్యు
లై, యకలంకాత్మకులై మహామహిములై యంభో
జగర్భాంతర, ఈనులై యుండుదు రెల్లవారును
భవత్సన్నుతి నానాగణా, ధికలీలావిధి నంతరంగ
ముల వర్తింపంగ సర్వేశ్వరా. 109

మ. అమరేంద్రాబ్జభవాద్యనేకాదులను నీ యాజ్ఞాప్ర
భావం బలం, ఘ్యము నీకుం భవదీయభక్తము

పాదాబ్జాతంబు నుపాస్యత్ప్రీఘా, వసువు లోకంబు
లలో నలంఘ్యు మగుట న్వర్ణింపఁగా నీమహా
త్త్వముకంటెం గడుఁ జెల్లు భక్తులనుమాత్త్వం
బెన్న సర్వేశ్వరా. 110

మ. శివసాహిత్యులసద్విరక్తులవు కాశీక్షేత్ర మా
హాత్మ్యదే, శనివేళాలోన్నతశాఖ లారఁ నుఁగఁ బంచ
క్రోశ మహాపాణిసం, ఘనశోభాన్విత పత్రరేఖలు
మహాభాగిరథీత్త్వముల్, శివలింగం బలవిశ్వనా
థుఁ డగయుణ్ సిద్ధంబు సర్వేశ్వరా. 111

మ. వరుసం జైకొని [illegible] మను న్వారింపి
మాయామాపు, [illegible] ఘోరత
రసంసారాబ్ధి [illegible] విచిత్ర
కంచుకము [illegible]
మము [illegible] సర్వేశ్వరా.

మ. పరమార్థం బగుతత్త్వ మారయఁగ నీపాదాబ్జ
సద్భక్తుఁ డొక్కరుఁ డౌం దక్క సరోజజాద్యమ
రసంఘాతంబులో [illegible]
సంగఁజాలరు మహానిర్భీతుఁడుణ్ [illegible]
రణం గాలుఁడు దన్ను [illegible] గొంపోనుండ
సర్వేశ్వరా. 113

మ. తనచారిత్రముతత్త్వవేత్తలగుభక్తశ్రేణి వర్ణిం

షఁగాఁ,దనచిత్తంబుభవత్పదస్మరణచేత న్నిన్ను మెప్పింపఁగా, ననుకూలస్ఫుటనిష్కలంకబహిరంగాభ్యంతరంగస్థితి, న్నీనుతిం బొందిన తజ్జ్ఞుఁ డీజగములో నీ మెచ్చు సర్వేశ్వరా. 114

మ. క్షితి సత్యవ్రతపంబునందు జతరాగ్నిం గ్రాఁగఁగా నేల మీ,మ్మతిభక్తిస్థితిఁ బూజసేయుమహానీయత్వంబు తాఁ జాలదే, ప్రతిపక్షాలినడంప రోగభవదుర్భారంబు వారింప న, ద్భుతసౌభాగ్యముఁ బెంప దివ్యసుఖముం బొందింప సర్వేశ్వరా.115

మ. శివవాక్యస్ఫురితాక్షరద్వయ సత్కృజ్జిహ్వాప్రదేశాత్ముఁ డై, భవదుఃఖాంబుధి దాఁటు నన్న మతిదత్పంచాక్షరీమంత్ర మున్నలీలం గడు శుద్ధుఁడై జపము వాంఛం జేయు భాస్వద్గుణార్ణవసౌభాగ్యముమాన మెచ్చెదఁగాన న్మెచ్చు సర్వేశ్వరా. 116

మ. అరిషడ్వర్గబలంబులో మలసి మాయావృత్తి నాయం దతి, స్ఫురణం జేసినవాఁడు మోహముఁ దతనిఁ బోద్రోచి నీభక్తితోఁ,బరగం గూర్చి వివేకిఁ జేసి నరయుం బాటించి నాయం దధీశ్వరుఁడై యుండఁగదయ్య రౌప్యకుధరవ్యాపార సర్వేశ్వరా. 117

మ. అమలామ్నాయవిధిప్ర[illegible]ము లసంఖ్యాతంబు లైయుండునా, గమమార్గోక్తమమంత్రతంత్రము లసంఖ్యాతంబు లైయుండుఁ ద[illegible] లా కవి యేల నీవు మెఱయంగా నిన్ను సద్భక్తితో, గనుగొనం గోరి భజియింపఁ జేయరు మిదె మహాశ్చర్యంబు సర్వేశ్వరా. 118

శా. ఏదేశంబున నేదిశాముఖమునం దేయూర నే వాడ మీ, పాద[illegible]సీమ[illegible]లు నుస్పష్టం బొ[illegible]కం బుండెనా, యేదేశంబును నాదిశా ముఖమును న్నా[illegible]ను నా[illegible] గం[illegible]దిస్నా ననదీప్రవాహఫలసంస్థ యుండు స[illegible]శ్వరా.

మ. ఒకరుం [illegible] శుద్ధి లేనివరుఁ డుపదోష[illegible]ంబునం గోరి చేసినపూజావిధంబు సు[illegible] శీలంబులు స్వగంత్రపా, ధవ[illegible] లా తీర్థ[illegible]లుం [illegible]సం బులును మీఁదం బెట్టినాఁ డ[illegible] శాస్త్ర కళానిభంబు లగుఁ జర్చింపఁగ సర్వేశ్వరా. 120

మ. క్రమసంయుక్తి మనంబు బుద్ధియు నహంకారం బుఁ జిత్తంబు నా, యమలాంతఃకరణంబు నతుర చతుష్కావాప్తిఁగాఁ దీర్చి పం, చ[illegible]ష్ణంబుగ నాత్మఁ గూర్చు కడువాంఛ[illegible] తోఁగి పంచాతురీ,

సుమహాన్మంత్రముతోడ నైక్యపదవిన్ శోభిల్లు సర్వేశ్వరా. 121

మ. భవదీయాననపంచకంబువలనం బంచాక్షరశ్రేణి యుద్భవమై తత్పవవర్ణపద్ధతుల శుంభత్పంచ భూతంబులు, †ద్భవనంబై యఖిలంబుఁ బుట్టెను లసత్పంచాక్షరీమంత్ర మా, భువనాంగంబులఁ దల్లిదై శుభముఁ బొందించు సర్వేశ్వరా.

మ. పటుశాస్త్రాగమదృష్టి నివ్విధమునన్ భావించి వీక్షింప యుత్కటవృత్తిన్ భవదీయభక్తినికర బ్రహ్మాండ... నా, నట లోఁ గా...కొనంగ వచ్చు ...ద్దండప్రతాపోత్కటోత్కటకోపా నలమూర్తియై యముఁడు కొంపోకుండ సర్వేశ్వరా. 123

మ. కలవారై మతిమంతులై రసికులై గంభీరులై ధీరులై, ... నాహన్మథులై సముజ్జ్వలశౌచోలాలితులై ...తులై, బలవిభ్రాజితులై సుశోభరితులై భాగ్యోదయుల్, తొలిజన్మంబుల నిన్నుఁ గొల్చిన మహాత్ముల్ వారు సర్వేశ్వరా. 124

మ ఖలులై యాచకులై విరుద్ధవికటాకారాంగులై పంగులై, బాహీనాతురులై రుజాపటలతాపచ్ఛ

† ద్భవమై యాయఖిలంబు.

న్నులై ఖిన్నులై, చలనాందోళితచిత్తులై మలి
నులై బాధనున్యులై శూన్యులై, యిలజన్మింపుదు
రాత్మ నిన్నెడనివా రీక్షింప సర్వేశ్వరా. 125

శా. ఏయేవేళల నేవయస్సున నరుం డేభూమి నేయూ
రిలో, నేయేకర్మము నాచరించు నశుభం బేని
న్శుభం బేని దా, నాయావేళల నావయస్సున
నరుం డాభూమి నాయూరిలో, నాయాకర్మ
ఫలంబుం జెల్లం గుడుచుం దా నొంద సర్వే
శ్వరా. 126

శా. ఆడం బోయినచోట బాలుగు వినోదార్థంబు
పాషాణముల్, గూడం బెట్టి శివాలయం బనుచుం
జేర్చొన్నంతటం జేసి వా, రాడంబోయి సురాంగ
నాకలితదివ్యారామ చింతామణి, క్రీడాశైలవిహా
రులై వెలగుటల్ గీర్తింతు సర్వేశ్వరా. 127

శా. కానీ దారసమన్వితుండు మిగులం గానీడు కంద
ర్పునిం, గానీ మానవకోటిలో మరులు పైకొ
నీడు మోహంబునుం, గానీ రాజితరాజ్యవైభ
వము పైరానీడు గర్వంబునుం, లో నీవైనమ
హాత్మం జన్యునకుం బోనీడు సర్వేశ్వరా.

మ. తమలింగార్చనకంటె జంగమము సౌందర్యంబు
గాం గొల్చు టు, త్తమభక్తస్థితి లింగజంగమ

న్నులై ఖిన్నులై, చలనాందోళితచిత్తులై మలి
నులై జాఘున్యులై శూన్యులై, యిలజన్మింపుదు
రాత్మ ని న్నిడనివా రీక్షింప సర్వేశ్వరా. 125

శా. ఏయేవేళల నేవయస్సున నరుం డేభూమి నేయూ
రిలో, నేయేకర్మము నాచరించు నశుభంబేని
న్శుభంబేని దా, నాయావేళల నాయయస్సున
నరుం డాభూమి నాయూరిలో, నాయాకర్మ
ఫలంబుఁ జెల్లఁ గుడుచున్ దా నొంద సర్వే
శ్వరా. 126

శా. ఆడం బోయినచోట బాలుగు వినోదార్థంబు
పాషాణముల్, గూడంబెట్టి శివాలయం బనుచుఁ
జేర్కొన్నంతటంజేసి వా, రాడంబోయి సురాంగ
నాకలితదివ్యారామ చింతామణి, క్రీడాశైలవిహా
రులై వెలగుటల్ గీర్తింతు సర్వేశ్వరా. 127

శా. కానీ దారసమన్వితుండు మిగులంగానీడు కంద
ర్పునిన్, గోనీ మానవకోటిలో మరులు పైకో
నీడు మోహంబునున్, రానీ రాజితరాజ్యవైభ
వము పైరానీఁడు గర్వంబునున్, లో నీవైనమ
హాత్ముఁ డనన్యునకున్ బోనీఁడు సర్వేశ్వరా.

మ. తమలింగార్చనకంటె జంగమము సౌందర్యంబు
గాఁ గొల్చు టు, త్తమభక్తస్థితి లింగజంగమ

బుగాఁ, జిత్రార్థాంచితశబ్దబంధురముగా సేవ్యం
బుగా సజ్జన, శ్రోత్రానందముగా శుభాంచితము
గా శోధించి సర్వేశ్వర, స్తోత్రం బన్నయ చెప్పె
నిజ్జగములో శోభిల్ల సర్వేశ్వరా. 133

శా. బాలుం డాడెడుమాటలెల్ల సుపఠింపం దం
డ్రికిం బ్రౌఢభా, వాలాపంబులకంటె మించుగతి
నే నజ్ఞానభాషంబునం, దాలోచించి రచించినట్టి
కృతి యింపారంగ నీకు న్మహా, లాలిత్యస్తుతికంటెఁ
గైకొనుఁగదా శ్లాఘ్యంబు సర్వేశ్వరా. 134

మ. పరమార్గంబుగఁ దత్త్వము న్వెదుకఁగ నొప్పం
దీర్చి చెంపంబు నీ, కరుణాస్థానముఁ జేర్పలేక తన
పంకం బాశపోనిచ్చిరే, నరకాబ్ధిం బడవైచుఁ ద
త్క్షణములోనం గానఁ దత్త్వవిదుఁడు, బరయం జి
త్తోము తూకలాశ్వము నిభంబై యుండు సర్వే
శ్వరా. 135

మ. భవకంథ్రిం ద్విత యార్చనంబును బరత్వ ప్రఖ్యా
తసద్భక్తఫుం, గవగోష్ఠీవిభవంబు నీవిమలసూక్ష్మ
ధ్యానయోగంబునా, నినిసంపూర్ణసుఖంబు లెన్న
మఱి నే పేంద్రాదిభూతాఖిలో, త్పన్నసంబంధము లె
ల్ల దుష్టిప్రతులు తథ్యం బెన్న సర్వేశ్వరా. 136

మ. సమయోద్దిష్టసహస్రపంకరుహాపూజాపూరణార్థం

బునే,త్రమః విష్ణుండు సుభ_క్తి రొర్పడ భ:శ్వా
దంబు ల్చించెచ,క్రము నీచేఁ గొని దైత్యకోటి
ననిలోఁ ఖండించెఁ దా నీపద,క్షమలా సేవ సమ_స్త
దేవతలకు స్వ_త్త్వంబు సర్వేశ్వరా. 137

మ. అమర స్తోదపురాణశాస్త్రములు,మున్నాకాంతుఁ
ద_త్త్వప్రశ్న,నములూహింపఁగ నేమ్న నా ఉయా
త_త్త్వంబులెట్లన్న న్యు_త్తమసంతోషమేకోరు (ని
స్నె పుడున్న) నేని నరుఁడుత్సాహించినీ(భ_క్తిను)
భ_క్తస,_త్తమసంతోషమొనర్పు నన్నుఁడు త_త్త్వ
జ్ఞుండు సర్వేశ్వరా. 138

మ. అమితోద్యద్భవదీయత_త్త్వము మహింప స్తోత్ర
వాణీవిలా,సములై యొప్పు సమ_స్తవేదములు
శాస్త్రశ్రేణియుఁ దివ్యని,ర్మలవాదంబులు న
న్నిచూడ నివి నీపంచాక్షరీమంత్రభ,వములై
యుండు సమ_స్తలక్షణముల న్వర్ణింప సర్వే
శ్వరా. 139

మా. సంకీర్ణాకలితాక్షరత్రయము భాస్వన్నాదబిందు
క్రమా, లంకారద్వితయంబుతోఁ గలిసి లీలన్
దివ్యయోగీంద్రహృ,త్పంకోద్భూతములందురూ
పముగుచుం బంచాక్షరీమంత్రము, యోంకారా
త్మక మై లసన్మునిగణం బూహింప సర్వేశ్వరా.

మ. అమలజ్ఞానవికాసభాసురత నయ్యష్టాంగపూ
జావిధి, క్రమయోగంబుల నిన్ను నెల్లపుడు లోకం
గొల్వంగా వేల నిక్కము నీ భక్తులగోష్ఠి చాలుఁ
గడువీఁక ఘోరసంసారదుఃఖము లెల్లం బోవఁ
జూపి నిన్ను వెలయంగాఁ జూపు సర్వేశ్వరా. 141

మ. జయశక్తి స్రవిచంద్రనాగకముగాఁ జప్పెన్
సుఖావాక్యాలా, న్వాయసంజాతుఁడు నన్ను నా
ర్యుఁ డనని వర్ణించి నీసత్కథా, క్రియసంబోధ
ననీదుభక్తినిమహానిర్విశ్రాంతిగా, భయవిభ్రాం
తులు లేక యీశతకమును బ్రఖ్యాతి సర్వేశ్వరా.

సర్వేశ్వరశతకము సంపూర్ణము.

---

# తొలిపలుకు.

ఆంధ్ర భాషయందుఁ బ్రాచీనగ్రంథములు పెక్కులు నామమాత్రావశిష్టములైనవి. కొన్ని మాఱుమూలల నణఁగిపోయినవి. ఈశతకరాజము నట్లె ఇంతవఱకు మాఱుమూలలఁ బట్టియుండినది. ఇదియు సమగ్రముగాఁ దొరకదు. ప్రాచ్యలిఖితపుస్తక భాండాగారమున రెండుమాతృకలుగలవు. వానిలో నొకట దాదాపు 110 పద్యములును మఱియొకట 40 పద్యములునుగలవు. వానిలో నీశతకకర్తవిషయము కానరాదు. ఈక్రింద నుదాహరింపఁబడిన పద్యగద్యముల వలన దీనికర్త కొడుకగు త్రిపురాంతకుఁడుగాఁ దెలియవచ్చుచున్నది.

*"మ. అతులప్రక్రియనీఱురాయకవియయ్యల్లాడ సత్పుత్రుఁ
డం,చితభక్తిం ద్రిపురాంతకుండు విరచించెన్ గ్రొత్తప
ద్యంబులన్, శతకం బొక్కటి దీని నీవు గొని యాచంద్రా
ర్కమున్ నిల్పు పర్వతకన్యాసుత! యొంటిమిట్టరఘువీరా!
జానకీనాయకా!"

"గద్యము. ఇది శ్రీమదొంటిమిట్ట రఘువీరశతక నిర్మాణకర్తృక

* ఈపద్యము తంజాపుర పుస్తకభాండాగారమున నున్న మాతృకలో గలదు.

జగదేకఖ్యాతిధుర్యాయ్యల్ప్రాజ్ఞ నిష్పాయనసీమి పద్మశాఖిభా
నప్రాత్ర........" రామాభ్యుదయము.

ఈకవి రామాభ్యుదయకర్త యగు రామభద్రకవికి మనుమఁడని వీరేశలింగము పంతులుగారు వ్రాసియున్నారు. అది సరియని తోఁపదు. అప్పయ్యదీక్షితుల శిష్యుఁడు అప్పకవి కొడుకు యైనచో రామభద్రకవి కొడుకు అగుచుండును. ఈతఁడు శ్రీకృష్ణదేవరాయల కంచుకపూర్వుఁ డగును.

ఈ త్రిపురాంతకుఁడు కర్ణాటరాజ్య సంస్థానమున సత్కారము లొందినట్లు కర్ణాటక సామంతలాధిపతిచే సంస్థానమధ్యంబులో సంకీర్తనంబులు మెచ్చుకొని అను శతకప్రశస్తములవలనఁ దెలియుచున్నది. ఇతఁ డేనృపునిచే సత్కరింపఁబడెనో తెలియరాదు. కవి శ్రీరంగరాజ ప్రాంతమున నుండి యుండును. ఎఱ్ఱాప్రగడ వ్రాసిన నృసింహపురాణము లోని పద్యమునందలి భావము నీకవి సంగ్రహించి యున్నాఁడు.

చ. మృగమదచందనాద్యనుపమేయసుగంధవిలాసవస్తువుల్
తగఁ గఫవాతపైత్యకలితంబగు దేహముపైఁ గప్పిన ట్లనా
యగుణశరీరముం గడిసినంతన దుష్టతఁ బొందు మేలుఁ గీ
డుగ నొనరించు నీమంతికిడొక్కి మనంబున నమ్మఁబోడియే.

(చూడుము ౫ 82 పద్యము.)

శ్రీరామస్తుత్యాత్మకము లైన యిందలిపద్యములు మిగుల రసవంతములు. ఎల్లకడల వ్యాపించి ప్రసిద్ధి కెక్కినవి. శ్రీకృష్ణరాయల యాస్థానమునం బ్రసిద్ధుం డగు రామభద్రకవి ప్రశంసించుట యీశతకప్రఖ్యాతిని వెలయించుచున్నది. నేటివ్యాకరణములకు సరిపడనిప్రయోగములు కొన్ని యిందుం గలవు. భారతభాగవతములయందలి పద్యములరచనముతో సరివచ్చినపద్యములు కొన్ని యిందుం గలవు. ఇంకను దీనియందలి గుణవిశేషములం జదువరులే తెలియంగలరు. ఇట్లనేకప్రాచీనగ్రంథములను వ్యయప్రయాసములను లెక్కింపక ముద్రించి విద్యాభిమానులకు సులభసాధ్యములుగం జేయు శ్రీవావిళ్ల వేంకటేశ్వరశాస్త్రిగారెంతయుం బ్రశంసార్హులు.

గన్నవరపు సుబ్బరామయ్య.

శ్రీ ర స్తు.

అయ్యల్రాజు త్రిపురాంతకకవివిరచిత

# ఒంటిమిట్ట రఘువీరశతకము.

---

శా. శ్రీకల్యాణగుణాభిరామ విబుధశ్రేణీకిరీటద్యుతి,
వ్యాకీర్ణాంఘ్రిసరోరుహద్వయసహస్రాక్షస్తుతా!
యచ్యుతా, నాకుం బ్రాపును దాపు నీవె యగుచున్ నన్నేలుమీ రామభద్రా కారుణ్యసము
ద్రధీర రఘువీరా జానకీనాయకా! 1

శా. ఆకర్ణాటకమండలాధిపతిచే నాస్థానమధ్యంబులో,
నా కావ్యంబులు మెచ్చఁ జేసితివి నానారాజులుం
జూడఁగా, నీకుం బద్యము లిచ్చుచో నిపుడు
వాణీదేవి నాజిహ్వకున్, రాకుం డెట్లు వసించుఁ
గాక ర... 2

శా. నీకేలన్ దృణ మంది వైవ నదియున్ నిర్ఘాతపాత
క్రియన్, గాకాకారవికారదానవుని లోకా
లోకపర్యంత మీ,లోకంబుల్ పదునాల్గు త్రిప్పి
నది కాలు న్మోపఁగానీక యహా,రా కాకుత్స్థకులా
గ్రగణ్య ర... 3

మ. సత్కృపాలోకన నందగోపునితనూజాతుండవై గొల్లవై, సకలక్షోణులు నేలినాఁడవు నాఁట మించం గశ్యపబ్రహ్మ గన్నకుమారుండవు మిన్నుముట్టి కులుచై నాఁడేలఁగొల్లల నేరక దానంబులు వేఁడుకొంటి ర... 4

మ. సకలామ్నాయములం బఠించుఫల మస్త్యంతము నామంబులం, దొక టొక్కటైనఁ బఠింపఁ గల్గు నటు సంతుష్టాప్తపుణ్యప్రశస్తసనాతనంబులు చక్రపాణికి సహస్రంబుల్ సహస్రాభ మన్మథులా నీశుభనామ మహా ర... 5

శా. కొంకన్ గారణ మేమి ధర్మములు పెక్కుల్ చేసి మర్త్యుండు నీ,వంకన్ జిత్తము నిల్పలేక పెఱత్రోవల్ ద్రొక్కినన్ సర్వముల్, బొంకై (పోవు)తూలు కురంగనేత్ర తగునోముల్ వేయు నున్ నోఁచి తా,ఱంకాడంగఁ దోషంగినట్లు ర.

శా. ఆగారీశ్వరకీర్తనీయుఁడగుని న్నర్చింపఁగా లేని వా, రోగుల్గాక నిజానరోగు లయినన్ రోగ్యాను సంధానులే, మాగుర్వాజ్ఞ యథార్థ మాడితిని నీమంత్రంబె మంత్రంబురా, రాగద్వేషవిదూర ధీర ర... 7

మ. జగముల్ మూఁడు సృజింపఁ బ్రోవఁ బిదపన్ సం

హారముల్ సేయఁగాఁ, ద్రిగుణాకారముఁ దాల్చి
నట్టిపరమూర్తీ వాసుదేవాచ్యుతా, నిగమస్తు
త్య పవిత్రగాత్ర నృహరీ నీలాభ్రవర్ణా మహా,
రగతల్పా జనకల్పభూజ ర... 8

శా. నీచారిత్రము చెప్ప నద్భుతముగున్ నీనామసంకీ
ర్తనం, బాచండాలున కైన మోక్షమొసఁగున్
హత్యాదిదోషంబులన్, వేధించున్ విదళించుఁ
ద్రుంచుఁ దునుమున్ వేటాడు నంటంబడున్,
రాచుం ద్రోచు నడంచు నొంచు ర... 9

శా. తేజం బొప్పఁగ నీవె కావె మొదలన్ త్రేతా
యుగాంత్యంబునన్, రాజై పుట్టితి వింక నీకలి
యుగాంత్యంబందునన్ రౌత్తవై, వాజిందోలివిరో
ధులం దునుమ దేవా నీవ యొండెవ్వఁడా, వా
జాన్ రౌతును నీవె కావె ర... 10

శా. గాజుంబూస సురేంద్రనీలమణిఁగాఁ గల్పించు
చందంబునన్, బాజుంజర్మముమీఁది(బ)జేగడ
పాటిల్ బంగారు చేసిగతిన్, నాజన్మంబుఁ బవి
త్రభాజనముగా నన్నేలరా యేలరా, రాజీవాక్ష
కృపాకటాక్ష ర... 11

శా. నాజన్మాంతరపాపనాపళముసన్ నాపాలిభాగ్యం
బునన్, నాజాడ్యంబులు పోపురాలముతటిన్

నాపుణ్యపాకంబునన్, ఈజన్మంబున నిన్నుఁ గాం
ల్వాఁ గలిగెన్ హీనుండఁ గా నింక నే, రాజన్
నాకెదు రెవ్వ రున్నా ర... 12

శా. నేఁటం దీఱె ననేకజన్మములనుండేనర్చు వెంటా
డుచున్, వాటంబై చనుదెంచుపాపములు శ్రీవ
త్సాంక నీవంక నీ, పాటల్ పాడము సేయువారికి
మఱేల్ బాపంబులం బాయుఁ గ, ర్ణాటాధీశ్వర
యొంటిమిట్ట ర... 13

మ. పటునిర్ఘాతకఠోరనాదము ఘనబ్రహ్మాండభాండం
బు వ్రక్కలిలం జేయుచు వచ్చునప్పు డసురుల్
గాండీవినామంబు లెన్నుట మే లందురు వైష్ణ
వుల్ తలఁప రన్యుం గోరి యెంతంతదుర్ఘట
ముల్ వచ్చిన నిన్ను గాక ర... 14

మ. కొడుకుల్ బ్రహ్మలు కర్తఁ డీశ్వరగిరిశృంగాటం
బుపైఁ గాపురం, బుడురాజుం దినరాజుఁ గన్ను
లహిరా జయ్యాలమంచంబు నీ, పడఁతుల్
శ్రీయు ధరిత్రియున్ సుతు చెప్పన్ పేరు? నీ
కన్యు లా, రడిమర్త్యు లనలేరు కాక ర... 15

మ. పడిమీఁటంగ నమోఘమై నిగుడునీవాలమ్ము
వాలమ్ముఁ దాఁ, కెడునంచున్ మడ యొడ్డినన్
జమరిపైఁ గీల్కొన్న కారుణ్య మే, ర్పడ మున్నే

సినయమ్ము వేతె యొకనాఁ డాచమ్మునం ద్రుంచి పే,
ర్పడి తౌరా విలుకాండ్రలోన ర... 16

మ. చెడుగన్ గష్టుఁడ దుష్టచిత్తుఁడఁ బరస్త్రీలోలుఁ
డన్ బాలుఁడన్, జడుఁడన్ మూఢుఁడఁ గొండె
కాఁడను దురాచారి న్మిథ్యాత్ముఁడన్, గడుసన్
గాకరిఁ గల్లగుల్లఁ గపటిన్ గర్వి న్ననుం గావు
మూ,అడి యున్నాఁడను నీవె దిక్కు రఘు...

మ. అడిగేవిద్యలు లోను చేసితివి నన్నావంతయున్
వంతలే, కడియాసల్ గొనుచుం దురాత్మకుల నే
నర్థింపుచున్నాఁడ న,న్నఁడు గతించెదు నీవు
నన్ను బలె నన్నంటేవవా యేలయా,అడిఁ బెట్టే
వు గమావిహార ర... 18

మ. ప్రణుతింపన్ మృతదేహులఁ జూచి బ్రదికింపన్
బ్రహ్మరుద్రుల్ మరు,ద్గణనాథాదులు నోప రద్భు
తము గాఁగ న్నిదుభృత్యుండు లక్ష్మణుప్రాణం
బులు దెచ్చెఁ జచ్చినతతిన్ సంజీవనీప్రక్రియన్,
రణభూభాగములోనఁ దానె ర... 19

శా. ఏతాత్పర్యముగల్గి కొల్చెదవురా యేనేలని న్నెం
తురా,నీతో నాకుఁ బనేమిరా యనక మన్నింపం
దగున్ నన్ను నీ,చేతన్ మోక్షముగన్నవారి వి
నవా చిత్రంబుగా నిర్జరా,రాతిన్ జాతిఁ గిరాతుఁ
దాల్చి ర.... 20

శా. దాతల్ త్రాతలు దల్లిదండ్రులు మఱిన్ దైవంబు
లాప్తుల్ చెలుల్, భ్రాతల్ లక్కినవారు చుట్టు
ములు మీపాదాలమీఁద నాన నా,దాతల్ త్రా
తలు దల్లిదండ్రులు మఱిన్ దైవంబు లాప్తుల్
చెలుల్, భ్రాతల్ సర్వము నీవె కావె ర... 21

మ. శ్రుతిపాథోధి మథించి శాస్త్రమహిమ లన్వేధించి
యష్టాంగ, స్మృతులాలించి మహేతిహాసకథలుం
జింతించి నా రోక్తన,మ్మతమై నన్ను నాచరిం
చినమహామార్గంబు నీ సేవయు,ర్మతు లీమార్గమునం
గాన లేరు ర... 22

మ. మతి నూహింపరు కొందఱీసుకృత మేమార్గం
బునందున్న దు,ర్గతపోధ్యానము సాంగగాన
మును దీర్థస్నానముల్ దానముల్,గ్రతుసంధా
నము నేల నేలఁ దులసిం గద్యంబున్ [illegible]
నీ,ప్రతిమ ల్లేవా నమస్కరింప ర... 23

మ. సుతు లంచున్ హితు లంచు బంధుజను లంచు
న్దల్లులు న్దండ్రులున్, సతులున్ భార్యలు నంచు
నెంచుకొనుచున్ సంసారమోహాబ్ధిలో,గతజన్మం
బులఁ దేలుచున్ మునుఁగుచున్ గర్వించి నే
నిన్నా,రతముం గొల్వనివాని గర్లై ర....

మ. క్షితిలోఁ దామును బ్రహ్మసృష్టికిఁ బునస్సృష్టిన్

వినిర్మించియుఁ, గ్రతువిఘ్నం బొనరించు దాన
వుల వీఁగం దోలఁగా లేక నాఁ,డతిబాలుఁ నినుఁ
దోడు తోడుకొని పోఁడా గాధిసూనుండు నీ,
ప్రతివీరాగ్రణి యెవ్వఁ డింక ర... 25

మ. క్షితిలో నల్పులమిూఁదఁ జెప్పినకృతుల్ ఛీ! ఛీ!
నిరర్థంబులై, మతిం బాత్రము గావు మేఁక మెడ
చన్నుల్ నేతిబీరాకులుఁ, వితతప్రౌఢిమ నీకుఁ
జెప్పినకృతుల్ వేదాలు శాస్త్రాలు భా,రతరామా
యణముల్ తలంప ర... 26

శా. సంతానంబును బారిజాతకమహీజాతంబు మందా
రముఁ,జింతారత్నముఁ గామధేనువు సుధాసిం
ధూత్థమంబుఁ నదిఁ,జింతింపఁ సరిగావు నీకు
విజయశ్రీధామ యోరామ యుశ్రాంతత్యాగ
వివేకపాక ర... 27

శా. ఏదైవాలవరాలకంటె సుఖంబెవ్వానికైనఁ దు
దిఁ, నీదాత్మత్వము చెప్ప గ్రొత్త శరణంటేఁ
గాతు వింతేల నీ, పాదాంభోజరజంబు తాలిక
యునఁ బ్రాణంబు లీఁజాలు నో,రా దిక్పూరితకీ
ర్తిహార ర... 28

శా. విందుఁ వేదపురాణశాస్త్రముల గోవిందుఁ
ముకుందుఁ హరిఁ, విందుఁ వేల్పునునైన భ

క్తసులభుఁడ విశ్వంభరుఁడ సచ్చిదానందుఁడ
నందుఁడు కన్న చిన్నిశిశువుఁడ నాపాలిపాపాలిఁ
బాపుండో లేనరసింహులు నిన్ను గ... 29

శా. సందిన్ బూసలలోన నీకనచరత్నోపమంత్రరాజం
బుఁ జెప్పంగ వ్రాసి ధరించినాఁడు రిపు
వ్యూహంబులో నైన నెక్కండుం బోందక వజ్ర
పంజరములోఁ గాఁపున్న చందానఁ బాపుండో
లుఁ బగవారినేర గ... 30

మ. పృథగా దెవ్వఁడు నిన్నుఁ గొల్చినఁ గృపన్ వీక్షిం
చి వాఁడే పనో, రథసుల్ వేఁడిన నట్ల సేయు
దువుగా రక్షావిధేయుండవై, కథగా దీనవచనం
బు నిక్కమటులంగ దేవి మున్నేల సారథివై
తర్జును తీరుఁ దోల ర... 31

మ. ఘనసారంబును లోనికిం గొనిన శ్రీగంధంబుఁ
బైఁ బూసినన్, దినముల్ మర్దన జేసినన్ గడిగినన్
దృష్టంబులోనన్ దొలంగని దుర్గంధము నైజ
మిదాముత్తికిదొక్కల్ నమ్మి నిన్ గొల్వనేరని మూ
ఢాత్ముల నేమి చెప్ప ర... 32

మ. ఇనుమా బ్రాశ్రితు నిల్ప వాడ వినుమా తేమా
టయున్ సాయకం, బినుమా బ్రాహ్మణభూమిఁ
బూన విదిగా కిందొండు మేలందు నీ, వినుమా

తీదురితాంధకారపటలం బెరీతి వీక్షింతు వుగ్ర
నిశాటాంతక రామభద్ర ర... 83

మ. మును నాకెన్నఁడు వేదశాస్త్రపఠనంబుల్ రిత్త
తీర్థాటనం,బును దానంబును జేయఁగాను సతతం
బున్ నిన్ను సేవించి కీ, ర్తన చేసేమతి లేదు దా
నమున నర్థంబల్ప మింకెట్లు బో,గన నాదుష్కృ
తముల్ తొలంగు ర... 84

మ. మును నాకెన్నఁడు దోసముల్ గలవు నామ్రా
లన్ భయంబంగకే, మనినన్ గాలునిపోటుబం
టులీక నన్నా పేరు నా పేరు పెట్టినవానిన్ బర
లోకదూరుఁడని పట్టిదెట్లు బొంగుంచుబో,రన
రమ్మా యిష్ట దక్షించ ర... 85

మ. అనఘం బైనదశాశ్వమేధకృతపుణ్యస్ఫూర్తి నీ
కొక్కనూ, టు నమస్కారము సేయఁ గల్గునని
విందున్ యాగధర్మంబులున్, గొనసాగుం జన
నంబు లొక్కమఱి నీకున్ మ్రొక్కనేనిన్ బున,
ర్జననం బేది తలంచిచూడఁ ర... 86

మ. దనుజారిజ్వలనాంతకా సురసముద్రస్వామివా
యుత్రిలో, చనమిత్రాభవసూర్యసోమధరణీ
జాతాంబుజాతద్విష,జ్జనవాంగీరసశుక్రభానుతన
యస్వర్భానుకేతుప్రస, ర్థనముల్ నీవిభవం
బులౌర ర... 87

మ. కనుఁగొన్నప్పుడె గుప్పుదే నుజనుఁడై గాలుం
డు కాలుండు వెం,డనుచుఁ గోరంపనాగ కాగ్ను
లఁబడఁ గార్తించి యయ్యగ్నులఁ, మునుఁ
గంజాలఁ బరేత రాజునకు నన్నొప్పింపఁ గాఁబోకు
ము, గ్రనిశాటాంతక రామభద్ర ర... 38

మ. నిను సేవించెదనంచుఁ గోరుకొని యుండేవా
నికిఁ బూర్వకర్మనిమిత్తంబు(సు గ్రహనిష్టనులు
వేమాయింప)నీనష్టమా, విని చెప్పంబను ద్రోపదిం
గని బ్రహ్మాదుల్ ధ్రువుఁడు మున్ను, గనన రక్షిం
చుట కల్గదే రా ర... 39

మ. అనిశంబుఁ నినుఁ గొల్చువారు ప్రాణాం
తంబునఁ దో గబ్బా, ధనిశాత్రంబున రామరామ
యనుచుఁ బాత్రున్ న లేనుండిన, జననాథా
గ్రణి నీవు వారిరసనాస్థానంబున న్నిల్చి బోధన
రామా యనిపింతు వౌర ర... 40

మ. ఇనవంశోత్తమ వేదశాస్త్రములలో నేవింటి
నేవింటి కాఁ,బును నీకుం బ్రతిగాంచఁ నీకుఁ గల
బంటు న్నన్ను రక్షింపు కా, ఋనిబాల్యంగా విదళిం
పఁగావలయు నాలోనుండుమీ పుంచుమీ, ఆ
నమోఘాస్త్రమువిల్లుఁ బూని ర... 41

మ. జననాథాగ్రణి నిన్నుఁ గొల్చునతఁ డాచండా
లుఁడైనన్ బునర్జననం బొందక ముక్తిఁ గాంచు

నొనరఁగ సన్నుతుల్ దొనరఁ గాంచితినిఁ జనుఁ జంద్రాల
కులంబులోన నుతించం గోరి నీనామము, రక్షన
సేయఁగ నిలసించినేని ర... 42

మ. జనసిం జన్నొడు నీకు నీకసుపులో సర్వంబు
నుంసంగ సీతునికిస్థానము దుగ్ధవార్ధి నడుమఁ
యోగీంద్ర హృద్గేహ యే,మని పల్కింపుదు నీవు
హాత్త్వముల సర్వాశ్చర్యములో పుణ్యవ, రక్షన
రాజన్య యశోవిహార ర... 43

మ.జనకుం డా జనకుండు నీసతికిఁ గౌసల్యా యహా
ల్యాఘు,మోచననిఁ గాంచినత్రి పంక్తిరథుండా
సర్వేశ మీతంత్రి యే, మిసిమిత్తంబున నుద్భ
వించితి[1]వో నన్మెనెట్లునీపుట్టువు,గ్రనిశాటాంతక
రామభద్ర ర.... 44

మ. హనుమంతుం డొక యబ్ధి దాఁటు నని యేలా
ప్రస్తుతుల్ సేయఁగా, దనుజారాతి భవత్పదా
బ్జములు పృష్ఠంబునన్ని ల్పినా,ఘనపుణ్యుండు
భవాంబురాసులు తృణీకారంబుగా దాఁటు భో,
దన దానిపమునుఁ గొంకులేక ర... 45

శా. నీపాదోదక మస్తకంబు దదుముకొంటిం గొం
టి నాలోనికిఁ, నీపళ్లెంబు ప్రసాదముం గుడిచి

1 వి జెమ్మన్నిట్టు లీపుట్టువు.

తివి నీపేరునుం జెప్పితిని, నీపన్ముద్రలుదాల్చి
తిని భుజములని నీవింక న న్నేగతిని,బ్రాపై ప్రో
చెదొకాని పూని ర... 46

మ. తపముల్ చేసినఁ బోనిపాపములు మంత్రంబుల్
సమర్థంబుగా, జపముల్ చేసినఁ బోనిదోషము
నదీస్నానంబునం బోనిఘూర్, నవుకర్మంబులు నా
యము నొక్కమఱి శ్రీరామా యనేనూఁ కర్ణపు
టం బించుక సోఁకెనేని ర... 47

శా. కంపింతుని మును దండధారికిని పుణ్యాయంబు
వీక్షించి శంకింపని గారణ మేమి నాకిఁక నినుని
గీర్తింపుచున్నాఁడ బల్, దుంపల్ గట్టినఘోర
పాపములసంధు ల్గోసి సేసేతతిని, యింపం బైనది
నీచరిత్ర ర... 48

శా. నీమంత్రంబు సదా సదాశివుఁడు పత్నీయుక్తుఁ
డై కాశిలో, నేమంబొప్ప జపించుసంచు [1]శ్రుతుల
న్నిని నిన్నెవర్ణింపఁగా, నేమా నిన్ను నుతించు
వార మయినని నేనేర్చిన ట్లెన్నెదని, రామా
రాఘవ రామభద్ర ర... 49

శా. నీమంత్రంబు జపించుమానవులకుని నిత్యశ్రేయ
మౌనర్థముల్, హేమంబు ల్గొదుగుల్ తురంగ

---

1 శ్రుతులు న్నిన్నిన్ని.

ములు మత్తేభంబు లాందోళికల్, గ్రామంబుల్
నగరంబులుఁ విభవముఁ రాజ్యంబులుఁ రత్న
ముల్, రామారత్నము లేమిలెక్క ర... 50

శా. గోమేధాధ్వరమశ్వమేధశతముల్ గోదానభూ
దానముల్, హేమాద్రుల్ తిలపర్వతంబులునువ
ర్ణైభాశ్వదానంబులుఁ, నీమంత్రం బగునతఁరద్వ
యము[1]నే నీపుణ్యముంబోలవో, రామారాఘవ
రామభద్ర ర... 51

శా. గోమాంసాశని మద్యపాని సగరిఁ గొండీఁడు
చండాలుఁడుఁ, హేమస్తేయుఁడు సోదరీరతుఁ
డుఁగూడేకావళిఁ భుక్తిఁగాం, చేమూఢాత్ముఁడు
లోనుగాఁగలుగుదుశ్శీలాత్ము లైనఁ దుదిఁ,
రామా యన్నను ముక్తిఁ గాంత్రు ర... 52

శా. ఏమీ పాతకులార మాపురికి రా రీవుట్టునం
దున్నత, శ్రీమైఁ బోయెద రెందుకన్న జమునిఁ
గ్రేఁగన్నులఁ జూచుచుఁ, రామయ్యా యిఁక
నంచు పల్కి యపవర్గస్వర్గముం జొత్తురో, రామ
య్యా! నినుఁ గొల్చువారు ర... 53

శా. స్వామిద్రోహిని తమ్ముఁడెట్లు ఘనరాజ్యంబెల్ల
నీవిచ్చు టెట్లామాటల్ విని కాదె నిన్ను నడి

1 శాంతేపుణ్యముం.

గేయాసక్తి నాగున్న దోం, దేమిటీ పల్కులు వేస
రింప కేరి నీ వీరాదె పీపీపులో, గ్రామం బొక్కటి
చాలు నాకు ర... 54

శా. మామాయంచును మామమించు నెపుడున్
మాయల్గుం డుష్కర్గతిన్, హేమాద్రి ప్రతిమాన
స్థైమైన హారునిల్లిల్లు మోసేట్టంగా, సామర్థ్యం
బున [1]మేటి యిటాకం జనుడున్ సత్వంబె వర్ణిం
పుడున్, రామా రాఘవ రామభద్ర ర... 55

మ. కమరం గ్రాగినలోభివారాపిశాచిపున్కున్ గుక్క
మాంసంబు వ్, స్యమునో నాడుకోలిన్నమాలం
డయినన్ దశాశ్వపకర్మంబులన్, యమరూపంబుల
లోపలం బడంచు ఘనార్ణగ్రంబునన్ రామమం,
త్రముం జేర్కొన్నను నొర ధీర ర... 56

మ. యమరూపంబులలోపలం బడి మహాశ్వానాన్యంబు
నున్ బొందకుం, డ మునంబారంగ నన్నుం బ్రోచి
కరుణన్ సాయుజ్య మిమ్ము తుదిన్, శ్రీ మిరూపుం
దనరూపుగాం జెనిచి రక్షింపన్ విచారించునా,
భ్రమరంబుంబలె: బాపదూర ర... 57

మ. మమకారంబున సార్వకాలమును నీమంత్రంబు
వాక్రుచ్చుదెం, దము నాకుంగలుగంగని మ్మాటుల

1 వీడు మేటి యని నిశత్వంబు పర్ణింతు నో.

నైనన్ మృత్యువక్త్రమ్ము దూ, అము నిన్నుం
మతి దూఱ నంత నపవర్గస్వర్గమార్గంబు దూ,
రము గాకుండును మాను జేర ర... 58

మ. తమగర్వంబున వారు మూఢులగుచున్ దైవంబు
మంత్రంబు తం, త్రములన్ వీడఁగ నాడుచున్
దిరుగు నిర్భాగ్యుల్ మహారాజులై, మము నూ
రింపఁగ నేము నిన్నెఱిఁగి నీమంత్రం బెఱింగిన్
దరి, ద్రమతిన్ వేడఁగఁబోవు టట్లు ర... 59

మ. హిమధామప్రతిమానకాంతియుతులై యింద్రాది
దిక్పాలకుల్, తములన్ స్తోత్రము సేయ నుం
డుదురు సీదాసానుదాసుల్ సుగ, ప్రమదాపల్లవ
పాటలాధరసుధాపానాదికేలీవిహా, రములన్
మీఱుచు మీరుచూడ ర... 60

శా. మిమ్ముం గొల్వఁ దలంచి పాపముల నెమ్మిం జోఁ
పినా నింక నే, నెమ్మిన్ సౌఖ్యముఁ బొందువాఁడ
నగుచున్ నీమూర్తి భావించెదన్, రమ్మా వీని
తలంపు మేలని కృపన్ రక్షింప నాలోనికిన్,
రమ్మా నన్నుఁ గృతార్థుఁజేయ ర... 61

మ. ప్రమదారత్న మహల్య గౌతమునిశాపప్రాప్తిఁ
బాషాణరూ, పముతోఁ బెక్కుయుగంబు లుం
డఁగ పారబ్రహ్మాదులుం బాపలే, నిమహాపా

పముఁ బాపనోపినది కా నీపాదరేణుప్రకా, రము
నే నేమని సన్నుతింతు ర... 62

శా. నాయజ్ఞానముఁ బాపుమందు మదిలో నానాప్ర
కారంబులన్, గూయుం గూయు నదేమిరా యన
వు నీకున్ మ్రొక్కినా కుక్కినా, ఛీ యం చేటికి
రోఁతగించెదవు నీచిత్తంబు రాగుండినన్, బ్రాయ
శ్చిత్తము నాకు సిద్ధి ర... 63

మ. నియమంబొప్ప ననేకజన్మములనుండిన్ దాఁచు
కొన్నట్టిసం,చయదోషంబులు మాటమాత్ర
మునఁ గొంచుం బోవుచోరత్వ మెన్నియుపా
యంబుల నభ్యసించినవిధౌరా నీనామముల్
వేయు నా,రయులీల నివ్వరించుటల్లు ర... 64

శా. తారుణ్యోదయ యొంటిమిట్టరఘునాథా! నీకు
నేఁ బద్యముల్, నూటన్ జెప్పెద నూరఁ బేరు
వెలయన్ నూత్నంబుగా నంత నా, నోరుం
బావన మౌను నీ కరుణఁ గాంతున్ భక్తిన [1]న్నుం
దలున్, రారమ్మందురు గారవించి ర... 65

శా. చీరన్ దీయకు చన్నుగుబ్బలపయిన్ జీకాకుగాఁ
గాకుగా, జేరన్ దీయకు మందబోయఁ డిదె వచ్చే
ప్రొద్దు రావద్దురా,జారల్ మేనుల జారలం గవ

1 స్నుష్వరున్.

యు కృష్ణా ఏకపత్నీవ్రత, ప్రారంభం బిపు డేల
నీకు ర... 66

మ. తిరునామంబు ధరింపఁడేని నొసలన్ దిక్పూరితం
బైననీ, వరనామంబుఁ దలంపఁడేని మదిలో
వాంఛించి నీపాదపం, కరుహశ్రీతులసీదళోద
కముఁ ద్రాఁగండేని వాఁ డేఁటి నే,ర్పరి వైకుంఠ
పురంబుఁజేర ర... 67

మ. శరణం బన్నను మాటమాత్రమున విశ్వద్రోహి
తోఁబుట్టుకున్, గరుణాపూర్ణవిలోకనం బొదవ
లంకారాజ్యసింహాసన, స్థిరపట్టం బొనరించినాఁడ
నఁట యేదేవుంను నీసాటి యు,ర్వరలోనన్ భ
వరోగదూర ర... 68

మ. పరనారీకుచకుంభపాళికలపైఁ బాదాబ్జయుగ్మం
బుపైఁ, గరమూలంబులపైఁగపోలతటిపైఁగంఠం
బుపైఁ గొప్పపైఁ, బరువుల్ వాతెఱనాతలం
పులు మిమున్ భావింపఁగాఁజేసిన,ర్వరసాధీశ్వర
నన్నుఁ బ్రోవు ర... 69

మ. నరకుల్ గ్రాఁగినయిన్పకంబముల నంటంగట్టఁగాఁ
గొట్టఁగాఁ, బొరలం బొర్లఁగఁ గక్కుఱాలఁ
గొని వీఁపు ల్గోయఁగా వ్రేయఁగా, నరకావాసుల
లోన నుండుదురు నీనామంబు వర్జించిదు,ర్మరణం
బుల్గని చన్నవారు ర... 70

మ. పురసంహారునిచాపముం జెనుగుదంబుగా ద్రుంచి
పోర్వై వినఁగ, పరశూరగ్రభుజాంధు పోవిడుచునే
భంజించుఁ గొకంసు నిష్ఠురముల్ పల్కిన భార్గ
వుఁ నిజబలాటోపంబు వారించి నిర్భరశాంతం
బునఁ గాచితౌర ర... 71

మ. స్మరసంహారుఁడు గౌరిఁ బోత్తున భుజింపగా బిల్వ
నే గొను శ్రీ, వాగిసామంగళులు పేయు నెన్న
దను నిత్యంబైననో మన్న నో, యరవిందానన వే
యునేమిటికి రామా యన్ననుం జాలు మం, త్రర
హస్యంబుఁ దలంతు నేను ర... 72

శా. బాలత్వంబునఁ గొంత కాలము వృథాపాపంబు
దుర్బుద్ధినై, చాలం జవ్వనమందు గర్వమతినై సం
సారినై దుష్క్రియా, బాలభ్రాంతిఁ జరింతుఁ
గాని నినుఁ గాంతుం గొల్వలేనయ్య హా, రాళం
బైనది చింత వంత ర... 73

శా. సాలగ్రామశిలాశిలోచ్చయగయాస్థానప్రయాగ
స్థలుల్, పోలగా జూచెద నంచుఁ బోవఁ దలఁ
తుగా బోలేను మీదాసులగా, బోలే నన్నను
బుద్ధిపుట్టదిఁక నేఁ బుణ్యాత్ముఁ డౌ ట్లు హా,
రాళం బైనది చింత వంత ర... 74

మ. కొలువంజాలక మాన నీసుతులు పెక్కుల్

సేయుటల్ మాననిఁక, దలఁపఁ జాలకమాననిఁక
గలసి నీదాసాదివర్గంబుతో, నిలువంజాలకమా
ననేఁగడపటఁ నీనామముల్ విన్నవా,రలకుఁ
గల్గును మోక్షలక్ష్మి ర... 75

మ. తలఁపఁ జిత్రము నీమహాత్వములు నీదా
సుల్ మహాభాగ్యవఁ, తులు త్రైలోక్యమునఁ
బదస్థులు ధ్రువుం డుండుఁ నభోమండలిఁ, బలి
పాతాళమునఁ విభీషణుఁడు భూభాగంబునఁ
బద్మజ,ప్రలయం బైనను బోవ రౌర ర... 76

మ. చెలఁగఁ మర్త్యులు వేఁగి లేచి తమచేసే వెల్లఁ
బాపంబు లీ,కలుషంబుల్ బెడబాయు పేదిగతి
యింకఁ ద్రోవ యొండెడ్డి పు,ర్వ్యలగుంటం బ
డఁబోకయుండ దయనేర్పఁ బుద్ధియుఁ గల్గు
వా,రలు నీసేవకు లౌట లెస్స ర... 77

మ. కలకాలంబు వ్రతంబులుఁ దపములుఁ గావించి
యనుగ్ల ల్గుదిఁక, గలకాలంబును బోలె నిర్జ
రపురీకాంతాకుచాలింగనం, బుఁ గొన్నా ళ్లను
భవించి క్రమ్మఱ నిలం బుట్టేదినే మెచ్చ ని,ర్మలము
క్తుల్ నినుఁ గొల్చి కాంతు ర... 78

మ. నిలువెల్లఁ బులకాంకురంబు లొదవఁ నీపాద
తీర్థంబుతోఁ, దులసీవర్ణ మొకించుకంతఁ గొనినఁ

దోషాలు ఖండింపఁగాఁ, బోలపాతకుల్ దినఁ గాన
నంబులఁబడన్ బోనేలమోతుంబుగా,రలసు న్నా
రల నేల గల్గు ర... 79

మ. చెలువం బొప్ప సువర్ణముద్రలొసరుల్ చెల్లించు
టక్రొత్తగా, కలనీముద్రలు చూపఁ జెల్లుబడి
చక్రాంగను వేయించుమయం, జలనాథాగ్రణి క్రొ
త్త నీబలిమి నానావర్ణవుం దోయము, ద్రలు చె
ల్లించితి నిందు నందు ర... 80

మ. ప్రళయాపాదితకాలమృత్యు[1]నిభ యారాకాని
రాగా వా,దులు వారింపఁగ[2]నోప నింక నెటుచో
త్రుడన్ నోర్చుఁ గాకన్న నం, చలితుడన్ గొల్లకుఁ
గాచి తాటకను శస్త్రజ్వాలచేఁ ద్రుంచిదో, గ్బల
శక్తిన్ విలసిల్లి తార ర... 81

మ. చిలుకన్ ముద్దులు చిల్కఁ బల్కుతఱి రాజీ
వాక్షీ యొక్కర్తు ని,చ్చలు సోంఘు ంమరా
మయనినన్ సాలోక్యసామీప్యముల్, కోలఁదు
ల్మి అంగ నిచ్చినాఁడవట సిరున్ బిష్టపే గిష్టవా,
రలపుణ్యంబున కెద్ది మేర ర... 82

మ. ఇల నిన్నున్ దొలుబామునం దలఁపన్రై తీజన్మ
మందైన నా, తలఁపు ల్మిపదపంకజంబులపయిన్

1 నగు నా. 2 నేర.

దాపింతు నే నింక బి, ఙ్గలలోఁ జెట్టులలోన
నంబువులఁ బట్టం బుట్టఁగా నోపఁగ, ర్మలతాబం
ధముఁ బాపుమయ్యా ర... 83

మ. ఇల నీమీఁదను జాల భక్తిగలవాఁ డేచెట్టవాఁ
డైన నే, ఖలుఁడైనన్ శుది నుత్తమోత్తముఁ
డగున్ గాదన్నఁ గొంగిడ్చెదన్, దెలుప న్నిల్చిన
నాఁడుకొన్న పరవాదిన్ గెల్చెదన్ వేదశాస్త్ర
లసద్వాక్యనుతప్రతాప ర... 84

శా. దేవా! నాదోఁవిన్నపంబు గల దేదీ యాంటివా
వింటివా, త్రోవన్ దండధరుండు దుర్గతులకై
త్రోవన్ విచారించునో, యేవిఘ్నం బొనరించు
నో యెటుఁగరా దా ముక్తికిన్ బోవుచో, రావే
వెంబడి నింత నంత ర... 85

శా. గోపం దొల్తటిజన్మకాలముల నీకుం బంటఁ
గా నైతిఁ గాం, చీ వక్రంబులెకాక నాకు నివి
లక్షింపంగ జన్మంబులా, చావుం బుట్టువు మా
న్పుకోపలయు నీజన్మాన నీవాఁడనై, రావా సామ
ది కింకనైన ర... 86

శా. చావు ల్మర్త్యులకెల్లఁ గల్గుటలు నిస్సందేహము
లేహముల్, చేవ ల్గల్గిననాఁడె శ్రీగిరి గయా
శ్రీ వేంకటాహోబిల, గ్రావప్రాంతములందుఁ జేర

వలెఁ జేరంబోవ కేలబ్బు నా, గ్యావాణీస్తుత మో
హలక్ష్మీ ర... 87

శా. శ్రోనన్ మానవుఁ డొంటిఁ బోవుతఱి నీస్తో
త్రంబు వాక్రుచ్చినన్, నీవుం గన్నాఁడుఁ దోడు
వత్తువఁట శా నెయ్యంబు తియ్యంబుగా, నీవం
టాప్తుఁడు నిన్నుఁ బోలుహితుఁడున్ నీవంటిభ
క్తప్రియుఁ, బ్రాపీఁబ్బుండును లేఁడు చూడఁ ర...

మ. నవనీతంబుల కేల పాతి నన్ను గా నాయన్న గా
వన్న నా, యుని దూతిల్లంబులు గాఁగ గోపికలు
నీయింటన్ బదార్థంబు లై, యన్ని లే వంచు
వచించునమ్మకడ కొయ్యం జేసు నీచేయి మా, రవి
నోదంబులు నేఁ దలంతు ర... 89

మ. వివిధబ్రహ్మాలయంత్యకాలముల నేసినిల్వ వావే
ళలన్, ఘుర్రుంణుండుండు శిఖీషణుండు బలియుం
డున్ వారు నీదాసులై, నవిశేషంబునఁ గాక త
క్కొగుల కుండంబోలునే యింద్రుసు, ద్రవిరించి
స్తుతకార్యసార ర... 90

మ. చెవి నీనామము విందునో యని కడున్ శంకించి
కర్ణంబులన్, రవము ల్మిణిఘంట లంట నిడి ఘం
టాకర్ణుఁ డే తేరఁగా, నని చూచే వర మిచ్చినాఁ
డవఁట నీయంఘ్రిద్వయీసేవక, ప్రవరుఁ గాచుట
యేమి లెక్క ర... 91

మ. రవిసూనుఁ బరిమార్చి యింద్రసుతునిఁ రక్షించినాఁ డందునో, రవిసూనుం గృప నేలి యింద్రసుతుఁ బోరం ద్రుంచినాఁ డందునో,యివి నీ యందును రెండునుంగలవు నీకేదిష్టమౌనో కదా, రవివంశాగ్రణి తెల్పవయ్య ర... 92

శా. దోషంబు ల్కులపర్వతంబులకొలందుల్ గల్గినన్ గల్గనీ, మీసంకీర్తనశబ్దమాత్రమున భస్మీభూతముం జేయఁగా, త్రాసు ల్కోటిసహస్రముల్ గలిగి యెత్తన్ రానికాశ్వాసవున్, రాసు ల్సోఁకిన నిప్పువోలె ర... 93

మ. కసుమాలం బగుదేహి పుట్టువుల నీకష్టంబులం బాసి దీప్యసుకాయం బొనరింతు వెవ్వఁడుసినున్ వాక్రుచ్చినన్ యోగిమా, నసగేహంబుఁనుండి లోహము సువర్ణచ్ఛాయగాఁ జేయఁగా, రసవాదంబులు నేర్చి తౌర ర... 94

మ. పసులం గాచినగొల్లవాఁడ వనుచున్ భావింతు నెంతున్ మదిన్, ముసలిప్రాయమువాఁడ వైతి వనుచున్ మూర్తిత్రయాకారునిన్, పసుభాధీశ్వరు నెంతు నిక్క మెఱుఁగన్ సర్వాపరాధిన్ గృపా, రసపాథోనిధి కావుమయ్య ర... 95

మ. పిసిడిం జూచి మహాప్రదాత యనుచున్ బీభ

భక్తులగాంగునిన్, బ్రసవాస్త్రప్రతిమానరూపుఁ
డనుచున్ బందన్ బ్రియంబంద గ, బ్రసూనమా
హంతకుఁ డంచు నెప్పుడు నరస్తోత్రంబుఁ గావిం
చు నీ, గసుఁడన్ నిన్ను నుతింప నేర ర... 96

మ. బహురూపాలు ధరించుకొందును ప్రియాభా
షాంగము లొప్పఁగా, బహుకాలంబులనుండి
యాడితి నీఁకన్ బ్రాల్మాలి నట్లచెయ్యనీన్, గహాలం
బెట్టక చాల్పరే యనుము నీకాప్యగంబు నే నో
ల్లనా, గ్రహాద్రైలేయమహాపహర ర... 97

శా. మోహావేశ జనించు నాకు నిది నేచూ కాని
యీజన్మనుం, దక్షిణోదయ ముక్తికే స్వచోడ
యం డాపుణ్యనిం జెప్పెదో, దశు. స్తుత నీవె
కర్తనయునన్ నక్కోల నీపే ననున్, రక్షింతో
రెంటుఁగంగఁ జెప్పు ర... 98

మ. అక్షీణప్రతిమానదానవిభవాహంకార పారీణ
రామా, రక్షోదైత్యమదాపహారవిబుధత్రైలోక్య
సంరక్షకా, దక్షధ్వంసవధూటికానినుత నీదాసా
నుదాసుండ నన్, రక్షింపంగదవయ్య నీవు ర...

మ. చదువుల్ ద్రొంగిలి సోమకానురుఁడు భాషాభర్త
కూపెట్టఁగా, నుదధుల్ సొచ్చిన వానిఁబట్టుటకు
నుద్యోగించి మత్స్యంబవై, యుదరంటన్ రిపుఁ

ద్రుంచి వేదములు తేవా దేవ శాండిల్యనా,రద
శాండిన్యనుతప్రతాప ర... 100

*మ. దనుజాధీశులు నిర్జరాధిపతులున్ దామందఱున్
మందరన్, ఘనసత్వంబున నెత్తివైచి జలధిన్ గ
ర్వంబుతోఁ ద్రచ్చుచో, మునుఁగం జారక
యుండఁ గచ్ఛపమవై మున్నీటిలో నుండు వ,ర్త
నమే నాత్మఁ దలంచుచుండ ర... 101

మ. ధర కల్పాంతమునన్ గరంగఁబడి పాతాళంబులో
[1]నంటినన్, దొరయన్ దొల్లిటియట్లగా నిలుప
నుద్యోగించి క్రోడంబవై, పోరి నఖ్యాతల మె
త్తినట్టిఘనదర్పున్ నిన్ను భావింతు ని,ర్భరకారు
ణ్యనిరూఢ చిత్త ర... 102

మ. వడుగా నీవడుగ న్నెఱుంగ విట నల్పం బైనవా
సంబు న, న్నడుగన్ వచ్చితి వన్నఁ గన్గొని బలీం
ద్రా నాకు నీవిచ్చుమూఁ, డడుగు ల్మూఁడుజగంబు
లంచుఁ గొనవా [2]యాద్యంతముల్ మాట మా,
ర్పడ నాడే [3]మతి కాఁడ వౌర ర... 103

*మ. అమరుల్ రాక్షసనాయకుల్ కడఁకతో నత్యంతగర్వంబు
నన్, దమసత్వంబున మందరాచలముచేఁ ద్రచ్చంగ నం
భోధిలో, రమణన్ దక్కి మోచి కాచినజగత్ప్రాణుండ
వూర్మావతా,రమనంగా మతి నీవె కావె ర...

1 (జొచ్చినన్. 2 యత్యంతమున్. 3 మడికాఁడవాడు.

శా. వత్సాఁగాక మురాంతకుండు గలఁడా యెందైన
నిండైన నీ,† చేతల్గానుమటంచుఁ దండ్రిసుతునిన్
స్తంభంబులోఁ జూపరా, చూతా మన్న నృసిం
హారూపమున వచ్చి యుండవా చెండవా, రాతిం
బోలిన దైత్యుమేను ర... 104

మ. సమరక్షోణులఁ బాఱఁబాఱఁగ జరాసంధాదు
లన్ ద్రుంచి చం, దమదాఘ్రీలుని ధేనుకాసురుని
చట్టల్చీరి ముష్టిప్రహా, రములన్ ముష్టికు నా
ప్రలంబదనుజున్ భంజింపి తా రేవతీ, రమ
ణాకారముఁ దాల్చి యొప్ప ర... 105

మ. నిను నారాయణమూర్తిగాఁ దలఁచుచున్
సిదంష నావందకా, వనవాచంయములెల్లఁ జేరి
కొలువన్ శౌరిం గృపన్ జూచుటల్, వనధిం గ
ట్టుట బాణముం దునుముటల్ వర్ణింతు రామావ
తా, రనిరూఢాకృతి నిన్ను నోర ర... 106

మ. అమరారాతివధూటికారమణుల న్మత్యర్థనారా
యణ, ద్రుమముం గౌఁగిటఁ జేర్పఁజేసి వ్రతముల్దూ
లించి బుద్ధావతా, రమునన్ రుద్రసహాయమై
త్రిపురముల్ భగ్నించి తా రారధీ, రమునిస్తుత్య
యశోవిహార ర... 107

† చాఁతన్.

మ. కలికాలాంతమునన్ గిరాతజనముల్ గర్వించి
చంచత్కృపాంతులనెల్లన్ విదళింపుచున్ గృత
యుగధర్మాంశంబుఁ గావింప నిం, పలరన్ గల్కివి
గాఁగనున్న హరి నిన్నశ్రాంతముం గొల్చువారలు
పుణ్యాత్ములగణ్యశూర రఘువీర జానకీనా
యకా. 108

ఒంటిమిట్ట రఘువీరశతకము

సంపూర్ణము.



# పీఠిక.

---

దేవకీనందనశతకము రచనాక్రమము కవితాధారం బట్టిచూడఁ బూర్వకవికృతమని తోఁచును. ఇందలి పద్యములు శ్రీకృష్ణభగవానుని లీలావిహారాదికములను గొండాడుచు విష్ణుమహిమాదికములఁ బ్రశంసించుచు మృదుమధురపదగుంఫనములతో సుకుమారములగు సమాసములతో నలరారుచున్నవి. ఇందలి కృష్ణలీలావర్ణనములలోని పద్యములు శ్రీకృష్ణకర్ణామృతము ననుసరించి వ్రాయఁబడినవి విశేషించి కలవు. దృష్టాంతమున కొకదానిని జూపుచున్నారము.

ఉర్వ్యాం కోఽపి మహీధరో లఘుతరో దోర్భ్యాం ధృతో లీలయా
తేన త్వం దివి భూతలే చ సతతం గోవర్ధనోద్ధారకః
త్వాం త్రైలోక్యధరం వహామి కుచయో రగ్రే న తద్గణ్యతే
కింవా కేశవ భాషణేన బహునా! పుణ్యైర్యశో లభ్యతే.

ఈశ్లోకము ననుసరించి వ్రాయఁబడిన పద్యమీశతకమున 15-వ సంఖ్యలో నున్నది. ఇటులె కొన్నిపద్యములు భక్తిరసప్రతిపాదకములగు శ్లోకములకు ఛాయలుగాఁ గానుపించుచున్నవి. ఇందలి ప్రతిపద్యము కదలీపాకములో సుకుమార

సమాసకల్పితమై యుంటచేఁ బఠనయోగ్యముగ నున్నది. శతకమున 100 పద్యములు మాత్రమె కలవు. ఫలశ్రుతి తెలుగుపద్యము కందపద్యముగ నున్నది. కవిచరిత్రముగల పద్యము స్తుతివిషయక పద్యములు లోపించి యుండునని తోఁచుచున్నది. శతకమువలన మాత్రము గ్రంథకర్తను నిరూపింప వీలు చిక్కదు గాన, సాధనాంతరము లన్వేషించి గ్రంథకర్తృనామము కాలము తెలిసికొనఁ బ్రయత్నింపుదము.

జక్కనకవి విక్రమార్కచరిత్రమునఁ గృతిపతివంశావతారముఁ జెప్పుకొనుచుఁ గృతిపతితండ్రి యగు జన్నమంత్రి నీవిధముగాఁ బ్రశంసించి యున్నాఁడు.

సీ. పరమపావిత్ర్యంబైన పద్యశతంబున
దేవకీతనయుని దేవుఁ జేసి
... ... ... ... ...
హారితమునివంశరత్నగర్భాకరేంద్ర
చంద్రుఁడై యొప్పు సిద్ధయజన్నమంత్రి.

దీనివలన దేవకీనందనశతకము రచించినది హారితసగోత్రుఁడగు జన్నమంత్రియనియు నతఁడు దేవరాయ మహారాయల యాస్థానమున మంత్రిగ

నున్నటులఁ దెలియుటచే క్రీ. శ. ౧౪౨౨-౧౪౪౦ లోగనుండియుండునని యూఁ దలంప వీలుకలుగుచున్నది. ఇతరాధారములు లభించువఱకు దేవకీనందన శతకము రచనాకాలము గ్రంథకర్తృనామము పై నిర్ణయముతో సరిపుచ్చుకొనవచ్చును. ఈశతకమున వ్యాకరణదోషములు గనుపట్టుచున్నవి.

అయినను అప్పకవివంటి లాక్షణికుఁడు ఇందలి పద్యములు ఉదాహరణమునకుఁ దీసికొనుట వలన నీశతకప్రశస్తి యప్పకవి కాలమునకె సుప్రసిద్ధముగా నుండె ననుటకు సంశయము లేదు. లిఖిత ప్రతి యొకదానిలో నీశతకము కవిరాక్షసుఁడు వ్రాసినటులఁగలదు. కవిరాక్షసుఁడేజన్న య్యకవియో యాబిరుదనామ మెవరిదో యెఱుంగ వీలుకాదు. మఱియు నాపద్య మొకప్రతియందే గానవచ్చుట వలన నెంతవఱకు విశ్వసనీయమో యెఱుంగనయితి గాదు.

ఈ శతకమును నిర్దుష్టముగా ముద్రించి యాంధ్రదేశీయుల కందించిన వావిళ్లవారి ప్రయత్నము ప్రశంసాపాత్రము.

నందిగామ }
1-1-25 }

శేషాద్రిరమణకవులు,
శతావధానులు.

శ్రీ కృష్ణాయ నమః.

వెన్నెలకంటి జన్నయ్యమంత్రికృత

# దేవకీనందనశతకము



శా. శ్రీకైవల్యరమాధినాథ నిను సర్థిం గీర్తనల్ జే
సి కా, దా కంజాతభవేంద్రనారదశుకవ్యాసాంబ
రీషార్జునుల్, నీకారుణ్యముఁ గాంచుటల్ వసుమ
తిన్ నేనెంతధన్యుండనో, నాకుం జేకురె నట్టి
భాగ్యములు కృష్ణా దేవకీనందనా. 1

శా. శ్రీవైకుంఠనివాస గోత్రధర లక్ష్మీనాథ గోపా
ల లీలావిర్భావ పతంగవాహ యదువంశాంభో
ధిచంద్రోదయా, నీవే దిక్కని యున్నవాఁడను
దయన్ వీక్షించి రక్షించవే, నావిజ్ఞాపన మాల
కించు మది కృ... 2

శా. శ్రీరామావసుధాకళత్రములపైఁ జెన్నొందుపా
దాబ్జముల్, గారామారఁగఁ జూచి శేషఫణి
దాఁ గౌతూహలంబొప్పఁగా, క్షీరాంభోనిధిఁ బ
వ్వళించి యమరుల్ సేవింపఁగా నొప్పుని, న్నా
రాధింతు మదీయచిత్తమునఁ గృ... 3

శా. నీడల్ దేతెడు చెక్కుటద్దములతో నిద్దంపుఁ గెమ్మోవితో, కూడీకూడని చిన్నికూఁకటులతో గోపార్భకశ్రేణితో, క్రీడాకూవ్యకటీరకుండలముతో వేడ్కన్ వినోదించుచు, న్నాఁడా శైశవమూర్తి నేఁ దలఁతుఁ గృ... 4

శా. అందెల్ చిన్నిపసిండిగజ్జియలు మ్రోయన్ మేఖలాఘంటికల్, క్రందై మ్రోయఁగ ... రేక నుదుటన్ గంపింప గోపార్భకుల్, బృందారుల్ గన వెన్నముద్దలకునై వర్తించుమీ బాల్యవుం, జందంబౌ దివిజుల్ నుతించుటలు కృష్ణా దేవకీనందనా. 5

శా. వేదోద్ధారకుఁగా సుధాప్రభవుఁగా విశ్వంభరాధారుఁగా, ప్రహ్లాదావిష్కృతుఁగాఁ ద్రయీవటువుఁగా వర్ధిష్ణుతాయుష్మఁగాఁ, గోదండాశుగపాణిఁగా బలునిఁగా ఘోరవ్రతచ్ఛేదిఁగా, నాదిబ్రహ్మముఁగాఁ దలంతు మదిఁ గృ... 6

మ. అమరుల్ స్తోత్రిక్కులచే మునుల్ నుతులచే నార్యుల్మహానిష్ఠచే, సమరోత్సాహజనుల్ పునశ్చరణచే సాధుల్ దయాబోధచే, నమితోదారకళాఢ్యులక్షణలచే నథ్యాత్మ వైరాగ్యంబుచే, సమతం గాంచిరి మీపదాబ్జములు కృ... 7

మ. జపముల్ సేయఁగ నేర నీమమున నిచ్చల్పూజ
సేయంగలే, నుపవాసవ్రతభక్తిచొప్పెఱుఁగ
వేదోక్తక్రమస్థుండఁగా, నపరాధంబులు నాయె
డం దలఁచు నేనజ్ఞాని నెబ్భంగులన్, జపలుం డం
చు నుపేక్ష సేయకుము కృ... 8

మ. సుకరంబై సురసేవ్యమై సులభమై సువ్యక్తమై
యుక్తమై, ప్రకటంబై పరమార్థమై ప్రమదమై
ప్రదోక్తమై పథ్యమై, యకలంకామృతమై య
మోఘతరమై యానందమైయందమై,సకలంబున్
భరియించు మీనామహిమ కృ... 9

శా. కొండల్వ్రాంటికవీశ్వరుల్ శతకము ల్గూర్పంగఁ
గోటానకో, ట్లుండన్ నీవును జెప్పఁబూనితి వదే
మో యంటివా వింటివా, వండేనేర్పులఁ బెక్కు
రీతుల రుచుల్ వర్తింపవే శాకముల్, దండిన్
నామన వాలకింపు మదిఁ గృ... 10

శా.చన్నే నిన్నును బాలుఁగాఁదలఁచి యిచ్చెంబూత
నా కాంతదాఁ, జన్నుల్నిండఁగఁ జేఁదుఁబూసికొని
యాచన్బాలు నీకిచ్చినం, జన్నుంబాలకు లో
నుగాక యసురన్ సాధించియాయింతికిన్,సన్నన్
ముక్తి యొసంగి తీవు భళి! కృష్ణా దేవకీనందనా.

మ. విలసిల్లన్ పదియాఱువేలసతులన్ వీక్షించి వా

రిండ్లలో, పలవర్తించుచు నుండి నీటఁ గలగో
పస్త్రీలనెల్లన్ గడుం, బలిమిన్ బట్టి రమించినాఁ
డవు భళీ ప్రాజ్ఞుండ నీవాదు భూ,స్థలి నీవేకద కాం
టదేవరవు కృ.... 12

మ. పాలుపొందన్ నడిరేయిఁ గుక్కుటరవంబుల్
చూపి గోపాలకా, వళి విభ్రాంతులఁ జేసి మంద
లకు న్నై పారేగఁ దత్కామినీ, కలనాయత్న
ము కామ్రచూడగతులం గావించి నీకీర్తి రచ్చ
ల కెక్కం గడుగొయ్య దేవరవు కృ... 13

మ. అనిరుద్ధాచ్యుత యీశ కేశవ ముకుందాధోక్ష
జోపేంద్ర వా, మన దామోదర చక్రపాణి
హరి రామా శౌరి శార్ఙ్గి జనా, ర్దన పీతాంబర
భక్తవత్సల నమో దైత్యారి వైకుంఠ వా, సనృ
సింహాంబుజనాభ ప్రోవు ననుఁ గృ... 14

మ. ఇల గోవర్ధన మెత్తితీ వనుచు బ్రహ్మేంద్రాదు
లెంతో నినుం,బలుమారున్నుతులొప్పఁ జేసెదరు
పద్మాక్షా కుచాగ్రంబునం, జాలక న్నెత్తినరాధ
నెన్న రిదిగో పొంపొంద సత్కీర్తి ని,శ్చలపుణ్యం
బునఁ గాక చొప్పడునె కృ... 15

శా. మాలిం బింఛపుదండ యొప్పగ నటింపంగాను
శృంగారవున్, శ్రీ లెంచంగను పిల్లఁగ్రోవిరవ

ముల జేకోల ముం జెక్కుచుల, గేలల మెచ్చొ
నరింపఁ గోపకులతోఁ గ్రీడారసస్ఫూర్తినీ, వాలం
గాచువిధంబు నేఁ దలఁతుఁ గృ... 16

శా. పెచ్చుల్ ప్రేలుచుఁ బిల్లఁగ్రోవిరవముల బెం
పొందఁగాఁజొక్కుచుల, నిచ్చల్ నిన్ను భజింప
గోపగణముల నిత్యోత్సవక్రీడమై, నిచ్చల్
మచ్చికముచ్చటచ్చుపడఁగా పొచ్చించి కీర్తించి
నీ, సచ్చారిత్రము విన్నఁ బుణ్యమగుఁ గృష్ణా
దేవకీనందనా. 17

మ. లలనాకుంచితవేణియుం దడవ మొల్లల్ జాజి
కస్తూరికా, తిలకంబుం గఱఁగంగ లేఁతనగవుల
దీపింప నెమ్మోమునల, దళుకుల్ చూపెడి
చూపు లుల్లసిల నానారీతులల వేణువు,ష్కల
నాదంబుల పెంపుఁ జూపుదువు కృ... 18

మ. కలకాంచీమణికింకిణీమధురనిక్వాణంబు మంజీర
మం, జులరావంబును గొంతకొంత వినవ
చ్చెల బట్టలేనైతి నం, కిలి నిద్రించుట మోస
పుచ్చె హితవాగ్గేయుండు నేఁడంచు ని, చ్చలు
మీశౌర్యము లెంచు గోపతతి కృ... 19

మ. కలనైనల నగిరైనఁ గోప మెసఁగంగా నైనమీ
నామ న్నిర్మలవర్ణద్వయ మెవ్వ రేఁదలఁచినం బా

ఘోఘముల్ వ్రాయు నుజ్జ్వలభాస్వప్రతిమానచం
డకిరణవ్రాతాపహాతిం జీకటుల్, చలనం బంది
తొలంగుచందమునఁ గృ... 20

మ. నిను సేవ్వాఁడు దలంచు నీసుహితు సర్శింపంగ
నెవ్వాఁడు నేర్చునఁబూనుఁగా నినుగొల్చునట్టిఘ
నుఁ డాపుణ్యాత్ముఁ లోకైకమాన్యుసింగాఁ ధన్యు
నిఁగా వివేకనిధిఁగా సుదర్శనుణాంభోధిఁగా, నని
శంబుం గొనియాడఁ గోరుదును కృ... 21

శా. శీలంబుఁగా గులముఁగా వివేకనిధి లక్ష్మీకాంతసంతు
ష్టస్థితిఁగా, పాలిం బాయకయుండును కాముకుఁడహ
హంకారవృత్తిఁగా సదా, స్త్రీలోలుండన రాధతోఁ
జెనఁగూట చిత్రంబులు నెన్నిన నీ,జాణం బేమని
సన్నుతించెదను కృ... 22

శా. శ్రీలక్ష్మీధవ రుక్మిణిం గలసి సూర్యుఁగా మిత్రవిందా
సునం,దాలోలాక్షులఁ గూడి జాంబవతి సత్యా
లక్ష్మణాభద్రలఁగా,కాళిందిఁగా మరుకేళిఁ దేల్చితివి
శృంగారాంగగోపాంగనా,జాలంబుఁగా దనియిం
తు వారతుదఁ గృష్ణా దేవకీనందనా. 23

శా. ముద్దు ల్గూల్చినలాగా వేగ మనిలో మన్నించి
గాండీవికిఁగా, బుద్ధుల్ సెప్పినలాగా సోదరస
ముష్పంగఁగా యశోదమ్మకుఁగా, ముద్దుల్గా నటి

యించులాగొ వరుసన్ ముచ్చెళలన్ వేడుకన్,
చద్దు లెక్కి రహించులాగొ ధరం గృ... 24

మ. చరణాబ్జంబులు పీడ్వడన్ నిలిచి యోజన్
ధట్టిలోం బిల్లంగ్రోల్,కర మొప్పారంగ నుంచి
యింపొందనం జంకన్ గోల నందిచ్చి బ,ల్యుర్వరుగో
పాలురుజుట్టునుంగొలువ వేల్పుల్ గ్రుక్కిళుల్మ్రిం
గంగా,నరయం జల్ది భుజింపవే యడవిం గృ... 25

మ. మెఱుంగు ల్దేఱుమహేంద్రనీలనిభ మహామేనన్
సమీపాటగో, ఖురనిర్ఘాతధరాపరాగలవపం క్తు
ల్గప్పంగానొక్కచేం,బురిగోలొక్కటం బాఱకుండం
గొనుచుం బొల్పొంద గోధుగ్జనాం,తరవర్తిష్ణుండ
వైననిన్ గొలుతుం గృ... 26

శా. ఆధివ్యాధిహరంబు జన్మమరణవ్యాపారదుష్క
ర్మదు,ర్బోధావ్యాప్తినివారణంబు సతతస్ఫూర్జజ్జ
గద్రక్షణో,న్మేధాయుక్తము భక్తవాంఛితఫలా
నీకప్రథాసైకదీ,క్షాధౌరేయము నీమహామహి
మ గృ... 27

శా. హాలాహలశిరోధిమాలినయనోద్యద్ధూమధూమ
ధ్వజ,జ్వాలాఖీలకరాళరూక్షవిషనిశ్వాసోష్ణకృ
ష్ణానదాం,భోలీలాస్పదకాళియస్ఫుటనటద్భోగా
గ్రమధ్యంబునన్, హేళిన్ దాండవమాడు నిన్
దలంతు గృ... 28

మ. తినదే చెట్టున నాకు మేక గుహ గొందిం బాము నిద్రింపదే, వనవాసంబునఁ బక్షులుఁ మృగములుఁ వర్తింపవే నీటిలో, మునుకల్ వే యవె మత్స్యకచ్ఛపములుఁ మోక్షార్థమా ముక్తి కిఁ, మన సే మూలము నీదుభక్తులకు కృష్ణా దేవ కీనందనా. 29

శా. పంటం గొంటగ మీమహాత్త్వమును సుగ్రీవుఁ దగ్నిప్రాప్తిచే, ఘంటాకర్ణుని సుగ్రసేనతనయుం డైనల్లకజంబు నిష్టుంటంజేయవె మాటమాత్ర మున నిష్టార్థమ్ముఁ బొందఁగా, నంటం బొం దనిపేల్పు నిఁ గొలుతుఁ గృ... 30

మ. విలసత్కాంచనకళాభరణాలు సద్వైష్ణవు లైన ట్టివే, త్తలగుం గా కవి గేల మూర్ఖులను గాథల్ జెందు భాగీరథీ, కలితాంభోరుహాపంకమండితమ రంద్రగ్రాసమాధుర్యపాంథులు జోకేఁగల కేల తేంట్లగతి కృ... 31

మ. చతురంభోధిపరీతభూవలయ రాజానేకకోటీరగం, జితమాణిక్యవిరాజమానపద రాజీవుండు ధర్మాత్మ జుం, డతికారుణ్యముచేత మత్స్యపతికో లార్చెసిం పఁడే నీదుళా, శ్వతకారుణ్యముగల్గునంతకును కృ.

మ. శుకమద్దాతమకణ్వకుత్సజమదగ్నిప్రదంకకాండి

ల్యాశో, నకపారాశరకశ్యపత్రిఘటజాహ్వాంద్ర
ప్రభూతత్రియం, బకకంజోద్భవనారదాదిముని
వ్రాతత్వంకేజసౌమ్యత్విపా, సకృపాసాగర నీకు
మ్రొక్కెదను కృ... 33

మ. వివిధోగ్రస్థనప్రచండబలవిద్వేషావనీనాయకో,
త్సవభంజీకృతశాలి యర్జునుఁడు దోస్సత్త్వుండు
మత్తాస్యావనీ, ధవుగేహంబున నాట్యతాళధరియై
తా నిల్వడే సన్ముని, స్తవ నీసత్కృప గల్గునంత
కును కృ... 34

మ. బలభేది న్బలయించి ఖాండవవనిన్ భస్మంబు
గావించి ము,న్నేలమిన్ దైత్యులఁద్రుంచి యొక్క
టిశివున్నిర్జించి కౌరవ్యులన్, బలి గావించి కిరీటి
బోయలకు గోపస్త్రీల నొప్పింపఁడే, యల నీ తే
జము నీవు గైకొనినఁ గృష్ణా దేవకీనందనా. 35

మ.ఇలఁ దద్వైరిన్నపాలఫాలఫలక (?) ప్రత్యగ్రరక్త
చ్ఛటా, కలితోదారగదావిజృంభణఘనాగర్వుం
డు భీముండు కు, క్కలకుం జావఁడె యేక
చక్రపురిభిక్షావేళఁబుష్టత్వము,జ్జ్వలకారుణ్యము
గల్గునంతకును కృ... 36

మ. అతిసౌందర్య సమగ్రధైర్య ఘనశౌర్యస్ఫూర్తి
యున్ కీర్తియు,న్నతులప్రాభవరేఖయున్ గలిగి

భోగ్యం బెన్నఁగా ఘోటకప్రతతిం దిద్దఁడె
నిత్యముగ న్నకులుఁ జేసానంగ నీసత్ప్రపక్ష,
సఖ్యమై రాజ్యము గల్గునంతగును కృ... 37

మ. బసనై తేయుమహాబలుఁడు సమరభూభాగంబునన్
వాయుపుత్త్రుఁ డుల్లంఘించిన నా చక్రపురివారల్
ముచ్చి యింటింట వంటకము పెట్టరిగాని భిక్షు
యానసూటన్ మాన్పలేక రయంబున వారల్
గోరి తేని చాలుటగుఁ గృ... 38

మ. గహనావాసములోన నన్నలఁగఁ దా గారాబు
తమ్ముఁడుస్వవిహారించి తేనె పవిశాలగతి నవ్వి
ంచుచున్ శౌర్యసంగ్రహయుక్తమాన్యులఁగాచె
మాస్యపురిలోఁ గర్మానుగుణక్రియ, స్వహాదేవుం
జతిథిధర్మమార్గమునఁ గృ... 39

మ. విను నానేకతురంగవారణరథోర్వీనాథసైన్యన్వితే,
తనచక్రధ్వజచామరచ్ఛత్రమతోఁ దథాగత్యుఁడా
నానుయోగనుఁ జేకాంక్షుఁ భాగవారియు
నునై దర్పంబు వానాడి పాయను విస్మెట్టుఁ
దలంచి చూడకయ కృ... 40

శా. రక్షింపం దగువీరుఁ డెవ్వఁ డగు నీరాజాల్
వ్యథాతేజాలే, మాతృశ్రీయొసఁగన్ విభుం డెవఁడు
శ్రీమోహాకృతిన్ దేవతల్, రక్షోధ్వంస శుభప్ర

థానగరిమన్ రాజిల్లు రాజేంద్రులున్, సాత్వాద్భు
ష్టాము నీవె ధన్యులకుఁ గృష్ణా దేవకీనందనా. 41

మ. కొలిచేవిన్ వగలేకనే యడిగితే కోపించు టీలే
కనే, చెలువం బెచ్చుట కోటనే విభవముల్
చేకూరుటల్ రాకనే, బలవంతుం డగుమాఁకనే
సతిచెడున్ ప్రాణేశుపైఁగోకనే, జలదశ్యామలశం
ఖచక్రధర కృ... 42

మ. బలశౌర్యోన్నతి శత్రులం గెలిచి సప్తద్వీపవిశ్వం
భరాస్థలి నేలించి సమస్తవైభవములన్ దీపించి
దిక్పాలకావళి కీర్తింప మెలంగునైషధుఁడు దా
వర్తింపఁడే తొల్లి పం,టలవాఁడై ఋతుపర్ణుచెంగ
టను కృ... 43

మ. ధరలో గోళకుఁ డైనపాండునికళత్రం బందు
వేర్వేఱనే, పురకున్ బుట్టినపాండునందనులు
దివ్యు ల్మెచ్చ వర్తింపఁ, దచ్చరితం బంతయు భార
తం బని ప్రశస్తం బయ్యె నీనామసం,స్మరణప్రౌ
ఢిమఁ గాదె యాఘునత కృ... 44

మ. క్రతువుల్ నూఱొనరించి యింద్రపదవి న్గర్వించి
యింద్రాణిన్గై, ధృతిఁదూలన్ మరుఁడేఁచఁగా న
హుషుఁ డద్దేవేంద్రభోగానుసం, గతిగాఁ గోరిన
కుంభసంభవుఁడు గిన్కన్ దిట్టినన్ జెందఁడే, సత
తంబున్ పెనుబాముచందమును గృ... 45

మ. ఘనులన్ నీచుల నీచులన్ ఘనుల సత్సాంగత్యులన్
దుష్క్రియా, జనితోద్యోగుల నర్థవంతులను
భిక్షోద్యుక్తులన్ భిక్షులన్, ధనికవ్రాతముగా నొన
ర్చుచును నిత్యంబున్ మహాగాఢం, బనినంగించు
వినోదరాయ హరి కృ... 46

శా. శ్రీలక్ష్మీధర వాసుదేవ నరసింహాచ్యుత పద్మాసన,
వ్యాళాధీశ్వర శర్వషణ్ముఖ శుకవ్యాసాత్రి సత్పా
త్రగో, పాలానీకముఖాబ్జభాస్వర కృపాపాథో
ధి నన్ గావు మా, ళ్వాలంకార మయూరపింఛ
ధర కృష్ణా దేవకీనందనా. 47

మ. పతులు న్నైవురు నెన్నఁగాఁ గలిగి భూపాలాం
గనానీకముల్, సతతంబున్ గనుసన్నలన్ మెలఁగు
నైశ్వర్యంబుతో నుండి శా, నతిభక్తిం జని యా
సుధేష్ణకును సేయం బూనదే ద్రౌపదీ, సతియాశ్చ
ర్యము నీవిలాసములు కృ... 48

శా. మీసామర్థ్యము గల్గునంతకును సమ్మిన్ బాండు
నూనుండు నా, యాసం బొంది మహాద్భుతంబుగ
విరాటాధీశుపట్టంబులో, గ్రాసోపాయము లేక
భిక్షు మడుగన్ గాపాయముంబూని సన్న్యాసం
బున్ ధరియింపఁడే యుచఁ గృ... 49

మ. విరటుం గొల్చినవాఁడునొక్కఁడిలఁ బృథ్వీనాథు

లఁ గూల్చి సం,గరభూమిఁ ఘనవైరివీరతతుల
ద్గారించుచుఁ ద్రుంచి యి,ద్ధరకు స్వగ్రజు రాజుఁ
జేసియు తుదిఁ దా నీకృపం బాయఁడే,సరిపోఁడే
భువి నింద్రసూనుధృతి కృ... 50

మ. అమరుల్బద్మజుబ్రాంతదాఁటియిపుడొక్కబ్బంబు
పెద్దయ్యె దు, ర్దమదోర్దండపటుప్రతాపనిజసంరం
భామరానీకవి,క్రమదుర్వారగజాసురప్రళయమిం
కం జేయుఫాలాక్షునిఁ, సమరక్షోణి జయించె
నర్జునుఁడు కృ... 51

శా. అకూరాత్మకులైనపాండవుల బాహాశక్తియుఁ
ధాత్రి వి,ర్వక్రంబయ్యెడునట్లు జేతు ననుచుఁ
వాత్సల్య మింపొంద నా,శక్రాత్మోద్భవు తేరిపై
దురమునఁ సారథ్యముం జేసితో,చక్రి నీముని
కోలకుఁ జయము కృ... 52

శా. గంభీరంబుగ రామబారగరిమఁ గాంతేయుకా
ర్యార్థమై, శుంభత్ప్లీలల ధార్తరాష్ట్రసభలో
సొంపార తద్వాక్యము,ల్సంభాషింపఁగ వారవ
క్షః దలఁపఁ సర్వంబు నీవైనచో,శంభుండే యెం
బుఁగుఁ భవన్మహిమ కృష్ణా దేవకీనందనా. 53

శా. విలావిద్యలు సొంపు రూపవిభవం బేలా కులీన
త్వముఁ, శీలత్వంబును నేల యేఁటికి వచక్రిన్

యేల బాహాబలం, బేలా చాతురి మీకృపాగ
రిమ నిక్షేపంబు లేనంపినన్, జాలిం బొందినం
గల్గునే సిరులు కృ... 54

శా. సర్వజ్ఞుండును సర్వలోకగురుఁడున్ సర్వంసహా
నాథుఁడున్, సర్వేశుండును సర్వసాధకుఁడునౌ
సర్వేశ నీమూర్తిదా, సర్వంబు న్గలిగించు పెంచు
నణఁగున్ సద్వేదసారమెల్లా స్మృతుల్, 'సర్వంవిష్ణు
మయుంజగ' త్తనఁగ కృ... 55

మ. పురుషుల్ పెద్దలపోతరాగి నడుగం బోరాదె
చోద్యంబు హ్రాల్యాడిలిన్ గల్గినముద్గరాలు గలు
గంగాఁ బూర్వకాలంబునన్, పొడవెల్లన్ గడు
తగ్గి దానవునితో బొంకైనమాటాడి మూఁడడ
డుగు క్ష్మీలను వేఁడఁగాఁ జనవు కృ... 56

శా. రంగత్కీర్తిభీము భార్గవుం గెలిచి కౌరవ్యుల్ భ
యం బంద నీరాంగంబుం ధరియించి జీవము
సతంబై యుండ వర్తించు నా, గాంగేయుండు
శిఖండిచేతఁ జెగ నీకారుణ్యముం దప్పియుండం
గా మృత్యువుఘాటి కోవుదురె కృ... 57

శా. అహార్యస్థితి నుండఁగా వలయు రాజాస్థానమ
ధ్యంబునన్, వక్రింపం బనిలేదు ధర్మమున్నాకే వ
ర్తింపఁగాఁ బోయినన్, శుక్రాచార్యుని కన్నుఁ

బో నడంచవే సూటిఁగా గుకాగ్రంబునన్, జక్రీ
నీకరపంకజాతమున గృ... 58

మ. వరసౌందర్యవివేకధైర్యనయధీ వాత్సల్యధౌరే
యుఁ డీ,ధరణీనాయకరత్న మందు మహీశార్థం
బాశ్రితశ్రేణికిన్,స్థిరసామ్రాజ్యవిభుత్వ మాధుని
వునికిన్ దేజంబు గా నిచ్చి తా,సరణిన్ మిూకృ
ప గల్గువాఁ డగుట కృష్ణా దేవకీనందనా. 59

శా. ధారాపూర్వముగాఁగ సంయమికి సప్తద్వీపము
ల్ సూనృత, ప్రారంభంబున నిచ్చి చేతితడియా
ఱన్ లేక వర్తింపఁడే, శారీరార్థముగొంచు భి
క్షువు హరిశ్చంద్రుండు యాగాదిసం,చారుం
డిందు మనండె తొల్లి హరి కృ... 60

మ. పటుబాహాబలసత్త్వవైఖరుల దిక్పాలుల్ ప్రశం
సించునం,తటివాఁడయ్యుఁ ద్రిశంకునందనుఁడు కాం
తారత్నముఁ విక్రయిం, చుటలున్ నీమహిమం
బుచేతఁ గద యిట్లాశ్చర్యమే మర్త్యు లెం,తటి
వారైనను నేమిచేసెదరు కృ... 61

మ. తనశౌర్యోన్నతి యుగ్రసాధనముగా దాక్షాయ
ణీశున్ శివున్, దనరన్ మెచ్చఁగఁజేసి లోకము
జయస్తంభంబుగానించియున్,మును దాఁ జేసిన
కర్మవార్ధిఘనమై ముంపం గడుంబాలుచేఁ,జనఁడే
దుర్మతి విక్రమార్కుఁ డిల కృ... 62

మ. తెగువన్నిర్జరులన్ జయించుచు మదోద్రేకం
బునన్ గానలో, మృగనేత్రన్ ధరణీతనూజ న
నుసు త్రైచ్ఛంగఁ దాఁ దెచ్చి యే, న్యాగలం బెట్టి
విధిప్రయత్నమున నిర్వంశంబుగా రాముచే, జగ
తిం గూలఁడె యా దశాననుఁడు కృ... 63

మ. పరనారీహరణం బొనర్చినమహాపాపాత్ముఁడా రా
వణుం, డరయన్నాతనితమ్ముఁడైన దనుజుం డత్యంత
సద్భక్తితో, శరణన్నం దయఁ జూచి యగ్రజుని
రాజ్యం బిచ్చి రక్షింప వా, సరణిన్ నీపదభక్తి
యే ఘనము కృ... 64

మ. వెఱపైనన్ మఱపైనఁ గార్యముతఱిన్ వేసా
రుచున్నైన యా, నరమొప్పినను మాయనైన
నృపతుల్ దండింపఁగా నైననున్, బరిహాసంబున
నైన మిమ్ము నుడువన్ బ్రాపించుపుణ్యాత్మకుల్,
నరకావాసముఁ జేర రాఘనులు కృష్ణా దేవకీ
నందనా. 65

మ. నాసటన్ గన్నులఁ గట్టి వేల్పు సతి నెంతో భక్తి
తోఁ జూడఁగా, నిసుమంతైన భయంబులేక తల
మీఁ దెక్కె న్నటుండ నీ, వసుధన్ భక్తులు
స్త్రీల కెవ్వరయినన్ వశ్యాత్ములై మట్టురే, కసవి
యశ్రం దల కెక్క నుండుదురె కృ... 66

మ. కరితోఁ దోమ మృగేంద్రుతోఁ నరుఁడు బంగారంబు
తోఁ గంచు భాస్కరుతో మిణ్గురుబుర్వు కల్పకము
తోఁ గానుంగు రత్నాకరేశ్వరుతో నూషరప
ల్వలంబు నురుశేషస్వామితో మిత్తయుక్, సరి
యైనన్ సరి మీకు దైవములు కృ... 67

మ. నుతలోకప్రతిసృష్టినిర్మలకళానూత్నాబ్జగర్భున్
మహాప్రతిభున్ గౌశికుఁ గుక్కమాంసము భు
జింపం జేసి మాలాతనిన్, బతిమాలింపవె చండ
చండతరశుంభత్త్వంబు పల్మాఱు నాశతఁ బొం
దింపవె దేవ దేవమయ కృ... 68

మ. వరభోగాధ్వరదానధర్మగుణముల్ వర్జించి తృ
ష్ణారతిన్, నరులత్యంతము మూఢలోభమతులై
నారీరతిం గూర్పఁగాఁ, దరముం గానిధనంబు త
స్కరవరుల్ ధాత్రీశులుం జేకొనున్, సరఘువ్రాత
ము జేర్చు తేనెక్రియఁ గృ... 69

మ. ఖలవాక్యప్రతిపాలకుల్ పరధనాకాంక్షుల్ పర
స్త్రీరతుల్, కులధర్మౌఘనిబద్ధచిత్తులు నయాంకూ
పారపారంగతుల్, కలుషుల్ రాజులువారిసేవకు
లకెల్లం గల్గు నత్యంతనిశ్చలసౌఖ్యంబులు ని న్భ
జింపఁగను కృ... 70

శా. బొంకు ల్లతులు నిత్యసంభరితసంభోగారతుల్

మర్త్యనా, హంసాంశంబులు సంఖ్యాసంఖ్యయగువా
హంబా యనంతంబు దుష్పంకా భాగ మపారమి
ప్పి గలదనాపన్నాతపరిపాలిని, శ్రీరంగ బ్రాహ్మణులు
చేసెం బొంపుదురగ కృష్ణా దేవకీనందనా. 71

శా. చీమల్ పుట్టలు పెట్టుచుండ నవి విస్తీర్ణంబు
గావించినన్, పాముల్ చేరినరీతి లోభిజనసంప
న్నిగ్రహముల్ నృపాల్, భూమిపాలుర పాలుగాక
చనునే యాల్యంబులే లోభులరో, సామాన్యంబు
ధనాధినాయకుడు కృ... 72

మ. అవనం బ్రొద్దుటనీచచంద్రమున నిచ్చల్ స్రుక్కి
దుష్టాత్మునం, పదవెంపు ధనవిల్వనింబుగ యుసౌభా
గ్యవ్రభాభాసిత్రైఘ్యు, పానలున్ మాపటనీరాక్షి వడి
భవత్స్వాభావిధేయజ్ఞుడై, సదాయుం ధన్యుని లేమి
చేయుదురా కృ... 73

శా. కీడున్ మేలును వచ్చు గర్మవశమున్ శ్రీరాగ
తిన్ జోకలై, మొదల్ వచ్చును బంధువు నో
క్కడధనన్నికృష్ణుడున్ బంధువై, నొడల్నాం
గన దేశకాలగతి శీతోష్ణంబు నిగిది నై, జాడన్
వచ్చును దుఃఖసౌఖ్యములు కృ... 74

శా అంతశ్శత్రుల గెల్వలేరు మమతాహంకారము
జ్ఞానలేశరంతే మోక్షము నీకు లేదు భవదీయాంఘ్రి

ద్వయీచింతనా, చింతారత్నముఁ గానలే రిల
ను దుశ్చిత్తుల్వర్థా వేదవేదాంతంబుల్ చదు
వంగ నేమి యగుఁ గృ... 75

శా. నానా వేదపురాణశాస్త్రముల నానందింపఁగా
నిత్యమిం, పౌనార్యుల్వినుతింప ధార్మికరహస్యం
బుల్విన న్వచ్చునా, నా నామాంకభవద్వివేకుల
కము న్నాశ్చర్యమే సత్వరా,జ్ఞానాధిక్యముగాని
ముక్తిగని కృ... 76

శా. గత్రాలన్ బలుకానలన్ గుహల గంగాసింధు
దేశంబులన్, వత్రాతావుల దేహమెల్లఁ జెద
రన్ వర్తించినన్ మేరువున్, చుత్రా యేఁబది
మార్లు మెట్టినమనశ్శుద్ధుండు గాకుండినన్, చత్రా
వానిప్రయాస మంతయును గృష్ణా దేవకీనందనా.

శా. గంగాజన్మపదాబ్జమందు నభిషేకంబు ల్సదా
గాంచెనన్, అంగారార్చన చేసి పారణము
నన్ నర్పింతు నంభోధరా, శృంగారాధిపశా
స్తుభాభరణ యేశృంగారముల్ జేతు మీ,కంగీ
కారము గాఁగ నాతరమె కృ... 78

మ. అతిమోహాంధులఁ బాపకర్ముల మహాహంకా
రులన్ దోషదూ,షితులన్ గర్వితదుర్విచారులఁ
బ్రశంసింపం † బ్రశంసింపఁగా,దితిపర్యాప్తిదినంబు

† ప్రపంచవ్యవ, స్థితపర్యాప్తిదినంబు లేఁగ.

లొందె త్రిజగద్విఖ్యాతయుష్మత్సము, స్మతసేవా
భిముఖుండ న్వైతి నిట కృ... 79

మ. పలుమాఱుల్ ఇహాభోగకాంక్షసభలల్ పొంది
త్యాగముల్ సేయువా, గలయజ్ఞానము మాన్పఁగాఁ
గలఁగ యత్నంబు ప్రశంసించుకో, వలదీపాళి
తలంగఁ ద్రోయున భవన్మాయాంధకారంబు
నుజ్జ్వలిగానందమయస్వరూపయుత కృ... 80

శా. ఊర్వం బాఱుమహానదీజలము లాయూరునం
దెల్లఁ గూ, డురుఘోషంబున నంకక్షితి లియఁగా
యోగ్యంబులైనట్లు మీ, స్మరణల్ సానుదుపుల్
సదాశుభముల్లై సంపూజ్యముల్ గా భవచ్చర
ణంబుల్ మది నిల్పి కొల్చెదను కృ... 81

శా. బాలక్రీడలఁ గొన్నినాళ్లు పిదపన్ భామాను
చాలింగనా, లోలాభ్యున్నతిఁ గొన్నిసాళ్లు మఱి
యిల్లున్ ముంగిటం గొన్నినా, ళ్లీలీలన్ విహ
రించితిన్ సుఖఫలం బెందేనియున్ లేదుగా, చా
లన్ నీపదభక్తిఁ జేసెదను కృ... 82

మ. మతిలో మిన్నకదలంచుపుణ్యుఁడీవదామాయన్
స్వదారాదుల, స్వాతలం బొర్లఁడు భాగ్య
వంతుఁ డగుటీవిన్, దివ్యవృష్టాన్నసం, గతిలో నా
డుజనుండు భిక్షము నొసంగన్ నేర్చునే శూల

భృ,చ్చతురాస్యప్రముఖామరప్రణుత కృష్ణాదేవ
కీనందనా. 83

శా. అన్నంబైనను దక్రమైన దగుతోయంబైన
నభ్యాగతుల్, దన్నాశించిన నేమియు న్నిడక
యేధర్మంబునుం జేయకే, మన్న నున్నరకయుండు
జీవశవము ర్త్యశ్రేణి యిద్ధాత్రిలో,చన్న న్నేమగు
నేమగుఁ గలుగఁ గృ... 84

శా. ప్రారబ్ధానుభవంబు దీఱ కపవర్గప్రాప్తిలేదం
డ్రుగా, ధీశ్రేష్ఠు లనంతకోటులిక నైతే వారి
కర్మంబులుఁ, ప్రారబ్ధంబులు గావె ముందఱకు
నోభాజ్ఞ సైరించి నా,ప్రారబ్ధంబులఁ దీర్పవే
కరుణఁ గృ... 85

శా. శ్రీజన్మప్రభు విశేషుఁ డగురాజేంద్రుండు ధీపా
లనా, జాజాగ్రత్త్వనిదానకీర్తియుత రత్నాలతీ
ణాధీశుఁడై, రాజిల్లుఁ బహుళకష్టుండైన ధరసా
మ్రాజ్యంబు బాలించుచో, నైజంబై తగునా
విశేషములు కృ... 86

మ. సమస్త ద్వేషుల సంగరాంగణమునఁ సాధించి సా
మ్రాజ్యసౌఖ్యముఁ దాఁగాంచి సహించి చొప్పడు
వివేకప్రాజ్ఞుల్గాంచుభూ,రమణశ్రేష్ఠుఁడు తావకా
నుచరుఁడై గణించు శిక్షించు దు,ష్టమతి భ్రష్ట
మదాంధశత్రువుల కృ... 87

మ. నిగమార్థేశులు నీతకిల్బిషమనస్కుల్ విజ్ఞానవిద్యా
నిధుల్, నిగమార్గజ్ఞులు నిశ్చలప్రశమయుక్తుల్
నిర్గజనిష్ఠాయతుల్, సుగుణుల్ సూనృతవర్త
నుల్ శుభకరుల్ శుద్ధాంతరంగుల్ శుభుల్,
జగతిన్ మంచటి నీదుసేవకులు కృ... 88

శా. నీనుల్లంఘిన నీదుశక్తిగుణాధిక్యంబు గణించు
నే°, నీను వర్ణింపఁడు శేషుఁడు నీమహిమాసృష్టిక
గ్రహగ్రస్తుల్ జూడరా, నేనే నీవుండ నన్నుఁ బ్రో
వఁగరాంతిం బ్రత్యక్షపోదిగ్గను, జ్ఞాన శ్రీకరమూర్తి
నమ్మితిని కృష్ణా దేవకీనందనా. 89

శా. పాత్రాపాత్రవివేకము న్వదలి పాపం బెచ్చు
ధర్మంబును, మిత్రఘ్నత్వము కొల్లలాడుటయు
స్వామిద్రోహముం గొందరు, ధాత్రిం బూ
జ్యము లయ్యె సజ్జనులచందం బెట్లు సహించుదో,
సత్రాజిత్తనయామనోగమణ కృ... 90

మ. అనయంబున్ *శంతనుపుత్త్రుపై విదురుపై నక్రూరు
పైఁ గుబ్జపై, నరుపై ద్రౌపదిపైఁ గుచేలునిపై
నందవ్రజస్త్రీలపైఁ, బరఁగం గల్గు భవత్కృపారస
ము నాపైఁ గొంత నిమ్ము మీ, పదరాజీవంబుల
నమ్మినాఁడ హరి కృ... 91

* చందనగంధిపై.

మ. అనుకూలాన్విత యైనభార్యయును ధర్మార్థంబు
లై నట్టినం, దనులుఁ సజ్జను లైనసోదరులు నె
న్నంగల్గు సంపల్క్రియా, ఘనుఁడై నట్టి సువాను
భావుఁడె భవత్కారుణ్యదృగ్జాలభా, జనుఁ డప్పు
ణ్యుని జూచినఁ శుభము కృ... 92

మ. శరణాగత్యనురక్తి? భక్తి జనరక్షాసత్కృపాసే
వ్యసుత్కరుణాపూరసుధారసంబు గలశృంగారం
రంబు నీమూర్తియుం,దగణోపాయ మెఱుంగ
లేని కలుషాధారుఁ సనుం దావక, స్మరణా
ధీశునిఁ జేయు మ్రొక్కెదను కృ... 93

మ. ప్రలయాభీలకరాళదావదహనప్రజ్వాల మర్జో
దరా! జ్వాలానాగారము దాల్ప దానియెదు
టఁ సంతప్తసంతాపవాం, ఛలు దివ్య ల్మునులుం
గృశాస్యులగుచుం జల్లార్పఁగా లేక నిచ్చలునీపా
దములే భజించెదరు కృ... 94

మ. మొఱయాలింపవొ మానమున్నిలుపవో మల్లో
క మేలింపవో, మఱఁదీ యందును వెంటనేతిరు
గవో మన్నింపవో యందుమోహ,శరినో ద్రౌపదినో
సురాధిపతినో గాండీవినో యెవ్వఁడఁ, ధర నిఁ
గొల్చినవారిలో నొకఁడ కృష్ణా దేవకీనందనా.

మ. కుటిలారాతినిశాటకోటికదళీకాంటాటవీభంజనో.

ద్భటము_త్రిదివపకేళీలోలము సముద్రాద్రివిణ్యద్రై
శార్ఙ్గంగనా, స్ఫుటముక్తామణిరత్నపారతిలకా
పుంజాదిలూనక్రియా, చటులజ్వాలము నీసుదర్శ
నము కృ... 96

మ. కులిశానేకసహస్రకోటినిశిత క్రూరోగ్రధారాము
ఖా, కలితాద్భుతప్రభావ ప్రభావ త్రిజగత్కల్యాణ
సంధాయుకమ్ము, విలసిల్లుజా భవదీయచక్ర ముఖ
లోకస్వభావనిరూపణా, జ్ఞానేంద్రియ నిర్వ్యాపకాక్రమ
క్రమమా కృ... 97

మ. అతికాకోలకరాళకాళియు ... నిర్భవ,
ఘటితోనాటిన నాటిపాటు ... శంకించి
యుంకించెద దా, సతతోద్యద్ధ్వజలక్ష్మసద్విభయ
దాంచత్పింఛధూమావృతం, ... గరుడకేత
నోద్ధతియు కృ... 98

శా. నక్రోదగ్రతం బ్రాణవాయువులు మేన న్నిల్వంగా
నోపవా, చక్రీ నన్ దయ గావు మన్న కరుణన్
జాజ్వల్యచక్రంబుచే, నక్రంబుం దెగం జూచి
కాచితిగదా నాగంబు వేగంబునన్, శక్రాద్యా
మరవందితాంఘ్రియుగ కృ... 99

మ. కరి నేలింది వాలుక్క ద్రౌపదికి కోకల్ మెచ్చి యి
చ్చింది ద, బ్బలి కాకాసురునిం గటాక్షమున

చేపట్టిం దబద్ధం బహో, శరణన్న ట్టి బగవాని
తమ్మునికి రాజ్యం బిచ్చుట లక్కల్లయి, త్తతి నన్నే
లిన నిక్క మీకథలు కృష్ణా దేవకీనందనా. 100

క. ఈకృష్ణశతక మెప్పుడు
పైకొని విన్నట్టివారు వ్రాసినవారల్
చేకొని పఠించువారలు
శ్రీకృష్ణునికరుణ కలిగి చెలఁగుదు రెలమిన్. 101

*మ. సదయస్ఫూర్తికళల్ ఘటించు కవిరత్నశ్రేష్ఠుఁ
డుత్సాహియై, పదివేల్పద్యములందు నూటపదిస
త్పద్యంబులఁ బెంచె నీ, పదనీరేజములందు దివ్యత
టినీపాథఃప్రపూర్ణాభిము, ఖ్యాదయన్ గాంచిన
దాట మీకరుణ కృష్ణా దేవకీనందనా.

దే వ కీ న ం ద న శ త క ము
స ం పూ ర్ణ ము.

---

* అడయారు లైబ్రరీలోని పుస్తకపాఠము.

# పీఠిక.

ఈనారాయణశతకము గేయముగఁ బూర్వ కవి యెవరో రచించెను. ఇందలి గేయము పదలాలిత్యముతోఁ గూడికొని చదువుటకు ననుకూలమగు మృదుశైలిలోఁ బండితపామరరంజకముగా నున్నది. ఇందలి రచనసందర్భము, కవితాప్రౌఢి, విషయసంగ్రహణముఁ బరిశీలింప నీగ్రంథకర్త సంస్కృతాంధ్రములలో విద్వాంసుఁడనియు శిశుబాలబోధకై వేదాంతభావములను బదములలో నిముడ్ప సంకల్పించి యీపొత్తమును రచించెనని తోఁచుచున్నది. "నూత్నములో మోతు" మన్నటుల ఈశతకము మిగులఁ జిన్నదైనను అద్వైతసంప్రదాయానుకూలము లగు తత్త్వరహస్యములను సుబోధముగ నెఱింగించుచున్నది.

మొదట మానవుఁడు యుక్తాయుక్తజ్ఞానశూన్యుఁడై స్వేచ్ఛగ సంచరించి విషయాదిసౌఖ్యములనుభవించి విసుఁగొంది తత్త్వవిచారమునకుఁ దొరకొనుట సహజముగాన, కవియుఁ దొలుత స్వేచ్ఛావర్తనను దానఁగలకష్టములు దెలిపి పిదప నీశ్వరతత్త్వనిరూపణ మొనరించుఁ బ్రపంచసృష్టి నెఱుంగఁ

చేసెను. తరువాత క్రమముగ నిందు మానవజన్మసందర్భము, బాల్యకౌమారయౌవనాద్యవస్థలు, పిదప గురూపదేశమువలన మోక్షధర్మములు గ్రహించు విధము, మనోహరముగ వర్ణింపఁబడెను.

ఇందు భగవద్గీతాది వేదాంతగ్రంథములలోఁ బ్రతిపాదింపఁబడిన తత్త్వరహస్యములు సుబోధములగు తేటతెలుఁగుమాటలతో వివరింపఁబడుటచే వేదాంతశాస్త్రానుభవము స్వయంకృషితో నార్జింప నెంచిన స్త్రీబాలుర కిది యనుకూలముగ విషయప్రవేశమునకు సులభమార్గముఁ జూపుచున్నది.

చిదచిదీశ్వరభావములు, మాయాస్వరూపము, దృగ్దృశ్యములు, ప్రకృతిస్వరూపము, తత్త్వములు, పంచీకరణము, గురుశిష్యధర్మములు లోనగుమహత్తరవిషయము లింత సులభమగుశైలిలో గేయముగ వ్రాసి ప్రాకృతజనులు తరించు త్రోవఁ జూపినగ్రంథకర్త ప్రశంసాపాత్రుఁడు.

శతకమువ్రాసిన కవిపేరుగాని కాలముగాని గుఱుతింప నాధారములు కానరావు.

నందిగామ.<br>1-1-25.

ఇట్లు భాషాసేవకులు.<br>శేషాద్రిరమణకవులు,<br>శతావధానులు.

శ్రీ ర స్తు.

# నారాయణశతకము.

---

శ్లో. నమామి నారాయణపాదపంకజం
వదామి నారాయణనామ నిర్మలమ్,
భజామి నారాయణతత్త్వ మవ్యయం
కరోమి నారాయణపూజనం సదా.

శ్లో. ఆలోడ్య సర్వశాస్త్రాణి
విచార్య చ పునఃపునః,
ఇద మేకం తు నిష్పన్నం
ధ్యాయే న్నారాయణం సదా.

శ్రీరమాహృదయేశ్వరా
భక్తజనచిత్తజలరుహభాస్కరా
కారుణ్యరత్నాకరా
నీవె గతి కావవే నారాయణా.

పాపకర్మములఁ జేసి
నరకకూపములఁ బడఁజాల నికను
నీపాదభక్తి యొసఁగి
యొక్కదరిఁ జూపవే నా...

దానధర్మములఁ జేయ
నేని నీదాసులను బొగడనేగ
నానేరములఁ దలఁపక
దయచేసి నన్నేలు నా...
ఆన [illegible] చుక లేకను
దుష్కృతము లేదు నాజిహ్వయందు
నీనామసంకీర్తన
గ్రాహ్యముగా నిలుపవేల నా...
సకల సాధుగోష్ఠి లేక
నాజన్మ మకట వ్యర్థం బాయెను
అకలంక మగుమార్గముఁ
జూపవే సకలేశ నా...
వేగ లేచినది మొదలు
సంసారసాగరంబున నీదుచు
నీగుణము లొకవేళను
తలఁపఁగదె నిలసుడు నా...
లోకవార్తలను సాగి
కరమొప్ప మోక్షకథల విననేరను
ఏకరణి భవజలనిధి
తుదముట్ట నీదుదును నా...
ఇల మనుజజన్మ మెత్తి
సుజ్ఞాన మించుకంతయు లేకను

కలఁక జెందెడుచిత్తముఁ
    స్వచ్ఛంబుగాఁ జేయు నా... 8
ఎంతపాపాత్ముఁడైన
    మిముఁ దలఁచి కృతకృత్యుఁ డౌను పుడమి
నింతపరుసము సోఁకిన
    లోహంబు హేమమవా నా... 9
కామాంధకారమునను
    పెక్కుదుష్కర్మములఁ జేసి నేను
నీమఱుఁగుఁ జొచ్చినాను
    నామీఁద నెనరుంచు నా... 10
సమయ మయినపుడు మిమ్ముఁ
    దలఁచుటకు శక్తి గలుగునో కలుగదో
స్మరణతోఁ దలఁతు నిపుడె
    నాహృదయకమలమున నా... 11
ఆటలన్నియు అంకులు
    నే నాడు మాటలన్నియు బొంకులు
పాటింప నింతకైన
    నున్నదే పాపంబు నా... 12
వావి దప్పినవాఁడను
    దుష్క్రియావర్తనుఁడ నగుదు నేను
పావనునిగాఁ జేయవే
    నను పతితపావనుఁడ నా... 13

దేహమే దృఢ మనుచును
తెలిసి నే మోహబద్ధుఁడ నగుచును
సాహసంబునఁ జేసితి
నే గురుద్రోహంబు నా...
ఎన్ని జన్మము లాయెనో
నేఁటి కెందెందు జన్మించితినో
నన్ను దరిఁజేర్పఁ గదవే
యింకెవ్వరున్న నాతండ్రి నా...
యమకింకరులఁ దలఁచిన
నాగుండె ఝల్లుమని యనుచున్నది
యమునిబాధల నోర్పను
మాయప్ప వైద్యుఁడవు నా...
అరయ కామక్రోధముల్
లోభంబు మోహమదమత్సరములు
తఱుఁగ దెప్పుడు మనసున
నిన్నెపుడు దలఁచెదను నారాయణా.
ఆశాపిశాచి బట్టి
వైరాగ్యవాసనలఁ జేరనీయదు
గాసి పెట్టుచు నున్నది
నే నేమి సేసెదను నారాయణా.
తాపత్రయంబు జెంది
చాలపరితాప మొందెను చిత్తము

నీపాదముల నమ్మిన
చల్లనై నిలువఁగల నారాయణా. 19
చింతాపరంపరలచేఁ
జిత్తంబు చీకాకుపడుచున్నది
సంతోషమునఁ గూర్పవే
దివ్యప్రసాదమును నా... 20
ప్రాయమెల్లను బోయెను
ఆశ లెడఁబాయఁజాలక యున్నవి
మాయాప్రపంచ మేల
చేసెదవు మాయయ్య నా... 21
శరణుఁ జొచ్చినవాఁడను
నేఁ జేయుదురితముల నపహరించి
పరమపద మొసఁగఁగదవే
యింకనైనఁ బరమాత్మ నా... 22
సంకల్పములు పుట్టిన
కర్మవాసనల దృఢముగఁ జేయువు
సంకటము నొందించకే
నను సత్యసంకల్ప నా... 23
ఒకవేళ నున్నబుద్ధి
యొకవేళ నుండ దీఁక నేమిసేతు
విశదంబుగాఁ జేయవే
నీవు నాచిత్తమున నా... 24

నెట్టుకొని సకలజీవ
 కోటులను నోట భక్షించినాను
పొట్టకొఱకై నీచుల
 సేవించి రట్టయితి నా... 25
నేను బుట్టినది మొదలు
 ఆహారనిద్రలకే జనెఁ గాలము
వూని యెప్పుడు సేయుదు
 నీపదధ్యానంబు నా... 26
ప్రొద్దు బోవక యున్నను
 వేసరక పొరుగిండ్ల తిరుగుఁ గాని
బుద్ధిమాలిన చిత్తము
 నీయందు పొందదే నా... 27
ఎన్నివిధములఁ జూచిన
 నిత్యమును హృదయమున నిను మఱువక
యున్నంతకన్న సుఖము
 వేఱొక్క టున్నదే నా... 28
లాభలోభముల విడిచి
 యిహపరము లనుఫల మ్మాసింపక
నీభక్తులైనవారు
 ధన్యులై నెగడెదరు నా... 29
ముందు నీసృష్టి లేక
 సచ్చిదానందస్వరూపంబును

పొంది భేదము నొందక
బ్రహ్మమై యుందువఁట నా... 80
కాలత్రయాబాధ్యమై
మఱి నిరాకారమై యుండుకతన
చాలఁగాఁ దత్త్వజ్ఞులు
తెలియుదురు సత్తనుచు నా... 81
జ్ఞానస్వరూపమునను
నాజడమై జడపదార్థములనెల్లఁ
గానఁగాఁ జేయుకతనఁ
జిత్తంద్రు ఘనులు నిను నా... 82
సుఖదుఃఖముల రెంటిని
వేఱగుచు సుఖరూప మైనకతన
సకల వేదాంతవిదులు
ఆనంద మంద్రు నిను నా... 83
గుణ మొకటి యైన లేని
నీయందు గుణమయంబైన మాయ
గణుతింపఁ గనుపట్టెడు
దర్పణము కైవడిని నా... 84
అందు ప్రతిబింబించిన
చిత్సదానందసముదాయ మెల్లఁ
జెందు నీశ్వరభావము
త్రిగుణసంశ్లిష్టమయి నా... 85

సత్త్వంబు రజము తమము
నను మూఁడు సంజ్ఞలను క్రమముతోడ
తత్త్వజ్ఞు లేర్పరింప
తద్గుణత్రయములను నా... 36

ప్రకృతినీయందు లీన
మయియుండి వికృతిఁ బొందిన పిమ్మను
సకల ప్రపంచ మిటులఁ
గనుపట్టె సకలంక నారాయణా. 37

మీఁగు సంకల్పించిన
సృష్టిప్రకారమును బొందు మాయ
ఆరూపి వివరించఁగ
సవిస్తరం బప్పయ్య నారాయణా. 38

పంచభూతములు మనసు
బుద్ధియును ప్రకటాహంకారంబును
నెంచంగ నాయమూఁడు
యిదిగా ప్రపంచంబు నారాయణా. 39

భూతపంచకతత్త్వసం
ఘాతమునఁ బుట్టె నంతఃకరణము
ఖ్యాతిగా నందుఁ దోఁచె
చిత్తు జీవాత్మయై నారాయణా. 40

వెస మనోబుద్ధిచిత్తా
హంకారవృత్తు లంతఃకరణము

ప్రచురించు నవి నాలుగు
తత్త్వరూపము లాయె నా... 41
భౌతికరజోగుణమును
నేకమై ప్రాణంబుఁ బుట్టించెను
వానిభేదములచేత
పంచభావము లాయె నా...... 42
అలరు ప్రాణ మపానము
వ్యానం బుదాన యానోదానముల్
తెలుప నీసంజ్ఞ లమరి
వాయుతత్త్వము లొప్పు నా... 43
ప్రత్యేక భూతసత్త్వ
గుణములను బరఁగ బుద్ధీంద్రియములు
సత్త్వమున జనియించెను
తత్త్వపంచక మగుచు నా... 44
చెవులు చర్మము కన్నులు
జిహ్వ నాసికము వేరులచేతను
తగిలి బుద్ధీంద్రియముల
విషయసంతతి దెలియు నా... 45
భౌతికతమోగుణమున
విషయములు తలుచుగా జనియించెను
శబ్దకస్పర్శరూప
రసగంధనామములు నా... 46

తాదృశరజోగుణమున
జనియించె నరకకర్మేంద్రియములు
ఐదుతత్త్వము లగుచును
కర్మనిష్ఠాదులకు నా... 47
వాక్పాణిపాదపాయూ
పస్థలను నాని వే ర్మరుచుండు
పక్వాహ్లాదయులకుఁ దెలియు
నీవిధము పరమాత్మ నా.... 48
పలుకు పనుఁగను నడుచును
మలమూత్రముల విడుచు నీయయిదును
వెలయ కర్మేంద్రియముల
విషయములు వలినాఁడ నా... 49
వరఁగఁ జంద్రుండు బ్రహ్మ
క్షేత్రజ్ఞుఁ డిరవొందు రుద్రుండును
వరమానసాదులకును
అధిపతులు విపరింప నా... 50
అరయ దిక్కులు వాయువు
సూర్యుఁడును వరుణుండు నశ్వినులును
పరగ శ్రోత్రాదులకును
అధిపతులు పరికింప నా... 51
అనలుఁ డింద్రుఁడు విష్ణువు
మృత్యువును అలప్రజాపతియుఁ గూడి

తొమసర వాగాదులకును
    అధిపతులు పరికింప నారాయణా. 52
పంచీకృతం బాయెను
    ఆభూతపంచకము ప్రబలి సృష్టి
పంచీకృతముచేతను
    స్థూలరూపము లాయె నా... 53
పదియింద్రియములు మనసు
    బుద్ధియును ప్రాణంబు లైదు గూడి
పదియేడు తత్త్వములును
    సూక్ష్మరూపము లాయె నా... 54
స్థూలసూక్ష్మములు రెండు
    కలుగుటకు మూల మగు నజ్ఞానము
లీలకారణ మాయెను
    జీవులకు నాలోల నా... 55
ఈమూఁడు దేహములకు
    విశ్వంబు నెల్లప్రకటం బాయెను
నామరూపముల చేత
    లోకైకనాయకుఁడ నా... 56
కొన్ని ప్రాణమున బుట్టును
    గ్రుడ్లలోఁ గొన్ని తనువులు బుట్టును
గొన్ని ధరణినిఁ బుట్టును
    చమటలను గొన్ని హరి నా... 57

ఈచతుర్విధభూతము
    లందుఁ గడు శ్రేష్ఠమానవజన్మము
నీచ మని చూడరాదు
    తథ్యమే నిశ్చయము నా... 58
ఈజన్మమందె కాని
    ముక్తి మఱియేజన్మమందు లేదు
నీచేతఁ దనుఁ దెలియక
    మానవుఁడు చెడిపోవు నా... 59
చేతనాచేతనములు
    బుట్టుచును రోగములను లోనగుచును
ఆతంక పడుచుండును
    కర్మముల చేతనుండు నా... 60
సకలయోనులఁ బుట్టుచు
    పలుమారు స్వర్గనరకములఁ బడుచు
నొకట నూఱటఁ గానక
    పరితాప మొందితిని నా... 61
వెలయ యెనుబదినాలుగు
    లక్షయోనులయందుఁ బుట్టి గిట్టి
అలసి మూర్ఛలఁ జెందుచు
    బహుదుఃఖములచేత నా... 62
క్రమముతో మనుజగర్భ
    మునఁ బడుచుఁ గర్మవశగతుఁ డగుచును

అమితముగ నచ్చోటను
గర్భనరకమునఁ బడు నా... 63
ఈశ్వరాజ్ఞను బుట్టిన
తెలివిచే హృదయమునఁ దలపోయుచు
విశ్వమున తనుబొందిన
పాటల్ల వేర్వేలు నా... 64
చాలు ఛీ యిఁక జన్మము
ఇఁక పుట్టు చాలు శ్రీహరి భజించి
మేలుఁ జెందెద ననుచును
జింతించు నాలోన నా... 65
ప్రసవకాలమునఁ దల్లి
గర్భమునఁ బాదుకొని నిలువలేక
వసుధపయి నూడి పడిన
తెలివిచే వాపోవు నా... 66
చనుబాలు గుడిచి ప్రాణ
ధారణను నీఁక మూత్రమలములోను
మునిఁగి తేలుచు నుండును
దుర్గంధమునఁ దేలు నా... 67
బాలత్వమున బిత్తరై
నలుగడలఁ బారాడు సిగ్గు లేక
పాలుపడి యౌవనమున
విషయానుభవ మొందు నా... 68

ముదిమి వచ్చినపిమ్మటను
సంసారమోహంబు మానకుండ
తుద నేగు కర్మగతులఁ
బొందుటకు ముదమేమి నా... 69

అజ్ఞాన లక్షణములు
ఇటువంటి వని విచారించి నరుఁడు
సుజ్ఞానమునకుఁ దగిన
మార్గంబు చూడవలె నా .. 70

వేదాంత వేది యైన
సద్గురుని పాదపద్మములు చెంది
ఆదయానిధికరుణచే
సద్బోధ మందవలె నా... 71

ఏవిద్య కైన గురువు
లేకున్న నావిద్య పట్టుపడదు
కావునను అభ్యాసము
గురుశిక్ష కావలెను నా... 72

గురుముఖంబున విద్యలు
ఎన్ని గైకొనిన భావజ్ఞానము
చిరతరాధ్యాత్మవిద్య
నభ్యసింపఁగలేదు నా... 73

అనపేక్షకుఁడు సదయుఁడు
వేదాంతనిపుణుఁ డయ్యాచార్యుఁడు

దొరకు టపరూప మపుడు
గుఱుతైన గుఱి యొప్ప నా... 74
అట్టిసద్గురుని వెదకి
దర్శించి యామహాత్ముని పదములు
పట్టి కృతకృత్యుఁ డౌను
సాధకుఁడు గట్టిగా నా... 75
మొగి సాధనములు నాల్గు
గలనరుఁడు ముఖ్యాధికారి యగును
తగినయుపదేశమునకు
యోగసాధకులలో నా... 76
ఇది నిత్య మిది యనిత్యం
బనుచుఁ దనమది వివేకించు టొకటి
అదను నిహాపరసుఖములు
కోరనిది యిది యొకటి నా... 77
ముదముతో శమదమాది
షట్కసంపద గలిగియుండు టొకటి
విదితముగ ముక్తిఁ బొందఁ
గాంక్షించు టది యొకటి నా... 78
ఈనాల్గు సాధనముల
నధికారి నై నిజాచార్యుఁ జేరి
నానాప్రకారములను
శుశ్రూష నడుపవలె నా... 79

ఉల్లమునఁ గాపట్యము
లణ్వంతైన నుండనీయక నిరతము
తల్లి దండ్రియు దైవము
గురు వనుచుఁ దలఁపవలె నా... 80

తనువు ధనమును సంపద
గురునిసొమ్మని సమర్పణము సేసి
మొనసి తత్పాదంశ్రద్ధ
విశ్వాసమును మెలఁగవలె నా... 81

వసిష్ఠ గురునిష్ఠుఁ
గీటుగా దీప్రపంచంబునందు
మానసము దృఢముఁజేసి
యలరవలె మానసిద్ధు నా... 82

ఇట్టి శిష్యుని పాత్రత
నీక్షించి హృదయమున కారుణ్యము
నెట్టుకొని బ్రహ్మవిద్య
గురుఁ డొసఁగు నెయ్యముగ నా... 83

బ్రహ్మంబు గలుఁగఁగానే
ఏతత్ప్రపంచంబుఁ గలిగియుండు
బ్రహ్మంబు లేకున్నను
లే దీప్రపంచంబు నా... 84

ఈవిధంబున సూక్తుల
బ్రహ్మసద్భావంబుఁ గలుగఁజేసి

భావగోచరముఁ జేయు
చిత్స్వరూపము లెల్ల నా.... 85
ఆబ్రహ్మానందె పుట్టు
విశ్వంబు నాబ్రహ్మమందె యుండు
ఆబ్రహ్మమందె యణఁగు
నదె చూడు మని చూపు నా... 86
అది సచ్చిదానందము
అది శుద్ధ మది బుద్ధ మది యుక్తము
అది సత్య మది నిత్యము
అది విమల మని తెలుపు నా... 87
అదె బ్రహ్మ మదె విష్ణువు
అదె రుద్రుఁ డదియె సర్వేశ్వరుండు
అదె పరంజ్యోతి యనుచు
బోధించు విదితముగ నా... 88
భావింప వశము గాదు
ఇట్టి దని పలుక శక్యంబు గాదు
భావంబు నిలుపుచోట
అది తాను పరమౌను నా... 89
అది మాయతోఁ గూడఁగ
శివుఁ డాయె నదియె విద్యను గూడఁగ
విదితముగ జీవుఁ డాయె
నని తెలుపు వేర్వేఱ నా... 90

శివుఁడు కారణశరీరి
కార్యంబు జీవుఁ డాలక్షణములు
ద్వివిధముగఁ దెలిసియు మనుచు
బోధించు వివరముగ నా... 91
అరయ నిరువదినాలుగు
తత్త్వంబులై యుండు నంద మగుచు
కరతలామలకముగను
బోధించు క్రమముగనను నా... 92
కారణము కాగ్య మగుచు
వ్యవహారకారణాఖ్యత నుండును
ఆరూఢి బ్రహ్మాండము
పిండాండ మని తెలుపు నా... 93
అయిదుభూతములు నింద్రి
యములు పది యంతరంగములు నాల్గు
ఐదువిషయములు తత్త్వ
సంభూత మని తెలుపు నా... 94
స్థూలసూక్ష్మాకృతులును
కారణముతో మూఁడు తెఱఁగులగును
నీల మగు నందు నమరు
అని తెలుపు లాలించి నా... 95
వెలసి పంచీకృతములు
అగుభూతములకుఁ బుట్టినది తనువు

స్థూలంబు నది యనుచును
బోధించు దయతోడ నా... 96
ఐదు నయిదింద్రియములు
ప్రాణంబు లయిదు మనసును బుద్ధియు
పాదుకొని సూక్ష్మమందు
బోధించు ప్రకటముగ నా... 97
గాఢ మగు నజ్ఞానము
ఈరీతిఁ గారణశరీర మగును
మూఢులకు వశముగాదు
తెలియవిను మోదమున నా... 98
ఈమూఁడు తనువులందు
తానుండి యీతనువు తా మనుచును
వ్యామోహపడుచుండును
జీవుండు వరుసతో నా... 99
కలలేక నిద్రించును
కలఁ గాంచి కడు మేలుకొనుచుండును
కలకాల మీజీవుఁడు
త్రివిధములఁ గలిగియును నా... 100
ప్రాజ్ఞతైజసవిశ్వులు
తానె యీ పర్యాయముగ జీవుఁడు
ప్రజ్ఞఁగోల్పడి పొందును
సంసారబంధంబు నా... 101

మూఁడవస్థలకు సాక్షి
నైనట్టిమూలంబు తాఁ దెలిసినఁ
జూడు మని సన్మార్గము
తేటఁగాఁ జూపుమను నా... 102
నీవు దేహంబు గావు
ప్రాణంబు నీవుగా దింద్రియములు
నీవు గాదని తెలుపును
వేదాంత నియమమున నా... 103
అనిలతప్తంబు గాదు
జలమునను మునిఁగి తడిపింపఁబోదు
అనిలశుష్కంబు గాదు
నిరుపమం బని తెలుపు నా... 104
కాముహంకార మివుదు
చిత్తంబుగా నీవె బుద్ధి నీవు
కావుమనసును సత్యము
సాక్షి వగు గట్టిగా నా... 105
దేహధర్మములు నీకు
తోఁచుటంతెగాని నిత్యముగను
మోహంబు మాను మనుచు
బోధించు ముఖ్యముగ నా... 106
ఎన్ని దేహములు చెడిన
నీవు చెడని యేకస్వరూపుఁడ వనుచు

చెన్నలరి యుండు విలను
    తత్త్వప్రసిద్ధముగ నా... 107
అన్ని వేదాంతవాక్య
    ములలో మహావాక్యములు నాలుగు
నన్ను నీశ్వరునిగాను
    వర్ణించు నిక్కముగ నా... 108
ఉభయదృశ్యోపాధులు
    కడద్రోసి పోక యయ్యాత్మ మిగులు
అభయముగ నిటు లెప్పుడు
    చింతింపు మని తెలుపు నా... 109
జీవశివతారతమ్య
    మున నైక్యసిద్ధి కానేర దనుచు
భావ సంశయము దీర్పు
    కార్యార్థ పటిమచే నా... 110
నిర్వికారుఁడవు నీవు
    నీయందె నిజమైనచందమునను
దోఁచు ప్రకృతివికారము
    లని తెలుపు ప్రార్థించే నా... 111
సద్గురుం డీరీతిగా
    బోధించు సరళితో వాచ్యార్థము
హృద్గతము జేసి యుండి
    జగతి జీవింపుదునే నా... 112

అనిచింతనము జేయుదు
    చిత్తమున తనివిఁ జెందుచు నెప్పుడు
కనుదమ్ములను మూయుచుదు
    ధ్యానంబుగాఁ జేయు నా... 113
అపగతాఖిలకృత్యుఁడై
    యీరీతి నభ్యాస మొనరించుచు
అపరోక్షసిద్ధి నొందు
    బ్రహ్మంబు తానగుదు నా... 114
కందళితవ్యాప్తియుఁ డగుదు
    సచ్చిదానందస్వరూపుఁ డగుదు
సందర్శితాత్ముఁ డగుదు
    నుందు నవికారతను నా... 115
అవ్యయానందపూజ్య
    రాజ్యసింహాసనాసీనుఁ డగుదు
భవ్యాత్ముఁడై వెలసెను
    పూజ్యసంభావ్యుఁడై నా... 116
నీవు సకలంబుగాని
    యున్నదే నీకన్న వేఱొక్కటి
జీవుఁ డని వర్ణించుట
    వ్యవహారసిద్ధికిని నా.... 117
చిలుకపలుకులు పలికితి
    నాకేమి తెలియుఁ దత్త్వరహస్యము

వలదు నను నేర మెంచ
సాధులకు నలినాక్ష నా... 118
శరణు భక్తార్తిహారి
గురురూప శరణు సజ్జనరక్షక
శరణు దురితౌఘనాశ
శరణిపుడు కరుణించు నా... 116

శ్లో. కాయేన వాచా మన సేంద్రియై ర్వా
బుద్ధ్యాత్మనా వా ప్రకృతే స్స్వభావాత్,
కరోమి యద్య త్సకలం పరస్మై
నారాయణా యేతి సమర్పయామి.

నారాయణశతకము సంపూర్ణము.

---

# పీ ఠి క.

ఈశతకమును కంచెర్ల గోపమంత్రి రచించి భద్రాచలరాములవారి కంకితము గావించెను. ఇతఁడాత్రేయగోత్రుఁడు. లింగమంత్రికుమారుఁడు. ఆదిశాఖాబ్రాహ్మణుఁడు. భట్టరాచార్యులశిష్యుఁడనియుఁ దిరుమంత్రము పఠించుచుంటిననియు నూర్ధ్వపుండ్రముఁ బెట్టితిననియుఁ గవి చెప్పికొనియుండుటచే గోపమంత్రి వైష్ణవత్వము నొందినవాఁడని సువ్యక్తమగును. ఇందుల కనుకూలముగ ముకుందమాల, యామునాచార్యస్తోత్రము లోనగు వైష్ణవగ్రంథములలోని భావము లిందలిపద్యములలోఁ గానవచ్చుచున్నవి.

కంచెర్ల గోపమంత్రియే రామదాసు. గోపమంత్రి దానదాక్షిణ్యాదిగుణమునఁ బ్రశస్తిఁ వహించిన అక్కన్నమాదన్నగారలకు మేనల్లుఁడై తానిషా యని వ్యవహరింపఁబడు అబూల్‌హసన్ కుతుబుషా గోలకొండ రాజ్యముపాలించుతఱి భద్రాచలప్రాంతమునకు తాహసీలుదారుగా నియోగింపఁబడెను. దొరతనమువారి ధనమును దేవాలయనిర్మాణమునకు వ్యయముచేసి శిక్షితుఁడగుటయు శ్రీరామానుగ్రహమువలన బంధముక్తుఁడగుటయు నాబాలవృద్ధ మెఱిఁగిన సుప్రసిద్ధకథయే.

రామభక్తిని శేవముచే రామదాసుండని పేరొం దిన కంచర్ల గోపన్న గారే యీ దాశరథీశతకమును రచించినటులు జనులు చెప్పుకొనుచున్నారు. కంచర్ల గోపన్నగారే రామదాసనువిషయములో సందేహము లేదు. ఇతఁడు కంభముమెట్టు చెంగగల నేలకొండ పల్లి నివాసియని కొందఱు వినుకొండ చెంతగల కంచర్లనివాసి యని మఱికొందఱు చెప్పికొనుచు న్నారు. నేలకొండపల్లి నివాసి యనుప్రవాదము చిరకాలశ్రుతము గ్రంథస్థముసై యున్నది. తానీషా క్రీ. శ. 1668-1687 వఱకు రాజ్యమేలినుంటచే రామదాసు కాలము నందుండెననుట నిర్వివాదాంశము.

దాశరథీశతక కర్త తొల్లి ప్రబంధము వ్రాసి నరాంకితము గావించితి నని పశ్చాత్తాపపడుచున్నాఁడు. ఆగ్రంథ మేదో తెలియరాదు. రాముని యందు హృదయము సర్వవిధముల లీనముగావించి గాఢాత్మ్యమున నీశతకము వ్రాసినటులఁ దోఁచుచున్నది. ఇందలిపద్యములు మనోహరధారాశోభితములై భక్తిరసమును వర్షించుచున్నవి. తెలుఁగుబాసలో నిట్టిభక్తిరస ముద్బోధించుశతకము లరుదుగా నున్నవి. రామదాసు శతకము వ్రాయుచు గోదావరితీరమునఁ గూర్చుండి కాటూకపై వ్రాక్కొకపద్యము

వ్రాసి గోదావరిలో విడువసాగెననియు నేటి కెదు రీఁదివచ్చిన పద్యములనే సమకూర్చెనని ప్రజలు చెప్పుకొనుకథ శతకస్థపద్యములన్నియు నన్నిరత్న ములని తెలుపుటకుఁ బర్యాయపదము.

నేలకొండపల్లి రామదాసు నివాసమని విని మే మట రామదాసునిగూర్చి వారివంశీయులను గూర్చి విచారింపఁగా నచటివారు గృహస్థలముమాత్రము చూపి యావఁశము నశించినటులఁ జెప్పియున్నారు. కంచర్ల శరభకవి యథ్యాత్మరామాయణములోని

తే. "కొండపల్లిని గొందఱు గొల్లపూఁడిఁ
గొంద ఱుండిరి తంజావు రందుఁ గొంద
ఱెలమి వసియించి ప్రబలిరి చెలువు మిగుల
మీఱి కంచర్లవంశంబువారు ధరణి."

అను పద్యమువలన కంచెర్లవారు నేలకొండపల్లె పూర్వము నివసించి రనుట విశ్వాసార్హమె. నూఱు సంవత్సరములకుఁ బై కాలమునందున్న తిరుక్కడ యూరి కృష్ణదాసు రామదాసుచరిత్రమును వ్రా యుచు నందు రామదాసుఁ డక్కన్నమాదన్నల మేన ల్లుఁడని చెప్పి

తోహారా. శ్రీమించిన నెలకొండపల్లిలో
శిష్టజనులు పొగడఁగనూ

కామాంబకు గోపన్న జనించెను
కమలాక్షుని వరముననూ
ఆత్రేయసగోత్రంబున కంచ
ర్లాంధ్రులవంశమునకా
పుత్రుఁడగుచు లింగనమంత్రికిఁ దాఁ
బుట్టెను గోపన్నసంగన.

అని వ్రాసియున్నాఁడు. ఇందలి వంశానుక్రమణిక దాశరథీశతకములోని కంచర్ల గోపన్న వంశానుక్రమణికకు సర్వవిధముల సరిపోవుచున్నది. నూటయిరువదిసంవత్సరములనుండి గ్రంథస్థమైయున్న కంచర్ల గోపన్న రామదాసు నొక్కఁడే యనుప్రవాదము రామదాసుఁడు నేలకొండపల్లి వాస్తవ్యుఁడను ప్రవాదము గ్రంథస్థములై యుండుటవలన సత్యదూరములని తలంప వీలుపడదు.

రామదాసు దాశరథిశతకముతోఁగాక కొన్ని గేయములుగూడ రచించెను. అవి మనోహరమగు ధారతో భక్తిరసమును వర్షించుచు నాంధ్రదేశమునందలి యాబాలగోపాలముచేఁ బఠింపఁబడుచున్నవి. అన్నిఁటికంటె రామదాసకృతమగు దాశరథీశతకప్రశస్తి యాంధ్రలోకమున నిండియున్నది.

శ్రీ ర స్తు.

భద్రాచలరామదాసకవికృత

# దాశరథిశతకము.



ఉ. శ్రీరఘురామ చారుతులసీదళదామ శమక్షమా
దిశృం, గారగుణాభిరామ త్రిజగన్నుతశౌర్యర
మాలలామ దు, ర్వారకబంధరాక్షసవిరామ జగ
జ్జనకల్మషార్ణవో, త్తారకనామ భద్రగిరిదాశరథీ
కరుణాపయోనిధీ. 1

ఉ. రామ విశాలవిక్రమపరాజితభార్గవరామ సద్గుణ,
స్తోమ పరాంగనావిముఖసువ్రతకామ వినీలనీరద,
శ్యామ కకుత్స్థవంశకలశాంబుధిసోమ సురారి
దోర్బలో, ద్దామవిరామ భద్రగిరిదాశరథీ కరు
ణాపయోనిధీ. 2

చ. అగణితసత్యభాష శరణాగతపోష దయాలస
ద్ఘృణి, విగతసమస్తదోష పృథివీసురతోష త్రిలో
కపూతకృ, ద్గగనధునీమరందపదకంజవిశేష మణి
ప్రభాధగ, ద్ధగితవిభూష భద్రగిరి దా... 3

ఉ. రంగదరాతిభంగ ఖగరాజతురంగ విపత్పరంపరో,
త్తుంగతమఃపతంగ పరితోషితరంగ దయాంతరంగ
స, త్సంగ ధరాత్మజాహృదయసారసభృంగ నిశా
చరాబ్జమా, తంగ శుభాంగ భద్రగిరి దా... 4

ఉ. శ్రీద సనందనాదిముని సేవితపాద దిగంతకీర్తిసం,
పాద సమస్తభూతపరిపాలవినోద విషాదవల్లికా,
చ్ఛేద ధరాధినాథకులసింధుసుధామయపాద నృ
త్తగీ, తాదివినోద భద్రగిరి దా... 5

ఉ. ఆర్యుల కెల్ల మ్రొక్కి వినతాంగుఁడనై రఘునా
థభట్టరా, చార్యుల కంజలెత్తి కవిసత్తముల న్వి
నుతించి కార్యసా, కర్య మెలర్ప నొక్కశతకం
బొనఁగూర్చి రచింతు నేఁడు తా, త్పర్యమునన్
గ్రహింపు మిది దా... 6

చ. మనకొని రేఁగుబంధకును పాతకము ల్వెలపో
సినట్లు దు,ర్వ్యసనముఁ జెంది కావ్యముడు రాత్ముల
కిచ్చితి మోసమయ్యె సా, రసనముఁ బూతవృత్తి
నుకరంబుగ చేకుఱునట్లు వాక్సుధా, రసములు
చిల్కఁ బద్యముఖరంగమునందు నటింపవయ్య
సం, తనమును జెంది భద్రగిరి దా... 7

ఉ. శ్రీరమణీయహార యతసీకుసుమాభశరీర భక్త
మం, దార విశారదూర పరతత్త్వవిహార త్రిలో
కచేతనో, ద్ధార దురంతపాతకవిశానవిదూర ఖ
రాదిదైత్యకాం, తారకుఠార భద్రగిరి దా...8

చ. దురితలతాలవిత్ర ఖరదూషణకాననవీతిహో
త్ర భూ, భరణకళావిచిత్ర భవబంధవిమోచన

నాత్ర చారువి, స్ఫురదరవిందనేత్ర ఘనపుణ్య
చరిత్ర వినీలభూరికం, ధరసమగాత్ర భద్ర
గిరిదా... 9

చ. కనకవిశాలచేల భవకాననశాతకుఠారధార స,
జ్జనపరిపాలశీల దివిజస్తుతసద్గుణకాండకాండసం,
జనితపరాక్రమక్రమవిశారద శారద కందకుంద
చం, దనఘనసారసారయశ దా... 10

ఉ. శ్రీరఘువంశతోయధికి శీతమయూఖుఁడ వైననీ
పవి, త్రోరుపదాబ్జము ల్వికసితోత్పలచంపకవృ
త్తమాధురీ, పూరితవాక్ప్రసూనములఁ బూజ
లొనర్చెదఁ జిత్తగింపుమీ, తారకనామ భద్ర
గిరి దా... 11

చ. గురుతరమైనకావ్యరసగుంఫన కబ్బురమంది ము
ష్కరుల్, సరసులమాడ్కి సంతసిలఁజాలుదు
రోటు శశాంకచంద్రికాం, కురముల కిందుకాంత
మణికోటి స్రవించినభంగి వింధ్యభూ, ధరమున
జాలునే శిలల దా... 12

చ. తరణికులేశ నానుడులఁ దప్పును గల్గిన నీదునా
మస, ద్విరచితమైనకావ్యము పవిత్రముగాదె
వియన్నదీజలం, బరగుచు వంకయైన మలినా
కృతిఁ బాఱినఁ దన్మహత్త్వముం, దరమె గణింప
నెవ్వరికి దా... 13

చ. అబ్జునకుం దండ్రి వయ్యు సనకాదులకుం బరతత్త్వ
మయ్యు స, ద్విజమునికోటికెల్లఁ గులదేవత
వయ్యు దినేశవంశభూ, భుజులకు మేటివయ్యుఁ
బరిపూర్ణుఁడవై వెలుఁగొందుపక్షిరా, డ్ధ్వజ నినుఁ
బ్రస్తుతించెదను దా... 14

ఉ. పండితరక్షకుం డఖిలపాపవిమోచనుఁ డబ్జసంభ
వా, ఖండలపూజితుండు దశకంఠవిలుంఠనచండ
కాండకో, దండకళాప్రవీణుఁ డనుదానకీర్తివ
ధూటి కిత్తుఁ బూ, దండలుగాఁగ నాకవిత
దాశరథీ కరుణాపయోనిధీ. 15

ఉ. ముప్పునఁ గాలకింకరులు ముంగిట నచ్చినవేళ
రోగముల్, గొప్పరమైనచోఁ గఫము కుత్తుక
నిండినవేళ బాంధవుల్, గప్పినవేళ మీస్మరణ
గల్గునొ గల్గదొ నాఁటి కిప్పుడే, తప్పక చేతు
మీభజన దా... 16

చ. 'పరమదయానిధే పతితపావననామ హరే' య
టంచు సుస్థిరమతులై సదా భజనసేయుమహా
త్ములపాదధూళి నా, శిరమునఁ దాల్తు మీరటకుఁ
జేరకుఁ డంచు యముండు కింకరో, త్కరముల
కానఁబెట్టు నఁట దా... 17

ఉ. దారుణపాతకాబ్ధికి సదా బడబాగ్నిశిఖాకులా

_ర్తిని, స్తారదవానలార్చికిసుధారసవృష్టి దురంత దుర్మతా, చారభయంకరాటవికిఁ జండకఠోరకుఠారధార నీ, తారకనామ మెన్నఁగొన దాశరథీ కరుణాపయోనిధీ. 18

చ. హరునకు నవ్విభీషణున కద్రిజకుం దిరుమంత్రరాజమై, కరికి నహల్యకుం ద్రుపదకన్యకు నార్తిహరించుచుట్టమై, పరగిన యట్టి నీపతితపావననామము జిహ్వపై నిరంతరము నటింపఁ జేయుమిఁక దా... 19

ఉ. శ్రీరమ సీత గాఁగ నిజసేవకబృందము వీరవైష్ణవా, చారజనంబు గాఁగ విరజానది గౌతమిగా వికుంఠము, న్నారయ భద్రశైలశిఖరాగ్రము గాఁగ వసించి చేతనోద్ధారకుఁ డైనవిష్ణుఁడవు దా... 20

ఉ. కంటి నదీతటంబుఁ బొడగంటిని భద్రనగాధివాసముం, గంటి నిలాతనూజ నురుకార్ముకమార్గణశంఖచక్రముల్, గంటిని మిమ్ము లక్ష్మణునిఁ గంటిఁ గృతార్థుఁడ నైతి నో జగ, త్కంటకదైత్యనిర్దళన దా... 21

ఉ. వాలికి నక్కుఁ బాలాగ్రముల వర్ణము సేకులు ఖండి దప్పిచే, నలుగుటం జెందువారికి మురాప

గలో జల మబ్బినట్లు దు, ర్మలినమునోవికారినగు
మర్త్యుని నన్నెడఁగూర్చి నీవయిం, దలఁపు
ఘటింపఁజేసితివి దా... 22

ఉ. కాంజిక తర్కవాద మనుగుడ్డలిచేఁ బరతత్త్వ
భూస్థలిన్, రంజిలఁ ద్రవ్వి కన్గొనని రామనిధాన
ము నేఁడు భక్తిని, ర్వ్యాంజనమందు హస్తగతమ
య్యెభళీయనఁగా మదీయహృ, త్కంజమునన్
వసింపుమిఁక దా... 23

ఉ. రాముఁడు ఘోరపాతకవిరాముఁడు సద్గుణకల్ప
వల్లికా, రాముఁడు షడ్వికారగజరాముఁడు సా
ధుజనావనవ్రతో, ద్దాముఁడు రాముఁడే పరమ
దైవముమాకని మీరాయడుంగురెం, దాసురలే
భజించెదను దా... 24

ఉ. చక్కెరమాని వేముఁ దినఁజాలినకైవడి మాన
వాధముల్, పెక్కురు ఒక్కదైవముల వేమఱు
గొల్చెదరట్లు కాదయా, మ్రొక్కిన నీక మ్రొక్క
వలె మోక్ష మొసంగిన నీవ యీవలెం, దక్క
నమాట లేమిటికి దా... 25

ఉ. రా కలుషంబులెల్ల బయలం బడఁ ద్రోచినమా
కవాటమై, దీకొని ప్రోచు నిక్కమని ధీయుతు
లెన్నఁ దదీయవర్ణముల్, గైకొని భక్తిచేసుదు

వఁ గానరు గాక విపత్పరంపరల్, దాఁకొను నే
జగజ్జనుల దా... 26

ఉ. రామ హరే కకుత్స్థకులరామ హరే రఘు
రామ రామ శ్రీ,రామ హరే యటంచు మది రం
జిల భేకగళంబులీల నీ, నామము సంస్మరించినజ
నంబు భవం బెడఁ బాసి తత్పరం,ధామనివాసు
లౌదు రట దా... 27

ఉ. చక్కెరలప్పకున్ మిగుల జవ్వని కెంజిగురాకు
మోవికిం, జొక్కపుజుంటి తేనియకుఁ జొక్కులు
చుం గనలేరు గాక నేఁ, డక్కట రామనామమ
ధురామృత మానుటకంటె సౌఖ్యమా, తక్కిన
మాధురీమహిమ దా... 28

ఉ. అండజవాహ నిన్ను హృదయంబున నమ్మినవారి
పాపముల్, కొండలవంటివైన వెసఁగూలి నశిం
పక యున్నె సంతతా, ఖండలవైభవోన్నతులు
గల్గక మానునె మోక్షలక్ష్మికై, దండ యొసంగ
కున్నె తుద దా... 29

ఉ. చిక్కనిపాలపై మిసిమిఁజెందినమీఁగడ పంచదా
రతో,మెక్కినభంగి నీవిమలమేచకరూపసుధార
సంబు నా,మక్కువపళ్లెరంబున సమాహితదాస్య
మనేటిదోయిటన్, దక్కె నటంచు జుర్రెదను
దా... 30

చ. సిరులిడ సీత పీడ లెగఁజిమ్ముటకున్ హనుమం
తుఁ డార్తిసో, దరుఁడు సుమిత్రసూతి దురితం
బులు మాన్పను రామనామముం, గరుణ దలిర్ప
మానవులఁగావఁగఁబన్నినవజ్రపంజరో,త్కరము
గదా భవన్మహిమ దా... 81

చ. హలికులిశాంకుశధ్వజ శరాసనశంఖరథాంగకల్ప
కోజ్జ్వలజలజాత రేఖలను సాంకములై కనుపట్టు
చున్న మీ, కలితపదాంబుజద్వయము గౌతమ
పత్ని కొసంగినట్టు నా,తలఁపునఁ జేర్చి కావఁగదె
దా... 82

చ. జలనిధిలోన దూఁటి కులశైలముమీఁటి ధరిత్రిఁ
గొమ్మునం, దలవడ మాటి రక్కసుని యంగము
గీటి బలీంద్రు నిన్ రసా,తలమున మాటి పార్థివ
కదంబముఁ గూల్చినమేటి రామ నా,తలఁపున
నాటి రాఁగదవె దా... 83

ఉ. భండనభీముఁ డార్తజనబాంధవుఁ డుజ్జ్వలబాణ
తూణకో, దండకళాప్రచండభుజతాండవ కీర్తికి
రామమూర్తికిన్, రెండవసాటిదైవ మిఁక లేఁ
డనుచున్ గడగట్టి భేరికా, డాండడడాండడాం
డనినదంబు లజాండము నిండ మత్తవే, దండము
నెక్కి చాటెదను దా... 84

చ. అవనిజకన్నుదోయితొగలందు వెలింగెడుసోమ
జానకీ, కువలయనేత్ర గబ్బిచనుఁగొండల నుండు
ఘనంబ మైథిలీ,నవనవయౌవనం బనువనంబున
నుండు వసంత మీవె కా, తవిలి భజింతు నెల్ల
పుడు దా... 35

చ. ఖరకరవంశజా వినుము ఖండితభూతపిశాచఢా
కినీ, జ్వరపరితాపసర్పభయవారక మైనభవత్ప
దాబ్జవి, స్ఫురదురువజ్రపంజరముఁ జొచ్చితి
నీయెడ దీనమానవో, ద్ధరబిరుదాంక మేమఱకు
దాశరథీ కరుణాపయోనిధీ. 36

ఉ. జుఱ్ఱెద మీకథామృతము జుఱ్ఱెద మీపదకంజ
తోయముల్, జుఱ్ఱెద రామనామమున జొబ్బి
లుచున్న సుధారసంబు నే,జుఱ్ఱెద జుఱ్ఱుజుఱ్ఱుఁగరు
చుల్ గనువారిపదంబుఁ గూర్పవే, తఱ్ఱులతోడి
పొత్తిడక దా... 37

ఉ. ఘోరకృతాంతవీరభటకోటికి గుండెదిగుల్ దరి
ద్రతా, కారపిశాచసంహరణకార్యవినోది వికుం
ఠమందిర, ద్వారకవాటభేది నిజదాసజనావళి
కెల్లప్రొద్దు నీ,తారకనామ మెన్నుకొన దాశ
రథీ కరుణాపయోనిధీ. 38

ఉ. విన్నప మాలకించు రఘువీర నహిప్రతి లోకమం
దున్నా, కన్నదురాత్ముఁడుం బరమకారుణికోత్తమ

వేల్పులందు నీకన్న మహాత్ముఁడుం బళిత కల్మష
దూరుఁడు లేఁడు గాన నిఁక వ్వాస్మృత సీవె నాకు
గతి దాశరథీ కరుణాపయోనిధీ. 39

ఉ. పెంపను దల్లివై కలుషబృందసమాగమ మొందకుండ రక్షింపను దండ్రివై మెయి వసించు గశేంద్రియరోగముల్ నివారింపను వెజ్జవై కృప గుతించి పరంబుఁ దిరంబు గాఁగ సొంపవలియ నీవె గతి దాశరథీ కరుణాపయోనిధీ. 40

ఉ. కుక్షి నజాండపంక్తు లొనఁగూర్చి చరాచరజంతుకోటిసంరక్షణ సేయుమట్టి ప్రభువి వరంపరు నీవన యుండ నైన నా పక్షము నీవు గానఁ దగె పాపము లెన్ని యొనర్చినన్ జగద్రక్షక దక్షిణవేకదదా... 41

ఉ. గద్దరి యోగి హృత్కమల గంధరసానుభవంబుఁ జెందు పెన్నిద్దపు గండు తేఁటి ధరణీసుత కౌఁగిలిపంజరంబునన్ ముద్దులు గుల్కు రాచిలుక ముక్తినిధానము రామరాఁగదే తద్దయు నేఁడు నాకడకు దా... 42

ఉ. కలియుగమర్త్యకోటి నినుఁ గన్గొనరాని విధంబో భక్తవత్సలత వహింపవో చటులసాంద్రవిపద్దశవార్ధిఁ గ్రుంకుచోఁ బిలిచినఁ బల్కవింతమఱపే నరులిట్లనరాదుగాక నీ తలఁపున లేదె సీత చెలిదా... 43

చ. జనవర మీకథాళి విన సైఁపక కర్ణములందు
ఘంటికా, నినదవినోదముల్ సలుపునీచునకున్
వర మిచ్చినావు ని, న్ననయము నమ్మికొల్చినమ
హాత్ముల కేమి యొసంగెదో సనం, దనసుత మా
కొసంగు మది దా... 44

ఉ. పాపము లొందువేళ రణపన్నగభూతభయజ్వరా
దులం, దాపద నొందువేళ భరతాగ్రజ మిమ్ము
భజించువారికిం, బ్రాపుగ నీవుఁ దమ్ముఁ డిరుపక్కి
యలం జని తద్విపత్తిసం, తాపము మాన్పి కా
తురఁట దా... 45

చ. అగణితజన్మకర్మదురితాంబుధిలో బహుదుఃఖవీ
చికల్, దెగిపడ నీఁద లేక జగతీధవ నీపదభక్తి
నావచేఁ, దగిలి తరింపఁ గోరితిఁ బదంపడి నాదు
భయంబు మాన్పవే, తగ దని చిత్తమం దిడక
దా... 46

ఉ. నే నొనరించుపాపము లనేకము లైనను నాదుజి
హ్వకుం, బానక మయ్యె మీపరమపావననా
మము దొంటిచిల్కరా, మా ననుఁగావు మన్నఁ
దుదిమాటకు సద్గతిఁ జెందెఁగావునన్, దానిధరిం
పఁ గోరెదను దా... 47

చ. పరధనముల్ హరించి పరభామల నంటి పరాన్న
మబ్బినన్, మురిపమె కాని మీఁదనగు మోస మె

ఉంగదు మానసంబుదు, స్థిర మిది కాలకింకరగ
దాహతిపా ల్పడనీక మమ్ము నే, తఱి కరిఁ జేర్చి
కాచెదవో దా... 48

ఉ. చేసితి ఘోరకృత్యములు చేసితి ఘోరకాపచా
రముల్, చేసితి నన్యదైవములఁ జేరి భజించిన
వారిపొందు నేఁ, జేసిన నేరముల్ దలఁప చిక్కు-
లఁ బెట్టకు మయ్య యయ్య నీ, దాసుఁడనయ్య
భద్రగిరిదా... 49

చ. పరులధనంబుఁ జూచి పరభామలఁ జూచి వారిం
పఁ గోరుమ, ద్దురుతరమానసం బనెడు దొంగను
బట్టి నిరూఢదాస్య మిస్ఫురితవివేకపాశములఁ
జుట్టి భవచ్చరణం బసేమదు, గ్రాగునృవఁ గట్టివే
యఁగదె దా... 50

చ. సలలితరామనామజపసార మెఱుంగను కాశికా
పురీ, నిలయుఁడఁ గాను మీచరణనీరజరేణుమ
హాప్రభావముం, దెలియ నహల్య గాను జగతీ
వర నీ దగుసత్యవాక్యముం, దలఁపఁగ రావణా
నుజునితమ్ముఁడఁ గాను భవద్విలాసముల్, తలఁచి
నుతింప నాతరమె దా... 51

ఉ. పాతకులైన మీకృపకుఁ బాత్రులు కారె తలంచి
చూడఁ జ, త్రాతికిఁ గల్గె పావన మరాతికి రాజ్య

సుఖంబు గల్గె దుర్జాతికిఁ బుణ్య మబ్బెఁ గపిజాతి
మహత్త్వమునొందెఁగాపునఁ, దాతవ యెట్టి
వారలకు దా... 52

ఉ. మామకపాతకవ్రజము మాన్ప నగణ్యము చిత్ర
గుప్తుఁ జే, మేమని వ్రాయునో శమనుఁ డేమి
విధించునో కాలకింకర, స్తోమ మొనర్చుటేమొ
వినఁ జొప్పడ దింతకుమున్నె దీనచింతామణి
యెట్లు గాచెదవో దా... 53

ఉ. డాసినచుట్టమా శబరి దాని పయోమణి నేలి
నావు నీ, దాసునిదాసుఁడా గుహుఁడు తావకదా
స్యమొసంగినావు నేఁ, జేసినపాపమో వినుతి సేసినఁ
గావవు కావు మయ్య నీ, దాసులలోన నే నొ
కఁడ దా... 54

ఉ. దీక్ష వహించి నాకొలఁది దీనుల నెందఱిఁ గాచి
తో జగ, త్ప్రతీక తొల్లి యాద్రుపదరాజతనూజ
తలంచినంతనే, సాక్షియ మైనఁ గల్వలిడి తక్క
ట నా మొఱ చిత్తగించి ప్ర, త్యక్షము గావ వేమి
టికి దా... 55

ఉ. నీలఘనాభమూర్తి వగునిన్నుఁ గనుంగొనఁగోరి
వేఁడినఁ, జాలము సేసి దాఁగెదవుసంస్తుతికెక్కి
నరామనామ మే, మూలను దాఁచుకోఁగలవు

ముక్తికి బ్రాపది పాపమూలకు, ద్దాలము గాదె
మాయెడలదా ... 56

చ. వలదు పరాకు భక్తజనవత్సల నీచరితంబు నమ్మి
కా, వలదు పరాకునీబిరుదు వజ్రమువంటిది కావ
కూరకే, వలదు పరాకు నాదురితవార్ధికిఁ దెప్ప
వుగా మనంబులోఁ, దలఁతుమె నా నిరంతరము
దా... 57

ఉ. తప్పు లెఱుంగలేక దురితంబులు సేసితి నంటి నీ
వు మా, యప్పవు గావుమంటి నిఁక నన్యులగు
నుదురంట నంటి నీ, కొప్పిన మైనదాసజను లొ
ప్పినబంటుకు బంట నంటి నా, తప్పులు సెల్ల నీవె
గతి దా... 58

చ. ఇతఁడు దురాత్ముఁడం చుజను లెన్నఁగ నాజిహ్వఁగొం
టి నేసెపో, పతితుఁడనంటి నోపరమపావనమూ
ర్తివి నీవు గల్గనే, నితరుల వేఁడ నంటి నివా మి
చ్చిన నిమ్ము పరం బొసంగుమీ, చతురిత రామ
నామమధురామృతపాళి నిరంతరంబు వ్రా, ద్గత
మని నమ్మి కొల్చెదను దా... 59

ఉ. అంచిత మైననీదుకరుణామృతసారము నాదుపై
నిఁ బ్రో, చించినఁ జాలు దాన నికసించెద నా
దురితంబు లెల్లఁ దూ, లించెద వైరివర్గ మెడలిం

చెదఁ గోర్కుల నీదుబంటనై, దంచెదఁ గాల
కింకరుల దా... 60

చ. జలనిధు లేడు నొక్కమొగిఁ జక్కికిఁదెచ్చె శరం
బు పాతి నిం, పలరఁగఁజేసె నాతిగఁ బదాబ్జప
రాగము నీచరిత్రముల్, జలజభవాదినిర్జరులు
సన్నుతి సేయఁగ లేరు గావునం, దలఁప నగణ్య
మయ్య యిది దా... 61

ఉ. కోఁతికి శక్యమా యసురకోటుల గెల్వను గెల్చెఁ
బో నిజం, బాతనిమేన శీతకరుఁ డౌట దవానలుఁ
డెట్టివింత మా, సీతపతివ్రతామహిమ సేవకు
భాగ్యము మీకటాక్షముల్, ధాతకు శక్యమా
పొగడ దా... 62

ఉ. భూపలలామ రామ రఘుపుంగవ రామ త్రిలోక
రాజ్యసం, స్థాపన రామ మోక్షఫలదాయక
రామ మదీయపాపముల్, పాపఁగదయ్య రామ
నినుఁ బ్రస్తుతి సేసెదనయ్య రామ సీతాపతి
రామ భద్రగిరి దా... 63

ఉ. నీసహజంబు సాత్త్వికము నీవిడిపట్టు సుధాప
యోధి ప, ద్మాసనుఁ డాత్మజుండు కమలాలయ
నీప్రియురాలు నీకు సిం, హాసన మిద్ధరిత్రి గొడు
గాకస మక్షులు చంద్రభాస్కరుల్, నీనుమతల్ప

మాదిఫణి నీవె సమస్తముఁగొల్చినట్టి నీ,దాసుల
భాగ్య మెట్టిదయ దా... 64

చ. చరణము సోఁకినట్టిశిల జవ్వనిరూపగు టొక్క-
వింత సుస్థిరముగ నీటఁ దేలిన ... దొక్క-
టివింతగాని మీ, స్మరణఁ దనర్చు మానవులు
సద్గతిఁ జెందిన దెంతవింత? యీ, ధరను ధ...
జారమణ దా... 65

ఉ. దైవము తల్లి దండ్రి తగుదాత గురుండు సఖుం
డు నిన్నె కా, భావన సేయుచున్న ... బాపము
లెల్ల మనోవికారదు, ... జేయుచున్నవి
కృపామతి వైననుఁ గావు నీరాజగ, ...పావన
మూర్తి భద్రగిరి దా... 66

ఉ. వాసవరాజ్యభోగసుఖవార్ధిని దేలుప్రభుత్వ మ
బ్బినన్, ఆసను మేర లేదు కనకాద్రిసమాన
ధనంబుఁ గూర్చినం, గాసును వెంట రాదు కని
కానకచేసినపుణ్యపాపములల్, ... పది
వేలకుఁజాలుభవంబునొల్ల నీ,దాసునిగాఁగ నేలి
కొను దా... 67

ఉ. సూరిజనుల్ దయాపరులు సూనృతవాదులలుబ్ధ
మానవుల్,వీరపతివ్రతాంగనలువిప్రులుగోవులు
వేదముల్ మహీ, భారముఁ దాల్పఁగా జనులు

పావన మైనపరోపకారస, త్కార మెఱుంగతే
రకట దా... 68

ఉ. వారిచరావతారమున వారిధిలోఁ జొరఁబాఱి
క్రోధవి, స్తారగుఁ డైనయానిగమతస్కరవీరని
శాచరేంద్రునిం, జేరి వధించి వేదముల చిక్క
డలించి విరించికిఁ బ్రహ్మారా,దారతనిచ్చి తీవెకద
దా... 69

చ. కరమనురక్తి మంథరముఁ గవ్వముగానహిరాజు
త్రాడుగా, దొరఁకొని దేవదానవులు దుగ్ధపయో
ధిమథించుచున్న చో, ధరము చలింప లోకములు
తల్లడమందఁగఁ గూర్మమై ధరా,ధరము ధరించి
తీవె కద దా... 70

ఉ. ధారుణిఁ జాపఁ జుట్టినవిధంబునఁ గైకొని హే
మనేత్రుఁడ, వ్వారిధిలోన దాఁగినను వానివధించి
వరాహమూర్తి వై, ధారుణిఁ దొంటికైవడిని
దక్షిణశృంగమునకుఁ ధరించి వి,స్తార మొనర్చి
తీవెకద దా... 71

చ. పెటపెట నుక్కుఁగంబమునభీకరదంతనఖాంకుర
ప్రభా, పటలముఁ గప్ప నుప్పతిలి భండనవీథి నృ,
సింహభీకర, స్ఫుటపటుశక్తి హేమకశిపుం విద
ళించి సురారిపట్టి నం,తటఁ గృపఁ జూచి తీవెకద
దా... 72

చ. పదయుగళంబు భూగగనభాగములన్ వెస నూని విక్రమా, స్పద మగునబ్బలీంద్రు నొకపాద మునం దలక్రిందనొత్తి మే, లొదవ జగత్త్రయంబుఁ బురుహూతునకియ్య వటుండవైనచి, త్పదములమూర్తి నీవెకద దా... 73

చ. ఇరువదియొక్కమాఱు ధరణీశుల నెల్ల వధించి తత్కళే, బరరుధిర ప్రవాహమునఁ బైతృకతర్పణ మొప్పఁ జేసి భూ, సురనరకోటికిన్ ముదము సొప్పడ భార్గవరామమూర్తి వై, ధరణి నొసంగి తీవెకద దా... 74

చ. దురమునఁ దాటకం దునిమి ధూర్జటివిల్ దును మాడి సీతనుం, బరిణయ మంది తండ్రి పనుపన్ ఘనకాననభూమి కేగిదు, స్తరపటుచండకాండతతి శాహతిరావణకుంభకర్ణభూ, ధరములఁ గూల్చి తీవెకద దా... 75

చ. అనుపమయాదవాన్వయసుధాబ్ధిసుధానిధి కృష్ణమూర్తి నీ, కనుజుఁడవు గా జనించి సుజనావళి నెల్ల నణంచి రోహిణీ, తనయుఁడ నంగ బాహుబలదర్పమునన్ బలరామమూర్తివై, తనరిన వేల్పు నీవెకద దా... 76

చ. సురలు నుతింపఁగాఁ ద్రిపురసుందరులన్ వరి యింప బుద్ధరూ, పరయఁగఁ దాల్చితీవు త్రిపురా

సురకోటి దహించునప్పుడా, హరునకుఁ దోడుగా
వరశరాసనబాణముఖోగ్రసాధనో, త్కరమొన
రించి తీవెకద దా... 77

ఉ. సంకరదుర్గమై దురితసంకులమైనజగంబుఁ జూచి
స, ర్వాంకవలీల నుత్తమతురంగము నెక్కి కరాసిఁ
బూని పీ,రాంకవిలాస మొప్పఁ *గలికాకృతి సజ్జన
కోటికిఁ బ్రో, తంక మొనర్చు దీవెకద దా. 78

చ. మనమున నూహపోహలు జనింపకమున్నె కఫా
దిరోగముల్, దనువునవంటి మేనిబిగి దప్పక
మున్నె నరుండు మోక్షసా,ధన మొనరింపఁగావ
లయుఁ దత్త్వవిచారముమానియుండుట, ల్తనువు
నకుణ్ విరోధ మిది దా... 79

చ. ముదమున కాటపట్టు భవమోహమదద్విర
దాంకుశంబు సం, పదలకొటారు కోరుకులపంట
పరంబున కాని వైరుల, న్నదన జయించుత్రోవ
విపదబ్ధికి నావగదా సదా భవ, త్పదమలనామ
సంస్మరణ దా... 80

చ. దురితలతానుసారిభవదుఃఖకదంబము రామనా
మభీ, కరతరహేతిచేఁ దెగి వకావకలై చనకుండ
నేర్చునే, తరికొని మండుచుండుశిఖఁ దార్కొ

* కలిక్యాకృతి యనుటకు కలికాకృతి యనెను.

నినఁ గలభావకీటకో, త్కరము విలీనమై చన
దె దా... 81

చ. హరిపదభక్తినింద్రియజయాన్వితుఁ డుత్తముఁ డిం
ద్రియంబుల, న్మరుగక నిల్పనేర్చినను మధ్యముఁ
డింద్రియపారవశ్యుఁడై, పరఁగినచో నికృష్టుఁ
డని పల్కఁగ సుస్మృతి విన్ననన్ను నా, నరమున
నెట్లు కాచెదవొ దా... 82

చ. వనకరి చిక్కె మైనసకు వాచవికిం జెడిపోయె
మీను తా, వినికికిఁ జిక్కెఁ జిల్వ కనుపేఁదురుఁ
జెందను లేళ్ళు తావిలో, మనికి నశించెఁ దేఁటి త
రమా యిరుమూఁటిని గెల్వ నైదుసా, ధన
ముల నీవె కావఁ దగు దా... 83

చ. కరములు మీకు మ్రొక్కులిడఁ గన్నులు మిమ్మునె
చూడ జిహ్వ మీ, స్మరణఁ దనర్ప వీనులు భవత్క
థలన్ వినుచుండి నాస మీ, యఱుతను బెట్టు
పూసరుల కాసకొనం బరమార్థసాధనో, త్కర
మది చేయవే కృపను దా... 84

చ. చిరతరభక్తి నొక్కతులసీదళ మర్పణ సేయు
వాఁడు ఖే, చరగరుడోరగప్రముఖసంఘములో
వెలుఁగున్ సదా భవ, త్స్ఫురదరవిందపాదములఁ
బూజ లొనర్చినవారి కెల్లఁ ద, త్పర మఱచేతి
ధాత్రిగద దా... 85

ఉ. భానుఁడు తూర్పునందుఁ గనుపట్టినఁ బావకచంద్ర తేజముల్, హీనతఁ జెందినట్లు జగదేకవిరాజిత మైననీపద, ధ్యానము సేయుచున్నఁ బరదైవ మరీచు లడంగ కుండునే, దానవగర్వనిర్దళన దా... 86

ఉ. నీమహనీయతత్త్వరస నిర్ణయబోధకథామృతాబ్ధిలోఁ, దాముసు గ్రుంకులాడక వృథా తను కష్టముఁజెంది మానవుం, డీమహిలోకతీర్థముల నెల్ల మునింగిన దుర్వికారవహ్ని,త్తామసపంకముల్ విడునె దా... 87

ఉ. కాంచనవస్తుసంకలితకల్మష మగ్నిపుటంబు వెట్టి వా, రించినరీతి నాత్మ నిగిడించినదుష్కరదుర్మల త్రయం, బంచితభక్తియోగదహనార్చిఁ దగుల్పక పాయునే కన, త్కాంచనకుండలాభరణ దా...

ఉ. నీసతి పెక్కుకల్మి లిడ నేర్పరి లోక మకల్మషంబు గా, నీసుత సేయు పావనము నిర్మితకార్యధురీణదక్షుఁ డై, నీసుతుఁ డిచ్చునాయువులు నిన్ను భజించినఁ గల్గకుండునే, దాసుల కిప్పితార్థములు దా... 89

ఉ. వారిజపత్రమం దిడినవారివిధంబునవర్తనీయమం, దారయ రొంపిలోనఁ దను వంటనికుమ్మరపుర్వురీతి సం, సారమునన్ మెలంగుచు విచారగుఁడై

పరమొందుఁగాదె స, త్కారగ మెఱింగి మూన
వుఁడు దా... 90

ఉ. ఎక్కడితల్లిదండ్రి సుతు లెక్కడివారు కళత్ర
బాంధవం, బెక్కడ జీవుఁ డెట్టివను వెత్తినఁ
బుట్టుచుఁ బోవుచున్నవాఁ, డొక్కఁడె పాపపు
ణ్యఫలమొందిన నొక్కఁడె కాని వాఁడు వే, ఱొ
క్కఁడు వెంటనంటిభవమెల్లనఁ బాసి జూడవ
య్య నీ, తక్కరిమాయలం దిడక దా.... 91

చ. దొగసినకాయముల్ ముదిమిఁబొందినఁ జూచి ప్ర
భుత్వముల్సిరుల్, మెఱుపులుగాఁగఁ జూచి మఱి
మేదినిలోఁదమతోడివారుముం, దరుగుటఁ జూచి
చూచి తెగునాయువెఱుంగక మూఢపాశము, ల్ద
రుగనివారి కేమిగతి దా... 92

చ. సిరిగలనాఁడు మైమఱచి చిక్కిననాఁడు తలంచి
పుణ్యముల్, పొరిబొరిఁ జేయనైతి నని పొక్కినఁ
గల్గునె గాలిచిచ్చుపైఁ, గెరలినవేళఁ దప్పిగొని
కీడ్పడువేళ జలంబుఁ గోరి త, త్తరమునఁ ద్రవ్వి
నం గలదె దా... 93

ఉ. జీవన మింతఁ బంకమునఁ జిక్కినమీను చలింప
కెంతయుం, దావున నిల్చి జీవనమె తద్దయుఁ
గోరువిధంబు చొప్పడం, దావలమైనఁ గాని

గుఱి దప్పనివాఁడు తరించువాఁడయా, తావక
భక్తియోగమున దా... 94

చ. సరసునిమానసంబు సురసజ్జఁడెఱుంగునుముష్క
రాధముం, డెఱుఁగి గ్రహించువాఁడె కొల నేక
నివాసముగాఁగ దర్దురం, బరయఁగ నేర్చునెట్లు
వికచాబ్జమరందరసైక సౌరభో, త్కరముమిళింద
మొందుక్రియ దా... 95

ఉ. నోఁచినతల్లిదండ్రికిఁ దనూభవుఁ డొక్కఁడె
చాలుమేటి చే, చాఁచనివాఁడు వేఱొకఁడు
చాఁచిన లేదన కిచ్చువాఁడు నో, రాఁచి నిజంబ
కానిపలు కాడనివాఁడు రణంబులోన మేన్,
దాఁచనివాఁడు భద్రగిరి దా... 96

ఉ. శ్రీయుత జానకీరమణ చిన్మయరూప రమేశరామ
నా, రాయణ పాహిపాహి యని ప్రస్తుతిఁజేసితి
నామనంబునం, బాయక కిల్బిషప్రజనిపాటన మం
దఁగజేసి సత్కళా,దాయిఫలంబు నాకియవెదా.

ఉ. ఎంతటిపుణ్యమో శబరియెంగిలిఁ గొంటివి వింత
గాదె నీ,మంతనమెట్టిదో యుడుతమైని గరాగ్రన
ఖాంకురంబులన్,సంతసమందఁజేసితివిసత్కులజన్మ
ము లేమిలెక్కవే,దాంతముగాదెనీమహిమ దా.

ఉ. బొంకనివాఁడెయోగ్యుఁడరిబృందములెత్తినచోఁ
టఁ జివ్వకున్, జంకనివాఁడె జోదు రభసంబున

నర్థికరంబు సాఁచినం, గొంకనివాఁడె దాత మిముఁ
గొల్చి భజించినవాఁడె పో నిజం, బింకమనస్కుఁ
డెన్నఁగను దా... 99

చ. భ్రమరము కీటకంబుఁగొని పాల్పడి ఝాంకరణోప
కారియై, భ్రమరముగా నొనర్చునని పల్కుటఁ జేసి
భవాదిదుఃఖసం, తమసము మాల్చి భక్తిసహితంబుగ
జీవుని విశ్వరూపత, త్త్వమునధరించు ఈశ్వరుఁడు దా.

చ. తరువులుపూచి కాయలగుఁ దస్కరసంఘంబులు
పూజగా భవ, చ్చరణము సోఁకి దాసులను సార
ముతో ధనధాన్యరాసులై, కరిభటఘోటకాం
బర నికాయములై విరాజదీసము, త్తగణ
మొనర్చుఁ జిత్ర మిది దా... 101

ఉ. పట్టితి భట్టరార్యగురుపాదము లిమ్మెయినూర్ధ్వపుం
డ్రముం, బెట్టితి మంత్రరాజ మొడిఁ బెట్టితి నయ్య
మకింకరాళికిం, గట్టితి బొమ్మ మీచరణకంజములం
దుఁదలంపు వెట్టిపోఁ, దట్టితిఁ బాపపుంజముల దా.

ఉ. అల్లన లింగమంత్రిసుతుఁ డత్రిజగోత్రజుఁ డాది
శాఖ కం, చెర్లకులోద్భవుండనఁ బ్రసిద్ధుఁడనైన భవ
దంకితంబుగా, నెల్లకవుల్ నుతింపరచియించితిఁ గో
పకవీంద్రుఁడన్ జగ, ద్వల్లభ నీకు దాసుఁడను దా.

దాశరథిశతకము సంపూర్ణము.

---

# పీఠిక.

ఈనరసింహశతకము రచించినకవి గోగులపాటి కూర్మనాథుఁడు. ఇతఁడు విశాఖపట్టణమండలనివాసి. *లక్ష్మీనరసింహసంవాదము (పద్యకావ్యము) మృత్యుంజయవిలాసము (యక్షగానము) అను రెండుమాత్రము లీకవి రచించినవి మేము చూచితిమి. కవి క్రీ. శ. 1750 ప్రాంతమునందుండి యుండును. ఇతని యితరగ్రంథములవలన నితఁడు ఆపస్తంబుఁడగు ముద్గలగోత్రుఁడనియు నాఁలువేలనియోగియనియుఁ బెద్దింటి సంపత్కుమార వేంకటాచార్యులశిష్యుఁడని తెలియును.

ఆంధ్రదేశములో సింహాచలము సుప్రసిద్ధమగు నృసింహక్షేత్రము. తురకదండు ఆంధ్రదేశమునకు దాడివెడలి మార్గమధ్యమున నున్నగ్రామములఁ గాల్చుచు జనులఁ బీడించుచు సతులమానభంగము గావించుచు పొట్నూరు, భీమసింగి, జామి, చోడవరము లోనగుగ్రామములలోని దేవాలయముల రూపుమాపి సింహాచలము ముట్టడించెను. ఆలయమండపములలో గోహత్యగావించి బ్రాహ్మణాదులఁ బరాభవించి సతులయభిమానధనములు చూఱగొని తురక లెన్నియో దుండగములకుఁ బాల్పడిరి.

---

* దీనికే చోరసంవాదమని చెప్పుదురు.

కూర్మనాథుఁ డాసమయమున ధర్మసంరక్షణా ర్థము లెమ్మని సింహాద్రినారసింహస్వామిని దుఃఖపు పలుకులతోఁ బ్రోత్సహించి, నిందించి, కటూక్తులాడి ఆలయము ముందేకపాదమున నిలిచి యుండి యీనిమిదిపద్యములను రచించెను. తురక సేనలబా పని లక్ష్యపెట్టక దురంతములు గావింపసాగిరి. కూ ర్మనాథుని పలుకు వాడికి నొచ్చి నృసింహస్వామి *కందిరీగల తెట్టను లేపఁగా నది తురకలఁ గుట్టి నానావస్థలఁ బెట్టి దిక్కుచెడి గలకొకదిక్కు నిలువ నీడలేక యవనులు పాఱిపోయిరి.

జనపరంపరచెప్పుకొను నీకథనివిశ్వాసపాత్ర మను టకు అటునది యెనిమిదవపద్యము మొదలు "సీదు కరుణఁగంటి మిప్పుడు" "జయమయ్యె యవనరా ట్సంతమసముబాసె" అని నృసింహుని కవి సంకల్ప సిద్ధుఁడై ప్రశంసించుటయే దృష్టాంతము కాఁగలదు.

కూర్మనాథుకవి మృదుపదగుంభితము. ఇతని నుడి పొందికలో శిలలకైన జీవశక్తి గలిగించు నొక యమోఘశక్తి గలదు. లోపముల నెత్తిపొడిచి యచేతనమగు శిలావిగ్రహముచేఁ బనిగొన్న యీ కవిశక్తి ప్రశంసార్హము. కావ్యాంతమున భగవం

---

* ఈయంశము తెలుపుపద్యము లీకకళమున నుదాహ రింపఁబడియున్నవి. చూ. ప.

తుని గటువచోహతిచే నొప్పించితినని కవి పరిత పించు దీనవాక్యములు హృదయదారణములు. ఏతదుత్తమశతకరచనమూలమున నీకవికీర్తి యాచంద్రతారమై వెలుగుచున్నది.

ఈశతకము యుక్తియుక్తములగు సామెతలతో మృదుమధురములగు మాట పొందికలతో శతక వాఙ్మయమునకు భూషణప్రాయముగనున్నది. ఆంధ్ర దేశమును యవనదళములు ముట్టడించి చేసినకల్లోలములకు, దేశీయులు లంచగొండులై వారిఘాతికవకాశము లొసంగి యాత్మహత్యాసమమగు నాత్మవంచనమునకుఁ బాలుపడినందులకీశతకము తార్కాణము కాఁగలదు.

ఇట్టి విప్లవపరిస్థితులలో రచింపఁబడిన వెంకటాచలవిహారశతకము, మట్టపల్లి నృసింహశతకము లోనగునవి చూచుట కాంధ్రప్రపంచ మాతురపడుచున్నది. వావిళ్లవా రాగ్రంథముల లోకమున కొసంగఁ బ్రార్థితులు.

ఇట్లు,
భాషాసేవకులు,
శేషాద్రిరమణకవులు.

నందిగామ
1-1-25

శ్రీరస్తు.

సింహాద్రి

# నారసింహశతకము.

---

సీ. శ్రీమద్రమారమణీమణీరమణీయ
సరసచిత్తాబ్జబంభర పరాకు
శంఖచక్రగదాసిశార్ఙ్గచాపాదిభా
సురదివ్యసాధనకర పరాకు
ప్రహ్లాదనారదవ్యాసశుకాదిక
భక్తసంరక్షణపర పరాకు
బహుతరబ్రహ్మాండభాండపరంపరా
భరణలీలాధురంధర పరాకు

తే. నీకు సాష్టాంగవినతు లనేకగతులఁ
జేసి విన్నప మొనరింతుఁ జిత్తగింపు
చెనఁటి వీఁ డని మదిలోనఁ గినుక మాని
వైరిహరరంహ సింహాద్రినారసింహ.

సీ. అవధారు దేవ చిత్తావధానతఁ గొను
వనజజాదులు సేయు వందనములు
నెలవె రాత్రిందివస్థితిగతు ల్దెలుపఁగా
సోమపద్మాప్తు లిచ్చో నిలిచిరి

మందారతరుసూనమాలల్గొని యింద్రుఁ
డేతెంచె నిందుల కేమియాజ్ఞ
గంధర్వకిన్నరుల్ గానగతమీలు డై
తెచ్చినారు వచ్చిరి దగ్గరచ్చు
తే. ననుచు జయవిజయులు చెప్ప నాలకించు
నిందిరను గూడి యుంటి నీ వింటికన్న
గూడ పదిలమంచు యమనులఁ గొట్టినయ్య, వైరి.

సీ. చటులసోమకహాసస్ఫుటకోపాటోపంబు
కుంభినీభరణ విజృంభణంబు
ఖలహిరణ్యాక్షశిక్షణరూఢసంక్షోభ
క్షుభితహిరణ్యగర్భోద్భవాత్మ
బలిమహోద్దైభవభంజనమహిమంబు
నుర్వీశగర్వాంశనిర్వతిశయ
మతిదుష్టదశకంఠహరణబాహాశక్తి
ప్రబలప్రలంబదారణవిధంబు
తే. పురవధూవ్రతభంగవిస్ఫురణసరణి
భువనములు బ్రోవఁ గావించి జననయనవన
సేన నణఁచుట కిటు జాగు సేయఁదగునె, వైరి.

సీ. *మొఱవెట్టిన మౌని వక్త్రముఖనక్రహరమహా
సంపర్కనిర్వక్రచక్రధార

* మొక్క—పాఠాం.

వాసి దప్పెనొ హాటకోద్భాసిసుమాలిమ
హాసునశార్ఙ్గబాణాసనంబు
పదను వాసెనొ మధుప్రముఖేంద్రరిపురాజి
బృందాంతకారకనందకంబు
కడిమి దప్పెనొ సౌంభకమథనప్రవిధాన
చండమై తగుగదాదండపటిమ
తే. జబ్బుపడి యుంటి వేల మాయబ్బ యొక్క
దెబ్బ దీయక తురకలయుబ్బు చెడదు
గొబ్బునఁ జెలంగు మింకనైననిబ్బరముగ, వైరి.

సీ. చుట్టి కొట్టెను మహారట్టజంబులతోడ
నిఖిలరాజ్యము పఠాణీలఫౌఁజు
పట్టి మళ్లించెను మదసామజంబులఁ
బురజనపదములు తురకబలము
కొట్టి కొల్లలు పెట్టె గురుకిప్రమాపినీ
ఘనగోగణంబుల ఖానసమితి
పట్టిపల్లార్చిరి బహుదుర్గవర్గముల్
సరభసోద్ధత్యహాశ్చాత్యచయము
తే. మించి భూస్థలి నిటులాక్రమించి రాఁగ
నలుక రాదేమి నగరివారలను దోఁచఁ
బొంచియుంటివి యవనుల ద్రుంచుమింకను, వైరి.

సీ. మొగిసి రక్కసుని బొందుగఁ జించునీగోళ్లు
చిటిలెనో సిరికుచశిఖరి దాఁకి
యరులపై భగభగలాడుకోపజ్వాల
లారెనో శ్రీకటాక్షామృతమునఁ
బరవీరగర్వము ల్పగిలించుబొబ్బ ప
ల్కదో రమానందగద్గదముచేత
ఖలుల దండింపఁగాఁ గఠిన మానీగుండె
కరఁగెనో శ్రీలక్ష్మి సరసకేళి
తే. నహహా సిగ్గరోగ్వృత్తి నల్పులనక
యవనరాజుల నడఁచు ప్రేయంగ వలదు
పిన్నపామునకైనను పెద్దదెబ్బ, వైరి. 6
సీ. పొదలలో డాఁగెనో పొటమ్మగులో నున్న
రమణీయకోదండరామమూర్తి
యెక్కడి కేఁగెనో యుల్లసద్గంగ దాఁడుగా
పటుభీమసింగి గోపాలమూర్తి
సాధ్వపోద్వృత్తి నెచ్చటి కేఁగి యుండునో
జామిజనార్దనస్వామిమూర్తి
యెన్ని పాట్లను బడుచున్నఁడో చోడవ
రంబులోఁ గేశవరాయమూర్తి
తే. నిబిడయావనులభయశంక నీకు నింకఁ
బరుల కగపడకుండుమీ ప్రక్క నున్న
గాయమిప్పటికిని మానదాయె నయయో, వైరి.

సీ. పాశ్చాత్యుల సమాజుపై బుద్ధిపుట్టెనో
మౌనులజపముపై మనసు రోసి
యవనులకందూరియం దిచ్ఛ చెందెనో
విప్రయజ్ఞములపై విసువు బుట్టి
ఖానజాతిసలాముపై నింపు బుట్టెనో
దేవతాప్రణతిపై భావ మెడలి
తురకలయీదునందు ముదంబు గల్గెనో
భక్తనిత్యోత్సవపరత మాని
తే. హాంద్రు దుర్మార్గు లయ్యెరో వ్రతము చెడ్డ
సుఖము దక్కదు వడి ఢిల్లి చోరఁగఁదోలు
పారసీకాధిపుల పటాపంచలుగను, వైరి. 8

సీ. నీకొండపై నెక్కి నియతు లౌభక్తులఁ
గొట్టి నానావస్థ బెట్టకుండ
గాంగధారాతీరకలితమండపముల
మద్యపానము జేసి మలయకుండ
నీవంటశాలలో నిశ్శంకతో మాంస
ఖండము ల్మెండుగా వండకుండ
నీగుడిఁ జొచ్చి దుర్నీతిఁ గామాంధులై
పరవధూటుల భంగపఱుపకుండఁ
తే. పౌరుషంబునఁ దురకల బాఱఁ దఱుము
వేఁటకాఁడిల మెత్త నావేళ లేడి
మూఁడుకాళ్లను నడుచునిర్మూలితాంహ, వైరి.

నెల వైన భైరవుం డలుకచే వైరుల
నెత్తి బల్లెనచేత మొత్తలేఁడె
యాజ్ఞ యిచ్చిన వీర హనుమంతుఁ డహితుల
ఘనవాలమున నేలఁ గలుపలేఁడె
యంపించితేఁ ద్రిపురాంతకుం డరిసిన
ఘోరశూలమ్మునఁ గ్రుమ్మలేఁడె
కనుసన్నఁ జేసిన వినతాతనూజుండు
విమతుల నగిరి పో విసరలేఁడె
తే. యింత తాలిమి చేయుటే యిప్పటికిని
మట్టుకొని వచ్చె శత్రుసమూహ మెల్ల
ప్రజల రక్షింపు యవనసేనబలముఁ గూల్చి, వైరి.
సీ. యవనేశుధాటికి నవని సర్వస్వమ్ము
విడిచి యుండిరి ప్రజలు వెసలు గాఁగ
వెడలియు దలఁ దాఁచ వెరవేమి గానక
నడవుల నిడుమలఁ బడెడువారుఁ
బడియు నెచ్చట కూడుఁ బట్టఁ గానక తమ
శిశువులతో వెతఁ జెందువారుఁ
జెంది డెందము గుందఁ గాందిశీకత నభి
మానార్థులై ఖేద మనుభవారు
తే. వైరి యొక్కొక్క భార్యతో నవనిప్రజలు
అష్టమహిషులపై పదియారువేల
సతులతో నీవు వలస లేచుటకరిగెదు, వైరి.

సీ. దర్పణాకృతి తళ త్తళలాడుకంబాలు
డంబై చెలంగు బేడా పెరంగు
చెప్పఁ జూపఁగ రాని యొప్పైన నుప్పరం
బప్పళించెడువంక కొప్పుచొప్పు
చిత్రవిచిత్ర మహాచిత్రంపుబొమ్మలఁ
గులుకు చక్కనిగుళ్లు గోపురములు
నమృతోపమాన మై యలరారుగాంగధా
రాముఖ్యసకలధారాజలంబు
తే. నెంత ముచ్చటపడి సృజియించి నావొ
యిల్లు చెడఁగొట్టుకొనకు న న్నేలినయ్య
ఘనతురుష్కులఁ బడఁగొట్టి మనసు బెట్టు, వైరి.
సీ. యవనధాటికి భయ మందిరే కాఁబోలు
నక్కజంబుగఁ గొండ నెక్కినావు
ఖానుల కడలిరే కాఁబోలు సంపూర్ణ
పౌరుషంబునఁ గత్తి బట్టవైతి
వఖిల పాశ్చాత్యుల నలమ లేకయపోలు
తాపసగతి జడఁ దాల్చినావు
మ్లేచ్ఛనాయకబలాలికి జంకి కాఁబోలు
మిక్కిలిగంధంబు మెత్తినావు
తే. గట్టిగా నీవు తురకలు ముట్టకుండ
నవవరాహాకృతి ధరించినావు సామి
వలదు నిందలఁ బడ తురుష్కులవధింపు, వైరి.

సీ. పటుతర స్తంభంబు పటపట బ్రద్దలు
గాఁ జనించిన నీమహోగ్రసింహము
చటులరవంబుగాఁ జిటపిట నంగ్రిలు
కొలుచుచు నత్యుగ్రఘోరవృత్తి
స్ఫుటతరోద్భటవృత్తిఁ జిటపిటధ్వని మీఱ
నినిటలాక్షునివిక్రమంబు
కుటిలనఖంబుల పోటుపాట నొక్కుచు
నింక గర్జనరోషముఁ జిందుకొనుచు
తే. యొందుబోయెనో నేఁడు నీ విజృంభణంబు
గుంద యొద్ధర్మ్మాయుత నీవు ఘోరగ్రహమున
బృందములయందుఁ జూపుసద్ధ్యానగతి, వైరి. 14
సీ. పట్టునఁ ద్రొక్కఁగా నవమానమునియపా
లంబు గాదు రణస్థలంబు గాని
కొట్టి తోలఁగ నీకు గోమృగంబుల
బాజుగాదు గుణ్టల పోజుగాని
పట్టిదూడఁగ నీకు పసిగాండ్లపుట్టలసా
లిండ్లుగావు ఫిరంగిగుండ్లు గాని
ముట్టి ముక్కలు సేయ ముదిరినయాడ్లున
తరులు గా వరివీరతరులు గాని
తే. యౌవనబలములతోడఁ బోరాడ లేవు
శూరుఁ డౌ జరాసంధుండు చుట్టుకొనిన
నాఁటిభీ రయ్యె మేల్మిక నవ్వుగాదు, వైరి.

సీ. కాంతలఁ జెఱఁబట్టఁ గనుగొను చుంటివి
పాంచాలివెత యెట్లు పాపినావొ
గోవధ సేయఁ గన్గొను చుంటి విప్పుడు
కరుణతోఁ గరి నెట్లు కాచినావొ
ద్విజులు బాధలుపడఁ దిలకించు చుంటివి
భువిఁ గుచేలుని నెట్లు ప్రోచినావొ
సత్క్షత్రియరాజ్యనాశన మొందఁ గంటివి
ధ్రువుని కెట్లిచ్చితో దొడ్డపదవి
తే. దుష్టశిక్షణ మొనరించి శిష్టరక్షఁ
జేయకుండిన పూర్వప్రసిద్ధి జెడును
ఆర్తరక్షణబిరుదంబు హానిఁ జెందు, వైరి. 16

సీ. సముదగ్రమగుసముద్రము జొచ్చి యీఁదుటో
కొండ నెత్తినిఁ బెట్టుకొంట యొక్కొ
ధారుణీస్థలి ద్రవ్వి తల నెత్తుకొంటయో
గొబ్బున సింగంపుబొబ్బ యిడుటొ
యడుగిడి త్రైలోక్యమాక్రమించుట యొక్కొ
వేయిచేతులవాని వేయుటొక్కొ
యొకశరాగ్రమ్మున నుదధి నింకించుటో
కరిపురంబెల్ల బెగల్చుటొక్కొ
తే. కరుణ జగములఁ బ్రోచుటో తురగమెక్కి
ఘనరిపులఁ గొట్టుటో తురుష్కవధ యెంత
కొండయెక్కెదు బ్రతిమాలుకొనిన కొలఁది, వైరి.

సీ. కుఱుపాలు ప్రొద్దునఁ గ్రోలక నొకతృణ
మైనఁ దాళఁగఁగదా యాఁకటికిని
బాగుగా మేలు పరిమళగంధ మలఁదక
నింపు పుట్టదుగదా ముక్కునకును
తనువునిండఁగ ధగద్ధగితపట్టంబరం
బవధరింపక మాన నహాగహాంబు
నాటపాటలు మొదలగు వినోదంబుల
సుఖసువుచ్చుచుఁ గాని యుండలేవు
తే. భక్తు లెల్లరు దుర్గ్రహగ్రహగ్రహము-
రాజిచేఁ బొందు రి ని స . . . స్సుకొన్ను
భోగరాగంబు లేక నీకుఁ బోను గున్మి, వైరి.
సీ. పుట్టినప్పుడు నీకఁ బోగఁ ద్రెప్పితి గ్రీ
పూతనాఖ్యోపేత యాతుధాని
బుడమిపై నడుతప్పుటడుగు లిడునప్పుడు
బండిరక్కసు మును జంపినావు
ఆటప్రాయమునఁ దృణావర్తబకాగాసు
రాదిదైత్యులంబు నణఁచినావు
యౌవనంబున నృశంసావతంసక కంస
విధ్వంసనరిరంస వెలసినావు
తే. భూసురులఁ బ్రోవవేమి మహేసుబోరి
యిప్పు డేటికిఁ ద్రుంప వేండ్లెగసనైన
బుద్ధి దిగసన వచ్చునో పోమఁతేమి, వైరి. 19

సీ. ఎలమితో సోమయాజుల పెద్దఘారీలు
గుడిగుడీలుగఁ జేసికొనెడువారు
యజ్ఞవాటికలలో నగ్నిహోత్రంబుల
ధూమపానము జేసి త్రుళ్లువారు
యాగపాత్రలుదెచ్చి హాసుగా నడిలుడి
కీచిప్పలుగఁ జేసి కేరువారు
స్రుక్స్రువముఖ్యదారుమయోపకరణముల్
గొని వంటవాయి నిడుకొనెడువారు
తే. నగుచు యవనులు విప్రులఁ దెగడు చుండ
సవనభోక్తవు నీ విట్లు సైఁపఁ దగునె
తినఁ దినఁగ గారెలైనను కనరువేయు, వైరి. 20
సీ. చింపికుళాయైన శిరమునఁ దాలిచి
దివ్యకిరీటంబు దీసి దాఁచు
వనమాలికయు చాలు వక్షంబున ధరింపఁ
గౌస్తుభరత్నంబు గట్టిసేయు
పూఁడ కుండఁగఁ జెవిపుడకైన నిడుకొని
మకరకుండలములు మాటుసేయు
కటి ధగద్ధగిత హాటకనకచేలం బేల
మొలచుట్టు మొకపాటిముతుకగుడ్డ
తే. దొడ్డసరకులు తురకలు దోఁచుకొనినఁ
గష్టమా కానివేళ జగత్కుటుంబి
వీవు వేషంబు చెడిన నీ కెట్లు గడచు, వైరి. 21

సీ. నాఁడె యాలింపవు నారదగానంబు
వినుచుంటివి వేడ్క నీవు లలరఁ
గరుణఁ జూడవు మమ్ముఁ గమలామహాదేవి
కన్నులు మూసినా కౌతుకమున
మముఁ బ్రోవ రా వేమి కమలభవాదులు
భక్తితోఁ బాదముల్ పట్టుకొనిరొ
ఆదరములన మాటాడవు భూనీళ
లలరఁగా ముచ్చట లాడుచుండ్రొ
తే. యిట్టు లున్న సనాథుల కేది దిక్కు
సమయమా యిది కేళికాసౌఖ్యమునకు
దుష్టుల వధించి ప్రోవు సాధువుల నెల్ల, వైరి. 22
సీ. పాలీయ వచ్చిన భామిని ప్రాణంబు
లపహరించి చెలంగినట్లు గాదు
యాగోత్సవంబున కతిమోదమునఁ బిల్వ
నపుడు మామను ద్రుంచినట్లు గాదు
చేతగా కొకనరుచేతఁ జొట్టంబుల
నందఱఁ జంపించినట్లు గాదు
తుంగఁ గల్పించి యుత్తుంగవంశద్రోహ
మాచరించి చెలంగునట్లు గాదు
తే. పరబలం బిది నీప్రజ్ఞ పనికిరాదు
లె మ్మికను మీఁద మేషము నిక్కయిడక
చోరచతురతలఁ గొట్టఁగాఁ జిక్క వెదురా, వైరి.

సీ. అవని మూఁ డడుగు లి మ్మని వేడ నిచ్చిన
బలి నణంచిన దేమిప్రాభవంబు
ఇనకుమారుని మది కిచ్ఛకంబుగఁ బొంచి
వాలినిఁ జంపు టేపీలు నీకుఁ
గడుకాళయవనున కడలి యాముచుకుందు
పాలి కేతెంచు టేపౌరుషంబు
భువి జరాసంధుతోఁ బోరాడఁగా లేక
ద్వారకఁ జేరు టేధైర్యవృత్తి
తే. యకార నిజ మాడ నిష్ఠురం బౌ నటంద్రు
కాక రోషంబు గలిగినఁ గఠినయవన
సేన నిర్జించి యీయాంధ్రసృష్టి నిల్పు వైరి.

సీ. నీరుహాళకాం పకడోరె గద్దాయని
యాహితాగ్నుల నెత్తు లణఁచకుండ
పాముధోనేకు తుం పాని లారే యని
తివిరి శ్రోత్రియుల మర్దింపకుండ
ఘూసులారే అరే గాండూ యనుచు శిష్ట
తతులపైఁ బడి వడిఁ దన్నకుండ
కులితీ పకావురే జలిదీ యటంచు మా
ధ్వాల మెడ వడిఁ బట్టి త్రోయకుండ
తే. బహులహాలామదావిలపరుషయవన
రాజి నిర్జింపు నీవంటిప్రభువు గల్గ
బ్రాహ్మణుల కిన్ని పాట్లు రారాదు గాదె, హరి.

సీ. అగ్రజపీడితుం డైన విభీషణు
ఠీవి ముక్తి నీయఁ జూచినావు గావా
అలమునిభీతుఁ డౌనంబరీషుని యార్త
నాదంబు మున్ను విన్నావు గావా
బహుబాధితుం డైన ప్రహ్లాదునకును ము
న్నీవు ప్రత్యక్షమైనావు గావా
ధ్రువముఖ్యు లైనభక్తుల నెల్ల మున్ను సం
తసమున రక్షించినావు గావా
తే. నాఁటిమది లేదొ కరుణ నన్నుఁ గనవు వినవు
రావు బ్రోవవు వేగఁ బరాకుపురుష
తాతతాతవు ముదిసి తప్పినావా, వైరి. 26

సీ. గ్రామంబు లన్నియుఁ గాల్చి దీపారాధ
నలు చేసి రౌర యానందముగను
వడి సాధుజనులసర్వస్వమ్ముఁ గొని శత
గోపంబు పెట్టిరి గురుతరముగ
పటఘటాదులు పోవఁ బ్రతిమాలువారి కే
మియ్యక ఘంట వాయించి రహహ
పెద్దలకడ దుడ్డుపెట్టి ప్రసాదంబు
వడ్డించి తగ పరవశులఁ జేసి
తే. రవుర యవనార్చకులు నీకు నాప్తు లౌరి
భూసురులు సేయుపూజలు పొసఁగ వాయె
అకట యిది యేమి పాపమునకు వెలువవు, వైరి.

సీ. వాసవ పిడుగులవానకు వెఱవవు
కడుఫిరంగిగుండ్ల కడల నేల
వెఱవవు భీష్మాదిభీష్మబాణాళికి
బాణాల కేటికి భయపడంగ
దవవహ్ని దిగమ్రింగితివి గాని జంకవు
భయ మేల యీయరబ్బులకు నీకు
గణియింప కధికరాక్షసుల శిక్షించితే
మ్లేచ్ఛుల నణఁచు టేలెక్క నీకు
తే. నీకలిమి నీ వెఱుంగవుగాక లోక
కర్త వగునీ కొకయసాధ్యకార్య మేది
పామరులు నవ్వకుండఁగఁ బరుల దఱుము, వైరి.
సీ. సమధికప్రేమచే శబరి యెంగిలిజేసి
యొసఁగినఫలం బెల్ల మెసఁగి మెసఁగి
చెలఁగి కుచేలుండు జీర్ణచేలంబునఁ
బొదవుముక్కటుకులు బొక్కిబొక్కి
వనములోఁ బాంచాలి వండిన శాకభాం
డములోనిబలుసాకు నమలి నమలి
పొంచి యాదుగ్గనబోయనిపోటిలో
కొట్టగింజలు కొన్ని కొటికి కొటికి
తే. పొంది తిప్పుడు భక్తుల పుణ్యమునను
భోగ మోయప్ప యీతిప్ప బోర్లపడిన
చేమితిని మెద వరుల యుద్వృత్తినడపు, వైరి.

సీ. తను దాన కౌఁగిలించెను నిన్ను రుక్మిణి
యలసత్యయును భామయలుక మాని
తృణమైనఁ బాయదు జాంబవతీదేవి
మేనుమే న్గదియించె మిత్రవింద
భద్రయు భద్రాంగు భద్రపీఠిక నెక్కి
వదలకుండె సుదంత వామకరము
కాళింది నిజపాదకమలల మొత్తుచు నుండె
లక్షణ మెలుతి కౌఁగిలించెను
తే. రాఁగ నోపవా పాశ్చాత్యగాఢ్యలంబు
సాధుతతిఁ గొట్టి దోఁచఁగా చక్రులయిరి
తుది పనికివచ్చునే నీదు తుగకగుద్దు, వైరి. ౮౦
సీ. తపనీయకశిపుండు దండించు తరుణాన
గాని ప్రహ్లాదునిఁ గావలేదు
కురురాజు పాంచాలికొప్పుపట్టీడిపిం
చినవెన్కఁగాని గతించపలేదు
కరిరాజు మొసలిచేఁ గడుకష్టపడినపు
ష్మటగాని వేంచేసి మనుపలేదు
పాండవు ల్బాధలఁ బడినయనంతరం
బునఁగాని సిరు లిచ్చి ప్రోవలేదు
తే. భక్తు లిప్పుడు కొన్నియాపదలఁ బడక
ముందు పోషింపవల్లయా కొందఱికిని
మును శిశుపు నేడిపింపక ముద్దు రాదు, వైరి. ౮౧

సీ. జడవిప్పి జులపాలు సవరింపు మిరువంక
బలుకిటికీదారుపాగఁజుట్టు
బొట్టు నెన్నుదుటికై బొత్తిగా దుడుచుకో
పోగు లూడ్పుము చెవు లూడ్పడవిడువు
వడిగ నంగీ యిజారు గొడుగు దట్టీ జుట్టు
కై జారుదోపు డాల్కత్తిఁ బట్టు
బీబినాంచారిని బిలిపింపు వేగమే
తుద కభ్యసింపుమీ తురకభాష
తే. శక్తి లేకున్న నిట్టివేషంబు పూను
మన్న సరి లోకవంద్యుఁడ వైననీవు
నీచులకును సలాం సేయ నే సహింప, వైరి. 82

సీ. గోవర్ధననగంబు గొడుగుగాఁబట్టిన
నాఁడు కేలున నొప్పి నాఁటె నొక్కొ
సరిదెబ్బ లాడుచో జాంబవంతునిగ్రుద్దు
కోరెక్కలో గుట్లు పోరె నొక్కొ
నరునిసారథి వైననాఁడు భీష్మునిచేతి
కఱకుటమ్ముల తోమ్ము కవిసె నొక్కొ
దుగ్గన బోయనితూఁపు నాఁటినప్రక్క
గాయ మిప్పటికిఁ బోదాయె నొక్కొ
తే. యొక్కటయ యవనరాట్సేన జక్కజేసి
యుక్కణఁప నెందుచేత నీవోపలేవు
వేదపుం డెల్ల బయలను బెట్టవలయు, వైరి. 83

సీ. కనిపెంచుకోవుగా ఖలులౌ దుర్మార్గులఁ
గొంకక ముష్కులఁ గోయునపుడు
అలకింపవుగదా యయ్యయో ప్రజఘోష
ధూర్తులు నడివీధి దోఁచునపుడు
జాలిగాదాయెగా చలువగుణసన్నులు
బాధనొందుచు చెటల్పెట్టునపుడు
అలుక రాదాయెగా యవనులు సత్ప్రభు
వసుమతి ముట్టుకొనుచున్నపుడు
తే. మంకుతనమేల మాతండ్రి, మానిపించెడ
మానునే గొల్లపాల్ద్రాగు నంటుబుద్ధి
దేవకీదేవిపాల్ద్రావ దెలిసెగాదె, వై ర. 84
సీ. అల విప్రభాగ్యయౌ నదితిపాల్ద్రావుట
బలి యాచనార్తి పాదుకొనియె
క్షత్రియకన్యయౌ కౌసల్యపాల్ద్రావ
రావణాదులఁ ద్రుంచు ప్రబలినావు
గొల్లయౌ నందుని కులసతిపాల్ద్రావఁ
బసులఁ గాచెడుబుద్ధి పట్టువడియె
నిసుమంతవిసపురక్కసిపాలు చవిచూడఁ
గాబోలు మాపట్ల కఠినవృత్తి
తే. పాలకాగ్రణివైన గోపాలబాల
పాలబుద్ధులు మాని మాపాలఁగలిగి
పాలన మొనర్పవయ్య కృపాలవాల, వై ర. 85

సీ. వేగి అరే అరబ్బీ పడోరే యని
బోడిసన్యాసులఁ బోడుచువారు
మత్రఖో మూపరు మాటీ యనుచు వైష్ణ
వులబొట్లు దుడువఁగ బోవువారు
పత్తరుకాయకు బందియారే చోడు
దేవనిశైవులఁ దిట్టువారు
కాలటీ కాతూ నికాల్దే వటంచు మా
ధ్వులఁ బ్రల్లదము లాడి త్రోయువారు
తే. వైరి యవనులు మిమ్ము ని ట్లడలఁ జేయ
నట్టివాండ్రకు ద్విజులెంతయాగ గుడి
మ్రింగువానికి లింగ మార్బిండి వడెము, వైరి.

సీ. విషవహ్నిఁ బ్రజకెల్ల వెతఁ జేయు కాళియు
పడగలు వడిఁ ద్రొక్కుపటిమ యేది
వడిగ బిడౌజుండు పిడుగులు వర్షింప
శైలమెత్తిననాఁటి శక్తి యేది
దుర్యోధనాదులు దొరకించుకొనువేళ
విశ్వరూపముఁ జూపువింత యేది
మురనరకాది ముష్కర దుష్కరాదుల
మర్దించి చెలఁగు నీమహిమ యేది
తే. యిట్లు ఖలులేచ దీనుల నెన్నఁటికిని
గరుణఁజూచెదు కలవాఁడుగాదె దీయు
దనుక బీదలప్రాణముల్ తాళుటెట్లు, వైరి. 87

సీ. ఆభీరగృహముల నానఁ గాఁగినపాల
మీఁగడ ల్వడి మ్రింగఁగలవు
తల్లియిచ్చిన చల్ది తగ బ్రహ్మయిచ్చిన
వెనుకఁ జూపక వేగ విసరఁగలవు
రాధికామధురాధరామృతధారలు
గుటుకుగుటుక్కునఁ గ్రోలఁగలవు
భక్తులెల్లను దిరుపణ్యాగము లొసంగఁ
జెలఁగి లోలోన భక్షింపఁగలవు
తే. గాని యవనులప్పై బడి బూనలేవు
కబళ మన నోరుఁ దెఱచుకు నక్కియున్న
మోము ద్రిప్పవాయ గ్రీసమూర్తిఁబావ, వైరి.

సీ. అల విభీషణుపక్షు లాదరించినవాఁడ
యతిదుష్టుఁడా రావణాసురుండు
వసుదేవముఖ్యులనగాధ వినియున్నె
దుండగీడైన కంసుండు నాఁడు
విదురాదిబుధుల నివేశము దెలిసెనే
క్రోధాత్ముఁడైన దుర్యోధనుండు
భీష్మాదు లెంతచెప్పిన నిచ్చగించెనే
బాలిశుఁ డగు శిశుపాలుఁడుండు
తే. కొట్టుకుండఁగ ధూర్తుల నట్టికాంతి
తాలిమేటికి తురకలు తరిమి నంగ
నాదిగిచూచెదు కలిబోయ నుల్లదిక్కు, వైరి.

సీ. నిదురించినావో నిర్నిద్రభద్రాకార
కలితభోగీంద్రభోగంబు మీఁద
శయనించినావో శైశవమూర్తితోఁ బయః
పాథోధి పటువటపత్రసీమఁ
బవళించినావో శ్రీభామినీదోర్మూల
కూలంకష స్తనకుంభయుగళిఁ
బడక గావించితో భక్తసమ్పూర్ణమాన
స్సంకల్పితానల్పశయ్యయందు
తే. నిబిడ పాశ్చాత్యభీతులై నిఖిలజనులు
కదసి మొఱవెట్ట నీకెట్లు నిదురవట్టె
లెమ్ము నాసామి జాగేమి చిమ్ము రిపుల, వైరి.

×సీ. నినుఁబూజఁ గావింప ఘనవిప్రు లేటికి
గోదువ గాకుండ సయ్యదులె కలరు
వినుతింప శాస్త్రజ్ఞవిద్వాంసు లేటికి
వీలు గావించు మౌల్వీలె కలరు
ఆత్మకీర్తనఁ జేయ హరిభక్తు లేటికిఁ
గేకలు వేయ పకీర్లు కలరు
పూతాత్ము లగు సనుష్ఠాతలు నీకేల
తఱుదుగా పీరుజాదాలె కలరు
తే. వట్టియాసల నిటు మెడ వట్టి త్రోయ
చూరు వట్టుకొ వ్రేళ్లాడినార మిట్టి
ముచ్చటకె నీవు పశ్చిమముఖుఁడ వౌట, వైరి.

సీ. జయవిజయీభవ జగదవనాసక్త
జయవిజయీభవ శౌర్యధుర్య
జయవిజయీభవ శాస్త్రసంశాస్త్ర
జయవిజయీభవ నయధురీణ
జయవిజయీభవ సత్యసంధప్రజ్ఞ
జయవిజయీభవ సర్వసాక్షి
జయవిజయీభవ సాధుజనాధార
జయవిజయీభవ భయవిదూర
తే. యనుచు జయవాక్యముల జను లెన్నుతి సేయఁ
జక్రహస్తుఁడవై రిపుక్షయ మొనర్చి
ధరణిఁ బాలింపు సూర్యచంద్రతారకముగ, వైరి.
సీ. చాటక పోఁ జామి చాలఁ బ్రోచినయున్న
నాఁటిప్రేమల్లలో బ్రోతునాఁట
ప్రకటింతుఁ జామి నమ్ము గలుగఁజేసినఁ
దగఁ గొల్లచెలుల వస్త్రములమాట
దాఁచను జామి నమ్ముఁ బరితృప్తిఁగుండినఁ
గొంకక మధురలో కుబ్జమాట
బైటఁ బెట్టెద జామి పాలింపఁగోరినఁ
గాలయవనునాఁటి కానిమాట
తే. మర్మమెఱిఁగినవారితో మానువాఁడు
వైసి పోఁగొట్టుకోకు మాపాలఁ గలిగి
సాధురక్షణ దుష్టశిక్షణ మొనర్పు, వైరి. 48

సీ. ఖలవధార్థమునందు నిలయ మొందితి వంటి
నలవెన్న దొంగిలి తనుట లేదు
లక్ష్మియా రుక్మిణీలలనఁ గూడితి వంటి
నలరాధ మరఁగితి వనుట లేదు
అవనిఁ బాలింపఁగా నవతరించితి వంటి
పశుపాలకుఁడ వని పలుక లేదు
దుష్టులౌ రాజదైత్యుల హరించితి వంటి
నల నరసారథి వనుట లేదు
తే. అయ్యయొద గాఁడ నామాట లనకమున్నె
ఖలుల వధియించి నీసిగ్గు నిలుపుకొమ్ము
పరులు నవ్వఁగ నపకీర్తిపాలుగాక, వైరి. 44
సీ. గ్రామదాహకకర్మగతి మానువు మటన్న
వెస నదే మఱియుఁ గావింపె దీవు
పథికులఁ దోఁపించు పగ మానువు మటన్న
వెస నదే మఱియుఁ గావించెదీవు
చెఱలు జూఱలువట్టు సేఁగి మాన్పు మటన్న
వెస నదే మఱియుఁ గావించెదీవు
బహుసస్యనాశనార్భటి మానువు మటన్న
వెస నదే మఱియుఁ గావించెదీవు
తే. వేఁడుకొనుకొద్ది లావాయె వెఱ్ఱివాఁడ
మోడ ముంచకు మనురీతి మొనరె మాకు
బుద్ధిదెచ్చుకొ యవనుల బొంకమణఁచు, వైరి.

సీ. మామిడిచిగురుసొంపేమిలక్ష్యం బన
కగచరణాంబుజకాంతి వెలుఁగఁ
గలకలనవ్వు చక్కనిముద్దునెమ్మోము
పద్మసౌభాగ్యంబుఁ బరిహసింపఁ
వలినమ్మిరేకుల వెలవెలఁ బోఁజేయు
సోగకన్నులచూపు చోద్యపఱుప
నిద్దంపు నునుఁజెక్కుటద్దంబులందుల
మొలకనవ్వులతేట ముద్దుఁగులుక
తే. నపుడు బుట్టిన పసిబిడ్డఁ డనఁగఁ బాల
కడలిమధ్యమునఁ బండి నిగుణ జగముఁ
బ్రోతువంట విమ్ముఁ గానవిప్పు డదియేమి, వైర.
సీ. పుడమిపై నడుగిడి నడువనేరనివాఁడ
తీవ్రతఁ బరువు లెత్తించినావు
పైమీఁదిదుప్పటి బరువనువాఁడవే
మింపైనమాట మోయించినావు
గడపదాఁటని కులకాంతామణుల పృథ్వి
నెల్లెడఁ గలయఁ ద్రిప్పించినావు
షడ్రసోపేతాన్న సంభోక్తృజనపరం
పరఁ బలుసాకుఁ బాల్పఱచినావు
తే. భళిర యఘటనఘటనప్రభావ మెల్ల
దీనజనులందె చూపితి వెలసి వచ్చి
నయ్య సామెల్లనింటనే యున్నమాట, వైర. 47

సీ. భవదీయముఖభవ బ్రాహ్మణోత్తములకా?
యవనులచేత నాయాసపడుట
భవదీయబాహుసంభవ రాజవరులకా?
మ్లేచ్ఛనాథుల గెల్వలేక యుంట
భవదూరుసంభవ బహువైశ్యకోటికా?
తురకలచే నిట్లు దోఁపుఁ బడుట
భవదీయపాదసంభవ శూద్రజనులకా?
విమతులౌ తురకల వెట్టిచేత
తే. మాకుఁ జెప్పను మెట్లైన మంచిదిగద
లోకకర్తకు నపకీర్తి నీకు వచ్చు
వలదునా యన్న యింకనైన నఖిలులనణఁచు, వైరి. 48
సీ. రాఘవమమ్ముబ్రోవ రావయ్య ఖగయాన
రాకున్న మీదశరథునియాన
శీఘ్రంబు మమ్ము రక్షింపు శేషశయాన
జాగు చేసినను గౌసల్యయాన
మది కఠినత మాని మనుపుము మాయాన
మనుపకున్న వసిష్ఠమౌనియాన
పాలింపు మమ్ము నీపరమసత్కృపయాన
పాలింపకున్న శ్రీభామయాన
తే. యాన బూన సమర్థుఁడ వఖిలజగము
నానదప్పక పోషింపుమా నతారి
తగవు దప్పి నటింపఁగా ధర్మమగునె, వైరి. 49

సీ. అరులఁ గొట్టక సింహగిరి గుహాడాఁగిన
   నవని నిను బిఱికివాఁ డందురయ్య
నీవు రక్షింపక నీలాద్రి జేరిన
   నవనిని న్యాంధివాఁ డందురయ్య
పోషింపఁగాలేక శేషాద్రి జేరిన
   నతిలోభి యనుచు ని న్నందురయ్య
తగనాదరింప కంతర్వేది జేరిన
   నత్యుగ్రుఁడంచు ని న్నందురయ్య
తే. నాథ! యిటు లోకనటనం బొనర్చునెడ
   నహహ నిందలు వచ్చును నదియు విడిచి
   యొద్దికొనఁ బోకు వెసఁ బ్రోవు ముద్దుజనుల, వైరి.

సీ. అరిసైన్యధూళి సూర్యక్రాంతి నణఁచ
   నింక నేమి దయఁ జూచెదవు నన్ను
పరభేరిభాంకృతుల్ వ్యాపించ దిశల నిం
   కేమి నా మొఱ వినియెదవు నీవు
ధరశత్రుహరిఖురదళితమగ్న నింకేమి
   వచ్చెదవయ్య ప్రోవంగ నన్ను
వైరితేజము శిఖవారగా నింకేమి
   మొగమునఁ జూచెదు జగతిజనులు
తే. నీవయిక వచ్చునప్పుడు నీవెఱుంగ
   వేమి మసలక యింక దిక్కేది మాకు
   జాగరూకుఁడవై రిపుక్షయ మొనర్పు, వైరి. 61

సీ. ప్రజలెల్ల విసికిరి పాశ్చాత్యరాట్ప్రముఖా
భీతులై మిమ్ముఁ బిలిచి పిలిచి
జనులు వేసారిరి సమదతురుష్కుల
వెతలచే మిమ్ముల వేఁడి వేఁడి
సరులెల్ల స్రుక్కిరి నానాయవనహృత
ముఖ్యార్థులై మిమ్ము మ్రొక్కి మ్రొక్కి
ప్రాణిసంతతి భంగపడియె ఖానులుసేయు
దరిలేని వెత మిమ్ముఁ దలఁచి తలఁచి
తే. యిందుఁగలఁ డందులేఁ డనుసందియంబుఁ
జెందవల దన వేదవాగ్బృందమెల్ల
నెందు వెదకినఁ గానరావేమి యిపుడు, వైరి. 52

సీ. బహుఫణాదీప్తుఁడౌ ఫణిరాజుపైఁ బండి
గాలివారక యుండఁ గాచెదీవు
వరగరుద్విస్ఫురద్గరుడునిపైఁ జెంది
చిరసుఖగతుల రక్షించెదీవు
వేత్రాధిగతజగద్వ్రతతివిష్వక్సేను
దరిఁజేర్చి బలయుక్తిఁ దనిపెదీవు
ఘనభుజాబలవంతు హనుమంతునెదఁజేరి
యొలమి బ్రహ్మానంద మిచ్చెదీవు
తే. పొసఁగ నీరీతిఁ దలపోయ పొడుగుచేతి
వాని పణ్యార మాయెగా దీనపాల
పృథుబిరుదలీల యేమూలఁ బెట్టినావు, వైరి.

సీ. మా మొఖాసాను గ్రామంబు లిమ్మనలేదు
కొంపలు గాల్పింపకూడ దంటిఁ
గరిమ హయ్యల మేము గాంక్షింపఁగా లేదు
గోవధ మాన్పించి బ్రోవు మంటి
మాకు మిమ్ములను సామ్రాజ్య మిమ్మనలేదు
జనులను దోచింపఁ జనదటంటి
స్వామి మాకొలఁదికేమి కామింపఁగా లేదు
క్షితిలోనఁ బ్రజల రక్షింపుమంటిఁ
తే. కలఁగి నీపదసీమలు కేఁగుమాకు
వేత్రకోరికలేమి వెన్నగలుగ
నహహ నేటికి నేటికి వంగలాగ్ఫ, హై రి. 54

సీ. భక్తసంరక్షక కృపాపర జలజాక్ష
నరహరి గోవింద హరి ముకుంద
సంసారతారక సజ్జనాధారక
సత్యసంకల్ప శేషాహితల్ప
నీలాంబుదశ్యామ నిఖిలదైవలలామ
సర్వపాపవినాశ జగదధీశ
శ్రీరమానాయక శ్రితఫలదాయక
శృంగారదరహాస చిద్విలాస
తే. భవదచలపాదగతులైరి యువను ఁయయొ
అలుక మానక తరుమువాండ్రంద నికయు
నందకుండినఁ గాల్బట్టుకొందురయ్య, హై రి. 55

సీ. దశకంఠకంఠమర్దనదుర్దమాటోప
రామనామకమహా ఫిరంగిదెబ్బ
తతమేఘనాదభేదకమోదలక్ష్మణ
ప్రకటనామకమహా ఫిరంగిదెబ్బ
ఖర హిరణ్యాక్షశిక్షకరూక్ష నిజనృహ
ర్యక్షనామకమహా ఫిరంగిదెబ్బ
కుంభినీభరణ విజృంభణ శ్రీకూర్మ
రమ్య నామకమహా ఫిరంగిదెబ్బ
తే. తగిలివచ్చియుఁ జావక ధరణి దిరిగె
యవనబలము సుదర్శనాహతను హెూగ్ర
రాహువవ నట్లుగాకుండ రహిజయింపు, వైరి.

సీ. గ్రామముల్ నిర్ధూమధామము లాయెను
సస్యంబులెల్ల నాశనముఁజెందె
దొడ్లలో శాకముల్ దుంపశుద్ధిగబోయె
దోచిరి సర్వంబు గోచిదక్క
చెట్టొక్కపిట్టయై చెదరిరి దిక్కుల
బలువెతఁ బడరానిపాట్లు బడిరి
యన్నమందఱకును నమృతోపమంబయ్యె
వరుసగా నటమీఁద వానలేదు
తే. ప్రజలవసతికై నీకమొద ల్పదిలమయ్యె
దరిదరికివచ్చె నిదె మెండుతురక దండు
చిత్తమునఁ జూచుకోవయ్య శీఘ్రబుద్ధి, వైరి.

సీ. శ్రీదేవి మతి తను జేరఁగానీవని
భూదేవి వనలక పొందిన దనఁగ
మోక్ష ధనంబని మునులు మహాపేక్ష
చేతిని క్షేపంబు జేసి రనఁగ
భక్తాగ్రగణ్యులు బలిపూజ సేయఁగా
బలిసద్మమునయుండి వెలసె ననఁగ
బ్రహ్మాది హృదయసారసములతో కూడ
గుడుమూంత లాడుచుండెడు ననంగ
తే. ధరణి గుప్తసువర్ణైన పాదములతోడ
ఖ్యాతిపోలేవుగద యేది బ్రహ్మగుప్త
పౌరుషముచాలదుతురుష్కబలముద్రుంప,వైరి.

సీ. నిఖిలవిశ్వంబును నీయందణఁగియుండు
విశ్వంబులో నీవు వెలసినావు
విశ్వరూపకుఁడవు విశ్వమయుండవు
విశ్వసాక్షివి విశ్వవిభుఁడ వీవు
విశ్వసర్గస్థితివిదళనకరుఁడవు
విశ్వంబునకు నీకు వేఱు లేదు
కనుక విశ్వద్రోహ మొనరించు దుష్టుల
శిక్షించి ప్రజల రక్షింపవేమి
తే. యింతబలిమూల మాకేల యెట్టులైనఁ
గాని శుభకంద కందకు లేని దూల
బచ్చులికి నేలగల్గునో పరమపురుష, వైరి. 69

సీ. ఉరమున శ్రీదేవి యొఱపైనమెఱుపుగా
గంభీరవాగ్ధార గర్జితముగ
హారమౌక్తికకళ లలవడగండ్లుగా
భ్రూలత హరిచాపలీల మెఱయ
కోరిక భక్తమయూరముల్ నటియింప
దీనచాతకపంక్తి తృప్తిఁ జెందఁ
దనువదనప్రభ దశదిశల్ నిండఁగా
పృథివీస్థలిని కృపావృష్టి నించి
తే. సత్ప్రజాసస్య సంరక్షసలుప నిది యొ
సమయ మోయయ్య యిఁక మాను జాగుసేయ
నన్నుఁ గన్నయ్య రక్షింపు నల్లనయ్య, వైరి. 60
సీ. నిడుదకడానిశాల్నడుమున బిగియించి
తీరైన గండపెండేర మూని
రమణీయమణిశిరస్త్రాణ పాదలఁ బూని
స్ఫుటవజ్రమయమైనజోడు దొడఁగి
తూణంబు లిరువంక తోరణంబుగఁ గట్టి
విలసితశరమైన విల్లుబట్టి
పరవైరిహరమైన తరవారి ధరియించి
దాపల చికిలికటారి చెక్కి
తే. రామవేషంబుతో సుమిత్రాసుతుండు
నీవు రణరంగమున నిల్చి నిబిడశత్రు
జాలముల నేల పాల్సేయులీల నెఱపు, వైరి. 61

సీ. గాధేయయజ్ఞవిఘ్నకరాసురావళి
జక్కఁజేసినయట్టి శౌర్యనిధివి
పరవీరభీకర పరశురాముని పరా
క్రమము చెందుగఁజేయు ఘనభుజుండవు
పదునాల్గువేల దుర్మదరాక్షసులతోడ
ఖరుని మర్దించిన ఖరబలుఁడవు
బంతులాడినరీతి పంక్తికంఠునితల
ల్ఖండించు చండప్రచండరుచివి
తే. నీకు నొకదొడ్డకార్యంబు నిచ్చయున్న
సేన నిర్జించుపని ప్రజ ల్చూచికొనిన
కర్మమున నీదుచిత్తంబు కరఁగదాయె, వైరి. 62

సీ. కోటిసూర్యోజ్జ్వలకోటీరమణులతో
రమణీయమణికుండలములతోడ
శంఖచక్రగదాసిశార్ఙ్గాయుధములతోఁ
బ్రస్తుతప్రభ కౌస్తుభంబుతోడ
వలిపెబంగరువల్వ వలెవాటుసొంపుతోఁ
బొక్కిలితామరపువ్వుతోడ
గంగను గన్న చక్కనిపదాబ్జములతో
మిసిమి చామనిఛాయ మేనితోడఁ
తే. బక్కిగుఱ్ఱంబునెక్కఁదను చక్కఁ నాదు
మ్రొక్కుఁ గైకొని శౌర్యంబు పిక్కటిల్ల
నొక్కట యవనరాట్సేన జక్కసేయు, వైరి.

సీ. దండంబు నీకు నుద్దండతేజశ్చండ
జోహారు భక్తదుర్మోహ నాశ
మ్రొక్కెద గొను జలముక్కాయరుక్కాంత
వందనం బిదె చిదానంద కంద
నుతిఁ జేతు శతధృతిస్తుతియుతోన్నతచర్య
ప్రణతి జేసెద మునిప్రణుత చరణ
సాష్టాంగ మిదె నీకు సాష్టాపదాంబర
కేలుమోడ్చెద జగత్కేళిలోల
తే. వలదు వలదు పరాకు భావమున నీకు
దీనజనముల కృపఁబ్రోవ దిక్కు నీవ
దుష్టుల వధించి పోషింపు శిష్టజనుల, వైరి. 64

సీ. గరుడాచలంబుపై కడఁకతో వసియించి
సత్యభామాతటిచ్ఛాయ నలరి
వరచాప మనియెడిహరిచాప మమరించి
వివిధభక్తులఁ గృపావృష్టి ముంచి
అమర మయూరవారము మోద మందించి
దీనచాతకముల దృప్తి నించి
క్షత్రకన్యాకామసస్యము ల్పండించి
జగములు చల్లనై నెగడఁజేసి
తే. నవఘనస్ఫూర్తిచే మురనరక ధేను
ఖర దవానల మార్చిన కడఁక నిపుడు
రిపుల శిక్షించి రక్షించు పృథివి జనుల, వైరి.

సీ. నీపాదరజమున నిమిషంబులోపల
బాపురే సతియయ్యెఁ బాపట్రాయి
నీబాహుబలమున నలవడ విల్గిన
ముక్కంటిచాపంబు ముక్కలయ్యె
నీయాజ్ఞచే గిరుల్ నీటఁ దేల్పఁగఁ దేలె
కడఁక సముద్రంబు గట్టువడియె
నీప్రతాపాగ్నిచే నిఖిలరాక్షసకోటి
మాడి దోమలపోల్కి మడిసిపోయె
తే. బాగుతే యిట్టినిమ్మహాప్రాపు గల్గి
యల్పులకు లొంగి తిరుగలేనయ్య మేము
కర్మమూలము గజముక్కలంగ దూర, వైరి.
సీ. మున్ను శాటకప్రాణము గొన్నబాణంబు
మెఱసి సుబాహుని దున్నిన శిఖము
మించి విరాధు ఖండించిన ప్రకరంబు
ఖరదూషణాది సంహారణకరము
మాయలమారీచు మద మణంచిన తూపు
ఘోరకబంధునిఁ గూల్చిచిలుకు
వాలిని బలశాలిఁ గూలనేసినకోల
జలధి నింకించిన సాయకంబు
తే. రావణాది మహాసురరాజ నణఁచు
చండకాండంబు లేమాయెఁ జటుల యవన
ఖండనము సేయ నయ్యంబకములఁ బఱపు, వైరి.

సీ. ఖల హిరణ్యాక్షు ముఖ్యులనెల్ల ఖండించి
దేవతాతతిఁ బ్రోచు దివ్యమహిమ
రావణ కుంభకర్ణ ప్రముఖులనెల్లఁ
గొట్టి మానులఁ బ్రోచు దిట్టతనము
శిశుపాలకాది దుశ్శీలురఁ బరిమార్చి
క్షితి దీనజనుల రక్షించు కడఁక
కంసాది దుష్ట విధ్వంసనం బొనరించి
ధరణి పాలించు నుదార కరుణ
తే. వినుటయేకాని కన్నులఁ గనుటలేదు
కంటి మిప్పుడు యవనుల గర్వ మణఁచి
ప్రజల రక్షించు నీదుప్రభావమెల్ల, వైరి. 68
సీ. కారుణ్యదృష్టిచేఁ గనిమమ్ము రక్షింప
నీరజేక్షణ నేఁడు నీవుబంపఁ
బారసీకుల దండుపైఁ గొండలో నుండి
గండుతుమ్మెదలు నుద్దండ లీలఁ
గల్పాంతమున మిన్ను గప్పి భీకరమైన
కాఱుమేఘంబులు గవిసినట్లు
దాఁకి భోరున రక్తధారలు గురియఁగా
గఱచి నెత్తురుపీల్చి కండలెల్ల
గీ. నూడిపడ నుక్కుమూతుల వాఁడి మెఱసి
చించి చెండాడి వధియించెఁ జిత్రముగను
నాశ్చకని చుట్టుముట్టిబల్ మిక్కుటముగ, వైరి.

సీసపద్యగీతము.

అరులఁ బరిమార్చి వైశాఖపురసమీప
గిరిబిలంబున డాఁగి బంభరములెల్ల
అదిమొదల్ తుమ్మెదలమెట్ట యండ్రు దాని
వైరి హర... 70

సీ. జయమాయె యనసరాట్పుంగవాననము బాసి
భవదీయభాస్వత్ప్రభాబలమున
భువనజాతంబులు పాలింపఁచేఁ బన్నొందె
దిక్చక్రములు చాల తెలివి నొందె
కమలజాదులనుతుఁ గాన సేయుని నీవు
లీల వామనవై చక్కఁదినావు
బ్రహ్మాండభాండ సంభరణబిలాఘను
నిల నిన్ను మెచ్చి సేవింపఁగలను
తే. తోఁచకుండ నెట్టుగిరిదె సాను దోఁచినట్లు
తులసిదళ మొక్కటిగొన్న సంతోషమొందు
మదిని యగణితపూజగా మనెఁచింపు, వైరి. 71

సీ. అపరాధి నపరాధి నార్తరక్షకుఁడ
యపరాధి నపరాధి నంబుజాక్ష
యపరాధి నపరాధి నద్భుతగుణధుర్య
యపరాధి నపరాధి నధికశౌర్య
యపరాధి నపరాధి నంభోధిగంభీర
యపరాధి నపరాధి నత్యుదార

యపరాధి నపరాధి నానందపరిపూర్ణ
యపరాధి నపరాధి నభ్రవర్ణ
తే. నేర్చియైనను మిక్కిలి నేరకైన
నిష్ఠురోక్తులు పల్కితి నిన్ను నాదు
తప్పు సైరించి దాసుని దయదలంపు, వైరి. 72
సీ. వీరాధివీరుఁడ వై రాజిలెడునిన్ను
బిఱికివాఁ డంటివి భీతిలేక
జగదేకవితరణాశ్రయమూర్తి వగునిన్ను
బహులోభి వనుచును పలికినాఁడ
పరిపూర్ణ కరుణాస్వభావుండ వగునిన్ను
నిర్దయుం డంచు నిందించినాఁడ
నద్భుతానందకళ్యాణగుణుండ వౌ
నినుఁ గూర్చి పలికితి నిర్గుణుఁ డని
తే. యలుక జనియించి దుష్టుల నణఁచుకొఱకుఁ
బడుచుఁదనమున నిటులంటి భక్తవరద
మదపరాధసహస్రముల్ మది క్షమింపు, వైరి.
సీ. పరమమోహాంధుఁడఁ బాపస్వభావుండ
దుశ్శీలపరుఁడను దుర్మదుండ
దుష్కామయుక్తుండ దుర్మార్గసక్తుండఁ
గ్రోధాంతరంగుఁడ కుటిలమతిని
లోభిని యింద్రియలోలుండఁ జపలుఁడ
దంభవృత్తుండ మాత్సర్యయుతుఁడ

దుష్టుండ దుస్సంగదూష్యుండ శమదమ
హీనుండ శౌర్యవిధానపరుఁడ
తే. నైన శరణొందితిని నన్ను నాదరింపు
సజ్జనున కైన మిగుల దుర్జనున కైన
సౌఖ్య మొసఁగదె కల్పవృక్షంబు సిరుల, వైరి. 74
సీ. తేనమో రక్షితదేవతాయ సురేంద్ర
సేవితాయ మునీంద్రభావితాయ
తేనమో నిత్యసుధీనతాయ సుమేరు
ధీరతాయ యశోవిభాసితాయ
తేనమో నిర్జితదీనతాయ భృత్యాభీష్ట
మానవాయ గళితదానవాయ
తేనమో జ్ఞానసుధీహితాయ స్వర్గాదు
తాకృతాయ బుధోపరిక్షితాయ
తే. పాహి మాం పాహి మామన్యథాహి నాస్తి
శరణ మరుణాబ్జదృక్కోణకరుణ యనుచు
వందనము చేసికొలుతు భావమున నిన్ను, వైరి.
సీ. స్నాన సంధ్యాద్యనుష్ఠాన శక్తుఁడఁగాను
పరమ యోగాభ్యాసపరుఁడఁగాను
విమల దివ్యక్షేత్ర గమనరతుఁడఁగాను
ఘన వరదాన సంగతుఁడఁగాను
భవదీయ పదపద్మ భక్తియుక్తుఁడఁగాను
నిరుపమజ్ఞాన మానితుఁడఁగాను

పరమోపకార సంభరిత చిత్తుఁడఁగాను
శమదమ సత్యనిశ్చలుఁడఁగాను
తే. వినుము దీనావన యనాథజనుఁడనయ్య
నేను మిక్కిలి తెలియఁగా నేరనయ్య
దేవ నిర్హేతుకృప నన్నుఁ బ్రోవవయ్య, వైరి. 76.

సీ. ధరణి గుప్తంబైన చరణయుగ్మముతోడ
నలరారు పక్కగాయంబుతోడ
రమణీయమైన వరాహాననముతోడ
ఘనతలఫాలలోచనముతోడ
నిగనిగలాడుబల్విడుదకోల్జడతోడ
నవ్యగోక్షీరవర్ణంబుతోడ
మైనిండ నలఁదిన మంచిగంధముతోడ
నమితభక్తానుగ్రహంబుతోడ
తే. నఖిలలోకావనము సేయ నవతరించి
యున్న మిమ్ముల వినుతింప నోపలేరు
హిమకర కిరీట ముఖులు నేనెంతవాఁడ, వైరి. 77.

సీ. సోమకాభిఖ్యరక్షోనేత ధృతిచేత
నామ్నాయజాతము లపహరించి
మధ్యేనదీనాథమగ్నుఁడై డాఁగిన
తక్షలు దునిమి వేదములు మఱల
ధాత కొసంగఁగాఁ దలఁచి నీ వలమత్స్య
మూర్తివౌటను దపనూర్తివేళఁ

దొడరి ధీవరులు సద్గుణజాలముల నెంచి
నిలుపుదు రాత్మమందిరము లందుఁ
తే. గాన నినుభక్తిరసపూరకలితలలిత
మామకీనమనస్సరోమహితుఁ జేతు
శీఘ్ర మిష్టమొసంగ వేంచేయుమయ్య, వైరి.
సీ. చలువగాఁ బన్నీట జలకంబు లొనరించి
విలువలేని కడానివలువ గట్టి
కలికిమాణికములఁ గులుకుగద్దియ నిల్పి
తిలకంబు నొసటఁ జెన్నలర దిద్ది
కలపంబు మైనిండ నలఁది బల్మగలల
తళతళలాడుసొమ్ములు ధరించి
యలరు నెత్తావిదండలు వీలుగా వేసి
కలిత రసాన్న మింపొలయఁ బెట్టి
తే. విడె మొసఁగి పదముపడుదు వేడ్కతోడఁ
బవ్వళింపుము మన్మనఃపద్మశయ్య
నల రిపుల నెల్లమర్దించి యలసినావు, వైరి 79
సీ. భువనము ల్కుక్షిలోఁ బూని రక్షించి తా
భువనంబులో నిక్కముగఁ జరింతు
పరమాణురూప విభ్రాజమానుఁడవయ్యు
తామేటిరూపంబు దాల్పనేర్తు
వసుమ వైరాగ్యమానసుఁడవయ్యు వినోద
గతితోన మందరాగము ధరింతు

పతినిర్భరాత్ముఁడవై వెలిఁగియు నీవ
నంతరూపంబు ధరింతు వెప్వ
తే. డనుచు లోకోపకారార్థ మవతరించి
మించి యాక్రియ లొనరించి మిగులఁ జెలఁగు
కూర్మనాయక నన్నేలుకొనగదయ్య, వైరి. 80

సీ. అతితిగ్మరుచి మండలాక్షియుగ్మచ్ఛాయ
వలయాద్రిదావాగ్నివలె వెలుంగ
రిక్కింప తనురుహశ్రేణి గాడిన యఖం
డాళిసూచ్యగ్రముక్తాంచితముగ
గురుదిశాభేదక ఘుర్ఘురధ్వని క్షయ
స్తనయిత్ను గర్జకుం జదువు చెప్ప
పదఘట్టనలఁ జిమ్ము ప్రళయాంబకము నభ
స్థ్సలము నామ్రేడితార్థముగఁ జేయ
తే. కిటితనువుతో హిరణ్యాక్షు గిటణంచి
క్షమధరించితి చర్వణసమయ లగ్న
మేఘశకలంబుగతి దంష్ట్రమీఁద నడర, వైరి.

సీ. నతి జేతు నిదె నీకు నాసికానిస్సృత
ఝంఝానిలోద్ధూత శైలజాత
వందనం బిదె నీకు బ్రహ్లాద శుక పరా
శర ధీర హృదయగహ్వర విహార
సాష్టాంగ మిదె నీకు స్వర్భానుహిమధామ
జేతృప్రతాప నృసింహరూప

మ్రొక్కెద నిదె నీకు క్రూరసంహారక
సాగరపూర కోదారకరుణ
తే. పాలన మొనర్పు నఖరకుద్దాల దళిత
కనకకశ్యప ముఖ్యదానవ విదళన
జాతకీలాల పరితృప్తభూతనివహ, వైరి. 82
సీ. దేవతాతతికోర్కి దీర్పఁగా సమకట్టి
జనకతార్థికిఁ గశ్యపునకు బుట్టి
యుదుటుగా నుదుట మృదూర్ధ్వపుండ్రముఁ బెట్టి
కింశుకదండంబుఁ గేలఁ బట్టి
పసపునిగ్గులు దేరు పచ్చకోఁ-చియుఁ గట్టి
మధ్యస్థలంబున మౌంజిఁ జుట్టి
వర్ణనీయద్విజవర్ణి వై పొడకట్టి
బాలార్కశత శతాభ గనుపట్టి
తే. ధరణి గగనము రెండుపాదములు మట్టి
మఱి తృతీయాంఘ్రి నబ్బలి మట్టినట్టి
వామనప్రేమ నామనపీనము నుండుము, వైరి. 83
సీ. కార్తవీర్యార్జున కరచయారణ్యంబు
దారుణాగ్రకుఠారధారఁ దునిమి
చిరతరక్షత్రియ క్షేత్రముల్ పొంపుగా
భీమేశుహలములఁ బెగడ దున్ని
తన్నుపమ స్తకతతులు గుట్టలు వైచి
మిగులచిత్రంబుగా మెట్లు గట్టి

తత్తను కీలాల ధారాసరిత్తుల
నవనవంబులుగఁ గాలువలు దిద్ది
తే. ఘనయశస్సస్య మవని యాకసము నిండఁ
బ్రబలఁజేసితి శోభళీ పాదుకొనిమె
భావిహాలమూర్తి పరశురామావతార, వైరి.
సీ. మనువంశభూషణ మహిమచేఁ జెన్నొంది
ఘనకళాసాంగత్యకలనఁ జెంది
సకలసాయకవర్ణసంగతి నింపొంది
సద్గుణరీతి ప్రశస్తినొంది
యత్రాసపటల లీలాత్మతఁ జెలువొంది
నిర్దోషగతులచే నెరవుఁజెంది
సకలజగన్నుతసంపదఁ జెన్నొంది
సుకుమారరత్నసంశుద్ధి నొంది
తే. సరస దశరథపత్ని కౌసల్యగర్భ
మనెడుగనియందు హరినీల మన జనించి
రామసంజ్ఞ మెలంగు నిన్ బ్రస్తుతింతు, వైరి. 85
సీ. ఫణిరాజశయ్యపై బవ్వళించెడునీవు
పండితి కౌసల్య పక్కలోన
బ్రహ్మాండగోళముల్ బ్రాఁకియాడెడునీవు
రహిఁ బ్రాఁకితివి దశరథునియింట
బహు వేదశాస్త్రప్రభావుండవౌ నీవు
సవ్యక్తవాక్యము లాడినావు

సకలచరాచర సంచారి వగునీవు
మహిఁ దప్పుటడుగుల మసలినావు
తే. తల్లిభాగ్యముననొ తండ్రితపము గతినొ
పురజనంబుల తొల్లిటి పుణ్యముననొ
భూవ్రతంబుననో యిట్లు బుట్టితీవు, వైరి. 86
సీ. చిఱుతకూఁకటి ఘటించిన రాపరేకము
త్యములు నెన్నొసటిపై దుముకుచుండ
నిద్దంపుచెవులఁ జెందిన పెద్దముగఱాల
మద్దికాయల జతముద్దుగులుకఁ
బులిగోరునాఁటిన బలుపద్మరాగంబు
హార మక్కున తళుక్కనుచు మెఱయఁ
గంకణధ్వని మొలఘంటల రొదయు కిం
కిణి రావములును నేకీభవింప
తే. భరత లక్ష్మణ శత్రుఘ్న బాలకేళిఁ
దనరు నినుఁగన్న తలిదండ్రు లనఘులెన్న
చిన్నిరామన్న నన్ను రక్షింపుమన్న, వైరి. 87
సీ. రత్నకీలిత తనుత్రాణంబు ధరియించి
కస్తూరికాతిలకంబు దిద్ది
బాణాసన సబాణతూణీరమును దాల్చి
యందంపు జాబరాగంద మలఁది
మొసలివా నెఱబాకు మొల జక్కఁగాఁ జెక్కి
కలికిబంగరురంగు కాసెఁగట్టి

భీకరంబుగ గండపెండేరములు బూని
నవరత్నమయభూషణములు దాల్చి
తే. వీర శృంగార రసములు వెలయ నీవు
కౌశికునితోడ జనుట తాటకవధంబు
సలుప జానకిఁ బెండ్లాడ దలఁచియె కద, వైరి. 88
సీ. శిల డాసినప్పుడె చికురభావము దోఁచెఁ
బదపద్మకలిత షట్పదము లనఁగ
నడుగిడినప్పుడె యాననం బేర్పడె
నఖతారగతి నిశానాథుఁ డనఁగ
నంజవేయఁ గుచద్వయము గనుపట్టెను
రతియు క్తకోకదంపతు లనఁ దగి
కలయఁ గుమ్మరువేళఁ గాంత యయ్యెఁ దనూజ
నాసఁగ నల్లునిఁ జూచు నుర్వి యనఁగ
తే. నంత గౌతమునతివ యహల్య యగుచు
నతిథిసత్కారములు సల్పెనట త్వదంఘ్రి
రజము నుతిసేయనర మెశ్రీరామచంద్ర, వైరి. 89
సీ. జనకరాజన్య సంసన్మధ్యముననుండి
గొబ్బునలేచి వే నిబ్బరముగ
మణిలసత్కంకణమంజుధ్వనుల చేత
రాజన్యమనములు రగులఁజేసి
సామిలంబుగ కంఠసరములు దాలిచి
యీశ్వరచాపంబు నెత్తి హస్తి

హస్తాగ్రమున బిస మవలీలఁ గొనులీలఁ
గొని నారి దివియ ఫెళ్లినను విఱిగె
తే. విఱిగె రాఘవ తద్ధ్వని దరులు గిరులు
విఱిగె నృపతులమనసులు విఱిగె రిపుల
నడుము ఫెళ్లిన నీభుజౌన్నత్యగరిమ, వైరి. 90

సీ. కనకశలాకశృంగారతరంగంబు
రాజమరాళి సామ్రాజ్యలక్ష్మి
మదనబాణము నవమాలిక మాణిక్య
వల్లరిచంచలావల్లి చంద్ర
కళ ధగద్ధగిత నక్షత్రంబు నవగన్న
మంజరీ కందర్పమదగజంబు
లావణ్యసరసి విలాసపేటిక మనో
జవనవాటిక ఘనసారఘుటిక
తే. జాతరూపసమేత భూజాత జనక
జాత దృగ్జాత నవవనజాత సీత
బరిణయంబగు నీమూర్తి ప్రస్తుతింతు, వైరి. 91

సీ. కళ్యాణవేదిక కౌతుకంబులు దాల్చి
యందంపుమైగంద మలఁది ప్రేమ
తెరవైచి బాసవార్తెరవలు దీవింప
లోలోనఁ జూచు మేల్చూపుసోగసు
తోరంపుముత్యాలు దోసిళ్ల గీలించి
తలఁబ్రాలుబోయు చిత్తరపుఠీవి

మంగళసూత్రసంబంధ వేళానొన్య
పులకితస్విన్నాంగముల మెఱుంగు
తే. చెట్టపట్టులతో నల సీత నీవు
గురువులకు వందనము సేయు కూర్మిభక్తి
రంగుమీఱంగ మిథిలాపురంబునందు
జూచుపుణ్యాత్ము లేనోము నోచినారొ
భద్రయుతకీర్తి శ్రీరామభద్రమూర్తి, వైరి. 92
సీ. తమ్ములు నీవు నందమ్ములతోఁ బెండ్లి
కొడుకులై సతులతోఁ గూడి చనుచుఁ
బరశురాముని భంగపఱచి యయోధ్యాపు
రంబు వైభవము మీఱంగఁ జేరి
కోరిక ల్మిఱఁగా కొన్నాళ్లు వసియింప
దశరథేశుఁడు మీకు ధర్మనియతి
యువరాజ్యపట్టణోద్యోగంబు గావింప
కడు జూడఁజాలక కైక మిమ్ము
తే. సకలలోకైకనిందకు జడియ కకట
యడవులకు నేగు మనఁగ నోరాడె నెట్లు
కైక నననేల నీదుసంకల్ప మిట్లు, వైరి. 93
సీ. అంటినగంబెడు నడుగుదమ్ములతోడ
నడవి జానకి యెట్లు నడచెనయ్య
పుడమి యేలుట మాని జడదారు లగుమిమ్ము
తల్లి గన్గొని యెట్లు తాళెనయ్య

యనుఁగుదమ్ముఁడు సుమిత్రాత్మజుం డొక్కఁడై
మిముగొల్చి వెతమాని మెలఁగెనయ్య
నీదుపావలు రాజ్యనేతలుగాఁ గొల్చి
భరతుఁ డక్కట యెంతభక్తుఁడయ్యెఁ
తే. చిత్రకూటాద్రిఁ గడుతప్పుజేసినట్టి
చెడుగుకాకము మఱల రక్షించినావు
రామ నీవెంతకరుణాంబురాశివయ్య. వైరి. 94
సీ. దండకారణ్యదైత్యావళిఁ బరిమార్చి
సాపరాధు విరాధురూపు మాపి
మును హేతిఁజుప్పనాతిని విరూపిని జేసి
ఖరకృత్యు ఖరదైత్యు గం డణంచి
మాయాతినీచుని మారీచుఁ బరిమార్చి
దుర్మదాంధుని గబంధుని వధించి
తతవక్రశీలము ల్తాళముల్ ఖండించి
వాలిమహాశాలిఁ గూలనేసి
తే. తోడరి సుగ్రీవహనుమదాదులను గూడి
వనధి గర్వ మడంచి రావణుని ద్రుంచి
ఘనవిజయ మొందు వీరరాఘవుఁడ నీవు, వైరి.
సీ. శాశ్వతంబుగ విభీషణునకు లంక ని
శ్చలకృప నొసఁగుటఁ దలఁచుకొన్న
జెఱబడ్డ సుర సిద్ధ గరుడ గంధర్వకాం
తల విడిపించుటఁ దలఁచుకొన్న

నిఖిలలోకంబులు నిష్కంటకములుగా
నలర బ్రోచినవింతఁ దలఁచుకొన్నఁ
గొలిచినవారికి గొంగు బంగారమై
తగు కోర్కు లిచ్చుటఁ దలఁచుకొన్న
తే. ముదముగాని; ధరాసుత ముద్దరాలి
బరమపావని వినరాని పలుకులాడి
యగ్ని చొరఁజేయుట కెమాకునలుకపుట్టె,వైరి.
సీ. అభినవాయోధ్యాపురాంతరపురమునందు
మిసిమిబంగరురంగు మేడలోన
జిలుగుమేల్ రతనాల సింహాసనముమీఁద
వామాంకమున సీత ప్రేమ గులుక
హనుమంతుఁ డగ్రంబునందు భక్తి జెలంగ
ఛత్రంబు వెనుక లక్ష్మణుఁడు బట్ట
భరతశత్రుఘ్నులు పార్శ్వస్థులై వీవ
వాయునస్యాకోటి జాంబవద్విభీష
తే. ణేన జాంగదముఖులు పెంపెసఁగ మధ్య
నీలజలరుహ రుచిమీఁగు నిన్ను రాము
రమ్యగుణధాము పట్టాభిరాము గొల్తు, వైరి.
సీ. మానితమూర్తియై మహిమ చేఁ జెన్నొంది
కామపాలాభిఖ్య గరిమజెంది
పంకజాతంబుల బరిమార్చు కళమించి
యరిభయంకరగతి నధిగమించి

శుభకరధవళాంగశోభచేఁ గనరారి
రేవతీరమణాంకరీతి మీఱి
సద్బలభద్రప్రశస్తిచేఁ జెన్నొంది
ఘనతర రామాకృతిని జెలంగి
తే. చంద్రుఁడన భూజనాహ్లాదసరణి మీఱు
నిన్నుఁ గొనియాడ దరమె వాగ్నేతకైన
నతులసంకర్షణస్వరూపాభిరామ, వైరి. 98
సీ. నీమహామహిమ వర్ణింపఁగాఁ బరమాన్నె
ఫణిపతికైన వాక్పతికి నైన
సకలలోకంబులు జననంబు నొందింప
రక్షింప శిక్షింప రాజనీవ
యఖిల జగత్కంటకాకృతి నుగ్రులౌ
త్రిపురరాక్షసుల మర్దించుకొఱకుఁ
దద్వధూనికరవ్రతంబులు భంగించి
దుష్టసంశిక్షయు శిష్టరక్ష
తే. చేయఁగా బుద్ధమూర్తి ప్రసిద్ధిఁ గన్న
యతులకారుణ్యమూర్తి ని న్నభినుతింతు
నీపదంబులపై భక్తి నిలుపఁజేయు, వైరి. 99
సీ. అయ్యారె నెమ్మోము నొయ్యారమౌఁభళీ
నిక్కు వీనులు ముక్కు చక్కఁదనము
ఔరకైజామోరయల్లార్చు నుద్ధతి
నేబానురొమ్ములో జిగిబెడంగు

అన్నన్న చిత్రతరాంఘ్రి ధారాగతి
వాహవా సుందర బాహులీల
ఆహా సమస్తశుభావర్తవిస్ఫూర్తి
బాపురే విపులమా వీపుకోపు
తే. అనుచు సకలజనుల్ చోద్య మంది పొగడ
ఘనతరాశ్వంబుపై నెక్కి కలికిమూర్తి
వగుచు పాశ్చాత్యపరులను నడఁచెదీవు, వైరి.
సీ. దేవకీసతి వసుదేవనందనుఁడవై
నందయశోద లానంద మొంద
సముదాత్తపూతనా శకట తృణావర్త
ధేనుక ముష్టికాదికుల ద్రుంచి
గొల్లచేడెలవల్వ లుల్లంబుల హరించి
మామకంసునిద్రుంచి మధుర నలరి
రుక్మిణీముఖ్య సరోజేక్షణలఁ గూడి
ద్వారక వసియించి ధర్మసరణి
తే. పాండవులఁ బ్రోచి కౌరవబలము నడఁచి
భక్తరక్షణశిక్షచేఁ బ్రబలినట్టి
కృష్ణ గోవింద మాధవ కేశవ హరి, వైరి. 101
సీ. మాణిక్యపీఠికామధ్యపద్మస్థితు
రవికోటితేజోవిరాజమానుఁ
గందర్పశతకోటిసుందరాకారుని
శంఖచక్రగదాసిశార్ఙ్గధరుని

శ్రీ భూమి యువతి సంశోభిపార్శ్వద్వయుఁ
డంచితపుండరీకాయతాక్షుఁ
డ్రీవత్సకౌస్తుభ శ్రీహారయుతవక్షుఁ
గటిలసన్మణికాంతి కనకచేలు
తే. మకుటకుండలకేయూరమహితకంక
ణాంగుళీయకముఖ్యభూషాంగుఁ డిశ్వ
నిలయుఁ డారాయణస్వామి నిన్నుఁ గొల్తు, వైరి.
సీ. తిరుమలపెద్దింటి ధీర సంపత్కుమా
రార్య సద్వేంకటాచార్యశిష్యు
సురుచిరాపస్తంబసూత్ర మౌద్గల్యస
గోత్రు గోఁగులపాటికులజగౌర
మాంబికాశ్రితబుచ్చనామాత్యవరపుత్రు
కూర్మదాసాఖ్యు సద్గూర్మి నీదు
చరణదాస్య మొసంగి సంతరించితి భళీ
యేరచించినయట్టి యీశతకము
తే వినిన జదివిన వ్రాసిన వివిధజనుల
కాయు రారోగ్య మైశ్వర్య మతిశుభంబు
కరుణ దయచేసి పాలింపు కమలనాభ
వైరి హరరంహ సింహాద్రి నారసింహ. 103

సింహాద్రి నారసింహశతకము

సంపూర్ణము.

# పీఠిక.

---

ఈ కృష్ణశతకమును భారద్వాజ గోత్రుఁడును గంగాంబ కుమారుఁడునగు నృసింహాకవి రచించి నటులఁ జివరపద్యమువలనఁ దెలియుచున్నది. కవి కాలము స్థలము నెఱుంగఁదగు నాధారములు ఇందు లేవు.

శ్రీకృష్ణుని బాల్యక్రీడలు ఈ శతకమున సులభ శైలిలో వర్ణింపఁబడియుంటచేతను సుబోధముగ నుంటవలనను జనసామాన్య మీశతకమును గౌరవ భావముతోఁ బఠించుచున్నది. వీధిబడులలో నీశత కము పఠనీయగ్రంథమైయుంటచే నిందలిపద్యములు చాలవఱకుఁ జిరపరిచితములె.

మొన్నటివఱకీ శతకము ఉలిపిరికాగితములపై తప్పులతడికగా ముద్రింపఁబడి యగ్రాహ్యముగనుం డెను. నూతన సంస్కరణములతో వావిళ్లవారీ పుస్త కము ముద్రించి విద్యార్థిబృందమునకుఁ బరమోప కారము గావించిరి. ఈ శతకమున వ్యాకరణదోష ములు చాలగలవు. ఐనను స్త్రీబాలవృద్ధాదు లీశత కమును ప్రేమించుచునేయున్నారు.

నందిగామ. 1-1-26.

ఇట్లు, భాషాసేవకులు,
శేషాద్రి రమణకవులు,
శతావధానులు.

శ్రీ ర స్తు.

నృసింహాకవికృత

# కృ ష్ణ శ త క ము.

---

క. శ్రీరుక్మిణీశ కేశవ
నారదసంగీతలోల నరసఖ శౌరీ
ద్వారకనిలయ జనార్దన
కారుణ్యముతోడ నన్నుఁ గావుము కృష్ణా. 1

క. నీవే తల్లివి తండ్రివి
నీవే నాతోడునీడ నీవే సఖుఁడౌ
నీవే గురుఁడవు దైవము
నీవే నాపతియు గతియు నిజముగఁ గృష్ణా. 2

క. నారాయణ పరమేశ్వర
ధారాధరనీలదేహ దానవవైరీ
క్షీరాబ్ధిశయన యదుకుల
వీరా నను గావు కరుణ వెలయఁగఁ... 3

క. హరి యను రెండక్షరములు
హరియించును పాతకంబు లంబుజనాభా
హరి నీనామమహత్త్వము
హరిహరి పొగడంగ వశమె హరి శ్రీ... 4

క. క్రూరాత్ముఁ డజామీళుఁడు
నారాయణ యనుచు నాత్మనందను బిలువన్

ఏరీతి నేలుకొంటివి
ఏరీ నీసాటివేల్పు లెందును కృష్ణా. 5

క. చిలుక నొకరమణి ముద్దులు
చిలుకను శ్రీరామ యనుచు శ్రీపతి పేరుం
బిలిచిన మోక్షము లిస్తివి
అలరంగ మిముం దలంచుజనుల కరుదా... 6

క. అక్రూరవరద మాధవ
చక్రాయుధ ఖడ్గపాణి శార్ఙ్గి ముకుందా
శక్రాదిదివిజసన్నుత
శుక్రార్చిత నన్నుం గరుణం జూడుము... 7

క. నందునిముద్దులపట్టిని
మందరగిరిధరుని హరిని మాధవు విష్ణున్
సుందరరూపుని మునిగణ
వందితు మిముం దలంతు భక్తవత్సల... 8

క. ఓకారుణ్యపయోనిధి
నా కాధారంబ వగుచు నయముగం బ్రోవన్
నా కేల యితరచింతలు
నాకాధిపవినుత లోకనాయక.... 9

క. వేదంబులు గన నేరని
యాదిపరబ్రహ్మమూర్తి యనఘ మురారీ
నాదిక్కుంజూచి గావుము
నీదిక్కే నమ్మినాను నిజముగం గృష్ణా. 10

క. పదునాలుగు భువనంబులు
కుదురుగ నీకుక్షి నిల్పుకొని నేర్పరివై
విదితంబుగ నాదేవకి
యుదరములో నెట్టు లొదిగియుంటివి... 11

క. అష్టమి రోహిణిప్రొద్దున
నష్టమగర్భమునఁ బుట్టి యాదేవకికిం
దుష్టుని గంసు వధింపవె
సృష్టిప్రతిపాదనంబు సేయఁగఁ... 12

క. అల్ల జగన్నాథుకు రే
పల్లియ క్రీడార్థ మయ్యెఁ బరమాత్మునకుఁ
గొల్లసతి యాయశోదయుఁ
దల్లియునై చన్ను గుడిపెఁ దనరఁగఁ... 13

క. అందెలు గజ్జెలు మ్రోయఁగఁ
జిందులు ద్రొక్కుచును వేడ్క చెలువారంగా
నందునిసతి యాగోపిక
ముందర నాడుదువు మిగుల ముఱియుచుఁ...

క. హరిచందనంబు మేనను
గర మొప్పెడు హస్తములను గంకణరవముల్
ఉరమున రత్నము మెఱయఁగఁ
బరగితి వౌ నీవు బాలప్రాయము కృష్ణా. 15

క. పాణితలంబున వెన్నయు
వేణీమూలంబునందు వెలయఁగ బింఛం

బాణీముత్యము ముక్కున
జాణఁడవై దాల్తు శేషశాయివి... 16

క. మడుఁగుకుఁ జని కాళింగుని
పడగలపై భరతశాస్త్రపద్ధతి వెలయం
గడు వేడుకతో నాడెడు
నడుగులు నే మదిని దాల్తు నచ్యుత... 17

క. బృందావనమున బ్రహ్మా
నందార్భకమూర్తి వేణునాదము నీవుɴ
మందారమూలముగ గో
విందా పూరింతు వార వేడుకఁ... 18

క. వారిజనేత్రలు యమునా
వారిని జలకంబు లాడవచ్చిన నీవుం
జీరెలు మ్రుచ్చిలి యిస్తివి
నేరుపురా యిదియు నీకు నీతియె... 19

క. దేవేంద్రుఁ డలుకతోడను
వావిరిగా ఱాళ్లవాన వడిఁ గురియింపɴ
గోవర్ధనగిరి యెత్తితి
గోవుల గోపకులఁ గాచుకొంటివి కృష్ణా. 20

క. అండజవాహన విను బ్ర
హ్మాండంబుల బంతులట్ల యాడెడునీవుɴ
గొండల నెత్తితి వందురు
కొండికపనిగాక దొడ్డకొండా... 21

క. అంసాలంబితకుండల
కంసాంతక నీవు ద్వారకాపురిలోనన్
సంసారిరీతి నుంటివి
*సంసాదితవైరి సత్ప్రశంసిత... 22

క. పదియాఱు వేలనూర్వురు
సుదతులు నెనమండ్రు నీకు సొంపుగ భార్యల్
విదితంబుగ బహురూపుల
వదలక భోగింతు వౌర వడి శ్రీ... 23

క. అంగనపనుపున ధోవతి
కొంగున నటుకులను ముడిచికొని వచ్చినయా
సంగతి విప్రున కిస్తివి
రంగుగ సంపదలు లోకరక్షక... 24

క. హా వసుదేవకుమారక
కావుము నామానభంగ మనుచుఁ గామిని వేఁడన్
ఆవనజాక్షికి నిస్తివి
శ్రీవర యక్షయ మటంచుఁ జీరెలు కృష్ణా. 25

క. శుభ్రమగు పాంచజన్యము
†నభ్రంకషమగుచు మ్రోవ నాహవభూమిన్
విభ్రమవై దనుజసుతా
గర్భంబులు పగులఁ జేయు ఘనుఁడా... 26

* అసురాదినశేంప్రవైరియచ్యుత-ముద్రితప్రతిపాఠము.
† అభ్రంబులపగిది-ముద్రితప్రతి.

క. జయమును విజయున కీయవె
హయముల ములుగోల మోపి యదలించిమహా
రయమున రొప్పవె తేరును
భయమున రిపు సేన పిఱికి పాఱఁగఁ... 27

క. దుర్జను లగునృపసంఘము
నిర్జింపఁగ దలఁచి నీవు నిఖిలాధారా
దుర్జనుల సంహరింపను
నర్జునునకు నీవు సారథైతివి... 28

క. శక్రసుతుఁ గాచుకొఱకై
చక్రముఁ జేపట్టి భీష్ముఁ జంపఁగ చను నీ
విక్రమ మేమని పొగడుదు
నక్రగ్రహ హరణ లోకనాయక... 29

క. దివిజేంద్రసుతుని జంపియు
రవిసుతు రక్షించినావు రఘువంశుఁడవై
దివిజేంద్రసుతుని గాచియు
రవిసుతుఁ బరిమార్చి తౌర రణమునఁ గృష్ణా. 30

క. దుర్భరబాణము రాఁగా
గర్భములో నుండి యభవ కావు మటన్నన్
నిర్భరకృప రక్షించితి
యర్భకు నభిమన్యుసుతుని నచ్యుత... 31

క. గిరులందు మేరు వౌదువు
సురలందును నింద్రుఁ డౌదు చుక్కలలోనన్

పరమాత్మ చంద్రుఁ డౌదువు
నరులందును నృపతి వౌదు నయముగ... 32

క. చుక్కల నెన్నఁగవచ్చును
గ్రక్కున భూరేణువులను గణుతింప నగున్
జొక్కపునీగుణజాలము
నక్కజమగు లెక్క పెట్ట నజునకుఁ.... 33

క. కుక్షిని నిఖిలజగంబులు
నిక్షేపము జేసి ప్రళయనీరధినడుమన్
రక్షక వటపత్త్రముపై
దక్షతఁ బవళించునట్టిధన్యుఁడ... 34

క. విశ్వోత్పత్తికి బ్రహ్మవు
విశ్వము రక్షింపఁ దలఁచి విష్ణుఁడ వెన్నన్
విశ్వముఁ జెఱుపను హరుఁడవు
విశ్వాత్మక నీవె యగుచు వెలయుదుఁ గృష్ణా.35

క. అగణితవైభవ కేశవ
నగధర వనమాలి యాదినారాయణ యో
భగవంతుఁడ శ్రీమంతుఁడ
జగదీశ్వర శరణు శరణు శరణము... 36

క. మగమీనమవై జలనిధిఁ
బగతుని సోమకునిఁ జంపి పద్మభవునకున్
నిగమములు దెచ్చి యిస్తివి
సుగుణాకర మేలు భక్తశుభకర... 37

క. అందఱు సురలును దనుజులు
పొందుగ క్షీరాబ్ధిఁ దరువ పొలుపుగ నీవున్
అందం బగు కూర్మంబై
మందరగిరి నెత్తితౌర మాధవ... 38

క. ఆదివరాహము నయ్యును
నాదనుజుహిరణ్యనేత్రు హతుఁ జేసి తగన్
మోదమున సురలు పొగడఁగ
మేదిని నడి గొడుగు నెత్తి మెఱసితి... 39

క. కెరలియఱచేతఁ గంబము
నరుదుగ నేయుటయు వెడలి యసురేశ్వరునిన్
బురమునఁ జేరి వధించితి
నరహరి రూపానతౌర నగధరకృష్ణా. 40

క. వడుగఁడవై మూఁడడుగులు
నడిగితి వౌ భళిర భళిర యఖిలజగంబుల్
దొడిగితివి నీదు మేనను
గడుచిత్రము నీ చరిత్ర ఘనుఁడవు... 41

క. ఇరువదొకమాటు నృపతుల
శిరములు ఖండించి తౌర చే గొడ్డంటన్
ధరఁ గశ్యపునకు నిచ్చియు
బరగఁగ జమదగ్ని రామభద్రుఁడ... 42

క. దశకంఠుని బరిమార్చియుఁ
గుశలముతో సీతఁ దెచ్చికొనుచు నయోధ్యన్

విశద మగుకీర్తి నేలిన
దశరథరామావతార ధన్యుఁడ... 43

క. ఘను లగు ధేనుకముష్టిక
దనుజులఁ జెండాడి తొరతగ భుజశక్తిన్
అనఘాత్మ రేవతీపతి
యనఁగా బలరామమూర్తి వైతివి... 44

క. త్రిపురాది దైత్యభార్యల
నిపుణతతో వ్రతముఁ జేసి నిలిపితి కీర్తుల్
కృపగలరాజవు భళిరే
కపటపుబుద్ధావతారఘనుఁడవు కృష్ణా. 45

క. బలువు గల తేజి నెక్కియు
నిలపై ధర్మంబు నిలుప హీనులఁ ద్రుంపన్
గలియుగము తుదను వేడుకఁ
గలికివిగా నున్న లోకకర్తవు... 46

క. వనజాక్షుభక్తవత్సల
ఘను లగు త్రైమూర్తులందుఁ గరుణానిధి వై
విను నీసద్గుణజాలము
సనకాదిమునీంద్రు లెన్నఁజాలరు... 47

క. అపరాధసహస్రంబులు
నపరిమితము లైన యఘము లనిశము నేనున్
గపటాత్ముఁడనై చేసితిఁ
జపలుని ననుఁ గావు శేషశాయివి... 48

క. నరపశువ మూఢచిత్తుఁడ
దురితారంభుఁడను మిగులదోషకుఁడను నే
గురు తెలియఁగ నెంతవాఁడను
హరి నీవే ప్రాపు దాపు వౌదువు... 49

క. పరనారీముఖపద్మము
గురుతుగఁ గుచకుంభములను గొప్పునునడుముఁన్
అరయఁగఁ గని మోహింతురు
నిరతము నిను భక్తిఁ గొల్వ నేరరు కృష్ణా. 50

క. పంచేంద్రియమార్గంబులఁ
గొంచెపుబుద్ధిని జరించి కొన్నిదినంబుల్
యించుక సజ్జనసంగతి
నెంచుచు మి మ్మెఱిఁగినాఁడ నిప్పుడ... 51

క. కష్టు ననాచారుని గడు
దుష్టచరిత్రుఁడను చాల దుర్బుద్ధిని నే
నిష్టతనుఁ గొల్వ నేరను
గష్టుని నను గావు కావు కరుణను... 52

క. కుంభీంద్రవరద కేశవ
జంభాసురవైరి దివిజసన్నుతచరితా
యంభోజనేత్ర జలనిధి
గంభీరుఁడ నన్నుఁ గావు కరుణను... 53

క. దిక్కెవ్వరు ప్రహ్లాదుకు
దిక్కెవ్వరు పాండవులకు దీనుల కెపుడున్

దిక్కెవ్వ రయ్యహల్యకు
దిక్కెవ్వరు నీవు నాకు దిక్కుగు... 54

క. హరి నీవె దిక్కునాకును
సిరితో నేతెంచి ముకరి శిక్షించి దయం
బరమేష్ఠి సురలు వొగడఁగఁ
గరిఁ గాచినరీతి నన్నుఁ గావుము కృష్ణా. 55

క. పురుషోత్తము లక్ష్మీపతి
సరసిజగర్భాది మౌనిసన్నుతచరితా
మురభంజన సురరంజన
వరదుండ వగు నాకు భక్తవత్సల... 56

క. క్రతువులు దీర్థాటనములు
వ్రతములు దానములు సేయవలెనా లక్ష్మీ
పతి మిముఁ దలఁచినవారికి
నతులితపుణ్యములు గలుగు టరుదా... 57

క. స్తంభమున వెడలి దానవ
డింభకు రక్షించినట్టిశీవిని వెలయన్
అంభోజనేత్ర జలనిధి
గంభీరుఁడ నన్నుఁ గావు కరుణను... 58

క. శతకోటిభాను తేజుఁడ
యతులితసద్గుణగణాఢ్య యంబుజనాభా
రతినాథజనక లక్ష్మీ
పతి హిత నను గావు భక్తవత్సల... 59

క. మందుఁడ నే దురితాత్ముఁడ
నిందల కొడిగట్టినట్టి నీచుని నన్నున్
సందేహింపక కావుము
నందునివరపుత్త్ర నిన్ను నమ్మితిఁ గృష్ణా. 60

క. గజరాజవరద కేశవ
త్రిజగత్కల్యాణమూర్తి దేవ మురారీ
భుజగేంద్రశయన మాధవ
విజయార్చిత నన్నుఁ గావు వేగము... 61

క. దుర్మతినై బలుకష్టపుఁ
గర్మంబులు జేసినట్టికష్టుని నన్నున్
నిర్మలుఁ జేయఁగఁ దలఁచె ని
ష్కర్ముఁడ వని నమ్మినాఁడఁ గదరా... 62

క. దుర్వారచక్రధరశర
శర్వాణీప్రణుతనామ జగదాధారా
నిర్వాణనాథ మాధవ
సర్వాత్మక నన్నుఁ గావు సంసతఁ... 63

క. సుత్రామనుత జనార్దన
సత్రాజిత్తనయనాథ సౌందర్యకళా
చిత్రావతార దేవకి
పుత్త్రా నను గావు నీకుఁ బుణ్యము... 64

క. బల మెవ్వఁడు కరిఁ బ్రోవను
బల మెవ్వఁడు పాండుసుతులభార్యను గావన్

బల మెవ్వఁడు సుగ్రీవుకు
బల మెవ్వఁడు నీవు నాకు బలమా కృష్ణా. 65

క. పరుసము సోఁకిన నినుమును
పరుసతో బంగార మైన పడువున జిహ్వన్
హరి నీనామము సోఁకిన
సురవందిత నేను నట్లు సులభుఁడఁ... 66

క. ఒకసారి నీదునామము
ప్రకటముగాఁ దలఁచువారిపాపము లెల్లన్
వికలము లై తొలఁగుటకును
సకలాత్మ యజామిళుండు సాక్షియె... 67

క. హరిసర్వంబునఁ గలఁ డని
గరిమతో దైత్యజుఁడు పలుకఁ గంబములోనన్
ఇర వొంద వెడలి చీరవె
శరణన్న విభీషణుండు సాక్షియె... 68

క. భద్రార్చితపదచరణ సు
భద్రాగ్రజ సర్వలోకపాలన హరి శ్రీ
భద్రానుజ కేశవ వర
భద్రాధిప నన్నుఁ బ్రోవు భయహర... 69

క. ఎటువలెఁ గరి మొఱ వింటివొ
యెటువలెఁ బ్రహ్లాదు కభయ మిచ్చితొ కరుణన్
అటువలె నను రక్షింపుము
కటకట నిను నమ్మినాఁడఁ గావుము కృష్ణా. 70

క. తటవిట లేటికిఁ జేసెదు
కటకట పరమాత్మ దుష్టఘంటాకర్ణున్
ఎటువలెఁ బుణ్యునిఁ జేసితి
రటువలె రక్షింపుమయ్య యచ్యుత... 71

క. తురగాధ్వరంబుఁ జేసిన
పురుషులకును వేఱె పదవి పుట్టుట యేమో
హరి మిముఁ దలఁచినవారికి
నరుదా కైవల్యపదవి యచ్యుత... 72

క. ఓభవబంధవిమోచన
యోభరతాగ్రజ మురారి యోరఘురామా
యోభక్తకామధేనువ
యోభయహర నన్నుఁ గావు మోహరి... 73

క. ఓతండ్రి కనకకశ్యపు
ఘాతకునై యతనిసుతుని గరుణను గాచెన్
బ్రీతి సురకోటిఁ బ్రోగడఁగ
నాతండ్రీ నిన్ను నేను నమ్మితి... 74

క. ఓపుండరీకలోచన
యోపురుషోత్తమ ముకుంద యోగోవిందా
యోపురసంహారమిత్రుఁడ
యోపుణ్యుఁడ నన్నుఁ బ్రోవు మోహరి కృష్ణా.

క. ఏవిభుఁడు ఘోరరణమున
రావణు వధియించి లంక రాజుగ నిలిపెన్

దీవించి యావిభీషణు
నావిభు నేఁ దలఁతు నేను అచ్యుత... 76

క. గ్రహభయదోషముఁ బొందదు
బహుపీడలు చేర వెఱచుఁ బాయును నఘముల్
ఇహపరఫలదాయక విను
తహతహ లెక్కడివి నిన్నుఁ దలఁచినఁ... 77

క. గంగ మొదలైన నదులను
మంగళముగఁ జేయునట్టి మజ్జనములకున్
సంగతి గలిగినఫలములు
రంగుగ మిముఁ దలఁచు సాటి రావుర... 78

క. ఆదండకావనంబునఁ
గోదండముఁ గాచినట్టి కోమలమూర్తీ
నాదండ దాపు గమ్మీ
వేదండముఁ గాచినట్టి వేల్పుఁడ... 79

క. చూపుము నీరూపంబును
బాపము దుష్కృతములెల్లఁ బంకజనాభా
పాపుము నాకును దయతో
శ్రీపతి నిను నమ్మినాఁడ సిద్ధము కృష్ణా. 80

క. నీనామము భవహరణము
నీనామము సర్వ సౌఖ్యనివహాకరంబున్
నీనామ మమృతపూర్ణము
నీనామము నేఁ దలంతు నిత్యుఁడ... 81

క. పరులను నడిగిన జనులకుఁ
గురుచ సుమీ యగునటంచు గురుతుగ నీవుౕ
గురుచవు నై బలిచే మును
ధరఁ బాదత్రయముఁ గొంటి దద్దయు... 82

క. పాలును వెన్నయు మ్రుచ్చిలి
ఱోలను మీతల్లి గట్ట రోషముతోడౕ
లీలావినోది వైతివి
బాలుఁడవా బ్రహ్మకన్నఁ బ్రభుఁడవు... 83

క. ఏఘుడియను నీనామము?
లఘుమతితోఁ దలఁపఁగల నె లక్ష్మీరమణా
అఘములు వాపును దయతో
రఘురాముఁడ వైన లోకరక్షక... 84

క. అప్పా యిత్తును దయతో
నప్పాలను నతిరసంబు లనుభవశాలిౕ
అప్పా నను: గనుఁగొననే
యప్పా ననుఁ బ్రోవు వేంకటప్పా కృష్ణా. 85

క. కొంచెపువాఁ డని మదిలో
నుంచకుమీ వాసుదేవ గోవింద హరీ
యంచితముగ నీకరుణకుఁ
గొంచెము నధికంబు గలదె కొంతయుఁ... 86

క. వావిరి నీభక్తులకుౕ
గావరమున నెగ్గు సేయు గర్వాంధులకుౕ

దేవ వధించుట వింటిని
నీవల్లను భార్య మయ్యె నిజముగఁ... 87

క. అయ్యా పంచేంద్రియములు
ఉయ్యాలలు నూఁచినట్టు లూరక నేనుఁ
నీయాజ్ఞఁ దలఁగ నేరను
కుయ్యాలింపుము మహాత్మ గుఱుతుగఁ... 88

క. కంటికి ఱెప్పవిధంబున
బంటుగదా యనుచు నన్నుఁ బాయక యెపుడుం
గంటుండ వెఱవ నేలా
కంటక మగుపాదములను గడచితిఁ... 89

క. యమునకు నిఁక నే వెఱువను
కమలాక్ష జగన్నివాస కామితఫలదా
విమల మగు నీదునామము
నమరఁగ దలఁచెదను నేను నమరఁగఁ గృష్ణా. 90

క. దండమయా విశ్వంభర
దండమయా పుండరీకదళనేత్ర హరీ
దండమయా కరుణానిధి
దండమయా నీకు నిపుడు దండము... 91

క. నారాయణ లక్ష్మీపతి
నారాయణ వాసుదేవ నందకుమారా
నారాయణ నిను నమ్మితి
నారాయణ నన్నుఁ బ్రోవు నగధర... 92

క. తిరుమణి దురితవిదూరము
తిరుమణి సౌభాగ్యకరము త్రిజగములందున్
తిరుమణి పెట్టినమనుజుఁడు
పరమపవిత్రుండు భాగ్యవంతుండు... 93

క. శ్రీలక్ష్మీ నారాయణ
వాలాయము నిన్నుఁ దలఁతు వంద్యచరిత్రా
ఏలుము నను నీబంటుగఁ
జాలా నిను నమ్మినాను సద్గుణుఁడ... 94

క. శ్రీధర మాధవ యచ్యుత
భూధర పురుహూతవినుత పురుషోత్తమ నీ
పాదయుగళంబు నెప్పుడు
మోదముతో నమ్మినాఁడ ముద్దులకృష్ణా... 95

క. శిరమున రత్నకిరీటము
కరమున నవశంఖచక్ర ఘనభూషణముల్
ఉరమున వజ్రపు పతకము
సిరినాయక యమరవినుత శ్రీహరి... 96

క. అందెలఁ బాదము లందును
సుందరముగ నిల్పినావు సొంపమరంగా
మందరధర మునిసన్నుత
నందునివరపుత్త్ర నిన్ను నమ్మితిఁ... 97

క. కందర్పకోటిసుందర
మందరధర భానుతేజ మంజులదేహా

సుందరవిగ్రహా మునిగణ
వందిత మిముఁ దలఁతు భక్తవత్సల... 98

క. ఓపాలదొంగ మురహర
పాపాలను బాఱఁదోలు ప్రభుఁడవు నీవే
గోపాలమూర్తిదయతో
నాపాలిటఁ గలిగి బ్రోవు నమ్మితిఁ... 99

క. అనుదినము గృష్ణశతకము
వినినఁ బఠించినను ముక్తి వేడుకఁ గలుగున్
ధనధాన్యము గోగణములు
తనయులు నభివృద్ధిఁబొందుఁదద్దయుఁ గృష్ణా. 100

క. భారద్వాజసగోత్రుఁడ
గౌరవమున గంగమాంబకరుణాసుతుఁడన్
పేరు నృసింహాహ్వయుఁడన్
శ్రీరమయుత నన్నుఁ గావు సృష్టిని కృష్ణా! 101

శ్రీ కృష్ణ శ త క ము

సంపూర్ణము.

---

# పీఠిక.

తెలుఁగుబాసలోఁ బేరెన్నికఁగన్న శతకములలో మాతృశతక మొకటిగా నెన్నఁదగియున్నది. ఇందు గర్భధారణమునకు ముందునుండి పుత్త్రవాంఛతో సతు లువ్విళులూరువిధము గర్భభారముచేఁ గృశించుచు సత్పుత్త్రునకై జననిపొందునాందోళనము కుమారుని శ్రేయోవృద్ధులకు విద్యావిశేషాదులకుఁ దల్లి యానందించువిధము రమణీయముగ, మనోహరముగ, స్వభావానుకూలముగ రసవత్తరముగ వర్ణింపఁబడినది. తనకుమారుఁడు విద్యావివేకశాలియై రాజకీయకార్యములతోఁ బేరెన్నికఁ గనినంత తల్లిభారముతీఱునని కాఁబోలు. ఈకవికొడుకు కోడలు కలిసిమెలసి యుండునపుడు మనుమఁడు కలిగినపుడు మాతృదేవిపొందు సంతోషపారవశ్యములీగ్రంథమున సజీవముగఁ జిత్రించియున్నాఁడు

మాతృలీలలను, శతకకర్తయగు నీకవి చక్కఁగ హృదయగతము గావించుకొని భక్తిరసావృతమగు నిరర్గళకవితతో "మాతృదేవోభవ" యను వేదవాణిని ముక్తకంఠముతో గానముగావించి మాతౄణముక్తుఁ డయ్యెను. ఆంధ్రవాఙ్మయమునఁగల శతకసమూహమునం దిట్టి ప్రేమస్వరూప మనఁదగు మాతృదేవతను స్మరించుగ్రంథములు చాలయరుదుగా నున్నవి. ఈశతకము మాతూరి అప్పావు మొదలారిచే

రచింపఁబడినటులఁ బూర్వముద్రణమువలనఁ దెలియు చున్నది. అంతియగాక కవి తననామము అప్పావు అని నూఁటవపద్యములోఁ జెప్పికొనినాఁడు. ఈశతకములోఁ బలుతావుల మీనాక్షీస్మరణము (చూ.ప. 14, 30, 70, 86, 93) చేసియుంటవలనను, మాతృశతకము పూర్వముద్రణము గావించిన కవికుమారునినామము మీనాక్షీదాసు ఐయుంటవలనను కవి మీనాక్షీభక్తుఁడనియు మధురామండలనివాసి యనియు నూహచేయ నవకాశము చిక్కుచున్నది. శతకమునుండి కవిచరిత్ర మింత కెక్కుడు తెలియరాదు.

ఈశతకరచయితయగు అప్పావు మొదలారి ద్రవిడదేశముచేరిన యాంధ్రుఁడని కవితనుబట్టి యూహచేయవచ్చును. ఈశతకము ప్రథమముద్రణము కవికుమారుఁడు క్రీ. శ. 1861లో నొనర్చియుంటవలన నిది యిప్పటికి రమారమి డెబ్బదిసంవత్సరములనాఁడు రచింపఁబడినటులఁ దోఁచుచున్నది. ఉపజ్ఞాకల్పితమగు నిట్టియుత్తమశతకమును పునర్ముద్రణ మొనర్చి యాంధ్రలోకమున కొసంగిన బ్రహ్మశ్రీ వావిళ్ల వేంకటేశ్వరశాస్త్రిగారి యుద్యమము ప్రశంసాపాత్రము. కవితలో నటనట వ్యాకరణదోషములు గానవచ్చుచున్నవి.

శ్రీ ర స్తు.

అప్పావు మొదలి విరచిత

# మాతృశతకము.

---

ఉ. శ్రీపతివైనఁ గాని విధుశేఖరుఁడైన త్రిశూల
పాణివై, నా పరమేష్ఠివైన గణనాయకుఁడైన
రమామృడానులై ,నా పలుకుం బోలంతి యయి
నా పరిరక్షణకార్యసత్క్రియో, ద్దీపనబోధనోక్తు
లను దెల్పను తల్లినిఁ బోల రెవ్వరున్. 1

చ. జలరుహనేత్రుఁడైనయల చక్కనిదేవునిబొడ్డుత
మ్మిలో,పలను జనించి వాక్వనితపాలిటిపెన్నిధి
యో యనంగఁ బెం, పలరిన బ్రహ్మసృష్టికిని
నాదిమకారణమై త్రయీమయో, క్తులఁ గొని
యాడినాద్యయగుతొయ్యలిఁ ద... 2

చ. చిఱుతతనంబునన్ జెలులఁ జేరి విహారము సల్పు
వేళ నా, దరమునఁ గొయ్యబొమ్మను ముదం
బునఁ బుత్త్రునిగాఁ దలంచి తాఁ, బరవశ మొంది
వేడుక నెపం బిడి లాలనఁ జేసి మిక్కిలిన్, మురి
పముఁ గాంచి మోహమున నూల్కొనుత...3

ఉ. బాలలఁ గూడి బొమ్మ నొడిపైఁ గడుఁ బ్రేమ
చెలంగ నిల్పి తా, నోలలు పాడుచుఁ జోఁపలి
యొగ్గిడి కేలను మేను దువ్వుచోఁ, జాల మనం
బుతో నిటులఁ జక్కనిపట్టిని గాన నెప్పుడో,
కాల మటంచు నెంచు మదిఁ గల్గినతల్లినిఁ బోల
రెవ్వరున్. 4

చ. ఇలఁ గలదేవతాతతుల నెల్ల మనంబున నెంచి
నామముల్, పలుమఱు నోటఁ బల్కుచును
బార్వతి గేహముఁ జొచ్చి శాంభనీ, లలితకుమా
రసంభవఫలప్రద మైనవివాహ మింకఁ గా, వలె
నని మ్రొక్కి వేఁడు సుతవాంఛకుఁ ... 5

చ. చిలుకలు లేనిపంజరము శీతమయూఖుఁడు లేని
రాత్రి చెం, గలువలు లేని పెంగొలను గాదె
పరేహసుఖప్రదానవిర్మలగుణశాలి నాఁ వగుకు
మారకునిం గన లేనిదాని మే, ల్వెలువ మ దేల
యంచు మదిఁ జింతిలు త... 6

చ. సుతులను గన్నయట్టి నెఱసుందరులం గని భాగ్య
భోగసం, గతమతులార నందనులు గల్గుటకుఁ
దిట మార నేమినోఁ, చితిరొ తపంబు లేమి
మఱి చేసితిరో యని పుత్రవాంఛలోఁ, గుతుక
మెలర్పఁగా నడుగుకోమలిఁ ద... 7

చ. పొరుగిరుగిండ్ల భామినులు పుత్త్రులు గల్గుట కాత్మత త్త్వసుస్థిరమతిఁ జేయుసాధనముఁ జెప్పిన యట్లుపవాసదేవతా, చరణయుగార్చనప్రభృతి సత్క్రతు లెల్లను దానొనర్చుచోఁ, జిఱుతల మీఁదియాశ మదిఁ జేర్పడుత... 8

చ. తనయునిమీఁదిబాళి మదిఁ దాఁకినచోఁ నుప వాస మీశ్వరా, ర్చనమును నోము లాది య గుసత్క్రియ లెల్లను జేయుచో నెదం, బెనఁగిన ప్రేమమై నొగిఁ దపింపఁగ నోర్చుచు సౌఖ్య మేమి నె, మ్మనమున నాస పాల్పడని మానినిఁ ద... 9

ఉ. సేతువులో మునుంగు నతిశేముషి దీనుల నన్న దానసం, ప్రీతులఁ జేయు దేవతలఁ బేర్కొను నైదువరాండ్ర కెల్లన, య్యే తనివారువాయనము లిచ్చుఁ బురాణము లాలకించుఁ దా, నేతఱి నో మునోఁచుఁ దనయేచ్చను దల్లినిఁ బోల రెవ్వ రున్. 10

ఉ. మోద మెలర్పఁగా దనయు మోహము చేతను బిప్పలద్రునా, గాది ప్రతిష్ఠ లెల్ల జనులందఱు సంతస మందఁ జేయుచో, బేదఱికం బదెంత మఱి బిడ్డలు గల్గినఁ జాలు నంచు నా, పాదన జేయు చో నెపుడుఁ బల్కెడుత... 11

చ. ఇలఁ బెఱవారినందనుల నెత్తుచు ముద్దిడుచోఁ
బెనంగి యన్నులఁ గని బిడ్డలెన్నటికినో కన నోఁ
తు నటంచు బల్కు లే, మొలకమెఱుంగునవ్వు
లకు మోదముం జెందుచు నిష్టదైవముల్, దలఁ
చుచు బుత్త్రవాంఛ మతిఁ దాఁకినత... 12

చ. తనయులబాళి మ్రుగ్గు లిడుఁ దాలిమి మీఱఁగ
నెవ్వ రేమిచె, ప్పిన నది సేయుచుండు నిల వేల్పు
లకుల్ మఱే మీఁదు గట్టు దా, నవయము గర్భ
హేతువివిధౌషధముల్ పచరించు ధర్మచిం,తన
నొకకాలమైన మదిఁ దప్పనిత... 13

చ. అనయము నంద నేచ్ఛ హ్రాగయాంబున మల్లడి
సేయ మానలో, చన నియాయంబులో నిలిచి ష
ణ్ముఖునిం జెలువారఁ గన్నదో, జనని దయానిధీ
సుతులఁ జయ్యన ని ష్మని నెమ్మి మీఱఁగా,
మునుకొని సాగిలం బడుచు మ్రొక్కెడుత...

చ. మునుకొని తాను బెద్దలకు మ్రొక్కిన వారును
బ్రేమఁ బుత్త్రుఁ, గనుఁగొని సర్వకాలము సుఖం
బున నుండుదు వీ వటంచు దీ, నన లిడునంతలో
నన సువర్ణమహీధర మెక్కినట్లు నె, మ్మనమునఁ
జాల సంతసిలుమానినిఁ ద... 15

చ. ఎఱుకలసానిగద్దె విన నెంచుమనోరథ ముప్ప

తిల్లఁగాఁ, గరగతలేఖ లూర్జితముగాఁ గని పెద్ద
లు నీకుఁ బుత్త్రులే, వురుగల రన్నమాత్రమున
నూరట దోఁప సుతేచ్ఛ లోన ము, ప్పిరి గొన
సంతసిల్లి మది ఛేర్చెడుత... 16

చ. నెల నిలిచెంగదే యనుచు నీరజపాణులు పల్కు
సంతలో, పల నిధిఁగన్నయ ట్లుదరభాగములో
పలఁ బిండ ముష్ణముగా, దౌల గెడురీతి భోజన
విధుల్ మఱి గోరుచుఁ బుత్త్రమోహ ము, త్క్యా
రుతరభంగిఁ గొల్పువగ నుండెడుతల్లినిఁ బోల
రెవ్వరున్. 17

ఉ. వేవిళు లోఁకిరింతలను విన్నఁదనంబును దోఁప
డస్సిగ, ర్భావహనాగ్భకావనశుభక్రమ మొప్పఁ
గ మంత్రతంత్రసం, భావన మీఱ మాంత్రికుల
భావనఁ జేయుచుఁ బుత్త్రవృద్ధికిన్, దైవము తో
డు గావలె సదా యనుత... 18

చ. నెల నిలువన్ మనోరథము నివ్వటిలంగను బైఁడి
రతురే, కులు మెడఁగట్టు మోహమునను గోరిక
మీఱ విభూతిఁ బెట్టుదా, నలయక గాలి
సోఁకెను నటంచు సుతేచ్ఛను నాఁడునాఁటి కీ,
చెలువున నుత్తమక్రియలు చేసెడుత... 19

చ. చెలులిటు రమ్మటంచుఁ దనుఁ జీఱిన వేసట గర్భ

గోశసం, కలితసుతావనేచ్ఛఁ జనఁగా మతి యూ
హాఁదోలంగు దేహళీ, స్థలి నెగడాఁట నేర నని
తగ్గులు మిట్టలు చూచి తిన్నఁగాఁ, గలక దలంగి
తా నడచు కామినిఁ ద... 20

ఉ. మాసము లెల్లఁ బూర్ణమయి మానవతీమణి గర్భ
వేదనా, యాసముతోడ నుండు తఱి నంగన
పుత్త్రునిఁ గాంచె నన్నుఁ దా, నాసడి విన్న మా
త్రమున నావచనం బమృతప్రవాహధా, గాసవు
మైనచో మనము రంజిలుత... 21

చ. విసుకుచు బిడ్డనుం గనినవేదనఁ గుందుచు నున్న
యప్పుడా, విసుపును దెచ్చి పొత్తులను నించి
నచోఁ దనకష్టరీతులన్, మసలక తత్తన్నొనవి
మర్న ఘనంబుగఁ జిందు ద్రొక్కుచు దా, మనమునఁ
బ్రోచు నేర్పు గలమానినిఁ గ... 22

చ. చిఱుత జనించునంతఁ దనచిత్తము సార్థక మై
చెలంగిన, ట్లురుతరభాగ్య మబ్బినటు లుర్వి సమ
స్తము నేలినట్లు వెం, దురమున గెల్చుచో విజ
యతూణము లెల్లెడ నాఁటినట్టు ల, బ్బురముగ
సంతసిల్లువిరిబోఁడిని దల్లిని బోల రెవ్వరున్. 23

చ. పురిటిలు సొచ్చి యున్నతఱిఁ బుత్త్రకునన్ వివి
ధోపచారముల్, మెఱవడి చేయువారలను

మిక్కిలి ప్రార్థన చేసి దేవతా, తరుణులయట్లు
చూచునెటతాలిమి మీఱఁగ నిట్టు లక్షకా,
తురమున నేమిచెప్పవలెఁ దొయ్యలిఁ ద... 24

చ. తన కుపచారముల్ జరుపు తామరసాక్షులఁ జూచి
బిడ్డ కిం, పొనరఁగ బోరుమాన్పి చెలు వొందఁ
గ ను గ్గిడరమ్మ మీరలే, దినదిన మంచు బల్కి
తన దేహసుఖం బిసుమంతయైనఁ గో,రని తనయా
ననక్రియలరంజిలుత... 25

చ. ప్రసుదము మీఱఁ గన్న యల బాలునకై యొక
వేళఁ బత్తిదో, వ మొనరుస్పృష్టి పోఁకుగ్రహాసం
సరణంబును గాలి ముట్టుదో, షము మొదలైన
దోషములు సంధిలకుండఁగ నంతలోన వే, గము
నను రక్షరేకు మొలఁ గట్టెడుత... 26

చ. పురుడు చనంగ జాతకపుఁబొంక మెఱింగినయట్టి
పెద్ద లా, దరమున దీర్ఘకాలము ముదంబున
మానవిలోచనాతివి, స్ఫురకరుణావిశేషమున
శోభిలుచుం భవదాత్మజుండు బ, ల్వారలు నటన్న
మాట విన వాంఛిలుత... 27

చ. నెలపురు డీఁగుదాఁక బలునే స్త్రలరారను మూల
యింటిలో, పలఁ బరు లెవ్వారేని తనపట్టినిఁ జూ
చిన దృష్టిదాఁకు ని, ష్ములనని దాఁచి గాలితె

అముంగలఁ దా నొనరించి పెంపుటిం, తులప
యిఁ గాఁపుగా నిడినతొయ్యలిఁ ద... 28

ఉ. కాకము నూరిపోయఁ నెడఁ గాసిలి నీయదు బోరు
బెట్టినన్, గూరిమితోడ నెత్తుకొని గుబ్బల
పాలిడు జోలఁ బాడు స, కారగము మీఁఱు
చోఁ గసురు దాఁకె నటం చని సుందుఁ బుత్త్రులీ,
లారతి నాఁటనాఁట నిటుల న్మదిఁ ద... 29

చ. తనపొరుగింట్లభామినులు తారసిలంగను దృష్టి
తాఁకునో,య ని మిహిరాదిక గ్రహచయాభిమతు
ల్పచరించి మీఁనలో, చనను దలంచి నందనుని
సంగతిఁ బాయక ప్రోవనమ్మ రయా, జననియటంచు
నంజలులు సల్పెదు తల్లినిఁ బోల రెవ్వరున్. 30

చ. పెనఁకువమీఁఱునంతఁ దనబిడ్డపయిం గలయట్టి
బాళిచే, తను మలమూత్రము ల్గడు ముదంబున
నెమ్మెయిఁ బూసినట్టి చం, దనహిమసీరసౌరభము
దారిఁ దలంచు నిజాన్వయాబ్ధిచం, ద్రునిఁ గని
నట్లు బొంగు భళిరే యల త... 31

చ. అనుదిన మాత్మసంభవున కాముద ముగ్గిడు నం
తమీఁద లో, చనములు ముక్కుపెందొడలు
చంకలుకాళ్లను చేతు లాదిగాఁ, గను సమమొం

దఁగా నినిరి చక్కనివాఁ డగునట్లు చేయువే,
ర్పున నలరారుచున్న ననబోఁణినిఁ ద... 32

చ. పిడికిలి వట్టువేళఁ దనుఁ జేర్కొని నవ్వెడువేళ
నోరలం, బడియెడువేళ నూకురులు పల్కెడివే
ళను దోఁగులాడుటన్, దడఁబడువేళఁ జూడఁ
గని తప్పటడుం గిడువేళఁ బ్రేమ బల్, గడలు
కొనంగ సంతసిలుకామినిఁ ద... 33

ఉ. బాలుని వృద్ధికై యొరులుపల్కినయట్టుల నెంత
ద్రవ్యమై, నా లనమాత్రమంచుఁ దననాథున
కున్ దెలియంగఁ బల్కుచున్, లీల ఘటించి
నందనుని లీలలకు న్మది సాక్షి యోగులం, బో
లినయట్టు లుండు ననబోఁణినిఁ ద... 34

చ. మన మతిప్రీతి నొంద నొకమంచిముహూర్తముఁ
జూచినంతఁదా, ననువమరంగ రంగలరునన్నము
ముట్టఁగఁ జేసి బిడ్డఁ డిం, పెనయఁగ నాఁకఁటం
బొదలి యెన్నఁడు బువ్వదినంగ నేర్చునో, యని
మది నూహపాల్పడినయంగనఁ ద... 35

చ. చెలు లుదకంబు దేరఁ దనచేతను నూనియఁ
దోఁగ నంటుచోఁ, దల జలకంబు లార్చి బలు
తాలిమితోఁ దడి యొత్తి మోమునన్, దిలకము
చుక్కబొట్టువలె దీరిచి సంతసమంద నాత్మలో,

పల నలరారుచున్న యలభామినిఁ దల్లినిఁ బోల
రెవ్వరున్. 36

ఉ. ఇంతులఁ జూచి మీసుతుల కేపస రుగ్గిడినారు
మీరు గో, రంత యెఱుంగఁ బల్కఁగవరమ్మ
యటంచుఁ జికిత్స దోఁప నిం, తంతనరానియౌ
షధము లారయుచుఙ్ గడుఁ బ్రోచుచున్న ధ,
న్వంతరియో యనంగఁ జెలువారెదుత... 37

ఉ. భావ మెలర్ప మూలికల భావనచేసినయట్టిబంగ
రం, దీవెల నూకచిట్టుడుకు దిసి మరీచిఘృతో
చితంబుగాఁ, ద్రావఁగఁ జేసి వేఁడి జలధారల
మేను గడింగి సిద్ధునం, బోవఁగ జోలఁ బాడు
చును బొంగెడుత... 38

ఉ. క్షీరము శర్కరాన్నమును జిక్కనిగట్టిపెరుంగు
పాయసం, బారయ బొజ్జ నిండునటు లామె
తగాఁ దినిపించి బిడ్డఁ డే,మో గహీ లేక ముట్టఁ
డని మో మఱి వాంచుచు "ముద్దులయ్యగా,
రార" యటంచుఁ బిల్చుచును రాజిలుత... 39

చ. చిఱుతను జంకఁ బెట్టుకొని చిత్రముఁ జూపుచు
వెండిగిన్నెలో, మెఱయుచు నున్న బువ్వఁ దిను
మీ తినకున్నను బూచివాని వే, గిర మిదె

పిల్తు నంచు నళికించుచుఁ గాకికి వేతు నంచుఁ
దా, బిరబిర చేతిముద్దఁ దినిపించెడుత... 40

చ. అరమర మానుచుఁ గురుపదార్థము లెవ్వి
భుజించితేని పా, లరుగవు బిడ్డ కంచు విహితా
శనముం గబళించుచోఁ బరా, త్పరుని మునీంద్రు
లట్లు సుతోత్పరకృష్టు లనంతపథ్యవి, స్ఫురణఁ
జెలంగుచున్న యిలసుందరిఁ ద... 41

ఉ. ఆఁకొని పోరువెట్టునెడ నారయ నడ్డముగాఁ
దనూజునిం, జేకొని క్రుచ్చి ముద్దిడుచుఁ జెక్కిలి
దువ్వుచుఁ బాయిద్రావరా, రా కనతంద్రి యం
చని మనంబునఁ గుందుచు బొజ్జనిండ ర, త్యాక
లితోక్తిఁ జన్గుడుపు కామినిఁ ద... 42

చ. తడఁబడునట్లు ముంగిటను దప్పటడుం గిడువేళ
నజ్ఞతఁ, బడు నను చింతయు న్నడువఁ బొల్పడె
నన్న కుతూహలంబు చే, డ్పడ నొకటైన మైనుఱచి
బాలునకుఁ దనవ్రే లొసంగి నే, ర్పడరఁగ
ద్రిప్పుచో శుభముఁ బల్కెడుతల్లినిఁ బోల రెవ్వ
రున్. 43

చ. తనసరిబాలురం గలసి దప్పుల కాటల కేగి
యున్నచోఁ, దనయుఁ డిదేమొ లేఁ డనుచుఁ
దత్తఱ మొందుచు నావ తాగిన, ట్లనయము

నాత్మఁ గుందుచుం దదాగమనాభిముఖాభిలాష
పై, కొని కనినంత సంతసిలుకోమలిఁ ద... 44

చ. చిఱుతలతోడ నాటలకుఁ జేతులు జాచుచు
సందుగొందులం, బరుగులు పాఱుచున్న పసుబాధ
ఘటించు నటంచు సాధ్వసా, తురమున రాణి
వాస మటు ద్రోసి బహిస్థలి కేఁగి యంత నా,
బురుకనిఁ గేల నందికొని పోయెడుత... 45

చ. కడువడి నెందఱేఁ గనినఁగాని తనూజులు చెంతఁ
జేరి పైఁ,బడి మురిపంపుఁ బెంపు నెఱబాధలు
పెట్టినఁగాని వేసటం, బడక నితోఽధికం బయిన
బాలురఁ గన్నవెలె నందు బాళిలోఁ, బోడమి
చరించుచుండువిరిబోణినిఁ ద... 46

చ. విన వినఁ బాలు గాఱునెఱవేడుక మీఱఁగ
ముద్దుముద్దుగాఁ, దనయుఁడు పల్కుచున్న విని
తాఁ గనకం బొడిఁ గట్టినట్లు నె, మ్మనమున సంత
సిల్లుచును మాటికి మాటికి దృష్టి దీయుచోఁ,
జను గుడిపించి మై నివురుచక్కని త... 47

చ. గునగున నేగుదెంచి తనకు న్మఱి పప్పు లొసంగు
మంచుఁ బల్కిన నెఱముద్దుమాటలకుఁ గేవలము
న్మది సొక్కి తద్వచో, జనితసుధారసానుభవ

సంగతి నాఁకలి నొప్పి దప్పు లెం,చని తనుజెప్పి
తార్థఫలశాలినిఁ ద... 48

చ. పెరచిఱుత న్మథింపఁ గని పెంచినయాబిడ చాడి
చెప్పినన్, మఱి విని సీతనూభవునిమంచికి నీమది
మెచ్చుఁబోలు మా, బురుకని గొట్టినాఁ డనుచు
బొంకి నిజాలయసీమఁ జేరి య, బ్బురముగ
బుద్ధిఁ జెప్పు సిరిబోలినతల్లినిఁ బోల రెవ్వరున్. 49

చ. తనయునికొంటెచేఁతలకుఁ దండ్రి యహోహా
బెదరించుచున్న లే, దనుచు నిజాత్మనాయకు
నియాజ్ఞ దొలంగఁగ రా దటన్న వా, గ్ధన మటు
డించి నందనుని దండనపా ల్పడనీక యడ్డముం,
జని కరుణింపఁ జేయునెఱజాణను ద... 50

చ. తలఁపున నున్నభావ మొకదారిఁ జెలంగఁగ
వచ్చి రానిమా, టలు మఱి పల్కువేళఁ గడు
తాయి జెలంగెడుశౌరిసత్కథా, కలితవినోదము
ల్ వినెడుకై వడిగా వడి నాలకించుచో, ఫల
మొనఁగూడె నంచు నుతిఁ బల్కెడుత... 51

చ. తనతనుజాతుఁ డొక్కతఱిఁ దప్పిదముల్ ఘటి
యింప భర్త నె, మ్మనమున సంతసించుటకు మంచి
విగా వినిపించు మంచిగాఁ, బను లొనరింప నంద

అను "బాలుఁడు యోగ్యుఁ" డటన్న మాటఁ
దా,విని మది సంతసిల్లునలివేణిసిఁ ద... 52

చ. తినుకుచు బువ్వఁ బెట్టు మని తేపకుఁ బాతర
లాడుఁ బెట్టినన్, గనుఁగొని పాలుపోయు మను
గ్రక్కునఁ జేసిన "వెన్న గావలెం, జనని" య
టంచుఁ దా నగడు జేసినఁ గోపములేక తన్మనం,
బనువడఁ జేసి సంతసిలునంగనఁ ద... 53

చ. కలకలఁడిం దనూజునకుఁ గానొనరించినయట్టి
భూషణం, బులు ధరియించుచో నెదుటఁ బుత్త్ర
నకుం దనదృష్టి సోఁకి నైమె, చెలువు దోలంగునో
యనుచుఁ జేరువవారలమీఁద దృష్టి నె, కొ
లుపుచు సంతసిల్లుసుమకోమలిఁ ద... 54

చ. అలసట వేసటల్ సలుప కాఁకలినప్పుల మీఁది
యాశమై, తొలఁగుచు రాత్రులుం బగలు తోడి
చెలు ల్మది మెచ్చఁ దత్తనూ,విలసన కార్యకర్మపద
విం బడి "భర్తృవినోద మింతకుం, గలదె" య
టంచు సంతసిలుకామినిఁ ద... 55

చ. సరసవివేకము ల్దనరుజాడగలుంగను బిడ్డ నొక్క
స, ద్గురునకు నొప్పగింపు మని కోరిక మీఱ
నిజేశుతో మనో, హరగతి మీఱఁ బల్కి తన

యా విను నీ వెపుడో పురాణమై, ఖరు లెటేఁగిం
తు వంచుఁ గుంతుకంపడుతల్లినిఁ బోల రెవ్వరున్.

ఉ. శ్రీలు చెలంగఁగాఁ జదువు చెప్పెడువేళఁ బరా
కు మాని మా, బాలున కిప్డు విద్య బహుళభం
గుల నేర్పు మటంచు పెక్కుచం,దాల నొసంగు
వస్తుసముదాయము నాకుఁ దెలుంగనీక బ, ల్లా
లిమి మీఱ నట్టినుకుమారిని ద... 57

చ. చదివితివేని నీ కిపుడు జామ ఫలంబులు దెచ్చి
యిత్తు న,మ్మడమున మంచిదోనతులు మాడ లొ
సంగుదు నంచుఁ బల్కె మే, ల్పొదలఁగ బుజ్జగిం
చుచును బొంకముగా బడిఁ జేరఁ బంపి తాఁ,
బదపడి త్రోవలో నిలుచుఁ బల్కులత... 58

చ. చిలుతను ద్రోవబాలకులు చిన్నతనంబునఁ గొట్ట
కుండ భూ,సురునకు దిట్టముం బలుచుచో నిలు
చేరను బ్రొద్దుపోవఁగా, నరయుచు బిడ్డఁ డాఁ
కొనియె నంచు మదిన్ దిగులొంది పిల్వఁగాఁ
బలుచుఁ దనంతటన్ బడికిఁ బల్కులు త... 59

చ. పెనఁకువ మీఱ భోజనము పెట్టు మటంచనిరాఁ
గుమారునిన్, గని చిలునవ్వు మోవిపయిఁ
గ్రమ్మఁగ నీ విపు డేమి నేర్చితో, వినవలె నంచుఁ

గోరుచును వేమఱు లాలనసేసి వేడుకన్, దిను
మని బుజ్జఁ బెట్టుయుపతీమణిఁ ద... 60

చ. మఱి బడిఁ జేరఁ బోవు నెడ మార్గములోపల
ముల్లు నాఁటునో, మెఱపిడి గోవు లేమయిన
మీఁదికిఁ జేరవ్వడి వచ్చునో యటం, చఱిమురి
కొండఱిం బనిచి యాడటఁ దానును బోన నెంచు
వాంఛ రహిం జెలంగ నెల్లపుడుఁ జయ్యనఁ ద...

చ. కొడు కెటువంటివాఁ డయినఁ గుంభినిలో నద
లింపరానిదుం,దుడుకయి యున్న నస్యాలకు దొడ్డ
ఱికం బెఱఁగించుచున్ మదిన్, జిడజిడ మాని
సంతసము చిప్పిలఁ గంటికి ఱెప్పచాడ్పునన్,
దోడఁబడి ప్రోచుచున్న యలతొయ్యలిఁ దల్లి నిఁ
బోల రెవ్వరున్. 62

చ. సదమలరీతు లుల్లసిల సార మెఱింగెడిరీతిఁజక్కఁ
గాఁ, జదివితి వేని భూజనులు సన్నుతి చేసెద
రింతె కాక సం, పద లెడఁగూడు నీ కనుచు
బాలునకున్మఱి బుద్ధి చెప్పుచో, మది ముద మంది
యొప్పెసఁగుమానినిఁ ద... 63

చ. తనయుఁడు సర్వవిద్యలను దక్షతఁ గాంచి పఠించు
చున్నచో, విని పరితోషనీరనిధి వెల్లువగాఁ
బయిఁ బొఱినట్లు నె, మ్మనమున సంతసిల్లుచుఁ

గుమారునిఁ గన్నఫలంబుఁ గంటిఁగా, యని తల
పోయు చుండుకనకాంగినిఁ ద... 64

చ. వెడవెడ నింక భోజనపువేళ గతించిన బిడ్డఁడే
మొకో, బడి విడి రాఁడు నేఁ డనుచుఁ బాతర
లాడుచు నుండునంతలోఁ, గడఁ జనుదేర నెత్తు
కొని కౌఁగిటఁ జేరిచి చుంచు దువ్వి మై, బడ
లిక దీఱ సంతసిలుభామినిఁ ద... 65

చ. తనయునిముద్దుమాటలకుఁ దా ముదమందుచుఁ
దేటనీట మ, జ్జన మొనరించి మోమునను జాఁ
దిడి సన్నపుఁజేలఁగట్టి బల్, పెనఁకువ షడ్రసా
న్నములు పెట్టి భుజించిన "ముద్ద ముట్టలే",
దని పెఱవారితోఁ బలుకు లాడెడుత... 66

చ. పలుమఱు తాను నందనుఁడు పాఠకశాలకుఁ బో
వినాఁడు "నా, పలుకు వినంగదయ్య మృదుభా
షణ లాడఁగదయ్య సత్యముఁ, బలుకఁగదయ్య
నీ కెపుడు భాగ్యము గల్గు" నటంచు ప్రేమతోఁ,
దెలుపుచు బుద్ధిఁ జెప్పుయువతీమణిఁ ద... 67

చ. సరసులు మెచ్చఁగా గణితశాస్త్రము నేరిచి సం
ఖ్య లెల్ల ను, స్థిరమతితోడఁ జెప్పుటకుఁ దెల్వి
వహించినయట్టిమంచిలే, కరి యగుఁ గాక నాకు

తశిఖామణి యంచుఁ బరాపరేశు సద్గురునిఁ దలం
చుచో నెదను గోరెడుత... 68

. విపులవిచారశీలుఁడయి విశ్రుతకీర్తి దిశల్ ఘటిల్ల
న్లమా, ఘము మొదలైనకావ్యరసకల్పనలు న్మతి
శాస్త్రము ల్పురాణములు నలంకృతు ల్మనము
నకు బెనుపారఁగ నెన్నఁ డింక నా, కొమరుఁడు
నేర్చునో యనుచుఁ గోరెడుతల్లినిఁ గోల రెవ్వా
రున్. 69

చ. స్వరము లలంకృతుల్ కృతులు సన్యస ముప్ప
దిరెండు రాగముల్, మెఱయఁగఁ దాళమానల
యమిశ్రసమంచితఖండజాతిసు, స్థిరఘనతానసం
గతులు లేటపడ స్మతి పాడనేర్చునా, వరసుతుఁ
డెన్నఁ డింక నని వాంఛిలుత... 70

చ. పాలు పలరారఁగాఁ జదివి పూర్ణతఁ గాంచి వ
యోవిలాసముల్, వెలయుచునున్న నందనుని వే
డుకఁ గన్గొని పెండ్లిచేయఁగా, వలె నని భర్త
తో వినయవాక్యములం దగువేళఁ దిన్నఁగాఁ,
దెలుపుచు సంతసిల్లెడుసతీమణిఁ ద... 71

చ. కులమును రూపముం జెలువుఁ గోమలతం దలి
దండ్రు లన్న దమ్ములుఁ గలదానిఁగా సుగుణము
ల్గలదానినిఁగా దలంచి పై, దలి నటు పెండ్లి చేసి

యలదంపతులం గని మూఁడులోకముల్, చెలు
వుగ నేలినట్లు విలసిల్లెడుత... 72

చ. చెలువము మీఱుచున్న తనచిన్నికుమారునిఁ
జూచి మంత్రవా, దులు కలుషం బొనర్తు రని
తోడనె పెద్దల నాశ్రయించి ని, ర్మలుఁ డగున
ట్లు చేయ హరిమంత్రములన్ బఠియింపఁ బూన్చి
వా, రల కుపయుక్తిఁ జేయ నలరారెడుత...73

చ. కొమరుఁడు రాజకార్యములకున్ జని క్రమ్మఱ
నింటఁ జేర రాఁ, దమక మెలర్పఁగాఁ బనులు
తాల్మిఘటించినఁగాని వందిత, క్రమ మిగురొత్త
నందఱిని గా దని తాఁ దని వార నంద నా,భిమత
ము మీఱ భోజనముఁ బెట్టెడిత... 74

చ. కర మరుదార రాజహితకార్యములన్ నవరించి
రా సభాంతరమునఁ జేయుసత్క్రియలు దా విని
తత్క్రమనీయకల్పనా, పరవశయై సదా "త్రిపుర
భంజన సేమ" మొసంగు మంచు మీా, నర మల
రార దీవనలు సల్పెడుతల్లినిఁ బోల రెవ్వరున్.

ఉ. భూరివివేకుఁడై సుజనపోషకుఁడై యభిమా
నుఁడై సదా, చారవిహారుఁడై పరమసాత్త్వి
కుఁడై గుణవంతుఁడయ్యు నేఁ, గోరినయట్లు

పట్టి తనకుం బ్రభవిల్లెఁగదా యటంచుఁ దా, నూ
రక సంతసిల్లి మది నుబ్బెడు త... 76

చ. చతురతఁ గాంచుచో విమలసాత్త్వికశాస్త్రము
లెల్ల నేర్చి సు, వ్రతుఁ డయి సత్యసంధుఁ డయి
రాజసభాంతరపూజనీయుఁడై, సుతుఁ డుద
యించె నంచు మదిఁ జొక్కి ప్రహర్షణ ముప్పొ
తిల్ల లోఁ, గుతుకము మీఱు చున్నయలకో
మలిఁ ద... 77

ఉ. శ్రీలలరారుసంతతసుశీలుఁడు భూతదయాపరుం
డు వా, చాలుఁ డనన్యచారుజలజాతముఖీహృ
దయానుకూలుఁ డీ, బాలకుఁ డంచు సజ్జనులు
పల్కినఁ దద్వచనంబు వీనులం, గ్రోలుచు సంత
సిల్లుసుమకోమలిఁ ద... 78

ఉ. దానధురాయశోవినయధైర్యనిరంతర సాహసక్రి
యా, మానజనోపకారఘనమాన్యరతుండయి
మీనలోచనా, ధ్యానమనస్కుఁడై సకలధర్మ
విశారదుఁ డైనసూనుని, దాను గలంచి సంత
సిలుతన్విని ద... 79

చ. పరనిరతోపకారమృదుభాషణభూషణుఁ డాశ్రి
తావన, స్థిరగుణశాలి నీతిపథజీవనజీవనుఁ డుత్త
మాధమాం, తరము లెఱుంగుమేటి తలిదండ్రు

లకు స్తవ దాఁటఁ దన్నచో, నరసి మనంబులోన
ముద మందెడుత... 80

చ. కలువుఁదనంబుతోడఁ దనుఁ గన్నకుమారుఁడు
సంతసిల్లి కో, డలికి నలంకరించుచు నొడంబడి
బుద్ధులు చెప్పుచుక్ దనూజులవలెఁ బ్రేమ మీఱ
మఱి చూచుచు భూజను లాడు మంచిప, ల్కు
లకుఁ బ్రమోద మొందుసుముకోమలిఁ ద... 81

చ. కొమరుని దేహపోషణకుఁ గోడలితో దమయంతి
సత్కథా, క్రమము లతాంగి చంద్రమతి కార్య
ము జానకివర్తనంబు చం, దము ననసూయనర్మిలి
మొదల్ జగతిం గడుమేల్పతివ్రతా, త్వము
లెఱిఁగించుచుండెడుసువాసినిఁ దల్లినిఁ బోల
రెవ్వరున్. 82

చ. తనవలె నన్నపానముల దన్నువొ తన్నవో ప్రేమ
మీఱ నం, దనుని నటంచు సందియము తన్నె
డఁబాయుమనుఁ గోడ లంత భో, జన మిడు వేళఁ
దాను బతిసౌఖ్యసమాచరణంబు ముక్తిసా, ధన
మని తెల్పుధర్మగుణదాయినిఁ ద... 83

ఉ. చూతఫలోష్ణమాత్మ ఘృతసూపసమంచదపూపప
ద్రసో, పేతముగాఁగ భోజనము పెట్టి కుమా
రున కోలి ఘర్మసం, జాతశరీరబాధ దిగ జా

ఋట కై దయఁ దాళవృంతముం, జేతి కొసంగు
దివ్యగుణశీలను న... 84

చ. కొడుకును గోడ లొంటిపడి కొంకుచు సైగలు
నారజంపుటా, గడములు వింతవింత నెఱగారవ
ముల్ గిలిగింత లాడు మే, ల్పడిసడిసన్నలుం గు
సగుసల్ జరిగించుట చూచి యాత్మలోఁ, బుడ
మి సమస్త మేలుగతిఁ బొంగెడుత... 85

చ. తనయుఁడు పుత్త్రిఁ గనువిధంబు ఘటించుట
కై రమేశు నీ, శుని సిరి మానలోచనను జూ
క్కము మాఱు భజించు నెన్నఁడే, మనుమని
నెత్తి ముద్దిడుదు మక్కువతోడ నటంచుఁ గో
డలిం, గని ముద మందుచో మిగులఁ గాంక్షి
లుత... 86

చ. కర మనురక్తి నందనులు గల్గుట్కై తనముద్దు
కోడలిం, గురుతరభక్తి దేవతలకుం బ్రణమిల్లఁగఁ
జేయు వేంకటే, శ్వరునకు మాఁదుగట్టుమని చా
టును నోములు నోఁచ ద్రవ్య ము, త్కరముగ
నిచ్చుచోఁ గరుణ గల్గినత... 87

చ. అనయము కీర్తిహాని సుజనాదరణీయము గాదు
సిగ్గుఁబా, టెనయఁగఁ జేయు లోకు లతిహీనత
గా మతి నెంతు రెందుదుర్జనసహవాస మేరికినిఁ

జౌక ఘటించుఁ దలంచినఁ సుమా, విను మని
బుద్ధిఁ జెప్పుఘనవేణినిఁ దల్లినిఁ బోల రెవ్వరున్.

చ. ధన మొనగూర్చు సద్గుణవితాన మొసర్చు ధరి
త్రిలోపలఁ, ఘనత ఘటించు రాజగురుకార్య
సమున్నతిఁ జేయుఁ గీర్తికాం, తను గొని తెచ్చు
ము క్తిపథతత్త్వము లెల్ల నెఱుంగఁ జేయు స,
జ్జనసహవాస మంచు నుడి సల్పెడుత... 89

చ. అనయము రాజకార్యములయందుఁ బ్రవర్తన
సేయువేళ భూ, జనులకుఁ గీడు పన్ను నెడ సద్ఘ
ఘటింపఁగ నీకు లోకనిం, దన కెడగానినిర్మల
విధంబు సమస్తము నీకుఁ గీర్తిసా, ధన మని తె
ల్పుసద్గుణమతల్లిని ద... 90

చ. తలఁప నగణ్యుఁడై బుధవితానము వర్ణనచేయ
సత్క్రియా, కలనఁ జెలంగి సద్గుణము గల్గినసుం
దనుఁ గన్నతల్లితం, డ్రులగుణమెల్లఁ బాయ
భళిరే యనిపల్కుదు రంచుఁ బట్టికిం, దెలుపుచు
సంతసిల్లుయువతీమణిఁ ద... 91

ఉ. శిష్టులు మెచ్చ సజ్జనులు చేకొనునట్లు దలంచి

జ్ఞానవా, సిద్ధసుఖప్రబంధములు చెప్పాడు స
త్త్వపురాణమర్మసా, ఖేష్టవిధుల్ పఠించుటకుఁ
బెద్దలఁ జూపుచుఁ బుత్త్రవాంఛసం, తుష్టిచెలం
గుచున్న యలతోయ్యలిఁ ద... 92

ఉ. కోడలు గర్భమౌట తనకు న్మదిఁ దోఁచినయంత
ప్రేమ గొం, డాడ సుపుత్త్రునిం బడయునట్లు ఘ
టింపు మటంచు శూలి పూఁ, బోఁడిని మంద
గామినినిఁ బుష్పసుగంధిని మీనలోచనన్, వే
డుకమీఱ వేఁడునలివేణినిఁ ద... 93

చ. మనుమఁ డటంచుఁ బిల్వ సుకుమారునిఁ గోడలు
గన్నమాటఁ దా, విని యనివార దానముల వే
లముగా నొనరింపఁజేసి చ, య్యన శుభవాద్య
ముల్ మొరయునట్లు ఘటించెఁ గదా యటం
చుఁ గన్గొని ముదమందునట్టి యలకోమలిఁ ద...

చ. కలిమి బలంబు భోగము సుఖంబు జయంబు
యశస్సమృద్ధియుం, గలుగఁగఁ గోరుచుం దన
దుకాయము దప్పిన శక్తిలేమిఁడిన్, బలము దో
లంగి యుండినను బాయనికూర్మితురంగలింప ని,

ర్మలమతిఁ బుత్త్రవత్సలత రంజిలుతల్లినిఁబోల రె
వ్వరున్. 95

చ. సరవిఁ గుమారవాంఛ కొనసాగుటకై పడువేవు
లింతనో, రరుచివిచేష్ట గాసి మొదలైనప్రయాస
ములెల్లఁ జూడఁగా, హరిహరపంకజాసనముఖా
మరు లైననుగాని యిట్టిదు, ష్కరతరబాధ లో
రువరు గావునఁ ద... 96

చ. కడువడి మీఱ నందనునిగర్భములో భరియించి
యింటిలో, నడిచెడివేళఁ దాఁ బనులునా ణెము
గా నొనరించువేళ నిం, పడరఁగఁ గూరుచుండు
నెడనైన ప్రయాసము లోర్చెఁ గాన నీ, పుడ
మిని లోకమాత యనఁ బోలినత.... 97

చ. ప్రసవము నొందునాఁడు పడుబాములు చూచి
నఁ బ్రాణహానియై, యెసఁగినఁగాని లోనఁ గస
టంతయు లేకయె పుత్త్రవాంఛలో, మసలేడుఁ
గాన నింకిట సమానదయారసపూర్ణ లెవ్వ రీ,
వసుమతిలోన దివ్యగుణవార్ధినిఁ ద... 98

ఉ. నేరుపు విద్యయుం గలిసి నీతివివేకము గల్గున
ట్లుగా, సారెకుఁ దెల్పుచో జగతి సౌఖ్యము

గల్గ ఘటింపఁ జేయుచో, నారయఁ బ్రేమఁ దా
నహరహంబును గంటికి ఱెప్పచాడ్పుమం, దార
మురీతిఁ బ్రోచుగుణధన్యను ద... 99

ఉ. శ్రీ వెలయంగ లోకులిది చిత్రమటంచు మదిం
దలంప న,ప్పావతిభక్తితో జననిపైఁ గలప్రేమ
దురంగలించి రాఁ, గా నగ మీఱ మాతృశతకం
బొనగూరిచెఁ గానఁ జూచినం, బూవిలుకానిఁ
గన్నసిరిఁ బోలినతల్లినిఁ బోల రెవ్వరున్. 100

మాతృశతకము సంపూర్ణము.

---

# పీఠిక.

ఈశతకమురచించిన కవినామము ఇందుఁ గాన రాదు. ఇంకను నీశతకమునఁ గొన్నిపద్యము లున్న గాని యష్టోత్తరశతపద్యసంఖ్య పూర్తిగాదుగాన ననుపలభ్యములగు పద్యములలోఁ గవిచరిత్రపద్య మిమిడియుండునేమో!! ఎవరేని మాతృకగలవారి ప్రతిలో లేనిపద్యములఁ బంపుదురేని వందనీయులు.

శతకకర్తయగు కవినివాసము ఉన్నవ కొండ వీటిలోని యొకపూర్వగ్రామము. ఇది గుంటూరునకుఁ దూర్పున రెండామడల దూరములోనున్నది. ఈశతకము రచించినకవి పద్మావతీపరిణయమను పద్య కావ్యమునుగూడ రచించెను. అందుఁ బద్మావతిని వేంకటేశ్వరుఁడు పెండ్లాడినకథ చెప్పఁబడినది. పద్మావతీపరిణయకృత్యాదికమువలన నీశతకకర్త ఉన్నవ యోగానందకవి యని తెలియును. ఇక్కవి ఆపస్తంబ సూత్రుఁడు గార్గ్యగోత్రుఁడు. ఆఱువేలనియోగి బ్రాహ్మణుఁడు. యోగానందకవి జీవితచరిత్రము సంగ్రహముగాఁ బద్మావతీపరిణయపీఠికలోఁ గలదు. దాని వలన నీకవి రమారమి నూటయేఁబదిసంవత్సరముల క్రింద నున్నటుల నెఱుంగనగును. కవిజీవితమందలి విశేషములు కొండవీటిసీమలోఁ గృషిచేసి విచారింపవలసియున్నది.

ఇందలి పద్యములు ధారాశోభితములై భక్తిరసమున కాటపట్టుగా నున్నవి. ఇందలి కవిత మృదు మధురముగాని వ్యాకరణము దోషములు ఛందోలోపములు నందందు గానవచ్చుటచే నిది ప్రథమ ప్రయత్నమేమో యని తోఁచుచున్నది.

ఈ రాజగోపాలశతకములోని కొన్ని పద్యములు శ్రీకృష్ణకర్ణామృతములోని శ్లోకములకాంధ్రీకరణములుగ నున్నవి. కొలఁదిగా సామాన్యనీతులుగ వ్యవహారాదర్శములుగా నున్నవి. ఇందలి కృష్ణుని శృంగారలీలావిహారములను వివరించు పద్యము లిప్పటి నాగరికులకుఁ గొంచెము వెగటు గలిగించినను భగవద్వర్ణనము లగుటచేఁ బఠనీయములే యని మాతలంపు.

నందిగామ.
1-1-26

ఇట్లు భాషాసేవకులు,
శేషాద్రిరమణకవులు.

సీ. వందన మిందిరాసుందరీహృదయార
 విందానుషంగమిళింద నీకు
వందన మమృతాశిసందోహసన్నుత
 మందరధరణ గోవింద నీకు
వందన ముజ్జ్వల నందకహతదైత్య
 బృంద త్రయీమూలకంద నీకు
వందన మాత్మజకందర్ప దేవకీ
 వందన స్తుతముచుకుంద నీకు
ననుచు సద్భక్తిపూర్వకమున వచించు
మనుజులకు ముక్తి కరతలామలక మగును
సురుచిరాకార... 4

సీ. యదుకులవార్ధి రాకామృతకిరణాయ
 భవహరణాయ తుభ్యం నమోఽస్తు
గగనధునీజన్మకారణచరణాయ
 యగధరణాయ తుభ్యం నమోఽస్తు
కమనీయమురళీగానప్రవీణాయ
 భద్రగుణాయ తుభ్యం నమోఽస్తు
కస్తూరితిలకాయ కౌస్తుభాభరణాయ
 భర్మచేలాయ తుభ్యం నమోఽస్తు
పంకరుహలోచనాయ తుభ్యం నమోఽస్తు
భక్తసంరక్షణాయ తుభ్యం నమోఽస్తు
సురుచిరాకార... 5

సీ. అక్షీణరణరంగరక్షోనివహభంగ
పక్షిరాజతురంగ బహుపరాకు
ఘోరారిధర చక్రధారాదళితనక్ర
భారావనీచక్ర బహుపరాకు
తాండవస్ఫుటలీల ఖండితార్జునసాల
పాండవపరిపాల బహుపరాకు
వరభుజంగమతల్ప గురువిక్రమానల్ప
పరమార్థిజనకల్ప బహుపరాకు
భక్తయోగీశహృద్వాస బహుపరాకు
భానుకోటిప్రభాభాస బహుపరాకు
సురుచిరాకార...

సీ. రుక్మిణీహృదయసరోరుహభృంగాయ
భామామనఃపద్మభాస్కరాయ
జాంబవతీచిత్తపద్మసంచరణాయ
తారుణ్యమిత్రవిందాధవాయ
భద్రాహృదంతరఫలదాయకాయ సు
దంతామనోహరస్వాంతజాయ
వరకళిందాత్మజాసరసప్రియాయ ని
రంతరలక్షణారంజనాయ
రాధికాదృక్చకోరతారావరాయ
దివ్యకల్యాణవిభవాయ తే నమోఽస్తు
సురుచిరాకార...

సీ. భవదీయసత్కథాఘటితపద్యంబులో
నొరగులు మిక్కిలి యుండెనేని
ఇక్షుదండంబు పేడెత్తిన గుజ్జైనఁ
గుంటువోయినఁ గడుఁ గుఱుచ యైన
మధురంబుగాక నెమ్మది విచారించినఁ
దిక్తమౌనా యని ధీరు లైన
సుకవు లాదరణతోఁ జాతురు గావునఁ
దప్పు లుండిన నైన నొప్పుచేసి
కైకొనుము నీకటాక్షవీక్షణము గలిగి
భవ్యకరుణావిధేయ సద్భక్తగేయ
సురుచిరాకార... 8

సీ. నీనామపఠనంబు నెమ్మిఁజేసియెకదా
యాకిరాతుఁడు దా మహర్షి యయ్యె
నీపాదరేణువు నెఱయ సోఁకినఁ గదా
పాషాణ మప్పుడె పడఁతి యయ్యె
నీతరుణాంఘ్రిసంజాత యౌటనె కదా
జాహ్నవి లోకప్రశస్త యయ్యె
నీమంత్ర మెడలోన నిల్పుటనే గౌరి
సర్వమంగళయన జగతిఁ బరగె
నౌర భవదీయదివ్యనామామృతంబుఁ
గ్రోలునరుఁ డేల యితరంబుఁ గోర నేర్చు
సురుచిరాకార... 9

సీ. మకరిచేఁ గడుడస్సి మది నిల్పి వేఁడిన
గజరాజుఁ గాచినఘనుఁడ వీవు
హాకృష్ణ! యన్నంత నక్షయపటములు
ద్రౌపది కొసఁగినదాత వీవు
అడుకులు దెచ్చిన యాకుచేలునకు సౌ
భాగ్యమిచ్చిన జగత్ప్రభుఁడ వీవు
గంధ మర్పించువక్రాంగిఁ గుబ్జను జూచి
రమ్యాంగిఁ గాఁ జేయురాజ వీవు
అహహ నీమహనీయదయార్ద్రచిత్త
వృత్తి వర్ణింప నలవియే విధికి నైన
సురుచిరాకార... 10

సీ. శరధిఁ జొచ్చి బిరానఁ దిరిగి యిట్టట్టుపొ
రలి నోరుదెఱచి కెరలి జలములు
గళగళఁ ద్రాగి వెక్కసమైన నుమియుచుఁ
గమఠఝషములఁ గర్కటకములను
జట్టి మట్టాడుచుఁ జటులకోపాటోప
మున సోమకాసురుఁ గినిసి పట్టి
కులిశసన్నిభ దంష్ట్రములఁ జక్కుచక్కుగా
నఱికి విక్రమమున మెఱసి వేద
ములను గొనివచ్చి ప్రియమున నలువ కిచ్చి
నట్టిమత్స్యావతార మేమని నుతింతు
సురుచిరాకార... 11

సీ. పాలమున్నీటిలోపల సురాసురులు గుం
పులుగూడి మందరభూధరంబుఁ
గవ్వముఁ గావించి కాకోదరాధీశు
నాఁకత్రాడుగఁ జేసి యబ్ధిలోనఁ
జేకొనితరువంగ శైలంబు గలఁగిన
సురలమొఱవిని యాదరణతోడ
నంబుధిలోఁ జొచ్చినప్పుడు జలజంతు
జాలంబు భయమున సంచలింపఁ
గూర్మరూపంబుఁ దాల్చి యాకొండ నెత్తి
నట్టినీవేష మెన్న బ్రహ్మకు వశంబె
సురుచిరాకార... 12

సీ. సన్నపుఁబదములు సున్నని గోరిజలు
చిన్నికన్నులు విలసిల్లు చెవులు
వెడఁదటొమ్మును గొప్పవెన్నును గుఱుచవా
లము కఱపయినరోమములు కొద్ది
నడుమును బటువైనయొడలు నున్నతఘోణ
మును గడునిశితదశనయుగమును
గిటగిట గీటెంచు ఘుటఘుటార్భటముల
నడరి మహార్ణవమందుఁ జొచ్చి
హేమనయనాసురుని జంపి భూమి సవ్య
రదమునను నానినట్టివరాహరూప
సురుచిరాకార... 13

సీ. చిడిముడి హేమకశిపుఁడేడిరా చక్రి
స్తంభంబులో నని చఱచినపుడు
పటపట స్తంభంబు పగిలి భీకరకరా
ళముఖము నిశితనఖములుఁ గ్రకచ
కఠినదంష్ట్రలుచిఱు కన్నులు కొద్దినె
న్నడుమును జొక్కపునిడుపవాల
మలర నృసింహమై వెలసి కీలార్చి వి
పక్షుని వెనుకళేబరముఁ జించి
రక్తధారలు గురియ నాగ్రహము మెఱసి
నట్టినీశౌర్య మెన్నఁగా నజునివశమె?
సురుచిరాకార... 14

సీ. చిఱుతపాదములును జిన్నారిబొజ్జయుఁ
గుఱుచకరమ్ములు గులుకుమోము
నిద్దంపుఁజెక్కులు కొద్దియంగుళములు
కరకమండలము వ్యాఘ్రాజినంబు
నారముంజియు గోఁచి యాతపత్రంబును
యజ్ఞోపవీతంబు నక్షమాల
యును ధరియించి వామనుఁడ వై బలిని బ
దత్రయభూమిని దాన మడిగి
యవని దివి రెండుపదముల నాక్రమించి
యొక్కపాదంబుఁ దలమీఁదఁ ద్రొక్కి తౌర
సురుచిరాకార... 15

సీ. భార్గవరామరూపము ధరించి కరము
న ధనువుఁ బట్టి దొనలు వహించి
గండ్రగొడ్డలిఁ బూని కదిసి రాజులమీఁద
శరవృష్టిఁ గురియుచు సలుకునపుడు
కూలు తేరులు ధరవ్రాలు ఘోటకములు
పడియున్న కరులు కబంధములును
తెగిపడ్డతలలు విఱిగిపడ్డ రాజులు
నైనయాహవభూమియందు నిలిచి
కార్తవీర్యుని భుజములగర్వ మణఁచి
విజయ మొనరించి తో జగద్విదితముగను
సురుచిరాకార... 16

సీ. దశరథసుతుఁడ వై తాటకఁ దునిమి సు
బాహుని ద్రుంచి తాపసునిజన్న
ము నుగాచి యాశంకరునివిల్లు విఱిచి సీ
తను బెండ్లియాడి మోదమునఁ జెలఁగి
తండ్రివాక్యమునిల్పి దండకాటవిఁ జొచ్చి
మాయామృగముఁ జంపి జాయఁ బాసి
వాలినిగూల్చి భాస్కరసూనునిగూడి
సామీరిచే సీతసేమ మరసి
వనధి బంధించి రావణవధ మొనర్చి
యవనిజను గూడుకొన్న రామావతార
సురుచిరాకార... 17

సీ. కలువపూవన్నియచెలువుచల్లడము జా
క్కవునీలిధట్టి నిగన్నిగప్ర
భలు గుల్కనల్ల నిపట్టుదుప్పటి నీల
మణికిరీటము మృగమదతిలకము
ధరియించి రాజసత్వము మీఱి కంసుని
సభఁ జొచ్చి భుజములు చఱచి మల్ల
రంగంబులో నిల్చి పొంగుచు ముష్టికా
సురుని జయించి కంసుని వధించి
నట్టి నీబలభద్రరామావతార
మహిమ వర్ణింపఁగా నౌనె మర్త్యులకును
సురుచిరాకార... 18

సీ. వెలయఁ బురత్రయములరాక్షసులు నిజ
భార్యాపతివ్రతాప్రాభవమున
విజయులై వెలిఁగి దివిజుల బాధింప నా
యమరులు మొఱవెట్ట నాదరమున
విని వారి కభయంబు మునుకొని యొసఁగుచు
బుద్ధరూపముఁ దాల్చి పొందు మీఱ
వరదితిజాంగనావ్రతభంగ మొనరించి
శివునివిల్కానిఁగాఁ జేసి నీవు
శరముఖంబున నిలిచి తత్పురనివాస
పుణ్యజనులను ద్రుంచితౌ ముదముతోడ
సురుచిరాకార... 19

సీ. కడునొప్పు గొరిజలు వెడఁదఱొమ్మును జిఱు
  కొద్దివాలము వెన్నుకుఱుచఁదనము
కళలు గుల్కెడుమోము గలపంచకల్యాణి
  హాయముఁ జికిలికళ్లియము పసిఁడి
పల్లము ముత్యపుజిల్లుల యంకవ
  న్నియలును గైసేసి హెయిలు మీఱఁ
జెనువిల్లు తరకసంబును వజ్రపుంబాకుఁ
  గట్టి యుత్తమతురంగంబు నెక్కి
యవనిఁ దిరిగెడునీదుకల్క్యవతార
విభవ మెన్నంగ నగునె యావిధికి నైన
సురుచిరాకార... 20

సీ. [1]చోఱవై జలనిధి చొచ్చిన కూర్మమై
  కొండ వీఁపున నానుకొనిన ఘోణి
వై నేలత్రవ్విన వరనృసింహంబ వై
  భయపెట్టినను పొట్టిబ్రహ్మచారి
వై దానమడిగిన మేదినీసురుఁడ వై
  రాజులఁ గొట్టిన రాజవయ్యు
నడవులుదిరిగిన హాలముమోచిన బుద్ధ
  కలికి రూపములచే వెలసియుండి
నన్ను రక్షింపకున్న వెన్నంటివచ్చి
పట్టి సాధింతు నీబంటుపంత మిటుల, సురు...

1 మత్స్యవిశేషము.

సీ. పాలకడలి వటపత్రశయనుఁడ వై
యోగనిద్రాముద్ర నొందియుండి
నను శేషఫణిరాజఘనఫణామండల
సింహాసనంబునఁ జెలఁగియున్న
గరుడవాహన మెక్కి మురియుచు లోకముల్
దిరుగంగఁ బోయిన పరమునీంద్ర
హృదయాంతరంబుల నొదిగి తారుండిన
సూర్యమండలమునఁ జొచ్చియున్న
నన్ను రక్షింపకున్న వెన్నంటి వచ్చి
పట్టి సాధింతు నీబంటుపంత మిటుల
సురుచిరాకార... 22

సీ. తల్లిదయాహీనతను జన్ని యనివార్త
యెఱిఁగి పోర్గింటను బెరుగుటయును
దానవిచనుబాలు త్రావి జీవించుట
దొంగిలి వెన్నలు మ్రింగుటయును
జాల రోసి యశోద ఱోలఁ గట్టినసుద్ది
మద్దులు గూల్చినపెద్దఱికము
గొల్లభామలకట్టుకోకల నెత్తుకపోయి
పొన్న మ్రా నెక్కినసన్నతనము
పసులకాపరి వై నట్టిపలుచఁదనము
చెలఁగి చాటుదు నన్ను రక్షింపకున్న
సురుచిరాకార... 23

సీ. సలలితంబుగ మూఁడునెలలబాలుండవై
బండిఁ దన్నినయట్టిదుండగంబు
వలనొప్ప నేఁడాదివాఁడవై యాతృణా
వర్తునిఁ జంపినధూర్తతనము
క్రేపులఁ గాచుచోఁ గినిసి బకాసురుఁ
బట్టిత్రుంచినయట్టిదిట్టతనము
ఆటలాడుచును వత్సాసురు నదరంట
నెలగోలఁ గొట్టినబలిమి కలిమి
ఖరదనుజుఁ గూల్చినట్టియాచుఱుకుఁదనము
చెలఁగి చాటుదు నన్ను రక్షింపకున్న
సురుచిరాకార... 24

సీ. గోవుల మనుజుల బ్రోవ గోవర్ధన
గిరిఁ గేల నెత్తినబరవసంబు
సొంపు మీఱఁగ నాయశోదను ముఖమున
లోకముల్ చూపినభీకరంబు
బలియుఁడవై గోపభామినీమణులను
దుడుకుపనుల్ సేయుపడుచుఁదనము
పరమేష్ఠి దాఁచిన బాలవత్సములను
బ్రతికల్పనము చేయు చతురతయును
దగిలి కార్చిచ్చు మ్రింగిన తెగువతనము
చెలఁగి చాటుదు నన్ను రక్షింపకున్న
సురుచిరాకార... 25

సీ. ధట్టించి మల్లయుద్ధమునఁ జాణూరునిఁ
బట్టిత్రుంచిన యట్టిదిట్టతనము
అపకీర్తికోడక యవలీలగా మేన
మామను జంపిన తామసంబు
అవినీతుఁ డగుకాలయవనుని ధాటికి
వెఱచి పోయినయట్టి పిఱికితనము
రూఢిగా బావయూరుక్మకు ననయుని
మూతి గొరిగినట్టి ములుచదనము
అత్త యగురాధ నంటినయపయశంబు
చెలఁగి చాటుదు నన్ను రక్షింపకున్న
సురుచిరాకార... 26

సీ. పాండవు ల్పంపినపని కియ్యకొనిపోయి
దూతకృత్యము చేయుకౌతుకంబు
విహితబాంధవులను విడిచి విదురునింట
విం దారగించిన పొందికయును
గర్ణదుర్యోధనుల్ దుర్నీతులై పట్ట
విశ్వరూపముఁ జూపు విభ్రమంబుఁ
జాల్కదనం బని చూడక విజయుని
సారథి వైనట్టి పౌరుషంబు
ఘోటకాసురుఁ దునిమిన పాటవంబు
చెలఁగి చాటుదు నన్ను రక్షింపకున్న
సురుచిరాకార... 27

సీ. ఎలమి సత్రాజిత్తునిల్లుఁ జూడఁగఁబోయి
యలశమంతకమణి కాసపడుట
మణి ప్రసేనుండు ప్రేమను గొనిపోవఁగా
నీవు మానవులచే నిందపడుట
జాడపట్టుకపోయి జాంబవతుం డున్న
గుహఁ జొచ్చి యతనిమార్కొని నిలుచుట
ఆభల్లుకేశ్వరుం డాత్మజాతను మణిఁ
దెచ్చియిచ్చిన బ్రీతిఁ బుచ్చుకొనుట
తెలిసి యపవాద మెల్లను దీర్చుకొనుట
చెలఁగి చాటుదు నన్ను రక్షింపకున్న
సురుచిరాకార... 28

సీ. కేళికిఁ గలియక చాలఁ గోపించిన
యాలికి మ్రొక్కిన బేలుఁదనము
వెలఁదిమాటలు విని యలకల్పవృక్షంబు
నిలకుఁ దెచ్చినయట్టిబలిమికలిమి
నరకాసురుని జూచి వెఱచి యాసత్యకుఁ
జేసాచి విల్లిచ్చుకోఁచదనము
కారియఁ బడియున్న కన్యకాషోడశ
సాహస్రములమీఁద మోహపడుట
గొల్లయిల్లాండ్రమానముల్ కొల్లగొనుట
చెలఁగి చాటుదు నన్ను రక్షింపకున్న
సురుచిరాకార... 29

సీ. ముద్దులుగుల్కు నెమ్మోము నిద్దపుఁదళ్కుఁ
జెక్కులసొబగు నాసికము వెడఁద
కన్నులు జిగివొప్పు కర్ణము లాజాను
దీర్ఘబాహువులు విస్తీర్ణవక్ష
మును పొయగపుమేను తనుమధ్యమును చిన్న
బొజ్జయు నునుగాంతిపాదముతొడలు
చెలువంపుజంఘలు చిఱుతపాదములును
గలిగి యొప్పులకుప్పకరణిఁ దేజ
రిల్లు నినుఁ గన్నతల్లి నారీమతల్లి
దేవకీదేవి భాగ్యంబు దెలియ వశమె
సురుచిరాకార... 30

సీ. లలితముక్తామణిలాలాటికద్యుతుల్
నిటలంబుమీఁదను నృత్యమాడఁ
గాంచనరత్నసంగతరశనాఘంటి
కానినాదము ఘల్లుఘల్లు మనఁగఁ
గరయుగమంజుల కంకణరోచులు
గగనభూభాగముల్ గప్పుకొనఁగ
వెలయంగఁ గరమున వెన్నముద్ద ధరించి
కొత్తకంబళము నొక్కింత దాఁచి
కొనుచు దోఁగాడునిన్నుఁ గన్గొను యశోద
పుణ్యఫల మింత యని చెప్పఁబోల దార
సురుచిరాకార... 31

సీ. ధగధగద్ద్యుతులతోఁ దనరుముత్తియముల
రావిరేక నుదుట ఠీవిఁ జూప
రత్నసంఘటితమై రంజిల్లుమద్దికా
యలజోడు చెక్కు లలంకరింపఁ
బులిగోరు నేవళమునఁ గల్గునునుకాంతి
గరిమ యురంబునఁ గప్పుకొనఁగ
మణిమయమంజులమంజీరనినదంబు
కడఁగి యొక్కొకసారి ఘల్లుమనఁగ
తప్పటడుగు లిడుచు నాడ నొప్పు నిన్నుఁ
గన్నతల్లియు భాగ్యము నెన్నవశమె ?
సురుచిరాకార... 32

సీ. ఆణిముత్తియముల నమరినకుళ్లాయి
శిరమున నొకవింత చెలువు మెఱయఁ
దళతళ మనుపైఁడితళ్కులకుబుసంబు
కమనీయతనునీలకాంతు లీనఁ
బదయుగంబున నున్నపసిఁడిగజ్జలు సారె
కును ఝణంఝణ ఝణంఝణ యనంగ
ముంగిటఁ దిరుగంగ ముద్దులమాటలు
విని నందుఁ డానందమునఁ జెలంగి
యయ్య రావోయి యటుపోకు మనుచునిన్నుఁ
గౌఁగిలించినతండ్రిది గాక ఫలము
సురుచిరాకార... 33

సీ. బెడఁగైనయట్టిచల్లడము ధరించి పైఁ
దళుకుబంగరువన్నెదట్టి గట్టి
చెలువార సందిట నెలవఁ కజాళువా
తాయెతుల్ గట్టి కౌశేయశాటి
వల్లెవాటుగ వేసి వాసించుకస్తురి
తిలకంబు నుదుటను దీర్చి శిరము
మూర్కొని చెక్కిళ్లు ముద్దాడుచును చంద్రి
రావోయి యనుచు గారాబముననుు
నిన్నుఁ జంకిటు లిడుకొని యున్నయాయ
శోదసౌభాగ్య మెంతని స్తుతి యొనర్తు
సురుచిరాకార... 34

సీ. అమ్మ! ఏమిర యాదవాగ్రణి? గిన్నెదే;
ఏలరా చషకంబు? పాలు ద్రావ;
నిపుడు దుగ్ధములులే; వెప్పుడుగల్గును?
గాత్రికాలమునందు; రాత్రి యెపుడు?
నంధకారపువేళ; ననినఁ గన్నులుమూసి
యిదె నిశివచ్చెనే యిమ్ము పాన
పాత్రంబుఁ దెమ్మని బలిమి యశోదమ్మ
పైఁటకొంగీడ్చినబాల్యచేష్ట
లన్నియును జూపరులకుఁ జోద్యంబు లగుచు
నేత్రపర్వంబు లౌ నీవిచిత్రమహిమ
సురుచిరాకార... 35

సీ. వెలువకదినమును బొరుగిండ్లఁ జొరబడి
మీఁగడల్ వెన్నలు మెసవి మెసవి
యుట్లమీఁదటిపాలచట్లు చేయందక
తగురంధ్ర మొనరించి త్రావి త్రావి
పెరుగుకుండలలోన నురువడి చేవెట్టి
సొంపుగా నొకకొంత జట్టిజుట్టి
యొరులు చూడకయుండ నరిగి యెప్పటియట్ల
తోఁటిబాలురతోడ నాటలాడి
కేరి నవ్వుచుఁ దల్లికౌఁగిట వసించి
తౌర నీచౌర్యమహిమ యేమని నుతింతు
సురుచిరాకార... 36

సీ. ఏమిరా కృష్ణ! మ న్నేఁటికిఁ దిన్నావు?
అమ్మ! నేఁ దినలేదు అయ్యతోడు
చిన్నవాండ్రందఱు చెప్పిరి గదవోయి
నీవు వారలమాట నిజముఁ జేసి
విందువా నేనంత వెఱ్ఱినా శిశువున్నా!
ఆఁకొంటినా! చూడవమ్మ నోటి
వాసన యనుచును వక్త్రంబుఁ దెఱచి లో
నాయశోదకును బ్రహ్మాండభాండ
పంక్తులెల్లను దొంతులపగిదిగాను
బెంపుచేసిననిన్ను వర్ణింపఁ దరమొ?
సురుచిరాకార... 37

సీ. తనరంగ నాయశోదాదేవి యొకనాఁడు
దధి కుంభమున నించి తరుచుచుండఁ
జని నీవు పెరుఁగుతె మ్మనుచుఁ గవ్వముఁ బట్టు
కొన్న యాకుంచలో గుమ్ముఁ దనెడు
బూచి యున్నాఁడుగా పో మ్మని బెదరింప
గుమ్మణ్ణి చూపవే యమ్మ యనుచుఁ
గరమునఁ జేలంబుఁ గట్టిగఁ బట్ట నా
ఘుమ్మనునాద మే గుమ్ముఁడనిన
నవ్వు మోమునఁ జిల్కఁ జిన్నారిబోజ్జ
గదల గంతులు వేసినఘనుఁడ వహహా
సురుచిరాకార... 38

సీ. అమ్మ! మీఁగడపాలు తెమ్ము లే లెమ్మని
పాణిపంకజమునఁ బైఁటఁబట్టి
తిగిచినమోము[1]నొద్దిక చూచి ముద్దాడి
గిలిగింత లిడుచుఁ గౌఁగిటను జేర్చి
ఔనుర కృష్ణ! నీ వాఁకలి గొన్నావు
బువ్వపెట్టెద నని యవ్వధూటి
మీఁగడపాలతో మేళగించినదోఁగి
రముఁ దపనీయపాత్రమునను నిచి
చేతి కందీయ మెసఁగినకౌతుకంబుఁ
దలఁచి వర్ణింప నెవ్వరి కలవియగునె, సురుచి...

---

1 లొదిక.

సీ. గోపబాలురతోడఁ గూడి నిత్యంబును
వత్సంబులను గాయ నుత్సహించి
నునుబట్టుపచ్చడమును మేనఁ గీలించి
కనకచేలము బిగికాసెఁ గట్టి
పదముల రంజిల్లఁ బాదుకల్ ధరియించి
కరమున నెలగోల నేర్పుఁ బట్టి
క్రేపుల నదలించి కేరుచుఁ జెలికాండ్రఁ
జేరుచుఁ జిఱునవ్వు చిలుకమోము
పూర్ణచంద్రునిరీతిని బొలుపుమిగిలి
వెలయునీగోపవేషము చెలువుఁ గలఁతు
సురుచిరాకార... 40

సీ. మౌళిపైఁ జుట్టినమాయూరబర్హంబు
బలభేదికార్ముకప్రభలు గాఁగ
భువనమోహన మైనమురళీనినాదంబు
పటుతర స్తనితశబ్దంబు గాఁగ
ఘనతరోరఃకనత్కౌస్తుభమణికాంతి
లాలితచంచలాలతిక గాఁగఁ
గమనీయదృక్కోణకరుణారసంబులు
రాజితవర్ష నీరములు గాఁగఁ
బ్రావృడంబుదతుల్యవిగ్రహము సొంపు
లలర బృందావనంబున వెలసి తౌర
సురుచిరాకార... 41

సీ. ఏకాంతి గని గోవ్రు లిది కళిందాత్మజా
జల మనుశంకచేఁ జనును ద్రావ
నేదీప్తి నీక్షించి యిది వలాహక మని
మత్తమయూరముల్ నృత్తమాడు
నేరుచిఁ జూచి యాభీరకాంతలు తమా
లదళంబు లివియని పదుమఁ దలఁతు
రేశోభఁ గనుఁగొని యిలలోన శిశుగ్రాలు
సరసజంబూఫలేచ్ఛను జెలంగి
పట్టి భవదీయమూర్తిమహఃప్రభావ
వితరులను భ్రాంతి నొందింతు రెంతయరుదు
సురుచిరాకార... 42

సీ. ఆపీతదుగ్ధమై యభినవనవనీత
సంస్నిగ్ధమై ఘనసదృశ మగుచుఁ
గోపాలతాపింఛగుచ్ఛసమాన మై
ముగ్ధమై దధికణదిగ్ధ మగుచు
విమలకేకీంద్రబర్హాలాంఛితము నయి
వాసవోపలసువిలాస మగుచు
నలరుయుష్మద్విగ్రహము భక్తజనమనో
వాంఛితంబును దీర్చు నంచితముగ
భువనమోహనరూప విస్ఫురితశార్ఙ్గ
చాప యదుకులభూషణ చక్రహస్త
సురుచిరాకార... 43

సీ. తతగోఖురోద్ధూతధరణీపరాగంబు
గప్పినకుంతలాగ్రంబుతోడ
సంచరణాయాసజనితఘర్మాంబుకం
దళశోభితామలాననముతోడ
నధరబింబాసక్తపృథులవేణూద్భవ
నవ్యమాధుర్యగానంబుతోడ
భద్రదంతావళప్రతిమానయానంబు
తోడ గోపాలురతోడఁ గూడి
సంజకడ నీవు రాఁజూచి సంభ్రమమున
ఘోషకాంతలు నీపొందుఁ గోరి రార
సురుచిరాకార... 44

సీ. ఒకనాఁడు గోపికాయూథంబుతోఁ గూడి
కడిమిమ్రాఁ జని కుప్పిగంతు లిడుచు
నొకసారి గుమిగూడి యుల్లాసమునఁ బూని
జోడుదాఁగిలిమూఁత లాడుకొనుచు
నొకవేళ ముదమున నుప్పొంగి కొలఁకుల
సారెకు జలకేళి సలుపుకొనుచు
నొకమాటు నసకుసుమోదయవనములఁ
బువ్వుల నొండొరుల్ రువ్వుకొనుచు
జెలఁగి యిచ్ఛావిహారంబుఁ జేయునీదు
శైశవక్రీడ లేమని చెప్పువాఁడ
సురుచిరాకార... 45

సీ. ఏరుచి వదనపంకేరుహాసంగిభ్రృం
గనివహావ్యామోహాకరముఁ దాల్చు
నే చెడంగములము ఖేందుమండలమున
సలలితలాంఛనశంకఁ జూపు
నే కాంతి కుంతలాసికసూర్యాత్మజా
రమణీయకుల్యాభ్రమము వహించు
నే ఛవి దృశ్యమాణేందీవరేషుణా
చిత్తజబాణమై చెలువు నెఱపు
నట్టికస్తూరితిలకముఁ బెట్టి నుదుట
సతుల వలపించుటకు నెఱజాణ వీవె, సురుచి...

సీ. ఏరవం బభినవాభీరకామినులను
వశలుఁగ మోహప్రవశలఁ జేయు
నే నినాదము సూరిమౌనిసంఘములకు
శ్రావ్యమై చిరకాలభవ్య మొసఁగు
నే ధ్వని †వ్రజగోపతండంబులకు మనో
హారముగాఁ దాపహారము చేయు
నే శబ్ద మసురకులేశవినాశన
కరముగా హృదయభీకరముఁ జూపు
నార! నీ కేలఁ బట్టినచారువంశ
నాళనినదంబు లంతవిన్నాణ మయ్యె
సురుచిరాకార... 47

† గోగోపవ్రజసంతతిచే.

సీ. శుండంబు నవనీతసుందరగంధవా
హాలంకృతంబుగా నలరుచుండ
మాటలు తస్కరకోటియుక్తివ్యాజ
పాటవంబున మీాటి తేటపడఁగఁ
గన్నులు కుహనాప్రకారభాసురములై
జారవిలాససంచరతఁ దెలుపఁ
దరుణాంఘ్రిపంకజద్వంద్వంబు సారెకుఁ
బటుతరతాండవభ్రమము నెఱప
సొబగు మీాఱిననినుఁ జూచుసుదతు లెల్లఁ
బంచశరసాయకంబులపాలు గారె
సురుచిరాకార... 48

సీ. ఎవ్వనిమృదుభాష లిందుబింబాననా
శ్రవణరంధ్రములకుఁ జవులు గఱపు
నెవ్వనిక్రేఁగంట నెసఁగినచూడ్కులు
కామినీహృదయములఁ గఱఁగఁజేయు
నెవ్వనిమోవి పైనవ్వు భామాజన
వరలోచనోత్సవకరము నెఱపు
నెవ్వనిసుందర మితుకోవందుని
భంగి వింతులనెల్ల భ్రమయఁ జేయు
నట్టినీమోహనాకార మనసిలోన
వలపుఁ బుట్టింపదే పతివ్రతలకైన
సురుచిరాకార... 49

సీ. పంతగింపుచు గోపబాలురతోఁగూడి
కందుకక్రీడలఁ జెందుచున్న
తఱి నొక్కఘోషసుందరి పాదచూపినఁ
గడువేగ నాకాంతఁ గదియఁ బోయి
యిదె బంతివచ్చె నోయెలనాఁగ నీపైఁట
కొంగుఁ జూపు మటంచుఁ గుదియఁ బట్టి
కుచములపై నఖకోరకంబులు నిల్పి
యరసిన బంతి లేదంచు మరలి
మొలకనవ్వులు మోముపైఁ జిలుక వచ్చు
నట్టినీచతురత్వ మేమని నుతింతు
సురుచిరాకార... 50

సీ. మందకుఁ జనుచున్నమందయానను జూచి
వెనుకొనిపోయి వేవేగఁ గదిసి
పెండ్లికూఁతుర నీదుపెనిమిటిపే రేమి
చెప్పుమా యని కేలు చేతఁ బట్టి
నలుదిక్కు లీక్షించి బలిమిఁ గౌఁగిటఁ జేర్చి
ఘనమాలతీకుడుంగమున నునిచి
కరములఁ బాలిండ్లు గదియించి బిరబిర
పలుచనికెమ్మోవిఁ బంట నొక్కి
మారుకేళిని గూడినవేరజంపు
చర్యఁ దలపోయ జనుల కాశ్చర్య మయ్యె
సురుచిరాకార... 51

సీ. పొరుగూరఁ జల్లమ్మఁబోయినగొల్లయి
　　ల్లాండ్రను ద్రోవలో నడ్డగించి
వనితలారా మీకు వల్లభు లెవ్వార
　　లెందుండుదురు మీర లేకతమునఁ
జిక్కితి రిఁక నేమి చేతురు నాతోడ
　　మదనకేళికి రండు ముదముతోడ
ననుచు జంకించి యవ్వనరుహానయనలఁ
　　బొదరిండ్లలోఁ దార్చి భూరిసత్వ
శాలి వై యందఱికి నన్ని చందములను
నల్లపని చేసి విడిచినబల్లిదుఁడవు
సురుచిరాకార... 52

సీ. కౌతుకంబున ఘోషకాంతలు యమునాన
　　దీజలకేళిని దేలుచున్న
సమయంబుఁ జూచి వే చని వారివస్త్రంబు
　　లన్నియుఁ గొనిపోయి పొన్న యెక్క
నతివ లంశుకవిహీనాంగలై లజ్జించి
　　యతనుమందిరముల హస్త మిడుచు
వలువ లిమ్మని వేఁడ వనితలారా చేతు
　　లెత్తి మ్రొక్కినఁ జీర లిత్తు ననుచు
కీరవాణులచేత మ్రొక్కించుకొనుట
యెంత వింతని నే విన్నవింతు నార
సురుచిరాకార.... ... 53

సీ. కుసుమాపచయకాంక్ష గోపిక ల్వనవాటి
కేగినజాడల నెఱిఁగి వెంటఁ
బడిపోయి వనములోఁ బడఁతులఁ గనుఁగొని
యింతులార! సుమము లిచట లేవు
ముందట మల్లెలు మొల్లలు గల వని
తప్పుమాటలు కొన్ని చెప్పి పొదలు
చొరఁ దీసి బలిమిచేఁ బరిరంభణము చేసి
యధరబింబామృతం బాని యాని
సురతకేళిని వేర్వేఱఁ జొక్కఁ జేసి
తొర నీ వెంతనేర్పరి వని నుతింతు
సురుచిరాకార... 54

సీ. పాలమ్మఁజనుగొల్లపడఁతులవెనువెంట
నరిగి కాననభూమి నడ్డగించి
బలిమిచే నొకయింతిపాలిండ్లు చెనకుచు
మురియుచు నొకకాంతమోవి నొక్కి
సుందరి నొక్కర్తుఁ జూచి చెక్కిలి మీటి
కామిని నొక్కర్తుఁ గౌఁగిలించి
ముదముతో వారిని మోహపరవశలనుఁ గా
వించి కంతునికేళి వేడ్క లలర
నందఱికి నన్నిరూపులై పొందినట్టి
నీదుచాతుర్యమహిమ వర్ణింప వశమె
సురుచిరాకార... 55

సీ. బృందావనమున నాభీరకాంతలనెల్ల
దినదినంబును బల్మి నొనరఁగూడి
మాపటివేళల నేపార నిండ్లకుఁ
జని పురుషులు లేనిసదనములను
జొచ్చి కన్యలఁ జూచి మచ్చిక నచ్చిక
బుచ్చిక ల్గావించి పొందుగాను
సరసంబు లాడుచుఁ జక్కిలిగింతలు
పెట్టుచు వారలగుట్టు లరసి
పాన్పుమీఁదటఁ గ్రుంగిలఁబడఁగఁ దిగిచి
ప్రథమసురతంబుఁ గావించుప్రౌఢ వౌర
సురుచిరాకార... 56

సీ. నందునిసోదరి సుందరీమణి రాధ
యొకనాఁడు నీసొబ గొనరఁ జూచి
రార కృష్ణా యని గారవంబునఁ బిల్వఁ
జని నీవు ప్రేమ నవ్వనరుహాక్షి
మిసమిస మను మేనిపసఁ జూచి సిబ్బెపు
గబ్బిగుబ్బలసోయగంబుఁ గాంచి
తత్తరంబునను మేనత్తని తలఁచక
చేరి కౌఁగిటిలోనఁ జేర్చి కూర్మి
నతనుకేళిని జేల్చినవితతచరిత
మెంత వింతని సారె వర్ణింతు నహహా
సురుచిరాకార... 57

సీ. రాధావధూటి నిరంతరప్రేమాతి
శయభవదర్పితస్వాంత యగుచు
దధిరిక్తమైనట్టిపృథులకుంభంబున
మంథదండంబుఁ బల్మారు పూని
తఱచఁగ నీవును దత్కుచస్తంభచం
చలలోలదృష్టిచే నలరి ధేను
దుగ్ధదోహనముకై తొడరి యాఁబోతును
బిదుకంగఁ బోవుట విదిత మయ్యె
నౌర విహ్వలచిత్తులై యలరినట్టి
యుభయమోహంబు లెంతనియభినుతింతు
సురుచిరాకార... 58

సీ. యమునాతటంబున సమరంగ నొకరాత్రి
నవ్యమాధుర్యగానంబు సేయ
విని గోపకాంతలు విహ్వలస్వాంతలై
పతులను సుతులను బరగ విడిచి
వచ్చి భవన్ముఖవనజంబుఁ బొడగాంచి
విరహాగ్నితప్తలై వేఁడుకొనినఁ
గరుణించి యాఘోషకామినీజనముల
కన్నిరూపములఁ బ్రియం బొనర్చి
రాచకేళిని దేల్చినప్రాభవంబుఁ
జూచి వర్ణింపఁగాఁ దమ్మిచూలివశమె
సురుచిరాకార... 59

సీ. ముదముతో రుక్మిణి గదిసి వీడె మొసంగఁ
దగ సత్యభామ గంధంబుఁ బూయ
జాంబవతీకన్య చామరంబులు వీవ
మిత్రవింద విపంచి మేళవింప
భద్ర దా శ్రీపాదపద్మంబు లొత్తంగఁ
బరగ సుదంత దర్పణముఁ జూపఁ
గాళింది నవపుష్పమాలిక లొసఁగంగ
లక్షణ శయ్య నలంకరింప
స్త్రీలు కొలువున్న వేళలఁ జిత్తభవుని
బలెను శృంగారరసము నీకలరె నౌర
సురుచిరాకార... 60

సీ. బాణునివీటిలోపల ననిరుద్ధుండు
రుద్ధుఁడై పడియున్న రోష మొదవి
చని వానివాఁకిట నొనరంగఁ గాపున్న
హరుని బాణాహతి నురువడించి
యారక్కసునితోడ నడరి కయ్యముచేసి
చతురంగబలములఁ జదియఁగొట్టి
సాహసంబున ఘనచక్రధారను బాణ
దనుజునిబాహువుల్ దునిమి వైచి
విజయశంఖంబుఁ బూరించువేళఁ జూడ
వీరరస మెల్ల నీయందె వెలసె నౌర
సురుచిరాకార... 61

సీ. ధరణిలోఁ నొకవిప్రవరుఁడు కుచేలుండు
నిరుపేద యైయుండి నెమ్మి నొక్క-
నాఁడు భవద్దర్శనముఁ గోరి తనజీర్ణ
పటముకొంగునఁ గొణిదెఁ డటుకు లునిచి
కొనివచ్చి నినుఁ గాంచి యొనర దీవించిన
నేమితెచ్చితి వని ప్రేమతోడ
నరసి యాపృథుకముల్ కరమున నిడుకొని
భక్షణం బొనరింపఁ దక్షణమున
వితతసామ్రాజ్యవిభవసంగతునిఁ జేసి
నట్టికరుణారసంబు నీ కమరె నౌర
సురుచిరాకార... 62

సీ. బలభేది యలుకతోఁ బటుతరమేఘజా
లములను విడిచి శిలాప్రయుక్త
వర్షంబుఁ గురియింప వల్లవజనమును
గోవులు భీతి నాకులత నొంద
వీక్షించి మీరేల వెఱచెద రని వారి
నందఱ నావులమందఁ దోలు
కొనుచు రమ్మని పోయి గోవర్ధనాచలం
బిరవుగా నొకకేల నెత్తిపట్టి
సర్వజీవుల నెల్ల రక్షణము చేసి
నట్టియద్భుతరసము నీ కలరె నౌర
సురుచిరాకార... 63

సీ. రుక్మిణికొఱకునై రూఢిగా భీష్మక
నగరంబుఁ జొచ్చి యాఖగకులేంద్రుఁ
డమరనాథుని గెల్చి యమృతంబుఁ గైకొన్న
కరణి చైద్యాదుల నురువడించి
పుష్పగంధిని గొనిపోవఁగ రుక్మకుం
డదె పోకు మని వెంటనంటి వాఁడి
నారసంబుల నేయ నవ్వి యాతనిఁ బట్టి
బావ రమ్మని శితభల్లములను
దలయు మూతియు రేవులై తనర గొరిగి
నట్టిహాస్యరసంబు నీ కలదె నార
సురుచిరాకార... 64

సీ. మధురాపురంబు నెమ్మది నేలుచుండంగఁ
జతురంగబలసముచ్చయము తోడ
నడరి జరాసంధుఁ డతికోపఘూర్ణిత
హృదయుఁడై దాడిగాఁ బోదివి నిన్నుఁ
గదనంబునకుఁ బిల్వ మదిలోన నూహించి
నగరంబు వెడలి కాననముఁ జొచ్చి
కొండఁ బ్రాఁకినఁ జూచి ఘోరదావానలం
బిడిన నందుండక కడురయమున
ద్వారకాపుర మిరవుగాఁ జేరి యుండి
నట్టిభయరస మవ్వేళ కలదె నార!
సురుచిరాకార... 65

సీ. ధరణిఁ బౌండ్రకుఁ డనునరపాలకుఁడు భవ
ద్చిహ్నము ల్దాల్చి ప్రసిద్ధముగను
వాసుదేవుండ నేను వసుధలో నాకంటె
విక్రమశాలి యేవీరుఁ డనుచు
దూత నంపిన విని తోడఁబడ వానిపైఁ
జని రోషమున ఘోరసంగరమునఁ
బటుశరవహ్నిచే బలముల సమయించి
కరితురంగములఁ జీకాకుచేసి
యతనితలఁద్రుంచి వైచినయట్టితఱిని
జెలఁగి బీభత్సరసము నీ కలరె నార!
సురుచిరాకార... 66

సీ. కౌరవపాండవుల్ ఘోరయుద్ధముఁ జేయు
తఱి నరసారథిత్వము వహించి
యరదంబుఁ గడపంగ నురవడి భీష్ముండు
విజయునిపై బాణవిసరములను
బొనిపి గర్వము మీఱి సునిశితశరము నీ
యురము నాటించినఁ గెరలి నీవు
ధరణిపైఁ గుప్పించి యురికి చక్రము చేతఁ
బట్టి యామిన్నేటిపట్టిమీఁద
నరుగఁ బార్థుండు మన్నింపు మని మరల్చు
నపుడు రౌద్రరసంబు నీకలరె నార!
సురుచిరాకార... 67

సీ. ధర్మపుత్రుఁడు మహాధ్వరముఁ జేసెడువేడ్కఁ
బూని నానా దేశ భూపతులను
బిలిపించి హితబంధువులను రావించి పే
రోలగం బుండెడువేళ యందుఁ
బటుమదాంధుఁడు శిశుపాలుండు నినుఁ జూచి
పూర్వవైరముఁ దలపోసి కొన్ని
ప్రల్లదంబులు పల్కఁ బ్రతిభాషలాడక
యూరకుండితి వేమికారణంబొ
కాని తెలియదు లోకప్రకాశమైన
శాంతరస ముప్పతిల్లె నీసమ్ముఖమున
సురుచిరాకార... 68

సీ. సతులు శృంగారంబు దితిజులు వీరంబు
భూసురుల్ కరుణ యద్భుతము జనులు
హాస్యంబు రుక్మకుం డలజరాసంధుండు
భయము పౌండ్రకుఁడు బీభత్సరసము
రౌద్రంబు భీష్ముండు రమణీయశాంతంబు
శిశుపాలుఁ డెఱుఁగంగఁ జేయునట్టి
నవరసాలంకారభవదీయనామంబు
పగనైన వగనైన బాంధవమున
నైన భీతినైన యిం పొనరఁ దలఁచు
నరుల కంటనిదందురు దురితచయము
సురుచిరాకార... 69

సీ. న్యాయమార్గముఁ దప్పి నరులను వేధింప
రాజు గాఁ డతఁడు తంజు గాని
పతిభక్తి విడిచి సంపద నొందుజవరాలు
ఆలు గాదది నీచురాలు గాని
తల్లిదండ్రులమాట దాఁటిన సుతుఁడు బా
సుతుఁడు గాఁ డతఁడు కుత్సితుఁడు గాని
అతిథిభాగవతుల నర్చింపలేనిల్లు
యిల్లు గాదది పట్టిపొల్లు గాని
పరమధర్మజ్ఞుఁడే రాజు భక్తిగలది
యాలు సుగుణుండె కొడుకు పూజార్హ మిల్లు
సురుచిరాకార... 70

సీ. కరణంబు కాఁపులు గలహించుచుండినా
యూరుగాదది లత్తుకోరు గాని
అర్థులు వేఁడిన నడియాస వెట్టినా
దాతగాఁ డాతఁడు ప్రేత గాని
ధనమిచ్చుదాతపద్యము చదువఁడ యేని
వంది గాఁ డాతఁడు పంది గాని
సురుచిరసచ్ఛబ్దశుద్ధి లేకుండెనా
సుకవి కాఁ డాతఁడు కుకవి గాని
వైర ముడిగిన దూరిడువాఁడె దాత
చదువు గలవాఁడె భట్టు వాగ్ధురీణు సుకవి
సురుచిరాకార... 71

సీ. వినయంబు గలకాంత విడిచి వర్తించెనా
 విభుఁడు గాఁ డతఁడు రాసభుఁడు గాని
గురుమంత్ర మెదలోన గుప్తంబు సేయఁడే
 నరుఁడు గాఁ డతఁడు వానరుఁడు గాని
ప్రేమతోఁ జన్నిచ్చి పెంచకయుండెనా
 తల్లి గాదది మాఱుతల్లి గాని
ప్రభువు చెప్పినయట్టి పనికి మాఱాడెనా
 భటుఁడు గాఁ డతఁడు దుర్భటుఁడు గాని
గుణము గలవాఁడె పతి మంత్రగోప్త జనుఁడు
పెంచినది మాత పనులు గావింప బంటు
సురుచిరాకార... 72

సీ. ఆమయఘ్నంబైనయౌషధజ్ఞుఁడు గాని
 వెజ్జు గాఁ డాతఁడు జజ్జు గాని
చతురుపాయంబులసరణిఁ దెలియనిమంత్రి
 మంత్రి గాఁ డతఁడు దుర్మంత్రి గాని
విదితనానాశాస్త్రవేది గానిబుధుండు
 బుధుఁడు గాఁ డతఁడు బుద్బుదుఁడు గాని
శమదమానుష్ఠానసమితిఁ దాల్పక యున్న
 దపసి గాఁ డతఁడు కుతపసిగాని
[1]ప్రాజ్ఞుఁడే వెజ్జు సదుపాయపరుఁడె సచివుఁ
డర్థవేదియె సూరి బ్రహ్మజ్ఞుఁడె ముని, సురుచి...

---

1 శాస్త్రివైద్యుండు.

సీ. ప్రియముతో రమ్మని పిలిచిపెట్టినకూడు
  కూడు గా దది పుట్టగూడు గాని
భోగదానములనుఁ బొందరానిధనంబు
  ధనము గా దది వన్నెధనము గాని
సత్యవాక్యము నిల్పఁ జాలనిసరుజిహ్వ
  జిహ్వ గా దది గోధిజిహ్వ గాని
పరుల కుపకారంబు పట్టిసేయని బ్రతుకు
  బ్రతుకు గా దది రోఁతబ్రతుకు గాని
దయగలది భోజ్య మక్కరధనము ధనము
నిలుకడది నాల్క యుపకృతినియతి బ్రతుకు
సురుచిరాకార... 74

సీ. సరసాన్నములఁ దృప్తిసలుపఁజాలని పెండ్లి
  పెండ్లి గా దది చాబపెండ్లి గాని
అరసి తారతమ్యము లెఱుంగని పెద్ద
  పెద్ద కాఁ డాతఁడు గ్రద్ద గాని
వినయమ్ము లేక వేవే లొసంగిన యీవి
  యీవి గా దది మంటిదీవి గాని
బంధువుల్ సమ్మతపడనట్టిశుభము దా
  శుభము గా దది విపన్నిభము గాని
తృప్తిఁ బొందినదే పెండ్లి తీర్పె పెద్ద
తనదువినయమె యీవి బాంధవమె శుభము
సురుచిరాకార... 75

సీ. వల పెంతగల్గిన వారకాంతలమాట
మాట గా దది నీళ్లమూట గాని
కుల మెంతగల్గినఁ గులహీనుతోఁ జెల్మి
చెల్మి గా దది పాముచెల్మి గాని
వెల వెంతకల్గిన నీచులతోఁ బొందు
పొందు గా దది పెట్టుమందు గాని
ధన మెంత గల్గినఁ దా విజాతులసేవ
సేవ గా దది చెడుత్రోవ గాని
మానినిది మాట సుగుణిది మంచితనము
ఘనునితోఁ బొత్తు సత్కులజునిది సేవ
సురుచిరాకార... 76

సీ. పరగ శ్రీవైష్ణవార్పణము సేయనికల్మి
కల్మి గా దది పెద్దకొల్మి గాని
పరమభాగవతసంస్పర్శఁ జెందని నోము
నోము గా దది పెనుగోము గాని
హరిదాసచరణానుసరము గానిజలంబు
జలము గా దదియె కజ్జలము గాని
కమలాక్షుభక్తసంగతిఁ గోరనిత్రిదండి
దండి గాఁ డతఁడు త్రిదండి గాని
వైష్ణవార్పణసిరి భాగవతమె నోము
ముక్తసంగుఁడె యతి తీర్థములె పదములు
సురుచిరాకార... 77

సీ. స్థిరబుద్ధితో నిను జింతసేయనిదినము
దినము గా దది యెదుర్దినము గాని
వితతమౌ నీకథ ల్వినకయుండిన చెవుల్
చెవులు గా వవి కొండగవులు గాని
భవదీయనామము ల్పలుకకుండిననోరు
నోరు గా దది డక్కతీరు గాని
సొంపుగా నీమూర్తి సొబగు గాననికనుల్
కనులు గా వవి నీటిదొనలు గాని
చింతగలదియె తిథి విన్కి జెలగు శ్రుతులు
పఠనగలదియె నోరు చూపరయ కనులు
సురుచిరాకార.... 78

సీ. సతతంబు నీప్రదక్షిణము సేయనికాళ్లు
కాళ్లు గా వవి మరగాళ్లు గాని
అనయము నీపదార్చనము సేయనికరము
కరము గా దది దర్వీకరము గాని
భవదలంకృతసుమఘ్రాణతం జెందనిముక్కు
ముక్కు గా దది పందిముక్కు గాని
చేరి యుష్మత్కథల్ చింతసేయనిబుద్ధి
బుద్ధి గా దది పాపవృద్ధి గాని
వలగొనిన యంఘ్రులును పూజగలది చేతు
లలరువాసనగొను నాస మతిశమము తి
సురుచిరాకార... 79

సీ. మంత్రప్రభూత్సాహ మహితశక్తిత్రయం
బును రజస్సత్త్వతమోగుణంబు
లును దానధర్మపరోపకారంబులు
పరభవిష్యద్భూత వర్తమాన
ములు లయస్థితి జన్మములు శైత్యమాంద్యసౌ
రభ్యాది లక్షణత్రయము లెఱిఁగి
సరసవేదపురాణ శాస్త్రేతిహాసాది
విద్యాచతుష్టయ విభవ మరసి
నడచుకొను మానవేశుండు పుడమిలోనఁ
బ్రణుతిఁ గాంచును దా సభాపతి యనంగ
సురుచిరాకార.... 80

సీ. ఘనమనోవాక్కాయకర్మంబులను ధర్మ
కామార్థమోక్షము ల్పేర్మి నెఱిఁగి
రథగజాశ్వపదాతిరమణీయచతురంగ
బలసమేతుఁ డగుచు బ్రహ్మచారి
భిక్షువానప్రస్థపితృమాతృబంధుగృ
హస్థులఁ గరుణచే నరసికొనుచుఁ
దగ సామఋగ్యజురథర్వణవేత్తలౌ
భూసురోత్తములను బూజచేసి
వెలయు నరపాలచంద్రుఁ డీయిలను మిగులఁ
బ్రణుతి కెక్కును దా సభాపతి యనంగ
సురుచిరాకార... 81

సీ. ఆరయఁ బ్రభాతమధ్యాహ్నసాయంకాల
ములను సంధ్యాదికములను దీర్చి
ఘనతరాహవనీయగార్హపత్యసుదక్షి
ణాగ్ని హోత్రులకు హవ్యము లొసంగి
యంశుకాభరణగంధాదిచతుర్విధ
శృంగారములఁ గడు రంగు మీఱి
ధరణిఁ గృతత్రేతద్వాపరకలియుగ
ధర్మప్రవర్తనఁ దనరఁ బ్రజలఁ
గరుణ నేలినరాజశేఖరుఁడై జగతిఁ
బరిఢవిల్లును దా సభాపతి యనంగ
సురుచిరాకార... 82

సీ. భూజలతేజోనభోవాయుపంచక
భూతాత్మకుఁడ వని బుద్ధి నెఱిఁగి
యలరుప్రాణాపానవ్యానాదిప్రాణవా
యువు లున్నతావుల యుక్తిఁ దెలిసి
రూఢి శబ్దస్పర్శరూపరసగంధంబు
లేనింటియందలి మెలుక గలిగి
త్వక్చక్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రాణనిర్మల
పంచేంద్రియంబులఁ బదిలుఁ డగుచు
వెలయు భూపాలముఖ్యుఁ డీవిశ్వమునను
బ్రస్తుతికి నెక్కు దా సభాపతి యనంగ
సురుచిరాకార... 83

సీ. మాఘురఘువంశకుమారసంభవమేఘ
సందేశభారవిసముదయార్థ
మెఱిఁగి భాట్టప్రభాకరతర్కమీమాంస
వేదాంతవైశేషికాదికములు
దెలిసి వ్యాకరణజ్యోతిషకల్పశిక్షాని
రుక్తఛందస్సుల యుక్తికలిగి
యాజనాధ్యాపకాధ్యయనదానప్రతి
గ్రహాయజనాఖ్యషట్కర్మనిరతు
లైనవిప్రుల నరసినమానవేళుఁ
డతులగతి నొప్పుఁ దా సభాపతి యనంగ
సురుచిరాకార... 84

సీ. ఘనహరిశ్చంద్రసగరపురూరవనల
పురుకుత్సకార్తవీర్యులచరిత్ర
మెఱిఁగి పౌరాణికపరిహాసవిద్యాంశ
భటకవిసప్తాంగభరితుఁ డగుచు
ధనధాన్యవస్తువాహానమిత్రసంతాన
బాంధవాద్యష్టసంపదలు గలిగి
నిధితటాకారామనిర్జరాలయకృతి
భూసురస్థాపనపుత్త్రు లనెడు
సప్తసంతానములను బ్రశస్తుఁడైన
ప్రభువునకుఁ జెల్లుఁ దా సభాపతి యనంగ
సురుచిరాకార... 85

సీ. భోజనవస్త్రతాంబూలగంధప్రియ
కామినీసంగీతకనకభూష
ణాదుల మృదుశయ్య లనఁ దగునష్టభో
గము లనుభవింపుచుఁ గటుకషాయ
తిక్తామ్లమధురవార్ధిజముఖ్యషడ్రస
ముల నెఱుఁగుచు భక్ష్యభోజ్యలేహ్య
పానీయచోష్యసుపంచవిధాహార
ముల నతిథులఁ దృప్తి బొందఁజేసి
చెలఁగి విహరించునునుజుఁడే తిలితలమునఁ
బ్రతిభఁ గాంచును దా సభాపతి యనంగ
సురుచిరాకార... 86

సీ. వీర బీభత్సశృంగారకరుణాద్భుత
శాంతాదినవరసస్వాంతుఁ డగుచుఁ
గులరూపయౌవనస్థలధనవిద్యాప్ర
భృత్యష్టమదములఁ బెనఁగుగొనక
నిధిజలపాషాణనిక్షేపకక్షోణి
కాగామిసిద్ధసాధ్యష్టంబు లనెడి
యష్టభోగములతో నైనగ్రహారామ
క్షేత్రముల్ భూసురశ్రేణి కొసఁగు
పురుషసింహుండు వెలయు నీపుడమిలోన
వితతయశుఁ డనఁ దా సభాపతి యనంగ
సురుచిరాకార... 87

సీ. శాల్మలిప్లక్షకుశక్రౌంచపుష్కర
శాకజంబూద్వీపసరణి విజయ
శాసనంబులు నిల్పి చంద్రసూర్యాంగార
కాదిగ్రహాబలవిహారుc డగుచు
సంస్కృతమగధపైశాచికప్రాకృతా
పభ్రంశకాదష్టభాష లెఱిcగి
శబ్దవిరోధదుస్సంధిపునరుక్తిఛం
దోభంగముఖదశదోషరహితు
లైనకవిరాజులను బ్రీతి నరసికొనినc
బ్రాజ్ఞుc డై యొప్పుc డా సభాపతి యనంగ
సురుచిరాకార... 88

సీ. అంగలాటదశార్ణకాంగకాంభోజకే
కయఘూర్జరకిరాతగౌళసాల్వ
బాహ్లికకౌల్మలబార్బరనేపాళ
పాంచాలమలయాళపాండ్యమత్స్య
సౌరాష్ట్రకోసలసౌవీరటెంకణ
కొంకణగాంధారకురుయుగంధ
రాంధ్రకళింగమహారాష్ట్రమాళవ
ప్రముఖచప్పన్నదేశములభాష
లెఱిcగి ధర్మప్రవర్తనc దిరుగురాజు
భాసిలుచు నుండుc బో సభాపతి యనంగ
సురుచిరాకార... 89

సీ. కేశవ మాధవ కృష్ణ హృషీకేశ
వామ నాచ్యుత హరి వాసుదేవ
దామోద రానిరుద్ధ జనార్దన నృసింహ
ప్రద్యుమ్న గోవింద పద్మనాభ
నారాయణోపేంద్ర ధీర మధుసూదన
శ్రీధ రాధోక్షజ శ్రీశ విష్ణు
సత్పుండరీకాక్ష సంకర్షణ త్రివి
క్రమ యనునామముల్ క్రమముతోడ
నేనరుండైనఁ బఠియింప నిహపరముల
సౌఖ్య మొసఁగుదు వఁట యెంతసదయమతివి
సురుచిరాకార... 90

సీ. ధరలోన నేజాతినరుఁడైన శంఖచ
క్రాంకితుఁడై భక్తి సలరెనేని
చిత్రోర్ధ్వపుండ్రంబుఁ జెన్నుమీఱ ధరించి
దాసనామంబునఁ దనరెనేని
మదిని అష్టాక్షరీమంత్రజపం బొన
రించి వనమాల వహించునేని
సద్గురుకృపచేతఁ బరమార్థవిభవంబుఁ
దెలిసి పరతంత్రుఁడై నిలిచెనేని
యతనికలుషము లెల్లను హతముచేసి
పరమపద మిత్తు వఁట యెంత సరసమతివి
సురుచిరాకార.... 91

సీ. ప్రహ్లాద నారద బలి భీష్మ రుక్మాంగ
దార్జున పుండరీ కాంబరీష
సనకసనందన శౌనక వ్యాస ప
రాశర ఋషిప బాదరాయణ గుహ
విదుర విభీషణ వినతాతనూభవ
గజరాజ వాల్మీకి భుజగనాథ
పవనతనూజ యుద్ధవ వసిష్ఠాదిభా
గవతోత్తములు నీదుకరుణఁ బడసి
తావకీయాంఘ్రి సేవలఁ దగిలి జన్మ
రహితులై కాంచి రఁట భవన్మహితపదవి
సురుచిరాకార... 92

సీ. హలకులిశాంకుశ జలజశంఖరథాంగ
కల్పకరేఖాప్రకాశితములు
అభినవవికసనహల్లకదళనిభ
పరిపూర్ణశోణభాభాసురములు
హరజటాజూటనృత్యత్తరంగోజ్జ్వల
గంగానదీజన్మకారణములు
అఖిలమౌనీంద్రహృదంతర రంగస్థ
లస్ఫురన్నాట్యవిలాసములును
భద్రకరములు భవదీయపదయుగములు
నామనోవీథి నిలుపవే నలిననాభ
సురుచిరాకార... 93

సీ. సకలయోనులయందు జన్మించి జన్మించి
దినమును బొట్టకై తిరిగి తిరిగి
యున్మత్తవృత్తిచే నుప్పొంగి యుప్పొంగి
పంచేంద్రియవ్యాప్తిఁ బరగి పరగి
కలుషజాలంబులు గావించి కావించి
మొగిని సంసారాబ్ధి మునిఁగి మునిఁగి
తనుజరాభారంబుఁ దాలిచి తాలిచి
నరవిఁ గొన్నాళ్లకుఁ జచ్చి చచ్చి
మరలఁ బుట్టంగలేక నీచరణయుగళ
సేవఁ గోరితి నను దయఁ గావలయును
సురుచిరాకార... 94

సీ. మర్యాదరహితుఁడ మదనపరవశుండ
వంచనాపరుఁడను గొంచెగాఁడఁ
గఠినహృదయుఁడ దుష్కర్ముఁడ నీచుండ
గురుపాతకుఁడ గృతఘ్నుఁడను దురభి
మానిని లోభిని మత్సరయుతుఁడను
దుర్గుణుండను గురుద్రోహి నైన
నావంటియజ్ఞాను నేవిధంబున నీదు
దయకుఁ బాత్రునిగాఁగఁ దలఁచకున్నఁ
బతితపావనబిరుదు నీపట్ల నీకు
నిలువఁబోవదు సుమ్ము భూతలమునందు
సురుచిరాకార... 95

సీ. పుత్త్రమిత్త్రకళత్త్రపూరితసంసార
 జలధికి నావ మీచరణసేవ
బహుజన్మసంచితపటుఘోరపాతక
 సముదయాభావ మీచరణసేవ
బధిరాంధశాబకపశుపక్షిసుజ్ఞాన
 జననప్రభావ మీచరణసేవ
శాశ్వతమహనీయసాయుజ్యపదవికిఁ
 జక్కనిత్రోవ మీచరణసేవ
యనుచు వేదాంతసిద్ధ మై యలరుచుండుఁ
గాన భవదంఘ్రిసేవయ కలుగఁజేయు
సురుచిరాకార... 96

సీ. కఠినతరాజ్ఞానఘనతిమిరార్యమ
 కిరణముల్ మీనామకీర్తనములు
చటులదురింద్రియసర్పసముచ్చయ
 కేకులు మీనామకీర్తనములు
కలుషౌఘదుర్గమకాననదావాగ్ని
 కీలలు మీనామకీర్తనములు
మహితారిషడ్వర్గమదగజసంచయ
 కేసరుల్ మీనామకీర్తనములు
గాన మామకహృదయరంగస్థలమున
నర్తనక్రీడ నల్పు మనాథనాథ
సురుచిరాకార... 97

సీ. జపహోమసంధ్యాదిసత్క్రియల్ జేసిన
    నుపవాసములఁ గార్శ్య మొందియున్నఁ
బుణ్యస్థలంబులు పోయి సేవించిన
    మానక దానముల్ పోయి సేయఁ
గాశీప్రయాగగంగానదీస్థలముల
    సకలధర్మంబులు సలుపు చున్న
సారె ధనుఃకోటి స్నానంబు చేసిన
    భక్తి నీయెడ లేక ముక్తి లేదు
కాన నీపదపంకజధ్యానపరుని
గా నొనర్పుము కరుణించి కమలనాభ
సురుచిరాకార... ౧౮

సీ. అల యజామీళునికలుషంబు లెడలించి
    యెలమితో సాయుజ్య మీయ లేదె?
అపకార మొనరించినట్టి కాకాసురుఁ
    గృపతోడఁ జూచి రక్షింపలేదె?
పగవానితమ్ముని మృగధరార్కస్థాయి
    గా లంకఁ బట్టంబు గట్టలేదె?
సభలోన నపరాధశతము పల్కినయట్టి
    శిశుపాలు నాత్మలోఁ జొనుపలేదె
నీదయారస మెరుఁగ వర్ణింపఁ గలరె
నన్ను గరుణింపు మిదె నీకు విన్నపంబు
సురుచిరాకార... ౧౯

సీ. జపహోమసత్క్రియల్ సలుపంగ నోప నే
 నుపవాసములఁ గృశ్శి యుండ నోప
పుణ్యస్థలంబులు పోయి చూడఁగ నోప
 స్నానసంధ్యావిధుల్ పూన నోప
కాశి గంగాప్రయాగములకుఁ బో నోప
 సకలధర్మంబులు జరుప నోప
అఖిలవ్రతంబుల నాచరింపఁగ నోప
 నిరతాన్నదానంబు నెఱప నోపఁ
గనుక నీదాసదాస్యంబుఁ గలుగఁజేసి
నీదునామంబు జిహ్వను బాదుకొలుపు
సురుచిరాకార... 100

సీ. నాలుక కేశవనామము నొడువుము
 చిత్తమా హరిమీఁదఁ జింత నిలుపు
పాణియుగంబ శ్రీపతిపూజ సేయుము
 కర్ణద్వయమ విష్ణుకథలు వినుము
పదయుగ శ్రీధరభవనంబు వలగొను
 నయనయుగ్మమ యదునాథుఁ జూడు
నాసాపుటను జగన్నాయకశ్రీపాద
 తులసి నాఘ్రాణించు మలర ననుచు
నవయవంబుల మనవిగా నడుగుకొంటి
విన్నపము లెంత చేసియు వేఁడుకొంటి
సురుచిరాకార... 101

సీ. శ్రీరాజగోపాలశేఖరవరమహో
న్నతగోపురంబు ఉన్నవపురంబు
సర్వంసహాచక్రసంచరద్భారతీ
నాట్యరంగంబు ఉన్నవపురంబు
కామితాఖిలవస్తుకల్పనాదురవిరాభి
నవగోపురంబు ఉన్నవపురంబు
సలలితనిర్మలసలిలధారాపూర
నలినాకరంబు ఉన్నవపురంబు
ఘననిధిశ్రీకరంబు ఉన్నవపురంబు
సరసఖస్థావరంబు ఉన్నవపురంబు
సురుచిరాకార ఉన్నవపురవిహార
రాజగోపాల రాధామనోజఖేల. 102

క. శ్రీరమణీకుచకుంభిత
టీరవ్యకురంగమదపటీరసుగంధ
వ్యారోపితవక్షస్థల
గోపతిపరిపాలరాజగోపాలహరీ!

రాజగోపాలశతకము
సంపూర్ణము.

# పీఠిక.

ఈ మానసబోధశతకమును తాడేపల్లి పానకాల రాయఁడను కవి రచించెను. కవి కాలము కులము గోత్రాదికము తెలియుటకుఁ దగిన యాధారము లీశతకమునందుఁ గనఁబడవు. చిత్తబోధ శతకమునఁ గల విప్రుఁడనను విశేషమువలనఁ గవి బ్రాహ్మణుఁ డని నిశ్చయింప వీలుచిక్కినది. పానకాలు కవి పై రెండుశతకములే గాక పార్థసారథిశతకము రామ శతకము లక్ష్మీదేవిశతకము నృసింహస్వామిశతకము రుక్మిణీపతిశతకము నేత్రదర్పణమను వైద్యశాస్త్రము రచించెను. నేత్రదర్పణములోనిదగు

“సీ. శ్రీవత్సగోత్రుఁ డంచితపటుశాస్త్ర సం
ఖ్యావనీ దేవకులాగ్రగణ్యుఁ
డగు తాడెపల్లి...
పానకాల్రాయుఁ డనువాఁడ...”

అను పద్యమువలన నీకవి శ్రీవత్సగోత్రుఁడనియు నాలువేలనియోగియనియుఁ దెలియును. నేత్రదర్పణములోని

“సీ. గీ. నీటుగా నెన్నఁదగుఁ గొండవీటిసీమ...

వ. "అట్టిసీమాప్రదేశంబునను దగ్భాగంబున...కృష్ణా
తీరంబున...

కం. పదపడి ముదమలరు తాడెపల్లిధరిత్రిన్."

అను పద్యములవలన తాడేపల్లి పానకాలుకవి బెజవాడకుఁ జెంతగల తాడేపల్లినివాసి. పానకాలుకవి మానసబోధశతకము వ్రాసి హరికి సమర్పించెను. కానుల పురుషోత్తముఁడు తానొక మానసబోధశతకము రచించెను. అది ప్రకృత మనుపలభ్యమగుటవలన నీకవి దానిని దొంగలించి మార్చికొనియుండునని శతకకవిచరిత్రకారులు వావిఁడిచియున్నారు. పానకాలకవి చౌర్య మొనరించెననుటకుఁ దగినన్ని దృష్టాంతములు సంపాదింపక పురుషోత్తమకవి శతకము కానరానంతన నిటుల నెంచుట ప్రమాదమునఁదగును. నూటయిరువది సంవత్సరములనాఁటి రామదాసుచరిత్రములో నీమానసబోధశతకములోని పద్యము లుదహరింపఁబడుటవలన నీపానకాలుకవి నూటయేబది సంవత్సరముల కించుక పైకాలమువాఁడనితోఁచును. ఇతనిగ్రంథములు లక్షణగ్రంథములలో నుదాహరింపఁబడక పోవుటవలన నంతకుఁ బైవాఁడని తెలుప వీలులేదు.

మానసబోధశతకము కేవలభగవచ్చింతనముతో భక్తిరసప్రతిపాదకముగ నున్నది. ఈశతకము మానసరాజయోగ సంధాయకమని కవి చెప్పినమాట సత్యము. శ్రీమహాత్ముని లీలావతారముల నభివర్ణించుచు మనమునందుఁ జొన్పుటయే వైహికములను దరించువిధమని కవిమృదుమధుర కవితాస్నిగ్ధమగు సుకుమారవచనములతో నుడివి పామరజనుల భగవచ్చింతనమునకుఁ బురికొల్పుచున్నాఁడు. ఇందలిపద్యము లైహికబంధములు నిస్సారములనియుఁ గళేబరము మలమూత్రస్విన్నము గావున దానిపై మమకారము బెట్టుకొనరాదనియు జన్మబంధదూరముగు పరమాత్ముని సన్నిధిజేరుటకుఁ బ్రయత్నించుమనియు బోధించుచున్నవి. ప్రజాసామాన్యమునం దీశతకము మిగుల వ్యాప్తినొందియుంటయే దీని యుత్కృష్టత కొక దృష్టాంతము.

చిత్తబోధశతక మనునది యొకటి యీకవిపేరుతోఁ గానవచ్చుచున్నది. దానిశైలియు ధారయు విషయ సమీకరణము మానసబోధశతకమునకు మిగుల చేరువలో నున్నది. ఈశతకనిర్మాతయగు

పానకాలురాయఁడే బాల్యావస్థలో చిత్తబోధశతక
ము వ్రాసి తృప్తికరముగ నుండమిచేఁ బ్రౌఢవయ
స్సులో మానసబోధశతకము వ్రాసెనేమో యని
తోఁచుచున్నది. కవి వృత్తము దెలుపుపద్యము ఇం
చుకమార్పుతో రెండుపాత్రములలో నొకేవిధము
గా నుంటయుఁగూడ శతకద్వయ మేకకర్తృక మన
సాహసము కలిగించుచున్నది.

నందిగామ. }
1-1-25 }

ఇట్లు భాషాసేవకులు,
శేషాద్రిరమణకవులు.

శ్రీ ర స్తు.

తాడేపల్లి పానకాలరాయ కవికృత

# మానసబోధశతకము.

---

ఉ. శ్రీరమణీమణీహృదయసేవితముల్ నవఫుల్లపల్లవా
కరశ్రీరమణీయసుందరవిశేషవిలాసము లబ్జసంభవా
ద్యాదారకకిరీటరత్నలలితద్యుతిపూర్ణములౌ గాప
గా, సారతరంబులంచు మనసా హరిపాదము
లాశ్రయింపుమా. 1

ఉ. దంశిగఁ బట్టుజాతిని యథావిధి సంగనగా నొ
సర్చెను, ద్దండతఁ గొండచిల్వను ముదంబునఁ
జేసెను దివ్యదేహిఁగాఁ, బండితులైనవారి నెడఁ
బాయక బ్రష్టాపదంబుఁ జేర్చె నీ, చండితనంబు
మాని మనసా హరిపాదము లాశ్రయింపుమా. 2

చ. సనకసనందనాదిమునిసత్తము లుత్తమభక్తియుక్తి
సా, ధనమున నంబుజాక్షునిపదంబుల సేవ యొ
నర్చి ధన్యులై, మనుట యెఱింగి యింకఁ గొఱ
మాలినవారల వేఁడనేల నీ, వనవరతానురక్తి
మనసా హరి... 3

ఉ. పారము లేనిసంసరణసాగర మీఁదఁగ లేకఁ జాల వే, సారుచుఁ గర్మబంధములఁ జచ్చుచుఁ బుట్టుచు సారెసారెకున్, దారుణకాలకింకరుల దండనకోరువలేవుగాన వి, స్తారసుఖంబు గల్గు మనసా హరి... 4

చ. పరిపరికర్మబంధములఁ బాయక పుట్టుచుగిట్టుచున్ మహా, దురితకళంకపంకమునఁ దూఁగుచు సంసర ణానుబంధ దు, స్తరజలధిన్ మునింగి జడతన్ బరతత్త్వముగానలేక వా, సరములు బుచ్చుకింక మనసా హరి... 5

చ. తను వతిచంచలంబు ధనధాన్యములా సట యౌ ధనం బహో, కనుఁగొనుచుండ నేగ చనుఁ గా వున భ్రాంతినిఁ బొంది దుష్టస, ర్తనమున సంచరిం పకు వృథా కని కానిపనులుంగు జొచ్చె ద, చ్చ న వీఁక నెల్ల మాని మనసా హరి... 6

చ. అతిమలినంబు లైనవిషయంబులఁ జిక్కి సదాని జాత్మసం, గతి పరిపంథిబంధురవికారములం గడు స్రుక్కి సర్వకా, లితములు దక్కి చక్కనగుమే లుపదంబుఁ దలంపలేక నీ,చతఁ బడ నేల నీవు మ నసా హరి... 7

చ. మలినపుఁగొంప రోగముల మ్రగ్గెడుసేవపుగంప
జంతుసం, చలనముఁ బొందుడుంప భవసాగర
మీఁదఁగనీనికంప యె, మ్ములు పలలంబు తోలు
నరముల్ మలమొప్పఁదలంప మేను ని, శ్చలమ
ని నమ్మఁబోకు మనసా హరి... 8

చ. అనుఁగులు నాలుబిడ్డలును నన్నలుఁ దమ్ములు నా
ద్రియైనవా, రను వగువేళ వెంటఁ బడి యంత
మునం దొకరైనఁ దోడుగా, వెనుకొని రారు
వారికయి వెఱ్ఱిగఁ బం డ్లిగిలింప నేల నీ, యను
చితవృత్తి మాని మనసా హరి... 9

చ. పెనిచినవాని నమ్మి వెనువెంటనె దిర్గుపాటేలు
వానిచే, తన మృతిఁబొందునట్లు సుమి తప్పక కా
లము నిత్యమంచు నీ, వనిశము నమ్మి యుంటి
వకటా యిఁక నేమనుకొందు నింక నీ, వనుపమ
వృత్తి గల్గి మనసా హరి... 10

చ. ఋతుమతి నాతి యంటు చెడ నెగ్గగుతద్రుధి
రంబు శుక్లసం, గతిఁ గని దేహ మయ్యె నది గ
న్గొన దుర్మలమూత్రమాంసశో, ణితక్రిమిజాలసం
కుల మనిత్య మసౌఖ్యము గానఁ గాయమే, సత
మని నమ్మ కీవు మనసా హరి... 11

చ. తరువులు కొమ్మలున్ విరులుఁ దద్దయుఁ బూచి

యడంగునట్లుగా, సిరు లిల వచ్చుచుం జనుచుఁ
జిక్కులు వెట్టెడి నట్టిదానికే, పరులను వేఁడు
చుం దిరిగి ప్రాయము రిత్తయొనర్చి వెన్క వా,
చఱచిన లేదు ముక్తి మనసా హరి... 12

చ. పరుసము సోఁకఁగా నినుము భాసురకాంచనమై
నభంగి శ్రీ, హరిపదసేవచే భవభయంబు లడంగి
వినిష్కలంక మౌ, పరమపదంబు గల్గు నని
పాయక కొల్చి తరించి రార్యు లౌ, సరణిని భ
క్తి గల్గి మనసా హరి... 13

ఉ. పెట్టనికోట ఘోరభవభీరులకున్ బరమార్థదేహి
కిం, గట్టనియిల్లు పూర్వకృతకర్మలతల్ దెగఁగోసి
వేయఁ జే, పట్టనిమేలివాలునొకపట్టుదలంపఁగ
మోక్షసంపదల్, అట్టి కొనంగవచ్చు మనసా
హరి... 14

చ. అమితజపోపవాసనిగమాగమసంస్తుతికంటె నిత్య
సం, యమనియమాదియోగవిహితాచరణంబు
లకంటె సాధుసం, గమముఖదానధర్మములకంటె
మహోత్తమసౌఖ్యభాగధే, యము లనుచుం
దలంచి మనసా హరి... 15

చ. విరివిగ రేవెలుంగుదొరవెన్నెలల న్నెల వచ్చు
చుం జనున్, గరులుహరుల్ సిరుల్ విరులు కాని

నులుక నిజదేహగేహముల్, స్థిరములుగావు
వానిభ్రమఁ జెంది తుదిం జెడిపోవ కిప్పుడే, యజ
మర లేక నీవు మనసా హరి... 16

చ. పురమిని నీరుబుగ్గ చెడిపోయెడి నంచు జడుండు
లోహపుం, గడియము వేయఁబూనుగతిగా నిజ
దేహము నిల్వఁ గోరి యా, గడమునఁ బ్రాణ
రోధమునఁ గాంతు యొనర్పరు యోగులెప్పుడా,
సడి విడనాడి నీవు మనసా హరి... 17

చ. తనుఁ బెనుబాము పట్టుకొనఁ దద్వదనంబుననుం
డి యీఁగలం, గని తిన నేఁగుకప్పగతిఁ గాల
భుజంగము తన్ను మ్రింగఁగా, ఘనవిషయాళిఁ
గోరెదుజగం బిది నిత్యము కాని దంచు నీ, వని
శముఁ గాంచి నేఁడు మనసా హరి... 18

చ. నిరుపమపద్మపత్త్రమున నీరము లంటకనుండుమా
డ్కిఁ గు, మ్మరపురు వొందు నంటనిక్రమంబున
బూడిద గచ్చకాయనుక, దొరయనిరీతి నాత్మ
విదు దుర్భవబంధము లంట వంద్రు నీ,వరసినితాం
తభక్తి మనసా హరి... 19

ఉ. ఎక్కడియర్థచింతనము లెక్కడిసంగ్రహణైకసా
ధనం, బెక్కడిరక్షణక్షమత లెక్కడిహమ్ము ఘ
తాభిమానముల్, కక్కస మింత యేల యె

కకార్యము దెల్పెద నిత్యసౌఖ్యముం, జక్కఁగ ణెంపు నీవు మనసా హరి... 20

చ. మనుజుఁ డపథ్యవస్తువుల మానక కొన్న నజీర్ణబాధ సం, జననమునొందునంచు మది సంశయమొందెడుఁగాని దుర్భవం, బనియెడు పెద్దరోగమున కాత్మ దలంకఁడ హా విచిత్ర మా,యను వుఁ దలంచి నీవు మనసా హరి... 21

చ. విటులవృథాభిలాషలను వేడుక దెల్పుచుఁ జిత్తమర్థసం, ఘటనమునందుఁ జేర్చు గణికానతిరీతిని లౌకికక్రియా, పటిమను సర్వకార్యములపారము దంబున నిర్వహింపుచుం, జటులతరాత్మబోధ మనసా హరి... 22

చ. సకలమలవేదశాస్త్రము లసంఖ్యలు నేర్చి తదంతరార్థస, త్పద మెఱుఁగంగలేని యెడఁ బ్రాణము వాసి పునశ్శరీరివై, యుదయమునొంది యాచదువులొప్పఁగ నీకుఁ బఠింపఁ గష్టమౌ, నది యిదియంచు నేఁడు మనసా హరి... 23

చ. ఇలఁ గలప్రాణికోటులకు నెక్కుడు మానవులందు విప్రుల, త్యలఘులు వారికంటె నిగమార్థవిదుల్ ఘను లట్టివారిలో, జలరుహనాభుపాదజలజార్చకు లుత్తము లండ్రు గాన ని, శ్చలమున భక్తిగల్గి మనసా హరి... 24

చ. తొలుతను మాతృగర్భమునఁ దోఁచినతత్త్వవి
చారబుద్ధినే, యలయక చేసి యెల్లవిషయంబుల
రోసి నిజాత్మశత్రులం, దొలఁగఁగఁ ద్రోసి దుర్భవ
ము తూలఁగ మోక్షపదంబుజేరి యింపలర సు
ఖించెదీవు మనసా హరి... 25

చ. నిలయము కాలఁగా జడుఁడు నీటికినై యిలు
ద్రవ్వినట్లు నీ, విల నవసానవేళఁ బరమేశ్వరుఁ
గొల్చితరింతు నంచు నాసలఁబడ నేల నేఁడె హరి
సర్వశరణ్య రమేశ పాహి మాం, జలజదళాక్ష
యంచు మనసా హరి... 26

ఉ. అద్దమున న్మనుష్యుఁడు నిజాస్యముఁ దాఁ గనుఁ
గొన్నమాడ్కి లో,నిద్దపుదృష్టిఁ జూడఁగ విని
ర్మలబ్రహ్మము గానవచ్చు దా, నెద్దియు బొంద
కుండు జగమెల్లను తా నయి వెల్గుచుండునీ,
వద్దరిఁ గాంచఁ గల్గు మనసా హరి... 27

చ. ఇటు నటు పాలుద్రావి పరువెత్తుటకంటెను ని
ల్చి నీరు గ్రోలుట కడు మేలు మే లనెడులోక
హితోక్తిగణించి చాల మి, క్కుటమగుకర్మబం
ధముల గాసిల కచ్యుతుఁ జేరు మంటి వే, నట
బడకింకనైన మనసా హరి... 28

ఉ. ఏనుఁగు నెక్కి దొడ్డి జొర నేల తలంచితివే జ

గత్రయా, నూనపదక్రమోద్యత మహోజ్జ్వల
విక్రమకేళికామసం, థాను జగద్విథాను ఫణి
తల్పశయానునిఁ గొల్చి యన్యవాం, ఛాసుభవం
బిఁకేల మనసా హరి... 29

చ. సకలచరాచరావనవిచారుని దివ్యపదాబ్జసేవచేఁ
బ్రకటితమోక్షసంపదలు బొటిలు టాత్మ నెఱింగి
నీదుబూా, టకములు బుగ్గిగాను అకటా వికటం
పుళిఖండివృత్తిరో, యక నెలకొంటి వేల మనసా
హరి... 30

చ. గుఱుతుగ నేటి యొద్దు తెగి కూలెడువృత్తువు
భంగి దేహ మిా, ధరణినిఁ గూలు నేడనో య
థావిధి నేఁడొనరించఁజూచె దీ,వరయక చన్న వా
రినిర్భ్రువంబుగఁ జూడఁగ లేవో కాలని, స్మరణము
సేయనేల మనసా హరి... 31

ఉ. ఇచ్చె ధ్రువంబుగా ధ్రువున కెన్న మహోన్న
తలోకపాలనం, బిచ్చె విభీషణాదుల కహీనసుఖా
స్పదరాజ్యభోగ మం, దిచ్చె పరార్థముఁ శబరి
కిచ్చెఁ గుచేలున కిష్టసంపదల్,సచ్చరితుం డతండు
మనసా హరి... 32

చ. పరసతిఁ గోరి కీచకుఁడు ప్రాణముఁ బాసె పరా
స్న ఖాదిమై,దురమునఁగార్తవీర్యుఁ డతిదుర్బలుఁ

డై పడె నన్యవస్తు వ్యావరమునఁ గోరి మున్ను
శతధన్వుఁడు కూలెనటందు కార్య్య లా, సరణినిఁ
గోరఁబోక మనసా హరి... ౩౩

చ. పలువ లొసంగి వాయకుఁడు వాసిగ లేప మొ
సంగి కుబ్జ దా, నలరు లొసంగి మాలికుఁడునన్న
మొసంగి ధరాసురాంగనల్, ఫలము లొసంగి
యాశబరి పాయనిసద్గతిఁ గాంచి రట్లు పొం, పల
రఁగ సేవఁ జేసి మనసా హరి... ౩౪

ఉ. కన్నులు లేనివాఁ డడవిఁ గాడ్పడి పంగునిఁ ద్రో
పఁ జూపఁగై, కొన్న తెలుంగునట్ల జడతఁ గోరి
పరేతరు లైనవారి నీ, వెన్నిక చేసి కొల్వ ఫలమే
మిఁక మాటలు వేయు నేల త, త్సన్నిధిఁ జేరవ
చ్చు మనసా హరి... ౩౫

చ. పతిని నహల్య పాసి సురపాలునిఁ బొంది దురం
తపాపసం, గతినొకరాయి యయ్యె వ్రజకాంత
లుకాంతులఁ బాసి భ్రాంతలై, సతతము శౌరితో
రతులు సల్పి మనోరథసిద్ధిఁ గాంచి రా, చతురతఁ
గాంచి నీవు మనసా హరి... ౩౬

ఉ. కన్నపుదొంగ వాక్కు మది కాయము లేకము
జేసి యర్థసం, పన్నతఁ గాంచు నవ్విధము బల్విడి
నారసి పొంచియుంచినో, ఖ్యోన్నత మహాపదార్థము

ను నొప్పుగ జేకొనవచ్చు మృత్యు వా, సన్నము
గాకముస్నె మనసా హరి... 37

చ. వృకదనుజుండు శంకరుని వేదనఁ బెట్టఁగ వేగ
వచ్చి యా, వికలత మాన్చి ప్రోచె సురవిద్విషు
లౌమధుకైటభాదు లో, ర్వక యలయింప బ్రహ్మ
ను సురతతుఁ జేసినదేవు గొల్వఁ డోఁ, చక
చెడనేల నీవు మనసా హరి... 38

చ. తననిజనాథుని న్వదలి తప్పక దర్పకుబారి గొత్తై
యె, కనుఁగొని జారులం గలసి కామిని దుష్కృ
శమైనభంగినిన్, వనరుహనాభుని న్వదలి వారక
యన్యులఁ గోరుచున్ దురా,శను బడనేల నీవు
మనసా హరి... 39

చ. కనికని నూతిలోఁ బడెడికష్టునికైవడి ఘోర
దుర్భవం, బునఁ బడి చచ్చుచున్ మఱలఁ బుట్టు
చు నాత్మసుఖోపభోగతన్, మనుకు వపేక్ష చేసి
పలుమాఱును వేదనఁ బొంద నేల యో,య్యన
దరిజేరవచ్చు మనసా హరి... 40

చ. అమరనదిన్ సరస్వతి మహాంబుధి నర్మదఁ గృష్ణ
వేణి గో, తమి యమునన్ సువర్ణముఖి ద్వార
వతిం బదరిన్ గయా ప్రయా,గములను గ్రుంకఁ
గల్గుగతిఁ గాంచును శ్రీహరినామ మొక్కమా,
టమరఁగఁ బల్కెనేని మనసా హరి... 41

ఉ వెన్న కరంబునం గలుగ వెత్తిగ నేతికి నేగినట్లు
లో,నన్నెఱకొన్న వెన్నుని గనంగ నపేక్ష యొకిం
తలేక యా,పన్నత నస్యాలం గొలిచి పందలఁగూ
డక జ్ఞానదృష్టి భా, స్వన్నలినాక్షుఁ గోరి మన
సా హరి... 42

ఉ. బూరుగుమ్రాను గాంచి భ్రమఁబొంది నశించుశు
కంబుమాడ్కి సం,సార మపార మంచుఁ గనఁజా
లక నీచులఁ గోరి కొల్చి నే, నూఱక మోసపో
యి తయారో యని సంతల నొంద నేల వే,సార
క ముం దెఱింగి మనసా హరి... 43

చ. మొదలను గర్భవేదనల మూర్ఛిలుదుఃఖముపుట్టి
భూమిపై, మెదలఁగ బాల్యదుఃఖ మటమీఁద
వయస్సున కామదుఃఖ మ,య్యదనున సంస్మృతిం
బొరలు సంతట మృత్యువుచేత దుఃఖమా, నది
దలపోసి చూచి మనసా హరి... 44

ఉ. ఎందఱు దేవతల్ చనిరొ యెందఱు తాపసులట్టె
భ్రష్టులై, రెందఱు రాజులేగిరొ మఱెందఱు
యోగులు జోగులైరొ గో,విందునిపాదపద్మము
లు వీడనిభక్తి భజింప నేరకా, చందము నొం
దకీవు మనసా హరి... 45

ఉ. గోవు లనేకవర్ణములఁ గ్రుమ్మఱుఁ బా లొకటైన

భంగి నా, నావిధభూషణంబుల ఘనస్థితి గాం
చుకడానిమాడ్కి లో, జ్వాలిలోనఁ జాను
దదాకృతి లోకము లయ్యు నంతరా, త్మావహుఁ
డచ్యుతుండు మనసా హరి... 46

చ. క్షరుఁడవు నక్షరుండవు నసంగివి శ్రీమహిళాను
షంగి వీ, శ్వరుఁడవు సత్తపోనిధివి శాంతుఁడ
వున్ భయదోగ్రకృష్ణకేసరివి భవన్మహత్త్వము
నిజమ్ముగ నెవ్వరికేనిఁ గాంచఁగా, నరుదుగఁ
దోఁచు నంచు మనసా హరి... 47

చ. శ్రుతముగ బుద్ధ్యహంకరణచిత్తములార వినుం
డు మీకు నే, హితముగఁ జెప్పెదన్ మన కధీశుఁ
డు నల్వురకాదిమూల మ, చ్యుతుఁ డతిమాయ
నుం డతనిసొంపుగఁ బట్టెదఁ దోడుగండు మీ,
కతిసుఖ మబ్బు నంచు మనసా హరి... 48

చ. శరమున నొంచినన్ బగవశమ్మునఁ గొట్టినజోలఁ
గట్టినన్, దలుపులఁ గావ బంపినను దప్పక వాఁ
కిటఁ గాపువెట్టినన్, మఱువక ప్రోచువానినిను
మంచిగ వేఁడిన నన్ను బ్రోతువే, సరిసరి యంచుఁ
గూర్మి మనసా హరి... 49

ఉ. భక్తినిఁ గొల్వలేఁడు సదుపాయ మెఱుంగని
వాఁడు సంతతా, సక్తిని నేఁడు వేఁడు నను సారె

కు దూఱుచు వేఁడినాఁ డభి, వ్యక్తుఁ డటం
చు నెంచక యవారిత మాయ నన్నుఁ బ్రోవ సు
వ్యక్తుఁడ వీవ యంచు మనసా హరి... 50

ఉ. నేరము లెన్న నేల కరుణింపుము నే నిను వెం
బండించి వే,సారుచు వేఁడిన నీకు సామి యా
కానాక వేళ్ళనైనసా, కోరికదీఱఁ గన్పడవు కూరిమి
జేయ విఁ కేమిసేతు న, య్యా రఘువర్య
యంచు మనసా హరి... 51

చ. సరసిజసంభవాద్యమరసంఘము లాత్మల నీమహా
త్త్వముల్, దరి గననేర రట్టినినుఁ దప్పకగొల్చి
తరించువార మం,చర యసుధాబ్ధి రేణుగణ ముచ్చ
టఁ గ్రోలవె యేనుఁగీఁగ లా,సరణి నటంచుఁ
నెంచి మనసా హరి.... 52

ఉ. చక్కనివాఁడు సర్వగుణసంపదలుం గలవాఁడు
భక్తిచేఁ, జిక్కెడువాఁడు లోకములచిక్కెడ
లించెడువాఁడు దీనులన్, మిక్కిలిఁ బ్రోచువాఁ
డు కననేర్చినఁ గన్పడువాఁడు గాన నీ, వక్కఱ
పాటుతోడ మనసా హరి... 53

ఉ. వేఁడెద నిన్ను వీడక యె వేదనలన్ గృశియించి
నాఁడ నీ,వాఁడ నెపమ్ము లెన్ని నను వంచనఁ జేసి
తివేని నింక ది,క్కేఁడ దయాపయోధి వని యెన్ని

తి నాదుమొఱాలకించు మె, గ్గాడకు మంచు
మ్రొక్క మనసా హరి... 54

చ. అతులితపర్ణిచర్యల గృహస్థ మనీషలఁగాననాంత
ర్థస్థితమితవృత్తులం బతివిశేషవిధంబుల ముక్తిగల్గు
నే, వితతదయాపయోధి యగువిష్ణునిఁ గోరి భ
జించువారి కా,యతముగఁ గల్గినట్లు మనసా హరి.

ఉ. తమ్ములమీఱుసౌరుకనుదమ్ములు పామునిఁ గేరు
మోముకుం,దమ్ములచాలుఁబోలురదనమ్ములు పద్ద
పుమేను పద్మ రా,గమ్ములడాలు సేలుపదకంజము
లుం గలతమ్మికంటి సౌ,ఖ్యమ్ము లొసంగు నీకు
మనసా హరి... 56

చ. గరళముఁబ్రామి చన్గుడుపు కామిని కిచ్చెను మోక్ష
మాసభాంతరమున నగ్గులాడినఁ బదంపడి వానికి
నైక్య మిచ్చె భీ,కరగతిఁ బట్టి మ్రింగుభుజగంబున
కిచ్చెను మర్త్యరూప మా,చరితము లెన్నఁగల్గు
మనసా హరి... 57

ఉ. హెచ్చుగుగట్టుమోసి యలయింపక ప్రాణులఁ
బ్రోచినాఁడుతా,నిచ్చనుగొల్చుపాండవుల కేర్పడ
రాజ్య మొసంగినాఁడు కా,ర్చిచ్చును బట్టి మ్రింగి
నిజసేవకులకా బ్రతికించినాఁడు నీ వచ్చుపుభక్తి
గల్గి మనసా హరి... 58

ఉ. ఎన్నిక సంపద ల్గలిగి యొగ్గని చూడక గొల్లయిం
డ్లలో, వెన్నయు జున్ను పా ల్పెరుగు వేమఱు
దొంగిలితిన్న చిన్ని నీ, చిన్నెల నెన్న జోద్యమగుం
జెల్వగ నీవిట రాఁగదన్న మా, యన్న యిదేమి
యంచు మనసా హరి... 59

ఉ. నందునిమందయందు వ్రజనందనులందఱుఁగొల్వ
గోపికా, బృందవిపంచికారవము లింపానరింపఁగ
సుందరాకృతిం, జెంది కళింగజాతటము చెంతను
తాండవకేళి సల్పునీ, చందము లెంతు నంచు మ
నసా హరి... 60

చ. ఎఱుఁగవు ముక్తిమార్గ మిది యొక్కఁడికర్మము
దాఁపురించెఁ జే, టెఱుఁగనిబొట్టె తా మగని కిం
పుగ బెండ్లి యొనర్చినట్లు దు, ష్కర మగుకా
మ్యకర్మములఁ గాలము బుచ్చెదవేల బాపురే,
సరసముగాదు నీకు మనసా హరి... 61

చ. పరుసము లాడఁబోకు పరభామలఁ గోరకు దుష్ట
వృత్తిచేఁ, దిరుగకు యాచకావళినిఁ దిట్టకు రచ్చ
లపక్షపాతముల్, నెఱపకు సాధుసంఘముల నింద
లొనర్పకు కామమోహమ, త్సరముల జెంద కీవు
మనసా హరి... 62

చ. పొలుపుగఁ గోటివిద్యలును బొట్టకుఁ బట్టెఁడు

కూటికే కదా, యిలనుజయించి పెంపుగనున్నఁ
టికైనను గాటికే గదా, కలిమి నిజం బటంచుఁ
గడఁగానక నిక్కెడ వాయి రర్థముల్, జలముల
మీఁదివ్రాఁత మనసా హరి... ౬౩

ఉ. కూరిమితోడ నైనఁ దగుకోరిక నైనను ప్రాణభీతి
చేదూఱుచున్నైన వైరమునఁ దూఁగుచు నైనను
భక్తి నైనవేమాఱు హరిం దలంప ననమానను
ఖంబు ఘటిల్లుఁ గాన వేసారక నీవు నేఁడు
మనసా హరి... ౬౪

ఉ. కోఁతుల నేలినాఁడ వని కోవిదు లెన్నఁగ వింటి
నేనహో, కోఁతిగ నుంటి నన్నటుల గొబ్బున
సేవకుఁగా నొనర్చి సం, ప్రీతిగఁ బ్రోవు మంటి నిరు
పేదలఁ బ్రోదిగ సాఁకుటల్లఁబ్ర, ఖ్యాతియ కాదె
యంచు మనసా హరి... ౬5

చ. ఉడుతకుఁ గల్గె ముక్తిపద మూసరవెల్లికి సౌఖ్య
మబ్బె నెక్కుడుగతి పక్షికబ్బె ధరఁ గోమలిరూ
పముఁ జెందెఱాయి మేల్, వడసెను పాయకుండు
భవబాధలఁ బాసె నిషాదుఁ డామహా, జడధిశ
యానునాజ్ఞ మనసా హరి... ౬౬

ఉ. ఇల్లని నూతిలోఁ బడితి యేదరిఁగానక తల్లడిల్లినా,
తల్లివి తండ్రి వీవ యని తప్పక నన్ దరిజేర్చు

మంటిని, వెల్లజగంబు లేలుకొను నేలికవై సనుబ్రో
వకున్న నే,నల్లరిఁ జేతు నంచు మనసా హరి...

ఉ. నీసతి యిచ్చు భాగ్యములు నీసుతుఁ డిచ్చుఁ జిరా
యుసంపదల్,నీసుత జేయు పావనము నీవు జగం
బులఁ బ్రోతువౌ భళీ, నీసరిదైవము ల్గలరె నిన్ను
భజించినవారి కేటి దా,యాస మటంచు నీవుమ
నసా హరి... 68

చ. గరుడునిమూఁపున న్నిలిచి ఖడ్గశరాసనశంఖచక్ర
ముల్, కరముల నుల్లసిల్ల మృదుకాంచనచేలము
కాంతులీన సుం,దరమణిభూషణావళు లుదారకి
రీటముఁ దాల్చి వచ్చి నీ, సరసను నిల్చి ప్రోచు
మనసా హరి... 69

ఉ. డాఁకొని జన్మకర్మపరితాపములం గృశియించి ది
క్కు నీ,వే కరుణింపవే మనుపవే యని వేఁడితి
నన్ను బ్రోవవే, యాఁకటిబాధచేఁ దనయుఁ డన్న
ముఁ దెమ్మనిపోరుచేసినన్, సాఁకదె తల్లియంచు
మనసా హరి... 70

చ. భవదుదరప్రభూతమగుప ద్మభవాండమునం దనే
కజం,తువు లుదయింపఁ జేసి కృపతోడను బ్రోవ
ననేకభంగులన్, భువిజనియించు విశ్వపతిపూర్ణుని
నిత్యుని నిన్నుఁ గూర్చి సం,స్తవ మొనరింతు నం
చు మనసా హరి... 71

ఉ. ఆఁకొని సత్త్వముం దొఱఁగి యట్టిటుఁ గ్రమ్మరలే
నికాలమం, దాఁకొని కుంభికుంభపిశితస్పృహాపీడని
గంధసింధురా, నేకపవైరిమాడ్కిఁ గను నేహ్యాపుసం
సరణానుబద్ధుఁడై, యాఁకమలాక్షుఁ గొలు మనసా
హరి... 72

ఉ. పాక్కిటఁ దమ్మిలో నలువ పుట్టువుగూర్చిన వాఁ
డు ఫాలనం, దెక్కుడుకంటివేల్పు జనియింపఁ
గఁ జేసి యనంతుండు దాల్పఁ బెం, పెక్కిన మెట్టు
దమ్మిఁ జెదలేటివధూటినిఁ గన్నమేటి నీ, యక్క
ఱ లెల్ల దీర్పు మనసా హరి... 73

చ. పలను మృగంబు నోదమున వారణ ముంచ్చిన
నంబుజంబు భూ, తలమునఁ జిక్కిన ట్లనితరస్థితి
నిర్మలభక్తిసూత్రధా, రుల కనువొంద లభ్యుఁ
డగు రూఢిగ నీశ్వరుఁ డంచు నెప్పుడో, జ్జలు
పరికింతు రట్లు మనసా హరి.... 74

చ. సలలితశంఖచక్రజలజాభయహస్తము లొప్పువా
ని ను, జ్జ్వలదురురత్నకీలితసువర్ణకిరీటశిరంబు
వానిఁ గొ, మలతులసీవిభాసురరమాయుతవ
క్షమువాని. గొల్చినం, జలనము లేనిముక్తి మన
సా హరి... 75

చ. హరచతురాస్యషణ్ముఖసహస్రము ఖేభముఖాది

దేవతా, వరులు సమ స్తవేదములు వర్ణన సేయఁ
గ లేరు నిన్న యో, నరుఁడను జ్ఞానహీనుఁడను
నాథుఁడ వెన్నఁగ నాకు శక్యమే, శరధిశయాన
యంచు మనసా హరి... 76

ఉ. పాపము లెల్లఁ దీఱు భవబాధలు గొందులఁదూ
ఱు ఘోరసం, తాపదవాగ్ను లాఱు విపదంబు
ధులింకఁగఁబాఱు మోక్ష ము, ద్దీపితవృత్తిఁదేఱు
మనదీనత మాన్పెడివారు లేరు నీ, యాపదలె
ల్లఁ దీఱు మనసా హరి... 77

చ. తిరుమలలోఁ బ్రభాతవిధిఁ దీర్చి నీలగిరిన్ భు
జించి కే, సరిగిరిఁ జందనం బలఁది చల్లనిపానా
ము మంగళాద్రిలో,గురురుచిఁ ద్రావి రంగపురిఁ
గోమలితోఁ బవళించినట్టియా, సరసుని జేరె
దీవు మనసా హరి... 78

ఉ. శ్రీకరముల్ సుధీజనవశీకరముల్ రిపులోకభేద
న, ర్వీకరముల్ శ్రుతిప్రకరవేద్యలసత్పరతత్త్వ
నిత్యల, క్ష్మీకరముల్ సతీపతి శచీపతి వాక్పతి
యోగ్యభోగ్యభా, గ్యాకరముల్ దలంప మన
సా హరి... 79

చ. తొలిచదువుల్వడింగొనుచుఁ దోయధిఁజొచ్చిన
సోమకాసురున్, బలిమిగ మీనరూపమునఁ బట్టి

వధించి రయంబునన్ శ్రుతుల్, నలువ కొసంగి
లోకముల నర్మిలి బ్రోచిన మత్స్యమూర్తిసాం,
పలరఁగ నిన్నుఁ బ్రోచు మనసా హరి... 80

చ. కులగిరి కవ్వ మంబునిధి కుంభము పాములతేఁ
డు త్రాడుగాఁ, దలపడి దేవదానవులు తత్పర
తన్ మథియింప భార మ, గ్గలమయి క్రుంగు
శైలము సుఖస్థితిఁ దాల్చిన కూర్మమూర్తి ని,
శ్చలముగ నిన్నుఁ బ్రోచు మనసా హరి... 81

ఉ. పుత్తడికంటిరక్కసుఁడు బొత్తిగ నీధరఁ జాఁప
జుట్టిన, ట్లెత్తుక తా రసాతలికి నేఁగఁగ వాని
వరాహరూప మై, కుత్తుకఁ ద్రుంచి భూతలముఁ
గొమ్మునఁ దాల్చినదంష్ట్రి సత్కృపా, యత్తత ని
న్నుఁ బ్రోచు మనసా హరి... 82

ఉ. సర్వమయుండు విష్ణుఁ డని చాఁటిన యాపసిబా
లుఁ గావఁగా, శర్వముఖామరు లొ్వగడ స్తం
భమునన్ బ్రభవించి నిష్ఠురా, ఖర్వనఖాళి దా
నవుని గర్భము జీరిన శ్రీనృసింహుఁడే, సర్వఫ
లంబు లిచ్చు మనసా హరి... 83

చ. బలి బలిమిన్ దివౌకసులఁ బాఱఁగఁదోల జగం
బు లెల్ల రం, జిలుపటువేష మూని బలిఁ జేరి
పదత్రయభూమిదానమున్, వలనుగ వేఁడి తత్

దవి వజ్రి కొసంగినయాత్రివిక్రముం, డలయక
నిన్నుఁ బ్రోచు మనసా హరి... 84

చ. ఇరువదియొక్కకయ్యముల నిట్టులఁ గంటకులైన
రాజులకా, దఱలఁగఁ గూల్చి తద్రుధిరధారల
నేలు లోనర్చి పైతృకా, చరణము సల్పి శాశ్వ
తయశస్కరుఁడౌ భృగురామమూర్తి ని, స్మరసి
కృతార్థుఁ జేయు మనసా హరి... 85

చ. రవికులమందుఁ బుట్టి బలురక్కసి తాటకఁ గొ
ట్టి మానిరా, ట్సవనము చక్కఁబెట్టి గురుసమ్మ
తిఁ గానను ముట్టి వార్ధి దో,ర్జవమునఁ గట్టి రా
వణు ధరం బడఁ గొట్టినరామమూర్తి ని, స్మవి
రళలీల నేలు మనసా హరి... 86

చ. అలవసుదేవరోహిణుల కద్భుతలీల జనించి మిం
చిచే, హలముసలాస్త్రశస్త్రముఖరాయుధముల్
ధరియించి ముష్టికా, దుల వధియించి భూభర
ముఁదీర్చిన శ్రీబలరామమూర్తి తా, సలలిత లీల
నేలు మనసా హరి... 87

చ. ఘనతరబోధలం త్రిపురకాంతలనిష్ఠలు మాన్పి
పార్వతీ, శునకు శతాంగశస్త్రశరతూలధనుః
ప్రముఖోగ్రదివ్యసా, ధనము లొసంగియుఁ ద్రి

పురదైత్యులఁద్రుంచినట్టి యోద్ధమూర్తి నిన్ననవరతం
బుఁ బ్రోచు మనసా హరి... 88

ఉ. మిత్రుల మంచు దేవత లమేయసుఖస్థితి నిల్చి
యుండఁగా, శత్రుల మంచు రాక్షసులు సంగర
భూములయందుఁ జావఁగా, శత్రులు మిత్రులుం
గలరె సర్వసముం డురగేంద్రశాయి తచ్ఛాత్ర
నిఁ జేయు మంచు మనసా హరి... 89

చ. తెలియక పాపకర్మములఁ దెంపునఁ జేసితి మంద
బుద్ధినై, మెలఁగితి కాలుఁ డేమిమిడిమేల మొన
ర్చునో యంచు భీతిచే, నిలిచితి నాకు దిక్క
నుచు నీవె మఱెవ్వరు లేరు బ్రోవవే, జలనిధిశా
యి యంచు మనసా హరి... 90

చ. చిలుకకు రామరామ యని చెప్పినవేశ్య తరించె
ముద్దుచేఁ, దలపడి పుత్త్రు పేరిడుట ధన్యతఁ గాం
చె నజామిళుండు పే, రెలుఁగున బోయ చక్రి
స్మరియింప భవాంబుధి దాఁటె నట్లు నిన్మ్రొలుమ
తఁ గాంచె దీప్త మనసా హరి... 91

ఉ. గాలము మ్రింగినట్టిఝషకంబు తుదిం జెడిపోయి
నట్లు నీ, వేల భ్రమించి సంసరణ హేయసుఖంబు
లఁగోరె దక్కటా, కాలుఁడు పోరఁజొచ్చెఁ

గడకాలము దాఁకొనవచ్చెఁగాన దోషాళి నడం
చి వేగ మనసా హరి... 92

చ. హరి భజియింతు నే నహరహంబు హరి స్మృతి
యింతు భక్తిచే, హరికి సపర్య సేతు హరి కం
జలు లిత్తు మనోహరంబుగా, హరి సరియైనదై
వత మజాండమున న్నహి యంచు నెంచ శ్రీ
హరిపురిఁ జేరవచ్చు మనసా హరి... 93

చ. బలిమిగ నూహలుఁ మిగుల ప్రౌఢి గలంగి చె
లంగి జీవితా, శలు దలపోయుచుఁ వదలఁజా
లక నంబుధిమధ్య మీనముం, బలె నిగళాంత
రాస్థిగతి బాధల నొంది కృశింప నేల నుజ్జ్వలత
రభక్తి గల్గి మనసా హరి... 94

చ. కరివరు నేలినాఁడు మునికాంతవిపద్దశ మాన్పి
నాఁడు దు, ర్భరశరవహ్నిఁ గ్రాఁగ నుదరస్థుని
బాలునిఁ బ్రోచినాఁడు త, త్తఱపడి వేఁడ త
త్క్షణమె ద్రౌపది మానము గాచినాఁడు ని, న్న
అమఱచేయఁబోఁడు మనసా హరి... 95

ఉ. తల్లికిఁ గల్గినట్టిదయ దాదికిఁ గల్గునె యెన్ని
చూడ నీ, పిల్లరవేల్పులు న్నెనరు జిల్కఁగ బ్రో
చుట కల్లగాదె నేఁ, జెల్ల జగత్కుటుంబి వేడ

చేయక తొల్లిటివారియట్ల నే, యల్లనఁ బ్రోవు
మంచు మనసా హరి... 96

ఉ. ఊడుగవిత్తు లత్తరువు నొయ్యనఁ జేరినరీతి వా
హీనుల్, వీడక వార్ధిఁజొచ్చిన ప్రవీణత నుత్త
మసాధ్వీవల్లభుల్, గూడఁగ నేఁగుమాడ్కి లత
కూనమహీజముఁబ్రాఁకినట్లు మా, గాడకఁగోర్కు
లూర మనసా హరి... 97

ఉ. శ్రీదము లాశ్రితావనవిశేషవినోదము లాగ
మాంతస,మ్మోదము లబ్జజాద్యమరముఖ్యమనశిక
మలార్చనాంతరా, హ్లాదము లాత్తరక్షణమహా
త్మ్యపటుత్త్వసమస్తశిష్టక, ష్టాదములౌఁ దలంప
మనసా హరి... 98

ఉ. ఏదయ నీదయాభిమత మెందుకు నాపయి యా
దిరాదయా, నాదయ నీపదాశ్రయము నమ్మితి
దబ్బరమాట గాదయా, నీదయ నే నకించనుఁడ
నీవు ప్రపూర్ణుఁడ వంచు భక్తర,క్షా దయ బ్రోవు
మంచు మనసా హరి... 99

ఉ. పూర్వభవంబునందనరుపుణ్యగతిన్ లభియించి నీ
మహా, ఖర్వచరిత్రము ల్మ్నుడువఁ గల్గెను పెన్ని
ధిఁ గన్న పేదవాఁ, డుర్వి సుఖించినట్లు ముద

మొప్పఁ గృతార్థుఁడ నైతి నోవిహాం, గార్వ ర
మేశ యంచు మనసా హరి... 100

ఉ. పాయక తాడెపల్లికులపావనుఁడై విలసిల్లు పాన
కాల్, రాయనిచేఁ బ్రణీత మయి రంజిలు మా
నసరాజయోగసం, ధాయకవంద్యసంస్తవశతం
బనిశంబుఁ బఠించి మోక్షసం, ధాయతఁ బొం
దెదీవు మనసా హరి... 101

ఉ. మంగళ మబ్జజాసహిత మన్మథకోటిస్వరూపసుం
దరా, మంగళ మార్యలోకహిత మంగళ మగ్ని
రవీందులోచనా, మంగళ మభ్రకేశనుత మంగళ
మాహవరంగభీమ దై, త్యాంగవిభంగయంచు
మనసా హరిపాదము లాశ్రయింపుమా! 102

మా న స బో ధ శ త క ము

సంపూర్ణము.

---

# పీఠిక.

ఈ చిత్తబోధశతకము, మానసబోధశతకము నొక్కఁడే రచించినటులఁ దోఁచుచున్నది. విషయమునందు రచనమునందుఁ బదముల కూరుపునం దీ రెండుశతకములందు సామ్యముంటయేగాక వంశవృత్తము దెలుపుపద్యము మంగళపద్యము ఇంచుకపూర్వులతో సమముగా నున్నవి. కాని చిత్తబోధశతకము మానసబోధశతక మంత ప్రౌఢముగా నుండకపోవుటచే చిత్తబోధశతకము ప్రథమప్రయత్నమని యూహింప నవకాశము కలుగుచున్నది.

శతకము రచించినకవి తాడేపల్లి పానకాలురాయఁడు. ఇతఁడు నియోగిబ్రాహ్మణుఁడు. మంగళగిరి పొన్నూరు క్షేత్రములను పలుమాఱు వర్ణించుటబట్టియు శ్రీకాకుళక్షేత్రమాహాత్మ్యము వ్రాసెనుటబట్టియు నితరాధారములఁబట్టియుఁగృష్ణాతీరమునందలి తాడేపల్లి నివాసియేమొ యని నిర్ణయింపవచ్చును.

కవి యీశతకమును "సకలపురాణసంగ్రహ"మని చెప్పికొనినాఁడు. విశేషముగాఁ బద్యములలో విష్ణుమహిమానుభావమును దెలుపు పురాణాంశము లే కలవు. ప్రతిపద్యము రసాస్వదమై సుబోధకమగు భక్తిరసమున కాటపట్టుగ నుంటచేఁ జదువుటకుఁ జవులూరుచుండెననుటకు సంశయము లేదు.

హృదయమును ఐహికములనుండియు విషయాదులనుండియు మరలించి భగవచ్చింతనమునకుఁ బురికొల్పుట కీశతకము ముముక్షువులకుఁ దోడ్పడఁగలదు. కవిజీవితము మానసబోధశతకమునఁ దెలుపఁబడియున్నది.

నందిగామ. 1-1-25 } ఇట్లు, భాషాసేవకులు, శేషాద్రి రమణకవులు.

శ్రీ ర స్తు.

గాడేపల్లి పానకాలరాయకృత

# చిత్తబోధ శతకము

---

ఉ. శ్రీరమణీయవైభవవిశేషములై సనకాదియోగి
హృచ్చారుతరమ్ములై గగనశైవలినీజననప్రవర్ధనా
గారములై జగత్త్రితయగణ్యములై బుధలోక
జీవనాధారము లైనశ్రీహరిపదమ్ములు కోరిభజిం
చుమా చిత్తమా. 1

చ. హల కులి శాంకుశ ధ్వజ శరాసన తోరణ శం
ఖ చక్రకోమలజలజాత మత్స్య యవ మంజుల
రేఖల సుందరమ్ములై, జలజభవాభవాద్యమర
సంఘము సంతతభక్తియుక్తినో, దలల ధరించు
శ్రీహరి... 2

ఉ. నందనునంద సేవిత సనందనవందితసుందరాంగ
గోవింద ముకుంద భాస్వదరవిందదళాంబక కం
దవర్ణ, శ్రీమందిర విశ్వతుంద ధృతమందర వం
దనమయ్య వేదవిద్వందిత యంచు శ్రీహరి...3

ఉ. తమ్ములఁ దమ్ములంచు విదితమ్ముగ లాలనసేయు
చుం బ్రవాళమ్ములఁడాలు డీలుపదులక్షణకాం

తుంబమించిపద్మరాగమ్ములప్రస్తరమ్ములనగ్రమ్మిన
విమ్ములనొంచిహల్లకార్థమ్ములఁబోలు శ్రీహరి...

చ. యమున సుకాళిఘోరగవిశాలఫణాంతరసీమఁ
జేరితం,ధిమికిటుదంధిమింధిమిత తెయ్యని తాండవ
కేళిసల్పు నీ, యమలినకోమలాంఘ్రియుగము
ల్లనఁ జూపఁగదయ్య మ్రొక్కెదన్, దమిగొని
యంచు శ్రీహరి... 5

ఉ. దండము పాండుతుండరథ దండము పాండవరా
జ్యదాయకా, దండము చండికేశనుత దండము
కంజభవాండ నాయకా, దండ మఖండతత్త్వమ
యదండము కుండలిరాజతల్పకా, దండ మటంచు
శ్రీహరి... 6

ఉ. దేవ మహానుభావ వసుదేవతనూభవ వాసుదేవ
రా,జీవభవాదిదేవగణసేవిత మాధవ సర్వలోక
సం, భావిత నీగుణత్రయము బ్రస్తుతిఁజేసెద
నంచునాత్మబో, ధావశవృత్తి శ్రీహరి... 7

చ. ఉరమున లక్ష్మి నాభినలినోద్భవుఁ డంగములందు
దేవతల్, కరముల శంఖచక్రములు కంఠమున
న్మణిహారకాంతులున్, శిరమున రాజరత్నరుచి
చిత్రకిరీటము గల్గువేల్పు నా, దరమునఁ బ్రోచు
శ్రీహరి... 8

ఉ. నల్లనివాఁడు కుందరదనమ్ములవాఁడు సమస్తలోక ముల్, చల్లఁగ నేలువాఁడు రిపుసంఘములన్ప్రతి యించువాఁడువ్రే, పల్లెవ్రజాంగనామణులభావజ కేళినిఁ దేల్చువాఁడు నీ, తల్లడమార్చు శ్రీహరి.

చ. సిరిఁజెలువొందు వెన్నురము, చిందముచందము నొందుకంఠము, న్దరదరవింద నేత్రములు పర్వకు పింగిణిఁబోలు కన్బొమల్, సురుచిరకుందబృంద ములసొంపగుపల్లవగల్గుదైవ మాదరమునఁబ్రో చు శ్రీహరి... 10

ఉ. లౌకికమింతెచాలు నతిలౌల్యమున న్గతిదూలు నీశ్వరా, లోకనసేయమేలు ప్రవిలుబ్ధపమార్గులు గూలుమోక్షముగ, నైకొనవేలు దుర్భవనిదా యములన్నిరసింపఁజాలు మే, ఘాకృతి నేలు శ్రీహరి. 11

చ. క్రమమున సర్వలోకములఁ గల్పనఁజేసెడి చో విధాతవై, సమతను సర్వరక్షణము సల్పెడు కాలమునందు విష్ణుఁడై, యమరినవృత్తిసర్వవి లయం బొనరించెడు వేళ రుద్రుఁడై, తమిఁజెలు వొందు శ్రీహరి... 12

ఉ. సోహముపీడు భాగవత సూరులఁగూడుతదీయ భక్తిదా, సోహమటంచు వేఁడు పరిశుద్ధిగ విష్ణు

సీ॥ బాడుమింక సం,దేహమ్ము లేదు చూడు హరి
దీనులపాలిటివాఁడు సంతతో, త్సాహతనేఁడు
శ్రీహరి... 13

చ. సిరులు చెలంగు లో విరిపు చేష్ట లణంగు ను హో
గ్ర కాలకిం,కరభయము ల్దొలంగు సుకరమ్ముగ
సంపద లింపెసంగు దు,ర్భరభయము ల్దలంగువి
పరమ్ముగ ముక్తి గలుంగు కల్మషపో,త్కరములు
ద్రుంగు శ్రీహరి... 14

ఉ. సారెకుసారెకుఙ్ దనుజసంహరుదివ్యకథామృతం
బు వే,సారక శ్రోలుచు న్వినుచు సంతత మ
చ్యుతదివ్యమంగళా, కారము ధారణావశతఁ గ
ట్టిగనాత్మనుజేర్చి భక్తి బో,ధారతగల్గి శ్రీహరి...

చ. నిరుపమ నిత్య నిర్విషయ నిర్గుణ నిర్మల నిర్వికల్ప
ని, ర్జర నిగమాంగ నిర్మమ నిరంజన నిశ్చల నిర్వి
కార ని,ర్భరణ నిరావలంబ నిరుపద్రవ నీసుగుణ
మ్ము లెంతు స,త్వరముగ నంచు శ్రీహరి... 16

చ. బలి జన కాంబరీష ధ్రువ పార్థ విభీషణ భీష్మ
దాల్భ్య పిప్పల హనుమ త్పరాశర సుపర్ణగ
జేంద్ర వసిష్ఠ వత్సదే, వల శుక నారదప్రముఖ
భాగవతోత్తములం దలంచినం, దలఁగక మెచ్చు
శ్రీహరి... 17

చ. కరివరుదైన్యముం హరిణికండము ద్రౌపది భంగ
ము త్తరో, దరశిశుబాధ కుబ్జమదితాపము విప్ర
నిపుత్త్రచింత భూ, భరము నృపాలకోటిచెఱ
బాపినదైవము నేఁడు నన్ను సత్వరముగఁ బ్రో
చు శ్రీహరి... 18

చ. కరివరునిం జలగ్రహము గట్టిగఁబట్టిన డస్సి వే
యూ సత్సరములు కుయ్యిడంగ విని సర్వమయ
త్వము లేమి వేలుపుల్, వెఱఁగుపడంగ నచ్యుతుని
వేఁడిన నక్రము ద్రుంచి హస్తినా, దరమున బ్రో
చు శ్రీహరి... 19

చ. వలలు నిషాదుఁడేసిగమివహ్నియుఁ గ్రమ్మఁ బ్ర
సూతివేదనం, కళవళమందుచుం హరిణకామిని
యోహరియోరమేశ్వరా, విలయముఁ బాపవే
యనుచు వేఁడ దయామృతదృష్టిముష్టిచేఁ, వలఁ
గక ప్రోచు శ్రీహరి... 20

చ. పదపడి కౌరవు ల్సభకు బల్మిని ద్రౌపది నీడ్చి
తెచ్చి దు, ర్మదమున వల్వ లొల్వఁగ రమావర
నాదురవస్థఁ బాపవే, యదువర కావవే యనఁగ
నక్షయచేలము లిచ్చిప్రోచు భ, ద్రదుఁ డగు
నట్టి శ్రీహరి... 21

చ తరలని ద్రౌణిబాణశిఖ దార్కొనియేఁచఁగఁదా

శిజాలనో, మురహరకృష్ణ యోభువనమోహన
కావవె యంచు వేఁడ ను, త్తరజఠరస్థబాలుని
ముదంబునఁ బ్రోచిన శౌరి నిన్ను స, త్వరముగ
నేలు శ్రీహరి.... 22

ఉ. కామముఁ జెంది శూర్పణఖ కంసునిదాసిగఁ బుట్టి
కుబ్జయై, యామధురాపురిన్ మధుమదాంతకుఁ
బొంది ధరించె నింక నీ, కేమిటి కీవిచార మొక రె
ట్టులఁగోరిన నట్లు ప్రోచు శ్రీ, ధాముఁడు గాన
శ్రీహరి... 23

చ. పరుస కుశస్థలీపురనివాసుఁడు విప్రుఁడు పుత్త్రులీ
ల్గినన్, నరునిప్రతిజ్ఞ దూలెనని నందకుమారుని
వేఁడినంతనే, కరుణను దత్తనూజశతకంబు సజీ
వముఁ జేసి తెచ్చి స, త్వరముగ నిచ్చె శ్రీహరి.

ఉ. ఆలమునందుఁ దొల్లి దెగటారిన దైత్యులు ద్వా
పరంబునం, దోలిఁ బ్రలంబ కంస నరకోరగ కౌరవ
సాల్వ చేది భూ,పాలక దంతవక్త్రముర పౌండ్ర
కులన్ బడఁగూల్చిమాన్చె ను,త్తాలభరంబు శ్రీ.

చ. సురవరులం జయించి బలశోభితుఁడై నరకాసురుం
డు భూ, వరులను బట్టి యాఁకగొని వంచనసే
యఁగ కావవే హరీ, శరణని వేఁడి వారి చెఱ

* తైనను ద్రుంచి.

సయ్యనఁ బాపినదేవదేవుఁ డాదరమునఁ బ్రోచు
శ్రీహరి... 26

చ. విను మొకరక్కసుండు తనవీనుల కెప్పుడు విష్ణు
నామముల్, వినఁబడకుండుఁగా కనుచువిక్కుచు
నెప్పుడు రెండుపీనులకు, ఘనముగ జంటగంట
లొగిఁగట్టినవాని నెఱింగి సత్కృపం, దనియఁగ
బ్రోచు శ్రీహరి... 27

చ. తొలుత మహాపరాధులయి తూలిగయాఖ్యుఁడు
దాఁకదానవుం, డలభృగువుం బురందరుఁడు హా
టకగర్భుఁడు దీనవృత్తిచే, వెలువడి కావవేయను
చు వేఁడినఁ దప్పుతూమించిప్రోచెఁ గొం,దలముఁ
గించి శ్రీహరి... 28

చ. చెలిమిని యాదవుల్ భయముచేతను గంసుఁడు
భక్తితో మునుల్, వలపున గోపకామినులు వై
రము మానక పెక్కురక్కసుల్, తలపడి శౌరినిం
దగిలి ధన్యతఁ గాంచిరి గాదె నీవిదే, తలఁగని
ప్రేమ శ్రీహరి... 29

ఉ. తన్నినఁ బట్టికొట్టినను ద్రాటనుగట్టిన అాఁలరువ్వి
నట్, మిన్నకదుండగీఁ డనిన మిండఁ డన స్మటు
మాయివన్న సం, పన్నులగా నొనర్చినకృపాళుఁ
డు వెన్నుఁడుగాన నన్యచిం, త నొనగిలేవు
శ్రీహరి... 30

చ. తలఁప నహల్యఁ దార కురుదార పళానదార
ద్రౌపదీ, లలనను నమ్మహాత్ముఁడు విలాసయశః
పరిపూతగాత్ర లై, వెలయఁగఁ జేసినాఁ డనుచు
వింటివి సంశయ మెందుకింక నింతలఁ బడనేల
శ్రీహరి... 31

చ. అడవుల నొక్కలుబ్ధకుఁ డహర్నిశలం దతిక్రూర
కృత్యముల్, నడుపుచు రామ నామయని నర్మిలిఁ
బల్కుటచేతఁ బూతుఁడై, పడి జడదారియై
కడకు వాసికె నెక్కుట వింటి వీవయో, తడఁబడ
నేల శ్రీహరి... 32

ఉ. నింగికి నేగి దైత్యుల ననిం చెగటార్ప సురాళి మె
చ్చిఖ, ట్వాంగుఁడు వేఁడినట్టుల నిజాయువుఁ
దెల్ప నతండు ధాత్రి డీ, క్షం గమలాక్షుసంస్మ
రణసల్పముహూర్తములోఁ దరించెఁ దద్భంగిని
నీవు శ్రీహరి... 33

ఉ. భూసురదాసిగర్భమునఁ బుట్టి సదా హరిభక్తుఁ
డౌటచే, భూసురకృత్తి నారదుఁడు బాగుగ దేవ
ఋషిత్వ మొందె దే, వాసురమర్త్యలోకముల
నందఱికి న్గురుఁ డయ్యెఁ గాన నీ, దాసి నటంచు
శ్రీహరి... 34

ఉ హేయపుబానిసెం గలసి హీనుఁ డజామిళభూ

సురుండు లేఁ, బ్రాయమునందు సంతుగని ప్రాణ
ముఁ బాసెడివేళఁ బుత్త్రునా, రాయణ యంచుఁ
బానుడువ నచ్యుతలోకముగల్గెఁదత్కథా, ధ్యా
యిని యాచు శ్రీహరి... 35

చ. పరువడికోసలాత్మజయుఁ బంక్తిరథుం డరయంగ
దేవకీ, వరవసుదేవులై పొడమి వారిజనేత్రుని
గాంచి పెంచి ర, చ్చరితము లెంచి ఘోరభవసం
ఘముల న్నిరసించి ముక్తి స, త్వరగతిఁ గాంచి
శ్రీహరి... 36

ఉ. పొందుగ ద్రోణుఁ డన్వసువిభుండును భార్యధరా
భిధానయుక్, నందయశోదలై బొడమి నందను
గాఁ గని పెంచి ముక్తులై, రందురుగాడె భావ
మెట్టులైనను రక్షకుఁ డంచు నమ్మి యే, తం
తర లేక శ్రీహరి... 37

చ. అలర సుమిత్రరోహిణిసమాఖ్య వహించి జనిం
చి కాంతు చే, హలధరుఁగాంచికాంచెనఖిలామరు
లందఁగలేనిసౌఖ్యముక్, దలఁగక తచ్చరిత్రము
యథావిధిగా నుడువం నీకుఁ దత్ఫలము గలుం
గు శ్రీహరి... 38

చ. నయమును బాసి పూతనయు నందునిమందిరమం
దు వెన్నునిక్, రయమున నొంపఁబట్టఁగను గంజ

నందత్కుచ దుగ్ధరక్తముల్, ప్రియమునఁ గ్రోలి
కూల్చి దయమెంపున నైక్య మొసంగె నేమివిం,
తయొ తలపోసి శ్రీహరి... 39

చ. మదమునఁ గాలనేమి హనుమంతుని చే హతుఁ
డౌచు ద్వేషిగాఁ, బదపడి కంసుఁడై పొడమి పంక
జనాభునిఁ జేరె మాయురే! యదనున భక్తినైనఁ
బగనైనను బన్నగతల్పుఁ గోర భద్రదుఁడగుఁ
గాన శ్రీహరి... 40

ఉ. *ధాత్రుశిరోవిఖండనకృతంబున ద్రౌపదిగా నొ
నర్చి యా, నాతికిఁ దుష్టిదీఱగ రణస్థలి కౌరవసే
ననిచ్చి బల్, జాతరజేసి రుద్రగతజాడ్యముఁ బా
పితి వీన హేజగ, త్రాత యటంచు శ్రీహరి...

చ. చతురతగాధినందనుని జన్నము గాచె నహల్య
శాపమూ, తతముఁ బాపె నాజటలతన్వికి మో
క్షమొసంగె నత్యాదరం, చితముగసర్వలోకములఁ
జేకొని యేలినదేవదేవుఁ డవు, ధ్ధతినిన్నుఁ బ్రోచు
శ్రీహరి... 42

ఉ. కోరిక దీఱ నొక్కపరి కోమలసౌరభపుష్పదామ
ముల్, గూరుప మాలికున్ననిచెఁ గొంగుపసిం

---

* ఈకథ పురాణాంతరములవలన దెలిసికొనవలయును.
భారతాదులలో మృగ్యము.

డిగమోక్షమిచ్చి య, య్యారె! నిరంతరార్చకు
లు నైనమహాత్ములకేమిలోపమా, ధారుణి నంచు
శ్రీహరి... 43

చ. కలిమి కుచేలుఁ జేర్చి వ్రజకాంతలకిచ్చెను భో
గభాగ్యముల్, వలువ లొసంగె ద్రౌపదికి వైభ
వమూసర వెల్లికిచ్చె దో, ర్బల మలపాండవేయు
లకు రాజ్యమొసంగిన శౌరిదీక్షచేఁ, దలఁగక ప్రో
చు శ్రీహరి... 44

ఉ. క్రేపులఁబాపల న్గుహను గీమ్పతిదాఁచ గణించి
ప్రోవఁడే, బాఁపనిబాణవహ్ని పసిబాలుని నేఁచఁ
గ నాచికావఁడే, పాపగతి న్గలాసులగు బ్రాహ్మణ
పుత్త్రుల నుద్ధరింపఁడే, దాఁపుర మేల? శ్రీహరి...

చ. వ్రత మొనరించి సాత్రజితి వాసిగనిచ్చినభర్తృ
దానము, ద్రతిసురమానీ యమ్ముతరి తత్ప్రతితుల్య
ధనమ్ము లేనిచో, వెతఁబడి సత్య రుక్మిణిని వేడఁ
గ: దత్తులలోన భీష్మక, క్షితిపతిపుత్త్రి యొక్క
తులసీదళ ముంచిన తుల్యఁడౌ జగ, త్పతి నినుఁ
బ్రోచు శ్రీహరి... 46

చ. విరివిగ రంగమందిరము వేంకటశైలము తోత
శైల పుష్కరబదరీ వనమ్ములను గండకి నైమిశ
నీలశైలముల్, హరినిజమూర్తులె? నెనిమి దార

యనే(గ(గలేవు ముందునా, వరియెటు లంచు శ్రీహరి... 47

చ. పొరిపొరి పైడిపువ్వులను పూజలు చేసిన భూమి పాలునిన్, విరివిగమంటి పువ్వులను వేడ్కనొ నర్చనకుంభ కారునిన్, సరసతమల్లెపూవుల నొసం గిన భూసురవర్యునిన్ మహా, దరమునఁ బ్రోచు శ్రీహరి... 48

ఉ. పొందున మేనమామకు తనపుత్రికనిచ్చె నటంచు మాని గో, విందునకీయకున్న వెనువెంటనె సా త్త్వి(గ(గాశినుండి పే, ర్గొందగ వచ్చి పెండ్లి నిగ మోక్తుని పొన్నరిలో నొనర్చెత, ద్భందితుఁడైన శ్రీహరి... 49

చ. విరిసరు లీయఁగ్రై కొనుచు వింతనెఱుల్ సరులం దుఁగాంచిభూ, వరుఁ డలుగన్ దదర్చకునివాక్య ము నిక్కముగా శిరోజముల్, విరివిగఁ జూపి యాబెడఁద వీడఁగఁజేసెను మున్ను కాకుళాం తరమున నట్టి శ్రీహరి... 50

ఉ. తేనె ఘృతంబు పాలు గడుతీర్థము నాల్గుయుగ క్రమంబులం, దానును శంఖచక్రముఖరాయుధ ముల్ స్వకరాంబుజంబుల, న్బూనుచు సాధుసం

గములఁ బ్రోదిగసాఁకుచు మంగళాచలా,స్థావ
కుఁడైన శ్రీహరి... 51

ఉ. పొంగుచు నొక్కవిప్రకులపుంగవుఁ డంగజకేళిఁ
వేల్చుచా, రాంగన వీడిన న్వగచు రంతటి కుం
డెనవేషధారివై, బంగరుగిన్నెఁ దా నొసఁగి
బాగుగఁ బ్రోచినరంగఁడార్యహృ,త్సంగతుఁ డం
చు శ్రీహరి... 52

ఉ. పాతకురాల నోపతితపావన నీమహనీయరూప
ముల్, ప్రీతిగఁ జూపుమంచు మొఱఁబెట్టఁగ నీల
ధరాధరంబువలె, ఖ్యాతిగఁ జేర్చి దాని గతకల్మ
షురాలిని జేసితో జగత్త్రాతవటంచు శ్రీహరి...

ఉ. కోరితి నీపదాబ్జము లకుంఠితభక్తిని బూజసే
యఁగాఁ, జేరితి నీమహోన్నతవిచిత్రచరిత్రము
లాలకింపఁగా, దూరతఁ గావలె దురితదూర
దయామృతదృష్టిఁ జూడు నా, దారితినంచు శ్రీ
హరి... 54

ఉ. నీగుణముల్ నుతింపఁగ ఫణీంద్రుఁడు చాలఁడు
నీచరిత్రము, ల్బాగుగఁ గార్తవీర్యుఁ డొగివ్రా
యఁగనేరఁడు నీదుసోయగం, బాగిరిభేది నిక్క
ముగ నారయనోపఁ డజాండపాలనో,ద్భాగుఁడ
వంచు శ్రీహరి... 55

ఉ. నీకు నమస్కరించెదను నిర్మలభక్తిని నిన్నుఁ గొ
ల్చెదన్, నీకథ లాలకించెదను నీపదభక్తులసేవఁ
జేసెదన్, నా కిలువేల్పునీవ నిను నమ్మితి నన్నుఁ
గృతార్థుఁజేయఁగా, బాళిగొనుమంచు శ్రీహరి.

ఉ. నీవు సమస్తలోకముల నెమ్మి సృజించితి వందు
లోన న,న్నే వసుధ న్మనుష్యునిగ నేఁటికొనర్చితి
వట్లుగాక నా,నావిధదుష్కృతమ్ములఁ బెనంగొ
నఁజేసితి వేమి సేతు నీ,భావన కందు శ్రీహరి...

ఉ. నిక్కము దాతవీవు కరుణింపఁగఁ బాత్రము నేన
నుమ్ము వే,ఱొక్కటివేఁడ నీదుపదయుగ్మమున
న్విడరానిభక్తియే, తక్కఁగ నంగఁగోరితి కృత
జ్ఞుఁడవై దయసేయకుండుటే, తక్కువ యంచు
శ్రీహరి... 58

ఉ. అక్కట జన్మవేదనల నాఁబడిఁబొందితినయ్య నీకు
నే, మ్రొక్కెదనయ్య నేనిటుల మోసముపుచ్చు
టలుంగనయ్య నా, దిక్కటుచూడుమయ్య మది
దీనతఁబాపఁగదయ్య నీకు నే, దక్కెదనయ్య
శ్రీహరి... 59

ఉ. మన్ననఁ గుంభకారకుఁడు మంచిఘటమ్ము లొన
ర్చునట్లు భాస్వన్నిగమోక్తి లోకమునసంఖ్యముఁ
గల్పనఁజేసిప్రోచు సం,పన్నుఁడవీవు నన్నొకవిప

న్నని మన్ననసేయరాదె విద్వన్నుతయంచు
శ్రీహరి... 60

ఉ. మానసమా! పృథావిషయములన్నిత నందఁగనేల
పూర్ణకై, కానక మేక నూతఁ బడుకై వడిఁ గన్ప
డె నీ ప్రచారముల్, మానుము మాధవు
న్గొలుచ మంచిసుఖంబు ఘటిల్లుఁ గాన వి,ద్యా
నయవృత్తి శ్రీహరి... 61

ఉ. ఉత్తమధర్మముల్ నడుపనోప వనుత్తమధర్మ
కర్మముల్, మొత్తముగానొనర్చెదవు మోసము
వచ్చు టెఱుంగవైతివే, యెత్తున మోక్షమందె
దవో? యెందుకు జాగిఁక నీదువృత్తిత,ద్దత్తము
చేసి శ్రీహరి... 62

ఉ. ఎత్తఁగరానిజన్మముల నెన్నిటఁ ద్రోచితి వన్ని
యెత్తితినేఁ, డుత్తలమండి కుంది యిపు డోరువఁ
జాలక నిన్నువేఁడ న,న్నిత్తఱి నిర్నిమిత్తముగ
నేఁటికి యేఁచెదవయ్య మాన్పు నా,తత్తఱమంచు
శ్రీహరి... 63

ఉ. దాకొనుపుణ్యపాపములఁ దప్పక మానవలోక
మందు దు,ర్వ్యాకులవృత్తిఁ బుట్టి యపవర్గముఁ
గానక గోరుచుట్టుపై, రోఁకలిపడ్డరీతి నెదరో
యక సంసృతిఁ జిక్కి యింక నెం,దాఁకఁ జరింతు
శ్రీహరి... 64

ఉ. ప్రాయము కాయముం గొసఁగె భక్తిఁ బఠించిన వారిఁ బ్రోవ నా, రాయణుఁడుం దదీయ మగు రాజ్యము లుండఁగ ఘోరదుర్గతి, న్మాయిక గూలు మానవుల బాధలు చూడ సహింపఁ విచిత్ర మా, దాయము లేదు శ్రీహరి... 65

ఉ. ఆర్వురు చక్రవర్తులు పదార్వురు రాజులు రాజ్యమేలిరి, యుర్విఁగలంతకాల మిటులుండిరె నీబ్రతు కెంతలోని దీ, పర్వులు పర్వనేల మురభంజను సేవయె ముక్తికర్వ్కా, పర్విగ నెంచి శ్రీహరి.

ఉ. వేమరు మాధవున్దలఁపవే యని నీచెవిఁజాఁటి చెప్పఁగా, నేమనుపాటుఁజెంది వినవేమిపురా కృతకర్మ మయ్యయో!, పామరవృత్తి మైమఱచి భాములకే యొడిగట్టుకొంటి వి, తామసమేల శ్రీహరి... 67

చ. ప్రకటితవేదశాస్త్రముల భాసిలుతత్త్వ మెఱుంగ లేక యీ, వికటతమంబులం బగిలి వెక్కిరిచేష్టల పిఱ్ఱపీఁగుచుం, సకలము నాకె నే ననుచు సంస్మృతిఁజిక్కి చరించువారితోఁ, బకబికలేక శ్రీహరి.

ఉ. ఆతతముక్తిమార్గము సయుం బుపదేశముఁజేసిఁ చూడఁగాఁ, గోఁతికి రత్నహారములు గొంకక వేసినమాడ్కిఁ దోఁచె నీ, నీతికి నేమనందు

నీఁక నేర్పరివై భయభక్తితో మునిధ్యాతము
లైన శ్రీహరి... 69

ఉ. నీరము వృక్షమూలమున నించినఁ జల్లఁదనంబు
శోమ్మలం, జేరినమాడ్కి విష్ణునకుఁ జేయుసపర్యల
సర్వదేవతల్, భూరితరేష్టభోగపరిపూర్ణతఁ గాం
తురు నీకుఁగల్గు విస్తారసుఖమ్ము శ్రీహరి... 70

చ. ఉరమునఁగల్గు రత్నరుచిరోజ్జ్వలహారము వెత్తి
వాఁడు దా, నరయఁగ లేనిమాడ్కి భవవంతరు
త్మనుగానవైతి వస్థిరముసుమీ యొడల్ తెలివి
దెచ్చుక యింతటనైన భక్తితత్పరతఘటిల్లు శ్రీ
హరి.... 71

చ. పనుపడ లౌకికక్రియలు పాయక సల్పఁగవచ్చు
నంటివా, విను మొకనీతిదెల్పెదను విప్రగవా
మరభూతకోటికిన్, గొనకొని యెగ్గు సేయక య
కుంఠితవృత్తిని జిడ్డు నాలుక, ద్దనరనినీతి శ్రీహరి.

చ. కలఁగని లేచి తద్విధము గానని కైవడి దైవ
మాయచేఁ, గలపడి దేహధారులయి తప్పుడుమో
హముఁజెంది తత్త్వము, దెలియక మోసపోయెడి
గతిం జరియింపక మోక్షకాంక్షచేఁ, దలఁపు
వహించి శ్రీహరి... 73

చ. ఎన్నికఁ జేసినిన్నిటుల నెన్నివిధంబుల బోధఁజేసి

నట్, జెన్నులరంగ హీనునకుఁ జేసినమేల్ చెడూ
నట్లు గన్పడెన్, గన్నడఁబుద్ధిలోఁ గలపె కాలముఁ
బుచ్చక నింకనైన విద్యన్నుతుఁ డైన శ్రీహరి.

ఉ. అంధతమంబులోఁ పలఁ బదార్థగవేషణమెల్ల నైం
ధవ, గ్రంథి జలంబులోఁ విడుటగావున నార్తజ
నావనైకహృ, ద్బంధుఁడుసంహ్నాతోఁ గ్రభవబంధుఁ
డు లౌకికగాథమానుమీ, దంధనలేల శ్రీహరి.

ఉ. గానము మేళవించి మరుగాళ్లనటించు మనుష్యుఁ
డౌదల, న్బ్యానినదొంతులన్ మఱవుఁ బొందనిడెం
దముభంగి సంస్మృతి, న్మానక సర్వకర్మము లమంద
ముగా నొనరించుచోఁ సదా, ధ్యానముగల్గి శ్రీ
హరి... 76

ఉ. తరణినమస్కృతుల్ సలుపు ధన్యులఁగన్గొనివాన
రంబు ద, త్సరణినొనర్చుచందమున సాధుల సే
శనఁజేయకెంతయున్, పరమపదాధినాథు పద
భక్తులఁగూడి విశిష్టవర్తినై, తరలనిభక్తి శ్రీహరి.

ఉ. బట్టలఁగొట్టిచిట్టెలుక పట్టెఁడుపొట్టకుఁ గాంచ
నట్టులి, ట్టట్టుమెలంగి మోక్షగతులారయ నేరని
చెట్టనైతి పీ, పెట్టులగట్టుబట్టెదవా? వఁటికిబు
ట్టఁగ గిట్టఁగా నయో, దట్టపుభక్తి శ్రీహరి...

ఉ. తంతువునన్ గృహంబు బలితమ్ముగఁ జేయుచు నం

దుఁజిక్కి తా, రెంతయు లేకబున్నిపురు వేర్పడ
నంతమునొందినట్లు వి, భ్రాంతివహించి సంసృతిని
బొల్పడి గోల్పడ నేలకల్లయా, ధ్వాంతమణం
చు శ్రీహరి... 79

చ. చిరిగినచీరమాని మఱుచీరధరించినమాడ్కి మా
టికిఁ, విరివిగదేహమువ్వీడచి వేఱొకదేహము
లోనఁ జొచ్చు తాఁ, దరలనిమాయలోనఁబడి త
ల్లడపాటునఁ దన్నుకాడుచుఁ, దరిఁగన వే
ల శ్రీహరి... 80

ఉ. కూసముగప్ప నేర్పునను గొబ్బుననూడ్చెడి చి
ల్వపోలికఁ, వేసటసేయు జన్మపరివేదన వీడు
నుపాయమార్గ ము, ల్లాసమున న్ఘనుంగొనినలక్ష
ణవంతులఁ గూడి నిర్మలో, ద్భాసురవృత్తి
శ్రీహారి... 81

ఉ. అన్నము ధాత్రి యందమృతమావులమందలయం
దు పావకం, బెన్నసమిత్తులందునరు లేర్పడఁగాంచి
నభంగిబుద్ధిచేఁ, గ్రన్నన మోక్షము న్వడయఁగా
నగు:గావున భక్తి చేత వి, ద్వన్నుతుఁడైన
శ్రీహారి... 82

చ. నిరతము నీరుపక్కియలు నీరములందుమునింగి
యాల్లు నే, గుఱుఁతుగ మేడిపండ్లఁ గ్రిమికోటు

లు పుట్టుచులోనఁజిక్కనే, విరివిగ సంసృతికిఁబో
రలి వెల్వడుమార్గమెఱుంగవన్న నీ, తరమె
తరింప శ్రీహరి... 83

ఉ. మాయురె! చెందమూ హరికి మార్పడియన్యుల
గోరుటందమూ, పాయకగంగ చేరువను బావి
యొనర్పఁగబూనుటందమూ, కాయము నమ్మి కా
లగతి కానని చందమ దేల ముక్తిసం, ధాయకుఁ
డైన శ్రీహరి... 84

ఉ. మిథ్య సుమీ జరామరణమేదురమైనయొడల్
దురంతశా, ప్రార్థ్యయనమ్ములెల్లను మహాఫలద
మ్ములుకావుసుమ్మి యీ, మధ్యమలోక మింతటిది
మర్త్యకుమస్మదుదీరిత మ్మిదే, తథ్యము వేగ శ్రీ
హరి.... 85

ఉ. జారుని దుష్టవర్తనుని సజ్జనదూరు నసత్యవాది
నిఁ, జోరుని లుబ్ధు నిర్దయుని జూదరి బ్రాహ్మణ
వృత్తిఘాతుకుఁ, న్గూరుని ధర్మదూషకుని గూ
డక నిత్యము సర్వకల్మషో, త్తారముచైన శ్రీహరి.

ఉ. భూసురవృత్తిపోషకుల భూతదయాళుల పుణ్య
వర్తనా, భ్యాసుల మాతృభక్తిపరిపాలననిష్ఠుల
నాత్మతత్త్వవి, న్యాసుల సత్యభాషుల ననంతుని

దాసులఁ గూడి నిర్మలో, ద్భాసురలీల శ్రీహరిప
దమ్ములుకోరిభజించుచిత్తమా. 87.

## దశావతారవర్ణనము.

ఉ. అండజ కూర్మ సూకరమృగాధిపకుబ్జకుఠారి ధారి
మా, ర్తాండకులాచ్యుతాగ్రజపురాసురభేదక
తాదిచర్యలన్, తాండవచండిమన్ దితిజదర్ప
ము లార్పఁగనేర్చుదంట నీ, దండఁగలండు శ్రీ
హరి... 88

ఉ. నీరజసంభవుండలిసి నిద్దురఁబోయినరాత్రి చోరుఁ
డై, యారసి వేదముల్గొనుచు నంబుధిఁజొచ్చిన
సోమకాసురు, న్వారకత్రుంచి వేదములు నల్వకొ
సంగినమత్స్యమూర్తి మ, ద్భారముఁ బూను
శ్రీహరి... 89

చ. కడువడి మందరాచలము కవ్వముగా ఫణిరాజు
త్రాడుగా,జడధిమధింప నంబుధిని శైలముగ్రుంగఁ
గ దేవదానవుల్, తడఁబడివేఁడ గూర్మమయి త
ద్గిరిఁదాల్చినశౌరి నిన్నువెహా, తడయకప్రోచు
శ్రీహరి... 90

ఉ. ఈక్షితిఁ జుట్టిపట్టుకొని హెచ్చిరసాతలచారి
యైన హే,మాక్షుని బట్టికొట్టి సకలామరులెన్నఁ
గ భూమికోఅపై, దక్షతఁదాల్చినట్టి క్రతుదంష్ట్రి

దయామతి నిన్నుఁబ్రోచునే,తత్క్షణమందు శ్రీహరి.

చ. హరిగిరినిందుఁజూపుమన హాంకృతి_స్తంభముఁజర్వ
నందుభీ, కరనరసింహుఁడై వెడలి గ్రక్కునరక్క
సు డొక్కఁజించిని, ర్భరముగఁ దత్సుతున్నెనరు
బాయకప్రోచువాహనుభావుఁడి, త్తఁడెనిను బ్రో
చు శ్రీహరి... 92

చ. సురలను బాఱఁదోలి బలిసుస్థిరతక్ష భువనంబురేల
నుం, దరపటువేషిమై ధర పదత్రయదానము
వేఁడి తద్బలిం, గరుణఁగలంచి వజ్రికి జగత్త్రయ
మిచ్చినశౌరి నిన్ను నా, దరమునఁబోచు శ్రీ
హరి... 93

ఉ. కంటకులైనరాజులను గట్టిగనాలములందు గం
డ్రగొ, డ్డంటను జక్కడంచి ప్రకటంబుగఁ ద
ద్రుధిరస్రవంతులై, దింటను బైతృకంబు లొగిఁ
దీర్చిచి భార్గవరాముఁడైన బ, ల్దంటనెఱింగి శ్రీ
హరి... 94

చ. తరణికులంబున న్బొడమి తాపసి జన్నముగాచి
తాటక న్బొరిగొని శంభువి ల్లునిమి. భూమిసుత
న్వరియించికానల, న్దిరిగి పడంతికై యని సెదిర్చి
న రావణకుంభకర్ణుల, న్దఱిగినజోదు శ్రీహరి...

చ. హలధరమూర్తియై హరికిన గ్రజుఁడై జనియించి

ముష్టికా, దులవధియించి రేవతిని ద్రోయ్యలిగా
వరియించి ధాత్రికా, నలజడిమాన్పి లోకముల
నన్నిఁటిఁ గాఁచినసీరి నీదుకొం, దలము నణంచు
శ్రీహరి... 96

చ. నలువవరమ్మునన్ జలమునం ద్రిపురాసురు లెల్ల
లోకముల్, గలఁచిన బౌద్ధశాస్త్రములు కల్పనఁ
జేసి తదంగనామనశ్శ, స్ఖలన మొనర్చి వారి నడఁచన్
ద్రిపురారికి సాయకాకృతిన్, దలఁకొనునట్టి
శ్రీహరి... 97

చ. గుఱ్ఱము నెక్కి క్రూరులగు ఘూర్జరబర్బరపార
సీకులన్, గొత్తైలకై వడిన్నతికి ఘోరతరప్రకట
ప్రతాపియై, మొఱ్ఱలడంచి దేవతల మ్రొక్కు
లు గైకొను సామిగల్గనీ, తత్తైలవీడి శ్రీహరి....

చ. అరయఁగ బిందుమాధవు ప్రయాగరమాధవు సే
తుమాధవున్, వరదునివద్మనాభుని జనార్దను
రంగని . వేంకటాధిపున్, బరమపదార్థసిద్ధికయి
ప్రార్థనఁజేసి తదీయభక్తిత, త్పరతను జెంది శ్రీ
హరి... . 99

చ. పాలున నెయ్యి కాష్ఠములఁ బావకుఁడశ్మమునందు
లోహమున్, బూలను విత్తనం బలరుపోలిక
విష్ణునియందు నీజగ, జ్జాలమునుండు విష్ణుఁడు

త్రిశక్తియుతుండగుంగానఁ దత్త్వబో, ధాలలి
తోక్తి శ్రీహరి... 100

చ. పన్నగవైరివాహనము పన్నగరాజఫణాతపత్త్రి
యై, పన్నగభూషణాద్యమరపాలురుగొల్వఁగ
సుప్రసన్నుఁడై, కన్నులఁగానుపించె నదె కాంతి
యుఁగాంచి ప్రసన్నవృత్తినే, తన్నిగమోక్తి
శ్రీహరి... 101

ఉ. ధాతలిఖించు ఫాలలిపి తాపసులెన్నినవేదశా
స్త్రవి, ఖ్యాతము మత్పురాకృతశుభాధికపుణ్య
ము లొక్కటౌటని, న్నీతఱిగొల్వఁగల్గె ఫలి
యించెను నాతపమంచు నుద్భవా, త్పాతమడం
చు శ్రీహరి... 102

ఉ. అంగములో వెలుంగు విమలాంగుఁడటం చెఱుఁ
గంగఁజాలకి, భ్రంగిమెలంగి లొంగి పటుభంగుల
బాముల బ్రుంగనేల శ్రీ,రంగని యంతరంగబహి
రంగముల న్గనకున్న నెట్లు త, త్సంగతిగల్గు
శ్రీహరి... 103

చ. సురుచిరగోపవేష మధుసూదన మాధవ రాధి
కామనో, హర సురభూరుహాపహా మహాసురవీ
ర మదాపహార సుం, దరతర హేమచేల శుక
నారదవంద్య జగన్నివాస మం, దరధరయంచు
శ్రీహరి... 104

చ. మునుకొని నీయనుగ్రహముపొందునన ర్థకుభంగి
హాంగుగా, నెనుబదినాల్గులక్ష లిల నేర్పడు వేష
ము లేనుదాల్చితిన్, గనుఁగొని మెచ్చి తేని మది
కాంక్షలొసంగుము మెచ్చుకున్న, వద్దనుమవియం
చు శ్రీహరి... 105

చ. పుడమిని తాడెపల్లి కులముఖ్యుఁడ విప్రుఁడపాన
కాలు రాయుఁడ భవదంకితమ్ముగశతోత్పలచంపక
వృత్తముల్ ముదం, బడర రచించినాఁడను దయా
మతిఁ గైకొని ధన్యుఁ జేయవే తడయక యంచు
శ్రీహరి... 106

చ. సకలపురాణసారరససంగ్రహ మీశతకంబుగాపు
సన్, బ్రకటముగావినన్ జదువ వ్రాయఁగవా
రలు తత్త్వవేత్తలై, ప్రకృతినిదాఁటిబ్రహ్మమయ
భావముగాంచుట కేమివింత సా, ధకమిదెయం
చు శ్రీహరి... 107

చ. మంగళ మద్రిజాభినుత మంగళ మంబుదనీలవి
గ్రహా, మంగళ మంబుజాక్ష హరి మంగళ మా
శ్రితకల్పభూరుహా, మంగళమచ్యుతా యని ర
మారమణీశుని కానతిచ్చినం, తంగరుణించు శ్రీ
హరిపదమ్ములు కోరిభజించు చిత్తమా. 108

చిత్తబోధశతకము సమాప్తము.

---

# పీఠిక.

ఆంధ్రనాయకశతకమును కాసుల పురుషోత్తమ కవి రచించెను. ఇతఁడు బందరు సమీపమునందున్న శ్రీకాకుళమునందలి ఆంధ్రవిష్ణునిగూర్చి యీశతకమును రచించెను. పురుషోత్తమకవి భట్టురాజు కులమువాఁడనుటకు శతకములోని "రట్టుసేయుదుఁ గనుము నాబట్టుతనము" అనుపద్యభాగము సహాయము చేయుచున్నది. ఈకవినివాసము శ్రీకాకుళముచెంతఁ గల పెదప్రోలు. ఇతఁడు కాశ్యపగోత్రుఁడు. అప్పలరాజు రమణాంబల కుమారుఁడు. అద్దంకి తిరుమలాచార్యులశిష్యుఁడు. ఈయంశ మీకవిరచించిన హంసలదీవి గోపాలశతకములోని యీక్రిందిపద్యమువలనఁ దెలియును.

సీ. కాశ్యపగోత్రుఁడఁ గాసులవంశచం
 ద్రముఁడ నప్పలరాజు రమణమాంబ
కూర్మితనూజుండ గురువుతానద్దంకి
 తిరుమలాచార్య శ్రీచరణపద్మ
భవ్యతీర్థమరందపానద్విరేఫాయ
 మానమానసుఁడను మాన్యహితుఁడ
పురుషోత్తమాఖ్యుఁడ భూదండవలె నీకు
 శతకంబుఁ గూర్చితి శాశ్వతముగ

తే. చిత్తగింపుము మీపాదసేవకుఁడను
భావజవిలాస హంసలదీవివాస
లలితకృష్ణాబ్ధిసంగమస్థలవిహార
పరమకరుణాస్వభావ గోపాలదేవ.

దేవరకోట సంస్థానములో సుప్రసిద్ధమైయున్న ఆంధ్రనాయకాలయము పూజాపురస్కారశూన్యమై హీనదశయందున్నపుడు పురుషోత్తమకవి మిగులఁ బరితపించి సుప్రసిద్ధుఁడు ప్రత్యక్షరూపుఁడగు దేవున కిట్టి విపరీతస్థితి చేకూరుటకుఁ గినిసి నిత్యోత్సవములు చేయించికొనక చేతఁగానివానివలె నూరకుంటఁ బ్రతిష్ఠగాదనియుఁ బూర్వకీర్తి నిలుపుకొమ్మనియు నిందాస్తుతులతో నీశతకమును ఆంధ్రనాయకునిఁగూర్చి రచించెను. ఇతఁడు మానసబోధశతకము. హంసలదీవి గోపాలశతకము భక్తకల్పద్రుమశతకము ప్రకృతాంధ్రనాయకశతకము వ్రాసినాఁడు. “మనసా హరిపాదములాశ్రయింపవే”యని యీకవి మానసబోధశతకము రచించితినని చెప్పుకొనుచున్నాఁడు. ప్రకృతము మానసబోధశతకమొకటి తాడేపల్లి పానకాలరాయకవికృతము కనఁబడుచున్నది. పానకాలరాయకవి చిత్తబోధశతకము వ్రాసెనుగదా! ఇఁక మానసబోధశతకమేల వ్రాయవలసివచ్చెను? పురుషోత్తమకృతికే యెవరేని కర్తృత్వము మార్చి

రా యని మేమూహించుచున్నారము. లేక పురుషో త్తముని మానసబోధశతక మంతరించినదేమో! నిశ్చయ మెఱుంగరాదు.

కాసుల పురుషోత్తమకవి దేవరకోట (చల్లపల్లి) సంస్థానమునకు క్రీ. శ 1791-లోఁ బట్టాభిషిక్తులైన శ్రీమంతు రాజా అంకినేఁడు బహద్దరువారి యాస్థాన కవి. కవిమునిమనుమ లిపుడున్నారుగావున నీకవినూ ఱుపాతికసంవత్సరములక్రిందట జీవించియుండును.

పురుషోత్తమకవికవిత మృదుమధురముగా శ్రావ్య ముగా సాధ్యమగునంతవఱకు నిర్దుష్టముగా నుండు ను. ప్రవాహపాతమున నాలయముచెడి పూజా పురస్కారము లంతరింప నాంధ్రవిష్ణునిగూర్చి యీ కవి శతకమువ్రాసి ప్రభువగు అంకినీడుగారికి భక్త్యు త్సాహములుగల్గించి యాలయ పునర్నిర్మాణమునకుఁ బ్రేరేపెను. కవులకవితాసహాయమునఁ జేయరాని పనులుండవనుట కిది యొక నిదర్శనము.

నందిగామ. 1-1-25 } ఇట్లు, భాషాసేవకులు,
శేషాద్రి రమణకవులు.

శ్రీ ర స్తు.

కాసుల పురుషోత్తమకవివిరచిత

# ఆంధ్ర నాయకశతకము.

---

సీ. శ్రీమదనంతలక్ష్మీయుతోరస్థ్సల!
చతురాననాండపూరితపిచండ!
దరచక్రఖడ్గగదాశరాసనహస్త!
నిఖిలవేదాంతవర్ణితచరిత్ర!
సకలపావననదీజనకపాదాంభోజ!
రమణీయఖగకులోత్తమతురంగ!
మణిసౌధవత్ఫణామండలోరగతల్ప!
వరకల్పకోద్యానవనవిహార!

గీ. భానుసితభానునేత్ర! సౌభాగ్యగాత్ర!
యోగిహృద్ధ్యేయ! భువనైకభాగధేయ!
చిత్రచిత్రప్రభావ! దాక్షిణ్యభావ!
హతవిమతజీవ! శ్రీకాకుళాంధ్రదేవ!.

సీ. వైజయంతీదామ! వర్ణితసుత్రామ!
శోభననామ! లోకాభిరామ!
కువలయశ్యామ! వికుంఠపట్టణధామ!
శ్రుతిహితనామ! దైవతలలామ!

కృతదైత్యసంగ్రామ! గీతార్థపరిణామ!
యదుకులాంబుధిసోమ! యఘవిరామ!
సంగరజితభామ! రంగద్గుణస్తోమ!
త్రిభువనక్షేమ వర్ధిష్ణుకామ!
గీ. దాసులము గామ నీపేరుఁ దలఁచుకోమ?
కోసరితిమి ప్రేమ కోరినకోర్కులీను. చిత్ర. 2

సీ. మానుషహార్యక్ష! మార్తాండసోమాక్ష!
త్రిభువనాధ్యక్ష! కౌంతేయపక్ష!
మదనకోటివిలాస, మంజులదరహాస!
శ్రీహృన్నివాస! కౌశేయవాస!
శార్ఙ్గకోదండ! పిచండభృతాజాండ!
వినుతవేదండ! రవిప్రచండ!
దీనశరణ్య! విద్విట్ఛేదనైపుణ్య!
భక్తానుగణ్య! దిక్ప్రభువరేణ్య!
గీ. సిద్ధసంకల్ప! యవికల్ప; శేషతల్ప!
నిష్కళంక! నిరాతంక? నిరుపమాంక!. చిత్ర. 3

సీ. గోవింద! ముచికుంద సేవితపాదార
వింద! నిత్యానంద! విశ్వతుంద!
శ్రీమంత! విజయలక్ష్మీకాంత! నిర్మల
స్వాంత! భక్తోద్యానవనవసంత!

యఘునాశ! కోటిసూర్యప్రకాశ! పరేశ!
విజితాశ! సన్మనోంబుజనివేశ!
సద్గుణగేహ! వాసవనీలసమదేహ!
బంధురోత్సాహ! సుపర్ణవాహ!
గీ. పండితస్తోత్రచారిత్ర! పద్మనేత్ర!
మధురమంజులభాష! సమస్తపోష!. చిత్ర. 4
సీ. శ్రీకాకుళము భక్తలోకచింతామణి
శ్రీకాకుళము సుకృతాకరంబు
శ్రీకాకుళము ధరాలోక వైకుంఠంబు
శ్రీకాకుళము మర్త్యసేవితంబు
శ్రీకాకుళము వేదసిద్ధాంతమహిమంబు
శ్రీకాకుళము హాతవ్యాకులంబు
శ్రీకాకుళము మహాక్షేత్రావతంసంబు
శ్రీకాకుళము సర్వసిద్ధికరము
గీ. తెలియ శ్రీకాకుళంబు నీదివ్యదేశ
మాంధ్రనాయక! నీవె శ్రీహరివి నిజము. చిత్ర.
సీ. ఇంద్రనీలచ్ఛాయ లీనునెమ్మేనిపైఁ
గనకాంబరప్రభ గ్రందుకొనఁగఁ
బర్వసుధాంశుశోభాసముజ్జ్వలవక్త్ర
మున నూర్ధ్వపుండ్రము ముద్దుగుల్క
నెగుభుజంబుల ధగద్ధగితాంగదద్యుతుల్
మూర్ధరత్నకిరీటమునఁ జరింప

వర్ణితోరస్థ్సలివైజయంతిక కౌస్తు
భాంతరశ్రీదేవియందమమర
గీ. రమ్ము దర్శన మిమ్ము ఘోరములఁ జిమ్ము
మభయ మిమ్ము భవత్తత్త్వ మానతిమ్ము. చిత్ర.

సీ. కలిగినప్పుడె కన్నతలిదండ్రు లెన్న నే
నిసువు మాటాడంగ నేర్చె జగతి
బయలిజగంబు లంబను నిజోదరమునం
దేబిడ్డ చూపించె నిద్ధరిత్రిఁ
దొడలపై ముద్దుగా నిడుకొన్న జనని కే
పసిపిల్ల కొండంతబరువు దోఁచెఁ
దల్లిచెంగటనుండి యిల్లిల్లుఁ జొచ్చి యే
కుఱ్ఱఁ డింతుల బల్మిఁ గూడ నేర్చె
గీ. నాబుడుత వీవెరా యబ్బ! యబ్బురంపు
కతలమారివి నీ వెఱుంగనివి గలవె? చిత్ర. 7

సీ. వరమిచ్చినట్టిశంకరుని కెగ్గు దలంచు
భస్మాసురునిపేరుఁ బాపినావు
తనయిల్లుఁ గాచుమున్గురుని బోరుటకుఁ బిల్చు
బాణుచేతులు తెగఁ బఱికినావు
తొలుమిన్కు లజుని మ్రుచ్చిలి గొన్నసోమకుఁ
జంపి విద్యలు ధాత కంపినావు
బలిమి దైత్యులు సుధాకలశము న్గొన్న వారి
వంచించి సురలకుఁ బంచినావు

గీ. నిఖిలదైవతకార్యముల్ నిర్వహించు
నీకు నిజకార్యము భరంబె నిర్వహింప?. చిత్ర. 8

సీ. అచటలే వని కదా యఖచేతఁ జఱచెఁ గ్రు
ద్ధత సభాస్తంభంబు దానవేంద్రుఁ
డచటలేవని కదా యస్త్రరాజం బేసె
గురుసుతుం డుత్తరోదరమునందు
నచట లేవని కదా యతికోపి నవిచెఁ బాం
డవు లున్నవనికిఁ గౌరవకులేంద్రుఁ
డచట లేవనికదా యాత్మీయసభను ద్రౌ
పదివల్వ లూడ్చె సర్పధ్వజుండు

గీ. లేక యచ్చోటులను గల్గలేదె ముందు
కలవు కేవల మిచ్చోటఁ గల్గుటరుదె?. చి. 9

సీ. అంచితాఖండదీపారాధనలచేత
దీపించు నెప్పుడు దేవళంబు
అగరుసాంబ్రాణిధూపార్పణంబులచేత
భవనం బదెప్పుడుఁ బరిమళించు
నతినృత్యగీతవాద్యస్వరంబులచేత
నెప్పుడుఁ గోవెల యెసకమెసఁగు
నఖిలోపచారసమర్పణంబులచేత
మొఱయు నెప్పుడుఁ దిరుమేను కళల

గీ. నిపు డొకించుక లోభిత్వ మెసఁగినట్లు
దోఁచుచున్నాఁడ విట్టియద్భుతము గలదె?. చి

సీ. భక్తిఁ జేసిన శిలాప్రతిమమాత్రమె గాని
హరి యిందుఁ గలుగునా యనెడువారు
స్వామి యిందుండిన సత్యంబుఁ జూపక
యుండునే యని పల్కుచుండువారు
బుద్ధావతారంబుఁ బూనినాఁ డఖిలంబుఁ
గని కనన ట్లుండు ననెడువారు
దేవతామహిమంబుఁ దెలియునో యేమేమి
నడుప నున్నదో యని నుడువువారు
గీ. నీకు నిత్యోపచారముల్ లేక యున్న
లోకు లిట్లాడుకొంద్రు పరా కిదేమి?. చిత్ర. 11

సీ. ధరనూటయెనిమిదితిరుపతులందు శ్రీ
కాకుళం బరయఁ బ్రఖ్యాత మేని
యాంధ్రనాయకుఁడవం చఖిలదేశంబుల
నిన్నుఁ గీర్తించుటే నిజమ యేని
వైఖానసోక్తికి వంచన రాకుండ
నెలలు చూపినమాట నిజము యేని
వైకుంఠుఁడవు స్వయంవ్యక్తిగా నర్చావ
తార మొందినమాట తథ్యమేని
గీ. వివిధపూజోత్సవములు నిర్విఘ్నములుగఁ
జేసికొనకున్న నీకుఁ బ్రసిద్ధి గలదె. చిత్ర. 12

సీ. మానితంబుగ గరుత్మద్ధ్వజారోహణం
బెప్పు డొనర్తువో సెప్పుమయ్య!

గరిమతో నీ తిరుకల్యాణసంభ్రమం
బెప్పుడెప్పుడో వేగ చెప్పుమయ్య!
రమతో మహాన్న తరథ మెక్కి తిరువీథు
లెప్పు డేతెంతువో చెప్పుమయ్య!
ధరణి నభ్యాగతదాసప్రజాబృంద
మెప్పుడు బలియునో చెప్పు మయ్య!
గీ. వత్సరోత్సవవీక్షణవాంఛ జనుల
కెపుడు ఫలియించునో యాన తీఁగదయ్య.! చిత్ర.
సీ. తగునట్లు తిరుమేను తా నామతింపుచు
మిన్న పీతాంబరం బున్న దనుచుఁ
గమలతోఁ బుట్టినకౌస్తుభం బదిపోవఁ
దక్కు సొమ్మది నీకుఁదక్క ననుచు
లలితరత్నద్యుతి మొలచినట్లు కిరీట
ముత్తమాంగముఁ బాయ కున్న దనుచు
మండితమాణిక్యకుండలంబులు కర్ణ
యుగళితోఁ బుట్టిన ట్లున్న వనుచు
గీ. నిందుకోన్నావు గడియించు నేరుపరివె
ప్రావలువ బ్రారువాణముల్ బ్రాఁతి యేమి? చిత్ర.
సీ. వంచన గాదె దివ్యక్షేత్రపతులలో
మంత్రార్థకృత్యము ల్మానియున్న?
నపకీర్తి గాదె లోకాలోకములయందు
వత్సరోత్సవములు వదలియున్న?

నగుబాటు గాదె యన్యమతస్థజనులలోఁ
నిజదాసకోటి మన్నింపకున్నఁ?
బరిపాటి గాదె యల్పజ్ఞానమతులలోఁ
దేవతామహిమంబుఁ దెలుపకున్న?
గీ. నేఁటిదా నీప్రతిష్ఠ? వర్ణించి చూడఁ
బాడి దప్పిన బలునిందపాలు గావె? చిత్ర. 15
సీ. తిరునాళ్ళతఱి వచ్చెఁ బహుపరివిధముల
నెలమి సామగ్రిఁ జేయింప వేమి?
సేవకు లందందు సేవింప భావింపఁ
దిరువీథుల రథంబుఁ ద్రిప్ప వేమి?
వృజిన మెల్లఁ దొలంగు నిజ మంచుఁ బ్రజ లెంచు
పరమప్రసాదంబుఁ బంచ వేమి?
దివ్యదేశం బది తీర్థంబు సార్థంబు
చక్రతీర్థము కృప సలుప వేమి?
గీ. హారము గావించి నీయస్వయంబు లెత్తి
కీర్తినిండఁగ వర్ణించి తెలుపఁబోతు. చిత్ర. 16
సీ. చెల్లింపఁ దగునె వ్రేపల్లెలోఁ గలవెల్ల
గొల్లయిల్లాండ్రను గొల్లగొనఁగ?
మెక్కంగఁ దగునె మున్నెక్కిండ్లలోఁ నుట్ల
కెక్కుపాల్వెన్నలు డొక్కనిండ?
మ్రుచ్చిలఁ దగునె మ ళ్ళుచ్చి జలక మాడు
మచ్చెకంటులకోక లిచ్ఛకముగ?

మ్రొక్కంగఁదగునె ముం దొక్క పువ్వనఁదాఁ
గక్కసించిన యాలి కక్కజముగ?
గీ. నిట్టి నగుబాటుపనుల నీ వెన్ని కలుగఁ
జేసినాఁడవు మంచిప్రసిద్ధుఁడవె. చిత్ర. 17
సీ. అబ్బురో! గలవా కాయక్లేశ మొనరించు
దేవాసురు లటుండ దివ్యరమను
దోఁచుకోఁ గలవా చేసాచి లోకము లాఁచి
బలిమహాదాతవైభవము లెల్ల
రాఁదీయఁ గలవా సత్రాజిత్తుఁ డీకున్న
మణిశమంతక మొక మమతఁ గొల్పి
నాటించఁ గలవా సన్నకసన్నని వనంబు
పెట్టు మ్రాన్పెకలించి పెరటిలోనఁ
గీ. దెచ్చుకొన వేమి వస్త్రాన్నదీపధూప
గంధతాంబూలములకైన గడన దెలిసె. చిత్ర.
సీ. తలను బింఛపుదండ ధరియించవలెఁ గాని
మణికిరీటముఁ బెట్ట మనుజపతివె?
గళమున వనమాలికలు పూనవలెఁ గాని
హారము ల్వేయ దేశాధిపతివె?
కరమున మురళి చక్కఁగఁ బూనవలెఁ గాని
శాతాసిఁ బూనంగ క్షత్రియుఁడవె?
తనువు గోక్షీరవాసన గుప్పవలెఁగాని
చందనం బలఁద రాజవె తలంప?

గీ. నెల్లలోక మెఱింగినగొల్లవాఁడ
వేది కులమింత రాజస మేమి నీకు?. చిత్ర. 19

సీ. కన్నవారల మున్ను గారాగృహంబున
విడిచి పాఱితివి నీ కడిమి యేమి?
పగవాఁడు పురిటిలోఁ బట్టి నెత్తుకపోవఁ
దమకించుచున్న నీధైర్య మేమి?
ముద్దుమన్నని గోప్యముగ నొండు బంధింపఁ
దెలియన ట్లున్న నీ తెగువ యేమి?
వైరిఘాటికి నోడి వనధిమధ్యమునందు
నిలు గట్టుకొన్న నీబలిమి యేమి?

గీ. విఱిగి తిరి గెన్నఁడెన్నఁడో తఱి యెఱింగి
యొరుల నడఁచితి వది యేమి భరము నీకు ?-చిత్ర.

సీ. భిల్లాంగనాదంతపీడితఫలభుక్తి
హేయంబు దోఁచలే దింత నీకు
సంక్రందనాత్మజస్యందనసారథ్య
మెరుసుగాఁ దోఁచలే దింత నీకు
గోపాలకానేకగోవత్సపాలనం
బెగ్గుగాఁ దోఁచలే దింత నీకు
వ్రజబాలికాముక్తవస్త్రాపహరణము
హీనమై తోఁచలే దింత నీకు

గీ. నుచ్చనీచంబు లెఱుఁగక యిచ్చఁజేయు
చేష్ట లివి భక్తహితమతిఁ జేసి తండ్రు. చిత్ర.

సీ. విమతభూపతు లెట్లు విముఖులై పాఱిరో
రాజపీఠం బెక్కరానినీకుఁ
గుంభినీధవు లెట్లు కూఁతుండ్ర నిచ్చిరో
కుల మొల్లకయె నీకు గోపకునకు
సుందరీమణు లెట్లు చూచి మోహించిరో
కప్పగు మైచాయ గలుగునీకు
దాసజనం బెట్లు దాస్యంబు సలిపిరో
తిరియువానిని మాఱుతిరియునీకు
గీ. మమత నీలీల లటు సూచి భ్రమసిరేమొ
తగుదు వే యిట్టిఘనతకు దంభరూప. చిత్ర. 22
సీ. విక్రమాక్రమితభూచక్రుఁడౌ హేమాక్షుఁ
బోం గణంచుటలు కోణంగితనము
కరగతామృతకుంభగర్వితాసురకోటిఁ
దూలఁగొట్టుటలు గయ్యాళితనము
కుచపూర్ణవిషదుగ్ధకుటిలయౌ పూతన
పేరుమాయించుట పిల్లతనము
కంసపురీద్వారగమనావరోధి యౌ
మదకరి నీడ్చుట మకురుతనము
గీ. వడిగలతనంబులౌ యివి? గడన యేమి
కొద్దిపను లివి నీ కిది పెద్దతనమె? చిత్ర. 23
సీ. కెరలి కంసుఁడు నిన్ను నలుకఁ గాచిన వాని
బారి సోదరిఁ ద్రోచి పాఱినావు

సరిపోర నరకు నోంచఁగలేక చేలివి
ల్లాలిచే నిడి దండ నలరినావు
తెగడి బంధువు లాజిఁ దిట్టికొట్టఁగ నోర్చి
వైదర్భిఁ జేపట్టి వచ్చినావు
దర్పకోద్ధతి కెంతొ తత్తరపడి నిజ
స్త్రీపదాబ్జములఁ జే మోపినావు
గీ. నీపరాక్రమ మిట్టిది నిఖిలజగము
రాజ్ఞ మీఱక నిల్చుట యద్భుతంబు. చిత్ర. 24
సీ. వ్రేపల్లెలో గొల్లవెలఁదులు గొట్టరా
దోడిదోడి యిల్లిల్లుఁ దూఱలేదా!
రాసకేళికయందు రమణులా యొందఱో
చుట్టిపట్టినఁ బాఱఁజూడలేదా!
పదియాఱువేలభూపకుమారికలు తేరి
పాఱఁ జూచిన మతి భ్రమయలేదా!
ప్రణయవాదంబున భార్యలా యెనమండ్రుఁ
గసరివేసినఁ గూర్మిఁ గొసరలేదా!
గీ. తలిరుబోఁడులయెదుటఁ దత్తరము గలుగ
నీవు పరరాజముఖమున నిలువఁ గలవె? చిత్ర.
సీ. ఆలు నిర్వాహకురాలు భూదేవియై
యఖిలభారకుఁ డనునాఖ్యఁ దెచ్చె
నిష్టసంపన్నురా లిందిర భార్యయై
కామితార్థదుఁ డన్న ఘనతఁ దెచ్చెఁ

గమలగర్భుఁడు సృష్టికర్త తనూజుఁడై
బహుకుటుంబకుఁ దన్నబలిమిఁ దెచ్చెఁ
గలుషవిధ్వంసిని గంగ కుమారియై
పతితపావనుఁ దన్నప్రతిభఁ దెచ్చె
గీ. నాంధ్రు బిడ్డలు దెచ్చుప్రఖ్యాతి గాని
మొదటి నుండియు నీవు దామోదరుఁడవె. చిత్ర.

సీ. కదలిరాయనిముద్దుకన్నియఁ బెండ్లాడి
యూఁచఁగా నిల్లటముండు టేమి?
సహజ నొక్కర్తెను షండపాండవులకుఁ
బెండ్లిఁ జేసితి వీవు పెద్దవేమి?
చిరరతిప్రౌఢను జిన్న బిడ్డని కీవు
గూర్చితి వారీతి గూడు నేమి?
యుగములనాఁటిపెన్మగువను ముసలన్న
కౌఁగిఁ జేసితివి తగుం దగు మఱేమి?
గీ. తెలియ నవ్యక్తుఁడవు గావు తెలిసికొన్న
నిట్టివాఁడని తెలియలే దెవ్వరికిని, చిత్ర. 27

సీ. నీజ్యేష్ఠపుత్త్రుఁ డెన్నికకురానియశాశ్వ
తపుఁ బనుల్సేయు సంతతము జగతి
వేరొక ముద్దుకుమారుఁ డందఱిమోహా
లతలస్త్రీపురుషుల లంకెఁ బెట్టు
నీతలోదరి లోకమాత పక్షపాత
దృష్టిఁ జంచలవృత్తిఁ దిరుగుచుండు

సీ వసనవ్యక్త్యాదినిబిడమాయావిధా
 నులఁ జేయు దెవ్వరిఁ దొలఁగనీక
గీ. నొకరికంటె గుణాధికు లొకరు మీరు
 ఇంతచక్కన దెలిసె మీయింటివరుస. చిత్ర.28
సీ. సకలంబు నీవయై యొకమఱ్ఱియాకుపై
 నిచ్చఁ బరుండునాఁ డెంత గలవొ!
తన బిడ్డఁ డని యశోదాదేవి పొత్తుల
 నిడుక ముద్దాడునాఁ డెంత గలవొ!
తక్కులమార త్త దక్కించుకొనఁగ ని
 న్నెత్తుక పెంచునాఁ డెంత గలవొ!
భయలేశ మెఱుఁగక బల్పాముపడగపై
 గంతులు వైచునాఁ డెంత గలవొ!
గీ. పరువు గలవాఁడ వేమి ప్రాఁబల్కులందుఁ
 దెలియ వరిముక్కముల్లంతగలవొలేవొ! చిత్ర.
సీ. కల్లరు ల్గాని వ్రేపల్లెవా రందఱు
 హర్షింప నచట నీయాట సాగె
మధురాపురీవరమనుజు లామోదించి
 మన్నింప నచట నీమాట సాగె
ద్వారకాపట్టణధన్యులు నినుఁ గోరి
 కొల్వఁగా నచట నీకొల్వు సాగెఁ
గరిపురధర్మజుం డురురాజసభ నిన్ను
 భూషింప నచట నీమురువు సాగె

గీ. నెఱుకమాలినవారు నీపరువుఁ దలఁతు
రేమి నీపొంకములు సాగు నేమి యచట?. చిత్ర.

సీ. దూడలలోఁ బెఱదూడ మేయఁగఁ జూచి
యట్టె పట్టుక చావఁగొట్టవలెనె
పాడవరావేగ నాఁబోతుకొమ్ములు పట్టి
విడువక దానిపై రుడుపవలెనె
ముక్కుతోఁ జెనకినకొక్కెరాయవిఁ బట్టి
వెరవొప్పఁగా మెడ విఱువవలెనె
తన్నుఁబోతని మృగాధమ మంచు నెంచక
తోడరి గార్దభమును ద్రుంపవలెనె

గీ. యేమి ఘనకార్యములు చేసి తిద్ధరిత్రి
నెన్నటికి నీ వొనర్చిన విట్టిపనులె చిత్ర. 81

సీ. కవ్వడి కెంత చక్కఁగబోధ చేసిన
నితరహింసాకర్మ మిష్టపఱుప
రాయబారం బెంతరసికత నడపిన
ననికి భారతుల నాయత్తపఱుప
విశ్వరూపం బెంత విమలతఁ జూపిన
నోర్వనికురురాజు నులుకుపఱుప
విలుఁ బట్టనని యెంతొ చెలిమిగఁ బలికిన
నవల సుయోధను నాసపఱుపఁ

గీ. బోరు చంపక చుట్టముల్ పోర నీల్గఁ
జూచుచుంటివి యేనాఁటిచుట్ట మీవు. చిత్ర.

సీ. శ్రీమద్వికుంఠపురీవరేశుఁడ వయ్యు
గొల్లపల్లెల నుండఁ గోరుటేమి
యక్షీణలక్ష్మీకటాక్షవీక్షుఁడ వయ్యుఁ
ద్రోవలే కింటింటఁ దోఁచనేమి
భూరిచతుర్దశభువనావనుఁడ వయ్యుఁ
గడువేడ్కఁ దొట్టెలఁ గాయనేమి
సన్మునిదేవతాసంభావితుఁడ వయ్యు
నాలగాపరులతో నాడ నేమి?
గీ. గొప్పలో గొప్పవాఁడవు కొలఁదిలోనఁ
గొలఁదివాఁడవు నిన్నెట్లు గొలువవచ్చు? చిత్ర.

సీ. దుర్యోధనుం డవధ్యుఁడ వంచు మానెఁ గా
కలుక బంధింపఁగాఁ దలఁప లేదె?
గోపాలుఁడవు పూజఁగొందువే రాయని
సభ నిన్నుఁ దిట్టఁడే చైద్యుఁ డెదిరి?
నీలాంఛనంబులఁ బోలుచిహ్నాలు దాల్చి
తానె నీ వనఁడె యుద్ధతిని బౌండ్రుఁ?
డెవ్వరుఁ బట్టలేరేను బట్టెద నంచు
యవనుండు దఱుమఁడే యాహవమున
గీ. నృపులు కొందఱు వెఱచిరే నీకు మున్ను
ప్రాణముల కాసపడరేని భండనమున. చి. 34

సీ. రాజు లెవ్వరుఁ బక్తిభోజన మిడకున్న
దాసునింట భుజించి తనియలేదొ?

బంధువు లెవ్వరు గంధ మీకుండిన
 మువ్వంకలది పూయ మురియ లేదొ?
దొర లెవ్వరును టూలసరము లీకుండినఁ
 దెలిసి మాలికుఁ డీఁగ నలర లేదొ?
ప్రభువు లెవ్వరు వస్త్రబహుమాన మీకున్నఁ
 దెచ్చియిచ్చినచాకి మెచ్చ లేదొ?
గీ. పాటి సేయంగ నేరాజు బంధుగుఁడవొ?
 మున్ను నీపస దెలిసిన దెన్న నేమి?, చిత్ర. 85
సీ. నాఁగలి రోఁక లన్నకు నిచ్చి శంఖాది
 పంచాయుధము లీవు పట్టినావు
తాటిటెక్కెంబు కోల్తలపెద్ద కెత్తించి
 గరుడధ్వజం బీవు గట్టినావు
వెలరాని కఱవోనివలువ జ్యేష్ఠున కిచ్చి
 కనకాంబరం బీవు గట్టినావు
మద్య మగ్రజునకు మత్తిలఁ ద్రావించి
 జున్నుబాల్ పెరుఁగీవు జుర్రినావు
గీ. తగవరివె యన్నదమ్ముల ధర్మమీవె
 తీర్పవలెఁగాని మఱియొండుతీర్పఁగలఁడె?, చిత్ర.
సీ. అప్పనంబులు గొను నఖిలదిక్కండలే
 శ్వరులచే వేంకటాచలనివాసుఁ
డరుదుగా నలువదా అవసరంబులు మహా
 భోగంబుఁ గొనునీలభూధ్రవరుఁడు

పానకంబాలు సాఁబాలు భక్తుల కిచ్చి
యొసఁగును మంగళాద్రీశ్వరుండు
పుట్టకొలంది మైపూఁతఁగాఁ గొను మంచి
గంధంబు సింహాసగప్రభుండు
గీ. సాటిసాములరీతి నిచోట నీవు
మూర్తిమంతంబుఁ జూపక కీర్తి గలదె?, చిత్ర.27
సీ. బొచ్చుచేఁపకు నైన మచ్చరం బున్నది
తాఁబేటి కైన సత్త్వంబు గలదు
డీకొన్న నడవిపందికిఁ గల్గు రోసంబు
తెఱవోటినరుఁ డైనఁ దెగువ సేయుఁ
బొట్టివానికి నైన దిట్టతనం బుండు
బాఁపని కైన దర్పంబు గలదు
చుంచురాజున కైన శూరత్వ మున్నది
ముసలికి నైనఁ జేవుష్టి గలదు
గీ. సిద్ధ మాభీరుఁడవు నీవె బుద్ధి నెంచఁ
గల్కివై యేమి సేయంగఁ గలవొ కాని?, చిత్ర.
సీ. మును నందగోవత్సములఁ గాయునప్పుడు
ననునయించిరె కంజజాదిసురలు ?
విటచోరచేష్టల వ్రేపల్లెఁ దిరుగునీ
దగుమ్రోల నచ్చర లాడినారె ?
వరరథాశ్వముల సంగరవీథిఁ దోలునాఁ
డెంచి దిక్పతులు భావించినారె?

మగధేశుదాడికి మధుర వీడిననాఁడు
దేవర్షు లెల్లఁ గీర్తించినారె?
గీ. యల్పునిగ నెంచినారె లోకైకనాథ
నాథునిగ నెంచినారె మున్ధరణిఁ జెపుమ?, చిత్ర.

సీ. పూతనాకుచకుంభపూర్ణవిషస్తన్య
పాయివై బ్రదికినభాగ్యమేమి?
కాళియాశీవిషగ్రసదప్రమాదంబు
గడచి జీవించిన ఘనతయేమి?
చాణూరమల్లదోస్తంభ ఘట్టన కోర్చి
లబ్ధజయుఁడ వైన లాభ మేమి?
సాళ్వరాజామోఘశక్తిప్రయోగంబు
మరలించుకొనిన సామర్థ్యమేమి?
గీ. బడుగుదాసరివలె నన్నవస్త్రములకుఁ
బరుల కాశించి యిచట నీవంతమేమి?, చిత్ర.

సీ. పట్టి గొల్లది రోటఁ గట్ట నోపిననీకు
రోసంబు లేదన్న నీసు గలదె?
జారచోరాదిచేష్టలఁ బ్రవర్తిల్లునీ
కపకీర్తి యన్న భయంబు గలదె?
భార్యచేఁ దన్నులుఁ బడ్డవానికి నీకు
లజ్జ లేదని యన్న లాఘవంబె?
కుడంటులేదని కొసరి మెక్కిన నీకు
హీనత యెంచిన న్యూన మగునె?

గీ. కోరి దాసులు నిన్నెంత దూఱుచున్నఁ
బంత మున్నదె నీ కిసుమంత యైన ?, చిత్ర. 41

సీ. కడు దొంగతనమునఁ గని తల్లి వైచినఁ
దనబిడ్డనిఁగఁ బెంచె నిను యశోద
జనని గర్భము డించుకొనిన వేఱొకతల్లి
కడుపుఁజేసికొనంగఁ గలిగె నన్న
తండ్రివివాహయత్నముఁ జేయ నొల్లక
తగులుక వచ్చె నీధర్మపత్ని
యన్న రారాజుకీనున్న నీసోదరి
యింటికి జోగిరా నంటుకొనియె

గీ. నిట్టినీసంప్రదాయంబుగుట్టుబెట్టు
రట్టు సేయుదుఁ గనుము నాభట్టుతనము, చిత్ర.

సీ. పక్షంబు గల దండ్రు పాండుపుత్త్రులయందుఁ
బాండవుల్ పడినట్టిపాటు లేమి!
పూర్వజన్మమునందుఁ బూజించె గజ మండ్రు
గజరాజు పొందినగాసి యేమి!
యలకుచేలునకు బాల్యస్నేహితుఁడ వండ్రు
నెటుఁ గుచేలుఁడు పడ్డనెవ్వ లేమి!
ప్రహ్లాదుఁ డాజన్మభక్తియుక్తుం డండ్రు
ప్రహ్లాదుఁ డొందినబాధ లేమి!

గీ. యెంత యాలస్యమున వారి నేలినాఁడ
విట్టిదే నీదయారసం బెంచి చూడ, చిత్ర. 43

సీ. అనఘుమహా విప్రసత్త్రాన్న మెంగిలిఁ జేసి
తీవె ముఖ్య గ్రతుభోక్త నేనె యనుచు
సవతితల్లికొమాళ్ళ సమయించి తండ్రికిఁ
దలుగని రాక్షసాంతకుఁడ ననుచు
బంధువు లన్యోన్యవైరానుహతులుగా
నడచితి భూభారహారి ననుచు
బలిమి నన్యస్త్రీలఁ బట్టితి వెందఱి
నష్టలద్బ్రహ్మచర్యమతి ననుచు
గీ. లోకమున నడ్డ మెవ్వారు లేక యునికి
హద్దు లేకిట్లు నడచితి నళుకుమాలి, చిత్ర. 44

సీ. ఆదియోగ్యాంతరంగాలానబంధంబు
వదలించుకొన నీకు వశముగాదొ!
వేదాంతసత్కృదచుంబితులమంత్రావర్ణ
నల గుహనుండి రా నలవిగాదొ!
నిమిషార్థనిమిషాదినిత్యవేళాచక్ర
గతి నిరోధించి రాఁ గ్రమము గాదొ!
నక్రకంటకపంకవత్కూపరజనమనః
కాపథంబులను గా ల్మోపరాదొ!
గీ. యేమి యాలస్య మిది నీకు నేల సకల
జంతుసంతానరక్షావిచక్షణునకు, చిత్ర. 45

*సీ. కఠిన స్తనంబుల ఘట్టించి దట్టించి
జడలచే మోది నుద్దాడల నదిమి

పలుగంట్లు చేసి గోరుల నాటి దొమ్మిగా
యువతీసహస్రంబు లుపరతాది
బంధనంబుల నిన్నుఁ బైకొని తమిరేఁచి
రమియింప నిదురింప రాక నాఁటి
బడలిక దీఱ నాపఁగరాని సుఖనిద్రఁ
బవళించియున్నట్టి భావ మిచటఁ
గీ. దోఁచుచున్నది సంఫుల్లతోయజాక్ష!
మేల్బళా! యింక జాగేమి మేలుకొనవె, చిత్ర.

సీ. నీబొడ్డుదమ్మిలోనికిఁ జొచ్చి చూచిన
నలువకు నీలోఁతు దెలియకున్నె?
బహుసహస్రాంగనాగృహముల నినుఁ గన్న
మునిరాజు నీమాయఁ గనకయున్నె?
నీవిశ్వరూప మెన్నికఁ జేసి పొడఁగన్న
నరుఁడు నీయురువుదా నెఱుఁగకున్నె?
తనమనఃపీఠి ని న్ననిశ మారాధించు
హరుఁడు భవత్తత్త్వ మరయకున్నె?
గీ. గరువ మేటికి నీమర్మ మెఱుఁగ రనుచుఁ
దెలిసిన మహాత్ములకు నైనఁ దెలియకున్నె?, చిత్ర.

సీ. పురుషాకృతిగ నిన్ను గుఱుతుఁబట్టఁగరాదు
స్త్రీమూర్తి వనుచును జెప్పరాదు
పరగ నపుంసకభావ మెన్నఁగరాదు
రూపంబు గల్గ దెఱుంగరాదు

గుణవంతుఁడ వటంచు గణుతింపఁగారాదు
మర్యాద దెలియ నేమతికిరాదు
కులజుఁడ వనుచు నిక్కువముఁ జెప్పఁగరాదు
స్థల మెక్కడనొ కాని తెలియరాదు
గీ. వస్తునిర్దేశ మొనరింప వశము గాని
నిన్ను వర్ణింపరాదయా నిశ్చయముగ, చిత్ర.
సీ. నమ్ముదు రేరీతి నారదు నాత్మజు
మానినిఁ జేసినమాయవానిఁ?
దలఁతు రేరీతి నల్దలలవయ్యాము నోలి
బొద్దుదమ్మినిఁ గన్న పురుషమణిని ?
భూషింతు రేరీతి పుష్పబాణవిరోధి
విషయభ్రమితుఁ జేయువేసగాని ?
భాషింతు రేరీతి బ్రహ్మాదినుశకప
ర్యంతంబు గలిగినపింతవాని?
గీ. నిన్నెఱిఁగెఱింగి యందఱు సన్నుతింతు
రెవ్వరికి నీవు కావలె నెంచిచూడ!, చిత్ర. 49
సీ. ఎక్కడ నీకన్న దిక్కు లేనట్లు ని
న్నర్చింతు రబ్జగర్వాదిసురలు
మఱి యెందు గతిలేనిమాడ్కి మహామును
ల్నీయందె లక్ష్యము ల్నిలుపుకొందు
రిలఁ దరణోపాయ మెందున లేనట్లు
సజ్జనుల్ నీకథల్ చదువుకొంద్రు

పగతుర మెయ్యెడ బ్రతికెద మన్నట్లు
దునిసిరి నీచేత దనుజు లెల్లఁ
గీ. దత్త్వమరసిన శుద్ధబుద్ధస్వరూప
మింత యధికార మెన్నటిదేమి చెపుమ?, చిత్ర.

సీ. ఆడించెదవు బొమ్మలాటవాఁడునుబోలె
సర్వచరాచరజంతువులను
గనుకట్టుఁ గట్టెదు గారడీఁడునుబోలె
మిథ్యాప్రపంచంబు తథ్యముగను
వేర్వేఱఁ దోఁతువు వేషధారియుఁబోలె
బహువిధదేవతాభద్రకళలఁ
దెలివి మాన్పుదువు జక్కులవానిచందానఁ
బ్రజల సంపద్రంగసల్లిఁ జేర్చి
గీ. ఇట్టివేకద నీవిద్య లెన్నియైన
నింక నేమిట ఘనుఁడవో యెఱుఁగరాదు, చిత్ర.

సీ. కూరిమి నల తంతెగొట్టుసన్యాసితో
ముచ్చటించెద వేమి పుణ్యమూర్తి
సాటిగా వెలిగొండపీటిజంగముచెల్మిఁ
ఖచరింతు వేనాఁటిబాంధవుండు
వెలిపాఁపపాన్పుపై వేడ్కతోఁ బవలింతు
వదియేమి భోగిభోగాంతరంబు
పొరుగిండ్లకే ప్రొద్దుఁ బోరాఁ దలఁచునింతిఁ
బాయ కుండెద వేమిభాగ్యలక్ష్మి

గీ. మంచిసహవాసములు గల్గె నెంచి చూడ
నీకె తగ నట్టివారితో నెనరు నెఱప, చిత్ర. 52

సీ. అఖిలపోషకుఁడవ న్నాఖ్యమాత్రమె కాని
కర్తవు నీవె భోక్తవును నీవె
యక్షరుండ వనుప్రఖ్యాతిమాత్రమె కాని
చర్చింప వేఱొండు సాక్షిగలఁడె
సుగుణాబ్ధివని నిన్ను స్తుతి యొనర్పుటె కాని
నిర్గుణుం డెవ్వఁడు నీకు మించ
విశ్వాత్ముఁడ వటంచు వినుతించుటయె కాని
చొచ్చి నిన్నెవ్వఁడు చూచినాఁడు
గీ. వినికిడియె గాని నిన్ను నీ విశ్వములను
మొద లెఱుంగుదు రే నిజంబునకుఁ బిల్వ, చిత్ర.

సీ. ఒకగుణంబున నీవె సకలప్రపంచంబుఁ
గల్పించితి వభూతకల్పనముగ
వేఱొకగుణముచే విశ్వవిశ్వప్రాణ
రక్షణం బొనరింతు వక్షయముగ
మఱియొండు గుణముచే మండలంబులు గూడఁ
జెఱిపి వేయుదువు నిశ్శేషముగను
నిర్గుణంబున నీవె నిరవకాశంబుగాఁ
బట్టకయుందువు బయలు మెఱసి
గీ. గుణ మొకటిగాదు తెలిసిన గుణము లేదు
చేరి నినుఁ గొల్వరాదు వచింపరాదు, చిత్ర. 54

సీ. జీవిని జీవి భక్షింపఁ జేసితి వింతె
కొనిపెట్టినావె చేతనుల కెల్లఁ?
జేసినంత భుజింపఁ జేసినా వింతెకా
కెక్కువ లెవ్వరి కిచ్చినావు?
కర్మసూత్రంబునఁ గట్టి త్రిప్పెదవుగా
కిచ్చ నొక్కనిఁ బోవ నిచ్చినావె?
వెసఁ బృథక్ప్రకృతుల వేఱుఁ బెట్టితివి గా
కందఱి కైకమత్య మిడినావె?
గీ. తెలిసె నీ రక్షకత్వంబు దేవదేవ!
వేఱె గతిలేక నిన్ను సేవింపవలసె, చిత్ర. 55
సీ. నీరుపట్టుగ నుంట నారాయణుఁడ వందు
నారాయణాఖ్యాధికార మేమి?
బలిసి యంతట నీవె గలుగ విష్ణుఁడ వందు
రావిష్ణునామప్రభావ మేమి?
ముగురు నీవై వెలుంగఁగఁ గేశవుఁడ వందు
కేశవాభిఖ్యాప్రకాశ మేమి?
సిరికి మగండవై మెఱయ శ్రీపతి వందు
శ్రీపతినామప్రసిద్ధి యేమి?
గీ. పెట్టుపేరు లనేకముల్ పుట్టుపేరు
గుఱుతెఱింగిన నీమూల మెఱుఁగవచ్చు, చిత్ర.
సీ. వేఁడని చూడక విపినవహ్నిజ్వాలఁ
ద్రావెదో తేనియఁ ద్రావినట్లు

భారమం చనక గోవర్ధనపర్వతం
బెత్తెదో పూబంతి యెత్తినట్లు
విషపుంజ మనక నాభీలాజగరజిహ్వఁ
జింపెదో ప్రాబట్టఁ జింపినట్లు
వెస నసాధ్యం డని వెఱువక నరకుని
నఱకెదో పార్వేఁట నఱికినట్లు
గీ. భక్తసంరక్షణత్వరాపరవశతను
జేసినావేమొ యూరక సేయఁగలవె?, చిత్ర. 57

సీ. వత్సాపహరణగర్వము మాని యజుఁడు దా
నపరాధి ననుచు సాష్టాంగ మెఱఁగె
భవుఁడు బాణుని కాఁచి బాసటయై వచ్చి
భక్తునిఁ బట్టిచ్చి ప్రణుతిఁజేసె
వజ్రి శిలావృష్టి వర్షించి లజ్జించి
తప్పుఁ జేసితి నంచు దండ మిడియె
సమవర్తి భీతి నంజలిఁ జేసి యాత్మలో
కస్థితు గురుపుత్త్రుఁ గాను కిచ్చె
గీ. క్షోణిఁ బుట్టుకమాలినగొల్లవాని
నిన్ను నావేల్పు లోడింప నేర రేమి?, చిత్ర .58

సీ. కొనముట్ట హెచ్చుతగ్గుల ప్రాఁతసుద్దుల
తాతపుస్తక మొకఁ డాతతాయి
మ్రుచ్చిలి సీటిలోఁ జొచ్చి డాఁగిన వాని
పావన మేమి! వెంబడిగఁ బెద్ద

కోఁటవిమానంబవై యాఁటోండుసంభ్రమ
ల్నిముసంబులో నీఁది నెమకి వాని
డొక్క వ్రక్కలు గాఁ గఱుక్కున బరిఁ గోసి
కడలేనిసుడువు లెక్కటికి నోట
గీ. మాట వెళ్లనివానికి మగుడ నిచ్చి
యింతపనికిని నవతార మెత్తితేవు, చిత్ర. 59

సీ. అబ్ధిపయఃపాత్ర మద్రిరాణ్మంథాన
మహిరాజగుణము దా రమరఁ గూర్చి
యమృతాభిలాష దేవాసురుల్ మథియింప
గిరి మున్గఁ గచ్ఛపాకృతి వహించి
నిర్వహించుట గాని సర్వకార్యములలోఁ
బక్షభేదముఁ జేసి పల్కు టాస
కొల్పి దైత్యులనోరుఁ గొట్టి యాదిత్యుల
కమృతాన్న మిడితి వాయమరులందుఁ
గీ. బక్షపాతివి గావె? యభక్తిఁ బడిరి
నమ్ముదురె యానికాటు లెన్నటికి నిన్ను?, చిత్ర.

సీ. ఉక్కునఁ బసిఁడికన్నరక్కసుఁ డొకఁడు ప
ల్దిక్కు లొరిచి బొల్లిపక్కిమావు
నెక్కు రాతెక్కుడఁ జిక్కఁడు నంచునీ
యిక్కువ లరయంగఁ గిక్కురించి
నక్కితి విలక్రిందఁ జొక్కపుఁ బందివై
కొక్కరింపుచు నాతఁ డక్కడికిని

మొక్కరింపఁగఁ జొరఁ బొక్క లేకట వాని
డొక్క గఱుక్కునఁ జెక్కిపట్టి
గీ. నొక్కి పుడమింతనీటిపై కెక్కఁదీయ
మక్కువ దనర్ప నది యేమి రక్కరింపు?, చిత్రం.
సీ. అయవారు చదివించినట్లుగాఁ జదువక
మఱికొట్టి తిట్టఁగ వెఱవుఁ గొనక
తనయుఁ డెంతో పరధ్యానంబుగా నున్నఁ
దండ్రి వల్దని చెప్పఁ దగఁడె ధాత్రి
నీకుఁ గోపం బేమి నృహరిరూపంబున
స్తంభంబులోఁ బుట్టి చటులనేత్ర
దంష్ట్రానఖప్రభదహనకీలలఁ బోలి
భగ్గు రనంగఁ బైఁ బడి హిరణ్య
గీ. కశిపుఁ దునుమాడి ప్రహ్లాదుఁ గరుణ నేలి
తండఱికసమ్యామయ్యె ని న్నృపుడె కనఁగ, చిత్రం.
సీ. కశ్యపుఁ డదితి నిన్గన్నవారలు గారె
పెంచిరే మరుగుజ్జుబిడ్డ వనుచుఁ
గుండిక దండంబు గోఁచితో వచ్చిన
కపటవటుండు నిక్కముగ భూమి
సురుఁడు గాఁ డని యాత్మ గురుఁ డీయ వలదనఁ
గరుణించి బలిదాత కామితార్థ
మొసఁగంగ నభివృద్ధి నొంది మే లోర్వక
ధర్మంబు నాల్గుపాదముల జరుపు

గీ. నట్టిదాతను దిగఁ ద్రోక్కి యతనిసిరులు
దెచ్చి కులగోత్రభేదికి నిచ్చకంబొ, చిత్ర. 63
సీ. జపతపోనిష్ఠుఁడౌ జమదగ్ని సుదయించి
కరము దారుణవృత్తిఁ గత్తి గట్టి
కినుక రాజద్రోహమునకు శంకింపక
సకలభూపతులగొంతుకలు గోసి
కార్తవీర్యార్జునుకరసహస్రం బొండు
తటి గండ్రగొడ్డంట నఱికి వైచి
వసుధపై రక్తప్రవాహంబు లొనరించి
తజ్జలంబులఁ బితృతర్పణములు
గీ. సేసి యిల విప్రులకు ధారఁ బోసినట్టి
కీర్తియే కాని బ్రాహ్మణకృత్య మగునె?, చిత్ర.
సీ. తా వచ్చెద నటంచు ధైర్యలక్ష్మి మహీజ
వెంట రా నడవికి వెడలినావు
సుగ్రీవుఁ డున్నచో సొమ్ముఁ దా నిడ సీత
యాజాడ నతనిపొం దతికినావు
ముందు జానకి లంక మూర్ఛించి చొచ్చి నీ
దెచ్చినరిపుల సాధించినావు
వైదేహి భవదంకవసతిఁ గూర్చున్నచో
భువనసామ్రాజ్యముల్ పొందినావు
గీ. గట్టిగా మైథిలినిఁ జెట్టఁ బట్టి నట్టి
పౌరుషము లబ్బె నేనాఁటిపూరుషుఁడవొ, చిత్ర.

సీ. ధర్మవిఘాత మిద్ధర నీ వొనర్చిన
మూఁడులోకంబులు మ్రొసె నపుడె
జనకునికూఁతు నిచ్చను బెండ్లియాడంగ
నరనాథుకోటులు నవ్వె నపుడె
పుణ్యజనంబులఁ బోరి బాధింపంగ
సుర లద్భుతము నొంది చూచి రపుడె
సంతతాశ్రితవిభీషణు రాజుఁ జేయంగ
నల రవీందులు సాక్షి నిలిచి రపుడె
గీ. మంచినడవడి నడిచినా వెంచిచూడఁ
గీర్తి గలమూర్తివే యిట్టివార్త లరయ, చిత్ర.

సీ. సన్ముని నధ్వరసాఫల్యుఁ గావింప
జానకీపరిణయోత్సవము గలిగె
రవినందనునిఁ గీశరాజ్యాధిపతిఁ జేయ
సేతుబంధనకీర్తిఁ జెందఁగలిగె
బహుదేవతాస్త్రీల బందిగంబులఁ బాపఁ
జెఱ నున్నవైదేహిఁ జెందఁ గలిగె
నలవిభీషణుని లంకాధినాథునిఁ జేయ
నెలమి నయోధ్య నీ వేలఁ గలిగె
గీ. నబ్బె నీకుఁ బరోపకారైకఫలము
లంతియే కాక నీచేత నైన దేమి?, చిత్ర. 67

సీ. ఒకపినతల్లి మే లోర్వలే కనిచిన
విపినంబులకుఁ బోవు వెట్టి గలఁడె?

తండ్రి మృతుం డైనఁ దనరాజ్య మత్తఱి
నేల రాకుండని బేల గలఁడె?
యనుజుండు వలదన నాలిమాటలు విని
చెడుగిట్టిఁ బట్టఁ బోవెడఁగు గలఁడె?
పరదేశముననుండి బలవద్విరోధంబు
బలిపించుకొన్న వెంగలియుఁ గలఁడె?
గీ. నీవు సేసినపను లిట్టి నేరుపరివె
జగదుపద్రవ మెట్లు పోఁ జఱచినావొ, చిత్ర. ౬౫

సీ. నినుఁ గోరి కన్నతండ్రిని నీనిమిత్తమై
చింతించి మృతిఁ బొందఁ జేసినావు
నిను వని న్సేవింప ననుజు నాఁకటి కేమి
యొసఁగ కీవే పండ్లు మెసఁగినావు
నినుఁ గవు ల్గొల్చి తల్చినకార్య మీడేర్పఁ
బిదప వారలఁ జెట్లఁ బెట్టినావు
నినుఁ బాయ కడవికిఁ జనుదేర నిల్లాలి
నొరుపంచఁ గొన్నాళ్లు లుంచినావు
గీ. రాజకళఁ జూచి నిన్నొకరాజు వనిన
మానుషం బేది? యిదియంత మాయగాని, చిత్ర.

సీ. కులగురుద్వేషి నొజ్జలుగ వెన్కాని కాచి
విప్రురమంత్రము ల్నేర్చినావు
పూర్వదేవతలు కాపుర మున్నపురియందు
వంచించి యగ్గిఁ బెట్టించినావు

తాతలతరమునఁ ద్రవ్వించినపయోధి
పేరుగాఁ గొంత పూడ్పించినావు
మోసమౌ టెఱుఁగక మోహించి వచ్చిన
యెలనాగముక్కుఁ గోయించినావు
గీ. బళిర ! నీవంటిధార్మికుఁ బ్రస్తుతింపఁ
గొదువ లింకేమి కైవల్య మెదుటవచ్చు, చిత్ర.
సీ. శౌర్య మెక్కించి విశ్వామిత్రుఁ డూరకఁ
దోడరింపఁ దాటకఁ దునిమినావు
వైదేహి వాక్యనిర్బంధంబుఁ ద్రోయలే
కతిముతి మారీచు నతికినావు
వెనుకంజ వైచిన విడునక సైకిరా
సరుడుగా ఖరుతలఁ దరిగినావు
మొఱ్ఱో యనుచు దేవమునులు వా రెన్నాళ్లొ
యనుసరింప దశాస్యుఁ దునిమినావు
గీ. కాని రోసంబు గలదె నిక్కముగ నీకు?
మనసు మెత్తనివాఁడ వేమనఁగ వచ్చు?, చిత్ర.
సీ. కొంచెపుఁబని దాసి నించుకదండింపఁ
బగఁబట్టి యది యెన్ని పాట్లు వెట్టె
బలిమినిఁ బట్టి శూర్పణఖ నాసికఁ గోయ
నది నీకుఁ బిదప నెం తలఁతఁ దెచ్చెఁ
జిన్నతనంబునఁ జెనకి పోఁ దోలిన
మారీచుఁ డోనరించె మాయ లెన్ని

నిరపరాధునివాలి నురుశరాహతిఁ గూల్చి
వానియిల్లా లెంత వగచి తిట్టె
గీ. స్వామివై యేమి యెఱుఁగవు స్వల్పకార్య
కారణంబున నెన్నెన్నికతలు పుట్టె, చిత్ర. 72
సీ. నీపేరు వినుటకే యోపక చెవి గంటఁ
గట్టుకున్నాతనిఁ గావనేమి?
కలన నీతోఁ గత్తిఁ గట్టుకపోరాడు
వాని సోదరునిఁ బ్రోవఁగఁ బనేమి?
బాధింపఁ దగుమహాపాతకుం డటు చేరి
నీవాఁడ నంటె మన్నింప నేమి?
మాయవేసముల నీమర్మ మారయుచున్న
విమతదూతలఁ బట్టి విడువనేమి?
గీ. పతితశరణాగతావనప్రకటదీక్ష
లోకముల కబ్బురంబుగ నీకె కలదొ?, చిత్ర. 73
సీ. పఱపిన శస్త్రంబె బహుముఖంబుల దైత్య
వాహినీమర్మము ల్వ్రచ్చి వెడల
ముందు దూసిన బాణమునకన్న సరిమించి
వెనుకమ్ము దైత్యుల విఱుగఁ బొడువ
నేసినమార్గణం బెదు రెక్కి యితరాస్త్ర
మడఁచి క్రవ్యాదుల మగుడఁ జేయ
నిగిడించినశరంబె నిర్జరారులఁ ద్రుంచి
తొడిఁదొడిఁ దనకుఁ దా దొనకుఁ జేరఁ

గీ. దొలఁగి రసురులు కొంత నీబలిమి దెలిసె
ముష్టి నీ వెంత నీయస్త్రములదె వింత, చిత్ర. 74

సీ. అడవిలోఁ బెరువర్ల నుడుగక తినుచున్న
యాఁడుదాని వధించు టర్హ మగునె?
చిక్కినవారికిఁ జేతు లెంతయుఁ జాఁచు
మొండివాని వధింప ముఖ్య మగునె?
యెక్కడెక్కడ నైన నేఱుక తినుకాకి
కన్ను బోఁ బొడుచుట ఘనగుణంబె?
కడు ప్రేటుఁ బడి గడ్డి కఱచినమారీచుఁ
దఱిమి బాధించుట నెఱతనంబె?
గీ. యెన్ని రేరాజు లొనరించి రిట్టిపనులు?
చేసితివి యింక నెద్దేని సేయఁగలవు!, చిత్ర. 75

సీ. రాజకార్యపరుండు తేజోబలాధికుఁ
డాంజనేయుఁడు భృత్యుఁ డగుటఁజేసి
యమితశౌర్యుఁడు ప్లవంగమకులేశుఁ డినజుఁ
డఱలేనిస్నేహితుఁ డగుటఁజేసి
విమతమర్మజ్ఞుండు విశ్వాసభరితాత్ముఁ
డల విభీషణుఁ డాప్తుఁ డగుటఁజేసి
సుమనస్కు లమనస్కు లమృతవాక్యంబులఁ
బొసఁగ నాశీర్వదించుటనుజేసి
గీ. లంక సాధించితివి గాని లావుచేత
నిర్జరారుల గెలువంగ నీతరంబె?, చిత్ర. 76

సీ. నడుమఁజాల దని జానకి నెత్తుకొని ముందు
నడచుని రాఘుని నణఁకుటేమి?
చనవున వైదేహిచను బిడ్డవలె నోటఁ
బట్టిన యైంద్రి కణ్గొట్టుటేమి?
సీత సంతోషింపఁ జిత్రవేషముఁ దాల్చి
తిరుగుమారీచుని నణఁకుటేమి?
తల్లినివలెఁ దెచ్చి ధరణిజను నశోక
వని నిల్పు రావణుఁ దునుముటేమి?
గీ. కోప మిటులేమి? వారు మహాపరాధు
లైనమ భక్తిప్రసాదార్హు లగుటయేమి?, చిత్ర.77
సీ. పరరాజ్యకాంక్షలోఁ బట్టకుండెద వైన
సుగ్రీవునగరంబుఁ జూడరాదె?
పరధనంబున కాస పడకయుండెద వైన
నాలంక నొకతాయి యంటరాదె?
పరయోషపై నిచ్చఁ బాయకుండెద వైన
నలశూర్పణఖముక్కు నిలుపరాదె?
పరదానవులఁ ద్రుంపఁ బంతగించెద వైన
మూల దైత్యులఁ దోలి పుచ్చరాదె?
గీ. చేసిన ప్రతిజ్ఞలో నొండు వీస మైనఁ
దప్పవోకుండ నడచినధార్మికుఁడవో!, చిత్ర.78
సీ. నిర్దయాత్ములె కాని నిత్యాగ్నిహోత్రాది
కర్మనైష్ఠికు లైనఘనులు గారె?

శుచిశూన్యులే కాని శ్రుత్యాదిపాఠక
ప్రకటవేదార్థబోధకులు గారె?
సత్యహీనులె కాని చంద్రశేఖరపాద
పద్మపూజానందపరులు గారె?
మాయికులే కాని మంత్రప్రయోగోప
సంహారణక్రియాచణులు గారె?
గీ. కులము బ్రాహ్మణ్య మగు దైత్యకులము నెట్లు
గూల్చితివి బ్రహ్మహత్యకుఁగొంక కహహా!, చిత్ర.

సీ. ఒక్కవ్రేటునఁ గూలునో వాలి బలశాలి
చెట్టుమాటొగ్గి వేసితివి గాని
మొనసి నీల్గునె పక్షిముఖుఁడు తన్నాభికా
మృతకుంభ మగలఁ గొట్టితివి గాని
కుంభకర్ణుఁడు రణక్షోణిలోఁ దీఱునే
తీఱని నిద్ర నెదిర్చెఁ గాని
చిక్కునే యింద్రజిత్తుక్కున సోదరుం
డశననిద్రలు మాని యడఁచెఁ గాని
గీ. యింత జాయంబు లెఱుఁగుదు వందువలన
మడిసి రసురులు నీచేత మడియువారె?, చిత్ర. 80

సీ. మొసలిఁ బెట్టినకస్తి మొఱ్ఱఁబెట్టినహస్తి
రక్షించితివి నన్ను రక్ష్యమేమి?
తులువ పల్వురిలోన వలువ విప్పఁగఁ జాన
సిగ్గుఁ గాచితి నన్నుఁ బగ్గె యేమి?

బలువు శాపముచేత బండఁబాఱిననాతి
అంకుఁ బాపితి నన్ను బింక మేమి?
పెద్దమోఁదినభీతి బెగడివచ్చిన కోఁతి
కండఁ జేసితి నన్ను యంద మేమి?
గీ. భవభయంబున నిన్నెంత ప్రస్తుతింపఁ
గరుణఁ జేపట్టలేని నీఘనత యేమి?, చిత్ర. 81
సీ. నీచువాసనచేత నీటిలో నుండుట
యెక్కు వప్పాలను జారయెత్తుకొనుట
కడుపాఁకటికిఁ దుంగకాయలు మెక్కుట
యని నోరు దెఱచి వెల్లఱచుచుంట
సిరి గల్గి బిచ్చపుఁజిప్పఁ జేపట్టుట
చేకత్తి పరరాజుచేతి కిడుట
పట్టణప్రజకుఁ జెప్పక పాఱిపోవుట
కల్లుద్రావి నిను నీవె తెలియకుంట
గీ. ప్రాసువై యుంట గుఱ్ఱపుమనిసివంట
పుడమినాడిక సేయక విడువ నిన్ను, చిత్ర. 82
సీ. ఖరు నాజిలోఁ జొచ్చి శర ముచ్చి పో నేయ
వెనుకకు లంఘించి వెఱచె ననిరి
యనిఁ బాఱునో కోఁతి యని ప్రాఁనిమాటున
నేయ వాలినిఁ బొంచి యేసె ననిరి
గరుడధ్వజుం డన్న గుఱుతుఁ దెల్పుట కున్న
బలభీతి శస్త్రాహిఁ బద్ధుఁ డనిరి

బలినిఁ జంపఁగరానివరమున యాచించి
వృత్తి నాతని భిక్ష మొత్తె ననిరి
గీ. యశ మదెంతొ ప్రయాసలభ్యంబె కాని
యెంతలో వచ్చునపకీర్తి యెఱుఁగ వేమి!, చిత్ర.
సీ. ఘోరకబంధుదీర్ఘోరుదోర్దండముల్
దరిగి వచ్చిన మాట తథ్య మేని
పక్షికంఠాత్మజఫణిరాజబంధమో
చనుఁడవై వచ్చుట సత్య మేని
మైరావణాభేద్యకారాగృహముఁ గూల్చి
బ్రదికి వచ్చినపల్కు భద్ర మేని
మారీచుదుస్తరమాయాభ్రమతఁ బాసి
విజయ మొందినసుద్ది నిజమ యేని
గీ. కలితరాజోపచారభోగములఁ గీర్తి
శాలివై యుందు మెఱయుట సాక్షి జగతి, చిత్ర.
సీ. నీశాంతి యంభోధినిర్భరాంబువులు బా
ణముఖంబునకుఁ దెచ్చునాఁడె తెలిసె
నీకోప మరిరావణైకానుజన్మునా
నగరి రాజుగఁ జేయునాఁడె తెలిసె
నీకీర్తి కపటదుర్నీతుఁడౌ ధ్వాంక్షుచా
నవుతప్పఁ గాచిననాఁడె తెలిసె
నీయభిజ్ఞత యవినిందిత నీతస్వీ
నగ్నినిఁ జొరు మన్నయపుడె తెలిసె

గీ. నెంచరానిగుణాఢ్యుఁడ వీవె యనుచుఁ
దెలిపి మ్రొక్కెద నితర మౌ దిక్కు లేక, చిత్ర.

సీ. జనకువాక్యమున రాజ్యవిసర్జనమె కాని
యెడఁదశౌర్య మొకింత విడిచినావె?
దీక్షనాభరణము ల్దివియుమాత్రమె కాని
వర ధనుర్బాణము ల్వదలినావె?
వ్రత మని కాంచనాంబరముఁ గట్టవు గాని
బిగువు వజ్రాంగి మై విడచినావె?
ప్రతినఁ బదార్థమే మితర మొల్లవు గాని
యభిమానధనము పై నలిగినావె?
గీ. నిఖిలరక్షోవిదారణనిర్భరైక
వేషధారివి నీ మునిమూర్తి యేమి?, చిత్ర. 86

సీ. వెఱపింపఁగలవా శైవిలు నీ కొసంగి తా
విగతరోషం బైన విప్రవరునిఁ
గట్టింపఁ గలవా సాగరముపై సేతువు
మలలఁ గోఁతులమూఁక లలరఁ బట్టి
ఘనత నీఁ గలవా యన్నను గొట్టి తమ్మున
కారాజ్య మాచంద్రతారకముగ
వేంచేయఁ గలవా విన్వీధిఁ దేవఁగ నున్న
పుష్పకం బెక్కి నీపురికి మరల
గీ. జగతి నిటు సంతతోత్సాహచరణమునకు
యుక్తిసేయుదు వోహో నీశక్తి దెలిసె, చిత్ర.

సీ. నిన్నెదుర్కొనరాని నెపమునఁ గోపించి
కోపితహితుసూతుఁ గొట్టవలెనె?
సంబంధినోటఁ గొంచపుమాట రా వాని
కరిపురం బలుకఁ జెకల్పవలెనె?
నిను జూచి వేడ్కఁ గొందిన గర్వముగ నెంచి
నిండిపాతెడునేలు నిలుపవలెనె?
చెలికానివలె నొద్దఁ జేరి నెత్తుకొనంగ
గినుకఁ బ్రలంబునిఁ దునుమవలెనె?
గీ. ఎంతరోషంబు గలవాఁడ వేమినీవు
తెలివికాఁడవె బలరామ! తెలిసె నిందు, చిత్ర.

సీ. పరపురుషాకృతి గుఱుతుగాఁ జూడక
త్రిపురపతివ్రతాతిలకములను
విటపయుక్తి భ్రమించి విఫలభ్రమతఁ జేసి
తత్పతీపతుల దుర్దాంతబలుల
హతము సేయించితి వల మహానటునిచే
రథరథాంగాశ్వసారథిశరాది
గుణనిషంగాస్త్రము లొక్కరినట్లుండునే
సమకూర్చి యసురుల సంహరించి
గీ. సాహసుఁడ వైతి నిన్నుంచి శంకరుండు
త్రిపురసంహారుఁడనునాఖ్యఁ దెచ్చుకొనియె, చిత్ర.

సీ. సకలవర్ణంబులు సంకరంబులు సేసి
యఖిల ధర్మములు శూన్యములు సేసి

భూతలంబును బాపభూయిష్ఠముగఁ జేసి
  పరగఁ బ్రపంచంబు భ్రష్టు సేసి
కలి విజృంభించినకడపటనా నీవు
  తురగవాహనుఁడవై దోర్బలరాజి
ఖడ్గచంచద్ధారఁ గలుషాత్ముల వధించి
  శిష్టసంరక్షణ సేయు టెల్ల
గీ. ననిశము చరాచరాదిజీవావనైక
  జాగరూకుఁడవా నీవు జాగు దెలిసె, చిత్ర. 90

సీ. భువనమోహన ! కృష్ణమూర్తివి నీవేని
  నాలీల లిచ్చట నాడవలదె?
బలసముజ్జ్వల కామపాలుఁడ వీవేని
  దీపించి యాబల్మిఁ జూపవలదె?
వీరనృసింహావతారుఁడ వీవేనిఁ
  దత్తేజ మింతైనఁ దాల్పవలదె?
సత్యవిక్రమ ! రామచంద్రుఁడ వీవేని
  నాపౌరుష మొకింత చూపవలదె?
గీ. యెంచ దేవర దైవమో యీవె కాని
  చూపఁజను నీదుమహిమను జూపవలదె?, చిత్ర.

సీ. ఆలగాపరివాఁడ వనక నిష్కళలవే
  దాంతమార్గవిహారి వందు నేమి?
హాలముఁ బట్టినవాఁడ వనక నిఖిలవిధా
  జాండనిర్వాహుఁడ వందు నేమి?

యల్లసారథివాఁడ వనక నిన్ను సమస్త
సాస్త్రప్రపూర్ణుఁడ వందు నేమి?
యడవి ద్రిమ్మరివాఁడ వనక ని న్నకలలో
కాపన్ని వారుఁడ వందు నేమి?
గీ. పుడమి నీవగుకొంచెపునడత లెంచ
కభినుతింతునె లోకైకవిభుఁడ వనుచు, చిత్ర.
సీ. మామయింటికిఁ బోవ మంచితీర్థము పుట్ట
దతఁ డంత కారువాఁ డతఁడె సుమ్ము
పునుకకంచము తోలుపుట్టంబు గలమిత్రుఁ
డెందు నన్నముఁ బెట్టు నేమి గప్పు
మాటమాత్రం బైన మగువ నోరాపదు
కొడుకు పెట్టునె తలగొట్లమారి
యన్నది మేపాండ మున్న దిచ్చేదొక్క
తొట్టిగొడ్డది నీకుఁ దోలు నేమి
గీ. ఎవ్వరింటికిఁ బోయిన నేమిఫలము
ఉన్నచోనుండి సిరులఁ బెంపొందుమయ్య, చిత్ర.
సీ. దుర్జనభంజనోద్యుక్తసుదర్శన
ధారివే నీవు యథార్థముగను
శాత్రవభయదనిస్స్వనపాంచజన్యభూ
షితకరాంబుజుఁడవే సిద్ధముగను
మత్తారిభేదనాయత్తకౌమోదకి
నిజకరభరితమే నిశ్చయముగ

ఘోరవిద్విడ్రక్తధారార్ద్రనందక
సంధానపాణివే సత్యముగను
గీ. సన్నుతామోఘబాణైకశార్ఙ్గచక్ర
శయుఁడవే నమ్మవచ్చునే స్వామి! నిన్ను, చిత్ర.
సీ. ఇల్లు రత్నాకరం బెన్నాళ్ళకును జాలు
జీవనం బొరుల యాచింపవలెనె?
యింట మహాలక్ష్మి యెప్పుడుఁ దాండవం
బొనరించు నొకఁడు నీ కొసఁగవలెనె?
స్థిరత లోలోన నిక్షేపించుధనము నెం
చఁగరాని దొకరిఁ జేఁ జాపవలెనె?
పంటపైరులకాఁపు కంటఁ గాయుచునుండు
కోరికఁ బెఱసొమ్ముఁ గొనఁగవలెనె?
గీ. ధాత్రి నెవ్వరి రక్షింపఁ దలఁచినావొ
కోరువారలచేఁ బూజఁ గొందు వింతె, చిత్ర.
సీ. అబ్ధికన్యావివాహమహోత్సవము నాఁడుఁ
జూడలే దిచ్చోటఁ జూడఁ గలిగె
జానకీకళ్యాణసంభ్రమం బానాఁడుఁ
జూడలే దిచ్చోటఁ జూడఁ గలిగె
భోజసుతోద్వాహభూరివైభవమందుఁ
జూడలే దిచ్చోటఁ జూడఁ గలిగె
రేవతీపరిణయశ్రీవిలాసం బప్డు
చూడలే దిచ్చోటఁ జూడఁ గలిగె

గీ. ననుచు నిట రాజ్యరమఁ బెండ్లి యాడ నిన్నుఁ
బ్రజలు సేవించి సంతోషభరితులైరి, చిత్ర. 96

సీ. అఖిలలోకస్థాపనాచార్యమణి వయ్యు
నిజభక్తగురునిచే నిలుపుకొన్న
గర్భస్థితానేకకమలజాండుఁడ వయ్యు
నొండుకోవెలను జెల్వొందుచున్న
బహుచరాచరభూతపరిపాలకుఁడ వయ్యు
భక్తార్పితార్థము ల్పట్టుచున్న
హరచతుర్ముఖదేవతాగోచరుఁడ వయ్యు
నెప్పుడు దర్శనం బిచ్చుచున్న
గీ. నిన్ను సేవింప నెవ్వరో పెన్నిధాన
మెదుటనుండంగఁగనుమూసియేగువారె?,చిత్ర.

సీ. కైలాసమేరుసంకాశనాగాశన
స్కంధంబుపై రథోత్సవము గల్గఁ
జందనమందారసంతానకల్పక
వనముల మృగయోత్సవమ్ము గల్గ
రంగత్పయఃపయోరాశివీచికలపై
వర్ణింప డోలోత్సవంబు గల్గ
బహుఫణారత్నశుంభద్భుజంగమభోగ
వసతిఁ బర్యంకోత్సవంబు గల్గఁ
గీ. బరకృతోత్సవ మిచ్చుట బ్రాంతె నీకు
భక్తజనులకు నేత్రోత్సవంబె కావి, చిత్ర. 98

సీ. కోరిక లీనువైకుంఠంబులోనిలో
నగరిలో నామూల నవ్యదివ్య
సౌధంబుదాపలిసరసమందారవ
నాంతరామృతసరఃప్రాంతచంద్ర
కాంతోపలోత్పల కల్పితపర్యంక
సకలసౌభాగ్యలక్ష్మీనివాస
లక్ష్మీమనోజ్ఞవిలాసవశీకృత
సంభోగసామ్రాజ్యసంతతాభి
గీ. రామమూర్తికి వాంఛేతరప్రపంచ
మేమి గావలె లీలార్థ మింతెకాని, చిత్ర. 99
సీ. గుఱుతుగ సద్భక్తికోటి కీనాఁటికి
విడరానిబహుబుణస్థుఁడవు నీవు
సేవకు లెన్నెన్ని త్రోవలఁ జనుచున్న
వదలక యనుసరించెదవు నీవు
నిజదాసు లాత్మేచ్ఛ నిలిపి రెచ్చోట్ల నిన్నుఁ
దోలఁగ కచ్చోటనే నిలచె దీవు
శ్రితు లంబలియు నైనఁ జేఁ జూప నది యెంత
యమృతభోగంబుగా నలరె దీవు
గీ. జగము లన్నియు నీకు వశ్యము లటంటి
వీవు నిజదాసవశ్యుఁడ వెంత ఘనత?, చిత్ర.
సీ. వెనుక వేసికొని యుర్వీనాథకోటులు
సైంధవుఁ గావంగఁ జాలినారె?

ధర నేయుతనసుతు శిర మెవ్వఁ డతఁ డీల్గ
శాపించి సింధురా జోపినాఁడె?
సాటించునానసర్వసైన్యంబు లని కర్ణు
చే శక్తి నరు నేయఁ జెప్పినారె?
పరులచే నొవ్వనిపంతంబు గలభీష్ముఁ
డర్జునాస్త్రంబుల కాఁగినాఁడె?

గీ. మనుజయత్నంబు బలమెంతమాత్ర మీవు
నిజము కరుణించునాతఁడే విజయుఁడరయ, చిత్ర.

సీ. జనితరంగాపారసంసరణాబ్ధియే
తటిఁ దరింపఁగలేక యెటుఁ గలిగెఁ
జేపట్టి దరిఁ జేర్తు వాపదుద్ధారి వీ
వనుచుఁ గుయ్యిడు చున్న నభయదాన
మీక యుపేక్షించె దింతదయాబ్ధివి
యితరకార్యభరం బ దెంత యున్న
శరణాగతులఁ బ్రోచు బిరుదు నీకున్న దే
కరిరాజుఁ బ్రోవ నిందిర రహస్య

గీ. కేళిసంహార్షితాంతరంగికుఁడ వయ్యు
రమను జేకొని వేంచేయు టట్టి యేమి?, చిత్ర.

సీ. ఆగామిసంచితప్రారబ్ధము లటుండ
నిజజన్మమందు నే నెల్లవేళ
నఘములే చేసితి నన్నియుష్మత్సుధా
సదృశనిర్హేతుకజాయమాన

కరుణాకటాక్షవీక్షణ మెంచ కెప్పుడో
ప్రసరింపవలె నే నపారదురిత
వారిధిఁ దరియింపవలెఁ గాని గతి యితః
పర మెఱుంగను భక్తపాలనాంక !
గీ. శేషపర్యంక! రాజ్యలక్ష్మీసహాంక!
ప్రధనవిశ్శంక! యదుకులాంబుధిశశాంక!, చిత్ర.
సీ. ప్రాణులకర్మము ల్పరికింపఁ బదునల్గు
రఁట ధర్మదేవత లవి లిఖించి
చిత్రగుప్తులు లెక్క సేయుదురఁట యవి
ధర్మరాజాదుల దండ నునిచి
చేసినవారిచేఁ జెప్పించి భటులచే
బాధించి నరకకూపములయందుఁ
ద్రోయింతురఁట యట్టి దుర్గతిఁ దప్పింప
దక్షుఁడ వాపన్నరక్షకుఁడవు
గీ. కలవు కలవని నీపాదకమలములకు
శరణుశరణంటి నభయం బొసంగుమయ్య!, చిత్ర
సీ. పూర్వకవీంద్రులు పుణ్యఫలం బేమి
సాక్షాత్కరించి యస్మత్పరంబు
గా గద్యపద్యముల్ గల్పించు మనిన నే
వర మొసంగితి వందు వాంఛఁ జేసి
నేర్చినట్లుగఁ గూర్చి నేఁటి కవిత్వంబు
నీ కంకితముఁ జేసి నెనరు దోఁపఁ

జేదోయి యొగ్గినశ్రీపాదరజ మింత
నామీఁదఁ బాఱ నీ వేయు సామి!
గీ. కృపకుఁ బాత్రముఁ జేయు మక్షీణభాగ్య
లక్షణాంచితపాదపల్లవకరాబ్జ !, చిత్ర. 105
సీ. కావ్యదోషము తెలుంగనిమత్కవిత్వంబు
విద్వన్నుతంబుఁ గావించినావు
బహిరంత రింద్రియ పరిశుద్ధి లేని నా
తలఁపులోపల వచ్చి నిలచినావు
పుణ్యకర్మ మొకింత పూని సేయనినన్నుఁ
బెద్దలచేత మెప్పించినావు
పురుషప్రయత్నంబు గుఱుతెఱుంగనినన్ను
భక్తి గల్గఁగఁ జేసి ప్రోచినావు
గీ. పతితుఁ జేపట్టినావు చేపట్టినావె
యన్యగతిఁ బోవనీయకు మార్తరక్ష!, చిత్ర.
సీ. శబరి యెంగిలిపండ్లు చవిఁ జూచుననుకంప
కుబ్జగందము పూఁతఁ గొన్నకరుణ
పాంచాలికూర సాపడినదయారతి
గోపమ్మ యుగ్గుఁబాల్ గ్రోలుకృపను
మాలికుఁ డొసఁగుతోమాలెఁ దాల్చినప్రేమ
ద్విజుని కొంగటుకులు దిన్నకూర్మి
గుహుఁడు పాదములు గట్టుట కుబ్బునెనరును
నుడుత దాస్యమునకుఁ బొడముప్రేమ

గీ. శతక మంగీకరింపుము జగతి జనకుఁ
డర్భకావ్యక్తభాషల నలరినట్లు, చిత్ర. 107

సీ. శతక మొకటి మనసా! హరిపాదము
లాశ్రయించవె యని యల్లినాఁడఁ
గరిమ రామా! భక్తకల్పద్రుమా! యని
యొప్పుగా శతకంబుఁ జెప్పినాఁడ
నలరులదండ మీఁకనఁగ హంసలదీవి
గోపాలశతకంబుఁ గూర్చినాఁడ
యుష్మదంకితముగా నూహించి శతక మే
నంచితంబుగ రచియించినాఁడ

గీ. భవదనుగ్రహకవితచేఁ బ్రబలువాఁడ
నవనిఁ గాసుల పురుషోత్తమాఖ్యవాఁడఁ
జిత్రచిత్రప్రభావదాక్షిణ్యభావ!
హతవిమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ!. 108

శ్రీమదాంధ్రనాయకశతకము

సంపూర్ణము.

# పీ ఠి క.

ఈ ప్రసన్నరాఘవశతకము వ్రాసినది నరసింహా కవియను నామాంతరముగల వంగూరి ముద్దునరస కవి. ఇతని తండ్రి పేరు లక్ష్మయ్య; ఈశతకమునందు రామాయణకథయంతయు నిముడ్చఁబడియున్నది. ఇం దు రెండువందలపద్యములుంటచేఁ గవి దీనినొకమా రు శతకద్వయమనికూడ వ్యవహరించియున్నాఁడు.

రాక్షసులచేఁ బీడింపఁబడి దేవతలు తమదుర వస్థలు శ్రీమహావిష్ణునితో విన్నవించుట మొదలు కొని రాముఁడు సీతాసహితుఁడై పట్టాభిషిక్తుఁడగు నంతవఱకుఁ గలకథప్రధానాంశములు పోవనీక యీ శతకమున నిముడ్చఁబడియున్నది.

ఇక్కవి తాను సరసులు మెచ్చునట్లు వ్రాయు చుంటిననియు వరకవిననియుఁ జెప్పుకొనెనుగాని యీవిశేషణములకుఁ బుస్తకమునందుగల రచన మునకు సంబంధములేదు. పద్యములలోఁ జాలతా వుల యతిగణప్రాస లేకున్నవి. ధారయు తృప్తికర ముగలేదు. గణనియమమునకు లోనైన శబ్దములనే తారుమాఱుఁజేసి పద్యములలో నిమిడ్చికొనియు న్నాఁడు.శతకకవులలోఁ గొందఱు లాక్షణికులయ్యు రసపారవశ్యమున వ్యాకరణ నియమము నుల్లంఘిం చుటచే వారికవితకది యలంకారముగనె చూపట్టు చున్నది. ఈకవి యట్లుగాక భాషావిషయమున సా

మాన్యపరిచయముగలవాఁడగుటచేఁ బద్యములలో భావలోపములు, శబ్దలోపములు, వ్యాకరణలోపములు విరివిగాఁ గనుపడుచున్నవి. సామాన్య జనులకు రామాయణకథ నెఱుంగఁజేయుట కీశతక ముపకరించును.

కవినివాసము కాలము కులము నిరూపింపఁదగిన యాధారము లీశతకమున లేకుంటచే శాఖాచంక్రమణము చేయవలసివచ్చినది. ఇతఁడాధునికుఁడయి యుండవచ్చును. "రాఘవేశ్వరు చారిత్రము నెంద ఱెన్నిగతులఁ వర్ణించిరఁ గ్రాలదే" యన్నటుల పావనమగు రామకథ నెవరెటులవ్రాసినను బఠనయోగ్యమనుటలో నపవర్గదాయక మనుటలో ఆస్తికులు సంశయింపరు.

"ఛందము లక్షణంబెఱుఁగఁ జక్కఁగ ధైర్యముతోడఁ జెప్పితిఁ, దొందరలేదు తప్పులనితోఁచిన" యని కవి తనశక్తిసామర్థ్యములు ధైర్యస్థైర్యములు స్వయముగఁ జెప్పికొనెను తప్పులతడకగానుండి పఠన యోగ్యముగాని పూర్వముద్రితప్రతుల సంస్కరించిముద్దులొలుకునటు లీశతకము ముద్రించిన వావిళ్ల వారు ఆంధ్రసోదరులకు స్మరణీయులు

నందిగామ. } ఇట్లు, భాషాసేవకులు,
3-3-26 } శేషాద్రిరమణకవులు, శతావధానులు.

శ్రీ ర స్తు.

వంగూరి ముద్దునరసకవిప్రణీత

# ప్రసన్నరాఘవశతకము.

---

ఉ. శ్రీహరి జానకీరమణ శ్రీరఘునాయక మీమహా
త్త్వముల్, బాహుబలంబు శౌర్యమును భాను
కులంబునఁ బుట్టురీతియుం, బోహణఁజేసి రాము
కథ పూర్వులు చెప్పఁగ విన్నయంత నా, దాహ
ముతీఱె సూక్ష్మముగఁ దల్చెద నేను ప్రసన్నరా
ఘవా. 1

ఉ. మానవజన్మమెత్తి బహుమాయలతోఁ జరించు
మాటకే, కానల కేఁగి జానకిని గానక తంత్రముఁ
బన్ని ప్రాపుగా, వానరసేనఁ గూర్చుకొని వాలిని
జంపి పయోధిదాఁటియుం, దానవులందఱిం దుని
మి ధన్యుఁడ వైతి ప్రసన్న... 2

ఉ. రాముని పుట్టుపూర్వమును రాముఁడు వచ్చుట
సీతఁ దెచ్చుటల్, రాముఁడు కానకేఁగుటలు రా
క్షసులందఱి సంహరించుటల్, రాముఁ డయో
ధ్య నేలుటయు రాజ్యముఁ జేసి సుఖానసుండు
టల్, రాముకథంతఁ జెప్పెదను రంజిలువేడ్కఁ
బ్రసన్న... 3

చ. ఇరువదినాల్గువేలకథ యిన్ను ఉపద్యములన్
ముగించెదన్, అరయఁగ నాలుకాండగల యర్థ
ము నొక్కదినుస్సుపద్యముల్, వరుసయుఁ దప్ప
నీక కథవర్ణనఁ జేసెద సూక్ష్మమార్గముల్, సర
సులు చూచియుం జదివి సంతసమందఁ బ్రసన్న.

చ. వరతనయుండ నేఁ గనుక వర్ణనఁ జేసెద నిన్ను
వేడుకన్, వరకవి చెప్పె పద్యములు వాక్కున
నీవును వెళ్లనాఁడఁగా, నిరతము నీకటాక్షమును
నిశ్చలము న్మముఁ బ్రోచుచుండఁగా, సరసిజనా
భ న్నామనసు సంభ్రమమాయెఁ బ్రసన్న... 5

ఉ. సంగతిగాను రామకథ సల్పియు భక్తులఁ గొల్చి
లోపలన్, వంగురుముద్దునర్సకవి వర్ణనగా శత
కద్వయంబునున్, బొంగుచు విన్నవించెదను
బొం దెడఁబాయక లక్ష్మినాయకుల్, రంగుగ
నుండి దగ్గఱను రంజిలువేడ్కఁ బ్రసన్న... 6

ఉ. ఇంచుకయంతఁ జెప్పెదను యిష్టముఁ జేసుక చిత్త
గింపుమీ, యెంచక [1]రామచంద్ర రఘు*నాయక
న న్గరుణించి వేగమే, వంచనసేయ కీవు [2]జన*రక్ష
క యింతటినుండి మమ్ములన్, అంచితభోగభాగ్య
[3]ముల*సొంపునఁ బెంపు ప్రసన్న... 7

1 మాధవారఘుకులేశ్వర. 2జనపాలక. 3నిచయంబులఁబెంపు.

ఉ. దానవులంత దేవతల దారుణకర్మముఁ జేయఁ
జూచి పో, వానరులై జనింపుఁడని వారికిఁ గట్టడఁ
జేసి లక్ష్మితో, లోన రహస్యముం దెలుప లోకు
లు సీతయనంగ లంకలో, మానవజన్మమెత్తి జన
మంత వెలుంగఁ బ్రసన్న... 8

ఉ. తారక బ్రహ్మమూర్తియును ధారుణిలో నొక
రూపు నాలుగై, ధీరుఁడు భానువంశకులదీపుఁ
డయోధ్యను నేలురాజును, గౌరవమొప్ప
వేడ్కఁగలకారణజన్మము నెత్తిలీలఁగా, భూరమణీ
విలాసముగఁ బుట్టఁగఁ దల్చెఁ బ్రసన్న... 9

ఉ. పుత్త్రులు లేమికి న్వగచి పూర్వవిధానముఁ జేయ
జన్నముఁ, మిత్త్రుఁడు నగ్నిహోత్రుఁడును
మెచ్చి ప్రసాదము నిచ్చినప్పుడే, శత్త్రుపలాయ
నంబుగను శంఖము చక్రము శేషుఁడుఁ
హారిఁ, పుత్త్రులు నల్గురై వరము పూనిక దీర్పఁ
బ్రసన్న... 10

ఉ. రాముఁడు లక్ష్మణుం డనఁగ రంజిలుచు న్నొక
యంశభూతులై, తాము జనించి రాక్షసుల
దండనఁ జేయఁగ సత్ప్రసిద్ధిగా, రామునిఁబట్టి
పృథ్వినిఁక రాక్షసులందఱిసంహరించు నా, రాముఁ
డె యాదివిష్ణువని *యందఱునంద్రు, ప్రసన్న...

ఉ. చెప్పిరి పెద్ద లప్పుడును సీతయు లంకను బుట్టిన
ప్పుడే, ముప్పగు లంక కంచు మఱి మోసము
నీకును బ్రాణహానియున్, దప్పక రాక్షసావళికిఁ
దత్పరత న్వధియింపఁ బాపమా, నిప్పు డుపాయ
మిద్దియని యెంచరె చెప్పఁ బ్రసన్న... 16

ఉ. చందుగలోన బెట్టి యది సాగరమందున లోఁతు
నీళ్లలో, ముందుగ నుంచుమంచు మునుమున్న
గఁ దెల్పిరి పెద్ద లింతలో, సుందరిసీతరాఁగ నల
సొంపుగఁ జందుగ నుంచి యెంతయున్, సందడి
లేక నిల్పి యట సాఁగగఁజేసెఁ బ్రసన్న... 17

ఉ. పెట్టె మునుంగనీక తనబిడ్డయటంచు సముద్రుఁ
డప్పుడున్, గట్టున దెచ్చి పెట్టినను గ్రక్కున
నెత్తుక భూమిదేవి తా, గట్టున గర్భమం దునిచి
*కొన్ని దినంబులు దానివేడ్కతో, మట్టియు
మీఁదఁగప్ప సుఖమగ్నతనుండెఁ బ్రసన్న... 18

ఉ. యాగముసేయఁబూని భువి యందెడి మంచిదో
చూడుమంచుఁ దా, వేగమె వెంట వచ్చియును
విశ్రమమై బయలున్న దియ్యెడన్, నాఁగలి గట్టి
చూడుఁడని నాథుఁడు సెప్పఁగ దున్నుచుండఁ
గాఁ, గాఁగలకార్య మున్నగతిఁ గానఁగవచ్చె
ప్రసన్న... 19

ఉ. కట్టెను దాఁకి మందసము కంగుమనం జనకుండు చూడఁగా, మిట్టున ద్రవ్య లోఁతునను మేదిని లోపల నున్న పెట్టెయుం, బుట్టినఁ దెచ్చి కాను కగ భూపతి ముందఱఁ బెట్ట వారికిన్, గుట్టము లిచ్చి తాఁ దోడుగఁ గోకలనిచ్చెఁ బ్రసన్న...20

ఉ. తాళముతీసి చూడఁగనె తామరసాననమేని కాంతియుఁ, జాలభయమ్మున స్మృతియు సంభ్రమముఁ మెలివేసినట్లుగా, బాలను జూచిచూచి తనభాగ్యముకున్ దలఁయూఁచి యూఁచియున్, జాలునటంచు సంతసిలె సంతతిఁగాంచి ప్రసన్న.

ఉ. స్వామికటాక్ష మావఱకుఁ జక్కఁగఁజూడఁ గొమార్తెగల్గె యీ, భూమిజ యాదిలక్ష్మి ననుఁ బూజ్యునిజేయఁ బ్రసన్నుఁజేయఁగా, నేమిట నాకుఁదక్కువిఁక నిందునిభానన సీతయుండఁగాఁ, గామిత మైనవస్తువులు కావలె నంచుఁ బ్రసన్న.

ఉ. శ్రీకర మైనయాజనకశేఖరుఁడున్ సుతపుట్ట వేగమే, భీకరశాలితమ్మునికి బిడ్డలు నిర్వురు గల్గినంతకున్, ప్రాకటవస్తుసంపదలు భాగ్యములున్ మితిలేనివేడ్క లున్, ఆఁకలి దప్పి దీఱె విభుఁ డాత్మ సుఖించెఁ బ్రసన్న... 23

ఉ. సీతను గూడి నల్వురను జిన్నికుమార్తెనుజూచి

యాత్మలోఁ, బ్రీతిమెలంగి యాకులుకు బిడ్డలకు
న్నిఁకఁ బెండ్లికావలెఁ, ఖ్యాతిగ నొక్కనిర్ణయ
ము కట్టడఁజేతునటంచుఁ బెద్దలన్, బ్రీతినిఁ బిల్వఁ
బంచి వినిపింతునటంచుఁ బ్రసన్న... 24

ఉ. మూఁడుపురంబుల న్గెలిచి మూర్ఖులనందఱి సంహ
రించి యా, నాఁడు హరుండు దా విలును నా
పురిలోపల వేసె నద్ది యీ, నాఁడు తొడంగఁ
జాలునరనాథునకిచ్చెద నాదుబిడ్డ నే, నాడిన
మాటతప్పనిఁక నమ్ముఁడనంగ ప్రసన్న... 25

ఉ. రామునిరూపురేఖయును రాజసమున్నతి ప్రీతి
భక్తియున్, రామునికీర్తి శౌర్యమును రాజగు
ణంబుల నన్నిఁచూచియున్, రామ గుణాభిరామ
రఘురాముని కేతగు నంచు నాత్మలో, రామునిఁ
జూడ తండ్రిమది రంజిలుచుండెఁ బ్రసన్న...26

ఉ. దేహము కోటిసూర్యకళదీప్తియుఁ జూచి మహా
ద్భుతంబుగా, సాహసమెంచిచూచినను సాధ్యుఁ
డు కాఁడు సురారికేనియున్, బాహుబలుండు
నేండ్లకును బాలుఁడు భక్తులపారిజాతమున్,
శ్రీహరి నాకుమారుఁడని చెప్పఁగనేల ప్రసన్న.

ఉ. తమ్ములయందుఁ బ్రేమయును తథ్యముగాఁ దన
యందు భక్తియున్, తమ్ములు దాను నొక్కటిగఁ

దాల్చిరి రూపును సల్గురై తగన్ దమ్ములఁ గూడి
రాఘవుఁడు ధారుణిలో జనియించి వారు క్రొత్త
మ్మలసేవసేయుదురు తప్పక వారు ప్రసన్న....

ఉ. తప్పకయన్నమాట విని దాసులరీతిగ సేవఁజే
యుచున్, ఎప్పుడు పిల్చునోయనుచు నేమప
చారముసేతునోయటం,చొప్పుగఁ బిల్చునప్పటికి
నోరిమి ముగ్గురు గొల్చుచుండఁగా, నప్పుడు
చూచువార లతియబ్బురులైరి ప్రసన్న... 29

ఉ. ఇక్కడ రామభద్రుఁ డొకయీశ్వరుఁడై జగ
మంత యేలఁగా, నక్కడ సీత లక్ష్మియయి యం
దఱికి న్పరిభుతాప్తి నొందఁగా, గ్రక్కున రామ
చంద్రునకుఁ గ్రన్న ప్రయత్నముఁ జేసి తండ్రి
యున్, జక్కనిసీతపెండ్లి యని చాటిరి వారు
ప్రసన్న... 30

ఉ విల్లును దెండి పొండియన వేగమ తెచ్చిరి కోటి
మందియున్, దల్లడమంద దేవతలు దానవరుద్ర
పయోధియంచు భీ,తిల్లఁగ రాజవల్లభుఁడు తెచ్చి
టు నిల్పిరి యజ్ఞశాలలో, నెల్లవిధంబుల న్నిలుప
నేరికిఁగాదు ప్రసన్న... 31

ఉ. కౌశికు ధర్మయాగమును గావఁగఁ దెచ్చెనటంచు
రామునిన్, కౌశికుఁ డప్పుడు న్మదిని కాఁగలయర్థ

ముచూచి యందఱన్, కౌశికుఁడంత యోధ్యకును
గ్రక్కున వచ్చియు రాముఁ దెమ్మనెన్, కౌశికు
రాజుచూచి భయకంపితుఁడయ్యెఁ బ్రసన్న. 32

ఉ. రాముఁడు సీతకే తగును రామునికే తగు సీత
యంతకున్, రాముని సీతయంచు రఘురాముని
దేవి యటంచు దేవతల్, దాము మోదమంది
యును దత్పరతన్ మదిసంభ్రమంబునన్, రాముని
సీతఁ జేకొనును రాజిలుమాకుఁ బ్రసన్న... 33

ఉ. బాలుఁడు రామభద్రుఁడన బాణము చక్కఁగఁ
బట్టలేఁడు నీ, కేలను నేనె వచ్చెదను కీర్తిని యా
గము నేనె కాచెదన్, కాలఖరాసిఁ దాటకిని ఖం
డనచేసి జయించి వచ్చెదన్, జాలదళంబుగూడి
యిదె చయ్యనవత్తుఁ బ్రసన్న.... 34

ఉ. అందుకుఁ గౌశికుండు గడు నాగ్రహదృష్టిని
జూచి రాజ నీ, వెందుకువచ్చి నీబలము నెందుకు
పంపవు రాముఁ బంపుచుం, ఇందుమతీసుతు న్బ
లుక నిప్పుడ యోర్చెద రాక్షసాళి నా, చందమె
యుంగవా యనుచుఁ జక్కఁగఁబల్కె ప్రసన్న.

ఉ. కంపమునొంది రాజు గడు గౌరవదృష్టిని రాము
లక్ష్మణున్, దెంపునొసర్చి పంపె నతిదీర్ఘతరంబగు
దృష్టిలో జనుల్, పంపుమటన్న తల్లు లతిభార

ముగా మదిఁ జింతిలంగ నా, శాంతయశోవిరాజి
ఘనశక్తియెటింగి ప్రసన్న... 36

ఉ. రాముఁడు మ్రొక్కెఁ దల్లులకు రామ లొసం
గిరి దీవనల్ గడుకా, రామప్రసాదమంది యల
రామునితమ్ముఁడు లక్ష్మణుండు దా, మోమున
కౌశికార్యుఁ డతిమోదము గన్పడ నిచ్చె నస్త్ర
ముల్, కామితమౌ బలాతిబలకార్ముకవిద్యప్రసన్న.

ఉ. దూరము లేదు రాక్షసులదుందుడు కిచ్చట మీ
రు బాలు రే, నారయ మౌనివర్యుఁడను నారజనీ
చరులేమిచేయలే, రారయ మమ్మనకా ఋషివరా
తమసద్దయయున్న యంతటకా, వైరులు ముట్టలే
రనుచు వారకయంటి ప్రసన్న... 38

ఉ. దేవర యేలచింతిలఁగ దీనపువాక్యము లాడనే
టికికా, కావరపడ్డరాక్షసులగర్వమడంచెదఁ గార్ము
కంబులకా, దేవులు దానవావళులు దెంపుగ సా
యమువచ్చిరేనియుకా, భావములోన వే వెఱచి
పాఱినటంటి ప్రసన్న... 39

ఉ. బాలురుచూడ నివ్విధిని భద్రములాడుటఁ జూ
చితిచ్చటకా, బాలురుకారు మీరు గుణభాసురు
లంచు నుతించి మౌనిస్వచ్ఛీలురు మిమ్ము నేఁబో
గడఁ జెప్పఁగ శక్తుఁడఁగాను శ్రీరమాలోలుఁడ
వీవు శేషుఁ డితఁడు స్తననంచుఁ బ్రసన్న... 40

ఉ. ముందఱ రామలక్ష్మణులు ముచ్చటలాడుచు
మౌనివెంటయుఁ, సందడిఁ జేయుచు న్నడువఁ
జయ్యనవచ్చెను రాక్షసాళి న,య్యెందఱుఁ గూ
ల్చె లక్ష్మణుఁడు నంతఱు మెచ్చి నుతించుచుం
డఁగా, జిందరవందరఁ సలిపి శీఘ్రము చంపె
ప్రసన్న... 41

ఉ. రాముని పాదపద్మములు ఱాతికి సోఁకినయంత
మాత్రమే, కాముని బాణమో యనఁగఁ గంజద
ళాక్షి స్వకీయరూపయై, ప్రేమను మ్రొక్కి నిల్చి
తనపేరును గౌతముఁ డిచ్చుశాపముఁ, భామ
వచించె మేటి తన భాగ్యమటంచుఁ బ్రసన్న.

ఉ. కోపముఁబూని యామునియుఁ గొండశిలాకృతిఁ
దాల్చి పొమ్మనఁ, శాపమునకుఁ బ్రతిక్రియను
సాగిలి మ్రొక్కి వచించుమనంచనఁ, బాపముపోవు
రాఘవునిపాదరజంబది యంటినప్పుడే, శాపవి
మోక్ష మం చనెను సన్నుతి తొల్లి ప్రసన్న. 43

ఉ. అంతయు విన్నవించుటకు నాజ్ఞ యొసంగెను
రాముఁ డింతికిఁ, అంతయుఁజూచి యామునియు
నచ్చెరువుఁ భయమంది యప్పుడే, సంతసమంది
యామునియు సర్వజగత్ప్రభుఁడంచు నమ్మి తా
నంతట యజ్ఞశాలకడ కాతఁడు నేఁగెఁ బ్రసన్న.

ఉ. రాక్షసబాధ లేక యల రాముకటాక్షము చేత యాగముఁ, రక్షణగా నొనర్పఁబడె రామునికిచ్చె సహస్రపంక్తిఁ దా, రాక్షసులన్ జయింపుమని రాజితకీర్తిమునీశ్వరుండు ప్రత్యక్షములైరి యస్త్రము ననా సురలెల్ల ప్రసన్న... 45

చ. మిథిలకు నేల్కొనె నయల మేటిప్రతిజ్ఞలఁ జేసియుండినన్, భృగుపతిని బ్రోచు రామునకుఁ బెంపుగ నెట్లయినన్ స్వకన్యకన్, విధిగ నొసంగ బెంచుకొనె వేయివిధంబుల విఘ్న మొప్పినన్, మనువారుభక్తిచేత నికమాలునె బుద్ధి ప్రసన్న... 46

ఉ. వేగమె రామలక్ష్మణులు వెంటను గొల్వఁగ నమ్మునీంద్రుఁడున్, రాఁగనె రాజు దోడుకొని రమ్యము రాజ్యము పూజ్యమాయటం, చాగతిఁబల్కె మ్రొక్కె యలయర్థము కావలెనంచుఁ బల్కె సం, యోగము చేయుమంచనె †జనావళిలోనఁ బ్రసన్న. 47

చ. దశరథరాజపుత్రులును ధర్మపరు ల్బ్రతిధీరశౌర్యులున్, విశదము నీకుఁ దెల్పెదను విల్లుప్రభావము నీప్రతిజ్ఞయున్, బశదిశలందుఁ జెప్పఁగను దాము ను జూచెదమంచు వచ్చిరి, విశదసుకీర్తివంతులనె విశ్వము మెచ్చ ప్రసన్న... 48

† జనౌఘములోన.

చ. భరతుఁడు లక్ష్మణుండు నెఱబాలుఁడు శత్రునివి
హాంత భక్తితో, నిరవుగనిల్చి రాఁ బిదప నెంత
యు రాముఁడు సత్కటాక్షముల్, పఱపెను వారి
యందు సతిపంకజనేత్రులఁజూచెఁ బ్రేమతో, సర
సముతోడ నిష్టముల సాగఁగఁజేసి ప్రసన్న...

ఉ. సన్నిధినున్న యట్టియులసాధ్వికి కోసలరాజపుత్త్రి
కిన్, పన్నుగ నాసుమిత్రకును బాగుగదండముఁ
బెట్టి రందఱున్, అన్నము భక్ష్యభోజ్యములు
నందఱుగూడియు నారగించిరా, యన్నిట సౌఖ్య
మొంది రలయావ్వులుగూడి ప్రసన్న... 186

చ. గురువులకున్ సువిప్రముఖకోటికి రాముఁడు
మ్రొక్కి నిల్చియున్, అరయఁగ మీకటాక్ష
మున నన్ని శుభంబులుగల్గె వేడుకన్, దిరముగ
దివ్యవస్త్రములు దివ్యసుమాళులు కోర్కితీఱఁ
గా, సరగునఁ బంచె నందఱికి సారెకు రాజు
ప్రసన్న... 187

చ. గురువు వసిష్ఠుఁ డత్త్రిమునికూటము లెల్లను వేద
మూర్తులై, పరగెడువారి రాఘవుఁడు భక్తిని
మ్రొక్కిన యంతలోపలన్, వరమునివర్గమెల్లఁ
గృప వర్ధిలునుంచును దీవనంబిడన్, సురుచిర
మందహాసమున శోభిలె నంత ప్రసన్న... 188

ఉ. సీతనుగూడి రాఘవుఁడు చిత్తజుకేలిని నోలలాడుచుం, బ్రీతిగనుండి రిద్దఱును బ్రేమను మించి సమానరూపులై, ఖ్యాతిగఁ దమ్ములందఱును గాంతలుగూడి సుఖంబునొందియుఁ, సీతకు రామచంద్రులకు సేవలుచేయు ప్రసన్న... 189

చ. దయగలవాఁడు రాఘవుఁడు ధన్యుఁడు రాముఁడు రాజ్యమేలఁగా, భయమును లేదు కల్మి యెడఁబాయదు సర్వవిధంపుభాగ్యముల్, ప్రియమును ధర్మము న్గలిగి ప్రేమఁ జెనంగి మహావిభూతులై, ప్రియసఖులుఁ సహోదరులు పేర్మిని గూడి ప్రసన్న... 190

ఉ. అట్టిదయాపరుండవని యంజలిఁ జేసితి నన్నుఁ గావుమీ, గట్టిగ లేదుపాప్మనక కంజదళాక్ష కటాక్షముంచుమా, పట్టినవాదుదుర్దశలఁ బాఱఁగఁ గొట్టి భయంబుదీర్చుమా, చుట్టములేదు నిన్నువిడ జుట్టము నీవె ప్రసన్న... 191

ఉ. దాసజనానుపోష ఘనదాయక పాయక రావె కావవే, యీసమయాన నీకరుణ యుంచుక నిల్పుము జాగుసేయకఁ, దాసులదాసదాసుఁడను ధన్యునిగా నను జేయువేగమే, వాసరివారిలో మిగుల మన్నన నిమ్ము ప్రసన్న... 192

ఉ. కీడొనరించిన స్మతియుఁ గ్రిందికిఁ ద్రోయక
నన్నుఁగావవే, వేఁడఁగ నీవె కాక మఱివేఱెవ
రింకను దిక్కు దేవ నా,తోడ వసించి యెప్పటికిఁ
దోడును గావఁగదయ్యదేవ నా, పోఁడిమిఁ
దీర్చి బంధువునిపూనిక దీర్చు ప్రసన్న... 193

ఉ. కింకరులెల్లఁగూడి యొకకీడుదలంచక వేసియు
న్నయియా, సంకెలలూడఁదీసి నను జక్కఁగ మొ
క్కలిపిడ్చితెచ్చి యో, పంకజనాభ నీకృపకుఁ
బాత్రుఁడ నే గరుణించి యేలి యో, వేంకట
శైలనాథ గృపవేడుకఁగావు ప్రసన్న... 194

ఉ. ఇంతట మ్రొక్కిన న్విడచి యీప్సితముల్ రఘు
నాథుఁ డిచ్చె నే, సంతసమంది యీసుకవి సన్ను
తుఁడైన ప్రసన్నరాఘవుం, డెంతమహాత్ముఁడైన
మఱియెంతటివారయినన్ మహాత్మునిన్, బంత
ముతోడ గొల్చియును భద్రములందు ప్రసన్న.

ఉ. శ్రీకరమైనరామునకు సీతకుఁ బ్రీతిగఁ బద్యవా
క్యముల్, బ్రాకటమైనవైభవము భాష్యముగో
రికఁ జెప్పికొంటిఁ దాఁ, జేకొని చిత్తగించు మిఁక
చెల్వముగా నెడబాయకుండుమీ, లోకము
లోన నీవె గతి లోలుఁడ ప్రోవు ప్రసన్న...

ఉ. మంగళమౌను రాముసకు మంగళమౌ నను(గన్న
తల్లికిన్, మంగళమౌను లక్ష్మికిని మంగళమౌ
మము(గన్న సీతకున్, మంగళమౌను జానకికి
మంగళమౌ ననుఁబ్రోయనుండుమిా, మంగళ
మౌను నిర్ధతికి మమ్ము సుగాంచు ప్రసన్న... 197

ఉ. ఛందము లక్షణంబెఱుఁగఁ జక్కఁగ ధైర్యము
తోడఁ జెప్పితిన్, తొందర లేదు తప్పు లనితోఁ
చినఁగాని రఘూత్తమాది మిా, యందతిపాద
భక్తుఁడను లక్ష్మణపుత్రుఁడ నారసింహుఁడన్,
వందన మాకవీంద్రులకు వారిజనాభ ప్రసన్న.

ఉ. రాజులమేటి రాజు రఘురాజమహాత్ముఁడు రాజ
మాన్యుఁడై, రాజితకీర్తిశాలి యగు రాముఁడు
రాజ్యపుప్రేమయుక్తుఁడై, యీరాజగమేలు రాజు
లకు నిష్టజనంబులు నింపొనర్చు మా, భూరాజన
భక్తరతుఁడయి భూతిఁదలంచె ప్రసన్న రాఘవా.

ప్రసన్న రాఘవశతకము సంపూర్ణము.

# పీ ఠి క.

రామతారకశతకము రచించినకవి పేరు నివాసము కాలము నెఱుంగనగునాధారము లీశతకమున లేవు. ఈశతకములో తొంబది తొమ్మిది పద్యములు మాత్రమె కనుపించుటవలన నింకను గొన్నిపద్యములు లభింపవలసియున్నవనియుఁ బ్రత్యంతర సహాయమునఁ బరిశోధించిన కడమపద్యముల తోఁబాటు కవిచరిత్రముగల పద్యముగూడ లభించునేమో యని తోఁచుచున్నది. భాషాభిమానులగు సోదరులలో నీశతకమాతృకలు గలవారు మిగిలినపద్యములనుజూచి పంపుదురేని కృతజ్ఞతాపూర్వకముగఁ బరిగ్రహించి ప్రకటించెదము.

ఈశతకము వ్రాసినవాఁడొక పరమభక్తుఁడు. శ్రీరామనామామృతపానముపై మక్కువదీఱ తనకు వచ్చిరానికవితతో నీశతకమురచించి కృతార్థుఁడయ్యెను. ఈశతకకర్త కవితానైపుణ్యము గలవాఁడు కాఁడు. భావములగ్రహించి సుశబ్దముల సమకూర్చి కవితాసుందరి నలంకరించుటయే కవికర్తవ్య

మని యీకవితలంపక తనకు భక్తిపారవశ్యమున నెటులఁ దోఁచిన నటులఁ బద్యములు వ్రాసియున్నాడు. కవి ఛందోనియమములు వ్యాకరణ నిబంధనలు బొత్తిగాఁ బాటింపక యెటులో పద్యములు వ్రాసి తన భక్తిభావనమాత్రము ప్రకటించుకొనెను గాన నిందుఁ గొన్నిచోటుల నపశబ్దప్రయోగములు గలవు. వానినిసవరింతుమేని గణనియమముచెడి పద్యము నడకపోవుచున్నదిగాన వాని సంస్కరింప వీలైనది కాదు.

రామభక్తులు పెక్కండ్రు శతకము భక్తిశ్రద్ధలతోఁ బఠించుటఁజూచి జనాకర్షణమగు నీశతకమును కవ్యభిప్రాయానుగుణముగ ముద్రించితిమి.

నందిగామ.
5-3-26.

ఇట్లు భాషాసేవకులు,
శేషాద్రిరమణకవులు, శతావధానులు.

శ్రీ ర స్తు.

# శ్రీరామతారకశతకము.

---

సీ. శ్రీరామనామమే శృంగారవర్ణన
సకలశాస్త్రవివేకసాధనంబు
శ్రీరామనామమే శృంగారచారిత్ర
సకలదానవిశేషసంగ్రహంబు
శ్రీరామనామమే శృంగారధ్యానంబు
సకలతీర్థాదృతసత్ఫలంబు
శ్రీరామనామమే శృంగారచింతన
సకలమంత్రరహస్యసమ్మతంబు
గీ. అనుచు బ్రహ్మాదిసురలెల్ల ననుదినంబు
భక్తితో రామమంత్రంబు పఠనజేసి
మ్రొక్కి సేవించి చెందిరి మోక్షపదవి
రామతారక దశరథ రాజతనయ.

సీ. శ్రీరామ నాయొక్క జిహ్వాపై మీనామ
యక్షరబీజము లమరవ్రాసి
వాని నాపలుకుల వసియింపఁగాఁ జేసి
శత్రుసంహారంబు సలుపఁ బూని

యుక్తియు బుద్ధియు నూహ దాసున కిచ్చి
భక్తితో మీపాద భజనయందు
నాసక్తి బుట్టించి యమృతసారం బెల్లఁ
దారకశతకంబు త్వరితముగను
గీ. బలుకు పలుకించు వేవేగ పరమపురుష
యింపుగఁ బఠించువారికి నిహము పరము
దాతవై యిచ్చి రక్షించు ధన్యచరిత... 2
సీ. నరులార సేయుఁడీ నారాయణజపంబు
మ్రొక్కి సేవించిన మోక్షకారి
జనులార పల్కుఁడీ జయరామనామంబు
కార్యార్థముల కెల్లఁ గల్పవల్లి
ప్రజలార సేయుఁడీ పంకజాక్షునిపూజ
సాయుజ్యపదవికి సాయకారి
మానవబుధులార మఱువక దలఁచుఁడీ
పరమాత్మశబ్దంబు పాపహారి
గీ. పెక్కుమార్గంబులను గోరిక ప్రేమచేత
భక్తితో రామమంత్రంబు పఠనజేసి
మ్రొక్కి సేవించి చెందుఁడీ మోక్షపదవి... 3
సీ. తలఁచుఁడీ జనులార తారకనామంబు
గోవిందనామమే కొల్లగొనుఁడి
కృష్ణనామం బెపుడు కీర్తనజేయుఁడీ
మాధవనామంబు మఱువకండి

హరినామకీర్తన లందందు సేయుఁడీ
వాసుదేవస్మృతి వదలకండి
విష్ణుసంకీర్తన విడువక సేయుఁడీ
నరసింహనామంబు నమ్ముకొనుఁడి
గీ. కలియుగంబున జనులార కష్టపడక
నామకీర్తనపరులౌట నయముసుండి
మఱలజన్మంబు గాంచరు మహిని మీరు... 4.
సీ. ఓపికోపకనైన నొక్కసారైనను
వెఱచి వెఱపు లేక వేడ్కనైన
'హా రామ! హా కృష్ణ! హా యచ్యుతా!' యని
భయముతోనైనను భక్తినైనఁ
బ్రేమతోఁ బుత్త్రులపేరు బెట్టియైనను
జిలుకను బెంచైన చెలిమినైన
భువిలోన కీర్తికిఁ బురము గట్టియైనను
వనతటాకములుంచి వాంఛనైన
గీ. నీదునామంబు బలుకుట నిఖిలసుఖము
గలుగు వర్ధిలు పురుషుండు ఘనత మెఱయ
జన్మకర్మంబు లతనికిఁ జెప్పనేల... 5.
సీ. నీనామమే కదా నిఖిలశాస్త్రము లెల్ల
పరలోకప్రాప్తికిఁ బట్టుకొమ్మ
నీనామమే కదా నిఖిలజీవుల కెల్ల
నఖిలవైభవముల కాలయంబు

నీనామమేకదా నిర్మలాత్ముల జేయ
సజ్ఞానజీవుల కౌషధంబు
నీనామమేకదా నిశ్చలభక్తుల
కార్యసిద్ధికి నాదికారణంబు
గీ. తునిమి ఛేదించు దారిద్ర్యదుఃఖమెల్ల
వాసికెక్కించు సంసారవార్ధి గడుప
శాశ్వతం బైనపదవిచ్చు జగతియందు... 6
సీ. హరిరామ నీవు నాయంతరంగమునందు
సాక్షివై యుండుట సత్యమైనఁ
బావనంబాయెను బాంచభౌతికమెల్లఁ
గాయంబు జలముల గడుగ నేల
మమకార ముడిగిన మానును కర్మంబు
వేధించువేల్పుల వెఱువ నేల
విత్తు క్షీణం బైన పీడను గర్మంబు
మోహంబు లుడిగిన మోక్ష మదియె
గీ. నిష్ఠ యీరీతి నిజముగా నిలిచెనేని
మనసు గట్టిన చాలదా మాయగెల్వ
భ్రాంతు లుడిగిన బ్రహ్మంబు బట్టబయలు... 7
సీ. కామితార్థము నిచ్చు కామధేనువుగల్గ
వెలబెట్టి గోవుల వెదక నేల
మరణంబు లేకుండ మందు దాఁ గల్గఁగా
సభయులై యమునికి జడియ నేల

కల్యాణ మొసఁగెడి కల్పవృక్షము గల్గ
వనపుష్పఫలముల వాంఛ యేల
అమరులకబ్బని యమృతంబు సేవించి
మధురసంబుల మీఁద మమత లేల
గీ. తారతమ్యంబు లేరీతి తథ్య మనుచు
భజనజేతురు మిమ్ముల బ్రహ్మవిదులు
స్తుతులు జేయుదు రెప్పుడు సురలుగూడి... 8

సీ. భూపతి యైపుట్టి భూమి యేలఁగవచ్చు
శత్రుసంహారంబు సల్పవచ్చు
చౌషష్టివిద్యలు చదివి చెప్పఁగవచ్చు
బహుమంత్రసిద్ధులఁ బడయవచ్చు
కోటికిపడిగెత్తి కోట్లు బెట్టఁగవచ్చు
సకలమంత్రంబులు చదువవచ్చు
గంగాదినదులకుఁ గ్రక్కునబోవచ్చు
నుత్తమాశ్రమముల కుఱకవచ్చు
గీ. మగుడ జన్మంబు రాకుండ మాయగెలుచు
విద్య సాధించి శత్రుల విఱచికట్టి
అరసి బ్రహ్మంబు గనుగొను టంతెగాక... 9

సీ. సతమని దేహంబు సంతసిల్లఁగనేల
నిలుచునా యిది పట్టి పీరుబుగ్గ
కాయంబు నిలువదు కడు బ్రహ్మకైనను
బ్రాణంబు నిలుచునా భ్రాంతిగాక

విభవంబు జూడకు విశ్వంబులోపల
సంపద లెప్పుడు సతముగావు
పరులు నావారని పాటింపఁజెల్లదు
వెళ్లంగఁ దనవారు వెంటరారు
గీ. అనుచు తలపోసి బుధులెల్ల యాశ లుడిగి
మోహజాలంబు లోఁబడి మోసపోక
నిన్ను సేవించుచుందురు నీరజాక్ష... 10
సీ. ఆవేళ యమునిచే నాపదబడఁ లేక
జడిసి యిప్పుడ మిమ్ము దలఁచుకొంటి
అపరాధి నపరాధి నపరాధి నని మ్రొక్కి
యాశ్రయించితి మిమ్ము నప్రమేయ
శరణన్నమాత్రాన శంకలన్నియు మాని
భయనివారణమాయె భజనచేత
నింత సులభుఁడగు టెఱుఁగనైతినిగాక
యేమరియుందునా యెఱిఁగియున్నఁ
గీ. తెలిసె మీకృప నాకెల్ల తేటపఱచె
మర్మమెఱిఁగితి మీకీర్తి మహిమ నింక
గట్టుదాఁటితి నీవె నాగతియటంటి... 11
సీ. పరము దప్పక ధర్మవర్తన వర్తించి
వేదోక్తమర్మముల్ వెదకి చూచి
శిష్టశీలుర యొక్క శుశ్రూషణము చేసి
సర్వప్రధానంబు సంగ్రహించి

శాంతదయాగురుస్వామిుల మది నుంచి
హరిఁజేరు మార్గంబు సరవి నడిగి
వారిచేఁ బడసిన వరమంత్రరాజంబు
పరచిత్తుఁడనుగాక పఠనజేసి
గీ. మఱచి యేమియుఁ గోరక మర్మమెల్ల
హరికి నర్పించినట్టి యా యధికపుణ్య
మరసి రక్షించు టదియెల్ల నంతెగాక... 12

సీ. హరినామకీర్తన లానాడుచేసిన
నావేదనత్రయ మంటకుండు
సీక్షించి మదిలోన నినకులోత్తమయన్న
నీషణాత్రయములు నీడ్వకుండు
దశరథాత్మజుఁ గూర్చి ధ్యానంబు జేసిన
దారిద్ర్యదోషముల్ తలఁగియుండు
జానకీపతిమంత్రజపము నొనర్చిన
జన్మకర్మంబులు చెందకుండు
గీ. భక్తిపుష్పంబు పక్వమై పండుఁగాక
అమితకాలంబు లిన్నాళ్లు హరణమయ్యెఁ
బాతకుఁడ నన్ను రక్షించు పరమపురుష... 13

సీ. మఱిమఱి జిహ్వకు మాధుర్యమైయుండు
మనసు మీస్మరణకు మఱిగియుండు
వీనులు మీకథ ల్వినవేడ్కలయియుండుఁ
జూడ్కులు మీరూపు చూచుచుండు

బుద్ధి మీతత్త్వంబు బొందఁగోరుచునుండుఁ
బూజింప హస్తము ల్పొంగుచుండు
గామ్యంబు మోక్షంబు కాంక్ష జేయుచు నుండు
భక్తి యీరీతిని బ్రబలుచుండు
గీ. వితరనామంబు పలుకుట కింపుగాదు
సతతమును నీదు నామంబు సంస్తుతింప
హర్ష మానందమగుచుండు ననుదినంబు... 14
సీ. నీప్రభావంబులు నిగమంబు లేకాని
పలికి వర్తింప నా బ్రహ్మవశమె
నీనామమధురుచి నీలకంఠుఁడె గాని
వేయికన్నులుగల వేల్పువశమె
నీపాదనఖముచే నిర్భిన్నమయినట్టి
బ్రహ్మాండకటక మెవ్వరికి వశమె
నీకీర్తిగానియాండ నిశ్చలులయినట్టి
నారదాదులుగాని నరులవశమె
గీ. యెన్నఁగూడని తారల నెన్నవచ్చు
జలధికణముల గణుతించి చెప్పవచ్చు
పరమతారకమంత్రంబు పలుకవశమె... 15
సీ. నిన్నాశ్రయించితి నీవాఁడ ననియంటిఁ
బాహి మాం కోదండపాణి యంటి
రఘుకులదీపక రక్షించు మనియంటిఁ
గరుణాసాగర నన్ను గావుమంటి

దైవము నీవని దిక్కు నీవనియంటి
దుష్కృతకర్మముల్ ద్రుంచుమంటి
అఖిలలోకారాధ్య యభయమిమ్మనియంటి
నీప్సితార్థము లిప్పు డియ్యుమంటి
గీ. అడుగ నెంతయు వితరుల నమరవంద్య
పరుల యాచింప నాకేల పరమపురుష
దాతలకు నెల్ల దాతవో దైవరాయ... 16
సీ. యెచ్చోట హరికథ లచ్చోట సిద్ధించు
గంగాదితీర్థముల్ గన్న ఫలము
ఎచ్చోట సత్యంబు లచ్చోట నిత్యంబు
లక్ష్మీసరస్వతు లమరియుండు
రెచ్చోట ధర్మంబు లచ్చోట దైవంబు
జయము నెల్లప్పుడు జెందుచుండు
నెచ్చోట భక్తుండు నచ్చోట హరియుండు
నిధులఫలంబిచ్చు నింటనుండు
గీ. నీదుభక్తునిగుణములు నిర్ణయింప
ఫలముభాగ్యము నింతని ప్రస్తుతింప
వశమె యెవ్వరికైనను వసుధలోన... 17
సీ. పదివేలగోవులు ప్రతిదినం బొసఁగిన
పంచభక్ష్యాన్నము ల్పరగనిడిన
గ్రహణపర్వములందు గజదాన మొసఁగిన
నశ్వదానంబులు నమితమైనఁ

బెక్కుయాగంబులు ప్రేమతోఁ జేసిన
నితరధర్మంబులు నెన్నియైనఁ
గీ. దుల్యమగునట్టి మీనామతుల్యమునకు
హస్తిమశకాంతరముసాటి యవునుగాక
యింతఫలమని వర్ణింప నెవ్వఁ డోపు... 18
సీ. నాపాలిదైవను నామనంబున నిన్నుఁ
దలఁచి సేవించెద తండ్రియనుచు
నామూల ధనమని నమ్మి యుప్పొంగుచు
దండ మర్పించెద దాతవనుచు
నాతోడు నీవని నవ్వుచుఁ జేరుచు
రంజిల్లుచుండెద రాజవనుచు
నాకును గురుఁడవై నాతప్పు లెన్నక
కాచి రక్షింపఁగఁ గర్త వనుచుఁ
గీ. బెంచి పోషించు కాపాడు పెద్దవనుచుఁ
బుత్రుపై ప్రేమ తండ్రికిఁ బుట్టినట్లు
కృపకు పాత్రునిగాఁ జేసికొనుము దేవ... 19
సీ. బహుజన్మములనెత్తి బాధనొందఁగనేల
పరమపురుషునిఁగొల్చి బ్రతుకవలయు
శేషవాసనచేతఁ జిక్కి వగవ నేల
శ్రీనివాసునిపూజ సేయవలయు
విషయభోగంబుల విఱ్ఱవీఁగఁగనేల
విష్ణుచరిత్రంబు వినఁగవలయు

అస్మదాదులకొంట కన్నృతమాడఁగనేల
హరినామకీర్తన లాడవలయుఁ
గీ. దనువు తథ్యంబు గాదని తత్త్వవిదులు
సంతతధ్యానులై మిమ్ము సంస్మరించి
నిరతమును గొల్చుచుందురు నీరజాక్ష... 20
సీ. ఈప్సితార్థము లిచ్చి యిహమందు రక్షించి
పరమందు మీసేవప్రాప్తి జేసి
అగణితం బైననీయాశ్రయవంతుల
గణుతించి గ్రక్కున గారవించి
భక్తుని కృపజేసి పరిపూర్ణముగ నుంచి
నిజముగా దాసుల నిర్వహించి
ప్రియముతో బిలిచినఁ బ్రేమతోఁ బొడసూపి
యభయహస్తము లిచ్చి యాదరించి
గీ. యొరుల యాచింప సేవింప నోర్వలేక
వెదకి కనుగొంటి నాపాలివేల్పువనుచు
మఁగుడ జన్మంబు లేకుండ మందుగోరి... 21
సీ. మూఢులరక్షించి మోక్షమిచ్చుట కీర్తి
ద్రోహులఁ గాచుట దొడ్డకీర్తి
పాపకర్ములకెల్ల పదమిచ్చు టదికీర్తి
ఆత్మసంరక్షణ యమితకీర్తి
నీవాఁడవనియంటె నిర్వహించుట కీర్తి
ప్రేమ దీనులఁ బ్రోవఁ బెద్దకీర్తి

సామాన్యజీవుల సంతసించుట కీర్తి
మునుల రక్షించుట ఘనతకీర్తి
గీ. పెద్దలైనట్టి సంసారపామరులకు
నరసి సాయుజ్యపదమిచ్చు టంతెకాక
యనుచు సేవింతు రీరీతి ననుదినంబు... 22
సీ. జంతుజాలమునందె జన్మించి కొన్నాళ్లు
ఇతరజన్మంబుల నెత్తియెత్తి
మానవదేహంబు మఱిమఱి యెత్తుచు
నన్నివర్ణంబుల నరసిచూచి
యేపుణ్యవశమున నీజన్మ మెత్తితి
విప్రదేహం బిప్డు విమలచరిత
ఈజన్మమందైన నిప్పుడు నీసేవ
మానక జేసెద మౌనివంద్య
గీ. వేదశాస్త్రంబులన్నియు వెదకిచూచి
తప్పుగాకుండ నడువ నాతరముగాదు
శరణుజొచ్చితి నిఁక నాకు శంకయేమి... 23
సీ. దశరథాత్మజ నీకు దండంబు దండంబు
వైదేహిపతి నీకు వందనంబు
కౌసల్యసుతనీకుఁ గలుగుఁ గల్యాణంబు
జానకీపతి నీకు జయము జయము
అమరవందిత నీకు నాయురారోగ్యముల్
శరధనుర్ధర నీకు శరణుశరణు

నీలమేఘశ్యామ నీకుసాష్టాంగంబు
సురరాజపూజిత శుభముశుభము
గీ. అనుచు వర్ణించి భజియించి యాత్మదలఁచి
నిలచి సన్మార్గవంతుండు ని న్నెఱుంగు
నతని గనుగొన్న ఫల మెన్న నావశంబె... 24

సీ. భానువంశమునందుఁ బ్రభుఁడవై జన్మించి
యఖిలవిద్యల నెల్ల నభ్యసించి
తాటకి మర్దించి తపసియాగముగాచి
శిలను శాపముమాన్పి స్త్రీని జేసి
శివునిచాపము ద్రుంచి సీతనుబెండ్లాడి
పరశురాముని ప్రాణ భంగపఱచి
తండ్రివాక్యమునకై తమ్మునితోఁగూడి
వైదేహితోడను వనముకరిగి
ఖరదూషణాదుల ఖండించి రాక్షస
మారీచమృగమును మడియ జేసి
రాక్షసరాజగు రావణుఁ డేతెంచి
సతిగొనిపోవంగ శాంత మలర
సుగ్రీవుగనుగొని సుముఖుఁడై యప్పుడు
వాలిని వధియించి వరుసతోడ
రాజ్య మాతనికిచ్చి రాజుగాఁ జేపట్టి
కిష్కింధ యేలించి కీర్తివడసి

గీ. వాయుసుతుచేత జానకివార్త దెలిసి
తర్లి సేతువు బంధించి త్వరను దాఁటి
రావణానుజు కభయంబు రయమునొసఁగి
ఘోరరణమందు రావణుఁ గూలఁ జేసి
యతనితమ్ముని రాజుగా నమరఁజేసి
సతిని జేకొని సురలెల్ల సన్నుతింప
రాజ్యమేలి తయోధ్యకు రాజ వగుచు... 25

సీ. దేహంబు విడుచుట దినము తా నెఱుఁగఁడు
కర్మంబువచ్చుటఁ గానలేఁడు
మూఁడవస్థలలోన మునిఁగి తేలఁగలేఁడు
ఆఱ్వురుశత్రుల నణఁచలేఁడు
మగువల రతులందు మమతమానఁగలేఁడు
వాఁడు పీఁడనిపల్కు వదలలేఁడు
అభిమానరహితుఁడై యాసలాపఁగలేఁడు
ఇంచుకహరిమాయ యెఱుఁగలేఁడు

గీ. నందు బ్రహ్మంబు తానగు టరయలేక
బుద్ధిహీనులకడకేఁగి పొందుఁజేసి
యుదరభరణంబు గానక యుర్విలోన... 26

సీ. నీతి యెఱుంగవు నిందకు నోడవు
చంచలం బెప్పుడు చెడ్డగుణము
వాయువేగముకంటె వడిగలవాఁడవై
పాతెద వెప్పుడు పడుచుతనము

పేరుపే రొక్కటి పిలుచుట యొక్కటి
చేరువకర్మంబు చెప్పలేవు
పుత్రమిత్రాదులే పుణ్యలోకం బని
సద్గతి యెఱుఁగవు జడుఁడ వగుచు
గీ. మనసు నీరీతి వర్తించు మందమతివి
నడచి నగరంబు కేగుట నయమె నీకు
ముందు తెలియక విహరించి మోసపోక... 27
సీ. యమునిచే బాధల నెట్లోర్వఁగావచ్చు
నగ్నికంబంబున నంటగట్టి
పాపంబు నానోటఁ బల్కించి యొప్పించు
చిత్రగుప్తునిబిలచి చెప్పుమనుచుఁ
దప్పక వారు నాతప్పులన్నియుఁ జెప్ప
నుగ్రుఁడై దూతల కొప్పగించి
బాధించువేళ నాబ్రతు కేలాకో యని
యేడ్వంగ నెవ్వరు నచటరారు
గీ. తెలిసి వర్తించు మిప్పుడే తెలివి గలిగి
యనుదినంబును శ్రీరాము నాశ్రయించి
మ్రొక్కి సేవించి కనుగొంటి మోక్షపదవి...
సీ. మఱిమఱి నాయొక్క మర్మకర్మంబులు
ప్రఖ్యాతిజేసెద పాపహరణ
ధరశీలుఁడయినట్టి ధన్వంతరిద్వారక
దేహరోగం బెల్ల దెలిపినట్లు

గురుశిష్యుఁడయినట్టి గురువును గనుగొని
ముక్తిమార్గమునకై మ్రొక్కినట్లు
రక్షింపఁదలఁచిన రాజులఁ గనుగొని
యార్తుఁడై యన్నంబు నడిగినట్లు
గీ. విన్నవించెద నావార్త విమలచరిత
అగణితంబైన కలుషంబు లణఁగఁజేసి
నిర్మలాత్మునిగాఁ జేయు నిగమవేద్య... 29
సీ. ఎన్ని జన్మంబుల నెత్తితి నేనని
తప్పక బలుకు నాతపసి యొకఁడు
శత్రులమిత్రుల సమముగాఁ జూచుచు
శ్రీహరి నమ్మిన సిద్ధుఁ డొకఁడు
సకలేంద్రియంబులు సాధకంబునఁ బట్టి
ముక్తుఁడై యుండు నా మునియు నొకఁడు
గీ. బ్రహ్మ యీరీతివాఁడని పలుకవచ్చుఁ
గాని యితరులు నేర్తురే కనుగొనంగ
సకలవేదాంతములగల్గు సార మిదియ... 30
సీ. జపము దేవార్చన చెందనట్టి మతంబు
తామసంబునఁజేయు తపసితపము
పతిభక్తిలేనట్టి పడఁతుల వ్రతములు
యజమానుగూర్చనియాగములును
గురుభక్తిలేనట్టి గూఢమంత్రంబును
విత్తమార్జించెడి వేదములును

కాసులార్జించెడి కన్యకాదానంబు
ధనము వాటునఁగొన్న ధర్మములును
గీ. నెంచిచూచిన నవియెల్ల నేమిఫలము
ఫలము దెలియంగ నేరక పాటిదప్పి
నడచి నరకంబుకేఁగుట నయమె నీకు... 31
సీ. అఖిలాండకోటి బ్రహ్మాండనాయక నీవు
ముచుకుందునకు మోక్ష మిచ్చినావు
అకుచేలుని చేతి యటుకులు భక్షించి
యింపైన సంపద లిచ్చినావు
శరణాగతత్రాణ శబరి దెచ్చినపండ్లు
అంచితంబుగ నారగించినావు
వేదవేదాంగ యావిదురుని యన్నంబు
కోరి వేడుకతోను గుడిచినావు
గీ. జానకీనాథ మీదాసజనులయిండ్లఁ
దులసిదళమైన మాజిహ్వ తృప్తిఁబొందు
నచ్యుతానంద గోవింద హరి ముకుంద... 32
సీ. ఆశ్రమధర్మము౦ దాసనొందనివాఁడు
పాపవాక్యం బెప్డు పలుకువాఁడు
శ్రీరాము నర్చించి సిరియుఁ గోరినవాఁడు
మమకారబుద్ధియు మానువాఁడు
లబ్ధపదార్థంబు లాభంబులనువాఁడు
పరులకు హితముగాఁ బలుకువాఁడు

పరుల ద్రవ్యమునకై పరుగులెత్తనివాఁడు
చెడుగుచేష్టల కొడఁబడనివాఁడు
గీ. యోగసంసారి కీగుణ మెంచసలయుఁ
గాక కడుభక్తి వేషంబు గణనజేయ
వలదు సంసారబుద్ధుల వాంఛగాక... 33
సీ. విష్ణుప్రసంగముల్ విడువక విని గడు
పులకాంకురంబులు పొడమువాఁడు
హరి గానములయందు నాసకల్గినవాఁడు
సకలోపచారముల్ సలుపువాఁడు
అతనికర్పించి తా ననుభవించెడివాఁడు
సుమతునిక్కై వడిఁ జూచువాఁడు
సాధులమాన్యుల సౌఖ్యపెట్టెడివాఁడు
మనసులో శ్రీరామ యనెడివాఁడు
గీ. పుణ్యపురుషుండు భక్తుండు పూజితుండు
ధర్మమార్గుండు ధన్యుండు ధార్మికుండు
కలఁడు వేయింట నొక్కఁడు కడమలేఁడు... 34
సీ. తల్లిదండ్రులఁ గన్న తాతముత్తాతలు
తర్లిపోయినవార్త తాను దెలిసి
జీవించు పెక్కండ్రు జీవకోట్లను జూచి
జననమరణముల జాడలెఱిఁగి
సర్వకాలము నిల్చి సంపదనుండు నా
విభవంబు రాజులవింత జూచి

పారంబులేనట్టి పాపపుసంసార
మావేదనలచేత ననుభవించి
గీ. కనియుఁ గానంగజాలరు కర్మవశులు
అస్థిరం బెల్ల స్థిరమన కవనిబుధులు
సన్నుతింతురు మిమ్మును సంతతంబు... 35
సీ. ఈషణత్రయమును నీక్షించి మదిలోన
మేలు లేదని వీడు మేటి యొకఁడు
సద్గుణంబు తనకు సామాన్య మనియెంచి
స్వస్థుఁడై యుండు నా సాధుఁ డొకఁడు
అష్టభోగంబుల నాభాసమని యెంచి
తుచ్ఛంబుగాఁ జూచు దొడ్డ యొకఁడు
విషయంబులనుబట్టి విరహింపఁజాలక
సూటి దప్పకజూచు సుముఖుఁ డొకఁడు
గీ. వనము పురమని కోరక వాన యనక
యెండ మంచు లటంచును నెఱుక లేక
యుండు నీరీతి యవధూత యుర్విలోన... 36
సీ. జన్మదాల్చుఫలము జగదీశ్వరుని మేటి
భవ్యంపుగుణకథల్ బలుకనైతి
బుద్ధిగల్గుఫలము బుధులచెంతనుఁ జేరి
హరిజేరుమార్గంబు లడుగనైతి
కాయ మొందుఫలమ్ము కర్మసంసారినై
నీయందు చిత్తంబు నిలుపనైతి

బహువత్సరంబులు బ్రతికిన బ్రతుకుకు
సకలతీర్థపుసేవ సలుపనైతి
గీ. బాల్య కౌమార యౌవన భ్రాంతిచేత
వ్యర్థమాయెను గాలంబు వాసవనుత
ద్రోహి శరణంటి నను గావ దోషఘునత... 37
సీ. సంభ్రమించుఫలము సంసారవహితుండై
భజియించి నిశ్చలభక్తుఁ డగుచు
భక్తివాత్సల్యంబు భావంబున నెఱింగి
యేటుమీఁద సంతాన మమరఁజేయ
సంతానమార్గంబు సాధని నెఱనమ్మి
యమృతస్వరూపుఁడై యలరుచుండు
నిన్మదినెంచక నిత్యంబునై చాల
దుష్కర నరకమందునను పడక
గీ. చదువుఫల మిది జగమున నరులకెల్ల
కోటివిద్యలు నవియెల్ల కూటికొఱకు
కోన భేదించి యెలుకను గొనఁగవలెనె... 38
సీ. మధుశర్కరక్షీరదధిఘృతంబులకంటె
రామనామామృతరసము రసము
పనసజంబూద్రాక్షఫలరసంబులకంటె
రామనామామృతరసము రసము
కదళికామకరందఖర్జూరములకంటె
రామనామామృతరసము రసము

నవసుధాపరమాన్న నవనీతములకంటె
రామనామామృతరసము రసము
గీ. రామనామంబునకు నేమి రాదు సాటి
రామనామంబు సేవించి *నారదుండు
బ్రహ్మఋషియయ్యె నిహమందుఁ బడవినొంది.
సీ. శ్రీమంతుఁ డగురామచంద్రుని దలఁచిన
నజు చేత మోక్షంబు నందినట్లు
జయరామనామంబు జపము గావించిన
జీవాత్మకును ముక్తి జెందినట్లు
కాకుత్థ్సతిలకుని గన్నులఁ జూచిన
బహుపేదలకు ధనం బబ్బినట్లు
శ్రీరామచంద్రుని సేవింపఁగలిగిన
నష్టభోగంబులు నమరినట్లు
గీ. గరుణగలయట్టి సద్గురు గలిగినట్లు
జీవనదులందు స్నానంబు జేసినట్లు
కుటిలమది లేక జ్ఞానంబు కుదిరినట్లు... 40
సీ. ఓరాఘవా! యని యొకసారి దలఁచిన
దుఃఖావళు లవన్ని దొలఁగిపోవు
ఒనర రెండవసారి యోరాఘవా! యన
బహుభోగభాగ్యసంపదలు గల్గు
చెలఁగి మూఁడవసారి శ్రీరామ! యన్నను
ముక్తుఁడై వైకుంఠమున వసించు

రమణ నాలవసారి రామచంద్రా! యన
నతిసీ ఋణస్థుఁడ నయ్య నీవు
గీ. అల్పసంతోషసులభుఁడ వగుదువయ్యా
యెలమి యాజీవపర్యంత మనయ మిట్టు
దలఁచువారికి నాపదల్ దొలఁగు టరుదె...
సీ. కీడు మేలని రెండు క్రిందటిజన్మంబు
సంగ్రహించినయట్టి సంచితంబు
అనుభవించుచు నరు లాత్మతథ్యము లేక
మే నెల్ల తమ దని మెచ్చుకొనుచుఁ
గీడువచ్చినవేళ క్రియ కోర్వఁజాలక
పాపంబుదలఁతురు భ్రాంతిచేత
నట్టిపాపంబు తా ననుభవించుచునుండుఁ
బాయనిసంసారపాశములను
గీ. బద్ధులై యుండు దుర్జనుల్ పందలగుచుఁ
బాపఫలములు భాసుర భ్రాంతిగాక
వలదు యితరులవలె వట్టివాంఛగోర... 42
సీ. కర్మశేషమ్మునఁ గల్గుజన్మంబును
జన్మహేతువుచేతఁ జెడును నతండు
మూఢుఁడై ముందటి ముచ్చటఁ దెలియక
బద్ధుఁడై యుండును భ్రాంతితోడఁ
దనువు సంసారంబు తథ్యం బని తలంచి
హరినామభజన నాసక్తిలేక

అనుదినంబును నరుఁ డాసక్తుఁడై నట్టి
పుత్రమిత్రాదులే పుణ్యమనుచుఁ
గీ. బరుల యాచించి పీడించి పాపమొంది
పుట్టు నీరీతి కాలంబు *పృథివిలోన
నిన్ను చింతింపఁ జేకూరు నీపదంబు... 43

సీ. రామరామాయని రంజిల్ల నావంతు
నిజముగా రక్షింప నీదువంతు
అపరాధి నని పల్కి యాచింప నావంతు
నిజముగా రక్షింప నీదువంతు
నీపాదపద్మంబు నెఱనమ్మ నావంతు
నిజముగా రక్షింప నీదువంతు
ఒరుల సేవింపక యోర్చుట నావంతు
నిజముగా రక్షింప నీదువంతు
గీ. నేను పంతంబు దప్పక నిన్ను గొలుతు
నీవు పంతంబు దప్పక నిర్వహించు
పంత మిది నీకు నాకును పరమపురుష... 44

సీ. గోవుమందల కోటిగోదాన మొసఁగిన
సరిరావు మీనామసంస్మరణకు
కాశీప్రయాగయు గంగాదితీర్థముల్
సరిరావు మీనామసంస్మరణకు
బహుయజ్ఞములుచేసి ప్రస్తుతి కెక్కిన
సరిరావు మీనామసంస్మరణకు

వేదశాస్త్రంబులు వెదకిచూచినగాని
సరిరావు నీనామసంస్మరణకు
గీ. ఎంచఁగా నిన్ను నజమహేంద్రులకును
బుధజనస్తోత్ర సద్గుణపుణ్యచరిత
అఖిలసురవంద్య దివ్యపాదారవింద... 45

సీ. అల్పులమాటల కాసపడఁగ నేమి
ఫలము బూరుగజూచి భ్రమసినట్లు
నీచులమాటలు నిశ్చయింపఁగ నేల
నీరుగట్టినమూట నిలిచినట్లు
గుణవిహీనునిమాట గుఱిసేయఁగా నేల
గొడ్డుగోవులపాలు గోరినట్లు
కపటఘాతకుమాట కాంక్ష సేయఁగ నేల
కలలోను మేలు దాఁ గన్నయట్లు
గీ. పామరునిమాట నెంతైన పాటిజేసి
అడుగఁగోరెడివారిదే యల్పబుద్ధి
నీతిమంతుల కివి యెల్ల నిశ్చయములు... 46

సీ. శ్రీరామనామంబు చిత్తాబ్జముననిల్పి
వాలలోచనుఁ డిల బ్రతుతి కెక్కెఁ
గాకుత్స్థతిలకుని కరుణారసంబునఁ
గల్పాంతరస్థితి కపివహించె
ఖరవైరిపద రేణుకణములు సోఁకినఁ
గలుషము ల్బాసెను గాంత కిపుడు

పులుగురాయఁడు రఘుపుంగవు నుతియించి
నిర్వాణపదమందు నిలచె వేడ్క
గీ. హాటకాంబరు లక్ష్మీశు నాత్మ దలఁచి
కూర్మి నరులార మోక్షంబు గొల్లకొనుఁడి
రామనామామృతంబున కేమిసమము... 47
సీ. సకలభూతవ్రాత సంఘవిధ్వంసంబు
రామతారకమంత్రరాజ మరయ
సకలరక్షోవీర జాలనిర్మూలంబు
రామతారకమంత్రరాజ మరయ
సకలతీర్థామ్నాయ సారసంగ్రహవేది
రామతారకమంత్రరాజ మరయ
సంతత ఘోరాఘసంఘవినాశంబు
రామతారకమంత్రరాజ మరయ
గీ. సకలమునిజనచిత్తాబ్జసౌరభృంగ
మైన శ్రీరామనామంబు ననుదినంబు
స్మరణసేయుఁడి జనులార సత్ఫలంబు... 48
సీ. గాధినందనుయజ్ఞకార్యంబు సమకూర్పఁ
బ్రకటితంబయిన యాప్రాభవంబు
వాసవతనయుని వసుధపైఁ బడవైచి
వర్ణనకెక్కిన వైభవంబు
రావణుఁ డాదిగా రాక్షసావళినెల్ల
నాశమొనర్చిన నైపుణంబు

... ... ... ...

... ... ...

గీ. నిట్టికార్ముకదీక్షాధురీణుఁ డయిన
భూమిజాధిప మిమ్మును బుద్ధియందుఁ
దలఁచి కైవల్యమందిరి తత్త్వవిదులు... 49

సీ. నాముద్దులయ్యను నాదేవదేవుని
నాపిన్నయన్నను నామురారి
నారత్నమునుబట్టి నాబంగరయ్యను
నానిధానము రాము నాదువిష్ణు
నాకూర్మిశౌరిని నాబ్రహ్మతండ్రిని
నాదీననాథుని నాదువిభుని
నామనోనాథుని నానోముఫలమైన
నాజానకీధవు నామహాత్ము

గీ. వెదకి కీర్తించి హర్షించి వేఁడుకొనిన
నఖిలసంపద లిప్పుడు నమరినట్లు
తప్పుత్రోవలఁ బోయిన ధన్యుఁడౌనె... 50

సీ. చెడిపోక నామాట చిత్తమం దుంచుఁడీ
దేవాధిపుని మహాదేవుజపము
నియమంబుతోనైన నిష్ఠతో నైనను
భయముతోనైనను భక్తినైన
శక్తితోనైనను యుక్తితోనైనను
శాంతంబుతోనైన సరసనైన

రాకపోకలనైన రమ్యంబుగానైన
నాటపాటలనైన నలసినైన
గీ. సాక్షినైనను మిక్కిలిసోలినైన
సురతినైనను భక్తుని జూచినైన
జేసి కైవల్య మందుఁడి సిద్ధముగను... 51
సీ. శ్రీజానకీనాథ శ్రీరామ గోవింద
వాసుదేవ ముకుంద వారిజాక్ష
శ్రీరంగనాయక శ్రీవేంకటేశ్వర
ప్రద్యుమ్న యనిరుద్ధ పంకజాక్ష
శ్రీరుక్మిణీశ్వర శ్రీహృషీకేశవ
నారాయణాచ్యుత నారసింహ
శ్రీరమావల్లభ శ్రీజగన్నాయక
శ్రీధర భూధర శ్రీనివాస
గీ. రామ జయరామ రఘురామ రామరామ
యనుచుఁ దలఁచిననామము లాత్మయందుఁ
గష్టములుదీర్చి రక్షించు గారవించు... 52
సీ. కడవాఁడనా నీవు కన్నులఁజూడవు
నీబంటుబంటును నీరజాక్ష
చెడ్డవాఁడని నన్ను సరకుసేయవదేమొ
పతితపావనకీర్తి పద్మనాభ
వీఁడెవ్వఁడని నన్ను విడనాడి బోయకు
కరుణాసముద్ర మోక్షమలనయన

వేడ్క జేసియు నన్ను వెరవుగాఁ జూడకు
గోపాల భూపాల గోపవేష
గీ. ఆదిదేవ పరంధామ యవ్యయాత్మ
శ్రీరమానాథ శ్రితపోష శ్రీనివాస
కాచి రక్షించు మిఁక నన్నుఁ గామజనక... 53

సీ. చిన్నముద్దులయన్న చిన్నారిపొన్నారి
సురభూజమా రార సుందరాంగ
నన్నుగన్నయ్య నీ కన్యుఁడఁగాను వే
నవ్వులుసేయకు నాగశయన
దిక్కుమాలిన నన్ను దేవర బ్రోవుమీ
చక్కని నాపాలి చక్రపాణి
అక్కఱతో నన్ను నాదరింపుము వేగ
నిక్కంబు నీవాఁడ నీలవర్ణ
గీ. అనుచు వేఁడితి రక్షింపు మరసి నన్ను
నెంతలేదని నీమది నెంచవలదు
కరుణజూడుము నామీఁద కామజనక... 54

సీ. ఎంతనివేఁడుదు నెంతనిదూరుదు
నెంతనిభాషింతు నేమిసేతు
నెంతనిచింతింతు నెంతనిభావింతు
నెంతనిసేవింతు పంతమలర
నెంతెంతనగవశ మిందిరారమణ నీ
సచ్చిదానంద సౌందర్యమహిమ

చెప్పను చూడను చెవుల వినంగను
శక్యమెవ్వరికి నా స్వామినీదు
గీ. వేషభాషలు వర్ణింప వేయినోళ్ల
శేషునకునైన వశమౌనె శ్రీనివాస
గాన మనుజుండ వర్ణింపఁగా నెఱుంగ... 55
సీ. మాయలవాఁడవే మాయలన్నియు జూడ
జలధులన్నియు మాయ జనులు మాయ
సూర్యుండు నీమాయ చుక్కలు నీమాయ
యింద్రుండు మాయ చం*ద్రుండు మాయ
మెఱయ నగ్నియుమాయ మేఘంబులునుమాయ
యురుములు నీమాయ మెఱుపు మాయ
వర్షధారలు మాయ వానకాలము మాయ
చలికాలమును మాయ చలియు మాయ
గీ. యిట్టిమాయలు గట్టిగా *నుర్వినిలిపి
జనులకెల్లను గర్వము *ల్గలుగఁజేసి
జగతినడుపుదు నీరీతి శాశ్వతముగ... 56
సీ. నీచమీనములోన నీచవృత్తినిజొచ్చి
సోమకుజంపిన సుభగరామ
తల లేనివాఁడవై తగకొండమోసిన
పతితపావననామ పద్మనాభ
మిట్టరోమంబుల మేదిని మూతితో
ద్రొబ్బుచు విహరించు దుష్టహరణ

సగము సింగంబవై జగదపకారుని
యుదరంబు భేదించు నురగశయన
తిరిపెంపువాఁడవై మురియుచు గోడ్డంట
తిరుగుచు హాలివై తివిరి గొల్ల
గీ. తనువు గైకొని వ్రతములు తలఁగఁజేసి
గుఱ్ఱమెక్కిన శతకోటి కోటిమానన
మోహనాంగ దయానిధి ముద్దులయ్య... 57

సీ. కేశవదేవుని కీర్తనానలముచేఁ
గలుషాటవులనెల్లఁ గాల్చవచ్చు
దామోదరువిస్మృతి తరణిచే సంసార
వార్ధి దాఁటఁగవచ్చు వసుధలోన
శ్రీరామదేవుని చింతనజేసినఁ
బాపసంఘముల భంజింపవచ్చుఁ
బద్మనాభస్తోత్ర భవ్యగోడ్డలిచేత
దురితవనాటులఁ ద్రుంచవచ్చుఁ
గీ. గాన గుమతులు మిమ్మును గానలేక
వెఱ్ఱిత్రోవలబోదురు వెఱవులేక
తెలిసి సేవించువారికి దివ్యపదవి... 58

సీ. మహిలోనఁ బొట్టకై మానవహీనుని
వెంటనే దిరుగుచు వెఱ్ఱిబట్టి
నటువలె రాక్షసి యంటినకైవడి
గ్రహముబట్టినరీతి కష్టమతని

నడుగఁబోయినవార లదలించి పొమ్మన్న
గద్దించి తలవంచి కండ్లనీళ్లు
గ్రక్కుచు మదిలోన స్రొక్కుచు నటుమీఁద
నినుజీరు కొందఱు నిజముగాను
గీ. దీనజనమంది రాంగణ దేవభూజ
వెనక కడతేరఁజూతురు వేడ్కతోడ
నట్టి నిన్నును సేవింతు నహరహంబు... 59
సీ. ఎందుల కేగిన నేపని చేసినఁ
జలము చేనైనను శాంతి నైన
బంగారుపనినైన శృంగారములనైన
సుద్దులనైనను ముద్దునైన
యాత్రలనైనను రాత్రులనైనను
ఉపవాసములనైన నుబ్బినైన
జపములనైనను తపములనైనను
కలుగదు నీదివ్యఘనపదంబు
గీ. భక్తిచే నిన్నుఁదలఁచినభాగ్యవంతు
లిందు నందును వేడ్కతో నెనయుచుండి
ప్రబలుదురుగాన ననుగావు పంకజాక్ష... 60
సీ. రావణుజంపిన రామభూపాలుని
సేవించుఁడీ మీరు సిద్ధులార
సేతుబంధనురాము సేరిమొక్కుఁడి మీరు
తలఁప రదేటికో ధన్యులార

ఘనజటాయువు కిచ్చె గాంభీర్యపదమని
 విని యెఱుంగ రదేమి విమతులార
యొక్క బాణంబున వాలిని బడవేసి
 సుగ్రీవుఁ బ్రోచెను సుజనులార
గీ. యట్టిత్రైలోక్యనాథుని నాదరమునఁ
దలఁప రదియేమి పాపమో ధన్యులార
భూమిజానాథుఁ డొసఁగును బుణ్యపదము...61
సీ. పద్మనాభునిమీఁద పాటలు పాడుండీ
 భవబంధములు మాయ భద్ర మగును
కమలామనోనాథుఁ గన్నులఁ జూడుండీ
 నేత్రఫలంబులు నెగడియుండు
శ్రీగదాధరుసేవఁ జేయుఁడు డెల్లప్పుడు
 రోగముల్ దొలఁగి నీరోగి యగును
కోదండరాముని గొల్చి భజించుఁడీ
 శత్రునాశనమగు సత్యముగను
గీ. నిట్టిలీలావతారుని శ్రీశు హరిని
బలునితమ్ముని గోపాలబాలవిభుని
బరగ నుతియించి సంపూర్ణపదవిఁ గొనుఁడీ... 62
సీ. పాతెడిపాతెడి బావమఱందికి
 బండిదోలినయట్టి పరమచరితు
గొల్లముద్దుల చిన్నగుబ్బెతలను గూడి
 విహరించు గోపికావినుతకృష్ణు

అడవియొంగిలిమేఁత యావంతబోకుండ
యెత్తిమ్రింగినయట్టి యేపుకాని
దనపాటివారల తగుబాలురను గూడి
పామునుమర్దించు భవ్యచరితు
గీ. దేవు నాశ్రితధేనువు దేవదేవు
జగములన్నియుఁ బుట్టించి సంహరించి
పోసఁగ రక్షించువాని నాబుద్ధివలఁతు... 63
సీ. కౌసల్యసుతురాముఁ గరుణాసముద్రుని
గంగాదినదిపావకమలయుగళు
ఖండేందుధరచాపఖండను జగదేక
మండను బ్రహ్మాది మౌనివంద్యుఁ
దాటకాంతకు రాము దైత్యసంహారుని
మునియాగరక్షుని మోహనాంగు
బరశురాముని గర్వభంజను లోకైక
రంజను రఘురాము *ఘనతమాలి
గీ. నెందు సేవింతు కీర్తింతు నేర్పుతోడ
బుద్ధిగల్గిన నీదగుపుణ్యపదము
గని ప్రమోదింపవలయును గష్టపడక... 64
సీ. ఏల సేవింపరో యేలభావించరో
శ్రీరామనామంబు చిత్తమందు
మాటలాడుచునైన మఱచియున్నైనను
యెఱుకనైన దినంబు నెఱుఁగలేరు

దినమునందైనను తివిరి రాత్రులనైన
సంధ్యవేళలనైన సంజనైన
భ్రమతచేనైనను భయమునొందైనను
నోపకనైనను నోపియైన
గీ. సకలలోకాధినాథుని సర్వసాక్షి
యాదిదేవుని బ్రహ్మమయానందమూర్తి
బుద్ధిదలంచిన దురితము లోప్పుటరుదె... 65
సీ. తెలిసితెలియఁగలేరు తెల్విచేనొల్లరో
మాయలఁబడి లోకమమతతోడ
రామభూపాలుని రమ్యాక్షరంబులు
నేవేళనైనను నెప్పుడైనఁ
బనిసేయువేళైనఁ బసిలేక యున్నను
జనువేళనైనను జదువునైన
భయమునొందైనను భ్రమతోడనైనను
గలయిక యందుల కలిమినైన
గీ. పరమకల్యాణపరిపూర్ణభద్రమూర్తి
వెన్నదొంగను గోపాలవిభుని ఘనుని
బుద్ధిదలంచిన కనులకుఁ బుణ్యపదవి... 66
సీ. పరకాంతలనుగూడి భంగంబునొందక
పరధనంబులఁ గోరి పట్టుపడక
పరులను వేఁడక పరిహాసమెంచక
పరుల నిందింపక భయములేక

పరులయిండ్లను జేరి పాపములేయక
పరదారలనుబట్టి భ్రమలఁబడక
సిరుల కాశింపక పరులవెంటను బోక
పర సేవ సేయక పట్టుగాను
గీ. మన్మథుని గన్నవానిని మాయకాని
శంఖచక్రాబ్జములవాని శౌరి నెపుడు
వర్ణనను జేసి పల్కుఁడీ వందనముగ... 67
సీ. మీనమై జలధిలో మేనును దడియక
వేదముల్ దెచ్చిన వేల్పువాని
తాఁబేటిరూపున తగ మందరాద్రిని
వీఁపుననిల్పిన విభవశాలి
పందిరూపంబునఁ బరిపంథిఁ బరిమార్చి
కోఁఅమీఁదను నిల్పు గోత్రధరుని
మెకములసామియై మేటిదైత్యుని బట్టి
చించి చెండాడిన సింహమూర్తి
గీ. పొట్టితనమున బలిదైత్యు భూమి ద్రొక్కి
రామ రఘురామ బలరామ *బౌద్ధ కలికి
రీతులను నుతిసేయు దీరీతిగాను... 68
సీ. రుక్మిణీనాథుని రూపవర్ణనజేసి
సత్యభామను గూడు శౌరి గనుఁడి
జాంబవతీవన సంచారు వేఁడుఁడీ
సూర్యవంశేశుని సుభగమూర్తి

మిత్రవిందావిభు మేటికీర్తించుఁడీ
భద్రపుత్రానాథు పాడుఁ డెలమి
శ్రీసుధాత్రీశుని చెలువుగ్గడించుఁడీ
లక్ష్మణాగ్రజు జగద్రక్షణాఢ్యు
గీ. నట్టి శృంగారవంతుని నట్టిఘనుని
నిట్టివీరుని దలఁచిన నెవ్వఁడైన
చెలఁగి కైవల్యపదవిని జెందవచ్చు... 69

సీ. అంధుని చేతికి నద్దంబు నిచ్చినఁ
జూచునా తనమోము సుందరంబు
కుంటివానికి నొక్కగుఱ్ఱంబు నిచ్చిన
నెక్కునా తనశక్తి నెన్నఁడైన
షండునకు యువతి సమకూర్పఁగల్గిన
కామంబుతీర్చునా కాంతకోర్కె
అల్పుల కొకవేళ నర్థంబు గలిగినఁ
దెలివితో నిచ్చునా తెగువతోడ
గీ. తనను తెలిసికొనఁగ తగు*శక్తి లేక
ధరణి సంపదలన్నియు తనవటన్న
లేదు లాభంబు తన కొక లేశమైన... 70

సీ. శ్రీరామ జయరామ సింధుబంధనరామ
కారుణ్యసింధు గంభీర రామ
వారిజోదరరామ వైకుంఠపతి రామ
దీననాయక దేవ దేవ దేవ

కౌసల్యసుతరామ కాకుత్థ్సకులరామ
కంసమర్దన శుభాకారరామ
మాపధూవరరామ మానవేశ్వరరామ
యాదిత్యకులజ సర్వాత్మ రామ
గీ. కర్మభంజన లోకలోకాభిరామ
నిర్మలాత్మక సదయోధ్యనిలయ రామ
నీవె గతి మాకు రక్షించు నిగమవినుత... 71.

సీ. యెన్ని జన్మంబులు నెత్తితినో కాని
మాధవుఁ దలఁపక మందమతిని
అతివిహీనుఁడనైతి నవనిమీఁదను నిష్ఠ
కాకుత్థ్సుఁ గానక గర్వమతిని
గాయంబు లన్నియు మాయంబు లాయెపో
గోపాలు నుతిలేక గూలుతీతిని
యెందఱు తలిదండ్రు లేమైరి యిప్పుడు
రాఘవు దలఁపక రట్టుపడిరి
గీ. ఇంకనైనను రఘురాము నెఫ్డు మదిని
బుద్ధిలో సవ్యమార్గంబు బోడమనీక
యనుదినంబును శ్రీరాము నాత్మఁ దలఁతు... 72
సీ. ఓర్పుగాంచఁగ నెంచి యొరసి చూచెదవేమొ
పట్టదగినకొమ్మ పట్టినాను
వదలంగవలె నని వాసంబులాడిన
మేల్కొని గట్టిగా మెదలువాఁడ

నాలాగుగాదని యాయాస పెట్టిన
ముకుళితహస్తుఁడై మ్రొక్కువాఁడ
మొగి నన్నుఁ గైకోక మోస బుచ్చెద నంటె
పాదారవిందము ల్పట్టువాఁడఁ
గీ. దల్లివయినను నీవె నాతండ్రివైన
దాత మ్రొక్కితి నిన్ను నాదైవ మనుచు
పాహి మా మని పలుమారు పలుకువాఁడ...

సీ. వాసుదేవుని పూజ వదలక జేసిన
వైభవంబులు గల్గు వసుధలోన
గోవిందు నెప్పుడు గొల్చి సేవించిన
సంపద లెప్పుడు చాలగల్గు
నారాయణస్మృతి నమ్మకముండిన
భుక్తిముక్తియు రెండు పొసఁగ నిచ్చు
విష్ణుసంకీర్తన విడువక జేసిన
దారిద్ర్యదుఃఖముల్ తలఁగియుండు
గీ. నరుల కెల్లను హరిసేవ నయము సుమ్మి
యఖిలసంపదలును గల్గు నాశ్రితులకు
సకలదురితము లెల్లను సమసిపోవు... 74

సీ. పంకజాసనవంద్య బ్రహ్మాండనాయక
పంకజలోచన పరమపురుష
శంకరవందిత సంకర్షణవరాగ్ర
పంకజాక్షవిలోల పద్మనయన

లక్ష్మీశ యోగీశ లక్ష్మణాగ్రజ రామ
ధాత్రీశ యోగీశ ధర్మహృదయ
సకలలోకాతీత సర్వగుణాతీత
సుప్రభాసూర్యకోటిప్రకాశ
గీ. సకలజీవదయాపర సార్వభౌమ
క్షీరసాగరశయన రక్షింపవయ్య
నిన్ను నే నమ్మియున్నాను నీరజాక్ష... 75
సీ. నీలమేఘశ్యామ నిగమగోచర రామ
ఫాలలోచననుత పరమపురుష
దశరథనందన తాటకిమర్దన
ఇందీవరేక్షణ యినకులేశ
అయోధ్యపురవాస యాశ్రితజనరక్ష
కల్యాణగుణహార కంసహరణ
విధిశివరక్షక విష్ణుస్వరూపక
బుధజనపాలక పుణ్యపురుష
గీ. జానకీనాథ మీకును జయము జయము
సకలబ్రహ్మాండనాయక శరణు శరణు
కాచి రక్షించు నన్నును రామజనక... 76
సీ. రామనామామృతరసము ద్రావేకదా
ము న్నజామిళుండు తా ముక్తుఁడగుట
రామనామామృతరసము ద్రావేకదా
మునిపత్ని శాపవిముక్త యగుట

రామనామామృతరసము ద్రావేకదా
యపవర్గమందె ఖట్వాంగుఁ డిలను
రామనామామృతరసము ద్రావేకదా
యొప్పుగా మోక్షంబు నొందె శబరి
గీ. రామనామామృతంబును రక్తిఁ గ్రోల
ముక్తిమార్గంబు గలుగును మూఢులకును
రామనామామృతంబున రసికుఁ డగును... 77
సీ. పంకజాక్షునిపూజ పలుమాఱు చేయక
పరుల నిందించుట పాటియగునె
విష్ణుసంకీర్తన ల్వీనుల వినకను
బరుల మెచ్చుట నీకుఁ బ్రాతియగునె
శేషశయను చాల చెలఁగి కీర్తింపక
పరుల కీర్తించుట భవ్యమగునె
నారాయణస్మృతి నమ్మిక యుంపక
పరదేవతల గొల్వఁ బాటియగునె
గీ. శ్రీరమానాథుఁ డెప్పుడు జిహ్వయందు
పుణ్యపరు లైననరు లెన్నఁ బొందుమీఱ
తలఁచువారికి మోక్షంబు తథ్య మరయ... 78
సీ. సాకేతపురిరామ శరణు జొచ్చితి నీకు
రక్షింపవే నన్ను రామచంద్ర
దయతోడ బ్రోవవే దశరథాత్మజ నన్ను
కరుణతోఁ బ్రోవవే కమలనయన

కౌసల్యసుత నన్నుఁ గావి రక్షింపవే
మన్నింపవే నన్ను మజ్జనజనక
జానకీపతి చాల సత్కృపతో నాకు
విజయంబు లియ్యవే వేదవేద్య
గీ. పరమపదధామ గోవింద పద్మనాభ
భక్తవత్సల లోకేశ పరమపురుష
ధర్మచరితారిషట్కవిదారకహార... 79
సీ. నేత్రముల్ గల్గియు నెమ్మితో మీచూపు
సుస్థిరత్వంబునఁ జూడనైతి
జిహ్వ గల్గియు నోట శ్రీహరినామము
తాల్మితోఁడుత నెప్డు తలఁపనైతి
శిర మదిగల్గియు క్షితిమిఁదఁ సాష్టాంగ
ముగఁ జక్కఁగా సాగి మ్రొక్కనైతి
కర్ణముల్ గల్గియు ఘనమైన మీకథ
ల్వివరించి నేనెప్డు వినఁగనైతి.
గీ. హస్తములు గల్గి మిము చాల ననుదినంబు
శాంత మొనరంగ పూజలు సలుపనైతి
చిత్తశుద్ధిని మీసేవ జేయనైతి... 80
సీ. నాస మున్నందుకు నయముగా నీపాద
తులసి వాసనజూచి చెలఁగనైతి
సంసారమను మహాసాగరంబున మున్గి
శ్రీరామభజన నే జేయనైతి

బాల్యంబునను చోరబాధకత్వము జెంది
నీయనుభక్తియు నిలుపనైతి
యౌవనంబునఁ గామ్యమానసమును నొంది
కూహారంబున బుద్ధి గడుపనైతి
గీ. నెంతపాపినో గాకున్న నిన్నుఁ గూర్చి
దేవుఁడని నీవెదిక్కని దెలియఁ గనె
గాన దుష్కృతమెంచక కావునన్ను .... 81
సీ. శ్రీరామ వినుము నేఁజూచి జన్మించిన
విధము నెవ్వరితోను విన్నవింతు
తల్లిదండ్రుల నాత్మతనయుల బంధుల
నతులసోదరదేహానుతుల సఖుల
అక్కల చెల్లెండ్ర నాప్తుల హితులను
నితరబంధువులను నిష్టసఖులఁ
బరుల నావారని బాటించి యెప్పుడు
జనము లోకము నెల్ల సత్యమనుచు
గీ. భార్యరతి కేళిసంబంధభరిత మమర
దీనికన్నను గలునె దివ్యమైన
బంధ మన్యంబు ద్రుంచ నీపదమె చాలు... 82
సీ. ఇలను బుట్టినవార లెంతేసిబుధు లైరి
వీరితో నెటువలె విన్నవింతు
తల్లి తండ్రి సుతుండు దాతవు భ్రాతవు
ప్రభుఁడవు గురుఁడవు బాంధవుఁడవు

నీవుదక్కఁగ నింక నెవ్వరితోనేని
బల్కఁ టదెట్టుల పరమపురుష
ఆత్మరక్షక నిన్నె యాశ్రయించితి దేవ
కాచి రక్షించుమీ కమలనయన
గీ. నీదులాభంబుగోరిన నిక్కముగను
గోర్కెలెల్లను నాకు చేకూరుచుండు
దీనరక్షక భువి నాకు దిక్కునీవె.... 83
సీ. తోఁచి తోఁచక నేను తొడరి మీచింతన
చేయక సంసారజలధి మున్గి
యడఁగని తృష్ణల నాహారవాంఛలఁ
బదపడి మోహసంభ్రాంతిఁ జెంది
తెలిసియు తెలియక దేహవాసనజెంది
తరిగోరి మిమ్ములఁ దలఁచనైతి
మఱచి మరల్చక నిత్యమార్గంబులను మిమ్ముఁ
దల్చక యింద్రియతతులఁ దగిలి
గీ. నట్టిపాపాత్ముఁడను నన్ను నెలమి నెప్డు
కాచి రక్షించు మన్నించు ఘనతమీఱ
కృపకుఁ బాత్రునిగాఁ జూడు కువలయేశ.... 84
సీ. జననిగర్భమునందు జన్మించినది మొదల్
బాల్యంబునను గొంత ప్రబలుచుండి
యటమీఁదఁ గొమరుప్రాయంబునఁ గొన్నాళ్లు
తల్లి దండ్రులప్రేమ దనరియుండి

యౌవనప్రాయంబునందు సతిక్రీడ
నింద్రియంబుల ప్రేమ నెళ్లు దగిలి
ముసలితనంబున మునుఁగుచుఁ గొన్నాళ్లు
కార్పణ్యముల చేతఁ గష్టపడుచు
గీ. నింతకాలంబులను నిన్ను నెఱుఁగలేక
వృద్ధిఁబొందితి ప్రకృతిచే విశదముగను
గరుణఁజూడుము నన్ను దుష్కర్మి యనక.... 85

సీ. శ్రీరామ నామీఁద చిత్తంబు రాదాయె
నాతల్లిదండ్రని నమ్ముకొంటి
దశరథాత్మజ నీకు దయయింత లేదాయె
నాయిలువేల్పని నమ్ముకొంటి
సత్యసంధుఁడ నీకు చనువింత లేదాయె
నాప్రాణవిభుఁడని నమ్ముకొంటి
భక్తవత్సల నీకు భావంబు లేదాయె
నామూలధనమని నమ్ముకొంటి
గీ. దొరవు గావున బ్రోవుము దురితహరణ
నిందలేకుండ చేపట్టి నిర్వహించు
పరుల నిందింప నాకేల పరమపురుష... 86

సీ. మూఢుఁడు మూర్ఖుఁడు ముచ్చటాడఁగ వింత
దీనులకల్పు లదొక్క వింత
కోతికోణంగులు గూడియుండఁగ వింత
కుక్క నక్కలు గూడి కూయ వింత

కోపితోఁ గుటిలుండు కూర్మి జేయుట వింత
కపటఘాతకు లెఢ్ఢ కలయ వింత
మంత్రులతో మంత్రి మచ్చరించుట వింత
కీడు మే లెఱుఁగని కీర్తి వింత
గీ. యెంతవారికి లబ్ధంబు లంతె గాక
యనుభవింపఁగ నేర్తురె యధము లెల్ల
కలుగు జ్ఞానులసంగతి ఘనతయశము... 87

సీ. శ్రీరామ నీవు నాచిత్తమందే నిల్చి
రక్షింపవయ్య న న్నక్షయముగ
నన్ను రక్షింపను నాథు లెవ్వరు లేరు
నాస్వామి నీవని నమ్మినాను
తల్లివైనను నీవె తండ్రివైనను నీవె
వేదాంతవేద్య ని న్వేఁడినాను
అయోధ్యావాసా యనంతస్వరూపక
ఈవేళ నీవు న న్నేలుకొనుము
గీ. వేగ రక్షించుమని నిన్ను వేఁడినాను
నమ్మఁగాఁజాల నెవ్వరి నెమ్మితోడ
నీకుఁ బ్రియుఁడను మ్రొక్కెతి నీరజాక్ష... 88

సీ. దీనదయాకర దీనరక్షణ నీవు
కావవే నన్నిఢ్ఢ కమలనయన
పరమాత్మ పరమాత్మ పలుకుఁ బొంకించకు
పనులకు మీపాదపద్మసేవ

కమలేశ కమలాక్ష కరుణతో రక్షింపు
వరములియ్యవె నాకు వరద యీశ
లక్ష్మీశ లక్ష్మీశ లలిమీఱఁగను నాత్మ
దలఁచి రక్షింపవే నీరజాక్ష
గీ. పద్మలోచన పరమాత్మ పారిజాత
స్వామి రక్షించు మింక నన్ను సార్వభౌమ
నిన్ను నెప్పుడు సేవింతు నీలవర్ణ... 89
సీ. నిను గొనియాడితి నీకృప గనుగొంటి
నిజముగా రక్షింప నీవె యంటి
నీప్రాపు గలదని నీదులోకంబులఁ
గొనియాడ నేవేళఁ గోరియుంటి
బ్రహ్మంబు నీవని పలుమాఱు నిన్ను నే
బ్రస్తుతి సేయుదుఁ బరమపురుష
దాసుండనని యంటి నయముఁ బాత్రుఁడ నంటి
నీకు నే వశుఁడను నేర్పుగంటి
గీ. తల్లితండ్రియు నీవని తలఁచి యుంటి
నేను నీవాఁడనై యుండి నిన్ను గొల్తు
కాచి రక్షించు మింక నన్ను కరుణతోడ... 90
సీ. ఆనాఁడె తెలియక యాయాసమందితి
నెన్నఁడు మీసేవ యెఱుఁగనైతి
ముక్తికి మొదలని మూలంబు తెలిసిన
నీపాదకమలంబు నెమ్మిఁగొల్తు

నింతసులభుఁడని యిన్నాళ్లు యెఱిఁగిన
నానాఁడె మిమ్ము నే నాశ్రయింతు
కర్మంబు లెడబాపి కరుణతోడుత నన్ను
నరసి రక్షించుమీ యాదిపురుష
గీ. తలఁపులో జాల నమ్మితిఁ దండ్రివనుచు
పుత్రవాత్సల్యమును నుంచి పొందుమీఱ
నిలిపి రక్షించు మిఁక నన్ను నీరజాక్ష... 91
సీ. హరేరామ హరేకృష్ణ హరియచ్యుతా యని
కోరి కొల్చెద మిమ్ము కోర్కె లలర
యీవేళ నావేళ నేవేళనైనను
బ్రాపు దాపని యేను బ్రస్తుతింతు
నారాయణస్మృతి నామది నెప్పుడు
కట్టివేసియుండు కరుణతోడ
వామన శ్రీధర వసుధపాలక నన్ను
కాచి రక్షించుమీ ఘనతమీఱ
గీ. నాకు నిష్టుఁడవని చాల నమ్ముకొంటి
నీవు కాపాడకున్న నింకెవరు దిక్కు
నీకు భక్తుఁడ మ్రొక్కెద నీరజాక్ష... 92
సీ. రామకీర్తనలెల్లు లాలించి వినువాఁడు
వైకుంఠపురమున వదలకుండు
కృష్ణనామంబెల్లు కీర్తించి వినువాఁడు
మధ్యమపురమందు మరగియుండు

మధుసూదనా యని మఱువక దలంచిన
మర్మకర్మంబులు మాయమౌను
గోవిందనామంబు కోరి నాదము జేయ
దోషపాపంబులు తొలఁగిపోవు
గీ. అచ్యుతానంత గోవింద హరి ముకుంద
పదవి నాకిమ్ము నిన్ను నే భావుకుందు
పద్మలోచన నాసంప్రి పరమపురుష... 93
సీ. నీభక్తులగువారి నిఖిలలోకంబుల
నిజముగాఁ బ్రోచెడు నీలవర్ణ
నీకీర్తి పొందుగా నీవు నిలుపజేయు
పరమపుణ్యులకెల్ల భాగ్యసదనము
కోరి నీకీర్తిని గొనియాడి కీర్తించు
మనుజుల కొసఁగు నీవ పదవంబు
భక్తుఁడై యీరీతి భజన చేయఁగ నీవు
సుప్పొంగి యిచ్చెదు నొప్పుతోడ
గీ. నిట్టిసేవలు గొనినీవు పరమపదములు
నాదరంబున నాకిమ్ము మోదమూని
గట్టిగా నీవు నన్నుఁ జేపట్టుమయ్య... 94
సీ. యోగమార్గంబున నెగసెద నంటినా
యోగంబు లెగలు నాయొద్ద లేవు
గగనమార్గంబునఁ గదలెద నంటినా
కవచభూషణ మేది కమలనయన

ఆత్మమార్గంబున నెగసెదనంటినా
యాత్మనమ్మినబంధు వరయ లేదు
అభ్రమార్గంబున నరిగెదనంటినా
యశ్వవాహనములు నావిగావు
గీ. నీదుదయ యది నాయందు నిలిచియున్న
నఖిలలోకంబులగును నాకల్పమిపుడు
కుతుకమున నన్ను బ్రోవుము కువలయేశ... 95

సీ. చిరకాలమున నేను స్థిరమనియుంటినా
జన్మకర్మంబులు జెప్పనేల
శ్రీకృష్ణనామంబు స్థిరమనియుంటినా
భయనివారణమౌను పరమపురుష
మదహారమిమ్ము నాహృదయంబులో నిల్పఁ
గరుణతోఁ గాతువు కమలనయన
మురహార నీకు నే ముకుళితహస్తుఁడై
మ్రొక్కి సేవింపఁగ మోక్షపదవి
గీ. సన్నుతించెద నిన్ను కౌసల్యతనయ
చిత్తగింపుము నాయన్న శ్రీనివాస
శరణుఁజొచ్చితి నీకును శరణు శరణు... 96

సీ. కైవల్యపదమును ఘనమని యంటినా
కైవల్యమది మిముఁ గన్నచోటు
బ్రహ్మలోకం బాదిపదమనియంటినా
బ్రహ్మాదులును నిన్నె ప్రస్తుతింత్రు

ఇంద్రలోకమె నాకు నిష్టంబటంటినా
అష్టదిక్పతులు మిమ్మాశ్రయింత్రు
పదవి పదవిగాదు పరమాత్మ నీపాద
కమలపదవి యదియ కంసహరణ
గీ. ఇట్టిపదవులు నాకేల యినకులేశ
కష్టపెట్టక యేవేళ కరుణజూడు
నిష్ఠతో నన్నుఁగావుము నీలవర్ణ... 97
సీ. కమలనాభుఁడ నిన్ను కన్నులఁజూచిన
సంభవించు ఫలమ్ము స్వామినాథ
జలజలోచన నిన్ను శరణని వేఁడిన
చేపట్టి రక్షించు శేషశయన
పరమాత్మ పరమేశ పద్మలోచన నిన్ను
గొనియాడ నేఁజాల గోరినాను
నారాయణ ముకుంద నరహరి నిన్నునే
నెప్పుడు సేవింతు నీలవర్ణ
గీ. యిటకు రావయ్య నాతండ్రి యినకులేశ
తడవుజేయక నన్నేలు ధర్మనిపుణ
నిలువకను వేగ రావయ్య నీరజాక్ష... 98
సీ. ధర్మంబు దలఁచిన దనకును జయమిచ్చు
కర్మంబు దలఁచిన కాదు జయము
శాంతంబు నుంచిన శాశ్వతపదమొందు
శత్రుత్వమున మహాచేటు నొందు

కుటిలత్వమునను దుష్కృతమొందు మనుజుఁడు
కుటిలత్వమే చేటు కువలయేశ
బద్ధులైనటువంటి బంధులగూడిన
తనవెంట నొకరైన తర్లి రారు
గీ. ఇట్టివారలు నాకేల యినకులేశ
కరుణ నాపయి గట్టిగాఁ గలుగఁజేసి
పరమపదమిచ్చి నన్నుఁ జేపట్టవయ్య... 99
సీ. ఆవేళ యమునిచే నాయాసపడలేక
నీవేళనే మిమ్ము నెలవుతోడ
నాతల్లిదండ్రని నమ్మి నీపాదము
ల్పట్టి సేవించెద పద్మనాభ
శ్రీరామ శ్రీరామ శ్రీరామ యని మిమ్ము
స్మరణచేసెదనయ్య చక్రపాణి
కోదండ కోదండ కోదండరామని
కొలిచి సేవించెదఁ గోర్కెదీఱ
గీ. పద్మసంభవముఖనంతపరమపురుష
నన్ను గాచియు రక్షించు నయముతోడ
కరుణతోడుత ననుజూడు కమలనయన
రామతారక దశరథరాజతనయ. 100

శ్రీరామతారకశతకము సంపూర్ణము.

---

N. B.—ఈశతకపీఠికయందు 99-పద్యములున్నవని పొరపాటున ముద్రితమయినది.

# పీఠిక.

ఈ రామరాఘవశతకమును పల్లి పార్వతీశము గారు రచించిరి. ఈయన నివాసస్థానము గుంటూరు జిల్లా పల్నాడుతాలూకాలోని గుత్తికొండ యనుగ్రామము. వీరి దారపుత్త్రాదులు గుత్తికొండలోనే యున్నారు. 1908-వ సం॥ న నేను దాళపత్త్రగ్రంథాన్వేషణప్రయత్నములో నున్నతఱి పార్వతీశము గారి కుమారులు వారింట నున్నగ్రంథముల నాకొసఁగిరి. వానిలో నీశతకముకూడ నుండెను. పార్వతీశముగారితండ్రిపేరు నరసింహముగారు. నరసింహముగారుకూడఁ బద్యరచన చేయుచుండినట్లు కన్పట్టుచున్నది. శబ్దాలంకారములకొఱకుఁ బాటుపడినస్థలములఁ దప్పఁ దక్కినచోటులనీశతకమునదోషము లంతగా లేవు. అందందు వ్యాకరణవిరుద్ధప్రయోగములు కన్పట్టుచునే యున్నవి. గ్రంథ మొక్కటి రచింపవలెనను సంకల్పముచేతమాత్రమే ప్రేరేపింపఁబడినవారు వ్రాసినగ్రంథము లనేకములు మనకుఁ గలవు. పార్వతీశముగారు శతకము వ్రాసిన కాలమునఁ బద్యరచనయందలి వేలము వెఱ్ఱి యిప్పుడున్నంత లేదు.

యాచనకుఁ బన్యప్రచనయే యప్పటికి నిప్పటికిఁ బర మసాధనముగా నున్నది. కావునను౦రి అప్పయ్యలాక్షణికుల వారికతమున మా పల్నాటిసీమయే పద్యరచనామార్గమును విశాలపఱచెను. తిట్టుపద్దెము లల్లి వ్యాపింపఁజేయుదునను భయముకవిబిరుదధారులయెడఁ బూర్వకాలమునుండి వచ్చుచున్నది. ఈభయమువలన నేమి, పద్యరూపస్తోత్రాపేక్ష నేమి, యాచించినప్పుడు వైదికావధానులకు, (వేదమును వల్లించు నవధానులు) శాస్త్రులకు, సోమయాజులకుఁ, బాకయాజులకు నిచ్చినదానికంటె జను లిప్పటికిఁ గవీశ్వరబిరుదధారులకే యెక్కువగానిచ్చుచున్నారు. కవీశ్వరబిరుదమును ధరించిన యాచకులు వేలకువేలు గడించితి మని విఱ్ఱవీగుటయు సంభవించుచున్నది. ఈ యాచకులవలనఁ గవిశబ్దమునకు గౌరవము పోయిన దని చెప్పవచ్చును. ఈయాచకులు ఘనమైన కవిశబ్దమును బాడుసేయుచుండఁగా దానిని గమనింపక వారికి నూటులు లిచ్చు నిప్పటిప్రజల యజ్ఞానమునుగూర్చి మిక్కిలి చింతింపవలసియున్నది. కవీశ్వరబిరుదమును ధరించి చేసినయాచనయే మహాగౌరవకర మని తలంచి యాత్మస్తుతులు గావించికొనుచు, మాకంటె ఘనులు లేరని చెప్పుకొనుచు గర్వపర్వతశృంగము నధిష్ఠించి యుండునజ్ఞులకు నట్టివారి

కిచ్చుప్రజలకుఁ జైపజ్యా లన్వయించును. విద్వాంసులు, శాస్త్రజ్ఞులు, సత్కవులు సంతతవాఙ్మయపరిశ్రమము చేయుచుందురు. వారు రాజులయొక్కయుఁ బ్రజలయొక్కయు నాదరణమును బొందుట యవసరంబై ననగును. ప్రజలు భరింపకపోవుదురుగాక! రాజు లాదరింపకపోవుదురు గాక! ఉదరపూరణార్థము స్వేదకణంబులొలుక శరీరమును గష్టపెట్టవలసి యున్నను, నపారదారిద్ర్యంబునఁ గడగండ్ల నందుచున్నను నాత్మగౌరవంబు, స్వాతంత్ర్యంబు వదలక యుత్తమమార్గమునఁ బ్రవర్తించిన బమ్మెరపోతరాజు నెయ్యది కడుపు చల్లగాఁ గనెనో యా యాంధ్ర దేశమునకు జయము. పార్వతీశముగారో వారితండ్రి నరసింహముగారో కొందఱఁబొగడుచుఁ గొందఱఁదెగడుచు వ్రాసినపద్యములు కొన్ని తాళపత్త్రముల మీఁదఁ గాన్పించినవి. ఆపద్యముల నుదాహరించుచున్నాను.

క. ఉత్తముల కీయ నేర్చిన
యుత్తములను నడుగ నేల యుత్తలపడమా
కిత్తఱిని వేడ నేటికిఁ
జిత్తము మీ రెఱుఁగరయ్య చింతితఫలదా. 1

క. విత్తేశ్వరాంశసంభవ
విత్తాఢ్యుం డైన క్రొత్త వేంకటనరసా
యుత్తమలోకముకే గెను
జిత్తము రంజిల్ల మోక్షచింతారతుఁ డై. 2

క. అంతట మంత్రాగ్ని క్రియ
సాంతముగా నిత్యకర్మసంస్కారచయం
బెంతందుశాస్త్రధర్మం
బెంతయుఁ జేసితివి నీవ యందఱు సుతులే. 3

శా. ఈరీతిన్ బితృయజ్ఞమింలలో నేపర్తుల్ చేసిరీ
దారిం బ్రాభవమిూఱ షోడశమహాదానాది గోదానముల్
సారోదారతనూతనాంబర జలస్థాలీలతో నిచ్చితా
వీరాగ్రేసర క్రొత్తబస్వయసుధీ విఖ్యాతభాగ్యోన్నతీ! 4

క. అడుగక యిచ్చెను దాతల
నడుగుదురా క్రొత్తబస్వయంతటివాఁడే
నడుపక నడచెడిదానము
కడువడి సత్కవులఁ దన్ను గాదే భూమిన్. 5

ఈ పద్యములలోని "క్రొత్త" వారు గుత్తికొండలోను, దానికి సమీపమున నున్న జాలకంటిలోను నున్నవారు. వీరు వైశ్యులు.

క. అలఁగుచు రేపల్లెంగల
బలవంతులచుట్టు నిన్ను బలిద్రిప్పుచు మీ
పొలిమేరయొద్దఁ బెట్టెద
వెలయఁగ వువ్వాడ మొండివేంకటరెడ్డీ! 1

క. భూసురులు నర్థవాదులు
భాసురు లవనీశులంత భావింపంగా
శ్రీసహితు లెల్లవైశ్యులు
వాసిగ రేపల్లెఁ బొగడవశమే మాకున్. 2

క. ఇలలో దాతల నెన్నఁగ
ఫల మే మిఁక నిన్నుఁ జూడఁ బొల్పడిలిని పా
బల మెఱుఁగ వేమి చెప్పుదు
వెలయఁగ పువ్వాడమొండి వేంకటరెడ్డీ!

క. బలిముఖుకైవడి నినుఁ గొని
చలమున నూరూరఁ బాత చెప్పతకలచే
నలగఁగఁ గొట్టుచుఁ ద్రిప్పెద
వెలయఁగ పువ్వాడమొండి వేంకటరెడ్డీ!

ఈపద్యములలోని "వేంకటరెడ్డి" యనువారు రెడ్డికులజులనుంతిభ్రా కలుగవచ్చును గాని వైశ్యులే యని యెఱుంగనగును. ఈరీతి దూషణపద్యముల కుఁగాని భూషణపద్యములకుఁ గాని విలువ యేమాత్ర ముండునో వేఱుగఁ జెప్ప నక్కఱలేదు. వీనిని జల్పములలోఁ జేర్పవచ్చును. పార్వతీశముగారు సంస్కృతముకూడఁ గొంత చదివినట్లు కాన్పించుచున్నది. వీరు సంస్కృతభాషలో రామలింగాష్టకము, రామచంద్రాష్టకము నని రెండష్టకములు వ్రాసిరి. వీరు స్మార్తులు. వీరి శివభక్తిని విష్ణుభక్తినిఁ దులయందిడి తూప విష్ణుభక్తివైపునకే ములు సూపును. ఈ రీతి శివభక్తి, విష్ణుభక్తి యొక్కరియందుండుట మన మతచరిత్ర నెఱుఁగనివారికి విచిత్రముగా నుండును. అద్వైతమతవ్యాప్తిచేఁ గలిగిన ఫలమిది. పార్వతీశముగారు స్వగ్రామాభిమానసూచకముగా

గుత్తికొండలో నివసించు రామలింగమును భజించు చున్నానని చెప్పికొనినాఁడు. వారియష్టకముల దిగువ నుదాహరించుచున్నాను.

## రామచంద్రాష్టకము.

శ్లో. శ్రీజానకీశం రవికోటిరూపం
హేమాంబరం భక్తజనాభిపోషం,
మోక్షప్రదం దానవదర్పభంగం
వందామహే శ్రీరఘురామచంద్రం.

2. పంకేరుహాక్షం దురితౌఘనాశం
కామప్రదం రత్నకిరీటభాసం,
కోదండపాణిం మునియాగరక్షం
వందామహే శ్రీరఘురామచంద్రం.

3. సాకేతవాసం గిరిజేశమిత్రం
వల్మీకజాకం కౌస్తుభసద్విభూషం,
సురేంద్రసంపూజితపాదపద్మం
వందామహే శ్రీరఘురామచంద్రం.

4. జీమూతగాత్రం దశకంఠలుంఠం
గ్రైవేయసద్భూషణరాజితాంగం,
కల్యాణదం వానరబృందవంద్యం
వందామహే శ్రీరఘురామచంద్రం.

5. కుందేందుహాసం గహనేవిహారం
తార్క్ష్యధ్వజం కాయజకోటిభాసం,
శ్రీకంఠకోదండహరం శుభాంగం
వందామహే శ్రీరఘురామచంద్రం.

6. మారీచగర్వోపహారం మునీశం
మున్యంగనాశాపవిమోచనంచ,
పాపౌఘతూలాగ్నినిభాత్మరూపం
వందామహే శ్రీరఘురామచంద్రం.

7. వేదాంతవేద్యం ఖరదూషణఘ్నం
శాఖామృగేంద్రేష్టఫలప్రదానం,
కారుణ్యసింధుం కమలాయతాక్షం
వందామహే శ్రీరఘురామచంద్రం.

8. నాగేంద్రతల్పం పితృవాక్యపాలం
మార్తాండవంశార్ణవశీతభానుం,
ధాత్రీసుతామానసకంజమిత్రం
వందామహే శ్రీరఘురామచంద్రం.

9. శ్రీవల్లివంశాబ్ధిసుధాకరేణ
శ్రీపార్వతీశాఖ్యకవీశ్వరేణ,
రామాష్టకం యఃపఠతే మనుష్యః
కృతం సమోక్షం లభతే హి సత్యం.

## రామలింగాష్టకము.

1. గౌరీనాథ మనంగదర్పహరణం శ్రీకంఠమిందూల్లస
న్మౌళిం చంద్రదివాకరాగ్నినయనం నాగేంద్రభూషోజ్వలం,
సారంగాంచితపాణిపద్మమనఘం దేవౌఘసంపూజితం
శ్రీ*గుచ్ఛాద్రిపురాధివాసమనిశం శ్రీరామలింగంభజే.

2. గంగాశుభ్రతరంగ చంచలజటాజూటత్రిశూలాన్వితం
నాగేంద్రాజినసంవిశత్కటితటం నాగోజ్వలత్కుండలం,

* గుచ్ఛాద్రి = గుత్తికొండ.

కారుణ్యాంచితలోచనం పురహరం కందర్పకోటిప్రభం
శ్రీగుచ్ఛాద్రిపురాధివాసమనిశం శ్రీరామలింగంభజే.

3. గౌరీమానససారసోష్ణకిరణం రుద్రాక్షమాలాధరం
శ్రీనారాయణచిత్తపద్మనిలయం పద్మాసనాద్యర్చితం,
సంసారాబ్ధిపతజ్జనోదుతరణిం సంగీతలోలం శివం
శ్రీగుచ్ఛాద్రిపురాధివాసమనిశం శ్రీరామలింగంభజే.

4. సంధ్యాకాలవిలాసనృత్యచతురం భక్తేష్టకామప్రదం
నందీశాదిగణేంద్రబృందవినుతం నాకేశసంపూజితం,
లక్ష్మీనాథదృగబ్జపూజితపదం యక్షేశ్వరాభ్యర్చితం
శ్రీగుచ్ఛాద్రిపురాధివాసమనిశం శ్రీరామలింగంభజే.

5. శ్రీమద్భక్తజనాళిరక్షణపరం భస్మోజ్జ్వలద్విగ్రహం
కైలాసాధిపమప్రమేయమభవం సోమంసురేంద్రార్చితం,
శార్దూలాజినధారిణం క్రతుహరం వేదాంతవేద్యంవిభుం
శ్రీగుచ్ఛాద్రిపురాధివాసమనిశం శ్రీరామలింగంభజే.

6. గౌరీభూషితవామభాగమసురప్రధ్వంసినంభాసితం
కౌబేరత్తసుదర్శనం భవహరం ముక్తిప్రదం శంకరం,
కంజాతాక్షశరంపయోధిశరధిం క్ష్మాభూతసర్వాధిపం
శ్రీగుచ్ఛాద్రిపురాధివాసమనిశం శ్రీరామలింగంభజే.

7. సూర్యాగ్నీందురసాసదాగతినభోం వ్యాత్మానిరూపానిమాన్
ధృత్వాయోసతతం విరాజతిముదా తందేవ వంద్యం సదా,
కోదండీకృతకాంచనాద్రి వృషరాడ్వాహాదిరూఢం భవం
శ్రీగుచ్ఛాద్రిపురాధివాసమనిశం శ్రీరామలింగం భజే.

8. వ్యాసాత్రి ప్రముఖర్షిచిత్తమధువిట్సంసేవ్యపాదాంబుజం
తుండేందూజ్జ్వలమందహాసలహరీ రాజన్ముఖాబ్జం హరం,

భక్తామంగళ శైలభేదన మహాదంభోళిధారావహం
శ్రీగుచ్ఛాద్రిపురాధివాసమనిశం శ్రీరామలింగంభజే.

9. శ్రీమత్పల్లికులార్ణవేందువిలసచ్ఛ్రీనారసింహాన్వయ
త్పుత్రేణేహతుపార్వతీశకవినాప్రోక్తం శివస్యాష్టకం,
శ్రీగుచ్ఛాద్రినివాసినోభవహరం శ్రీరామలింగస్యవై
యేభక్తాస్సతతం పఠంతిమనుజాస్తేయాంతి మోక్షంధ్రువం.

వీరి నీరచన కెయ్యది పురికొల్పెనో యది విచార్యము. ఘనభావములు గాని, భక్తవరులహృదయసీమలయందుఁ బ్రతిఫలించు దివ్యతేజస్సుయొక్క ఛాయగాని, కవితాజ్వలనము యొక్క వేడిమిగాని, దృశ్యప్రపంచయవనికాంతర్గత లీలాదర్శనవిలాసంబుగాని శతకంబున వెదకవలసి యున్నది. ఆనందాశ్రువులట్టహాసములు, చాంచల్యము, సంస్తంభనము, పార్వతీశముగారి కవస్థాభేదము కలిగించినట్లు తోఁపదు. పురాణగాథల నుల్లేఖించువిశేషణములు, సంబోధనములు మొదలగువానితోఁ బద్యములను వీరు నింపిరి. "విరచించుశక్తి పుట్టని పురుషునిచదువులు ప్రకాశములుగావు." అని కాకునూరి అప్పయ్యలాక్షణికులవారు చెప్పినవాక్యములను వీరు దృఢముగా మనస్సునం దుంచుకొనియుందురు. చుట్టును గొండలచేతను నడవులచేతను గృష్ణానదిచేతను నావరింపఁబడి తక్కినదేశమునుండి వేఱైయున్న మాపల్నాటిసీమలోఁ బద్యరచనచేఁ బ్రజలయాదరమునుగాని

గౌరవమునుగాని పొందలేనికాలమునం దీదృశకృషి సల్పినందుకు పార్వతీశముగారినిఁ గొనియాడఁదగును. పార్వతీశముగారిశైలి ధారాళముగా నున్నది. వీరు శబ్దాలంకారప్రియులు. యమకమును దఱచుగ వాడుదురు. పద్య మెట్లు రచించినఁ జదువుట కింపుగా నుండునో వీరికిఁ దెలియును. వీరిరచనయందు దఱచు గానట్టుండదు. †పార్వతీశముగారి కుమారులు వేంకటనారాయణగారును, హనుమయ్యగారును, నాకుఁ దాళపత్రగ్రంథము లొసఁగినప్పు డీశతకము నచ్చువేయించెదరాయని యడిగిరి గాని వేయించెదనని చెప్పఁజాలక పోయితిని. తాళపత్రగ్రంథము లిచ్చువారంద ఱిట్లే యడుగుదురు. అచ్చువేయింతుమని యెవరికని చెప్పఁగలము? సౌదార్యముతో నచ్చొత్తించిన శ్రీయుతులు శ్రీవావిళ్ల వేంకటేశ్వరశాస్త్రులు గారికిని, నీవిషయమున శ్రమపడిన శ్రీమజ్జుందారురామారావుపంతులుగారికిని పార్వతీశముగారి కుటుంబపక్షమునఁ గృతజ్ఞతను దెల్పుచున్నాను.

52. ఆఫీసు వేంకటాచలమొదలివీథి,
తిరువల్లిక్కేణి, చెన్నపురి.
18—9—13.

అక్కిరాజు
ఉమాకాంతం.

---

† ఈకవి యేబదిసంవత్సరములక్రింద నీశతకము రచించియుండును.

శ్రీ ర స్తు.

పల్లి పార్వతీశకృత

# శ్రీ రామరాఘవశతకము.

---

ఉ. శ్రీమహిజాకుచ స్తబక సీమవిలి ప్తపటీరకుంకుమో
ద్దామ! మృగీమదాగురుయుతస్ఫుటగంధవిశేష
వాసిత, స్థేమభుజాంతరస్థితవిచిత్రమణీమయ హార
వల్లికా,స్తోమ! గుణాభిరామ! పటుదోర్బల విక్ర
మరామ రాఘవా. 1

ఉ. భానుకులాబ్ధిసోమ! జితభార్గవరామ దయాభిరా
మ!సజ్జానుపరీత బాహుధృతచాపవిము క్తశరాళి
గర్వయు,ద్దానవనాథయూథ మదఖండన భీమ!
సమ స్తయోగి సన్మానిత దివ్యనామ! రిపుమర్దన
విక్రమరామ... 2

ఉ. శ్రీధర కాళిదాసులను జిత్తమునం దిడి సన్ను
తించి శ్రీ, నాథకవీంద్రముఖ్యులకు నమ్రుడనై
నుతియించి భక్తినా,మోదక చంపకోత్పల స
మున్నతమా శతకం బొనర్చెద, న్నాధులు మె
చ్చ నిచ్చెదను సత్కృప గైకొను రామ... 3

చ. దశరథరాట్కుమార! భవతాపనిరాకరణప్రచా
ర! సుకౌశికతనూజ బోధిత సుగోప్యతరోజ్జ్వల
మంత్రవార! శ్రీపశుపతికార్ముకాస్ఫటనభాసుర
బాహుయుగప్రసార! దుస్సహదశకంఠదోర్బల
నివార! దయాకరరామ... 4

ఉ. శ్రీరఘువీర! భక్తజనచిత్తసరోజవిహార! దీన
మందార! విరోధిదానవవితానవిదూర! మనోజ
సుందరాకార! నినీల నీరదవికాసశరీర! విపత్ప
యోధకాంతారకుఠార! దుర్జనవిదార! గుణా
కర రామ... 5

ఉ. రామ! విరోధిరాక్షసవిరామ! విరాజితనీలకంధర
శ్యామ! కృపాభిరామ! కలుషవ్రజమోచనామ!
సద్గుణస్తోమ! మహీంలలామ! రిపుసూదనకామ!
దశాస్యఖండనోద్దామ! సరోజమిత్ర సమధామ!
పరాక్రమభామ... 6

చ. జలరుహపత్రనేత్ర! రిపుశాసన సుందరవేత్ర! హా
టకోత్కలన కటిప్రసూత్ర! ఖరదైత్యమహావన
వీతిహోత్ర! దుష్కలుషజాలవిత్ర! సుర
సంఘహృదంబుజమిత్ర! మేచకోజ్జ్వల ఘనగా
త్ర! యోగివనచైత్ర! జనస్తుతరామ... 7

చ. అసురమదప్రభేద! యమరేంద్రసమర్చితపాద!భ

క్త హృద్విసజవినోద! దుష్టరిపువీర శ్రేతామిత
చాపనాద! రాత్రిసపతిచిత్తఖేద! రవిజాత విభీ
షణ సుప్రసాద! తాపసజనహృద్విమోద! నిజ
భక్త ఫలప్రద! రామ... 8

ఉ. రామ! కకుత్థ్సవంశజలరాశిసముజ్జ్వలసోమ! నీ
రద, శ్యామ! త్రిలోకధామ! త్రిదశ ద్విషదీశ
వినాశనక్రమోద్దామ! నిజాంఘ్రిభక్త జనతావ
నకామ! కృపాభిరామ!సుత్రామమణిప్రభాధగిత
ధామ! సురోత్తమ రామ... 9

ఉ. సుందరజానకీ హృదయశుభ్రసరోరుహపద్మినీశ!
సద్వందితసత్పదేశ! బలవద్రిపునాశ! వినీల
వారిభృద్బృందసకాశ! నిర్దళితభీకరదుష్కృత
జన్మపాశ! రాకేందుయశఃప్రకాశ! దనుజేంద్ర
గజాంకుశ! రామ... 10

చ. వనజదళాయతాక్ష! భవబంధవిమోచనదీక్ష!
ఘోరదుర్జనతతిశిక్ష! బాహుబలశౌర్య నిశాట
విపక్ష ఖండనా, ర్జునభుజపంచకద్విశతసూదనభా
ర్గవరామగర్వశా, సనకృతిదక్ష! దీనమనుజవ్రజ
రక్షక! రామ... 11

ఉ. మండితభోగిరాట్ఛయన! మర్దితపాపవితాన! చం
డకో,దండకళాప్రధాన! రిపుదారణశౌర్యవిరాజ

మాన! దోర్గండభరావనీన! ఖగరాజసమాహితయాన! పూతమార్తాండకులీన! భక్తజనతావన పావన! రామ. 12

చ. అతులితభక్తపోష! పరమార్థవిశేష! మణీమయప్రభా, వితతవిభూష! సర్వకపిసీగదయాపరితోష! నామవ్యాహృతసకలప్రదోష! శబరీలలనామృతదాభిలాష! వాక్పతిహృదయాబ్జపూష! రిపుభంజనపౌరుష! రామ... 13

చ. అతులితభాగధేయ! జలజాప్తతనూజసహాయ! భక్తసంతతవరదాయ! దీనజనదానవిధేయ! సువర్ణకుండల, ద్యుతి సముదాయ! మేచకపయోధరకాయ! కబంధదైత్యసంహ్వాత సదుపాయ! తాపససుహృత్ఫలదప్రియ! రామ... 14

చ. పవనతనూజరక్షణ! భవప్రజశిక్షణ! దీనపోషణా! ప్రవిమలకుంతలాభరణ! పద్మదళేక్షణ! సత్యభాషణా! రవికులభూషణా! త్రిదశవాటిహృదయాంబుజపూషణా! మునీ, ట్సవనవిఘాతరాక్షసవిదారణకారణ! రామ... 15

ఉ. అండజరాట్తురంగ! దనుజాధిపదర్పవిభంగ! యోగిహృత్తాండజభృంగ! వానరవితానలసత్కరుణాంతరంగ! కోదండశరప్రసంగ! దురితాట

విపావకవిస్ఫులింగ! మా,ర్తాండజమానసాంబుజ
పతంగ! భుజాంగద రామ... 16

ఉ. నారదగానలోల! మునినాథసమాజమనోనుకూ
ల! దు,ర్వారబిడౌజనందనవిఘాల! నిరంతర ధర్మ
శీల! శృం,గారసువర్ణ చేల! మణికాంచనకుండల
కాంతిజాల! వి,స్తారదయాలవాల! రిపుసంఘ
నవానల రామ... 17

ఉ. అంబుజనేత్ర నీదు చరణాబ్జయుగంబులు నాదు
మానసాం,బ్జంబున నిల్పి సాధుజన సమ్మతిగా రచి
యించు పద్యకా,వ్యంబునఁ దప్పులుండిన భవత్కృ
పచేతఁ దొలంగిపోవె పం,కాంబువు చిల్లవిత్తున
నవామలమైనటు రామ... 18

ఉ. అండజవాహనుండు కనకాంబరభూషితుఁ డవ్య
యుండు వే,దండవరప్రదాయుఁ డరితండదవా
నలుఁ డద్రిజేశకో,దండవిఖండనుండు నగు దైవ
ము నీవని నమ్మియుంటి బ్ర,హ్మాండ సహస్రనా
యక! హారాబ్జజ సన్నుత! రామ... 19

ఉ. శ్రీమహనీయమూర్తికి, విశేషవచః పరిపూర్తికి,
స్మ హెూ, ద్దామదయానువర్తికి, సుదంచితకీర్తికి,
రామమూర్తికి, స్వేమరు సాటిలేదనుచు వేడుక
ఘంటికమ్రోఁతలొప్పనీ, నామముదిక్కులన్నిఁనఁగ
నంగ నొనర్చెద రామ.... 20

ఉ. గ్రక్కునఁ గాలకింకరనికాయము డాయఁగ నం
తర్లోన ము,న్మిక్కిలి వాతపైత్యములు మించఁగ
నప్పుడు నీ దలంపఁగా, నెక్కడ నదాత్మ మీ స్మర
ణ నే నొనరించెద నిప్పుడే మది,న్మక్కువతోడఁ
బ్రోవు మిఁక నారదవందిత రామ... 21

ఉ. కుక్షి నజాండపంక్తు లొనఁగూర్చి జనంబులఁ
బ్రోది సేయఁగా, దక్షుఁడవీవ ప్రోచుటకుఁ దండ్రివి
నీతనయుండ నన్ను సం,రక్షణ చేసి జన్మజలరాశి
తరింపఁగఁ జేయు దంచు నే,దీక్షవహించినాఁడఁ గడ
తేరఁగఁ జేయుము రామ.... 22

చ. బలమదగర్వభావమున బాహుయుగోజ్జ్వలదు
ష్టకర్ముఁడై, జలనిధి డాఁగియున్న శ్రుతిచౌర్యవినీ
తుని రాక్షసేంద్రునిం,జెలఁగి వధించి వేదములు చే
కొని బ్రహ్మకు మత్స్యమూర్తివై, వెలయఁగ నిచ్చి
ప్రోచితివి వేడుక మీఱఁగ రామ... 23

చ. మహితసుధాబ్ధిభాండముగ మందరశైలము మం
థనంబుగా,నహి తరిత్రాడుగాఁ గొని సురాసురసం
ఘము వార్ధిఁ దర్వ ని,మ్మహి చలియింప దిక్కరులు
మానుగ భీతివహింపఁ గూర్మమై, విహితముగా
ధరాధరము వేడుక నెత్తవె రామ.... 24

చ. ప్రబలమదాతిరేకమున బాహుయుగోద్ధతి పెం

పుమీఁటఁగ, న్విబుధవరేణ్యుఁబట్టి పరివేదనచే
నలయించి క్రూరత, న్నిబిడధరాతలంబు కడు
నేర్పునఁజుట్టిన హేమనేత్రునిౙ, సబలతఘో
ణివై తునిమి సంభ్రమమొందవె రామ.... 25

చ. శుంభదనర్గళప్రబలశోభిత వీరనృసింహమూర్తివై
స్తంభమునందున న్వెడలి దారుణవిక్రమబాహు
శక్తి ను, జృంభణచే మదాన్వితకుచేష్టుని దుష్టు
నిఁ బుత్రఘాతుకు, స్తంభన మొప్పఁ ద్రుంచి సుతు
కోర్కు లొసంగిన రామ... 26

ఉ. పాదయుగంబు భూగగనభాగముల న్బ్రసరింపఁ
జేసి స, మ్మోదమున న్బలీంద్రుని నమోఘుచమ
త్కృతితో నణంచి దే,వాదిమునీంద్రులెల్లఁ గొ
నియాడఁగ ధారుణి వ్రిక్కిచ్చి సం, పాదితదివ్య
కీర్తివగు వామనమూర్తివి రామ... 27

ఉ.వీరభుజప్రతాపపృథివీశుల నిర్వది యొక్కమాఱు
నే,పారఁగఁద్రుంచి పార్థివజనావళి రక్తముచేఁ బి
తృక్రియల్, సార మొనర్పఁజేసి త్రిదశప్రజ
మెన్నఁగ విప్రకోటికిౙ, ధారుణిధారవోసితివి
తథ్యము భార్గవరామ... 28

చ. తరణికులంబునౙ దశరథక్షితిభర్తకుఁబుట్టి జాన
కి, న్బరిణయమొంది కాననివాసముచేసి విరాధ

దైత్య సం, హరణమొనర్చి వానరసహాయము
గైకొని పంక్తికంఠుని, స్థురమునఁ బట్టిత్రుంచితివి
తోయజలోచన రామ... 29

చ. వెఱువక నా ప్రబలంబుఁ డొగి వెన్నునినిన్ను ధరించి
యాడఁగా,నరుగఁగవానిమాయఁగని హ స్తతలం
బునఁ దద్దురాత్ముని, న్శిరముఁ బగిల్చినావు కురు
సింహునిగర్వమణంగ నాఁగటఁ, గరిపుర మెత్తి
సీరివి జగన్నుతదైవము రామ... 30

చ. యదుకులదుగ్ధసాగరసుధాకరుఁడై దగుకృష్ణ
మూర్తివై,ముదమున లోకబాధకుల మూర్ఖబక
ప్రముఖాసురాదుల, న్గదనమున న్వధించి శిశు
ఘాతుకుదుష్టునిఁ గంసుఁద్రుంచి పెం, పొదవఁగ
నుగ్రసేనునకు నుర్వినొసంగిన రామ... 31

చ. త్రిపురములం దహింపఁగ సతీశునికస్త్రము వౌచు
నంతపైఁ, త్రిపురసతు ల్భ్రమల్ గొనఁగఁ దేజ
న రావిని యావరించి త, ద్విపులసతీవ్రతంబు వి
డిపింపఁగ నీవిటుబుద్ధరూపుదా, ల్చినుడిల నెన్న
శౌర్యమతి నీవె మురాంతక రామ... 32

చ. ధరణినిఁ గల్కిరూపమును దాల్చిజగంబుల దుష్ట
వర్ణసం, కరమనుజాళిఁజూచి తురగంబును నెక్కి
దురంతదంభము, ష్కరుల హరించి బాహుబల

శౌర్యసముజ్జ్వలదుగ్రశక్తివి, స్ఫురణవహించి స
జ్జనులఁ బ్రోతువు నీవిఁక రామ... 33

చ. పరమదయాంబురాశివినుఁ బల్కులు మామకమా
నసంబునన్, నిరతము సన్నుతించెదను నిత్యము
నన్గృపఁజూచి ప్రోవుమీ, శరణని వేఁడితి న్విమల
సారసనాభ సురేంద్ర సేవితా, తరణిశశాంక
లోచన శతారధరస్తుత రామ... 34

ఉ. సూరిజనాళిపాల! మణిశోభితకుండలకాంతిజాల!
యక్రూరమనోనుకూల! శరకుందసితాజ్జయశో
విశాల! బృంౘదారక హృద్విలోల! విబుధద్విష
దీశవిఫాల! పాపసం, చారవిపక్షకాల! మురసా
ళ్వఘునినాలరామ... 35

ఉ. తల్లి పితండ్రినీవ! పరతత్త్వము నీవ! సఖుండవీవ! నా,
తొల్లిగురుండవీవ! హతదోషుఁడవీవ! పరుండ
వీవ! సం, ఫుల్లసరోజనేత్ర! పరిపూర్ణదయాం
బుధి వీవ! మేదినీ, వల్లభదైవమీవ! యపవర్గశు
భప్రదరామ... 36

ఉ. పూరిశరంబుగావిడువ భూరిభయంబున మూఁడు
లోకముల్, చేరి చరింప రక్షకుఁడు చిక్కక
యున్నఁ గలంగిత్రాతగాఁ, గోరినకాక దానవుని
కోర్కు లొసంగితివయ్య నీదు దు, ర్వారమ
హత్త్వ మెన్నఁగ సురాళికశక్యమురామ... 37

ఉ. పొంచి రఘూద్వహుండు ధనువు న్గుణరావము
నర్చి లక్ష్యము, న్గాంచి మహోగ్రదివ్యవిశిఖం
బున భూస్థలిం గూల వాలిభం, జించి పతంగపుత్ర
కునిం జేకొని రాజ్య మొసంగి వానిక, భ్యంచిత
లీలం గామిత వరాళినొసంగవె రామ... 38

చ. కడువడితోడ మీాపనుల గాంతుజనింప సమీా
హితేచ్ఛచే, నుడుగక వాలమం దిడి మహో
ర్జితసైకతజాల మంబుధి, న్విడువక వేయున
య్యుడుత వీపు పయిం దొరలాడం జేతితోం,
దడయక దువ్వి బ్రోచితివి దైత్యవిభంజన రామ.

ఉ. వాచవిఁగొన్న తియ్యని సవాయతపక్వఫలంబు
లాత్మకుణ, నీచము గాం దలంపకయ నిస్తులలీల
భుజించి ప్రీతిచే, గాచం దలంచి యిష్ట శుభకా
మఫలంబు లొసంగి వేడ్కతోం, గాచవె సత్కృ
పణ శబరి కామిని నీవిల రామ... 40

ఉ.శ్రీకర పుణ్యమూర్తి వని చిత్తమునందు మునీంద్రు
లెల్ల నీ, రాకను గోరియుండి మదిరంజిలుచుణ
వినతాంతరంగు లై, చేకొనం బూర్ణశీతకరుం
జేరు చకోరనికాయమట్ల నీ, ప్రాకట సత్కృ
పోన్నతికిం బాల్పడియుండరె రామ... 41

ఉ.సక్రమవక్రవిక్రమమునం జలమందుం బదంబుపట్టి

ని,ర్వక్రతతోఁ బెనంగఁగను వారణరా జతిభీత
చిత్తుఁడై, చక్రిహరీ రమేశ నను సత్కృప
సేయుమఁటన్న నక్రముఁ, జక్రముచే హరించి
గజసత్తముఁ బ్రోచినరామ... 42

ఉ. లేఁగల గోపబాలకుల లీల విరించి హరింప వే
డ్కచే, బాగుగ బాలురఁ బశుల బ్రహ్మల సృష్టి
యొనర్ప ధాతిలోఁ, దూఁగఁగ ధాత మ్రొక్కిన
విదోషునిఁ జేసితి వట్టి సత్కృప, నీ వగమె నాపయిం
బఱపి వేమఱు బ్రోవుము రామ... 43

ఉ. గోవుల గోపబాలకుల గోపికలఁ వెసఁ జుట్టి
ముట్టుచుఁ, గావురు రీతిచేఁ బొడివి కారుపా
గల్ గుమికూడ భీతులై, గావుము కృష్ణకృష్ణ
యనగమ్యదవాగ్ని హరించి సత్కృపం, బ్రోవవే
మున్ను వారల నిరూఢగ సంభ్రమ రామ...

ఉ. అండలఁ జేరకుండ భుజగాధిపు బైఁ బవళించి వెం
టరా,కుండ ఖగేంద్రవాహనముగూడి వసించెడి
పట్టు చూడరా, కుండఁ బయోధిమధ్యమునఁ
గూర్మివసించితి వింక నెట్లు నీ,దండకుఁ జేరుటా
ప్పు నీక దైత్యవిభంజనరామ... 45

చ. పరమదయార్ద్రమూర్తివని ప్రస్తుతిచేయఁగఁ
బల్కవేమయో, సరసిజనేత్ర! మీచరణ సారస

భక్తుని నార్తచిత్తునిఁ, గరుణ యొకింత లేక యి
ట్టఁ గావకయున్నను జూచి నిన్ను నిర్ధరణిఁ గృ
పామయుండ వని దల్తురె భక్తులు రామ... 46

ఉ. వేదచతుష్టయంబునను విశ్రుతమైన భవత్ప్రతా
పము, న్వాదన చేయఁజాల విఁక ము వాసిగ నమ్మితి
నయ్య దాసులన్, వేదనసేయ నేల దయ వేడుక
పుట్టదె యింక నేమొకో, యాదర మొప్పఁ బ్రోచు
టకు నర్హత లేదొకో రామ... 47

ఉ. దాసుఁడనంటి మీకథ లుదారత నేను దలంచు
చుంటి నేఁ, గాసుగనవ్వకైనఁ గొఱగాని మను
ష్యుఁడ సంతతంబు నే, వేసట లేక నిన్ను మొఱవె
ట్టుచు వేఁడిన రావదేమయా, భాసురచిద్విలాస
గతిఁ బాటిల నీవిఁక రామ... 48

ఉ. సారథివై సదాప్రియ విశాలుఁడవై హితబాం
ధవుండవై, తారకమూర్తివై పరమధన్యుఁడవై
కరుణారసుండవై, భూరిగుణాబ్ధివై నను విముక్త
నిఁ జేయుమఁటన్నఁ బార్థునిం, పూరఁగఁ బ్రోచి
తీవె పురుషోత్తమ నీవిఁక రామ... 49

ఉ. ఎంతని యెంతు నిన్ను మఱి యెంతని దూరుదు
సాధువృత్తిచే, నెంతని విన్నవింతు నిఁక నెంతకు
నిన్నినుతిప్రసంగమే, నెంతగఁ జేసినన్ మనస దేల

కరంగదదేమి భారమో, శాంతదయాసముద్ర
జలజాతవిలోచన రామ... 50

చ. పతితుడఁ బాపమానసుడ భక్తివిహీనుడఁ
బాపకర్ముడ, స్మతిరహితుండ లాలసుడ మానవి
దూరుడమత్తచిత్తుడ,న్వితతమాత్రప్రదూషకుఁడ
విశ్రుత సజ్జన సంశకుండ దుష్కృతుఁడను నన్ను
సత్కృపను శీఘ్రము బ్రోవవె రామ.... 51

చ. నలినదళాయతాక్ష!రవినందనవానరపుత్రసుజరక్ష!
సత్కలిత విశాలవక్ష ! వినుతాఖిల దానవనాథ
శిక్ష! దుష్కలుషవినాశదక్ష ! బలశౌర్యవిరాధ
విపక్ష! యోగిరాట్సులలితకల్పవృక్ష! ఘనసద్గుణ
లక్షణ రామ.... 52

ఉ. శ్రీరఘువంశతోయనిధి శీతమయూఖుఁడను సీప
కామరత్నొరుహూఁ దశ్రీజాతయుతచాప విఖం
డనుఁడప్రమేయుఁడుకా, సారసనాభుఁడే కృపను
సారెకుఁ బ్రోచునటంచు మీపదం, ఘోరుహా
ముల్ మదిం దలఁతు భూమిసుతావర రామ.

ఉ. శారదనీరదేభరిపుశర్వసుపర్వ గజాశ్వభాగతీ,
తారతుషారహీరకలధౌతమహీధరనాకవాహిని,
పూరమరాళ దేవనృపపుంగవకామగసీసుధాబ్ధి
మం,దారఫణీంద్ర శుంభదవదాత యశస్ఫుర
రామ.... 54

చ. మనవి వినంగరాదె పరమార్థవిశేషము చూప
రాదె నీమనమున నిల్పరాదె సుకుమారసుల
క్ష్యము చూపరాదె నా వినయము చూడరాదఁ
టవె వీనులకు న్వినవింపరాదె యో, వనజదళా
యతాక్ష నను వారక ప్రోవవె రామ... 55

ఉ. యవ్వనవేళలందున మదాంధుఁడనై కుజనోరు
సంగతిఁ, నవ్వులఁజేరి దుర్విషయ తత్పరతం గడు
దుష్టబుద్ధిచే, నవ్వుచు రోగవాదుల ఘనంబుగఁ
గూలెడు దుర్మనీషినై, క్రొన్నవ్వుచు నీపదంబు మ
దిఁగోరకయుంటిని రామ.... 56

చ. నిరతము నీపదాబ్జములు నిక్కముగా మదిలోన
నిల్పెదఁగ, పరమదయాసముద్ర నను పాలనసే
యఁగ నీవె సుమ్ము భా, సురగతినాదు నేరములు
శ్రోత్రపథంబునఁ బెట్టకిప్పుడే, ధరధరధీర! పోషిత
మదావళ నాయక రామ... 57

ఉ. దానవవైరులందఱును దైత్యులకై త్రిదివంబుఁ
బాసి యో, దీనశరణ్యమూర్తియని దీనత నిన్గొ
నియాడ వారికిం, పూర మహాదరంబున సముజ్జ్వ
లమోదముతోడ దైత్యరా, ట్సనలఁజంపి దైవము
ని సిద్ధులఁబ్రోచిన రామ... 58

ఉ. నే భవదాశ్రయుండ ఘననిర్మలదాతవు నీవె యం

చు ని, న్నే భజియింతునయ్య మఱియేగతిఁ గైన
ను పాతకీ నీవయో, శోభనసంపద న్నిగులఁ జొన్ప
డఁ జేయను నీవె గావునన్, లాభమొసంగనమ్మి
తిని లంపట దీర్పుము రామ... 59

చ. తనయులఁ బెంచు తల్లివలెఁ దాలిమిఁగల్గిన తండ్రి
కైవడిన్, ఘనముగ దీనసంఘములఁ గాచు నృపా
లకురీతి నీవు న, న్ననవరతంబు దాసుఁ డని యుం
చిత భక్తి విలాసవైఖరి, న్మనమున సంఘటించి
దయమానుగఁ బ్రోవవె రామ... 60

ఉ. ఏనిరుపాధికుండ నని యెంతయు వేఁడినఁ బ్రోవ వెం
తటం, బూనికతోడ నన్నుఁ బరిపూర్ణదయారస
దృష్టిఁ జూడవే, మానితనీతిసాంద్ర! యసమాన
పరాక్రమ! భక్తసన్నుతా, దీనయశౌర్యధుర్య! జ
గతీతనయేశ్వర రామ... 61

ఉ. చూచితి గౌతమీ నదినిఁ జూచితి భద్రనగాధి
రాజ ము, న్జూచితి జానకీసతినిఁ జూచితి వాయు
తనూజముఖ్యులం, జూచితి నిన్ను లక్ష్మణునిఁ జూ
చితి శత్రునిషూదనాదులం, జూచితి పూర్ణభావ
మున నాటిగ నిన్నును రామ... 62

ఉ. కామముగోరి సంతతవికారమున న్బడి క్రోధయు
క్తులై, వేమఱు లోభమున్విడక వెంటనె మోహా
మదాతిమత్తులై, యేమఱ కిన్న రాధములు హా

చ్చుగుమత్సరభావలోలురై, నీమఱుఁగందరట్లు
గుట నేను భజింతును రామ... 63

ఉ. పూసల సూత్రముండు గతిఁబూని జగంబున నీదు
రూపముఁ, దాసులకబ్బుఁగాక మతితావకలీల
లు చెప్ప శక్యమా, వాసిగ నీపదంబుఁ గనువారికిఁ
జింతన వేఱలేదయా, రోసితి యీకళేబరము
రొంపినిఁ ద్రోయకు రామ... 64

ఉ. అండజగర్భజాదిబహుళాంగములన్నియునీటిపైఁ
గడుం,దండిగబుద్బుదాకృతులుదాల్చిన నచ్చుఁద
లంచి సూక్ష్మమై, యుండుటగాంచు దెల్వఁగ
ను నుత్తము లెవ్వరో వారె నీవయా,పండితులైన
వారలిటు ప్రస్తుతిసల్పరె రామ... 65

ఉ. దీనదయాలవాల! భవదీపితభంజనశీల! యార్త
స, మ్మాన ప్రమోదలీల! మునిమానసనృత్యవి
నోదఖేల! దు,ర్మానవరాడ్విఫాల! గజరాజహృద
బ్జసదానుకూల! ప్రాచీనమునీంద్రసంచయవిశేష
సుపాలనరామ... 66

ఉ. ఘోషజనానుమోద! ముచుకుందముఖార్చిత
పాద! భక్తిసం, తోషవచోవినోద! రిపుదోర్బ
లశౌర్యవిభేద! సత్యసం, భాషణవాద! దుష్టశి
శుపాలవిఖండనచక్రనాద! దు, ర్దోషఖరాసుర
ప్రముఖదుష్టనిషూదన రామ... 67

చ. అతిదురవస్థలంబడి సదార్తుఁడనై మొఱవెట్టుచు
న్న మీ, మతికఱఁగంగఁబోవదిది మంచిగుణంబె?
భవత్కృపారసా, మృతజలబిందుసేచనము మి
క్కిలి దీనుఁడనైన నాపయిఁ, సతతముగల్గఁజే
యుమిఁక సాధుజనావనరామ... 68

ఉ. అన్యసుఖోపభోగములకాశలనొందుచు ముందు
గానకే, ధన్యుఁడనంచు దుర్విషయతత్పరతంగడు
హీనబుద్ధినై, యన్యమతాభిలాషకుల యాశ్రయ
మొంది పశుప్రవృత్తిచే, మాన్యభవన్మహామహి
మ మర్త్యుఁ డెఱుంగఁడు రామ... 69

ఉ. పావనమౌ భవత్కథలఁ బాల్పడి నే వినలేదు
ప్రీతిచే, భావములోన మీ చరణపద్మయుగం
బులు గొల్వలేదు సం, భావనచేయలేదు నిను
స్వాంతమునం దతినిష్ఠభక్తిచే, సేవయొనర్పలే
దు నను జేకొని గావుము రామ... 70

ఉ. కామసుఖోపభోగములఁ గాముకులై యిహ
సౌఖ్యసంగులై, పామరచిత్తులై భవముఁబాయ
నుపాయము గానలేకయు, న్వ్యామమోహవా
ర్ధిఁబడి వేదనలం బరితాపయుక్తులౌ, సోమరిపో
తులేగతినిఁ జూతురు నిన్నిల రామ... 71

ఉ. శ్రీమహనీయచిత్తసరసీరుహసారసమిత్ర! జానకీ,
రామధరాధినాథ! రవికోటిసమానవిరాజమాన!

సు, త్రామసనందనాదినుత! దైత్యవిలుంఠనబాణ
తూణ! సం, గ్రామమహోగ్రదివ్యమణి కంకణ
భూషణ రామ... 72

ఉ. నీపదభక్తిగల్గి కడునిర్మలులైనర కొందియాతన, ల్దీపి
తయుక్తిచే నణంచి ధీయుతులై విలసిల్లువారలే,
తాపములొంపెరీవు భవతారకమూర్తివి నిన్నుఁ
గొల్తుఁ జి, ద్రూపభవస్వదాబ్జములు రూఢిగఁజూ
పవె రామ... 73

ఉ. నారదశౌనకాబ్జజసనందన మానసపద్మలోల డిం,
డీరశశాంకహార పటీరసితాబ్జయశోవిశాల! దు,
ర్వారమృగాసురప్రముఖ సర్గవిఫాల! కుచేలర
క్షణా, పారకృపాలవాల! పరిపంథిదవానల! రామ.

చ. సనకసనందనాద్యమరసన్నుత! భాస్కరవంశజాత!
కాం, చననవరత్నసంఘటితచారువిభూషణభూషి
తా! ప్రభం, జనసుతభానుజార్చిత! నిశాచరసం
హృత! నిర్జరేంద్రనం, దన! జితఘోరపాతకవితా
ననివారిత! రామ... 75

చ. చిలువనశించెఁగానమునఁ జిక్కెమదేభము మైన
సంబుకు, న్బొలుపుగ మీనువాచవికిఁ బోయియ
ణంగెఁ గృశానుదీప్తికిం, బొలసెనుసిళ్లితావికిసిఁ
బోయిచెడె న్భ్రమరంబుగాననీ, ఖలగుణపంచకం
బులను గడ్పుటశక్యమె రామ... 76

ఉ. వంచన సేయనేల! యనివారితసత్కృపఁగావవేల!
నన్నెంచుకచూడవేల! మదినెంచెద నీకథ లెల్లఁ
జాల! నీ,వంచనచిత్తమేల! ననువాసిగఁ జూడవి
వాదమేల! మి,మ్మెంచగ నేనుచాల మది నెంచు
చునుంటిని రామ... 77

చ. సతతము మీపదాబ్జముల సన్నిధిఁ గోరుచు సంప్ర
మోదులై, వితతసమస్తదోషముల వృత్తినణంచి
యకల్మషాత్ములై, హితమగు రామమంత్రమును
నిష్ఠమున స్మరియించువాఁడనే, యతులితభక్తి
నిన్నుఁ గొనియాడరె యుర్విని రామ... 78

ఉ. ఎంతనిదూరువాఁడ నిఁకనెంతకు నే వినుతించు
వాఁడ మీ,కెంతనిదెల్పువాఁడ నిపుడెంతకు
యాచన సేయువాఁడ నే, నెంతని యెంచువాఁడ
మఱియెంతగ నే మొఱవెట్టువాఁడ నా, చింత
భవన్మనంబున వసింపఁగఁ జేయుము రామ....79

చ. ముదమలరంగ సద్గురువిబోధనచేఁ బరిపూర్ణచి
త్తులై, వదలక నీదునామరసపానమున స్ముదితాం
తరంగులై, సవమలభక్తిచే సతతశాంతితిరస్కృ
తఖేదమోదులై, చెదరనిబుద్ధిభక్తి లిల సేవయొ
నర్తురు రామ.... 80

ఉ. దారసుతాళిరక్షణకు దారవహీంశులవద్దఁ జేరి వే
సారక మాటిమాటికిని సంస్తుతిచేసిన పాపసం

ఘము, ల్పారఁగఁదోల నిన్నొగి నుపాసనచేసెద
సంతసంబునన్, సారదయాప్తిఁ గైకొనుచు సద్గతి
నీఁగదె రామ... 81

చ. జలధరదేహ నామనవి శ్రావ్యముగా వినకున్న భా
వము, దెలిసి మనంబులోనఁ గడుదీనత నొందుచు
నున్న నాయెడ, న్నెలఁగుటక్కై నిజంబుగ నిమీ
లితనేత్రుఁడనౌచు నెమ్మదిం, దలఁచుచు నున్న
నాతలఁపుఁ దప్పక దీర్పుము రామ... 82

చ. అనవరతంబు మీమహితు లాత్మగతంబున నిల్పి
గాదె స, న్మునివరులెల్ల యోగపరిపూర్ణసమాధి
వినిశ్చలాత్ములై, మనమున సన్నుతించుచుఁ బ్ర
మాద పరిభ్రమ లేమిలేక యే, మునుఁగుచును
న్వినోదముల మోదమునొందరె రామ... 83

ఉ. మోహరసాబ్ధిలోఁబడి ప్రమోదమున న్విషయా
తురంబున, న్సాహసధుర్యులై సతులసంగతులం
బడి తాపయుక్తులై, దాహము దీఱ నారిసుర
తంబులనే రుచిగాఁ దలంచి సం, మోహనిబద్ధులై
చెడిరి మూర్ఖులు భూస్థలి రామ... 84

ఉ. శ్రీకరభక్తచిత్త సరసీరుహ బంధురచంచరీక సు,
శ్లోక సురారివారక వసుంధరనాయక! రావణాంత
కా, ప్రాకటనిర్జరప్రముఖపాలక! కాంచనకుండల
ప్రభా, నీకఫలప్రదాయక! వినిర్జితపాతక రామ.

చ. తలఁచెద నీదుమంత్రము సదార్తినివృత్తికినిష్టసిద్ధికై, కొలిచెద జానకీరమణ కోరికదీర్పు ప్రసన్నదృష్టికై, నిలిచెద నాత్మనిశ్చలత నీరజలోచన మోక్షకామినై, పిలిచెద నిన్ను యోగిజనబృందము గూడెద రామ... 86

ఉ. అంగజసుందరాంగ విహగాధిపదివ్యతురంగ సాధుస, త్సంగ! ఫణాయతాంబుధినిషంగ! మదత్రిదశాహితాబ్జమా, తంగ! మునిప్రసంగ! దురితవ్రజగాఢతమఃపతంగ! సా, రంగ! హృదబ్జ భృంగ! సుహిరణ్యకురంగద! రామ... 87

చ. జలచరశంఖచక్రహలచాపగజాంకుశ వక్రచామరో, జ్జ్వలహయపద్మ భృంగకులిశధ్వజ కల్పలతాకిరీటరే, ఖలఁ జెలువొందు మీచరణ కంజపరాగము సోఁకినంతనే, శిలరుచిరాంగనామణిగఁ జెన్ను వహింపదె రామ... 88

చ. జలదశరీరభాస మునిసంచయచిత్తనిశాంతవాసమం, జులదరహాస రత్నమయశోభితకుండల సద్వికాస యు, జ్జ్వలతరపీతవాస నవచంపకపుష్పసమానవాస స, ల్లలితవిలాస రాసభబలాసురనాశక రామ... 89

చ. భవహరమైన మీమహిమ భావగతంబున నిల్పికీర్తనల్, కవివరులుఁ నుతింప విని కల్మషఘో

రతమార్కండమూర్తి వై, ప్రవిమలనూ భవత్ప
దముఁ బ్రాపుగఁజేరెద నన్నుఁబ్రోవుమీ, శివకర
భక్తపాలన విశేషయశోజ్వల రామ... 90

ఉ. నిన్ననిశంబునుం బొగడనేరని నోరొకపాడుబొం
దఁగా, నెన్నదగుం దలంచుటకు నిత్యముగాని
కళేబరంబు వెం, పన్నగఁ గొల్చితిత్రియన నెన్నఁ
బడుణ నినుఁజూడనట్టి యా, కన్నులు కుడ్యరం
ధ్రములుగానటు గన్గొన రామ... 91

చ. రయమున నీదుపూజను గనంబుగఁజేయని చేతు
లేల స, న్నయముగ నిన్నుఁగోరని మనంబది
యేల వినోదలీలల, న్నియతిగ నిన్నునెంచని
మనీషయదేల దలంప నన్నియుణ, నియతము
గావు భక్తులకు నెమ్మదికెక్కవు రామ... 92

ఉ. కారణజీవకోటులకుఁ గాయములో వెలి మధ్య
మందు నిం, డారగనుండు దైవమని హార్దమునం
దగ నీదునామముల్, ధీరులకే నుతింపనగు దివ్య
తరాకృతివైన నిన్ను వే, మారుగ శాస్త్రజాల
ములు మానుగఁబల్కవె రామ... 93

ఉ. నీపదపద్మరేణువుల నేరుసహాల్యకుఉంగుఁగాని
నీ, తాపభయానకంబు లాగి దాసుల కెన్నఁడు
పెట్టరాదు నీ, ప్రాపునఁజేరి నిన్నెపుడు ప్రస్తుతి

చేయుచునున్న యట్టిసా, యాపదలెల్లఁ దోలు
టకు సర్వామునుగాదఁటె రామ... 94

ఉ. నీపదపద్మరేణువుల నేరు పహల్యయుంగుఁగాని
నీ,రూపము రావణానుజుఁ డెఱుంగునుగాని
భవత్ప్రభావ ము, గ్గోపతి నారదుండెఱుఁగు
క్రూరుఁడ నేఁ దెలియంగఁజాల నా, తాపము
లెల్లఁ దీర్చుటకు దాతవు నీవిఁక రామ... 95

ఉ. ఇష్టముతోడ మిమ్ము భజియింపఁగ నింతపరాక
దేల నా, యిష్టముదీర్ప మీమది కభీష్టముగాదె
భరించువారలే, కష్టముగాఁ దలంపనిఁక గావఁగ
నేరిఁక నిట్టికష్టముల్, నష్టమొనర్చి ప్రోచుమిఁక
నన్నుఁ బ్రసన్నత రామ... 96

చ. తనయుఁడవైదయారసతేఁదారకమంత్రమునాకొ
సంగవే, యనవిని దేహహానికి సమంచితమంత్ర
రహస్య మంతయుఁన్, మనమున నిండఁజెప్ప కడు
మానితమోక్షు మొసంగినట్లనా, మనమునఁగో
ర్కెదీర్చి నను మన్ననచేయవె రామ... 97

చ. నినుమదిఁ గోరినమ్మినను నేరము లెంచిన నేమిచే
యువాఁ, డను గృప నన్ను వేడుకను డాయఁగఁ
రావె యవస్థలన్నియు, న్మనుకొని మీకుఁ
దేటపడ ముందుగ నేఁ దగవిన్నవించితిన్, గనుఁ
గొని కావకున్న ననుఁ గావఁగ నెవ్వరు రామ.

చ. దారనని విన్న నేఁగొలిచి దోసముఁ బాసితి
నింక నీవు నా, మొర వినవేల మాధవ! సము
జ్జ్వలభూరికృపారసంబుచే, నరయవదేల ఘోర
దురితాంబుధియందు మునుంగఁజాల నీ, మఱుఁ
గునఁ జేరినాఁడ మటుమాయలఁ బెట్టకు రామ.

ఉ. నారదగాన లీన! ఖగనాయకయాన విభాసమాన!
వి,స్తారమహోగ్ర దుష్కృత వితానవిదారణస
న్నిధాన బృం,దారకనాథవహ్ని హరిదశ్వసు
తాస్రపజీవనాధిరా, ణ్మారుతరాజరాజ శివనారద
రక్షణ రామ... 100

చ. పరమదయాసముద్ర భవబంధవిమోచన బాణ
తూణ వి, స్ఫురదరవిందనేత్ర సురపూజిత
కంఠలసద్విభూషణో, త్కటదశకంఠలుంఠ మగు
తావకకీర్తిలతాంగికంబురు, ట్సరములుగాఁగ
నాకవితసారె కోసంగెద రామ... 101

ఉ. శ్రీయుతకాశ్యపాన్వయ సరిద్వర శీతకగుండు
పల్లివం, శీయుఁ డనంగ నొప్పు నరసింహకవీంద్రు
న కాత్మజుండనే, నోయతులప్రభావ లసదుత్పల
మాలలు నీకొసంగెదఁ, బాయక పార్వతీశుఁ
డను భక్తుఁడఁ బ్రోవుము రామ... 102

శ్రీరామరాఘవశతకము సంపూర్ణము.

---

# పీఠిక.

ఈ రామప్రభుశతకము వ్రాసినకవి కాశ్యపగోత్రుఁడనియు కామేశ్వరాఖ్యుఁడనియు నిందలి మూఁడవ పద్యమువలనఁ దెలియుచున్నది. ఇందలిపద్యములు మనోహరమగుశైలిలో ధారాశుద్ధిగలిగి కేవల భక్తిరసోద్దీపకములుగా నలరారుచున్నవి. ఇతరపద్యానుకరణము లీశతకమునఁ గొలఁదిగాఁ గలవు. కవి తానువయోఽతిరేకంబునఁ గామాంధతచే వర్తించితిననియు జీవితమంతయు రాజసేవచే గడిపితిననియు బాల్యమున నార్జించిన విద్యావివేకాదికములను బరమార్థచింతనమున కుపయోగింపనైతినని పశ్చాత్తాపము నొందుచుఁ బలవించుచుఁ బద్యములు వ్రాసినటుల నాయాతావులఁ గలపద్యములు బోధించుచున్నవి.

శ్రీమన్నారాయణుని లీలావిశేషంబుల మానవులు పెక్కువిధంబుల వర్ణించుట సహజంబు. అందు నెక్కువఁగ శతకరూపముగ లోకంబున భక్తివర్ణనం బగపడుచున్నది. ఎందఱెన్నివిధంబులఁ గొల్చినను బరమేశ్వరుండు సర్వాంతర్యామియేగాన సముండయి యందఱఁ బ్రోచుచుండు.

ధారాశుద్ధియుఁ బరితాపవిధము జూడ నీగ్రంథము కవికిఁ దుదిపాత్తమనియే తోఁచును. పలుతావుల వ్యాకరణదోషములు గానవచ్చుచున్నవి. కేవల భక్తిపారవశ్యమునఁ బశ్చాత్తాప మొందుటఁజేగూడ

ఛందోవ్యాకరణాదినిర్బంధశృంఖలలను లోనుగావలెనా యని కవి స్వతంత్రించినట్లు నిందలివ్యాకరణదోషములు తెలుపుచున్నవి. మొదటినుండి కడను వఱకీశతకము కవికిం దుదిగ్రంథమనియే తెలుపుచున్నది. ఈకవి యౌవనమున గోపాలలీలాసుధాలహరి యనుప్రబంధము మూఁడాశ్వాసములుగ వ్రాసెను. ఈతనియింటిపేరు ప్రయాగవారనియు, వైదికబ్రాహ్మణుఁడనియు, సర్వేశ్వరపుత్త్రుఁడనియు నాప్రబంధమునఁ గలదు. గోపాలలీలాసుధాలహరి కేవలశృంగారరసముతోఁ దులతూఁగుచున్నది. గోపాలలీలాసుధాలహరి రామతీర్థస్వామి కంకితము గావింపఁబడుటవలనను కవివంశావతారాదికమువలనను ఇతఁడు విశాఖపట్టణమండలమునకుఁ జెందినవాఁడని యూహ చేయ వీలుకలుగుచున్నది. ఈశతకలిఖితప్రతిమాడుగులలోఁ జిక్కుటయుఁ గని విశాఖపట్టణముమండలమువాఁడనుట కొంతకారణము. ఈకవి యిప్పటికి నూటయిఱువదిసంవత్సరముల క్రిందనున్నట్లుఁ జెప్పుచున్నారు.

ఈశతకము వ్రాతప్రతి మాకంపిన విశాఖపట్టణము జిల్లా మాడుగులవాస్తవ్యులు శ్రీయుత బి. సీ. వై. నారాయణశర్మగారు వందనీయులు.

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్.

శ్రీ ర స్తు.

ప్రయాగ కామేశ్వరకవికృత

# శ్రీ రా మ ప్ర భు శ త క ము.

---

శా. శ్రీమత్తారకనామ రామ జయలక్ష్మీధామ నీలాం
బుద, శ్యామా వైరివిరామ రూపలలితశ్యామా
వలీకామ సం, గ్రామోద్దామ రచింతు వృత్తశత
కగ్రంథంబు నీ పేర ని, ష్కామాసక్తిని సావ
ధానమతి నాకర్ణింపు రామప్రభో. 1

శా. నానామౌనిజనార్చనీయ మగు నీనామంబు
సద్భక్తి స, న్మానోదారసలక్షణాంచితలసన్మత్తేభ
శార్దూలవృ, త్తానీకస్థిత సూత్ర సూచితసువర్ణా
లంకృతప్రాప్తి సం, ధానాస్మద్వచనాళి హారగత
రత్నంబయ్యె రామప్రభో. 2

శా. శ్రీమత్కాశ్యపగోత్రసంభవుఁడ సుర్వీదేవవం
శ్యుండ ని, ష్కామాసక్తుఁడ సత్కవిప్రియ
మతిం గామేశ్వరాభిఖ్యుఁడన్, బ్రేమ న్నీకొక
వృత్తసత్కృతి సమర్పింతు న్వచోదోషముల్,
స్వామీ సత్కృపచే క్షమింపు హరి నీలశ్యామ
రామప్రభో. 3

మ. తరుణీలోలసుండైన లోభగుణయుక్తాత్ముండైన మోహాక్రియా, పరుండైన ఖలుండైన దీనివినివిన
బాపాఘువిద్వేషిన్దియు, పరమార్థైకవిశేషయుక్తి మదినాపాదించి సుజ్ఞానత, త్పరుండై నిక్కము నీకృపామహిమ చేసి న్మించు రామప్రభో. 4

మ. నరుండై పుట్టినవాని కెల్లను భవన్నామంబు పాపార్ణవో, త్తరణంబై భగవంతుండగుచు ననంత వ్యాప్తి నీనామమున, స్మరణం బెన్నండుం జేయ లేని నరజన్మం బేమిజన్మం బయా, పరికింప న్బశువైన మేలు కృతసద్భావంబు రామప్రభో. 5

శా. సంతానార్థము గాదె యందరును సంసారంబుం జింతింప లో, సంతానం దుర్మలినాకులంబె కద మే నంతా మహారోగమే, సంతాపాన్వితమే కదా జగము సర్వంబేకదా దీనికై, యెంతో వ్యాప్తులఁ బొర్ల నేమిటికి రయా యీజీవి రామ ప్రభో. 6

మ. తనువు న్నమ్మగలేదు సంపదలపై తాత్పర్యముల్ లేదు దు, ర్జనసాంగత్యము కోరలేదు మది సంసారంబుపై లేదు కాం, చనకాంతాదుల ప్రేమ లే దితరవాంఛల్ లేదు నీపాదసే, వనమే

కోరుచు నుంటి నమ్ము మీఁక దైవం బౌన రామ
ప్రభో. 7

శా. బంధువ్రాతము నమ్మలేదు సుతసంపత్ప్రీతియుఁ
లేదు సం, బంధంబుల్ మఱిఁ గోరలేదు మది
సంపర్కంబులుఁ లేవు నీ, సంధానం బది నెమ్మది
న్నిలిపితిఁ సందేహముఁ లేదయా, గ్రంథం
బుల్ పదివే లిఁకేల నవమేఘశ్యామ రామ
ప్రభో. 8

శా. చేరఁ రాని మనుష్యులం గొలిచితిఁ సేవించితి
న్నీచులఁ, గోరఁ రాని యభీష్టకామములఁ
జెక్కు ల్గోరితిఁ జాలు సం, సారవ్యాప్తులు
నీపదాంబురుహాదాస్యం బాత్మఁ గైకొంటి న,
న్నేరీతిం దరిఁ జేర్చెదో గుణనిధీ యిన్నేల
రామప్రభో. 9

శా. స్త్రీలోలైకవిశేషమత్తులు ధరిత్రీపాలు రామీఁద
వి, ద్యాలాలిత్యము లేక యున్నతటి తత్సాంగ
త్యముఁ గీడగుం, శీలంబూడ్చి దురాశ వారి
దినము ల్సేవించి సేవించి నే, జాలిం బొందితి
నిన్ను జెందితి దయాసంకల్ప రామ ప్రభో. 10

మ. కరిరాజుం గరుణించినా వెలమి గంగానందనుం
బ్రోచినా, వరవిందాతుని ద్రౌపదిఁ మనిచినా

వా ధర్మరాజాదులం, బరమప్రీతులఁ జేసినావు
విదురు న్బాలించినా వింక న, న్గరుణం బ్రోవఁగ
దయ్య మ్రొక్కెదను మేఘశ్యామ రామప్రభో.

మ. మునిదారం గరుణించినావు శబరి న్మోక్షంబుఁ
జెందించినా, వినజుఁ రాజును జేసినావు ధరణీ
బృందారకస్వామివు, త్రుని జీవింపఁగ జేసినావు
పదభక్తు స్తంభకర్ణానుజ, న్ముని లంకాధిపుఁ
జేసినావు దయ నన్ను బ్రోవు రామప్రభో.

శా. ఏనాఁ డాత్మఁడు పక్షిరాజు కని రా జేనాఁటిచు
ట్టంబు లం, కానాథానుజుఁ డెన్ని నాళ్ల హితుఁ
డాకంఠీరవాఖ్యాత్మజుం, డేనాఁ డాత్మకిరాతనేఁ
డవనిలో నేనాఁటిచుట్టం బయా, నేనే యన్యుఁ
డనైతినా పరసతీనిష్కామ రామప్రభో. 13

శా. నేరంబు ల్పరికించకయ్య వినుమా నే నేమియు
న్బల్కనా, భారంబు న్మదినుంచకయ్య యిఁక నీ
పాదంబె దిక్కయ్య నీ, వారిం జేర్పఁగదయ్య బంధ
ములత్రోవం జెందనీకయ్య నా, గారుణ్యంబునఁ
బ్రోవవయ్య నవమేఘశ్యామ రామప్రభో. 14

శా. నీవే తల్లివి తండ్రివి న్గురుఁడవు న్నిన్నేతవు
ధాతవు, దైవంబు న్పతియు న్సదాగతియు
నానాబంధుమిత్రాదులు, న్నీవే భాగ్యము భోగ్య

ము న్నిఖిలము న్నితోృత్సవవ్రాతముఀ, భావిం
పఀ మఱివేఱలేదు సతశుంభత్కీర్తి రామ
ప్రభో. 15

శా. కాంతారత్నము సీతపై గుహునిపై కౌసల్యపై
నల్ల శా,కుంతాధీశునిపై సుమిత్రసుతుపై కుం
భశ్రవోభ్రాతపై, కంతుద్వేషివధూటిపై భరతు
పై కారుణ్యమున్నట్టి శ్రీ,కాంతా నాపయి ప్రేమ
నిల్పు మిఁక మేఘశ్యామ రామప్రభో. 16

శా. ఏమంత్రంబు జపించె పక్షికనిరా జేతంత్రముం
జూచి తా, నేముఖ్యాగమ మభ్యసించెను గిరా
తేశుండు నేశాస్త్రముఀ, ప్రేమ న్గాంచిత నేర్చె
ముక్తిపదవీశ్రీదంబు నీపాదసే, వామాత్రంబె
సమస్తజీవులకు దైవస్వామి రామప్రభో. 17

శా. వేదంబుల్ నిజమైన ముఖ్యముగ నీవే దైవమైన
న్భవ,త్పాదంబుల్ శుభదంబులైనను భవన్మం
త్రంబు పాపౌఘవి, చ్ఛేదంబైనను నీదునా
మము శుభశ్రీతారకంబైన నొం, దేదీ ముక్తికి
సందియంబు సకలోర్వీశేంద్ర రామప్రభో.

మ. సతులంచు న్సుతులంచు మాతలనుచుం జామా
తలంచు న్నిజా, శ్రితులంచుఀ హితులంచు
భ్రాతలనుచుఀ చెల్లెళ్లటంచుఀ కుల, స్థితు

లంచుఁ జనకాదులంచును మహిఁ జీవా
త్మకుఁ బంధసం, తతి సంపర్కము లెన్నిగా
స్ఫితి నయా కంజాక్ష రామప్రభో. 19

శా. రేతోబిందువు కాంతగర్భగతమై వృద్ధిఁ జరా
యుస్థితిఁ, జైతన్యంబు వహించి పాదముఖనా
సాహస్తముఖ్యాంగసం, పేతంబై తనుబాల్య
యౌవనజరా వేషంబులం బొంది వి, ఖ్యాతిం
బొంది చరించు నీమహితమాయం గాదె రామ
ప్రభో 20

మ. ఉరుబీజంబు మహీగతంబయి పయోయోగం
బుచే నూకరా, కరరూపంబు వహించి పత్రఫల
శాఖాపుష్పసంశోభియై, తరువై నిల్చిఖగాదిజంతు
నివాహాధారైకసంస్థాయియై, ధగణించబొల్చుట
నీమహామహిమచేతం గాదె రామప్రభో. 21

మ. జననీగర్భమునందు గొన్నిదినముల్ సంతాప
మొందించి చ, య్యన జన్మింపఁగఁజేసి శైశవము
బాల్యంబుఁ వయోవృద్ధతా, దినదీనాకృతులం
ఘటించి నిజమా దేహంబులోఁ బ్రాణికిఁ, ఘన
వేషంబు లివెన్నిఁ గూర్చితి వయా కంజాక్ష
రామప్రభో. 22

శా. హేయోద్యోగకళా విలాసముల బోయెఁ

బాల్యభావం బయో, ప్రాయం బెల్లను కామినీ
సురతదుర్వ్యాపారతన్ నిష్ఫలం, బాయెన్
బోయెను కాయపాటవము మిథ్యామోహా
ముల్ హెచ్చె నే, యేయోగంబులుం జాలు
చాలు నింక నీవేదిక్కు రామప్రభో. 23

శా. ఆయుర్దాయములోన నర్ధము చనెన్ వ్యర్థం
బుగా నిద్రచే, బోయెన్ బాల్యముచేత గొంత
తరుణీభోగేచ్ఛచే యావన,ప్రాయం బెల్లను
వోయె దుర్భరజరాభారంబుచే వార్ధకం, బా
యాసప్రదమయ్యె సత్క్రియలు చేయంజాల
రామప్రభో. 24

మ. మదనద్వారవిలాససౌఖ్యములు ప్రేమం జూచితిన్
రోచితిన్, మదిరాక్షీకుచపర్వతోపగతసీమా
వాసముం జేసితిన్, వదలెన్ మోహాము నీత
నూభవుండె నానావ్యాపృలం బెట్టె నె, మ్మది
నెవ్వారి భజింప నీవెగతి శ్రీమన్నామ రామ
ప్రభో. 25

మ. యువతీనాభిబిలంబు సత్కుచపదంబో నాతి
నూంగారు నా, గవధూటీతిలకంబో నెమ్మొగము
పొంకంబో సహస్రారమో, చవియౌ మోవిర
సంబు చెన్నగు సుధాసారంబో కాంతామణిన్,

గవయన్ యోగికి ముక్తికాంత యగునా కాంక్షింప రామప్రభో. 26

మ. తరుణీపీనపయోధరోద్ధతులచేతన్ రాపడన్ పెన్నురం, బు రతిశ్రాంతినిశాతబాణహతి నెమ్ముల్ గుండ పిండయ్యె సుం, దరులం జెందినసౌఖ్యమింతె సరి మీఁదం గీడదే మున్నదో, దరిలే నాపద బొందఁ జాల గతి మీఁదన్ నీవె రామప్రభో.

శా. నానాదుర్వ్యసనంబులం దిరుగుచు న్నాలీకపత్రేక్షణా, ధీనవ్యాప్తులఁగాలమెల్లఁ గడచెం దెన్ మేనువట్రిల్లె వృద్ధానారీపతిదేహమా యనె దుశ్శాస్త్రంబన్న చందంబునన్, జ్ఞానం బిప్పుడు గల్గె మున్పున దయాసంకల్ప రామప్రభో. 28

శా. వేదాభ్యాసము చేసిశాస్త్రముల నుద్వేలంబుగా నేర్చి దు, ర్వాదంబుల్ సఫలంబుఁ జేయుచు నృపద్రవ్యంబులం గోరుచున్, గాదంచు న్నవు నంచు ధిక్కగణముల్ గావించు విద్వాంసులం, దేదీ భూతదయావిశేషసమత వాగేకాక రామప్రభో. 26

మ. వ్యసనాసక్తి వధూటికాజనముపై భాగ్యప్రవృత్తి విత్తంబుపై, పసగా నెమ్మెయి భక్తిచిహ్నములు దోఁపన్ నోరుతోడేలు నె, న్నొసలున్ భక్తుఁ

డటన్న చందమున నెంతో కైతవాకారులై,
ప్రాసంగిన్ గాలము బుచ్చు మాదృశులతప్పుల్
సైపు రామప్రభో. 30

శా. నానాయోనులయందు దూఱితిని నానాగర్భ
ముల్ జేరితిన్, నానావస్తువులన్ గ్రహించితిని
నానాదేశముల్ సూచితిన్, నానాజాతులం
జెందితిన్ విసికితిన్ నామీఁద కారుణ్యమున్,
రానిమ్మా యికనైన గర్భగుహ దూరంజాల
రామప్రభో. 31

శా. నీమంత్రంబె జపించి నిన్నె మదిలో నిత్యంబు
భావించి నీ, నామంబే స్మరియించి నీపదములన్
సద్భక్తిఁ బూజించి ని, ష్కామాసక్తి భవత్క
థాశ్రవణమున్ గావించు ధన్యాత్ము లీ,
భూమిన్ బావనమూర్తు లాఘనులనే పూజింతు
రామప్రభో. 32

మ. హరుపైనైనను దైత్యసంహారునిపైనైనన్ సదా
భక్తిను, స్థిరవృత్తిన్ ఘటియించి తత్పదములన్
సేవించి సద్వృత్తిత, త్పరులై దూషణమాని
యీషణలపైఁ దప్పించి వర్తించు స, త్పురుష
శ్రేష్ఠుల నీగతిం దలఁచి నే పూజింతు రామ
ప్రభో. 33

మ. చలమౌ నాయువు యౌవనంబు మృగతృష్ణానీ
రపానీయకాం, తులు సంసారసుఖంబు లంగనల
సాంగత్యంబు లంతర్విషో, జ్జ్వలమృష్టాన్నము
లంబుబుద్బుదము లీచాంచల్యసమా సంపదల్,
కలలోనైనను నీని నమ్మకుమనా కంజాక్షు
రామప్రభో. 34

మ. ధనగర్వంబున కొందఱుం దమ హితవిద్యాగర్వులై
కొందఱుం, ఘనదేహోన్నతి కొందఱుం కుల
బలఖ్యాతిప్రభారూపయౌ, వనగర్వంబునకొంద
ఱుం నిను భజింపన్లేకమూఢ్యంబునం,జననంబుల్
విఫలంబుచేయుదురు భాస్వద్ధామ రామప్రభో.

మ. ఉదయం బస్తమయంబటంచును మహామోహాద్యో
గంబుచే వాసరం, బిది మాసం బిదివత్సరంబనుచు
దుర్వృత్తిం బరిభ్రాంతులై, యిది రాత్రిందివమం
చుమూఢమతినిం తే కాని కాలాహిచే,తుదినాయు
వుయమౌట కానరు మహాదోషస్థాన రామప్రభో.

మ. తమపూర్వుల్ మును జావఁగా వినిరొ లేదో
మృత్యు వెవ్వారికిం, యముఁ డెవ్వారికిఁ జుట్ట
మౌ తనువపాయాభావమౌ! దేహాగే, హము
లుం శాశ్వతమౌ! నరాధము లిఁకేలా గొల్తు
రుర్వీశులం, సుమహామ్యంబగు లక్ష్మిఁగోరి తను
వుల్ శోషింప రామప్రభో. 37

శా. ఎందుంజూచిన కాయమెల్ల మలినం బే లోనిసా
రభ్య మే, మందుఁ దుస్సహార క్తమాంసమల
మూత్రాసహ్యమే దానితోఁ, బొం దైనన్ సత
మా! గదాన్వితము త్రేపో నేఁడో పోనున్న దీ,
బొందిన్ నమ్మఁగ రా దిఁకేటిదరిపై భూజంబు
రామప్రభో. 38

శా. ఎన్నాళ్లుండుదు రేమిచేయుదు రొకో యేసౌ
ఖ్యముల్ గాంతురో, నిన్నమొన్నను జచ్చువారిఁ
గనరో నిర్మోహముం జెంద ర, న్నన్నా మానవు
లెంతమూఢమతు లన్నా నిన్ను సేవింప రా, పన్న
త్రాణధురీణ! శాశ్వతమొకో! భాగ్యంబు రామ
ప్రభో. 39

శా. మందు ల్మాకులు వేల్పు వైద్యులు మణుల్ మం
త్రంబులున్ దంత్రముల్, బొంది న్నిల్పఁగఁ జా
లునా! యమునితోఁ బోరాడునా! ధాతవ్రా, తం
దప్పించునా యాయువొక్కక్షణమాత్రంబైన
యెక్కించునో, మందాత్ముల్ గనఁ జాలరీగతుల
శ్రీమన్నామ రామప్రభో. 40

మ. తనుగర్భంబున నున్నవాఁడు మలమూత్రస్విన్నుఁ
డై శైశవం, బున సంతాపము నొందునాఁడు క
నుపమ్ముల్ మూసి నిద్రించు వే, ళను నేపుణ్యుఁడు

ప్రోచినాఁడో యతఁ డేలాగుండినఁ నోర్చివఁడా,
మనుజుం డన్యుని జేరి వేఁడినను క్షేమంబొనె
రామప్రభో. 41

మ. నృపులం గొల్చుట జేరమాడుట మహీభృద్వా
సముల్ నీచసే, వ పరాయాసము జ్ఞాతివైరము
మహావారాసిపై నేఁగుటల్, కపటత్వంబున వే
షధారియగుటల్ సంసారి కృత్యముల్, కృప
ణత్వంబున సేయునీతి యివి భక్తింగోరి రామ
ప్రభో. 42

శా. ఏదేశంబున కేఁగిన న్నృపులఁ దా నెన్నాళ్లో
సేవించినఁ, లేదింతైనఫలంబు పూర్వకృత మో
లిందప్ప దవ్వేళకుఁ, పాయాసయాసము దూర
యానము మహీపాలాతిసేవాప్తి నా, నాదోషం
బు లపారసౌఖ్య మటఁ గానఁడు రామ
ప్రభో. 43

మ. తనపూర్వార్జితమైన పాపములచేతం దుఃఖసం
తాపమౌ, ఘనపుణ్యంబులచేత భోగసుతభాగ్య
శ్రీమహాసౌఖ్యముల్, గను నింతే తనకెవ్వరుఁ
సుఖముదుఃఖంబైన సేయంగలే, రనయంబు న్నరు
నాశ్రయించుట వృథాయాసంబు రామప్రభో.

శా. సప్తద్వీపమహాధికారమున నాశాతృప్తులై రే నృ

పుల్, సప్తార్చిర్ముఖనేతసర్వభువనేశత్వంబు దా
నాత్మలో, వ్యాప్తిం బొందుట మానెనే యితరు
ల న్వాక్రువ్వఁగా నేటికిక్, దృప్తిం బొందఁగరా
దు భోగసుఖవృద్ధిం గోరి రామప్రభో. 45

మ. కరుణం బ్రోవఁగ నేర్తురో శుభములం గావింపఁ
గా నేర్తురో, వరముల్ గూర్పఁగ నేర్తురో దురి
తము లావారింపఁగా నేర్తురో, పురుషార్థంబు లొ
సంగ నేర్తురొ భవాంభోరాశి దాఁటింతురో, ధ
రణీపాలురఁ గొల్వనేల మది సంతాపింప రా
మప్రభో. 46

మ తనవారంచును దానటంచుఁ దనసత్వంబంచుఁ
దా శక్తుఁడం, చును దుర్మానత మానవుండు వి
హరించున్మోహవిభ్రాంతుఁడై, తనవారెవ్వరొ దా
నెవండో తనసత్వం బెద్దియో శక్తినె, వ్వనిలోఁ
గానఁడు మూలకారణము దైవం బెన్న రామ
ప్రభో. 47

మ. ధనమెందైన నృపాగ్నిచోరులకు సంతానంబులం
జెందుఁ జెం, దును గాయంబు చితాగ్నియందుఁ
దిరమై దుష్కీర్తియుం గీర్తియు, యనిదై నిల్చు
మహీతలంబునను ధర్మాధర్మముల్ వెంటనే, చను
దెంచుం జనుఁడెంతఁ జేసిన విశేషం బెంత రామ
ప్రభో. 48

మ. తనపూర్వార్జితపుణ్యపాపఫలముల్ తన్నొందు
నన్నాళ్లకున్, దనకై పండిన పంటకంబుఁ దినకు
న్నంబోవదే వేళకున్, మనుజుల్ దుఃఖసుఖైకహే
తుగతిమర్మంబైన కర్మంబుఁ గ, న్గానంగా లేరు మ
నీషతోఁ దెలిసి నిన్నుం బొందు రామప్రభో. 49

శా. ఏయేజన్మము లెత్తెనో మునుపు నే యేజన్మముల్
పొందునో, యాయాకృత్యము లేపుడుం దెలి
సెనా యాబాంధవస్నేహమే, మాయెన్ దీనికి
నింతవింతవలెనా యాచందమే కాయమా, కా
యంబు ల్పరికించి చూచినఁ ద్రిలోకస్వామి
రామప్రభో. 50

శా. దాయాదు ల్ధనచోరులా ఖలులబాధల్ మాధు
రీఖడ్గముల్, మాయామోహినిబారి దానిచప
లోన్మాదక్రియావారిద, చ్ఛాయ స్వప్నపు సంకె
లల్ సుతులు పుష్పస్యూతపాశంబు లీ, యా
యాసంబుల వాఁడు నిన్ను నుతిఁ జేయన్ లేఁ
డు రామప్రభో. 51

శా. ఎన్నో జన్మము లెత్తియెత్తి కడగా న్నెన్నో మును
న్బొంది యె, న్నెన్నో నారకదుఃఖముల్ గుడిచి
తా నిన్నాళ్లకుం జీవలో, కౌన్నత్యాస్పదవిప్రదే
హకులవిద్యాయుక్తుఁడై జ్ఞానసం, పన్నత్వంబు వ
హింపకున్న నరజన్మం బేల రామప్రభో. 52

శా. నిన్నుం గొల్చిన భాగ్యసంపదలు రానీవేని రా
నీ సను, స్త్రైన్యత్వంబులు గల్గనీ గలుగనీ హైన్యం
బు సంజ్ఞానసం, పన్నత్వంబు లభింపనీ జడమతి
ప్రాయంబు సిద్ధింపనీ, యెన్నైనా యని మాకు
సమ్మతమయా యిన్నేల రామప్రభో. 53

మ. మతిలో నాశోకయూసవుట్టె వినుమా మాయు
య్య విద్వజ్జనుల్, పతితవ్రాతము నీవు బ్రోతు
వనుచుం భాషింతు రెల్లప్పుడుం, శ్రుతివాక్యం
బులచేత ధర్మవిలసత్సూక్తుల్ నిజంబైనచో, గతి
మాకుంబరికింప నీవెకదలోకస్వామి రామప్రభో.

మ. కరము ల్గల్గుటకుం ఫలంబు కడువేడ్క న్నిన్ను
బూజించుటే, చరణద్వంద్వఫలంబు తావకనివా
సంబు ల్గనం బోవుటే, పురుషార్థంబులం జెందు వా
క్సరణి నీపుణ్యాభిధానస్తుతిం, వరలుం వీనులు
నీకథ ల్వినిన భావ్యంబౌచు రామప్రభో. 56

శా. పాషాణంబు భవత్పదాంబురుహసంపర్కంబుచే
శుద్ధమై, యోషారత్నము నీనె నీవిమలనామో
ద్దేశయుక్తిన్ మహా, దోషంబుల్ విడనాడి నాకు
భవుం డెంతో మానియై మించండే, భాషావల్ల
భుం డైన నీమహిమ దెల్పం లేడు రామప్రభో.

శా. దానంబుల్ వ్రతహోమము ల్క్రతువులుం

ధర్మక్రియాతంత్రముల్, నానాతీర్థజలావగాహ
నములు స్నానాదికి నేయఁగాఁ, బోనానే భవ
దీయనామము భవాంభోరాశికిన్ నావచం, దాన
ద్దాఁ గనుపింప వార్షికపయోదశ్యామ రామ
ప్రభో. 57

శా. క్షీరంబు ల్గుడసీరముల్ మధువు లక్షీణామృతా
సారము, ల్ఖర్జూరీగోస్తనసద్రసాలపనసేక్షుస్వాదు
మాధుర్యముల్, సారోదారము నీదునామసుధ
నాస్వాదించు నాజిహ్వకున్, దూరంబై గనుపిం
చు నీలమణిమేఘశ్యామ రామప్రభో. 58

మ. గురుశుశ్రూష యొనర్చి వేదములు పెక్కుల్
నేర్చి దండాజినాం, బరముల్ గైకొని భైక్షము
ల్గొనుచుం బ్రేమం బ్రహ్మచర్యవ్రతం, బరుదారన్
ధరియించి నిత్యమును సాయంప్రాతరగ్నిక్రియా,
పరిచర్యం జరియింపలేదు జనియున్ బ్రాహ్మ్యంబు
రామప్రభో. 59

మ. నిజకాంతాఋతుకాలసంగతుఁడనై నిత్యంబు స
త్సంచయ, జ్ఞజపాధ్యాపనపూజామద్దైవపిత్ర్యయ
జ్ఞస్మార్తకర్మక్రియా,వ్రజమున్ శ్రౌతవిధిం జరిం
పుచును గార్హస్థ్యంబు వేదక్రియా, భజనీయం
బుగ సేయలేదు జనియున్ బ్రాహ్మ్యంబు రామ
ప్రభో. 60

మ. కులభారంబు కుమారులపై నిలిపి యగ్నుల్ గొం
చుఁ గాంతారభూ, ములకున్ ధర్మసతీసమేత
ముగ సమ్మోదంబుతో నేఁగి కా, నలఁ జాంద్రా
యణకృచ్ఛ్రతప్తగత వానప్రస్థదీక్షావిధిన్, సలు
పన్ లేదు నిరర్థకంబుగఁ జనన్ జన్మంబు రామ
ప్రభో. 61

మ. గతవిద్వేషహితక్రియాపరుఁడనై కాషాయవం
డంబులా, యతరీతిన్ ధరియింపుచు న్సర్వీణవసు
ధ్యానైకపారీణతన్, వ్రతముల్సల్పుచు నీవణల్
విడివడన్ గ్రామైకరాత్రస్థితిన్, యతినై యుం
డుట లేదు బ్రహ్మస్థితిగమ్యం బయ్యె రామ
ప్రభో. 62

శా. నాసాగ్రంబున దృష్టినిల్పి జగదంతా బ్రహ్మసద్భా
వమై, భాసిల్లంగను సన్నివృత్తి సమతాభ్యాసం
బుఁ గావించి శ్రీ, వ్యాసాదిప్రముఖప్రణీతగతి
నాత్మారామతన్ హంసన, ద్వ్యాసంగంబు వహిం
పలే దెచటిక్కైవల్యంబు రామప్రభో. 63

శా. ఆధారస్థితవాయుపూర్వగతిగా నంకించి రేచించి
న, ద్బోధానందఘనప్రకాశనపీఠమున్ బూరించి
కుంభించి న, ద్వాధారంబులు మాని నిశ్చలన

హస్రాంశువృత్తం బాని యో, గాఢీనస్థితి నుండ
లేదు భవద్దేకత్వం బెట్టు రామప్రభో. 64

మ. ధరణిౕ తీర్థము లెల్ల సీగములెకౕ స్థైర్యంబులె
ల్లౕ శిలంం, సరసద్దూర్విపులే దా విమలను
ధ్యానైకపారీణులే, నానాయోగీంద్రున కిన్ని యేల
నిజభావం బందున్ సంతోటౕ, తిరమై నిల్చిన
నిన్ను జూచుటకైనను చింతిలేక రామప్రభో.

మ. అణుమాత్రంబో మహాత్తరంబో హృదయం బ
త్యంతరంగమో బహిర్గమనీయంబో దృగంతగోచ
రమో యతీంద్రులకిం దూరమో, గుణియో
నిర్గుణియో నికారమో లసత్సాకారంబో నిరూప
ముౕ, గనుతింపం దరమా రఘువరనిలయనాన్నౕ
బు రామప్రభో. 66

మ. యమునాసంగముం జూడ నేటికి సుషుమ్నాసం
గముం జూచుచోౕ, గంగాసంగము గోరనేమి
టికి షట్కంజామృతోద్యత్ యున్నచోౕ, సమ్యగాంధ
త్వము గోరనేటికి సహస్రారామృతం బానుచోౕ,
దమియై యుండిన సన్మునీంద్రున కసాధ్యం బెద్ది
రామప్రభో. 67

మ. మతభేదంబులు సేయనేల యతికి న్మాయాప్రపం
చంబు న, మ్మతినయ్యుం గడు సేయనేల వ్రతము

ల్హాత్సర్యశూన్యుండు న్నై, సతులం గోరంగ నేల
ము_క్తితరుణీసౌఖ్యంబుసర్వేషణా,యుతమై యుం
డంగ మానిలోకసురలోకా రామ రామప్రభో.

మ. వసుధాతల్ప మనల్పసౌఖ్యకరమై స్వాధీనమై
యుండ న, భ్యసనాయాసము తూలికామృదుల
తల్పం బేల బాహూపధా, నసుఖాసంగము చెం
త నిల్పను బ్రధానం బేలపుణ్యాంగనా, వసతిక్
భిక్షలుగల్గ నేల నృపసేవావృత్తి రామప్రభో. 69

మ. సముద్రై భూతదయాళుతాగుణవిశేషంబున్న
చో బంధుబృం,దము లేలా దమమున్న మిత్రబ
హుమానం బేల సుజ్ఞానికిన్, శమమున్నన్ నృప
భోగభాగ్యసుఖవాచాప_ర్తనం బేల సం,యమియై
నన్ ధనమేల మానిజనదైవాధీశ రామప్రభో.

మ. సరిదోఘంబులు లేవె నీరములు "భిక్షాం దేహి
మే" యన్న భూ, సురపుణ్యాంగన లన్నమివ్వ రె
తరుస్తోమంబులం ధామవా, సరసామోదము గ
ల్గదే వసుమతీశయ్యాసుఖం బొప్పదే, వరము
ల్గూర్పంగ నీవు నేల నృపసేవావృత్తి రామ
ప్రభో.
71

శా. అంతాసమ్మతమే జగన్నటన మాత్మారాముండౌ
యోగికిన్, చింతాశూన్యము ద్వేషవర్జము వ

ధూనిర్మోహములన్ శాంతము, నత్యంతాహ్లాదము
సంతతాగత శిఖాంతాలోకనభ్రాంతరం, బింతే
నిత్యము నీపాదాంబుజపూజింతే వృత్తి రామ
ప్రభో. 72

శా. ఆచార్యుండయి నీగుచుచ్చు నయగారై శిష్యులం
గూర్చి యిం, ఖ్యానాచారంబులు చెప్పవచ్చు నుతి
సేయింపంగ వేదాంతముల్, వాచాలుండయి తె
ల్పవచ్చు నిగమవ్యాఖ్యానసంసేవన సీ, ప్రాచు
ర్యాదిమతత్త్వ మర్మ్మలను [illegible] రామ
ప్రభో. 73

మ. జననవ్యాధినివారణంబు భవసంసారాబ్ధికిం దార
కం, బనఘశ్రీపదనీరజంబు నిగమవ్యాసాగపారం
బు స, న్మునిదిష్టంబగు రామతారకము నీనుల్ చేరి
నర్తింపకన్, జనులేలా యముకింకరోర్భటికి సం
తాపింప రామప్రభో. 74

మ. కరులశ్వంబులు కాంత లందలములున్ గంధ
ప్రసూనంబులం, బరముల్ రత్నవిభూషణం
బులు గృహప్రాకారమారామభూ, సురనీయ్యా
సనవస్తుజాలములు మాతృం [illegible] జాలు నా,
నరులమోహ్య నినుగొల్వ రిత్రములలోనం జిక్కి
రామప్రభో. 75

శా. రాజన్మట్టిపదంబు ధర్మగుణసంయుక్తంబుగా హరి
శ్చంద్రునిగా, భోజుం జేరె యశోదయానయక
శాపుణ్యాత్మమాయుక్షణమై, తేజోహీనులు నేటి
రాజులు యశోధీరాజులగా, ధీజాగ్యంబున
గోల్వంగ నిష్టఫల మింతే సుమ్ము రామప్రభో.

మ. కళ లక్ష్మీశాశ్వతంబు లగ్నములు మేఘచ్ఛాయలుగా
ప్రాణమ్ము, త్వులు విద్యుల్లత లెంచమారు విల
ఖద్యోతంబులుగా బుద్బుదంబులు సంతానవళ
కర్ణ రీతులు నగరిపుస్పంబులుల్పాగుచుల్, చల
సంపత్తులు సుబ్బువాడు నిను గొల్వగా లేడు
రామప్రభో. 77

శా. ఆధివ్యాధుల కౌషధంబు గ్రహపీడాదుల్యాదాషం
బుచి, దోర్భ్రమానంతఘనప్రదీపకలికా పూర్ణీకృత
స్నేహమో, హరిధారాంధరమారుతంబు భవనదీ
మోహగ్రనామంబు జి, హ్వాధీనంబయి నిల్వ సం
శయ మింకేలా మానదు రామప్రభో. 78

మ. తరుణీబాహులతో గ్రహాశవలయాంతర్వర్తినై
మోహాదు, స్వర్గవారాశి తరింపలేక తిరుగగా దా
తీర్ణ్యశీలుండవై, కరుణాలోకనరాశిగోచరలస
త్కల్యాణసంధాయి నీ, చరణద్వీపము చేరితిగా
సుఖనివాసంబయ్యె రామప్రభో. 79

శా. కాంతానాభిసుచోరుపత్త్రములు వేడ్కన్ జూ
చితిన్ రోసితిన్, కంతుప్రాజ్యవిలాస కేళి మదికౌ
తుకన్ గూడితిన్ ప్రేమమై, సంతాపం బొకయిం
త లేక కులటాసంయోగినై యోగినై, రంతుల్
మానితి నన్ను జేరి కృపన్ రక్షింపు రామప్రభో.

శా. రాజద్వారము నాశ్రయించి భటదుర్వారైక
హుంకాగతిన్, తేజోభంగముజెంది కుంది మద
వృత్తిన్ మన్మథదాసనై, పాపాఢ్యంబున లోక
నిందఁ బరితాపం బందితిన్ నొందితిన్, జేజే శ్రీ
నృపసేవ చాలునిక లక్ష్మీధామ రామప్రభో.

శా. సంసారం బను సాగరంబు గడగాంచన్ శక్యమా
యేరికిన్, హింసాకృత్యములందుఁ దప్పదగమా
యేనాఁటికిం గామముల్, సంసర్గంబున హాద్యుఁ
గాని యొకలేశంబైన శాంతింప నీ, సంసారాం
బుధిదాఁటు నావ యిను నీసంసేవ రామప్రభో.

శా. నామాటల్ భవదీయసన్నుతులుగా నా చేయు
సంచారముల్, నీమాంగల్యసుప్రదక్షిణముగా
నిద్రాసమాధిస్థితిం, గా మావల్లభ! భోజనాదివి
షయాభ్యాసంబు నీపూజగా, నేమేఁ జేసిన నీస
పర్య విధిగా నీక్షింపు రామప్రభో. ౪౩

మ. ఉపవాసంబులు చేసినన్ దివసవద్ధ్యోర్ధ్వస్థలీవా

స్నులై, జపముల్జేసిన యాగవైదికమహాచారం
బులం జేసినన్, జపముల్జేసినఁ బూజఁ జేసిన మహా
దానంబులం జేసినన్, విపరీతంబగు నీకొసంగని
క్రియావిఖ్యాతి రామప్రభో. 84

శా. నీకే సంగిలిపెట్టఁజాలను దయన్ నీరొమ్ము నిస్సం
దన్నఁగా, నా కొలాదదు సౌఖ్యయంబు గను
నీనామంబుఁ జింతింపఁగా, నేకాగ్రస్థిరబుద్ధి
నిల్వ నకటా యేలాగు నీరూపమున్, నాకున్
గానఁగవచ్చు భక్తి యిసుమంతన్ లేదు రామ
ప్రభో. 85

శా. శ్రౌతస్మార్తవిధానయజ్ఞమఖదీక్షావృత్తు లేజాడవో,
జ్ఞాతృజ్ఞేయము లెట్టివో విమలమంత్రాచారపూ
జాతపస్, ప్రాతస్స్నానవిధాన మేవిధమొ జీవ
బ్రహ్మైక్యచింతనమో, యాత్మాత్మవన్నను లేనె
యుంగనిఁక నీవే దిక్కు రామప్రభో. 86

శా. అన్నల్దమ్ములు నాలుబిడ్డలు ధనంబార్జింపుచున్నం
తనున్, దన్ను న్మన్ననఁ జేతు రెంతయును వృద్ధ
త్వంబునన్ ఖిన్నుఁడై, యున్న న్గన్నులఁ జూడ
రీవిఫలసంయోగంబులే సౌఖ్యముల్, దున్నల్
మానరుగాక మానవులు పొందుల్ కీడు రామ
ప్రభో. 87

మ. పరకాంతాంబతిఁ గోరను సన్యాసనముల్ ప్రాపిం
పఁగాఁ జూడ నా, కఱి భాగ్యోన్నతికి న్విషా
దపడి తొల్లేనొప్పను న్వాదోషములన్, మఱియు
న్దానొనరించు దోషములు నన్యత్వంబు నాచిత్త
మె,న్నఁడు సున్నా తడు దీనిఁగావ్వ నుకటా వారింపు
రామాప్రభో. 88

శా. పీడింపఁడు దుష్టసంగతి సద్గుణాశ్రితశ్రీలాంఛనుల్
గూడింపఁడు భక్తసాధుజనసద్గోష్ఠిం భవత్కీ
ర్తనల్, పాడింపఁడు గాఢభక్తి ముక్తకాన్ని
త్యంబు సత్యంబు లేదా, ఆడింపఁడు దీని
యుబ్బదీకసంగతిగా రామాప్రభో. 89

మ. కొంచెపు కేళిపుష్పాలు గీసలబటులఁగోరగొట్టాటపైఁ
దెచ్చినన్, చదుజాడ స్వాహారించిన న్జనకుఁ
డాక్షేపింప కాపుత్రుసన్, కనులారలించి యభీ
ష్టభోగముల వేడ్కల్ గురిచ్చి నతికిఁ చుక్కై,
వడి భక్తావళి నిప్రపోషు పటు వైనస్వానారాము
ప్రభో. 90

శా. పుత్రుల్ మోటుడున్నచో గుణవంతుణప్పుత్రాప
గా పుత్రులే, పుత్రు ల్గాంచిన యోగదీక్ష సుగునో
భోగాస్పదం బన్నచో, పత్రిశుంఠు కిరాతుఁ
డేముఖములం భావించి గావించిరో, సుత్రామా

ర్చిత నిన్నుఁ గొల్చిన లభించుఁగా ముక్తి రామ
ప్రభో. 91

మ. జననంబాదిగ నేను జేసిన సుదుష్కర్మంబు లెన్న
య్యె ప్రాక్తన జన్మార్జితకర్మసంఘము లసంఖ్యా
తంబు లీకర్మబంధన మెన్నాళ్ళకు దీఱు నెన్నఁడు
చిదానందంబు సిద్ధించునో, జననం బేవిధిఁ బాపు
బ్రోవఁగదవే సద్వంద్య రామప్రభో. 92

మ. ధనమందుం బ్రియజాతకాంతలపయిం దారాత్మ
జశ్రేణిపై, ఘనగ్రామాదులమీఁద గేహము
పయిఁగా పేయమున్నట్లె పా, పనచారిత్ర
భవత్పదాబ్జములపై వాంఛాలతల్ గూర్పవే,
నిను సేవింపదు నామనం బకట! నీసి స్నంచు
రామప్రభో. 93

మ. పరదోషంబుల నుచ్చరించుతఱి జిహ్వల్ రెండు లే
కంతఁ బెం, పర నాత్మీయగుణంబులం బొగడుచో
వక్త్రంబులు న్వేయునే, పరకాంతావళిఁ జూచు
చో నయనముల్ భావింపఁగా రెండువే, లరయం
గానగు మూఢచిత్తుల కహాల్యావంద్య రామ
ప్రభో. 94

మ. ధరణీరేణువులు న్తుషారగణము ల్తారాగణశ్రే
ణులుఁగా, తరగల్ చిమ్మినబిందువు ల్గణుచు

వానన్ వారిధారావళుల్, సరవిన్ సంఖ్య
యొనర్పనచ్చు మును సా జన్మంబు లెన్నయ్యె
నో, పరికింపం గరమా పిథాశకయిన న్భావింప
రామప్రభో. 95

మ. కలపంబంతటం బూసినన్ సహజదౌర్గంధ్యంబు
తామానునా, చేయిని సూక్ష్మపనంబు దెచ్చినను
దుశ్చేష్టల్ విడన్ జూచునా, మలభూయిష్ఠము
మేను దీని సుఖాసు లక్ష్మి నామాయాల్పస్థితుల్,
పలుగున్ జాడలు దీనియున్నగతి జెప్పన్ రోత
రామప్రభో. 96

మ. భరితగ్రాహజలాశయంబు స్ఫుణనమున్ పైంగప్పు
కూపంబు తృష్ణగసంక్రాంతపనంబు లీనభుజగాగా
రంబు సింహస్థలం, బా ముంభోధివిహారిజీర్ణతరి
యంతర్గకీటభూటంబు దుఃఖగసంసారము దీని
సౌఖ్యములు గోరన్ గాదు రామప్రభో.

మ. అవలోకించితి వేదశాస్త్రములు మంత్రామ్నా
యము లభ్యాసించితిన్, విచారింపంబడె సాంఖ్యయో
గములు నన్వేషించితిన్ తంత్రముల్, బహుమా
త్రంబును జ్ఞాన మబ్బ దింక నేలా యన్యథాచిం
తనల్, దివిజాధీశ్వరవంద్య నీస్మరణమే దిక్కయ్యె
రామప్రభో. 98

మ. తనభావంబునఁ దన్నుఁ జూచుచు సమస్తప్రాణి
సంతానమం,దునఁ దన్నుం గనుఁగొందు భూత
ములయందుం బ్రీతి గట్టించి ప్రాక్తనకర్మంబుల
కోర్చి భావిఫలముల్ దానంటకున్నట్టి ధ,న్యున
కంసుస్థితి ముక్తికాంతయగు ధీరోదాత్త రామ
ప్రభో. 99

మ. పరుసంజేసినపాపము ల్దలఁపఁ ద్రోవన్ రాని
దుఃఖంబులో, మరణాయాసము దల్చుకొన్న
భరియింపన్ రాని సంతాపమౌ, నరకావాసదు
రంతఖేదములు విన్నన్ భీతి గట్టిల్లు నీ, పరితా
పంబు మాపించు బంధువుండ వీవా కావె రామ
ప్రభో. 100

మ. దయ భూతంబులయందుఁ జిత్తము భవత్పాదా
బ్జయుగ్మంబుపై, భయ మంహశ్చరితంబులన్
వ్యసనముల్ బ్రహ్మైక్యవిజ్ఞానమం,ద యశోవృత్తి
ననూయ సజ్జనసమూహాత్యంతసాంగత్యమున్,
దయచేయంగదవయ్య వార్షికపయోదశ్యామ
రామప్రభో. 101

మ. పదము ల్పూజయొనర్తునో కరములన్ భావించి
పూజింతునో, హృదయం బర్చయొనర్తునో
భుజయుగం బేవేళ పూజింతునో, వదనాలంకృతిఁ

జేతునో శిరము శ్రీపాదపీఠిఁ బూజింతునో, సద
యాంతఃకరణా సమగ్రవినివేశముం జెంతు రామ
ప్రభో. 102

మ. తులసీకోమలదామ సుందరములయుక్ దోరంత
ముగ జూపుమా, విలసద్రత్నకిరీటముంచెద శి
రోవీథిన్ దయజూపుమా, జలజాతంబులఁ బూ
జఁజేసెదఁ బదాబ్జాతంబులం జూపుమా, కలమా
న్నం బమృతోపమం బిదిగో నైవేద్యము రామ
ప్రభో. 103

శా. మందారంబులొ కుందమాలికలొ చామంతీల
కాంతంబులో, యిందుశ్రీవిభవాళి నిందగరవీ
రేందీవరస్తోత్రములో, సాంద్రోన్మదిత పారిజాతకములో
చాంపేయదామంబులో, యివేనీ ప్రియ
మిందిరారమణ నీ కేవిత్తు నే రామ ప్రభో. 104

మ. కలధౌతాంబర ముత్తరీయము లసద్గంధానులే
పంబు లో, మలమందారలతాంతమాలికలు
శ్రీమద్రత్నకేయూరముల్, సలమంజీరకిరీటహా
రములు నానాసౌధశయ్యాసనో, ద్ధనభోగ్యం
బులో సంగెదన్ గానుము శక్తి మీరఁగను రామ
ప్రభో. 105

మ. చరణన్యాసవిలాసయోగ్యమగులాక్షారంగముం

జందనా, గురుకర్పూరమ్మృగమదాంచిత లసద్గో
రోచనాకుంకుమా, ఘనసారామృతవాసనాభర
ణముగా ధీచాతురిగా నీతను, త్కృ గుచింపం
గయిసేతు చేతులారఁగా నీవెన్న రామప్రభో.

మ. తరుణార్కాంశునిభోత్తరీయపటవస్త్రంబుగ్ స్ఫురత్కౌ
శేయభా, సువర్ణాన్వితవిచిత్ర సత్కనకవాసో
వాసనాభాసనం, పరిణంబుల్ పరిధేయమును
ణము దేవా దేవ కల్పించెదగా, సరసాలోకను
ధారసోల్లసితానాచాలింపు రామప్రభో. 107

శా. మందారాంబుజపారిజాతసుమమాలాపంక్తిజపామం
జరీ, కుందేందీవరకేతకీవకుళసద్గంధప్రసూనావళ
ళుల్, పొందొప్పఁగ గంధధారల్లసత్పుష్పములఁగా
భూజాని గ్రీసినగా, నందారప్రియ ప్రీతిగ
గైకొనుము సేవాన్వితిన్ రామప్రభో. 108

మ. మణిమంజీర సువర్ణకింకిణిరణన్మాణిక్యకస్మేఖలా,
గుణ రత్నాంచితకర్ణపూర మణిమత్కోటీరకే
యూర కంకణహారదివ్యరచిత ధారాసనలంకారం
బులఁగా భక్తపో, మణి సంపిత మొనర్చెదగా
గనుము శర్వ శ్రీవిష రామప్రభో. 109

శా. దీనం పప్పులు గల్గినగా బుధజనుల్ ధిక్కారము
ల్మాని బో, ధానందస్థితి నీకృతిగా గరుణ చే నంగీ

కృతిం జేసినఁ, దానఁ సత్కృతిఁ గాంచి సర్వ
జనమాన్యంబగు దుర్యోగముఁ, జానొందఁ
నుతిగాంచి నిలుచదె భువిఁ సర్వజ్ఞ రామప్రభో.

శా. శ్రీరామప్రభునామనిష్యాతము భూరిజ్ఞానశాం
తిషుమా, వైరాగ్యప్రగ మాత్మబోధకము
దుర్వ్యాపారనిచ్ఛేదనా, కార్యోదారము నీకృ
తిం జదువ నాకర్ణించినఁ వ్రాసినఁ, శ్రీరామ
ప్రభుండిచ్చు నవ్యయుపద శ్రీభోగసౌభాగ్య
ముల్. 111

శ్రీ రా మ ప్ర భు శ త క ము
సంపూర్ణము.

# పీఠిక.

ఈశతకము వ్రాసిన పావులూరిమల్లన రాజరాజనరేంద్రుని కాలమునుండి పావులూరిగణితము వ్రాసిన మల్లనయే యని కొందఱు వ్రాసినవ్రాఁతలు ప్రమాదములని తోఁచుచున్నవి. గణితశాస్త్రములోని

"పావులూరిప్రభుఁ డను
గార్గ్యగోత్రోద్భవుఁడన్"
"శివ్వనపుత్త్రుఁడ మల్లనాఖ్యుఁడన్"

అనుపద్యభాగములవలన గణితశాస్త్రము వ్రాసిన మల్లనకవి శివన్నపుత్త్రుఁ డనియు గార్గ్యగోత్రుఁ డనియుఁ దెలియుచున్నది. భద్రాద్రిరామశతకమువ్రాసినకవియో ఇందలి 102, 103, 104 పద్యములవలన వాసిష్ఠగోత్రుఁ డనియు రామమంత్రికుమారుఁ డనియుఁ దెలియుటవలన నిరువు రొకటిగా భావించుట నామసామ్యమువలనఁ గలిగినభ్రాంతియేగాని వేఱు గాదు.

భద్రాద్రిరామశతకమునందలి కవితాధార యంత ప్రౌఢముగా లేదు. ఇందలిపద్యములన్నియు మకారప్రాసతో రచింపఁబడుట యొకవిశేషము. ఇటుల రచించుటకుఁ గారణము మకుటమంతయు నొకపాదము నాక్రమించుటయే యై యున్నది. ఇందలిపద్య

ములలో మనోహరములగు కల్పనములుగాని రమణీయములగు భావములుగాని లేవు. పురాణములకు సరిపోలు శ్రీరాముని విశేషముల సూచనమాత్రము ప్రతిపద్యమున నిముడ్పఁబడియున్నది. శ్రీరామనామ చింతనాపరుల కీశతకము రామస్మరణము గావించుపట్టున మిగులనుపయోగకరముగా నుండును.

ఈకవి పాపులూరినివాసినని చెప్పుకొనినాఁడు. పాపులూరులు పెక్కులుండుటవలనఁ గవినివాసమగు † పాపులూరు ఏదియో తెలిసికొనఁదగిన యాధారములు గానరావు. ఇందలి పద్యములయందు రామనామము పెక్కుమారులు నిముడ్పఁబడియుంట వలన నీశతకకర్త రామనామామృతపానప్రమత్తుఁడుగనుండి భక్తులకీశతకరూపమున రామనామామృతమును బ్రసాదించెనేమోయని తోఁచెడిని.

కవి యీశతకమును మిగుల బాల్యావస్థలో వ్రాసినటులఁ బదప్రయోగలాఘవమునుబట్టి ధారాలోపమునుబట్టి యూహింపవచ్చును. శతకము సులభము సుబోధమునై యున్నది.

నందిగామ. 1-1-25. } ఇట్లు భాషాసేవకులు,
శేషాద్రిరమణకవులు, శతావధానులు.

---

† వంగవోలు తాలూకా పాపులూరు కవినివాసమని కొందఱందురు.

శ్రీరస్తు.

పావులూరి మల్లనకవిప్రణీత

# శ్రీభద్రాద్రిరామశతకము.

---

క. శ్రీమద్రఘువంశార్ణవ
సోమా శ్రీరామనామ సువ్రతనామా
కోమలదేహాశ్యామా
శ్రీమద్భద్రాద్రిధామ శ్రీరఘురామా. 1

క. వామాంకమందు సీతా
భామయు సౌమిత్రి కుడిని భరతుఁడు గొల్వన్
సామీరితోడ నొప్పిన, శ్రీ... 2

క. స్వామీ నీదే భారము
పామరుఁడను బాలకుఁడను బతితుఁడ సీతా
రామా నీపదములె గతి, శ్రీ... 3

క. రామ ద్వయాక్షరమంత్రము
నామనమున నిల్వనిమ్ము నారాయణ రామా
శ్రీమంతుఁడ స్మితవక్త్రుఁడ, శ్రీ... 4

క. ఏమయ రామబ్రహ్మా
నీమహిమాస్థలను నెన్న నీశునితరమా
తామరసగర్భునకునా, శ్రీ.... 5

క. రామా నీవయు రాదుగ
నామీఁదను నాదిదేవ నారదవినుతా
మోక్షమైనఁ జూపవైతివి, శ్రీ... 6

క. రామా దైత్యశిఖామణి
సామజరాజ్యవరద సత్యసంధవ్రతుఁడా
యేమని పొగడుదు నిన్నున్, శ్రీ... 7

క. రామా నీస్మరణ మెప్పుడు
నేమమునన్ సర్వకాలమెప్పుడఁ దలఁచే
నామనవి చిత్తగింపుము, శ్రీ... 8

క. రామ యభిరామ రాఘవ
తామరసదళాయతాక్ష తాపసరక్షా
కామారిధనుర్ఖండన, శ్రీ... 9

క. రామా రఘుకులతిలకా
కామాదులఁ గడకుఁ బెట్టి కడతేర్చెడి శ్రీ
స్వామివని నిన్ను నమ్మితి, శ్రీ... 10

క. రామ యనువర్ణయుగ్మము
నేమముతోడను జపించునియతాత్ములకున్
గామితమోక్షము నిత్తువు, శ్రీ... 11

క. భీమప్రస్తుతనామా
హైమవతీజప్యనామ యచ్యుతరామా
కోమలమేఘశ్యామా, శ్రీ... 12

క. రామా రమణీయగుణ
స్తోమా సమరజితరామ సుందరరామా
భీమపరాక్రమ దివ్య, శ్రీ... 13

క. శ్రీమంతం బగుతారక
నామజపం బనిలసుతుండు నాగాంతకుండున్
వేమఱు సదురుగఁ జేతురు, శ్రీ... 14

క. రామ యనుమంత్రరాజము
నా మాధుర్యము మృదుత్వమాయద్భుతమున్
ఏమహనీయుల కబ్బునొ, శ్రీ... 15

క. రామా యనునీనామము
ప్రేమన్ బఠియించినట్టి ప్రీతాత్ములకున్
శ్రీమత్పదగతి యిత్తువు, శ్రీ... 16

క. రామా కల్యాణాంచిత
ధామా శ్రీరంగధామ దశరథరామా
భూమిసుతాధిప రామా, శ్రీ... 17

క. రామ యహల్యాశాపవి
రామా వైకుంఠధామ రవిపుత్రబల
స్తోమ రణరంగభీమా, శ్రీ... 18

క. శ్రీమజ్జితవిద్యుద్ఘన
ధామా దుర్జనవిరామ తాపసరామా
హేమహరిణమును ద్రుంచిన, శ్రీ... 19

క. రామా కల్యాణప్రద
నామా కోదండరామ నవ్యభుజంగో
ద్దామ దశకంఠలుంఠన, శ్రీ... 20

క. రామా రక్షక మ్రొక్కెద
రామా నన్నేలుకొనుము రాజకుమారా
శ్రీమహనీయ దయానిధి, శ్రీ... 21

క. రామా సీతగు నామము
సామప్రియ శివునిపత్ని సావిన్ జపముల్
గామితమతి నొనరించును, శ్రీ... 22

క. రామా యెల్లప్పుడు మీ
రామతో నా వెంట నుంటి రమ్మా విలస
త్ప్రేమను మోక్షం బిమ్మా, శ్రీ... 23

క. రామయ్య రామ సీతా
రామా పట్టాభిరామ రఘువరరామా
శ్రీమృత్యుంజయపూజిత, శ్రీ... 24

క. శ్రీమహిత రామభద్రా
కామితకరుణాసముద్ర కార్ముకహస్తా
హేమశరాసన వందిత, శ్రీ... 25

క. రామ శ్రీమదయోధ్యా
రామా రాజీవనాభ రవికులసోమా
హేమమణికాంచిధామా, శ్రీ... 26

క. రామా రాజాధిరాజ
శ్రీమణినూపురపదాబ్జ శ్రీరవితేజా
వామన వరవంశయశా, శ్రీ... 27

క. రామ జగదేకవీరా
శ్రీమదయోధ్యాధిపాలక శివజపితగుణా
సామోద సార్వభౌమా, శ్రీ... 28

క. రామా రాతిరి నేఁడువ
జామున నినుఁ బ్రస్తుతింతు జన్మఫలముకై
రామా రాక్షసనిగ్రహా, శ్రీ... 29

క. రామా నను విడనాడకు
రామా నను గన్నతండ్రి రఘుకులముఖ్యా
రామా నను రక్షింపుము, శ్రీ... 30

క. రామా రవిసుతపాలక
రామా భక్తాంతరంగ రమ్యశుభాంగా
చామరఛత్రాలంకృత, శ్రీ... 31

క. రామా రాజకులాగ్రణి
రామా నాచక్కనయ్య రఘునాథయ్యా
రామా నాప్రియదైవము, శ్రీ... 32

క. రామా భరతాగ్రజ నీ
నామము నాజిహ్వయందు నటియించుత శ్రీ
రామ రాజ్యాభిరామా, శ్రీ... 33

క. రామా సకలాగమనుత
ధీమణి శ్రీరామదేవ దివిజస్తుత్యా
నామొఱ మది నాలింపుము, శ్రీ... 34

క. రామా రాజానన రఘు
రామా నాతోడు నీవ నారా రామా
శ్రీమహితసింధుబంధన, శ్రీ... 35

క. రామా దశరథనందన
రామా రాజీవనేత్ర రఘువర రామా
శ్రీమించునీచరిత్రలు, శ్రీ... 36

క. రామా పరమదయాకర
రామా రాకేందుముఖవిలాసా భాస
చ్ఛ్రీముకరాబ్జశ్రీపద, శ్రీ... 37

క. రామా సీతావల్లభ
రామా దాశరథి వాసరాధిపభాసా
శ్రీముఖచంద్రచకోరా, శ్రీ... 38

క. రామా మిాంతిరువడిషులు
చామంతిపుష్పములను చంపకముల చేఁ
గామించి పూజఁ జేసెద, శ్రీ... 39

క. రామా దాసజనార్చిత
రామా రంజితపదాబ్జగతి నాకిమ్మా
శ్రీమహిళామానసహార, శ్రీ... 40

క. రామా పవనజవాహన
రామా లోకాభిరామ రాజవరేణ్యా
శ్రీమాధవ శ్రీరామా, శ్రీ... 41

క. రామ రాజేంద్ర రాఘవ
రామా నాగారితురగ రాక్షసభంగా
శ్రీమత్ఫణీంద్రశయనా, శ్రీ... 42

క. రామా త్రిభువనరక్షక
రామా దీనజనబంధు రఘుకులసింధూ
స్వామి నమోనారసమూర్తీ, శ్రీ... 43

క. రామా నాయిలు వేలుప
రామా హరి రామ ఘోరరావణహరణా
రామ సాకేతరామా, శ్రీ... 44

క. రామా శ్రీజగతీధవ
యేమిర శ్రీరామచంద్ర యిల నీవాడన్
నీమీందితలంపు నిమ్మా, శ్రీ... 45

క. రామా కరుణాంభోనిధి
రామాత్మారామ లోకరక్షణ రామా
రామ కౌసల్యనందన, శ్రీ... 46

ప్రోచినాఁడో యతఁ డేల గుండిన నస్త్రీనాఁడా,
మనుజుం డన్యుని జేరి వేఁడినను నేమౌను రా
రామప్రభో. 41

మ. నృపులం గొల్చుట వేగమౌ నపుడు నవీంధ్రుదా
సముల్ నీచసే, న వరా నను గ్లానిశ్వేనము
మహావార్తిస్వర నేఁగుటల్, కపటత్వంబున వే
షధారియగుటల్ సంసార నిత్యముల్, స్త్రైణ
తత్వంబున సేయుసీతి యుత భక్తింగోరి రామ
ప్రభో. 42

శా. ఏదేశంబున కేఁగిన న్నృపుల దా సన్నిధి
సేవించిన, శ్రీ దిగ్గిన గలంబు పూర్వస్థ మా
లిందప్ప దవ్వేళకు, పామయాసము దూర
యానము మహీపాలాతి సేవా ష్టి, నాదోషం
బు లపారసౌఖ్య మటం గాన దదు రామ
ప్రభో. 43

మ. తనపూర్వార్జితమైన పాపములచేఁగం దుఃఖసం
తాపమౌ, ఘనపుణ్యంబులచేత భోగసుభాగ్య
శ్రీమహాసౌఖ్యముల్, గను సంతత నవ్వారు
సుఖముదుఃఖంబైన సేయంగలే, గనయుంబు నృరు
నాశ్రయించుట వృథాయాసంబు రామప్రభో.

శా. సప్తద్వీపమహాధికారమున నాశాస్త్రపూర్తై రే నృ

ఫులఁ, సత్త్వాద్యఖిలగుణస్వభావనిశ్చిత్వంబు దా
నంత్నలో, ముక్తిం బొందుట మానెనే యింతయు
నాత్మస్వరూపంగా నెఱుగరే, ముక్తిం బొందంగరా
దు భోగసుఖాప్తిం గోరి రామప్రభో. 45

మ. నిరుపం బొందంగ నేర్చునే ఋషిమూలం గాపింపఁ
గా నేర్చునే, ధనముల్ గూర్పంగ నేర్చునే దురి
తము లార్జింపఁగా నేర్చునే, పురుషార్థంబు లో
సంగ నేర్చునే ధర్మా భోగాత్తి దాటించునే, ధ
రణీపాలురఁ గొల్చినేల మది సంతోషింప రా
మప్రభో. 46

మ. తనవారందును దానటంచుఁ దనసత్త్వంబుచేఁ
దానెఱుఁగం, దును దుర్జనస్థానమ్మందు వి
హరించున్ మహావిభ్రమగుచ్ఛ, తనవారెవ్వరో దా
నెవండో తనసత్వం బద్దియో తెల్సిన, న్వానిలోఁ
గానఁడు మూలకారణము దైవం బన్న రామ
ప్రభో. 47

మ. ధనమెంతైన న్వహించి చోరులను సంతానంబులం
బెంచుఁ దాం, దును గాత్రంబు చితాగ్నియందుఁ
దగ్ధమై దుష్కీర్తియుం గీర్తియు, యనిశం నిల్చు
మహీతలంబునను ధర్మాధర్మముల్ వెంటనే, చను
వెంచుం జనుఁ డెంతఁ జేసిన విశేషం బెంత రామ
ప్రభో. 48

మ. తనపూ[illegible]పుణ్యపాపఫలముల్ [illegible]నొందు
[illegible]నష్టకుఁడ, [illegible]
న్నంబ[illegible]దేవ[illegible], [illegible]
తుగతి[illegible], [illegible]
నీవతోఁ [illegible] రామప్రభో. ౪౯

శా. [illegible]జన్మము[illegible] [illegible]జన్మముల్
పొందునో, [illegible]
[illegible] బాంధవ[illegible], [illegible] దీనికి
నింతవింతన[illegible] [illegible], [illegible]
యంబు [illegible] [illegible] త్రిలోక[illegible]
రామప్రభో. ౫౦

శా. దాయాదుల్ ధనచోరులా[illegible] బాధల్ [illegible]
రిఖడ్గముల్, మాయా[illegible]
లోన్మాదక్రియావారిగ, [illegible] సంకే
లల్ నుతులు [illegible], [illegible]
యాసంబుల [illegible] నిన్ను [illegible]
డు రామప్రభో. ౫౧

శా. ఎన్నో జన్మము లెత్తి[illegible] ముసు
న్బొంది[illegible], [illegible] దుఃఖముల్ [illegible]
తా నిన్నాశ్రయించి జీవలో, [illegible]
హకులవిద్యాయుక్తుఁడై [illegible], [illegible]
హింపకున్న నరజన్మం బేల రామప్రభో. ౫౨

శా. నిన్నుం గొల్చిన భాగ్యసంపదలు [illegible]
నీ సన, స్వర్గాపవర్గంబులు గల్గవి గలుగని [illegible]
బు సంకల్పనము, సన్మోక్షంబు లభించును జగన్మాత
ప్రాయంబు సిద్ధించునీ, [illegible] యు [illegible]
సన్మార్గము [illegible] రామప్రభో. 68

మ. నవతిలో నా [illegible] వినుమా మాయ
[illegible] విద్యజ్ఞనుల్, పతిత్రాణము నీవు బ్రోతు
వనుచున్ [illegible], శ్రుతివాక్యం
బు [illegible] ధర్మ [illegible] నిజంబైనచో, గతి
[illegible] నీపాదములో [illegible] రామప్రభో.

మ. కనకము [illegible] ఫలంబు [illegible]
బూజించు [illegible], చరణద్వంద్వ [illegible] లంబు [illegible]
సంబు [illegible], పురుషార్థంబు [illegible] జెందు వా
క్స [illegible] నీపుణ్యాభిధానస్తుతిన్, వరలున్ పీనులు
నీక [illegible] లైనిన [illegible] రామప్రభో. 66

శా. పాషాణంబు భవత్పదాంబురుహసంపర్కంబు చే
శుద్ధమై, యోషారత్నము నీవ నీవిమల నామో
ద్ధేశయుక్తిన్ మానీ, దోషంబుల్ విడనాడి నాకు
భవుం డెంతో సూనృతము మించఁడే, భాషావల్ల
భుఁ డైన నీమహిమ దెల్పన్ లేఁడు రామప్రభో.

శా. దానంబుల్ వ్రతహోమములు లక్షితుపులున్

ధర్మక్రియాతంత్రముల్, నానాతీర్థజలావగాహ
నములు స్నానాదికస్నేయముల్ గాఁ, బోనానె భవ
దీయనామము ధ్యానంబో గాథికల్ నాపదం, గాన
ద్గాఁ గనుపింప వార్షికపదయాతశ్యామ రామ
ప్రభో. 57

శా. తీరంబు ల్గుడసీసములే మాసపు లతికానాప్రతా
సారఖ, ర్జూరిగో స్తనసత్ర నాఁ నన సిరుసాద్వదు
మాధుర్యముల్, నారీ దారము సిదునామసుధ
నాస్వాదించు నాదిహ్వాకుల్, తమగంబై గనుపిం
చు నీలమణిమేఘశ్యామ రామప్రభో. 58

వ. గురుశుశ్రూష యొనర్చు పనములు పర్వుల్
నేర్చి దండాజినాం, బరముల్ గైకొని నైష్ఠికము
ల్గానుచుఁ బ్రేమం బ్రహ్మచర్యవ్రతం, బరుదారా
ధరియించి నిత్యమును హోమంబ్రాహగ్నిక్రియా,
పరిచర్యం జరియింపలేదు జననిముల్ బ్రాహ్మణంబు
రామప్రభో. 59

మ. నిజకాంతాబుతుకాలసంగతుఁడనై నిత్యంబు స
త్పంచయు, జ్ఞజపాద్యావసపసుమున్నదె సపిత్రాయ
జ్ఞస్వార్థకర్మక్రియా, ప్రజముల్ శ్రౌతవిధిం జరిం
పుచును గార్హస్థ్యంబు వేదక్రియా, భజనీయం
బుగ సేయలేదు జనియుల్ బ్రాహ్మణంబు రామ
ప్రభో. 60

మ. [illegible] [illegible] నిరుపమ [illegible] యుగ్మ [illegible] గొం
చు [illegible] [illegible], [illegible] దగ్ధసతీసమేత
ముగ [illegible] [illegible], నలు [illegible]
[illegible] [illegible], నలు
[illegible] లేదు [illegible] [illegible] జన్మంబు [illegible]
ప్రభో. 61

మ. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] యుసం
[illegible] [illegible] ధరియించు [illegible]
[illegible] [illegible], [illegible] [illegible] నీవలెల్
[illegible] [illegible] [illegible], [illegible] యుం
[illegible] లేదు బ్రహ్మ [illegible] [illegible] [illegible]
ప్రభో. 62

శా. [illegible] [illegible] జగమం[illegible] బ్రహ్మాదా
[illegible], [illegible] [illegible] సమ[illegible]
బు [illegible] శ్రీ, [illegible]సాది ప్రముఖ ప్రతీతగతి
[illegible] [illegible], [illegible]సంగంబు [illegible]
[illegible] [illegible] [illegible] ప్రభో. 63

శా. [illegible] సంకటి [illegible]చించి
న, [illegible] [illegible] బూరించి
కుంభించి న, [illegible]ధారంబులు మూసి [illegible]

హాస్రా[illegible] బా[illegible] [illegible], [illegible] నుండ
లేదు [illegible] బట్టు [illegible]. 64

మ. ధరణిక [illegible] సి[illegible] [illegible]
ల్లక [illegible], [illegible] [illegible]
ధా[illegible], [illegible]
నిజభా[illegible] బంధు[illegible] [illegible], [illegible] నిల్పర
నిన్ను జూ[illegible]ను [illegible] [illegible].

మ. అణుమా[illegible]బ[illegible] [illegible] వ్యా[illegible]
[illegible] బ[illegible] [illegible] ద
ర[illegible] [illegible] ద[illegible], [illegible]
నిర్గుణి[illegible] [illegible] [illegible] [illegible]
ముక, [illegible] [illegible]
బు రామప్రభో. 66

మ. యమునాసంగము జూ[illegible] [illegible] సం
గముం జూచుచో, గ[illegible]సంగము గ[illegible]
టికి [illegible] [illegible], న[illegible]ంధ
త్వము గోరనేటికి సహస్రా[illegible] [illegible],
దమి[illegible] [illegible]ండిన సన్మునీంద్రుల [illegible] బట్టి
రామప్రభో. 67

మ. మతభేదంబులు సేయనే[illegible] యతికి [illegible]ప్రపం
చంబు న, [illegible]యుం గడు సేయనేల వ్రతము

[illegible] , [illegible] గోనగ నేల
నను [illegible] ల్లవగా, యుగ్మము యుం
నగ [illegible] రామ ప్రభో.

మ. వసుధా[illegible] స్వాధీనస్థు
యుండు[illegible]
[illegible] వసుధా[illegible]గనము చెం
త [illegible] ప్రధానం చే[illegible]ంగనా, వసతి
[illegible]లుగల్గు నేల [illegible] రామప్రభో. 69

మ. [illegible] శేషంబున్న
[illegible] బంధు[illegible] [illegible]మున్న [illegible]
[illegible] [illegible], [illegible]మున్న [illegible]
భో[illegible] [illegible] చేల సం[illegible]
న[illegible] ధన[illegible] [illegible] రామప్రభో.

మ. [illegible]ంబులు [illegible] "భిక్షాం దేహి
మి" యన్న [illegible], [illegible]ంగన లన్న మిన్నగ
[illegible]ంబులం [illegible], సరసా[illegible]ము గ
[illegible] సుత [illegible]యుం బొప్పదే, సరము
[illegible] నీవు నేల నృప[illegible]వృత్తి రాము
ప్రభో. 71

శా. [illegible] జగన్నటన [illegible]ముగా
[illegible], [illegible]మ్యము ద్వేషవర్గము వ

ధీనిర్మోహముగా శాంతమున, త్యంతాహ్లాదము
సంతతాగమశిఖాంతాలోకనభ్రాంతరం, బింతే
నిత్యము నీపదాంబుజముహాయింతే వృత్తి రామ
ప్రభో. 72

శా. ఆచార్యుండయి నిగమచ్చు నయగారై శిష్యులం
గూర్చి మి, వ్యాఖ్యానంబులు చెప్పవచ్చు నుతి
సేయింపంగ వేదాంతముల్, వాచాలుండయి తె
ల్పవచ్చు నిగమవ్యాఖ్యార్థసంవేద్య సీ, ప్రాచు
ర్యాదిమతత్త్వ వక్షాలను లభ్యంబగున రామ
ప్రభో. 73

మ. జననవ్యాఘ్రనివారణంబు భవసంసారాబ్ధికిం దార
కం, బనఘశ్రీపదనీపదంబు నిగమవ్యాఖ్యానపారం
బు స, న్మునిదిష్టంబగు రామతారకము నీనుల్ చేరి
నర్తింపకన్, జనులేలా యమకింకరార్భటికి సం
తాపింప రామప్రభో. 74

మ. కరులశ్వంబులు కాంత లందలములుం గంధ
ప్రసూనంబు లం, బరముల్ రత్నవిభూషణం
బులు గృహప్రాకారమానంబులున్, స్థిరధాన్యా
సనవస్తుజాలములు మాణిక్యాంబరజాలునా,
నరులవ్యా నినుగొల్వ రీభ్రమలలోనం జిక్కి
రామప్రభో. 75

శా. రాజన్యత్రిపదంబు ధర్మతనయుఁ డాముం డా హరి
శ్చంద్రుఁడున్, భోజుం జేరె యశోదయానయక
శాపుణ్యత్కమాయు క్తమై, తేజోహీనులు నేఁటి
రాజులు యశోధీరాజు లీరాజులన్, ధీనాశ్యంబున
గొల్వఁ గష్టఫల మింతే సుమ్ము రామప్రభో.

మ. కళ లశ్వత్థదళంబు లర్థములు మేఘచ్ఛాయలున్
బ్రాణవ్రతులు విద్యుల్లత లెండమావు లిల
ఖద్యోతంబులున్ బుద్బుదంబులు దంతావళ
కర్ణ రీతులు నభగపుష్పంబు లుల్కారుచుల్, చల
సంపత్తుల నుబ్బువాఁడు నిను గొల్వన్ లేఁడు
రామప్రభో. 77

శా. ఆధివ్యాధులకౌషధంబు గ్రహపీడారణ్యదావం
బు చి, ద్బోధానందఘనప్రదీపికలికాపూర్ణికృత
స్నేహమో, హాంధారంధరమారుతంబు భవదీ
యోదగ్రనామంబు జీ, వ్వాధీనంబయి నిల్వ సం
శయ మిఁకేలా మాకు రామప్రభో. 78

మ. తరుణీబాహులతోగ్రపాశ వలయాంతర్వర్తినై
మోహాదు, స్తరవారాశి తరింపలేక తిరుగన్ దా
క్షిణ్యశీలుండవై, కరుణాలోకనరాశిగోచరలస
త్కళ్యాణసంధాయి నీ, చరణద్వీపము చేరితిన్
సుఖనివాసంబయ్యె రామప్రభో. 79

శా. కాంతానాభిసుచోరువక్త్రములు వేడ్కన్ జూచితిన్ రోసితిన్, కంతుప్రాజ్యవిలాస కేళి మదిచే కన్ గాంచితిన్ ప్రేమమై, సంతాపం బొకయింత లేక కులటాసంయోగినై యోగినై, రంతుల్ మానితి నిన్ను జేరితి కృపన్ రక్షింపు రామప్రభో.

శా. రాజద్వారము నాశ్రయించి భటదుర్వారైక హుంకారతిన్, తేజోభంగము జెంది కుంది మదవృత్తిన్ మన్మథద్వారసే, వాజాడ్యంబున లోకనిందఁ బరితాపం బందితిన్ జెందితిన్, జేజే శ్రీనృపసేవ చాలునిఁక లక్ష్మీధామ రామప్రభో.

శా. సంసారం బనుసాగరంబు దరిగాంచన్ శక్యమా యేరికిన్, హింసాకృత్యములందుఁ జెప్పవరమా యేనాఁటికిం గామముల్, సంసర్గంబున పొందుఁ గాని యొకలేశంబైన శాంతింప నీ, సంసారాంబుధిదాఁట నావ వినుమీ సంగాసిమ రామప్రభో.

శా. నామాటల్ భవదీయసన్నుతులుగా నా చేయు సంచారముల్, నీమాంగల్యతనుప్రదక్షిణముగా నిద్రాసమాధిస్థితిం, గామావల్లభ! భోజనాదివిషయాభ్యాసంబు నీపూజగా, నేమేఁ జేసిన నీస పర్య విధిగా నీక్షింపు రామప్రభో. 83

మ. ఉపవాసంబులు చేసినన్ దివసమధ్యోర్వీస్థలీవా

స్థులై, జపముల్జేసిన యాగవైదికమహాచారం
బులం జేసినన్, దపముల్జేసినం బూజంజేసిన మహా
దానంబులం జేసినన్, విపరీతంబగు నీకొసంగని
క్రియావిఖ్యాతి రామప్రభో. 84

శా. నీకే నెంగిలిపెట్టంజాలను దయన్ నీరొమ్ముపైం
దన్నంగా, నా కాలాడదు వ్యాఖ్యయంబు గను
నీనామంబుఁ జింతింపఁగా, నేకాగ్రస్థిరబుద్ధి
నిల్వ నకటా యేలాగు నీరూపమున్, నాకున్
గానఁగవచ్చు భక్తి యిసుమంతన్ లేక రామ
ప్రభో. 85

శా. శ్రౌతస్మార్తవిధానయజ్ఞముఖదీక్షావృత్తులేజాడవో,
జ్ఞాతృజ్ఞేయము లెట్టివో విమలమంత్రాచారపూ
జాతపగి, ప్రాతస్స్నానవిధాన మేవిధమొ జీవ
బ్రహ్మా లేచందమో, యీతాత్పర్యము లేనె
యుంగనిఁక నీవే దిక్కు రామప్రభో. 86

శా. అన్నల్దమ్ములు నాలుబిడ్డలు ధనంబార్జింపుచున్నం
తకున్, దన్ను న్మన్ననఁ జేతు రెంతయును వృద్ధ
త్వంబునన్ ఖిన్నుండై, యున్న న్గన్నులఁ జూడ
రీవిఫలసంయోగంబులే సౌఖ్యముల్, దున్నల్
మానరుగాక మానవులు పొందుల్ కీడు రామ
ప్రభో. 87

మ. పరకాంతారతిఁ గోరుచు న్ననృతసంభాషణముల్ ప్రాపిం
పఁగాఁ జూచు నా, కృతి భాగ్యోన్నతికి న్విషా
దపడి లెక్కల్ పెట్టు మెద్దోషముల్, మఱియు
న్నా నొనరించు దోషముల నన్యత్వంబు నాచిత్త
మె, న్వారి గన్నుగొనదు దీనిగన్వ మకటా వారింపు
రామప్రభో. 88

శా. వీడీపొందు దుష్టసంగతి విధూతిస్తంభ లీలారతుల్
కూడీపోవదు భక్తసాధుజనసద్గోష్ఠిం భవత్కీ
ర్తనల్, పాడీపాడదు నాదుచిత్త మనిశాన్న
త్యంబు సత్యంబు గా, సాధీయూడదు దీని
యుబ్బడపమాన్య గాగ రామప్రభో. 89

మ. కొడుకు కేతప్పులు చేసినన్ బరులతోఁ గొట్టాటపైఁ
దెచ్చినన్, చెడుజాడ న్విహరించిన న్జనకుం
డాక్షేపింప కాపుత్రునిన్, కడుసంభాళించి యభీ
ష్టభోగముల పెట్టుల్ గొంటు దత్తుఁడుకై,
వడి భక్తావళి నీవుప్రోతు వటు లైనసాధ్వి రామ
ప్రభో. 90

శా. పుత్రుల్ మోక్షదులన్న చో శుకముదుత్పుత్రా ప
గాపుత్రులే, పుత్రు లాంచిరి యూగడీశ మునునో
భోగాస్పదం బన్నచో, పత్రీశుండు కిరాతుఁ
డేముఖములం భావించి గావించిరో, సుత్రామా

ర్పిత నిన్నుఁగొల్చిన లభించుఁ ముక్తి రామ
ప్రభో. 91

మ. జననంబాదిగ నేనుజేసిన సుదుష్కర్మంబు లెన్న
య్య ప్రాక్తన జన్మార్జితకర్మసంఘము లసంఖ్యా
తంబు లీకర్మబంధన మెన్నాళ్లకు దీఱదెన్నఁడు
చిదానంబు సిద్ధించునీ, జననం బేవిధిఁ బోవు
బ్రోవఁగ నవే సద్వంద్య రామప్రభో. 92

మ. ధనమందుం బ్రియదారకాంతలపయిం దారాత్మ
జశ్రేణిపై, ఘనగ్రీవాదులమీఁద గేహము
పయిన్ గా పేయున్నట్లె పా, వనచారిత్ర
భవత్పదాబ్జములపై వాంఛాలతల్ గూర్పవే,
నిను సేవింపదు నామనం బకట! దీని న్బంచు
రామప్రభో. 93

మ. పరదోషంబుల నుద్ఘటించుతఱి జిహ్వాల్ రెండు లే
కంతేఁ బెం,పర నాత్మీయగుణంబులం బొగడు చో
వక్త్రంబులు న్వేయునా, పరకాంతావళిఁ జూచు
చో నయనముల్ భావింపఁగా రెండు వే, లరయం
గానగు మూఢచిత్తుల కహల్యావంద్య రామ
ప్రభో. 94

మ. ధరణీరేణువులు న్తుషారగణము ల్తారాగణశ్రే
ణులున్, తరగల్ చిమ్మినబిందువు ల్తటుచు

వానఁ వారిధారావళుల్, సరవిఁ సంఖ్య
యొనర్పవచ్చు ననును నా జన్మంబు లెన్నయ్యె
నో, పరికింపం నరమా విధాతకయిన న్భావింప
రామప్రభో. 95

మ. కలపంబంతటఁ బూసినఁ సహజదౌర్గంధ్యంబు
తామానునా, చెవిని నుత్పాతపవనంబు దెచ్చినను
దుశ్చేష్టల్ విడఁ జూచునా, మలభూయిష్ఠము
మేను దీని సుఖము ల్మానుమయాల్పస్థితుల్,
పలుగుఁ బాషలు దీనియున్న గతి జెప్పఁ రోఁత
రామప్రభో. 96

మ. భరితగ్రాహజలాశయంబు తృణముఁ పైఁగప్పు
కూపంబు త,స్కరసంక్రాంతవనంబు లీనభుజగాగా
రంబు సింహస్థకం, దగ మంభోధివిహారిజీర్ణతరి
యంతర్గకీటభూజంబు దుర్భరసంసారము దీని
సౌఖ్యములు గోరఁ గాదు రామప్రభో.

మ. అవలోకించితి వేదశాస్త్రములు మంత్రామ్నా
యము ల్జూచితిఁ, వివరింపంబడె సాంఖ్యయో
గములు నన్వేషించితిఁ దంత్రముల్, లవమా
త్రంబును జ్ఞాన మబ్బ దిఁక నేలా యన్యథా చిం
తనల్, దివిజాధీశ్వరవంద్య నీస్మరణమే దిక్కయ్యె
రామప్రభో. 98

మ. తనభావంబునఁ దన్నుఁ జూచుచు సమస్తప్రాణి
సంతానమం, దునఁ దన్నుం గనుఁగొంచు భూత
ములయందుం బ్రీతిఁ బెట్టించి ప్రాక్తనకర్మంబుల
కోర్చి భావిఫలముల్ దానంటకున్నట్టి ధన్యున
కంసస్థితి ముక్తికాంతయగు ధీరోదాత్త రామ
ప్రభో. 99

మ. వరుసం జేసినపాపము ల్దలఁపఁ ద్రోవన్ రాని
దుఃఖంబులో, మరణాయాసము దల్చుకొన్న
భరియింపన్ రాని సంతాపమో, నరకావాసదు
రంతఖేదములు విన్నన్ భీతిఁ బెట్టిల్లు నీ, పరితా
పంబు హరించు బంధువుఁడ వీవా కావె రామ
ప్రభో. 100

మ. దయ భూతంబులయందుఁ జిత్తము భవత్పాదా
బ్జయుగ్మంబుపై, భయ మంహశ్చరితంబులన్
వ్యసనముల్ బ్రహ్మైక్యవిజ్ఞానమం, దయశోవృత్తి
ననూయ సజ్జనసమూహాత్యంతసాంగత్యమున్,
దయచేయంగదవయ్య వార్షికపయోదశ్యామ
రామప్రభో. 101

మ. పదము ల్పూజయొనర్తునో కరములన్ భావించి
పూజింతునో, హృదయం బర్చయొనర్తునో
భుజయుగం బేవేళపూజింతునో, వదనాలంకృతిఁ

జేతునో శిరము శ్రీపాపీఠిఁ బూజింతునో, సద
యాంతరంగకరణా సమర్పనవిశేషం బెంతు రామ
ప్రభో. 102

మ. తులసీకోమలదామ సుంచసలయుక్ దోరంత
ముక్ జూపుమా, విలసద్రత్నకిరీటముం జెద శి
రోవీధిక్ బయంజూపుమా, జలజాతంబులఁ బూ
జఁజేసెదఁ బదాబ్జాతంబులం జూపుమా, కలమా
న్నం బమృతోపమాన మిదిగో నైవేద్యము రామ
ప్రభో. 103

శా. మందారంబులొ కుందమాలికలొ శామంతీల
తాంతంబులో, యిందు స్వచ్ఛనళారవిందకరవీ
రేందీవరశ్రేణులో, గంధోపందిత పారిజాతతులసీ
చాంపేయదామంబులో, యిఁ దేది ప్రియ
మిందిరారమణ నీ కేనిత్తు రామప్రభో. 104

మ. కలధౌతాంబర ముత్తరీయము లసద్గంధానులే
పంబు లో, మలమందారలతాంతమాలికలు
శ్రీమద్రత్నకేయూరనమం, ఘలమంజీరకిరీటహా
రములు నానాసౌధశయ్యాసనో, జ్జ్వలభోగ్యం
బు లొసంగెదక్ గొనుము శశ్వత్ప్రీతి రామ
ప్రభో. 105

మ. చరణన్యాసవిలాససౌభాగ్యమగులాంఛనాంగముం

జందనా, గురుకర్పూరమ్మృగీమదాంజన లసద్గో
రోచనాకుంకుమా, దిరసామోదవిలేపనాభర
ణముల్ ధీచాతురిఁ సీతప, స్నై రుచింపం
గయి సేతు చేతులలరఁ నీవెన్న రామప్రభో.

మ. తరుణార్కాంశునిభోత్తరీయపట మంతర్వస్త్రకౌ
శేయభా, సురకూర్పాసవిచిత్ర సత్కనకవాసో
వాసనావాసనం, బరణంబుల్ పరిధేయభూష
ణము దేవా దేవి కర్పించెదఁ, సరసాలోకను
ధారసోల్లహారి నాచారింపు రామప్రభో. 107

శా. మందారాంబుజపారిజాతసుమశామంతీజపామం
జరీ, కుందేందీవరకేతకీవకులసద్గుచ్ఛప్రసూనావ
ళుల్, పొందొప్పఁ గచధార్యభూషణములఁ
భూజాని గై సేసెదఁ, నందారుప్రియ ప్రేమఁ
గైకొనుము సేవావృత్తి రామప్రభో. 108

మ. మణిమంజీర సువర్ణకింకిణిరణన్మాణిక్యవన్మేఖలా,
గుణ రత్నాంచితకర్ణపూర మణిమత్కోటీరకే
యూర కం,కణహారాదిశరీరధార సదలంకారం
బులఁ భక్తపో, షణ సంపీతమొనర్చెదఁ
గనుము శశ్వత్ప్రీతి రామప్రభో. 109

శా. దీనం దప్పులు గల్గినఁ బుధజనుల్ ధిక్కారము
ల్మాని బో, ధానందస్థితి నీకృతిఁ గరుణచే నంగీ

కృతిం జేసినన్, దానన్ సత్కృతిఁ గాంచి సర్వ
జనమాన్యంబగు దుర్యోగమున్, జానంవన్
నుతిగాంచి మించదె భువిన్ సర్వజ్ఞ రామప్రభో.

శా. శ్రీరామప్రభునామనిర్మితము భూరిజ్ఞానశాం
తిదమా, వైరాగ్యప్రద మాత్మబోధకము
దుర్వ్యాపారవిచ్ఛేదవా, శ్సారోదారము నీకృ
తిం జదువ నాకర్ణించినన్ వ్రాసినన్, శ్రీరామ
ప్రభుం డిచ్చు నవ్యయపద శ్రీభోగసౌభాగ్య
ముల్. 111

శ్రీ రా మ ప్ర భు శ త క ము

సం పూ ర్ణ ము.

# పీ ఠి క.

ఈశతకము వ్రాసిన పావులూరిమల్లన రాజరాజనరేంద్రుని కాలమునుండి పావులూరిగణితము వ్రాసిన మల్లనయే యని తొల్లి వ్రాసినవ్రాతలు ప్రమాదములని తోఁచుచున్నది. గణితశాస్త్రములోని

"పావులూరివిభుఁ డను
గార్గ్యగోత్రోద్భవుఁడన్"
"శివ్వనపుత్రుఁడ మల్లనాఖ్యుఁడన్"

అనుపద్యభాగములవలన గణితశాస్త్రము వ్రాసిన మల్లనకవి శివన్నపుత్రుఁ డనియు గార్గ్యగోత్రుఁ డనియుఁ దెలియుచున్నది. భద్రాద్రిరామశతకము వ్రాసినకవియో ఇందలి 102, 103, 104 పద్యములవలన వాసిష్ఠగోత్రుఁ డనియు రామమంత్రికుమారుఁ డనియుఁ దెలియుటవలన నిరువు రొకటిగా భావించుట నామసామ్యమువలనఁ గలిగినభ్రాంతియేగాని వేఱు గాదు.

భద్రాద్రిరామశతకమునందలి కవితాధార యంత ప్రౌఢముగా లేదు. ఇందలిపద్యములన్నియు మకార ప్రాసతో రచింపఁబడుట యొకవిశేషము. ఇటుల రచించుటకుఁ గారణము మకుటమంతయు నొకపాదము నాక్రమించుటయే యై యున్నది. ఇందలిపద్య

షులలో మనోహరములగు కల్పనములుగాని రమణీయములగు భావములుగాని లేవు. ప్రాణములకు పరిపాలు శ్రీరామునిని సేవకుల మూరుపుమాత్రము ప్రతిపద్యమున నిముడ్పఁబడియున్నది. శ్రీరామనామ చింతనాపరుల కీశతకము రామస్మరణము గావించుపట్టున మిగులనుపయోగకరముగా నుండును.

ఈకవి పాల్పులూరనివాసినని చెప్పికొనినాఁడు. పాల్పులూరులు పక్కలుంటనలనఁ గవినివాసమగు † పాల్పులూ రేదియో తెలిసికొనఁదగిన యాథార్థములు లేవు. ప్రతిపద్యములయందు రామనామము పెక్కుమార్లు నిముడ్పఁబడియుంట వలన నీశతకకర్త రామనామస్మృతిపాన ప్రమత్తుఁడుగనుండి భక్తుల కీశతకరూపమున రామనామామృతమును బ్రసాదించెనేమో యని తోఁచెడిని.

కవి యీశతకమును మిగుల బాల్యావస్థలో వ్రాసినటులఁ బదప్రయోగలాఘవమునుబట్టి ధారాలోపమునుబట్టి యూహింపవచ్చును. శతకము సులభము సుబోధమునై యున్నది.

నందిగామ.
1-1-25.

ఇట్లు భాషాసేవకులు,
శేషాద్రిరమణకవులు, శతావధానులు.

---

† వంగవోలు తాలూకా పాల్పులూరు కవినివాసమని కొంద ఱందురు.

శ్రీ ర స్తు.

పావులూరి మల్లనకవి ప్రణీత

# శ్రీభద్రాద్రిరామశతకము.

---

శ్రీమద్రఘువంశార్ణవ
సోమా శ్రీరామనామ సువ్రతకామా
కోమలదేహాశ్యామా
శ్రీమద్భద్రాద్రిధామ శ్రీరఘురామా. 1

వామాంకమందు సీతా
భామయు సౌమిత్రి కుడిని భరతుండు గొల్వన్
సామీరితోడ నొప్పిన, శ్రీ... 2

స్వామీ నీదేఖారము
పామరుండను బాతకుండను బతితుండ సీతా
రామా నీపదములె గతి, శ్రీ... 3

రామ ద్వయాక్షరమంత్రము
నామనమున నిల్వనిమ్ము నారాయణ రామా
శ్రీమంతుండ స్మితవక్త్రుండ, శ్రీ... 4

క. సమయ గాఁబ్రహ్మాను
నీమహిమోన్నతులను నెన్న నీశునిశరమా
తామరసగర్భభరమా, శ్రీ.... 5

క. రామా నీదయ రాదుగ
నామీఁదను నాదిదేవ నారదవినుతా
మోమైనఁ జూపవైతివి, శ్రీ... 6

క రామా దైవశిఖామణి
సామజరాజావన సత్యసంధవ్రతుఁడా
యేమని పొగడుదు నిన్నున్, శ్రీ... 7

క. రామా నీస్మరణెప్పుడు
నేమఱకను సర్వకాల మెప్పుడుఁ దలఁచే
నామనవి చిత్తగింపుము, శ్రీ... 8

క. రామ యభిరామ రాఘవ
తామరసదళాయతాక్ష తాపసరక్షా
కామారిధనుఃఖండన, శ్రీ... 9

క. రామా రఘుకులతిలకా
కామాదులఁ గడకుఁ జిమ్మి కడతేర్చెడి శ్రీ
స్వామివని నిన్ను నమ్మితి, శ్రీ... 10

క. రామ యనువర్ణయుగ్మము
నేమముతోడను జపించునియతాత్ములకున్
గామితమోక్షము లిత్తువు, శ్రీ... 11

క. భీమప్రస్తుతనామా
హైమవతీజప్యనామ యచ్యుతరామా
కోమలమేఘశ్యామా, శ్రీ... 12

క. రామా రమణీయగుణ
స్తోమా సమరజితరామ సుందరరామా
భీమపరాక్రమ దివ్య, శ్రీ... 13

క. శ్రీమంతం బగుతారక
నామజపం బనిలసుతుఁడు నాగాంతకుఁడున్
వేమఱు నెదురుగఁ జేతురు, శ్రీ... 14

క. రామ యనుమంత్రరాజము
నా మాధుర్యము మృదుత్వమాయద్భుతమున్
ఏమహనీయుల కబ్బునొ, శ్రీ... 15

క. రామా యనునీనామము
ప్రేమన్ బఠియించినట్టి ప్రీతాత్ములకున్
శ్రీమత్పదగతి యిత్తువు, శ్రీ... 16

క. రామా కల్యాణాంచిత
ధామా శ్రీరంగధామ దశరథరామా
భూమిసుతాధిప రామా, శ్రీ... 17

క. రామ యహల్యాశాపవి
రామా వైకుంఠధామ రవిపుత్రబల
స్తోమ రణరంగభీమా, శ్రీ... 18

క. శ్రీమ జ్జితవిద్యుద్ఘన
శ్యామా దుర్జనవిరామ తాపసరామా
హేమహరిణమును ద్రుంచిన, శ్రీ... 19

క. రామా కల్యాణప్రద
నామా కోదండరామ నవ్యభుజంగో
ద్దామ దశకంఠలుంఠన, శ్రీ... 20

క. రామా రక్షక మ్రొక్కెద
రామా నన్నేలుకొనుము రాజకుమారా
శ్రీమహనీయ దయానిధి, శ్రీ... 21

క. రామా నీదగునామము
సామప్రియ శివునిపత్ని సావిత్రి జపముగ్
గామితమతి నొనరించెను, శ్రీ... 22

క. రామా యెల్లప్పుడు మీ
రామతో నావెంట నంటి రమ్మా విలస
త్ప్రేమను మోక్షం బిమ్మా, శ్రీ... 23

క. రామయ్య రామ సీతా
రామా పట్టాభిరామ రాఘవరామా
శ్రీమృత్యుంజయపూజిత, శ్రీ... 24

క. శ్రీమహిత రామభద్రా
కామితకరుణాసముద్ర కార్ముకహస్తా
హేమశరాసన వందిత, శ్రీ... 25

క. రామ శ్రీమదయోధ్యా
రామా రాజీవనాభ రవికులసోమా
హేమమణికాంచిదామా, శ్రీ... 26

క. రామా రాజాధిరాజ
శ్రీమణినూపురపదాబ్జ శ్రీరవితేజా
వామన వరకుశశయనా, శ్రీ... 27

క. రామ జగదేకవీరా
శ్రీమదయోధ్యావిహార శివజపితగుణా
సామోద సార్వభౌమా, శ్రీ... 28

క. రామా రాతిరి వేకువ
జాముస నినుఁ బ్రస్తుతింతు జన్మఫలముకై
రామా రాక్షసనిగ్రహా, శ్రీ... 29

క. రామా నను విడనాడకు
రామా నను గన్నతండ్రి రఘుకులముఖ్యా
రామా నను రక్షింపుము, శ్రీ... 30

క. రామా రవిసుతపాలక
రామా భక్తాంతరంగ రమ్యశుభాంగా
చామరఛత్రాలంకృత, శ్రీ... 31

క. రామా రాజకులాగ్రణి
రామా నాచక్కనయ్య రఘునాథయ్యా
రామా నాప్రియదైవమ, శ్రీ... 32

క. రామా భరతాగ్రజ నీ
నామము నాజిహ్వయందు నటియించుత శ్రీ
రామ రాజ్యాభిరామా, శ్రీ... 33

క. రామా సకలారామగనుత
ధీమణి శ్రీరామదేవ సువిజనస్తుత్యా
నామొఱ మది నాలింపుము, శ్రీ... 34

క. రామా రాజానన రఘు
రామా నాతోడనీడ రారా రఘురా
శ్రీమహితసింధుబంధన, శ్రీ... 35

క. రామా దశరథనందన
రామా రాజీవనేత్ర రఘుపతి రామా
శ్రీమించునీచరిత్రలు, శ్రీ... 36

క. రామా పరమదయాకర
రామా రాకేందుముఖవిలాసా భాస
చ్ఛ్రీమకరాబ్జశ్రీపద, శ్రీ... 37

క. రామా సీతావల్లభ
రామా దాశరథి వాసరాధిపభాసా
శ్రీముఖచంద్రచకోరా, శ్రీ... 38

క. రామా మిూతిరువడిఘులు
చామంతిపుష్పములను చంపకములచేఁ
గామించి పూజఁ జేసెద, శ్రీ... 39

క. రామా దాసజనార్చిత
రామా రంజితపదాబ్జగతి నాకిమ్మా
శ్రీమహిళామానసహార, శ్రీ... 40

క. రామా పవనజవాహన
రామా లోకాభిరామ రాజవరేణ్యా
శ్రీమాధవ శ్రీరామా, శ్రీ... 41

క. రామ రాజేంద్ర రాఘవ
రామా నాగారితురగ రాక్షసభంగా
శ్రీమత్ఫణీంద్రశయనా, శ్రీ... 42

క. రామా త్రిభువనరక్షక
రామా దీనజనబంధు రఘుకులసింధూ
స్వామి దయాపరమూర్తీ, శ్రీ... 43

క. రామా నాయిలు వేలుప
రామా హరి రామ ఘోరరావణహరణా
రామ సాకేతరామా, శ్రీ... 44

క. రామా శ్రీజగతీధవ
యేమిర శ్రీరామచంద్ర యిల నీవాఁడన్
నీమీఁదితలఁపు నిమ్మా, శ్రీ... 45

క. రామా కరుణాంభోనిధి
రామాత్మారామ లోకరక్షణ రామా
రామ కౌసల్యనందన, శ్రీ... 46

క. రామా రఘునందన శ్రీ
దామోదర తార్క్ష్యవాహ తాటకహరణా
రామ ఖరదూషణాంతక, శ్రీ... 47

క. రామా శాశ్వతబాంధవ
రామా నను గన్నతండ్రి రామనృపాలా
రామ నా పెన్నిధానమ, శ్రీ... 48

క. రామా నను మన్నింపఁగ
రామా సీకన్న బ్రోచుదాత లేడి
రామా రాజలలామా, శ్రీ... 49

క. రామా యిదిగో సమయము
రామా రక్షించు నన్ను రామ దయాళూ
రామార్తదీనపోషక, శ్రీ... 50

క. రామా సుందరమందిర
శ్యామాంగా హేమవస్త్రచక్రప్రసిద్ధా
కోమలగురుపదయుగళా, శ్రీ... 51

క. రామ గోవింద కృష్ణా
వామన పరవాసుదేవ వసుధారమణా
కామశతకోటిరూపా, శ్రీ... 52

క. భీమభయంకరబాణ
స్తోమా సాకేతవాస సూనృతవాక్య
ద్దామా నిను సేవించెద వినుమ, శ్రీ... 53

క. నీమహిమ లెన్ని పురుషులు
ఈమని వి త్తంబు లడుగ నియవేమి హరీ
నే ముఖ్యుఁ డౌట యెట్లను, శ్రీ... 54

క. రామా నాస్వాంతములో
నేమముగా నిరత మేను నిన్నర్చింతుఁ
హేమకుసుమముల చేతను, శ్రీ... 55

క. రామా వాలిని గూల్చిన
రామా సుగ్రీవరక్ష రాజేంద్రసుతా
ప్రేమను వందన మిదిగో, శ్రీ... 56

క. రామా కరుణాంభోనిధి
రామా శ్రీపుండరీక రాజితచరణా
రామాంజలి నేఁ జేసెద, శ్రీ... 57

క. రామా రావణుతమ్ముని
రామా లంకాధిపతిగ రమ్యతఁ జేయ
సామర్థ్యము నీకేతగు, శ్రీ... 58

క. భూమిజవర పురుషోత్తమ
నామది నెడ బాయకుండు నలినదళాక్షా
వేమఱు వినుతించెద నిను, శ్రీ... 59

క. రామా విశ్వామిత్రుని
కామితయజ్ఞంబు ఘనతఁ గాచిన దేవా
నీమహిమ లెన్న శక్యమె, శ్రీ... 60

క. కోమలవర్ణము గలిగిన
భూమిజఁ గైకొనినభూరిభుజబలసాంద్రా
శ్యామలకోమలకరపద, శ్రీ... 61

క. రామ శ్రీరంగనాయక
యీమహిలోపలను గోర్కు లింపున నిచ్చే
రాముఁడని కోరి వేఁడితి, శ్రీ.... 62

క. కోమలశ్యామలతులసీ
దామము ధరియించినట్టిదశరథసుత శ్రీ
రామ మదాత్మారామా, శ్రీ... 63

క. శ్రీమన్మంగళవిగ్రహా
నీమంగళవర్ణనీయనిచయము మదిలో
నేముండుగ సేవించెద, శ్రీ... 64

క. కామితఫలదుఁడ వంచును
నే మిమ్ముల నాశ్రయింప నిరుపమభక్తిన్
నామోచ్చారణఁ జేసెద, శ్రీ... 65

క. రామా నీదయచేతను
రామా నీపాదభక్తి రంజిలుచుండున్
రామా ననుఁ బోషించుము, శ్రీ... 66

క. స్వామీ నీవే ప్రభుఁడవు
స్వామీ నీనామజపము సర్వనుపర్వల్
వేమఱు సన్నుతిఁ జేతురు, శ్రీ... 67

క. రామా నాకలుషంబులు
నామోచ్చారణముచేత నాశము నొందున్
నామనమునఁ జింతించెద, శ్రీ... 68

క. రామా త్రిభువనపూజిత
రామా నీపాదపద్మరజమును మదిలో
రామా యెపుడు స్మరించెద, శ్రీ... 69

క. రామ విమలాత్మ సీతా
భామానవమదన కదనభంజితదైత్య
స్తోమ ఘనశ్యామా యో, శ్రీ... 70

క. రామా నినుఁ గొనియాడెద
నీమృదుపదములును మోము నీమస్తకమున్
దామరలఁ గేరు కరములు, శ్రీ... 71

క. రామ కపురంపుహారతి
నామనస్సువ పళ్లెరమున నంచితభక్తిన్
నే మీకిచ్చెదఁ గైకొను, శ్రీ... 72

క. రామేంద్ర నీలనీరద
శ్యామా గుణరుచిరరామ చంపకనాసా
ఆమోదకర విహారా, శ్రీ... 73

క. రాముఁడు తండ్రియు సీతా
రామయు తల్లియని మదిని బ్రస్తుతిఁ జేతున్
నామనవి వినుము రామా, శ్రీ... 74

క. శ్రీమత్పరమేశ్వరకరు
ణామధురస యుగలోకనాయక కృష్ణా
ప్రేమను నిను నమ్మితిరా, శ్రీ... 75

క. శ్రీమత్పరమదయానిధి
శ్రీమత్పంకేరుహాక్ష శ్రీయుతవక్షా
శ్రీమానినీమనోహర, శ్రీ... 76

క. శ్రీమధురాపురి వెలసిన
శ్రీమృదుశ్రీపాదములను చెన్నలరంగా
నామనమున సేవించెద, శ్రీ... 77

క. భీమనకులధర్మార్జున
స్తోమము పరిపాలనమున సొంపువహించె
సామివనీ ప్రస్తుతించెద, శ్రీ... 78

క. శ్రీమధుసూదన భక్త
శ్రీమద్వసుదేవతనయ శ్రీకర కృష్ణా
యేమిర యిక ననుఁ బ్రోవర, శ్రీ... 79

క. శ్రీమురళీధర హేలా
శ్రీమద్గోపాల భక్తసేవితశీలా
శ్రీమునిరాడర్చితపద, శ్రీ... 80

క. సోమకుఁడు వార్ధిలోపల
ధీమతితో నుండువానిఁ ద్రెంచి శ్రుతుల నా
తామరసగర్భు కొసఁగవె, శ్రీ... 81

క. ప్రేమతో నమృతము దరచుఁగ
నీమంబుగ కమఠరూపు నీవైతివె యా
భీమమహీధ్రముకొఱకై, శ్రీ... 82

క. కామమున హిరణ్యాక్షుం
డామహిఁగొని వెళ్లినప్పు డాతని ద్రుంపన్
ప్రేమ వరాహము వైతివి, శ్రీ... 83

క. భీమబలోద్ధతి విజయ
స్తోమా నరసింహరూప సురవైరిబలో
ద్దామా జయవిక్రమ నయ, శ్రీ... 84

క. వామనరూపముతో డుత
భూమంతయు నేలుచున్న భూరిబలీంద్రున్
నీమాయచేతఁ ద్రొక్కవె, శ్రీ... 85

క. ప్రేమ ముయ్యేడు మాఱులు
భూమిం జరియించి రాజపుత్రుల ద్రుంచా
భూమి బుధకోటి కిచ్చిన, శ్రీ... 86

క. భూమిజను పంక్తికంఠుఁడు
ప్రేమం గొనిపోవ నతనిపృథుతరశిరముల్
భీమముగఁ ద్రుంచి మించిన, శ్రీ... 87

క. భూమిజనసస్యవృద్ధికి
నేమముతో హాలము వట్టి నేతలఁ బ్రోచే
యామహిమ నీకెతగునయ, శ్రీ... 88

క. నీమహిమ యెన్న శక్యమె
యేమహిలోఁ ద్రిపురవిజయుఁడై తగుస్త్రీలన్
గామితులఁ జేసి వెలసిన, శ్రీ... 89

క. భూమీంద్రులెన్న జగముం
క్షేమతఁ బాలించి యవనధీరులఁ జంపన్
గామముతోడుత వెలసిన, శ్రీ... 90

క. శ్రీమందిర వరరమణా
కామితకమనీయ గరుడగమన మురారీ
నే మిము మ్రొక్కెద నయ్యా, శ్రీ... 91

క. రామ నవమోహనాంగా
రామా సీతాంతరంగ రమ్యశుభాంగా
రామ భవవర్గభంగా, శ్రీ... 92

క. రామానుజ నన్నేలిన
స్వామీ శ్రీకృష్ణదేవ సదమలనామా
రామా జనకామ జయ, శ్రీ... 93

క. రామా కస్తురిరంగా
సోమ శరశ్చంద్ర గాంగ శుభ్రయశశ్శ్రీ
శామా నను గరుణింపుము, శ్రీ... 94

క. రామ మిము సన్నుతించెద
నామానసవీధియందు నగధర కృష్ణా
దామోదర యని సతతము, శ్రీ... 95

క. రామ కరుణాలవాలా
శ్యామలరుచిజాల భక్తజనయోగీంద్రా
ద్యామరసన్మునిపాలా, శ్రీ.... 96

క. రామ సామ్రాజ్యధుర్య
ధీమహిత సుమేరుధైర్య దితిజావార్యా
స్తోమామరగణవర్యా, శ్రీ... 97

క. రామునికన్నను రెండవ
సామియు లేఁడనుచు నీవె సర్వం బనుచున్
వేమారు విన్నవించెద, శ్రీ... 98

క. రాముఁడునువినా దైవము
భూమిన్ లేఁడనుచు మదిని బొందుగ నే నీ
నామామృతంబుఁ గ్రోలెద, శ్రీ... 99

క. శ్రీమదయోధ్యానాయక
కోమలనీలాభ్రదేహ గోధ్వజవినుతా
శ్రీమారుతసుతు నేలిన, శ్రీ... 100

క. రామ వరపావులూరి
స్వామివి నీవనుచు నమ్మి శతకము భక్తిన్
ప్రేమ రచియించితిని గాను, శ్రీ... 101

క. శ్రీమహితపావులూరి సు
ధాముఁడు రామన్న మంత్రితనయుఁడఁ గవిసు
త్రాముఁడ మల్లనసచివుఁడ, శ్రీ... 102

క. సోమార్కనేత్ర విను నే
సీమహి వాసిష్ఠగోత్రహిమకరుఁడను సు
శ్రీమీఱ నిన్నుఁ గొల్చెద, శ్రీ... 103

క. స్వామీ ధర బాపమునకు
రామనకుం బుత్త్రకుఁడను రమణీయగుణో
ద్దాముఁడ నాపస్తంబుఁడ, శ్రీ... 104

క. ఈమహిలో నీశతకం
బేమనుజుఁడు వ్రాయుఁ జదువు నీప్సితఫలముల్
బ్రేమ నొసంగుదు దయచే
శ్రీమద్భద్రాద్రిధామ శ్రీరఘురామా. 105

భద్రాద్రిరామశతకము

సంపూర్ణము.

# పీఠిక

మారుతిశతకము భక్తిరసప్రధానమై ఆంజనేయుని బలపరాక్రమస్థైర్యాదికములను గొనియాడుచున్నది. అప్పకవీయమునం దుదాహరింపఁబడిన మరున్నందనశతకమునకు నీమారుతిశతకమునకు సంబంధము లేదు. మరున్నందనశతకమునుండి తీసి యుదాహరింపఁబడిన యప్పకవీయములోని పద్య మిది-

శా. ''కోపాటోపము నుప్పొంగంతులు భవ
త్కుంభీభవచ్చాపల్యశ్రీ
ఖాపాండిత్యమయారి నీకును నమ
స్కారంబు లంకాపురీ
పాపగ్రంథికులాంగనా కుచతటీ
పైతాపత్రస్తావిబా
హాపాటచ్చరరామదాస తవదా
సోహం మరున్నందనా.''

ప్రకృతశతకము మారుతిని సంబోధించున దగుటచేతను ఉదాహృతశతకము మరున్నందనుని సంబోధించునదగుటచేతను రెండు నొకటే యనుప్రవాదము విశ్వాసపాత్రముగ లేదు.

ఈమారుతిశతకమును రచించినకవి కొటికలపూడి కోదండరామయ్య. ఇతఁడు జ్యోతిశ్శాస్త్రపారంగతుఁ

డు. ఈశతకమునఁ గవి తనగోత్రము తండ్రిపేరు చెప్పకొనకపోవుటచేఁ గవినిగూర్చిన విశేషాంశములు గురుతింప వీలుగలుగుటలేదు. కోటికలపూడి వారిలో నందవరీకులు వైదికులు గలరు. రెండుకుటుంబములయందును బూర్వకవులు కలరుగాని మారుతిశతకకర్త గోత్రము చెప్పకొనకపోవుటచే నేశాఖీయుఁడో నిర్ణయింప వీలులేకపోయినది. ఈశతకము వ్రాసిన కొండురామకవి యుభయభాషలలో మంచిపండితుఁడును నిరర్గళకవితాధారగలవాఁడని యీ శతకమును బఠించినవా రెఱుంగఁగలరు.

మారుతిశతకము మృదుమధురధారతో నుండుటచేఁ బఠనీయముగా నున్నది. ఆంజనేయుని దివ్యలీలలు కీర్తించుచు రామాయణమునకు సంబంధించినచర్యలను వర్ణించుచు వాలాధ్యయవములను గొండాడుచు నొక్కొక్కపద్య మొక్కొక్కనూతనభావముతో నలంకరించి కవి మనోహరముగా శతకము రచించియున్నాఁడు. క్రొత్తపోకడలతో నిండియున్న యీశతకము పఠనీయమైయున్నది.

నందిగామ.
1-1-25.

ఇట్లు భాషాసేవకులు,
శేషాద్రిరమణకవులు, శతావధానులు.

శ్రీ ర స్తు.

కొటికలపూడి కోదండరామకవిప్రణీత

# మారుతి శతకము.



శా. శ్రీమద్రామకథాసుధారసము లేసేమం బ్రవర్తిం
చుఁ దద్భావిని హర్షపయఃపరీతనయనంబుల్
కంటకాంచత్తను, శ్రీమీఱన్ దృఢభక్తితోడ
శిరమున్ జేదోయి జోడించి నా, నామానీం
ద్రులు మెచ్చ నిల్చి తగు నిన్ వర్ణించెదన్
మారుతీ! 1

శా. కంజాప్తాన్వయదుగ్ధవారినిధి రాకాచంద్రు సద్వా
క్యముల్, కంజాక్షీమణి యైనసీతకును దత్కాం
తా మతల్లి వచః, పుంజంబుల్ రఘుభర్తకున్
దెలుపుచున్ బుత్త్రాకృతిన్ వారిచెం,తం జెలార్వ రం
జరించి మించిననినున్ ధ్యానించెదన్ మారుతీ!

శా. సీతారాముల కగ్రనందనుఁడు కిష్కింధాపుర
స్వామికిన్, జేతశ్శుద్ధికరుండు లక్ష్మణునకున్
జీవానుసంధాత దు,ర్దైతేయాలికి దండపాణి
యపవర్గశ్రీకి నాథుండనా, భాతిన్ భాసిలుభ
వ్యభవ్యు నిను సంభావించెదన్ మారుతీ! 3

శా. రామస్వామి నినున్ స్వకీయపరివారంబందు
నగ్రేసరుం, గా వర్ణించుటఁగాదె ముందు భవ
దాఖ్యం బల్కి సీతాసతిన్, సౌమిత్రిన్ భరతా
దులన్ బిదప వర్ణించె జాతృ గుర్విజను, న్నిమా
హాత్మ్యముం దెల్పుపాటిసగు లేరి భూస్థలిన్
మారుతీ. 4

శా. పారావారము గోష్పదంబు సుమనః ప్రాయముల్ శా
టుల్ హిందూ, సరూపసంబులు వాలవహ్నిశిఖ
లున్నిద్రాళి దివ్యాస్త్రములు, పూరేగుల్ జయ
లక్ష్మి భాగ్య సమదంబుల్ కేళు లంకాస్వయా,
ధారుణ్ గొల్చుట కృష్ణ స్వామి తగు నినున్
ధ్యానించెదన్ మారుతీ! 5

శా. శైలోన్మూలనలోహపాశము గదాశోత్సాహిద్విప
శ్రేణికా, తూలవహ్నిశము భానునందనచమూ
దుర్గంబు ధూమ్రాక్షకం, దంలోలా ఘనచండవా
గురుదశాస్యాంచత్పురీదాహాకౌ, జ్వాలాలాతమ
నంగభాసిలు భవద్వాలం బహో మారుతీ! 6

శా. భీమాకారభుజంగరాజవపురాశ్లీలంబు దుర్దాంత
సంగ్రామత్యాజ్జ్వరితశౌర్యమూలము హాకాంతప్రాణ
వాతూల ముద్దామ శ్రీయుత పంక్తికంఠపురసద్మ
ప్రేషితాగ్నిచ్ఛటా, దామోద్దీప్తదిగంతరాళము
భవద్వాలం బహో మారుతీ! 7

మ. సరసీజాప్తకులావతంసుని యశస్సమ్యక్సుధాపూ
రమం, బరభాగంబున దిక్తటంబులను శుంభద్వృ
త్తితోఁ బూయ నిర్జరసంఘంబులు పూర్ణశరా
ర్చకరణిన్ రాజిల్లుచున్నన్ హా, గరభృత్సన్ని
భవాల మెంచి పొగడంగా శక్యమే మారుతీ!

మ. జలజాతాప్తకుమారసైన్యపటలీ జాతాగ్ఘటీ
కోటిచేఁ, జలితంబైన సతారకాగ్రహవిరాజ
ద్వ్యోమభాగంబు భూ, స్థలిమీఁదం బడకుండ
రాఘవుఁడు సంస్థాపించు మేలైనబం, గరుకంబం
బన నీదువాల మమరున్ గాఢవ్రతీ మారుతీ!

శా. గాఢపదోపమానశరకోటుల రావణముఖ్య
దైత్యులన్, గాఢగతిన్ వధించి తగఁ గంజ
హితాన్వయుమ్రోల వానరుల్, ప్రౌఢిమ నిల్వఁ
బో గెలుపుంగంటగతిన్ భవదీయవాల మూ, రూ
ఢవియత్పథం బగుచు రూఢి వెలుంగుఁగదయ్య
మారుతీ! 10

శా. లంకావల్లభుతోడ రాముఁడు రణారంభంబుఁ
గావించుచోఁ, బొంకంబొప్పఁగ నీవు వాహనము
నై పాల్పారి తద్వేళ ని, శ్శంకన్ నీదగువాల
మభ్రపటలీచంచత్పటోపేతతా, ర్క్ష్యాంకం బౌచు
వెలింగె నిన్బొగడ శక్యం బెరికా మారుతీ! 11

శా. శ్రీరామాంఘ్రిసరోజభక్తిభరితున్ సీతాంగనా
స్త్రీశ్యసం, చారున్ రావణసైన్యదావదహనున్
సౌవర్ణధాత్రీధరా, కారున్ భానుతనూజమం
త్రివరు లంకాపట్టణధ్వంసకున్, సీరున్ నిన్ను
భజింతు నన్ను దయతో సితుంపుమీ మారుతీ!

శా. వ్యాళాధీశ్వర భోగసన్నిభ లసద్వాలాగ్రబద్ధా
సురీ, చేలగ్రాసవినష్టమాన ఘనరోషస్ఫూర్తి నిర్ద
గ్ధలం, కాలంకారుని జంబుమాలిముఖదైత్యాగ్రా
సవజ్రాయుధున్, ఫాలాక్షస్తుతు నిన్నుఁ గొల్చె
ద ననున్ బాలింపుమా మారుతీ! 13

శా. మైనాకాచలతుంగభంగచయ సమ్మర్దోత్థితాంభో
నిధి, ధ్వానగ్రాసనివృద్ధకంఠనినదధ్వస్తాఖిలక్రవ్య
భు, క్సేనాకర్ణుని హేమకర్ణుని దమ క్షేమతమా
కీర్ణు సీతానాథాశ్రమపూర్ణు నిన్నుఁ గొలుతున్
ధన్యాకృతీ మారుతీ! 14

మ. కటిసూత్రంబును జన్నిదంబు జడలున్ గౌశేయ
కౌపీనముల్, వటుశృంగారపలాశదండములు
సారంగాజినంబుల్ శిఖో, ద్భటసాంఖ్యాంగురము
ష్టియున్ భసితలేపం బెంతయున్ భాసిలన్,
వటురూపంబున రామునిన్ గనిననిన్వర్ణింపఁబడన్
మారుతీ! 15

మ. అపశబ్దంబు నిరర్థకంబు విపులం బన్యాయ మాక్రోశ మ,న్యపదేశం బనిమిత్త మత్యధికవం బస్పష్ట మప్రాప్తకా, ర్యపరం బైననికృష్టవాక్కు భవదాలాపంబునం లేమి ని, ష్కపటస్ఫూర్తి నుతించెనిం జనకజాకాంతుండ హో మారుతీ!

మ. హితముం సత్యము సాధువాక్యవినుతం బిష్టం బు విస్పష్ట మం,చితకంఠస్వర మల్పవర్ణ మఖలశ్రే యస్కరం బర్థవి, స్తృతముం బ్రస్తుతకార్య కారి యగుచుం శోభిల్లు నీవాక్యసం, తతికిం రాముండు సంతసించెను భళీ! ధర్మాకృతీ! మారుతీ! 17

మ. తపనాకారఘనద్యుతీ! నగధృతీ! దైతేయకాలా కృతీ!, జపహోమాద్యధికృతీ! బృహస్పతిమతీ! సంతుష్టసీతాసతీ!, కపిరాజాప్తనుతీ! మహాగుణ తతీ! కాకుత్స్థసేవారతీ!, విపులానందయుతీ! ప్రభంజనగతీ! విశ్వోన్నతీ! మారుతీ! 18

మ. అవితాశేషకపీంద్రసైన్యవితతీ! హార్యక్షతుల్యా కృతీ!, దివిజవ్రాతకృతస్తుతీ! మహదనాదిబ్రహ్మచ ర్యవ్రతీ!, జవనిర్ధూతసదాగతీ! దివసకృత్సంప్రా ప్తసర్వస్మృతీ!, స్తవనీయాహవహర్షితామరపతీ! శాంతిక్షితీ! మారుతీ! 19

ఉ. సత్యము దానమున్ దపము శౌచము శాంతము
రామభక్తి సొం, గత్యము బ్రహ్మచర్యము సుఖ
స్థితి పూర్ణన మార్గణంబుఁ బాం, డిత్యము శ్రద్ధ
నీతి దయ ధీరత ధర్మముఁ బుణ్యకర్మముల్, నిత్య
ము నీకడన్ నిలుచు నిన్ను నుతింపఁ దరంబె
మారుతీ! 20

చ. విరతి వివేకమున్ సహనశ వేదసమాచరణంబు
యోగమున్, కరుణ నియమంబు మైత్రి మురఘస్మ
రుపూజన మార్గణంబు పా, యరుచియు కామ మో
రిపు వినాశన మాదిగ సత్త్వధర్మముల్, నిరత
ము నిన్నుఁ గొల్చుటను నీకు సమానులు లేరు
మారుతీ! 21

మ. విలసత్స్థైర్యము విక్రమక్రమము ప్రావీణ్యంబు
గాంభీర్యము, జ్జ్వలశౌర్యంబు జవంబు నీతి
ప్రతిభాసాంగత్య దాక్షిణ్యముల్, బలమున్
ధైర్యము సాహసంబు విజయోపాయంబు నీయం
దు నిర్మలవృత్తిన్ వసియించు నిన్నుఁ బొగడన్
మాశక్యమే మారుతీ! 22

మ. పరుషత్వంబు మదంబు నాస్తికత దంభం బీర్ష్య
మోహంబు మత్సర మన్యాయమును కామలోభ
ములు దౌర్జన్యంబు రోషంబు దుర్వ్యరుజల్ భీతి

దురాశ నిర్దయ వివాదం బార్తి జాడ్యంబు
ము, స్ఫురతఁ బీభటుఁడైనఁ జెందవు నినుం
గాంక్షించునే మారుతీ! 23

చ. విపులతపోధనుండవు పవిత్రచరిత్రుఁడ వాహవ
క్రియా, నిపుణుఁడ వబ్జనాభపదనీరజభక్తియు
తుండ వాగమాం, తపటురహస్యవేదివి దృఢ
వ్రతశాలివి బ్రహ్మచర్యవి, ఘ్నపతివి మృత్యు
శూన్యుఁడవు గర్వవిహీనుఁడ వీవు మారుతీ! 24

మ. గణనాతీతములైనసద్గుణతతుల్ కంజాతమిత్రా
న్వయా, గ్రణియందుం బలె నీకడం గలుగు
టం రాముం బలెం ని న్నిచ, తుణు లర్చించి
యనిష్టవర్జనము లిష్టప్రాప్తులం బొంది యు, ల్బ
ణసౌఖ్యంబులఁ బండియుండెదరు భూభాగంబు
నం మారుతీ! 25

శా. శ్రౌతస్మార్తపురాణ పాశుపతదీక్షాపాంచరాత్రా
గమ, ద్వైతాద్వైతకథాశ్రుతిస్మృతులు వార్తా
దండనీతిత్రయీ, జ్యోతిర్దర్శనసాంఖ్యయోగ
†వచస్సోయుక్న్యాయశాస్త్రాదులుం, సీతానాథు
దయం భవత్ప్రసన రంజిల్లుంగదా! మారుతీ! 26

శా. క్రూరాకారచమూవృత ప్రచురరక్షోరాజధానీ

† సువచోయుక్న్యాయ.

మహా,వీరంబందు నిశాటశోణితఘురావిక్షీర
ముల్ వేల్చు దు,గ్రాగ్నేయశిఖల్ సృజించి
సమరారంభప్రవర్గక్రియను, శ్రీరామేశ్వరుం
దృప్తుఁజేసితివి కర్మిష్ఠాగ్రణీ! మారుతీ! 27

శా. అహౌదక్షప్రభుగంగరక్తసమిధాజ్యాదుల్ ప్రతా
పాగ్నిలోఁ, బ్రక్షేపం బొనరించి రావణపురప్రా
గ్వంశశాలాదులన్, గుత్వంబునఁ గాల్చి వేల్పు
లఁ బ్రమోదస్వాంతులం జేసి, తి, క్షేమం బొ
నరించునీక్రతువు మెచ్చన్ శక్యమే మారుతీ!

చ. గరుడునికంటె మారుతముకంటెఁ బటిష్ఠతకంటె ని
ర్జరే, శ్వరుభిదురంబుకంటె హరిచక్రముకంటె
శరంబుకంటె భా, స్కరుహరికంటెఁ గృష్ణమృగి
కంటె విమానముకంటె జాగను, దరిచలదృష్టి
కంటె బలితంబు భవజ్జవ మెన్న మారుతీ! 29

మ. జలధిధ్వానము భేరికాధ్వనులు గర్జానానముల్
ఝల్లరీ, విలసద్రావము వజ్రపాతభవగంభీరస్వనం
బుల్ జగ, త్పరిశయారంభవిజృంభమాణపురజి
ద్భవాట్టహాసాగ్భటుల్, బలిమిన్ నీవు రణం
బులోఁ గొలుపుబొబ్బం బోలునే మారుతీ! 30

మ. హిమవంతంబు మహేంద్రమున్ మలయమున్
హేమాద్రియుం జక్రవా, ళముఁ గైలాసము

మందరంబును మొదల్ గాఁ గల్గు శైలేంద్రముల్,
సను రాశీలవిజృంభమాణవిపులోత్సాహప్రవృద్ధ
త్రిశిఖ, క్రమదేవాపమతావళాంగముల నెంచం
బోలునే మారుతీ! 81

మ. భుజగాధీశ్వర భోగిభోగనిభముల్ భూభాగ
ధౌరేయది,గ్గజతుండప్రతిమానముల్ దనుజదు
ర్గద్వారబద్ధార్గళ, ప్రజ్వృత్తార్గళరూపముల్ దివి
జసాలప్రాజ్యశాఖాభముల్, త్రిజగత్సంస్తుత్యము
లైననీభుజము లర్థిఁ గొల్చెదఁ మారుతీ! 82

శా. మేరూన్మూలనయోగ్యశక్తియుతముల్ మిత్రాత్మ
జస్తుత్యముల్, వైరాటీవ్రతనిశాటకోటిదళనావా
ర్యంబు లార్తార్తిసం, హారోదారము లుజ్జ్వల
త్కనకభూషాంతస్థరత్నప్రభా, పూరాపూర్ణము
లైననీకరములఁ భూషించెదఁ మారుతీ! 83

మ. ఘనశాతిన్యసమేతముల్ జలజరాగచ్ఛాయముల్
సాయకా, సనచక్రాంబుజశంఖమత్స్యముఖ
భాస్వత్సౌమ్యరేఖావళుల్, వనజాప్తాన్వయపా
దపద్మయుగసేవాజాతవైదగ్ధ్యముల్, జనసంస్తు
త్యము లైననీదుకరముల్ వర్ణించెదఁ మారుతీ!

ఉ. రావణుపత్తనముం బొడిచి రాక్షసులఁ వధియిం
చుదార్ఢ్యముఁ,శ్రీవరుఁ డైనరాముపదసేవ యొ

నర్చెడిమూర్ధనంబు భ, క్తావళిదైన్యదుఃఖముల
నన్నిటిఁ బాపెడిభూరిశక్తియుతా, నానకపాణిప
ద్మముల నట్టము లై వసియించు మారుతీ! 35

మ. చటులధ్యానము ఁ బుఃణానననంబుఁ జంచదృకాద్యరివా
లంబు వి, స్ఫుటదంష్ట్రాగుసనముల్ మహోగ్ర
నఖముల్ సూత్క్వాలఖర్గంబు ను, స్ఫుటశౌర్యం
బు మనోజవం బఁసులసత్వంఁ బొప్పుచున్నట్టిమ,
ర్కటసింహాలు న్నిను విన్న భీతిలుఁ జానిా! రక్షు
స్తతుల్మారుతీ! 36

మ. తనరుణ్ శ్రుఁ డుపాయనం బొసఁగుముక్తాహార
మూర్ధాముఁ డి, చ్చను సీతాసతి నాసతీతిలకమి
చ్చె న్నిను సీనపూ డా, ఘనహారంబు ధరించి దే
వతటినీకల్లోలసందీప్తకాం, చనశైలంబునా లెణ్ వె
లింగితివి భాస్వద్భారతీ! మారుతీ! 37

మ. మణిహారంబులు రత్నకుండలములు మాణిక్య
కోటీరకం, కణముల్ కాంచనమేఖలల్ జలజరా
గస్ఫారమంజీరముల్, ప్రముఖాశేషవిభూషణా
వళులు దీప్యచ్ఛేలముల్ గ్రాహా, గ్రణిచేఁ గై
కొని తాల్చుని స్గనుఁగొనణ్ గాంతుం చునణ్
మారుతీ! 38

చ. కనకముకంటె మానికముకంటె పటుతాళనుకంట

బాలసూ, ర్యునిరుచిగంటెఁ బల్లవసరోరుహావాల్ల
కపం_క్తికంటె భూ, తనయునికంటె సాంధ్యజలదం
బులకంటెను శోణకాంతులఁ, దనరెడినీముఖా
బ్జము గనఁ మది వేడుకవుట్టె మారుతీ! 39

ఉ. మండితరత్నకుండలసమంచితగండయుగంబు బా
లమూ, ర్తాండనిభారుణచ్ఛవియుతంబు విలోలవి
శాలనేత్ర మూ, ఖండలరత్నరాజదలకంబు సు
ధాంశునిభంబుఁ జంద్రికా, పాండురమందహాస
మయి భాసిలు నీవదనంబు మారుతీ! 40

మ. కమలాప్తాన్వయమంత్రరాజపద దీక్షాస్పందదూ
గ్ధ్వాధరో, ష్ఠము నాసాగ్రగతావలోకనము సం
ధ్యాకాలపంకేరుహ, క్రమయుక్తార్ధనిమీలితాక్షి
యుగ మారమ్యస్మితాంకూర ము, త్తమ తేజం బ
గునీముఖంబు సరి పద్మం బెట్లగుఁ మారుతీ! 41

మ. భరితక్రోధవిఘూర్ణమానసయనాబ్జాతంబు భీభత్స
రా, ద్రరసాకీర్ణము వజ్రివజ్రనిభదంష్ట్రాదుర్నిరీ
క్ష్యంబు దు, ర్ధరనిర్హ్రాదభయంకరం బగుభవద్వ
క్త్రంబు వీక్షించి సం, గరభూభాగముఁ బాసి
పర్వెదు రహో క్రవ్యాశనుల్ మారుతీ! 42

చ. అనిలునకుం గుమారుఁడ వహర్పతిసూతికిఁ బెద్ద
మంత్రి వం, జనకుఁ దనూభవుండవు నిశాచరవీరు

లకంతకుండవై, ఘనుని సంగీతనస్తుతింపు సూర్య
కులాగ్రణికిఁ భటుండవై, యనఁగడినీకు వందన
ముదంచితభక్తినొనర్తు మారుతీ! 43

చ. భ్రమణము సేయువేళ మును భంజనుచక్రమురీతి
నభ్రభాగమునను నెత్తువేళ లసుకాలునిదండ
ముమాడ్కి నంసడే, శమున గ్రహించువేళ విలసజ్జ
లధీశుని పాశమట్లు నీ, యమలినవాల మొప్పుఁ బ్ర
తిభీరభయంకరగ నుండు మారుతీ! 44

మ. దనుజశ్రేణికిఁ గర్ణశల్యములు సీతాదేవికిఁ జా
టువా, క్యనిరూఢుల్ రఘునాథభక్తునకుఁ విజయవా
ద్యధ్వానము లక్ష్మణా, విని కాపేయవరవంబు
లర్జునకుఁ హేమస్పదంబుల్ ఘన, ధ్వనసాం
గ్రామికసింహనాదము లహో ధన్యాకృతీ!
మారుతీ! 45

శా. మైనాకాచలవర్యశీర్షమునకుఁ మాణిక్యకోటీర
మై, నానాసూనివ్రాతంబుజాతములకుఁ మా
ర్తాండబాలాతపం, బై నిర్నిద్రసరోజహల్లకనిభం
బై సౌమ్యరేఖావళీ, స్థానంబై తగు నీదుపాద
ములకుఁ దండంబు లో మారుతీ! 46

ఉ. పాపములం దొలంచు భవబంధము లూడ్చును

† మంత్రములు.

రామభక్తికిఁ, బ్రాపగు దైన్యదుఃఖములఁ బాపు
సమగ్రసమస్తసంపదల్, చేపడునట్లు సేయు రణ
సీమ జయంబు లొసంగుఁ దావక, శ్రీపదపద్మసేవ
యిఁకఁ జెప్పెడిదేమిటికీర! మారుతీ! 47

మ. కలనం దావకముష్టిఘాత మఖిలక్రవ్యాశిరాణ్మ
స్తకా,వళికిం బైఁబడువజ్రపాత మిఁక నీవాలంబు
దైత్యాంగక, స్థలులం జుట్టిన కాలపాశము భవ
త్సంపర్శనంబు ల్పురా, రులకుఁ యామ్యభటప్ర
దర్శనములై రూఢిఁ దగుఁ మారుతీ! 48

మ. యమసంబంధిగుణప్రపూర్తి నియమవ్యాపార
ముఁ బ్రాణసం, యమనం బక్షనిరోధమానసగ
తుల్ న్యాసాధ్వముఁ ధారణ, క్రమముఁ
భూరిసమాధినిష్ఠయును నంగంబుల్ దగం గల్గు
యో, గము భాగంబుగఁ గొన్న నిన్నుఁ గని లో
కం బెన్న దే మారుతీ! 49

శా. ద్రోణాద్రీంద్రమహౌషధుల్ పెరటిమందుల్
భూరిలంకాపుర, క్షోణీచక్రము హోమకుండ
ము దినేశుం డొజ్జధాత్రీధ్రముల్, పాణిం బూ
నినపుష్పగుచ్ఛములు శ్రీరాముండు జంభారిపా,
షాణస్యూతకిరీట మైననిను మెచ్చఁ శక్యమే
మారుతీ! 50

మ. సరసీజాక్షునిభావిభాసితసహాబ్జశ్రీలసుం దావు
లై, యరవిందాంగుళిశంఖచక్రముఖరేఖానేక
దీప్తంబులై, దురితవ్రాతమదేభమర్దనచణస్తుత్య
ప్రశంసాంబులై, తగుసుప్రాయములైననీచరణ
ముల్ ధ్యానించెదన్ మారుతీ! 61

మ. పటుభూమీరుహ †కంకపత్రములు శుంభద్బా
హులశాఖాగతుల్, కుటిలాంకుంచితపాదచాపము
నఖక్రూరాసిపుత్రుల్ సమ, ద్భటదంష్ట్రోగ్రకు
ఠారముల్ పటుతలప్రాసంబు లొప్పన్ నిశం, కట
స్ఫూర్తిన్ రణభూమిఁ ద్రుంచితివి గా క్రవ్యాదులన్
మారుతీ! 62

ఉ. పాణితలోరుతాడనము బ్రహ్మశరంబుగఁ దన్ను
టన్ జగ, ద్ప్రాణశిలీముఖంబులుగ దంతనికృం
తన మొంచ హవ్యభు, గ్బాణము గాఁగ ముష్టి
హతి పాశుపతాస్త్రము గాఁగ దానవ, శ్రేణుల
యుద్ధభూమి జముఁజేర్చి వెలింగితి నీవు మారుతీ!

ఉ. మౌక్తికతుల్యకల్యనఖమండలముల్ తరుణారు
ణాంగుళీ, యుక్తము లూర్మికాగతసమున్నత
రత్న మరీచిజాలసం, యుక్తము లబ్జరాగమణి
సంయుతనూపురనాదవంతముల్, రక్తరుచుల్ద్వి
దంప్రములు తిరం బగుభక్తి భజింతు మారుతీ. 64

† గార్ధ్రపక్షములు.

చ. తరువులకెల్లఁ బల్లవవితానములౌచు మహేంద్ర
ముఖ్యభూ, ధరములకెల్ల ఛాదనము ఛాయము
లౌచు దశాస్యప్రోలికిన్, సురుచిరవహ్ని కీల
లగుచున్ జగత్పావకపాదదీధితుల్, మఱువక
మన్మనోగతతమం బణఁగించును గాక మారుతీ!

ఉ. బంధుర శైలనభిత్తిఁ గొని పర్వతకందరడాఁగు త
జ్జగ, ద్బంధుకుమారవర్యునకు భానుకులాగ్రణి
బాంధవంబు వే, సంధిలఁ గూర్చి వాలిని విసం
జ్ఞునిగాఁ బొడిపించి మించి కిష్కింధకు రాజుఁ
జేసితివి కీర్తిఘనుండవు నీవు మారుతీ! 56

చ. అడవులఁ గొండలం దిరిగి యాకులుఁ గాయలుఁ
గోసి తించు నే, గ్రుడ సదులం గొలంకుల జలం
బులు గ్రోలుచు నున్న క్రోఁతులం, జడులను భాను
జుండు గొని చక్కఁగఁ ద్రిప్పుచుఁ గార్యసిద్ధు
లం, బడయుట చూడ నీదు ప్రతిభానుభావం
బునఁ గాదె మారుతీ! 57

శా. సౌమిత్రి ప్రబల ప్రతాపశిఖిచేఁ జాకుండ సుగ్రీ
వునిన్, గామాంధున్ రఘునాథుపాదముల
వేడ్కన్ వ్రాలఁగాఁ జేసి త, త్ప్రౌఢిమాధిక్యము
చేతఁ బ్రాణసహితున్ శ్రీమంతుఁ గావింపవే,
నీమంత్రిత్వము వర్ణనీయము గదా నితోఁన్నతీ!
మారుతీ! 58

శా. సీతాన్వేషణ [illegible] [illegible] యయినన్ దేవే
ద్రుస్తుం [illegible] నన్ [illegible], దేవుం [illegible]నసు బ్రహ్మదేవుం
డయినన్ దేవేశ్వరుం [illegible] సం, భావింపంబడు
రామముద్రిక [illegible] దాటసి, ప్రాచీ
శాద్యదులు [illegible] [illegible] భాసిల్లు
నో మారుతీ! 59

శా. లంకాపట్టణదుర్గపాలనసముల్లాసాన్వితన్ కిక్క
సా [illegible] నీలసుందరలసత్కిరప్రోజ్జ్వలన్
లంకిణిన్, శంకాతంకము లేక ముష్టిహతిచే
శాసించి [illegible], పొంకం బొప్పంగ లంకం
జొచ్చినసినున్ భూషించెదన్ మారుతీ! 60

మ. జలధిప్రేరణమున్ [illegible] హిమాద్రిసుతుం [illegible]
బుతో వచ్చి సి, జలజాతప్రతిమానపాదములు
శీర్షంబందుం గోరికముల్, బలె భక్తిన్ ధరి
యించి [illegible] జంభద్వేషికిన్ మాన్యుం
డై, యలరెన్ నీ[illegible]జనంబు [illegible]భజనం బట్టె
కదా మారుతీ! 61

మ. గగనాధ్వంబున వార్ధిమీదను జనుజాగ్రద్దండ
శౌరుండవై, తన్నగణాదిత్యవిమానసంఘముల ఛా
యం బట్టి భక్షించుపో, యగుణగ్రాహిణి
యైనసింహికను వజ్రాంచన్నఖశ్రేణిచే, జగ

మెన్నఁగ వధియించునీబలము మెచ్చఁగ శక్యమే
మారుతీ! 62

శా. క్షోణీచక్రము దిర్దిరం దిరుగ నాస్ఫోటించి
రామున్ జగత్ప్రాణున్ సన్నుతి చేసి భూరి
తనువర్ధాకుంచితంబై తగన్, బాణిద్వంద్వము
సాచి భూధరముపైఁ బాదంబులం బూని
గీర్వాణాధ్వంబున వార్ధిపై కెగయు నిన్
వర్ణింతునే మారుతీ! 63

మ. స్వతనూత్పాదిత మారుత ప్రవణు ప్రస్థానంబుఁ
జూడఁగ వియద్గతితో మేరువు దక్షిణాశకుఁ
జనంగాఁబోలు నంచున్ సుర, ప్రతతుల్ చూడ
నిజాంగపింగళరుచిభ్రాజద్ఘనాళీకృతో, త్థితరఘుం
పాచయ మొప్ప దాఁటితి వహో! యామ్యాంభో
బుధిన్ మారుతీ! 64

ఉ. కాంచనపక్షముల్బలె స్వకాయరుచిస్థగితాభ్రకో
టిరంగణించఁగఁబాదసంగతఫణిప్రభువై ఖరిఁబుచ్ఛ
మొప్పఁగాఁ, జంచువు లట్లసాచినభుజంబులు
మీఱఁగ వైనతేయునట్లంచితశక్తితోడ లవ
ణాంబుధి దాఁటితి వౌర మారుతీ! 65

శా. రంగద్భంగతురంగముల్ ఘనరథగ్రామంబు జీ
మూతమా, తంగంబు ల్మకరోగ్రవీరతతి రత్న

స్వప్నములోఁ గల్గుటకు, వింగిలి ముట్టి యెదుర్చు
సింధువిభునికి సికం నమస్కరించు దాఁ,టంగా
శక్తుఁడు లేఁడటంచు నిను వేడ్కకు మెచ్చెదను
మారుతీ! 66

ఉ. రామునిపేరు చెప్పిన సురప్రభుఁ డైన సడంకు
దుష్టస, తాల్వనిలగర్భ మైనలవణాంబుధిఁ జూచిన
భీతిపుట్టు నీ, వానరాశి దాఁటి యనుజాధిపు గే
హముఁ జొచ్చి జానకీ, దేవిని గాంచి వచ్చుట
మదిం దలపోసితి విస్తృతసాహసం, బీబుధ మైనద్ధై
గర్వము వహింపఁ గలదే యొగునందు మారుతీ!

శా. ఫాలాక్షోద్భవతేజపుంజమునకుల్ ప్రోత్థితవిజృంభిం
చు నీ, తాలోలారుణపాణిపద్మమున నిత్యం బుం
డి భాస్వన్మయూ, ఖాళిం గేరడిపజ్రరాంతుల న
మూల్యం బైన శ్రీముద్రికకు, గేలం బట్టిన రామ
భక్తుని నినుఁ గీర్తించెదను మారుతీ! 68

ఉ. రావణు నిష్కుటంబున ధరాతనయం దగఁ జూచి
రామగో, త్రావరుఁ డానవా లొసఁగి రత్నము
నార్మిక భక్తి నిచ్చి యా, దేవుని కంజవాక్య
ములఁ దెల్పి తదంబుజనేత్ర చేత మే, ల్గినలాం
ఛనాఁడ విడి దివ్యులకైనఁ దరంబె మారుతీ! 69

చ. అతులితరామముద్రిక ధరాత్మజ కిచ్చి తదీయమా

ళిసం, గతరమణీయరత్నముఁ దిరంబగు భక్తిని
గొంచు రాఘువ, క్షితిపతి కింపుతో నొసఁగు కీశ
వరుం డితఁడంచు దేవతల్, నుతు లొనరింప నొ
ప్పితి వనూనచరిత్రుఁడ వీవు మారుతీ! 70

ఉ. స్యందనవాజిదంతిభటసంగసమేతు వినీలభూమి
భృ, త్తుందిలదేహు సింహనిభదోర్బలు శక్రము
ఖాఖిలామరా, క్రందనకారి దివ్యశరగర్వితు నక్షు
ను నొక్కగ్రుద్దుచే, మ్రందఁగఁ జేసినాఁడ వతిమా
నను శావకశక్తి మారుతీ! 71

ఉ. రావణుమంత్రిపుత్త్రుల పరాక్రమసింహుల భూ
రిగర్విరో, షావిలచిత్తులన్ సమవయస్కుల
ఘోరచమూసమేతులన్, బావకతుల్యశస్త్రయు
తపాణుల నేడ్వుర నాహవస్థలిన్, దేవతలెన్న
వాలనిమాతిన్ వధియించితి వీర మారుతీ! 72

ఉ. జంభవిరోధికిన్ హృదయశల్యము రావణుపీటి
కిన్ జయ, స్తంభము దైత్యవాహిని కుదంచితదు
ర్గము సంగరక్రియా, రంభమునన్ మృగేంద్ర
మన రాజిలుచున్నరాంతకున్ సమి, త్కుంభినిఁ
గూలఁజేసితివి ఘోరపదాహతి నీర! మారుతీ!

చ. అశనిసమానసాయకు దవానిలసన్నిభసైన్యసం
యుతున్, బ్రశమితదేవతాస్మయుఁ బ్రభంజనవే

గు నృసింహావిక్రముఁ, సత్ముఖానంతనుఁ
విపులస్ఫూర్తి గ్యానిద్ధి తమంగాంచలుఁ, త్రిశిరుని
నొంటి క్రుద్ధున సధించితి వారా! మహాత్మ మారుతీ!

ఉ. రావణు నెమ్మనంబున నిరంబుగ నున్న జయాశ
బ్రుంగ ను, శ్రీసవలాంగనివ్విచిని సీసరిమాఖ్యాకవు
శ్చేలంగ దే, మారణు తొల్లు బొంగి దివిజారిబ
లంబు కలంగ నాంపరా, యు... నయ్యకంపనుఁ
బడ వాతిఁ గూల్చితి వారి! మారుతీ! 75

శా. శంభుఁ జంభరింపుఁ జయించి నామనుఁ శా
సించి యనేకశు సం, రంభం బూర్చి జలేశ పావక
మరుత్కుబేర మార్గ చంద్రార్కుల..ఁ, శుంభ స్వప్రత్తి
జయించి వించినట్టి ... యుద్ధక్రి
యా, రంభం బందుఁ ... ముష్టిహతి మూర్ఛం
బుచ్చి తౌ మారుతీ! 76

శా. క్షోణీనాథుల గెల్చి యదితిసుతులం జూర్ణంబు గా
వించి గీ, ర్వాణవ్రాతము నొంచి కింపురుషులన్
వారించి విద్యాధర, శ్రేణిం బాఱఁగఁ దోలి భో
గివరులన్ శిక్షించి దైత్యాళికిన్, ప్రాణం బైనని
కుంభునిన్ రణములో ప్రాదించితో మారుతీ!

మ. జలధుల్ దాంపి యొనర్చు ... భాస్వద్బింబ
ముల్ మ్రింగ భూ, తల మాకాశముఁ గేలఁ బట్టి

కడిమిన్ బాళంబు వాయింపఁ గోం, డలు
పాదంబుల గుండ సేయఁ గను నుద్యత్తేజు ధూ
మ్రాక్షునిన్, గలనన్ ద్రుంచిననీదు మ్రొక్కితి
ననున్ గావన్ వలెన్ మారుతీ! 78

మ. మయునిన్ శంబరు నింద్రజిత్తునముచిన్ మారీచు
వైరోచనున్, రయమొప్పన్ గెలువంగఁజాలు
కుహనా రాశిన్ మహామాని వే, సయుతున్ ధీరు
ని గాలనేమిఁ గని వజ్రక్రూర వాలాహతిన్, లయ
మున్ జేసిననీదు మ్రొక్కెద ననున్ రక్షింపుమీ
మారుతీ! 79

మ. అనలాధానము సోమమున్ జయన బార్హస్పత్య
ముల్ వైశ్రవం, బును సౌత్రామణి రాజసూయ
సవనంబున్ బౌండరీకంబు నా, గని వాసంబుఁ దు
రంగమేధము మొదల్గాఁ గల్గుయజ్ఞంబు లె, ల్ల
ను నీసేవకు సాటిగా వని బుధుల్ వాక్రుత్తు రో
మారుతీ! 80

శా. గంగన్ గౌతమి నర్మదన్ జలనిధిన్ గావేరిఁ జర్మ
ణ్వతిన్, దుంగన్ భద్రను గండకిన్ సరయువున్
దోషాపహన్ శోణభ,ద్రం గాళిందిని గృష్ణవేత్ర
వతి శిప్రన్ మున్గుకంటెన్ భవ, న్మాంగళ్యాన్విత
పాదసేవ బుధసంభావ్యం బగున్ మారుతీ! 81

మ. సుమదానంబు సువర్ణదానమును వాసోదాన
ముఁ గౌప్యదానము గోదానము గేహదాన
మును కన్యాదానముఁ ధాన్యదానము భూ
దానము [illegible] దాన [illegible] దానం బాదిగాఁ గల్గుదా
నములఁ జేసి [illegible] నిఁక గోవిందునకుఁ వచ్చు
నో మారుతీ! 82

మ పటువేగంబుగను [illegible] భర్మప్రభా
దేహా ముద్భట [illegible] ‡ [illegible]
సేనాగ్రేసరముఁ జాలఁ గల్గుటకుఁ [illegible] గాన
భక్తులకు మే [illegible] బట్టిం [illegible] దా, నట
నిఁక బోలఁ [illegible] నుద్యానంబునఁ
మారుతీ! 88

మ. ప్రభావో పేతన [illegible] ంబు [illegible] ప్రచరతు
ర్త్యంతరా, [illegible] యాగముసం [illegible] గఁ
గూర్చుఁ ద్రిపురా [illegible] సర్వము [illegible]
మంత్రనగుడుఁ గన్పట్టు దాపిఁ [illegible], ఈలు
లెల్లఁ జపియించి [illegible] సి [illegible] హా
మారుతీ! 84

మ. ఘనసేనాచరణోత్థిత [illegible] మూ [illegible] ంబునఁ నిం
డఁ దూర్యనినాదంబుల దిక్తటంబు [illegible] గాజ

‡ ముకుందుఁ జాటను టవియన్నం భారముఁ.

ద్రథారూఢుఁ డై, ధనురాద్యాయుధపాణి యై
సమరగోత్రం జేరుతజ్జంబు మాలిని లీలన్ వధి
యించు నిన్నుఁ బొగడన్ లే రెవ్వరున్ మారుతీ!

మ. కరిసింహాదులు నీరుఁ ద్రావ నటకున్నై కాసారమున్
జేరుచో, గరిమం బట్టి వధింపుచుండెడిమహా
గ్రగ్రాహిణిన్ వజ్రబం, ధురదృష్ట్యన్న ఖకోటి చేతమ
దశార్దూలంబు లేడిం బలెన్, స్థిరశక్తిన్ విదళించి
యించు నిను నర్థిం గొల్చెదన్ మారుతీ! 86

మ. మురజిద్భ్రాత్మాముఁ దాఁకి సంగరములో ము
క్కాఁకలం దీటి ని,ర్జర సేనం బలుమాఱులాలము
లఁ బొఱిందోలి శార్దూలదు,ర్ధర తేజుం డగుమాల్య
వంతు ననిలో లాంగూలవి క్షేపవి,స్ఫురణన్ వారి
ధివై చి నాగభవనంబున్ జేర్చితౌ మారుతీ! 87

శా. ఖర్వాఖర్వచమూసమేతు లయి వేగన్ జిత్రసే
నాదిగం,ధర్వ ల్దోర్గిణనగంబుసన్నిధినినున్ దాఁకం
గ వారందఱిన్,గర్వం బొప్పఁగ వాలతాడనము
లన్ బాహాప్రహారంబులన్,బన్వంజేసి జయంబుఁ
గొన్న నిను, సంభావించెదన్ మారుతీ! 88

చ. సమరములో నిశాచరులఁ జంపుతఱిన్ లయరు
ద్రుపోలికన్,గ్రమమున వేదము ల్చదువు కాలము
నన్ బరమేష్ఠికై వడిన్,శమయుతు లై నభక్తులకు

సంపద లిచ్చువాఁడ వీవె జానకి,గనుఁగొనిపిల్వఁగఁ జగతి
బాలుఁడ నిన్ను భజింతు మారుతీ! 89

ఉ. స్థైర్యముచేత మేరుగిరి దానముచేత ఘనాఘనం
బు గాం,భీర్యముచేత వారినిధి [illegible] తేజము
చేత సూర్యుఁడుఁ, స్థైర్యము చేత భూమిసతి ధ
ర్మముచేత జముండు సుజ్ఞ్వలుఁ, చౌర్యముచేత
సింహమును సామ్యమునకుఁగదు నీవు మారుతీ! 90

ఉ. వాలము గల్గుమేరుగిరి వాగ్విభుఁ బల్కుచిమత్త
దంతి [illegible] దాల్చు సింహమును విచిత్ర
గతిఁ రణమాచరించు [illegible] లను క్రోంతిరూపు
గానురుద్రుఁ [illegible] వెల్పు [illegible] వాలము
లో వెలింగి సనుజాపతిఁ ద్రుంచితి నీవు మారుతీ!

శా. నీకుఁ మామకమంత్ర, మిచ్చెదను దీనిఁ నిత్య
ముఁ బల్కుచో, గానుశ్రీ సన్నాయుమంత్రరా
జముగతిఁ కళ్యాణసంధాయి [illegible], శోకంబు [illegible]
లఁగించు స్వర్గ మిదునందుం చెప్పి స్వప్నంబులో,
నా కామంత్ర మొసంగునిన్ను మదిలోనం గొ
ల్చెదఁ మారుతీ! 92

మ. కదలీభూరుహషండమండితవనిం గళ్యాణగేహం
బులోఁ,ద్రిదశాధీశ్వరరత్నసంఘటితవేదిఁ నిల్చి
సీతాధిపుఁ, హృదయాబ్జంబున నుంచి సంయ

నిచయం బెన్నంగఁ బూజించి తత్పదభక్తిన్
దగునీకు మ్రొక్కెద ననున్ బాలింపుమీ మా
రుతీ! 93

శా. లీలానిర్జితమన్మథుండ వగువర్ణిశ్రేష్ఠు నిన్నెన్నుచో
కాలుంబిడ్డలు గేహముం గలిగి హేమాశన్
సమస్తావనీపాలవ్రాతము నాశ్రయించుజనులన్
బల్కింప నేమంచు నే, నాలోచించి వచించినాఁ
డ నిది నీ పాలింపుమీ మారుతీ! 94

మ. మును దాక్షాయణి శైలనెన్ బిదప జీమూతా
త్మజన్ బెండ్లియాడెను గంగాసతి దారతిం గల
స్వఁగం తేకాలుఁ డవ్వేల్పు కాముని నిర్జించుటదె
ట్టిదో తెలియ దామూఢాంగజున్ బ్రహ్మచర్యాని
రూఢిం దగునీవు గెల్చుట యథార్థంబౌఁ జుమీ
మారుతీ! 95

ఉ. కావు నపుంసకుండవును గావు జడుండవు వృద్ధ
దేహివిం,గావు గదార్తు లెవ్వియును గల్గవు భామ
లలోన నుండిస,ర్వావసరంబులుం గనుచు నస్ఖలితం
బగుబ్రహ్మచర్యసం,సేవన మెట్లుసల్పితి విచిత్రము
నీచరితంబు మారుతీ! 96

చ. పలుక నసత్యవాక్యములు పావనమూర్తివి బ్రహ్మ
చర్యని,ర్దళితమనోభవుండవు నితాంతదయామతి

వాత్రి శాసనోజ్జ్వలఘనసత్కీర్తిలిపి ప్రసన్నము
ఖాంబురుహాలందు వ్రాసిరి, యలంచినుతించినాఁడఁ
బ్రహ్మనంబునఁ గావుము నన్ను మారుతీ! 97

ఉ. దండము పంపసరస్సమీపగిరిమండిత యానవ చక్రవర్తి
కిదె, దండము సీతచోరితనవ ధ్యానసమర్పితనామ
మూర్తికిదె, దండము బ్రహ్మసుధాసుమనోంచితస్థై
న్యచమూగ్రకీర్తికిదె, దండము భక్తిమాత్రజనప్ర
కటకీర్తికి నీకు మారుతీ! 98

చ. అరిదివిజాంబు చేసెను గదాగ్రము చేసెను లేమి చేతఁ
దన్యుగతిచేతఁ బన్నుగదెబ్బ నగంబులుచేతదుర్జ
నార్తనమునలచేత నిచ్చి నుతులచేతను గల్గు
బాధలఁ, గుదురుగఁ బాపి ప్రోవు మననె కోరి
భజింతి నిన్ను మారుతీ! 99

చ. జయజయ సోమసూర్యశిఖిసన్నిభనేత్రా నిశాట
వాహినీ, దయఘనగంధవాహ జననస్వర్ణాంబుజ
బంధువాహ దుష్టయమునాశక నాశనగపురస్థగి
తోజ్జ్వలహస్తవాహ నిస్పృహమునులోపహా రామ
పదభక్తిసమంచిత దేహా మారుతీ! 100

శా. సీతాభర్తకు సన్నిధిత్వములఁ ద్వస్తంబులో
జాలి సంజాతం బయ్యెడురీతిఁ జెప్పుచు సదా
జ్ఞప్తి ముందుగాఁ బొందికం జాతస్ఫీతపదీయపా

దయఁగలీసన్మ_క్తియుఁ ము_క్తియుఁ, బ్రీతిఁ
గూర్పఁ గదయ్య నీశరణ మర్థిఁ బొందితిఁ
మారుతీ! 101

మ. హరిపాదాంబుజభ_క్తిసంయుతుఁడ దీప్యజ్జ్యోతి
ష్మామ్నాయవి,ద్ధురుఁడఁ గొట్కిలపూఁడివంశభ
వుఁడఁ గోదండరామాఖ్యుఁడఁ,విరతిజ్ఞానయు
తుండ నన్నుఁ గరుణఁ వీక్షించి తాపత్రయ,స్ఫు
రణంబుల్ తొలఁగించి బ్రోవు మరుణాంభోజ
ద్యుతీ మారుతీ! 102

మారుతీశతకము సంపూర్ణము.

చెన్నపురి: 'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.—1926

# ఆంధ్ర గ్రంథములు.

| ప్రతి 1-కి | రూ. | అ. |
|---|---|---|
| అచ్చ తెనుఁగు రామాయణము, శుద్ధప్రతి ... | 1 | 4 |
| అధ్యాత్మ రామాయణము, [illegible] ... | 1 | 8 |
| అనంతుని ఛందము, ఛందోదర్పణము ... | 0 | 14 |
| అనిరుద్ధచరిత్రము, కనుపర్తి అబ్బయామాత్య ప్రణీతము | 0 | 8 |
| అప్పకవీయము, శ్రీ గిడుగు రామమూర్తి పంతులుగారి విమర్శతో నున్నది ... | 2 | 8 |
| అంబరీషోపాఖ్యానము, సటీక (భాగవతము) | 0 | 4 |
| ఆముక్తమాల్యద, వావిళ్ల. రామస్వామిశాస్త్రిగారి వ్యాఖ్యానముతో [illegible] చక్కఁగ మరల ముద్రింపఁబడియున్నది | 3 | 8 |
| ఆంజనేయదండకము, హనుమద్దండకము ... | 0 | 2 |
| ఆంధ్రభాగవతము, పోతనామాత్య ప్రణీతము, ఇదివఱకు ముద్రితమైన ప్రతులకన్న అన్నివిధములు బాగుగ నున్నది ... | 6 | 0 |
| శ్రీమదాంధ్రభారతము-పద్యకావ్యము:— | | |
| 7 సంపుటముల ప్రతి ... | 15 | 12 |
| 3 సంపుటముల ప్రతి ... | 15 | 0 |
| ఆది, సభాపర్వములుగల సంపుటము ... | 2 | 4 |
| అరణ్యపర్వము ,, ... | 2 | 4 |
| విరాటోద్యోగపర్వములు ,, ... | 2 | 4 |
| భీష్మద్రోణపర్వములుగల సంపుటము ... | 2 | 4 |
| కర్ణశల్యసౌప్తిక స్త్రీపర్వములు,, ... | 2 | 4 |
| శాంతిపర్వము ,, ... | 2 | 4 |

| | | రూ. | అ. |
|---|---|---|---|
| | | ప్రతి 1-కి రూ. | అ. |
| అనుశాసనిక, అశ్వమేధ, ఆశ్రమవాస, మౌసల, మహాప్రస్థానిక, స్వర్గారోహణపర్వములుగలసంపుటము | | 2 | 4 |
| ఆదిపంచకము, ఒకటేసంపుటము | ... | 6 | 8 |
| యుద్ధపంచకము ,, | ... | 4 | 4 |
| శాంతిసప్తకము ,, | ... | 4 | 4 |
| ఆదిపర్వము, మాత్రము పెద్దచ్చు, చిన్నసైజు | | 1 | 8 |
| ఆనందగంగరాట్ఛందము, కాలికోబైండు | ... | 1 | 8 |
| ఆంధ్రభాషాభూషణము | ... | 0 | 2 |
| ఆంధ్రభాషార్ణవము, అట్టబైండు | ... | 0 | 12 |
| ఆంధ్రనామసంగ్రహము, ఆంధ్రనామశేషము, సాంబనిఘంటువు, టీకానుక్రమణికాసహితము | | 0 | 12 |
| ఆంధ్రచంద్రాలోకము, సటీక | ... | 0 | 8 |
| ఉత్తరరామాయణము, కంకంటి పాపరాజప్రణీతము చక్కనికూర్పు | ... | 2 | 0 |
| కవికర్ణరసాయనము, (మాంధాతచరిత్ర) | ... | 1 | 8 |
| కళాపూర్ణోదయము, దళసరికాగితములు | ... | 2 | 4 |
| కాశీఖండము, చక్కనిక్రొత్తకూర్పు | ... | 1 | 8 |
| కుచేలోపాఖ్యానము, సటీక, (భాగవతము) | | 0 | 4 |
| కృష్ణరాయవిజయము, కుమారధూర్జటికృతము | | 0 | 8 |
| గజేంద్రమోక్షము, సటీక, చక్కనికూర్పు | | | |
| గణికాగుణప్రవర్తనతారావళి | ... | 0 | 2 |
| గోపీనాథరామాయణము, 2 సంపుటములు, శ్రీమద్రామాయణమునకు సరియైనపద్యము, కవనముమిక్కిలి సొంపు; పీఠిక అతివిపులము | ... | 7 | 8 |
| చాటుపద్యమణిమంజరి, క్రొత్తకూర్పు, ప్రథమభాగము | | 1 | 4 |
| డిటో రెండవభాగము, సాధారణప్రతి | | 1 | 6 |

| | | ప్రతి 1-కి రూ. | అ. |
|---|---|---|---|
| గరుడాచలము, యక్షగానము, పెద్దచ్చు | ... | 0 | 2 |
| చెన్నబసవపురాణము, పాల్కురికికృతము | ... | 1 | 2 |
| జైమినిభారతము, అశ్వమేధపర్వము, చక్కనిసీసారచ్చు | | 1 | 0 |
| తారాశశాంకవిజయము, చక్కనిసీసారచ్చు | ... | 0 | 12 |
| తెనుఁగుసమస్యలు | ... | 0 | 2 |
| దశకుమారచరిత్రము, పద్యకావ్యము, కేతనకవికృతము | | 1 | 8 |
| దశావతారచరిత్ర, ధూర్జటిప్రణీతము | ... | 2 | 0 |
| దసరాపద్యములు | ... | 0 | 2 |
| నరసభూపాలీయము, [illegible]టీకా | ... | 0 | 10 |
| నలోపాఖ్యానము, సటీక, చిన్నప్రతి | ... | 0 | 6 |
| నలచరిత్ర, ద్విపద | ... | 0 | 14 |
| నిర్వచనోత్తరరామాయణము, పెద్దప్రతి | | 0 | 12 |
| నిరంకుశోపాఖ్యానము, రుద్రకవికృతము | | 0 | 6 |
| నీలాసుందరీపరిణయము, కూచిమంచి తిమ్మకవికృతము | | 0 | 4 |
| నృసింహపురాణము, ఎఱ్ఱాప్రగడ, క్రొత్తసీసారచ్చు | | 1 | 0 |
| పంచతంత్రము, నారాయణకవికృతము | ... | 0 | 12 |
| డిటో వేంకటనాథకవికృతము | | 1 | 4 |
| ప్రభావతీప్రద్యుమ్నము, క్రొత్తసీసారచ్చు | ... | 0 | 10 |
| పారిజాతాపహరణము, చిన్నప్రతి క్రొత్తసీసారచ్చు | | 0 | 8 |
| బసవపురాణము, పిడుపర్తిసోమనాథప్రణీతము | | 2 | 4 |
| బిల్హణీయము, చక్కనిసీసారచ్చు | ... | 0 | 8 |
| భాస్కరరామాయణము, చక్కని క్రొత్తసీసారచ్చు | | 4 | 0 |
| భోజరాజీయము, అనంతామాత్యకృతము | ... | 1 | 4 |

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,
292, ఎస్ప్లనేడ్, చెన్నపురి. ఈ.

క. రామా రఘునందన శ్రీ
దామోదర శార్ఙ్గ చాపా తాటకహరణా
రామ ఖరదూషణాంతక, శ్రీ... 47

క. రామా శాశ్వత బాంధవ
రామా నను గన్నతండ్రి రామా కృపాలా
రామ నాపెన్ని ధానమ, శ్రీ... 48

క. రామా నను మన్నింపగ
రామా నీకన్న ప్రభుడు రాడిక నేడీ
రామా రాజలలామా, శ్రీ... 49

క. రామా యిదిగో సమయము
రామా రక్షించు నన్ను రామా సయ్యామా
రామా భక్తదీనపోషక, శ్రీ... 50

క. రామా సుందరమందిర
శ్యామాంగా సేవితామరసిద్ధా
కోమలగురుపాదుకగళా, శ్రీ... 51

క. రామ గోవింద కృష్ణా
వామన పరవాసుదేవ వసుధారమణా
కామశతకోటిరూపా, శ్రీ... 52

క. భీమభయంకరబాణ
స్తోమా సాకేతవాస సూర్యవంశోద్
ద్దామా నిను నెంచెద నిను, శ్రీ... 53

క. నీమహిమ లెన్ని పురుషులు
ఈమహి విత్తంబు లడుగ నియమవేసి హాగి
నే ముఖ్యుఁ డౌట యెఱుఁగను, శ్రీ... 54

క. రామా నాస్వాంతమునలో
నేమముగా సిరత మేను నిన్నర్చింతుక్
హేమకుసుమములచేసను, శ్రీ... 55

క. రామా వాలిని గూల్చిన
రామా సుగ్రీవునకు రాజేంద్రనుగా
ప్రేమను పందన మిడితిగో, శ్రీ... 56

క. రామా కరుణాంభోనిధి
రామా శ్రీపుండరీక రాజితచరణా
రామాంజలి నేఁ జేసెద, శ్రీ... 57

క. రామా రావణుతమ్ముని
రామా లంకాధిపతిగ రమ్యతఁ జేయన్
సామర్థ్యము నీకేతగు, శ్రీ... 58

క. భూమిజవర పురుషోత్తమ
నామది నెడ బాయకుండు నలినదళాక్షా
వేమఱు వినుతించెద నిను, శ్రీ... 59

క. రామా విశ్వామిత్రుని
కామితయజ్ఞంబు ఘనతఁ గాచిన దేవా
నీమహిమ లెన్న శక్యమ, శ్రీ... 60